వీర గాథలు - II

కాటమరాజు కథలు

రెండవ సంపుటము

[కాటమరాజు వుత్తరాది ఆవుల మేపు, గంగ - కాటమరాజు తరకవాదము, కాటమరాజు దక్షిణాది ఆవుల మేపు, భట్టు రాయబారము, కోటపాటి కాటి వృషం తెచ్చే కథ, వేడుక బొంగరాల కథ, యర్రగడ్డపాటి పోట్లాట, అగుమంచి కథ, భక్తిరన్న కథ]

సంపాదకుడు :

డా. తంగిరాల వెంకటసుబ్బారావు, M. A., Ph.D.

సహాయకుడు :

డా. చన్నా ప్రగడ తిరుపతిరావు, M. A., Ph.D.

398.22
KAT

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - సైఫాబాదు

హైదరాబాదు-4

AOUA10383137

కాటమరాజు కథలు

రెండవ సంపుటము

[కాటమరాజు పుత్తరాది అవుల మేపు, గంగ - కాటమరాజు తరకవాదము, కాటమరాజు దక్షిణాది అవులమేపు, భట్టు రాయబారము, కోటపాటి తాటి వృక్షం తెచ్చే కథ, వేడుక బొంగరాల కథ, యర్రగడ్డపాటి పోట్లాట, అగుమంచి కథ, భక్తిరన్న కథ]

సంపాదకుడు :

డా. తంగిరాల వెంకటసుబ్బారావు, M. A., Ph. D.

సహాయకుడు :

డా. చన్నాప్రగడ తిరుపతిరావు, M. A., Ph. D.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
10773

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్ - సైఫాబాదు

హైదరాబాదు-4

ప్రథమ ముద్రణ
పింగళ – 1978
ప్రతులు-1,100

398.22
KAT

మూల్యము రు. 27–00
ఇరువదియేడు రూపాయలు.

Paper used for the Printing of this book was made available by the Government of India at Concessional rate.

ముద్రణ :
నాగలక్ష్మి ఆర్టు ప్రింటర్సు,
బషీర్ బాగ్, హైదరాబాద్-500 029.

తొలిపలుకు

ప్రపంచపు ప్రముఖ సాహిత్యము లన్నింటియందు వలెనే, తెలుగు సాహిత్యమునను, 'వీర గాథలు' ఒక ప్రత్యేక ప్రక్రియగ, జనానీకపు ఆదరణను, అందును ముఖ్యముగ జానపదుల మన్ననను, విరివిగ ఆర్జించినవి. ఈ విషయమున తెలుగు సాహిత్యమునకు సంబంధించినంతవరకు, ఒక ప్రత్యేక విశిష్టత కన్పట్టుచున్నది. తక్కిన ప్రపంచ సాహిత్యములలో ఎచటను ఈ సాహిత్య ప్రక్రియ అగ్రశ్రేణికి చెందిన కవులను ఆకర్షించినట్లు కన్పట్టదు. కాని తెలుగు దేశపు మేటి కవులలో ఒకడుగ చారిత్రక ఖ్యాతిని ఆర్జించి, కవి సార్వభౌముడుగ ప్రశంసితుడైన శ్రీనాథునంతటి వానిని ఈ 'వీరగాథా' ప్రక్రియ ఆకర్షించినది. ఆయన రచించిన 'పల్నాటి యుద్ధము' నాడును నేడును పండిత పామర రంజకమై తెలుగు సాహిత్యమున వన్నెకెక్కినది. అంతేకాదు; ప్రపంచమున ఇప్పటికి వివిధ సాహిత్యములలో లభ్యమగుచున్న వీరగాథలను పరిశీలించి చూడగ, కాలరీత్యా, ప్రాచీనతయందు దీనిని అధిగమించిన వీరగాథ కనరాదని పండితుల అభిప్రాయము.

శ్రీనాథుని తరువాత ఎందరో కవులు వివిధ ప్రాంతీయ చారిత్రక సంఘటనలను ఆధారములుగ గ్రహించి అనేక వీరగాథలను రచించిరి. ఇవి యన్నియు జానపదులందు మౌఖిక ప్రచారమున మాత్రమే నిలచి ఉన్నవి. పాడుటకు అనుకూలముగ ఉండు జానపదీయ గీతశైలిలో రచితములగు ఈ గాథలు కొన్ని ప్రత్యేక ఉత్సవ సందర్భములందు, సాంప్రదాయిక గాథాగాయకులచేత పాడబడుచు జనులను రంజింపచేయుచున్నవి. కాని ఆధునిక నాగరికతను సంఘమున తెచ్చిన మార్పులవలన అట్టి గాథాగాయకుల సంఖ్య నానాటికి క్షీణించుచున్నది. కావున, క్రమముగ అవి లుప్తములగు పరిస్థితి ఏర్పడు అవకాశము కలదు. అట్టి దురవస్థ సంఘటిల్లక మునుపే వానికి ముద్రితరూపములను కల్పించవలసిన ఆవశ్యకత ఏర్పడినది.

ఇదివరలో వేటూరి ప్రభాకరశాస్త్రిగారివంటి పండితులు ఈ గాథలందు ఒకటి రెండింటిని, తగు పీఠికలతో ముద్రింపజేసినను అవి సమగ్రములు కావనుట సుస్పష్టము. వీరగాథలను అన్నింటిని, వాని వివిధ పాఠాంతరములను, కాటమరాజు కథలవంటి కథాచక్రములోని గాథలన్నింటిని సేకరించి, సంస్కరించి ప్రకటించుటకు వారికి ఆనాటికి అవకాశము లేకుండెను. అందువలన దొరికిన ఏ ఒకటి రెండింటినో వారు ప్రచురించిరి. ఈ లోపమును పూరించుటకై ఈ వీరగాథలను అన్నింటిని సేకరింపజేసి, సుసంస్కరితరూపములలో, విమర్శనాత్మక పీఠికలతో ప్రచురించుటకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్ణయించినది. ఆ నిర్ణయానుసారము జరిగిన కృషిలో తొలుతటిది ఈ కాటమరాజు కథలు; ఇది రెండు సంపుటముల గ్రంథము, అందిపుడు వెలువరించినది రెండవ సంపుటము. మొదటి సంపుటము గడచిన సంవత్సరము ప్రకటితమైనది.

ఈ గ్రంథ సంకలన కర్తలు డా॥ తంగిరాల వెంకటసుబ్బారావుగారు జానపద వాఙ్మయ రంగమున పరిశోధకులుగ సుప్రసిద్ధులు. ఈ వీరగాథలను, వాని వివిధ పాఠాంతరములను సేకరించుటకు ఆంధ్రప్రదేశమంతట వీరు, పర్యటించి, లభ్యములగు తాళపత్ర గ్రంథములను సాంప్రదాయిక గాథాగాయకుల నుండి లభ్యములగు గాథారూపములను సవిమర్శముగ పరిశీలించి ఈ సంపుటములను సమకూర్చుటయే గాక, ఉత్తమమైన పీఠికను రచించి, వీరగాథల పుట్టు పూర్వోత్తరములను, ఆంధ్ర సాహిత్యమున వానికి గల ప్రాముఖ్యమును సాకల్యముగ చర్చించిరి. ఇటుల బహు శ్రమకోర్చి 'కాటమరాజు కథల'ను డా॥ తంగిరాల వెంకటసుబ్బారావు గారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పక్షాన సిద్ధము చేసిరి. ఇందులకై వారికి అకాడమీ సదా కృతజ్ఞతాబద్ధము. ఈ గ్రంథము వ్రాత ప్రతి సిద్ధము చేసే సందర్భమున మద్రాసు ఓరియంటల్ మానుస్క్రిప్ట్ లైబ్రరీలోనున్న ప్రతులను పరిశీలించనైనది. ఇట్టి పరిశీలనకు అవకాశమిచ్చి అకాడమీకి సహాయపడిన మద్రాసు ఓరియంటల్ మానుస్క్రిప్ట్ లైబ్రరీకి, ఆ లైబ్రరీ అధికారులకు అకాడమీ పక్షాన కృతజ్ఞతలు.

ఈ గ్రంథముద్రణను చక్కగ సకాలమున నిర్వహించిన నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు వారికి మా కృతజ్ఞతలు.

హైదరాబాదు
27-1-1978

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

ప్రస్తావన

ఈ కాటమరాజు కథా చక్రమును గూర్చి నాకు తెలిసిన సమస్త విషయములు మొదటి సంపుటము పీఠికలో విపులముగా చర్చించియుంటిని. ఇటీవల కొన్ని నూతన విశేషములు తెలియ వచ్చినవి. వానినిట స్మరించుట సముచితము.

కథల వరుసక్రమము :-

ఈ వీరగాథా చక్రము (ballad-cycle)న ముప్పది రెండు కథలున్న పని చెప్పదురు. వీని వరుస క్రమమును గూర్చి మొదటి సంపుటమున తెల్పి యుంటిని. ఆ క్రమములో పెద్దిరాజు కథకును పోలురాజు కథకును మధ్య నుండదగు సింహాద్రిరాజు కథ, ఎఱనూకరాజు కథ, నలనూకరాజు కథ అను మూడు కథలు అలభ్యములని వ్రాసియుంటిని. కాని వానిలో ఇటీవల ఎఱనూక రాజు కథ లభించినది. దానిని ఈ రెండవ సంపుటములో మొదటి అనుబంధ ముగా నిచ్చితిని.

'కాటమరాజు దక్షిణాది ఆవులమేపు' అను కథకే 'పుల్లరి కథ' అను నామాంతరము కలదని మొదటి సంపుటము పీఠికలో వ్రాసియుంటిని. అది సరికాదు. పుల్లరికథ ఆనునది ప్రత్యేకముగా నున్నదని నా ఇటీవలి పరిశోధన వలన తెలిసికొంటిని.

'గంగ-కాటమరాజు తరకవాదము' అను కథ తరువాత 'ఎట్టియ్య వాదము' అను కథ వచ్చునని తెలిపియుంటిని. కాని ఈ రెండు కథలను నిశితముగా పరిశీలింపగా 'గంగ-కాటమరాజు తరకవాదము' యొక్క మరియొక రూపమే 'ఎట్టియ్య తరకవాదము' అని తెలియవచ్చినది. ఇందు కాటమరాజునకు బదులుగా ఎట్టియ్య గంగతో తరకవాదము చేయును. అందువలన దీనిని ప్రధాన కథల వరుసలో కన్న అనుబంధమునందుట సముచితమని తోచినది. పైగా దీనిక్రింత మిక్కిలి దుష్టముగాను, అన్వయక్లిష్టముగాను ఉన్నది.

'ఎట్టిగడ్డపాటి పోట్లాట' అను వీరగాథకు ప్రత్యంతరమొకటి కలదు. దీనిని అనుబంధములో నిచ్చితిని. ఇది అసంపూర్ణము. అయినను ఇందు కాటమరాజు యుద్ధప్రయత్నములు (బొల్లావును ప్రార్థించి తెచ్చుట, బీరిసీనికి ధాన్యము నేర్పరుచుట మున్నగునవి) విపులముగా వర్ణింపబడినవి. ఇవి ప్రధాన కథలో లేవు.

మొదటి సంపుటమున ఎనిమిది వీరగాథల నిచ్చియుంటిని. అవి వరుసగా (1) ఆవుల వలురాజు కథ (2) పంపాద్రి కథ (3) పెద్దిరాజు కథ (4) పోలు రాజు కథ (5) బల్లి కురవ పోట్లాట (6) కాటమరాజుకు పట్నం కట్టిన కథ (7) కరియావులరాజు కథ (8) పాపనూక కథ. ఈ రెండవ సంపుటమున తక్కిన తొమ్మిది కథలను వరుసగా నిచ్చుచున్నాను. (9) కాటమరాజు ఉత్తరాది ఆవుల మేపు (10) కాటమరాజు దక్షిణాది ఆవుల మేపు (12) భట్టు రాయబారము (13) కోటపాటి తాటివృక్షం తెచ్చే కథ (14) వేడుక బొంగరాల కథ (15) ఎట్టిగడ్డ పాటి పోట్లాట (ఏడు కాండలు) (16) అగుమంచి కథ (17) భక్తిరన్న కథ. వీనిలో వేడుక బొంగరాల కథకు 'అలుగుల-పోలు', 'ముమ్మయ్య-పోచయ్య బొంగరాలు' అను రెండు అసంపూర్ణ ప్రత్యంతరములు కలవు. వానిని అనుబంధమున చేర్చితిని. అట్లే 'భక్తిరన్న కథ'కు గల ఒక అసంపూర్ణ ప్రత్యంతరమును కూడ అనుబంధమున నిచ్చియున్నాను. అనుబంధములలో ప్రత్యంతర వీరగాథలేకాక ఈ కాటమరాజు కథాచక్రపు టవగాహనకు తోడ్పడెడి గుండ్లపాలెము శిలాశాసనము, భద్రితిక్కన వృత్తాంతమును దెలిపెడి కొన్ని కైఫీయతులు, చాటుపద్యములు చేర్చితిని.

ఈ రెండవ సంపుటమున తొమ్మిది వీరగాథలున్నవి. ఇందు అనుబంధముగా నిచ్చిన యరనూకరాజు కథను కూడ మొదటి సంపుటమున చేర్చుకొనినచో అందలి వీరగాథల సంఖ్యకూడ తొమ్మిదియేయగును. ఇట్లు మొత్తము నాకు లభించిన వీరగాథల సంఖ్య పదునెన్మిది యగుచున్నది. నా దృష్టిలో ఈ కథాచక్రమున ఇంకను లభింపవలసిన కథలు :

1. గంగ పుట్టుక
2. పల్లికొండ పుట్టుక
3. సింహాద్రిరాజు కథ

4. నలనూకరాజు కథ
5. భైరవ కురువ యుద్ధము
6. పుల్లరి కథ
7. పాపనూక వలపోత
8. అగుమంచి వలపోత

భాషా విశేషములు :—

ఈ కాటమరాజు కథల భాషను గూర్చి భాషా శాస్త్రజ్ఞులు కూలంకషముగా పరిశోధింప వలసియున్నది. ఇది జానపదుల సజీవభాష. ఉచ్చారణ విధేయమగు శక్తి మంతమైన వ్యావహారిక భాష. ఇట్టి నిసర్గ భాషలోని ద్రుతము మీది యడాగమములు, విసంధిలో యడాగమములు, పదాదిని వచ్చెడి 'యి, యీ, యె, యే, వు. వూ. వొ, వో'లు మున్నగువానిని నేను మొదటి సంపుటమున అచ్చులుగా చేసి సరళ గ్రాంథికముగా మార్చివేసితిని (అప్పుడు గురువర్యులు ఆచార్య పింగళి లక్ష్మీకాంతము గారి పల్నాటి వీర చరిత్ర పరిష్కరణమును ఆదర్శముగా పెట్టుకొంటిని). అట్టి సంస్కరణము కూడ తప్పనియు, అది భాషా శాస్త్రజ్ఞుల పరిశోధనకు ఆటంకమును కలిగించుటయే కాక వారిని తప్పుదారులు పట్టించు ననియు గుర్తించి ఈ రెండవ సంపుటమున ఆ పరిష్కరణ సాహసమును విడనాడితిని. నా స్థూలదృష్టికి ఈ వీరగాథల భాషలో కానవచ్చిన కొన్ని విశేషముల నిట నుట్టకింతును.

(1) అచ్చులలో 'ఆ, ఆ' లు మాత్రయే కలవు. తక్కినవేవియునులేవు. 'ఇ, ఈ లకు బదులు 'యి, యీ' లును, 'ఉ, ఊ, లకు పదులు 'వు, వూ,లును, 'ఋ' కు మారుగా 'రు' అను అక్షరమును, 'ఎ, ఏ', లకు బదులుగ 'యె, యే' లును, 'ఐ' కు బదులు 'అయి' అనియు, 'ఒ, ఓ' లకు బదులు 'వొ, వో లును, 'ఔ'కి బదులు 'అవు' అనియు కలవు. పూర్ణబిందువు, విసర్గ ఉన్నవి. అనునాసికోచ్చారణమును సూచించుటకై ఈ పూర్ణబిందువు 'బ్రహ్మ' వంటి శబ్దములలో కూడ 'బ్రంహ్మ' అను రూపమున చొప్పింపబడినది. దీనికి బ్రెంహ్మ, 'బ్రెమ్మ' అను రూపాంతరములు కూడ కలవు దీర్ఘము మీద సాభ్యపూర్ణము కొన్ని పదములలో కానవచ్చు చున్నది.

ఉదా: పోంగాను, రాంగాను, కాంగ, యేంటి గంగ-

(ఏ) శిష్ట భాషలో కొన్ని పదములలో రెండవ అక్షరములో నుండు హ్రస్వ అకారము ఈ జానపద భాషలో హ్రస్వ ఉకారముగా మారుట సాధారణము. ఈ మార్పు దేశిపదములలోను, తత్సమ పదములలోను కూడ కానవచ్చుచున్నది.

ఉదా: మొదులైన, బలుగము, బసువన్న, పరుమటి, తలుపు (తలపు), గంగురేగులు, పణుతులు, వుదుకము, పరుమాన్నము, తముకము, జలుకము, దేవుతులు, సిరుస్సు, సురులు, ఆరుభటము, పరుష

దీనికి వ్యతిరిక్తమగు మార్పుకూడా (-ఉ- > -అ-) అచ్చటచ్చట కాననగును.

ఉదా: 'కుసమ పువ్వుల రవికె'
'ధారణీశ్వరుడు', మగవరో! (మగువరో!)

మరికొన్ని పదములలో రెండవ అక్షరములోని ఇకారము కూడ ఉకారముగా మారినది.

ఉదా: పెద్దురాజు, వారుజనేత్రి, అరుషించి, పారుజాత మరికొన్ని మార్పులు:

అ > ఎ: గెడ్డ, పచ్చ గెడ్డలు, యరగెడ్డపాడు, రెణభేరి, రెఱబొబ్బలు, యెతీశ్వరులార, శెంభునిగుడి, శెలవు, శెంఖము, శెరములు, శెంక, చెదరంగము, జెయము

ఇ-> ఐ-: త్రైమూర్తులు

ఋ-> రి-: క్రిష్ణస్నానము, ప్రిథివి, ద్రిష్టముగ, వ్రితా (వృథా)

-ఇ-> -అ-: దక్షణము (దక్షిణము)

ఔ-> అమ్-/అవ్-: కంసల్య (కౌసల్య)
కమిగిలి (కౌగిలి)
గవిరీ మనోహర (గౌరీ మనోహర)
సవిళ్యంబు (సౌఖ్యంబు)

(3) ఈ కాటమరాజు కథలలో లిపి చిహ్నము లేని రెండు ముఖ్యధ్వని విశేషములున్నవి. (i) 'అ-ఎ' లకు మధ్యగా ఒక ధ్వని కలదు (x). ఇది కొన్నిచోట్ల 'అ, ఆ'ల తోను, మరి కొన్నిచోట్ల 'ఏ' తోను హల్లులకు చేర్చి వ్రాయబడినది. ఈ హల్లులలో కూడా 'య, శ,చ' అనునవి ఎక్కువగా ఉపయోగింపబడినవి. ఇంకను కొన్ని చోట్ల ఈధ్వని 'ు' వత్తుతో సూచింప బడినది. ఈ ధ్వని యందు హ్రస్వదీర్ఘములు రెండును కలవు. ఇది పదాదిని, పదమధ్యమున, పదాంతమున కూడ వచ్చును.

ఉదా: x-: యవ్రన్న, యలమంచి, యసగంగ, యలనాగ, యాడ దూరిన, యామారక, యాదవ బలము. యాణ్ణర్థము, యాటలు, శలవు, శానలు, శాయక, చమట, చవులు, చాత.,

-x-: పాడావులు, పాడేవులు, బొల్లావు, బొల్లేవు, పళ్లాలు, బల్లేలు, మొండ్యాలు, బల్యాలు, పళ్యాలు, తాటాకు. రాగాకు, మామిడాకు,

-x : దివ్య"

ఈ ధ్వని క్రియాపదముల చివర కూడా కానవచ్చు చున్నది.

ఉదా: వచ్చ, చూచ, పాయ, ఆయ, యెత్తించ, చిందు్య,

ఈ ధ్వని పెక్కుచోట్ల యతిస్థానములో కానవచ్చుచున్నది. దీనికి ఇ,ఈ, ఎ,ఏలతో బహుళముగాను, అ,ఆ,ఐ,ఔలతో క్వాచిత్కముగాను యతిమైత్రి పాటింపబడినది.

(ii) అట్లే 'అ-ఒ' లకు మధ్యగా మరియొక ధ్వని కలదు (ↄ) (ఇది తుళుభాషలో ప్రత్యేక వర్ణముగా నున్నది). ఇది ఎక్కువగా 'ప' అను హల్లుతో కలిసి వచ్చును. 'క,బ'లతో క్వాచిత్కముగా నున్నది. ఉదా: వరి, వరుగు, వనధి, వనర, వక వయినాన (వైనాన) వయ్యన, వశికరము, వలురాజు, వనమాల, వనిత, వన్నెల, వార్తలు, వొక్షము (వక్షము), వొజ్రాలు, వొచ్చె. కొమారుడు, బత్తుడు, బంగరాలు. ఈ ధ్వని కూడ అ-ఒ లు రెంటితోను యతిమైత్రి నెరపు చున్నది.

హల్లులు :

ఈ కథలలో ఒక్క శకట రేఫ తప్ప తక్కిన హల్లులన్నియు కలవు. మహాప్రాణములకు బదులు అల్పప్రాణములు (గనమైన, బారము, దనకొండ, సిద్ధిరాజు ఇత్యాది), అల్పప్రాణములకు బదులు మహాప్రాణములు (వఖటి, శంఖ, ఖరములు, భంధువులు, సొంభమూర్తి, ధొరలు ఇత్యాది) కొన్ని తావులలో వాడబడినవి. అయినను మహాప్రాణములు చాలవరకు సరిగా పాటింప బడిన వనియే చెప్పవచ్చును.

దంత మూలీయమైన చ 'కారము' త్స' గా వ్రాయబడినది. (పత్సల వడ్యాణము) దీనికి స,త లతో యతి వేయబడినది. తాలవ్య చకారము ఇ,ఈ, ఎ,ఏ లతోనే కాక అ,ఔ లతో కూడ కూడియున్నది. 'చెవులు' అను పదము 'చౌలు'గా వ్రాయబడినది. కొన్ని చోట్ల 'చవులు' గా కూడ వ్రాయబడినది. ఆకారముతో కూడిన చ, జలు దంతమూలీయము లైనను వ్యవహారములో కొన్ని పదములలో నవి తాలవ్యములుగనే ఉచ్చరింప బడును. ఈ కథలలో తాలవ్యోచ్చారణ గల బెల్లపు చారు, జడ మొదలగు పదములున్నవి. వ్యవహారములో దంతమూలీయోచ్చారణ కల పదములు ఈ కథలలో కొన్నిచోట్ల తాలవ్యములుగా నుచ్చరింప బడినవి. ('చదరంగమాడుచు చెల్లింపుకొనుచు')

సకారమునకు బదులు శకారము, లకారమునకు బదులు శకారము ఈ కథలలో ఎక్కువగా ప్రయోగింప బడినవి.

స>శ : శిరిదేవి, శెలవు, శలవు, తులశి, వెగశి, వాశిగా, శింహ్మాసనము, పశిలన్న, కశినీడు, పశిబిడ్డ, సమిశెను, శావలు, దరిశించెను, కాశ

-ల->-శ- : నశనన్న, స్తశము, భూతశము, తుశసి, కశిసములు, కశ్యాణము

శ్వాసాక్షరమైన 'హ' నాదాక్షరముగా నుచ్చరింపబడు సందర్భములలో 'హ్వ' లేదా 'హ్మ' గా చూపబడినది.

ఉదా: 'సింహ్వాము' 'శింహ్మాసనము' (=సింహాసనము)

శకటరేఫ యెక్కడను వాడబడలేదు. 'భస్మము' అను అర్థము నిచ్చెడి 'నీఱు' శబ్దము కూడ సాధురేఫముతోనే వ్రాయబడినది. ('నిన్ను నీరు చేయక నిలువ మిచ్చోట')

శిష్టభాషలోని హల్లులు ఈ కాటమరాజు కథలలోని జానపద భాషలో ఎట్లు మార్పు చెందినవో ఈ క్రింది విధముగా చూపవచ్చును.

క్ష > గ్న : సర్వాగ్నుడు, యగ్నెఫలము, మనోగ్నానము.
చ - > శ -: శక్రము, శాట (చేట)
చ - > స -: సచ్చిన, సంపి, సయ్యన
చ - > త్స : పత్సల, రత్సరావులు, యిత్సగా,
- జ - > - ద -: పూదించె (పూజించె)
- టివ్ -> - స్మ్ -: యిసుమంటి (ఇటువంటి)
- ద - /- ద > ణ : పణతి (పడతి), పషిణి (పసిడి)
- ండ -> - న్న -: వున్నంగ (వుండంగ)
- డ్ - > - ట్ -: వేట్క (వేడ్క)
త్స్య > ష : మషరేఖలు, మషవల్లభుండు
- ద - > - గ -: ముంగల (ముందర)
- ద - > - త -: వుతకాలు
- ద > - న : మీన (మీద)
- న - > - ణ -: వణిత, మణిషి, ముణిగితేను
- న > - ణ : కామిణి, అంగణామణులు
- న్ - > - డ్ -: మడిసి (మనిషి)
- ర > - ల : ముంగల (ముందర), ముంగల (ముందర)
- ల - > - ళ -: నళనన్న, స్తళము మొదలగునవి.
- ళ - > - ల -: (మిక్కిలి తక్కువ) కల్యంబు
- వ - > - మ -: శిముడు, దేముడు
- వ - > - బ -: ద్రైబాల (ద్రైవాల)
శ > స : (తక్కువ) పసుపతి, సూరుల మఠము, పసువులు
శ > ష : పషువులు
ష > స : (తక్కువ) మడిసి (మనిషి)
స > శ : (చాల ఎక్కువ) శిరిదేవి, శెలవు, శలవు, తులశి ఇత్యాది

స > ష : పషణి (పసిడి), పరుష (పరుస)

-ంహ-> -హ్వ-/-ంహ్మ-: 'సింహ్వాము', శింహ్మసనము

సంధులు:

యకారంబును వు వూ వొ వో లును తెలుగు మాటలకు, పద్యపాదములకు మొదటనే కలవు. ద్రుతము మీద యడాగమములు, విసంధి కోకొల్లలు. ఒక్కమాటలో చెప్పవలెనన్న ఈ కాటమరాజు కథలు సర్వత్ర జానపదుల ఉచ్చారణకు విధేయమైన లిపిలో నున్నవి.

అత్తునకు కొన్ని చోట్ల నిత్యసంధి కానవచ్చుచున్నది.

ఉదా: అమ్మాడు మాటలు, అత్తాడు మాటలు

ఇత్తునకు అచ్చు పరమైనపుడు సంధి నిత్యము.

ఉదా: తాటాకు (తాటి + ఆకు)

రాగాకు (రాగి + ఆకు) = (రావియాకు)

మామిడాకు (మామిడి + ఆకు)

ఇత్తునకు హల్లు పరమైనపుడు కూడ సంధి కానవచ్చును.

ఉదా: కాళ్రాత = (కాశి + యాత్ర)

ఉత్తునకు అచ్చు పరమైనపుడు మాత్రము సంధి నిత్యము కాదు. ఇంచుమించు ప్రతి సందర్భమునందును విడదీసి యడాగమము చేసి వ్రాయబడినది. ఒకవేళ సంధి జరిగినచో జానపదోచ్చారణమే పాటింప బడినది.

ఉదా: అపుడిట్లగనియె.

పైకి వ్యతిరేకార్థకము వలెనున్నను వ్యవహారములో విధ్యర్థకములగు సంధులు కొన్ని కలవు ఇవి ఈ కథలలో హెచ్చుగానున్నవి. ఉదా: చెప్పమనెను (చెప్పుము + ఆనెను), చేయమనెను (చేయుము + అనెను). కొన్ని కొన్ని పదములలో 'కొని' కి కాదేశము చేయబడి వ్యతిరేక క్త్వార్థకము వలె భాసించుట కూడ కలదు. తృణము చేబూనక (చేబూనుకొని). కొన్ని పదములలో పదమధ్యాచ్చు లోపించు చున్నది. ఉదా. ధేన్వలు, మడ్సులు, గోపాల్కులు, బస్వన్న, వేట్క,

కొన్ని తత్సమ పదములలో గుణసంధికి బదులు సవర్ణదీర్ఘసంధి చేయబడినది ('వసుధీశ')

అక్కడాదులలోనే కాక తక్కిన పదములలో కూడా జడ్డ లోపించుచున్నది.

ఉదా: ఆయలార = (ఆయ్యలార), యరనన్న = (యర్రనన్న), యరగడ్డపాడు (యర్రగడ్డపాడు), యరనూకరాజు (యర్ర నూకరాజు), నలనూకరాజు (నల్లనూకరాజు)

సర్వనామము:

'తాను' అను తత్మార్థక సర్వనామము ఈ కాటమరాజు కథలలో అన్ని చోట్ల 'నేను' అను ఉత్తమ పురుషార్థములో ప్రయోగింప బడినది.

ఉదా: తాను = నేను

తనను = నన్ను

తా = నే (తా జూడవలెను = నే జూడవలెను)

తనకు = నాకు, తనవి = నావి, తమరు = మేము, తమను = మమ్ము.

శిష్టోచ్చారణాభాసము: (Hyper Standardization)

ఉదా: శంఖ (శంక), ఖరములు (కరములు), వఖటి (వకటి), ఖండ్రించి (ఖండించి), వేడికలు (ఏడికలు), హేష్యము (ఏష్యము), వెర్రయ్య (ఎఱ్ఱియ్య), యిఘు (ఇక), అఘుమంచి (అగుమంచి), సాంభమూర్తి (సాంబమూర్తి), భూటకము (బూటకము), ఖద్దు (కద్దు), యిఖను (ఇకను), హసమాన ఘనుడు (అసమాన ఘనుడు), హల్లకల్లోలము (అల్లకల్లోలము, ప్రవళించె (పవళించె), వెదిరించి (ఎదిరించి), విద్దరు (ఇద్దరు). వెగిసెను (ఎగిసెను), వీడేర్చు (ఈడేర్చు), హాచ్చర్యము (ఆశ్చర్యము). శఖునము (శకునము), ఖరవాలము (కరవాలము), ఘట్టిగా (గట్టిగా),

వ్యాకరణ విరుద్ధములగు పదములు, సమాసములు :

ఉదా: వస్తిమి, చేస్తిమి. చూస్తిమి, కరవాలు (కరవాలము), దివ్యన (దీవెన),

కొబట్టదు (అవసరము లేదు), దేశాంతి (దేశదిమ్మరి), నీరజనేత్రి, వారుజనేత్రి, పల్లవనేత్రి, చంద్రబింబ (చందబింబానన), కమలజగర్భుడు (కమల గర్భుడు లేదా కమలజుడు), దేశాద్రిపతులు (దేశాధిపతులు), త్రైమూర్తులు, ఆడశ్రీలు, అన్నము భోంచేసి, రాజుకు, రణముకు, మొ॥

వైరి సమాసములు :

ఉదా: గోత్ర పెద్దలు, దేవతా బొంగరాలు, చిత్ర కన్నుండ, రెణబొబ్బలు, రక్త పచ్చడము, రక్త యేరులు, పుడమీశ్వరుడు

జానపద నిరుక్తి: (Folk etymology)

ఉదా: దళ హాయువులు (దళవాయులు), పరమ వుపకారి (పరోపకారి), వేడుకలు (ఏడికలు), పంచమవాయిద్యములు (పంచ మహా వాద్యములు), జలా చంద్రుడు (జరాసంధుడు), మధురాక్షి (మదిరాక్షి), అనిరుద్రుడు (అనిరుద్ధుడు), ఆగిచంద్రుడు (హరిశ్చంద్రుడు), విడిమేలు (విడియ ములు), పట్టాభిరుద్రుడు (ప్రతాపరుద్రుడు), పదివేలు చేయించి (పదిలము చేయించి), అవుసత్యము (అసత్యము), శ్రీలు (స్త్రీలు), అనియేక (ఆనేక) మధురాయతాక్షి (మదిరాయతాక్షి).

వాక్యనిర్మాణము :

ఈ ద్విపదలలో ఏ పాదమున కాపాదమే తెగ చెప్పబడినది. ఒక పాదము నుండి తరువాతి పాదమునకు వ్యాపించిన వాక్యములు అసలు లేవనియే చెప్ప వచ్చును. ఆయినను కర్తృపదము బహువచనములోను, దానికి సంబంధించిన క్రియ ఏకవచనములోను ఉన్న వాక్యములు పెక్కుచోట్ల కలవు.

ఉదా: కాంతలు-వచ్చె; వనితలు చల్లె;
అందరు-పడును;
రఘుపతి నలనన్న-భాషించు చుండె;
వల్లవ వీరులు-ఒరిగెను;
పొలసినవారు-కన్పించె;
అమరంగ గుండాన అందరు బడును.

ద్విపద పాదములను జానపద వృత్తిగాయకులు పాడుచు వ్యాఖ్యానించు ఓలో కొన్ని మాటలు అధికముగా చేరి ఛందస్సునకు శైథిల్యము తెచ్చినవి.

ఉదా: "మహావతారమున-(వస్తివో)-మదనవల్లభుడ!"
"చప్పన్న దేశాల-(ధేన్వాల)-చాలమేపితిని"

కొన్నిచోట్ల ఈ శైథిల్యము మరింత హెచ్చుటచే రచన వచన ప్రాయ మగుట కూడ సంభవించినది.

ఉదా: 'వారికి వడబడ్డ పుల్లరి ధనమెల్ల వప్పించవలెను'

ఈ వాక్యమునందు పద్యపాదము 'వారికి పుల్లరి వప్పించవలెను' అని కాని లేదా 'వడబడ్డ ధనమెల్ల వప్పించవలెను' అని కాని ఉండవలెను.

ఈ కాటమరాజు కథలలోని భాషను గూర్చియు నిఘంటువులకెక్కని పదజాలమును గూర్చియు, ఆనాటి జానపదుల ఆచార వ్యవహారములను గూర్చియు, నమ్మకములను గూర్చియు—కిశోర పరిశోధకులు ప్రత్యేకముగా కృషి చేయవలసి యున్నది.....

కృతజ్ఞతలు :

ఈ రెండవ సంపుటమును సమకూర్చుటలో నేను సంపాదించిన తాళపత్ర గ్రంథములతోపాటు ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘ మాజీకార్యదర్శి శ్రీ ఆరాధ్యుల పిచ్చయ్యగారు (తెనాలి తాలూకా, యడవూరు) దయతో నొసంగిన 'కాటమరాజు ఉత్తరాచి ఆవులమేపు', 'బొంగరాల కథ', 'భక్తిరన్న కథ' అను వానినుపయోగించు కొంటిని. అనుబంధములో నిచ్చిన 'ఎఱనూకరాజు కథ'ను ప్రసాదించిన వారు కూడ శ్రీ పిచ్చయ్యగారే! అట్లే మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున నున్న 'కాటమరాజు చరిత్ర' (D. No. 1040) 'భట్టు రాయబారము' (D. No. 1043), ఎట్టిగడ్డపాటి పోట్లాట' (D. No. 1031) 'కోటపాటి తాటివృక్షం తెచ్చే కథ' (D. No. 1031)-అను ప్రాత ప్రతులను కూడ నేను పరిశీలించితిని. ఆ పుస్తక భాండాగారాధిపతి (క్యూరేటరు) శ్రీ సి. ఆర్. విట్టోబాబుగారు పై ప్రాతప్రతులకు పుత్రికలు తీయించి నాకు సకాలములో పంపించినారు.

మొదటి సంపుటము నందు వలెనే దుష్కరమైన ఈ రెండవ సంపుట పరిష్కరణమున గూడ ప్రియమిత్రులు డా. చన్నాప్రగడ తిరుపతిరావుగారు నాతోపాటు అహోరాత్రములు శ్రమించి నాకు చేదోడు వాచోడుగా నున్నారు.

పై మువ్వురకును నా కృతజ్ఞతా పూర్వక నమస్కృతులు.....

శుద్ధ పతులను సిద్ధము చేయుటలో నాకు తోడ్పడిన చిరంజీవి జి. యస్. మోహన్‌కు నా శుభాశీస్సులు.....

కాటమరాజు కథ లనేకములు నిరక్షరకుక్షులైన గాథాకారుల నోళ్ళలో భ్రష్టములగుచు, చివికి పోవుచున్న తాళపత్ర గ్రంథములలో క్రిమిదష్టములగుచు నశించి పోవుచున్నవి. ఇట్టి వానిని నేను అష్టకష్టముల కోర్చి సేకరించి రెండు వేల ఆయిదుపందల పుటలకు పైగా నున్న ఈ గాథాచక్రమును నిర్మించితిని. సాహసౌదార్యములతో ముందునకు వచ్చి ఈ కాటమరాజు వీరగాథలను రెండు సంపుటములుగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారికి ఐదుకోట్ల తెలుగు ప్రజానీకముతో పాటు నేనును మిక్కిలి ఋణపడి యున్నాను.....

ఇట్లు

సుధీ జన విధేయుడు

'జ్ఞాన భారతి'
బెంగుళూరు
పింగళ-'వ్యాస పూర్ణిమ'

తంగిరాల వెంకట సుబ్బారావు
30-7-1977

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

విషయసూచిక

విషయము	పుట.
ప్రస్తావన	1

9. కాటమరాజు వుత్తరాది ఆవులమేపు

(ఆవులమేపులు - వుత్తరకాండం)

		పుట.
1.	ప్రార్థన	1
2.	కాటమరాజు ఆవులను మేపుచు శ్రీశైలమల్లికార్జునుని దర్శించుట	1
3.	కాటమరాజు శ్రీశైల పర్వతప్రాంతమున పండ్రెండేండ్లు ఆవులను మేపుట	2
4.	యాదవుల ఆయుస్సును గూర్చి శివుడు బ్రహ్మను ప్రశ్నించుట	3
5.	చిత్రభాను సంవత్సరములో యాదవులు చెల్లనున్నారని బ్రహ్మ శివునితో చెప్పుట	4
6.	కాటమరాజు మందలో శివుడు శ్యామమును సృష్టించుట	4
7.	మేపులు లేక ఆవులు క్ష్శించుచున్నవని కాటమరాజు పద్మనాయునితో చెప్పికొని వ్యథనొందుట	6
8.	కాటమరాజు ఆలమందలను కొండలు దింపుట	8
9.	ఆవుల అవస్థలను జూచి త్రిమూర్తులు తమలో తాము ఆలోచించుట	10
10.	త్రిమూర్తులు బలిజల వేషములతో కాటమరాజు ఆలమందను పరిశీలించుట	11
11.	బలిజలు ఆలమందల అధిపతిని ఆక్షేపించుట	12
12.	బలిజల ఆక్షేపణను యర్రయ్య కాటమరాజుతో చెప్పుట	15

13.	బలిజలను తోడితెమ్మని కాటమరాజు యర్రయ్యను ఆజ్ఞాపించుట	15
14.	యర్రయ్య బలిజలను బ్రతిమాలి తీసికొనివచ్చుట	16
15.	గోపాలకులు ఆవులను పేరుపేరున పిలుచుట	17
16.	గోపాలకులు ఆవులపాలు పితుకుట	18
17.	బీర్నిని జాగిలముల పూర్వజన్మ వృత్తాంతము	19
18.	కాటమరాజు బలిజలకు విందు చేయించుట	20
19.	బలిజలు కాటమరాజు పూర్వవృత్తాంతము చెప్పుట	21
20.	దక్షిణాదిని నల్లసిద్ధి రాజ్యములో మేపులు విస్తారముగా కలవని బలిజలు చెప్పుట	22
21.	గడ్డిజాతులు	22
22.	కాటమరాజు ఆలమందలతో దక్షిణాదికి తరలుట	24
23.	కాటమరాజు ఇసినేకువ్వ వద్ద మజిలీచేయుట	25
24.	ఏడునూతలపాటివద్ద చిలుకల ఆలజడికి కొన్ని ఎద్దులు చెల్లుట	26
25.	ఎద్దులు చెల్లినందుకు కాటమరాజు దుఃఖించుట	27
26.	వర్షము కురిపింపుమని కాటమరాజు ఈశ్వరుని ప్రార్థించుట	28
27.	కాటమరాజు ప్రాణత్యాగమునకు సిద్ధపడుట	29
28.	ఈశ్వరుడు కాటమరాజుకు ప్రత్యక్షమగుట	29
29.	ఈశ్వరుడు పశువుల కొరకై పాతాళగంగను పైకి తెప్పించుట	30
30.	కాటమరాజు ధనకొండకు పోయి సిరిదేవి దీవెనలు పొందగోరుట	31
31.	కాటమరాజు దొనకొండ ప్రయాణము	32
32.	అయితమరాజాదులు కాటమరాజును ఎదుర్కొనుట	35
33.	కాటమరాజు స్వాగతమునకై దొనకొండ పట్టణమును అలంకరించుట	38
34.	కాటమరాజు తనకును తన చెల్లెలు పాపనూకకును జరిగిన అన్యాయమును సిరిదేవితో చెప్పికొని దుఃఖించుట	40

35. సిరిదేవి కాటమరాజును ఓదార్చుట 44
36. కాటమరాజు దక్షిణాదికి పోవుటకై తల్లి సిరిదేవి దీవెనలు గోరుట 45
37. సిరిదేవి పాకనాటిలోని పాత పగలు జ్ఞప్తికితెచ్చి కాటమరాజును పోవలదనుట 47
38. కులపగ తీర్తునని కాటమరాజు ప్రతిజ్ఞచేయుట 47
39. పగభూములలో పశువుల మేపులు వలదని సిరిదేవి వారించుట 48
40. కాటమరాజు సిరిదేవిని దొడ్డికుడుపు కోరుట 49
41. కాటమరాజు మందకు తిరిగి వచ్చుట 51
42. కాటమరాజు అలమందలో ఆరవెల్లికి పయనమగుట 52
43. సిరిదేవి యాదవకాంతలతో కలిసి ఆరవెల్లి దొడ్డికుడుపున కేతెంచుట 53
44. దొడ్డికుడుపు వేడుకలు 55
45. యాదవకాంతలు బసవన్నను పూజించుట 56
46. సిరిదేవి వీరుల ఆయుధములను పూజింపగా అపశకునమగుట 57
47. పోచయ్య కాటమరాజుతో పంతములాడుట 57
48. వీరగంగ తన భర్తయగు కాటమరాజును చూడబోవగా బసవన్న అడ్డువచ్చుట 58
49. వీరగంగ బసవన్నను శపించుట 59
50. విందు కుడుపులు 59
51. కష్టసుఖములను కలసి అనుభవించుడని సిరిదేవి కొడుకులకు హితబోధచేయుట 60
52. సిరిదేవి కాటమరాజును దీవించుట 62
53. యాదవకాంతలు తిరిగి ధనకొండకు వచ్చుట 63
54. కాటమరాజు పాకనాటికి పయనమగుట 63
55. బసవన్నను పులిపట్టుట 64
56. పద్మరాఘవుడు పులితో నిరాయుధుడై పోరి వధించుట 64
57. కాటమరాజు పాలేటివద్ద నిలుచుట 65

10. గంగ-కాటమరాజు తరకవాదము
['గంగ తర్కము' లేక పాలేటి కథ]

		పుట
1.	పాలేటి ఒడ్డున కాటమరాజు ఆలమంద నిలుచుట	66
2.	గంగ కాటమరాజును అడ్డగించుట	67
3.	కాటమరాజు గంగకు భుక్తి పెట్టననుట	68
4.	గంగ తనకు మ్రొక్కి పూజింపుమనుట	68
5.	గంగ కాటమరాజును దక్షిణాదికి పోనివ్వననుట	69
6.	కాటమరాజు గంగను తిరిగి పొమ్మనుట	70
7.	గంగ ఆలమందపై సేసలు చల్లగా ఆవులు అల్లకల్లోల మగుట	70
8.	గంగ తన మహిమలు చెప్పుట	71
9.	కాటమరాజు ఆడశక్తికి మ్రొక్కననుట	72
10.	గంగ కాటమరాజుకు ఆర్ల పెంటరణమును జ్ఞప్తిచేయుట	73
11.	యరగడ్డపాటి పోట్లాటలో గంగకు తృప్తి కలిగింతునని కాటమరాజు అనుట	74
12.	గంగ కాటమరాజుకు అంబరీషుని సాటువ చెప్పుట	75
13.	గంగ కాటమరాజుకు వసుదేవుని సాటున చెప్పుట	78
14.	గంగ ఆవులను గగ్గోలు పరచుట	80
15.	గంగ శక్తి దేవతలను రప్పించుట	82
16.	కాటమరాజు శక్తులను ధిక్కరించి ఆలమందను ఏరు దాటించుట	83
17.	గంగ మట్టిపెయ్యను గుంటిక్రింద దాచుట	84
18.	కాటమరాజు మట్టిపెయ్యను వెదకించుట	85
19.	గంగ కాటమరాజుకు మల్లికాదేవి సాటువ చెప్పుట	85
20.	పోలురాజు గంగను ప్రార్థించుట	86
21.	గంగను కొలువుమని పోలురాజు కాటమరాజుకు కలలో చెప్పుట	87
22.	కాటమరాజు గంగకు కొలుపు చేయించుట	88
23.	కాటమరాజు పద్మనాయుడు గంగను ప్రార్థించుట	90
24.	కాటమరాజుకు గంగ పంచలింగాల వృత్తాంతమును తెలుపుట	91
25.	గంగ కాటమరాజుకు సెలవిచ్చుట	93
26.	కాటమరాజు గంగకు చెయ్యెత్తి మ్రొక్కుట	93

11. కాటమరాజు దక్షకాది ఆవులమేపు

['ఆవుల మేపులు-దక్షిణ కాండం' లేక జన్నివాడ కథ]

పుట

1. కాటమరాజు తాను సాధించిన పగలను బంధువర్గమునకు తెలుపుట 94
2. కాటమరాజు సిద్ధినాజుపై పోలురాజు పగను తీర్చుకొన గోరుట 95
3. యాదవులు నెల్లూరి భూములలో తమ కవులావులను మేపుట 96
4. కాటమరాజు తన వారికి భూరిదానము లిచ్చుట 97
5. కాటమరాజు జన్నివాడ గుంటి నెక్కుట 98
6. కాటమరాజు పద్మనాయునితో చదరంగ మాడ దలచుట 98
7. పద్మనాయుడు కాటమరాజు శౌర్యమును ప్రశంసించుట 99
8. పల్లికొండ పెరుమాళ్లు బ్రాహ్మణవేషమున కాటమరాజు వద్దకు వచ్చుట. 101
9. కాటమరాజు బ్రాహ్మణుని పూజించి బలము చూడుమని కోరుట 103
10. బ్రాహ్మణుడు యాదవ వంశ క్రమమును వివరించుట 103
11. బ్రాహ్మణుడు కాటమరాజు పూర్వజన్మ వృత్తాంతమును చెప్పుట 106
12. బ్రాహ్మణుడు జన్నివాడ గుంటి చరిత్ర చెప్పుట 108
13. కాటమరాజునకు నెల్లూరి సిద్ధిరాజుతో ఏడుతరాల పగలు గలవని బ్రాహ్మణుడు చెప్పుట 109
14. ఆలమందలను స్వేచ్ఛగా మేపుడని కాటమరాజు యాదవులకు అనుమతి నిచ్చుట 111
15. కాటమరాజు గోగణములు పాకనాటిలోని వరిచేలను వనములను ధ్వంసము చేయుట 111
16. వడ్ల జాతులు 113
17. పంట పొలములు ధ్వంసముకాగా నెల్లూరి కాపులు సిద్ధిరాజునకు కొండెములు చెప్పబోవుట 115
18. సిద్ధిరాజుల వారి కొలువుకూట వర్ణనము 116

19. కాపులు సిద్ధిరాజుతో గొల్లరాజు ఆగడములు చెప్పుట 117
20. సిద్ధిరాజు కాపులను ఓదార్చి ధనమిచ్చుట 118
21. మరి కొందరు కాపులు 'గొల్లరాజును పొడిచి మందలను కొల్లలాడింతు' మనుట 119
22. సిద్ధిరాజు కోపించి కొండెగాండ్రను కొలువు నుండి గెంటింపుడని ఆజ్ఞాపించుట 121
23. ఓరుగంటి బాసన్న సిద్ధిరాజుతో యాదవుల ప్రతాపమును చెప్పుట 121
24. సిద్ధిరాజు కొండెగాండ్రను బంధించుట 123
25. కొందరు కాపులు పట్టపు రాణి త్రిభువనదేవితో మొరపెట్టు కొందమనుట 123
26. మరి కొందరు కాపులు చిన్నరాణి కుందమాదేవితో కొండెములు చెప్ప నిశ్చయించుకొనుట 124
27. కాపులు తమ బందిగాలు మాన్పుమని కుందమాదేవితో మొరపెట్టుకొనుట 125
28. కుందమాదేవి గొల్లరాజు ఆలమందలను పొడిపింతునని కాపులకు అభయమిచ్చుట 126
29. కుందమాదేవి తన అన్న పడవీటి భావరాజును రప్పించుట 127
30. కుందమాదేవి తాను విషము పుచ్చుకొందునని అన్నలను బెదరించుట 128
31. పడవీటి భావరాజు చెల్లెలిని బుజ్జగించి కోరికను తెలుపు మనుట 128
32. గొల్లరాజు ఆవులను వేయించుమని కుందమాదేవి అన్నను కోరుట 130
33. పాపకార్యము తలపెట్టిన చెల్లెలిని భావరాజు దూషించుట 131
34. కుందమాదేవి ఆలుక 132
35. గొల్లరాజు మందలను పొడిచి వత్తుమని కోయబోయలు కుందమాదేవిని ఓదార్చుట 133
36. కుందమాదేవి కోయబోయలకు ధైర్యము చెప్పి ఏడువారాల సొమ్ములిచ్చి పంపుట 133

37. గొల్లరాజు పశువులకు హాని కలుగరాదని సిద్ధిరాజు భావరాజును హెచ్చరించుట 134
38. ఆవులను వేయుటకై బోయలు భావరాజు సెలవు కోరుట 136
39. భావరాజు బోయలను మందలించుట 137
40 కుందమాదేవి తన పెంపుడు చిలుకచే కాటమరాజు ఆలమందలను బెదరగొటించుట 138
41. కాటమరాజు ఆనతిపై పద్మనాయుడు చిలుకను బాణముతో కొట్టుట 139
42. దెబ్బతిన్న చిలుకను చూచి కుందమాదేవి దుఃఖించుట 142
43. కుందమాదేవి బోయలకు రహస్యముగా జాబులంపుట 143
44. బోయలు మాటుగా కాటమరాజు ఆలమందను చేరుట 143
45. గోపాలకులు ఆవుల ఆదమరచి పెన్నలో ఈదులాడు చుండుట 144
46. బోయలు ఆలమందలను వేయుట 145
47. గాయపడిన ఆవులరక్తము వరదలై పారుట 147
48. గాయపడిన ఆవులు ఎద్దులు జన్నివాడ గుంటి చుట్టును చేరుట 149
49. గాయపడిన ఆలమందను చూచి కాటమరాజాదులు అడలుట 150
50. గోసంగులు యాదవులపై కోపించి నెల్లూరును ముట్టడింతుమనుట 151
51. ఆవులన్న యాదవులను శాంతపరచుట 151
52. యాదవులు ఆలమందకు తగిలిన బాణములు తీసి భద్రపరచుట 152
53. చనిపోయిన ఆవులను ఎద్దులను చూచి కాటమరాజు శోకించుట. 153
54. గాయపడిన పశువులు పగ తీర్చుకొనుటకే ప్రతికియున్నవని కాటమ రాజు చెప్పుట, 154
55. చనిపోయిన ఆవులను ఎద్దులను యాదవులు కైలాసము పంపుట. 155
56. చనిపోయిన పశువులు రంకెలు వేయగా కాటమరాజు వానికి అభయ మిచ్చుట. 156
57. కాటమరాజు గొల్లెనలు ఎత్తించి కొలువు దీరుట. 157
58. సిద్ధిరాజును తోడితెమ్మని కాటమరాజు కంపటీలను పంపుట 158
59. సిద్ధిరాజు గొల్లరాజును చూచుటకై బయలుదేర బోవుట 160

60. గొల్లరాజును చూడబోవలదని కుందమాదేవి భ ర్తను వారించుట 161
61. తాను దుస్వప్నము కంటినని కుందమాదేవి భ ర్తతో చెప్పుట 162
62. సిద్ధిరాజు తనకు మారుగా పరివారమును పంపుట 165
63. సత్యమును పలికించుడని యాదవులు సిద్ధిరాజు పరివారమును సవాలు చేయుట 166
64. కుందమాదేవి పెంపుడు కొడుకు పిన్నయ్య సత్యప్రమాణము చేసి చచ్చుట 167
65. తిక్కన మంత్రి పిన్నయ్యను తిరిగి బ్రతికించుట 168
66. ఆవులను వేసిన బాణములను యాదవులు తిక్కన మంత్రికి చూపుట 168
67. దేవతలు యాదవుల యెడ పక్షపాతులై యున్నారని తిక్కనమంత్రి నిందించుట 169
68. శివభక్తుల శాస్త్రములు చెప్పి తిక్కన మంత్రి యాదవుతను నిరు త్తరులను చేయుట 170
69. గోసంగి వీరులు బోయల తలలు నరికి తెచ్చి సత్యము పలికించుట 172
70. సిద్ధిరాజు బలములు పారిపోవుట 174
71. చెల్లెలి మాటలు విని భావరాజు గోహత్య చేయించెనని ప్రజలు సిద్ధిరాజుతో చెప్పుట 175
72. సిద్ధిరాజు భావరాజును బోయలను బంధించుట 175
73. నెల్లూరును ముట్టడింతుమని గొల్లరాజులు సిద్ధిరాజుకు జాబులంపుట 176
74. యాదవుల శ క్తిని తలచుకొని సిద్ధిరాజు భయపడుట 177
75. మేడ యెక్కచుండగా సిద్ధిరాజుకు గోహత్య గోరుచుట్టుకొనుట 179
76. సిద్ధిరాజు తన తల్లి గుణమతిదేవి నగరుకు వెళ్లుట 180
77. కుందమాదేవిని విడిచి త్రిభువనదేవిని వీలుకొనుమని తల్లి కుమారునికి చెప్పుట 181

78. త్రిభువనదేవి సౌందర్య వర్ణన 182
79. త్రిభువనదేవి పోలేరమ్మను పూజించి వరములను బడయుట 183
80. యాదవులు నెల్లూరి కోటను ముట్టడించి ధ్వంసము చేయుట 185
81. పాకనాటిని ధ్వంసము చేసి కాటమరాజు యుద్ధపాడులో గుడారము లెత్తించుట. 186

12. భట్టు రాయబారము
(కల్లి రాయభారము)

పుట
1. నల్లసిద్ధిరాజుభట్టు కాటమరాజును దీవించుట 188
2. కాటమరాజుభట్టు కొమారబంగారము సిద్ధిరాజు భట్టును కులగోత్రములు అడుగుట 188
3. సిద్ధిరాజు భట్టు రాజశ్యంగావళి తన వృత్తాంతము చెప్పుట 189
4. కొమార బంగారము రాజశ్యంగావళిని వచ్చిన పనియేమని ప్రశ్నించుట 191
5. రాయశ్యంగావళి పుల్లరి అడుగుట 192
6. కొమార బంగారము యాదవుల సత్యసంధతను నిరూపించి పుల్లరి నిచ్చుటకు నిరాకరించుట 194
7. దేవతలు యాదవ పక్షపాతము వహించిరని రాయశ్యంగావళి ఆరోపించుట 196
8. సిద్ధిరాజు యాదవుల ఆవులను బోయలచే వేయించెనని కొమార బంగారము ఆక్షేపించుట 198
9. రాయశ్యంగావళి సిద్ధిరాజుల యుద్ధ పరాక్రమము ప్రశంసించుట 200
10 కొమార బంగారము యాదవ వీరుల పరాక్రమమును పొగడుట 201
11. రాయశ్యంగావళి యాదవ వీరులను కించపరచుట 203

12. కొమార బంగారము యాదవులను పురాణ పీరులకో పోల్చి చెప్పుట 205
13. యాదవుల నమ్మకద్రోహమును రాయశ్యంగావళి ఆక్షేపించుట 206
14. కాటమరాజు ఛప్పన్న దేశములను జయించిన మహావీరుడని కొమర బంగారము చెప్పుట 208
15. రాయశ్యంగావళి కొమార బంగారము మాటలను అతిశయోక్తులనుట 210
16. కొమార బంగారము యాదవ వీరుల పరాక్రమమును పేరు పేరున ప్రశంసించుట 212
17. రాయశ్యంగావళి యాదవులను గేలిసేయుట 216
18. కొమార బంగారము రాయశ్యంగావళిని దూరుట 218
19. రాయశ్యంగావళి సిద్ధిరాజులను పాండవులతో పోల్చుట 220
20. యర్రయ్య నెల్లూరును ముట్టడించుటను, పద్మరాహువుడు కుందమాదేవి చిలుకను కొట్టుటను కొమార బంగారము జ్ఞప్తిచేయుట 221
21. రాయశ్యంగావళి గొల్లల వెంగలితనమును పరిహసించుట 225
22. కాటమరాజు కోపించి సిద్ధిరాజుభట్టును శిక్షింప నెంచుట. 227
23. దూత అవధ్యుడని పద్మనాయుడు కాటమరాజును వారించుట. 227
24. కొమార బంగారము గొల్లల గొప్పతనమును కీర్తించుట 228
25. కాటమరాజు సిద్ధిరాజుభట్టుకు కట్నములిచ్చి అంపుట 230
26. ఫలశ్రుతి 230

13. కోటపాటి తాటి వృక్షం తెచ్చే కథ

1. సిద్ధిరాజు పంపిన భట్టురాయభారము విఫలమగుట 231
2. కోటపాటి నుండి తాటికమ్మను తెమ్మని కాటమరాజు చుట్టువారి యర్రయ్యను నియోగించుట 231
3. యర్రయ్య తాటికమ్మ కొరకు కోటపాటికి బయలుదేరుట 233
4. తాటి వృక్షమును కాచుచున్న రాక్షసిని, పండిని, గండు చీమను యర్రయ్య జయించుట 233

5. యర్రయ్య కమ్మకు మారుగా తాటివృక్షమునే పెకలించుకొని వెను దిరుగుట 234

6. కోటపాటి రాజు యర్రయ్యను అడ్డగించి పరాభూతుడగుట 235

7. తాటి వృక్షమును పెకలించి తెచ్చిన యర్రయ్యను కాటమరాజాదులు ప్రశంసించుట 236

8. కాటమరాజు అయితమ రాజాదులకు యుద్ధమునకు సాయము రమ్మని లేఖలు వ్రాయుట 237

9. కాటమరాజు కాలారిచే కమ్మలను దొనకొండకు పంపించుట 238

10. దొనకొండ పురవర్ణనము 238

11. కాలారి కమ్మలను అయితమ రాజునకు సమర్పించుట 242

12. సిరిగిరమ్మ మాత్రమే కమ్మలను చదువగలదని అయితమరాజు మంత్రి చెప్పుట 243

13. అయితమరాజు కమ్మల శుభాశుభములను గూర్చి ప్రశ్నచూచుట 244

14. శకున ఫలితము యుద్ధమని పల్లికొండ వీష్యము చెప్పుట 245

15. కాటమరాజు పల్లికొండకు వ్రాసిన జయలేఖను సిరిగిరమ్మ చదువుట 245

16. కాటమరాజు సిరిదేవికి వ్రాసిన జయలేఖను సిరిగిరమ్మ చదువుట. 246

17. కాటమరాజు అయితమ రాజాదులకు వ్రాసిన లేఖను సిరిగిరమ్మ చదువుట 247

18. యుద్ధ లేఖలను వినిన సిరిదేవి శోకమున మూర్ఛిల్లుట 249

19. అగుమంచి తన తల్లియగు సిరిదేవి పక్షపాతమును ఆక్షేపించుట 249

20. జయలేఖలు విని సంతసించిన అయితమరాజు యుద్ధ సన్నద్ధుడగుట 251

21. మేడబెట్టిన పాపనూకను తోడితెమ్మని అయితన్న బాలరాజులను నియోగించుట 253

22. పాపనూక మేడదిగిరా నిరాకరించుట 254
23. రణమున కేగనున్న అయితమ రాజును తల్లి సిరిదేవి దీవించుట 255
24. అయితమరాజు ధనకొండ పరిపాలనను తన చెల్లెలు అగుమంచికి ఆప్పగించుట 257
25. అయితమరాజు ముమ్మయ్య పోచయ్యలను బుజ్జగించి రాణివాస రక్షణకు నియమించుట 257
26. అయితమరాజాదులు దండుతో యరగడ్డపాటికి పయన మగుట 258
27. అయితమరాజు దండు పాలేట నిలచుట 261
28. కాటమరాజుభట్టు వచ్చి అయితమరాజు దండును ప్రశ్నించుట 262
29. అయితమరాజు భట్టు తమ వృత్తాంతమును దెలుపుట 262
30. కాటమరాజు వచ్చి పల్లికొండ అయితమరాజాదులను సంభావించుట 263

14. వేడుక బొంగరాల కథ

1. అవతారిక 266
2. ముమ్మయ్య పోచయ్యలు వేడుక బొంగరాలాడుట 266
3. ముమ్మయ్య పోచయ్యలు దేవతా బొంగరాలిమ్మని సిరిదేవి కొమరక్కలను కోరుట 267
4. అశుభములను తెచ్చెడి దేవతా బొంగరాలను ఆడవలదని సిరిదేవి కొమరక్కలు బాలురకు హితవు చెప్పుట 267
5. అగుమంచి దేవతా బొంగరాలు తెచ్చి బాలురకిచ్చుట 269
6. బాలురు సంగడీలతో కలిసి పందెముల చవికెను వెళ్ళుట 269
7. బొలగరాలాట ప్రారంభము 271
8. సంగడీలను ఉద్దీబుగా సమకూర్చుట 272
9. పురస్త్రీలు బొంగరాలాటను వేడుకతో చూచుట 272
10. పందెము కట్టుమని పోచయ్య ముమ్మయ్యను సవాలు చేయుట 273

11. పందెము వలదని ముమ్మయ్య పోచయ్యకు హితవు చెప్పుట 274
12. పందెము ఒడ్డుమని పోచయ్య ముమ్మయ్యను బలవంతము చేయుట 275
13. ముమ్మయ్య తన పచ్చల కంఠమాల విలువను చెప్పుట 276
14. పోచయ్య తన తులసి వనమాల మహిమను పొగడుట 277
15. వలురాజునకు తులసి తీర్థము పోయుట 278
16. సింహాద్రి రాజునకు తులసి తీర్థము పోయుట 278
17. పెద్దిరాజునకు తులసి తీర్థము పోయుట 279
18. యరనూకరాజునకు తులసి తీర్థము పోయుట 279
19. నలనూకరాజునకు తులసి తీర్థము పోయుట 280
20. పోలురాజునకు తులసి తీర్థము పోయుట 280
21. కల్లందుల పోలినేనికి తులసి తీర్థము పోయుట 281
22. యరగడ్డపాడులో బాలరాజులకు తులశి తీర్థము అవశ్యకమనుట 282
23. బాలురు పందెపు బొంగరము లాడుట 282
24. ముమ్మయ్య వేసిన బొంగరము కోమటి అచ్చమ్మ కాలితో దిగబడగా ఆమె మూర్ఛిల్లుట 283
25. ముమ్మయ్య అచ్చమ్మకు ఉపచారములు చేయుట 283
26. అచ్చమ్మ ముమ్మయ్యను దూరుట 284
27. ముమ్మయ్య తన అన్నల వార్తలు చెప్పుమని అచ్చమ్మను కోరుట 285
28. అన్నల వార్తలు సిరిదేవికి తెలియునని అచ్చమ్మ చెప్పుట 286
29. బాలురు అచ్చమ్మను ఆమె అత్తవారింట దించుట 287
30. సిరిదేవి కొలువుదీరుట 287
31. బాలురు అన్నలవార్తలు చెప్పుమని సిరిదేవిని నిర్బంధించుట 288
32. సిరిదేవి బాలురను మభ్యపెట్టజూచుట 288
33. తమ్ము దీవించి పాలేటికి పంపుమని బాలురు సిరిదేవికి ఆనలు పెట్టుట 290
34. ఆయుధములు చూపి సిరిదేవి బాలురను భయపెట్టజూచుట 292
35. అలుగులపోలు చూచి బాలురు వీరాలాపము లాడుట 292

36. బాలురను యుద్ధమునచు పంపుమని అగుమంచి తల్లికి చెప్పుట 295
37. బాలురను యుద్ధమునకు పంపజాలక సిరిదేవి దుఃఖించు 296
38. అగుమంచి తల్లికి ధైర్యము చెప్పుట 298
39. సిరిదేవి బాలురను దీవించుట 299
40. ముమ్మయ్య పోచయ్యలు పాలేటికి ప్రయాణమగుట 300
41. శకునములు. 301

15. యర్రగడ్డపాటి పోట్లాట

1. అవతారిక

మొదటి కాండము

'తిక్కనామాత్యుని కథ' లేక 'చల్లవారి జగడము'

2. కాటమరాజు యరగడ్డపాటిలో కొలువుదీరియుండుట 302
3. నెల్లూరినుండి భట్టు రాయబారము పచ్చుట 304
4. కాటమరాజు వైముఖ్యము 304
5. కాటమరాజు యుద్ధమునకు సిద్ధమగుట 306
6. సిద్ధిరాజు యుద్ధమునకు సిద్ధమగుట 309
7. తనను రణమునకు పంపుమని ఖడ్గతిక్కన నలసిద్ధి నర్థించుట 314
8. ఖడ్గతిక్కన రణమున కేగుట 316
9. చల్ల పిన్నమనేడు ఖడ్గతిక్కనను చంపక విడుచుట 317
10. ఖడ్గతిక్కన విరుగు 318
11. తండ్రి సిద్ధనమంత్రి ఖడ్గతిక్కనను దూరుట 318
12. పురజనులు ఖడ్గతిక్కనను అవహేళన చేయుట 319
13. భార్య ఖడ్గతిక్కనను అవమానించుట 320
14. తల్లి ఖడ్గతిక్కనను పోటుమాటలాడుట 320
15. ఖడ్గతిక్కన ప్రతినబూని కదనమున కురుకుట 321
16. బ్రహ్మ రుద్రయ్య పిన్నమనేని శంకబాపుట 323

17. బ్రహ్మ రుద్రయ్య ఖడ్గ తిక్కన్నలు ద్వంద్వ యుద్ధములో మడియుట 323
18. బ్రహ్మరుద్రయ్య మ్మతికి పిన్నమనీడు దుఃఖించుట 326
19. సిద్ధన మంత్రి రణభూమికేగి ఖడ్గతిక్కన కండలను ఏరి తెచ్చుట 327
20. ఖడ్గతిక్కన సతి సాగుమానము చేయుట 328
21. నలసిద్ధిరాజు వీరపరివారముతో రణభూమి కేగుట 329
22. చల్ల పిన్నమనీడు తన వారిని హెచ్చరించుట 330
23. కొమార సిద్ధిరాజు రణమున నిహతుడగుట 333
24. కస్తూరి సిద్ధిరాజు కదనమున కుమకుట 335
25. చల్ల పిన్నమనీడు, సోదరులు యుద్ధమున మడియుట 335

రెండవ కాండము

బొల్లావు జగడము

26. నల సిద్ధిరాజు పోరునకు తలపడుట 337
27. నల సిద్ధిరాజు సేనలో అపశకునము లగుట 338
28. సంధ్య గోపాలుడు శకునములను విప్పి చెప్పుట 338
29. సంధ్య గోపాలునితో వీరనాయకులు ప్రలాపించుట 339
30. నల సిద్ధిరాజు వీరనాయకులను అప్రమత్తులై యుండగోరుట 340
31. యాదవులు బొల్లావును అలంకరించుట 342
32. బొల్లావును ప్రార్థించుట 343
33. బొల్లావు యుద్ధము 345
34. బొల్లావు రాగా సేనలు పరుగువారుట 353
35. చెదరి పారిన సేన సిద్ధిరాజుతో మొరపెట్టుట 356
36. సంధ్య గోపాలుడు ఘంట వృత్తాంతము తెలుపుట 357
37. సిద్ధిరాజు వీరులను బొల్లావు మీదికి పంపుట 359
38. మాయోపాయమున బొల్లావు వీరులను మడియించుట 360
39. పారిచి వీరులు బొల్లావును రాజు నెదుట ప్రశంసించుట 363
40. సిద్ధిరాజు మండిపడి బొల్లావుపైకి బోయలను పంపుట 364

41. బొల్లావు మీదికి బోయ లెగపడుట 365
42. బొల్లావుకు వైకుంఠ ప్రాప్తి 367
43. బొల్లావు దివికేగిన వార్త బోయలు సిద్ధిరాజుకు విన్నవించుట 368

మూడవ కాండము

బీరినీడు యుద్ధము

44. సిద్ధిరాజు యాదవుల నోడింప నాలోచించుట 869
45. సిద్ధిరాజు రాక విని బీరన్న గోసంగుల పిలిపించుట 370
46. గోసంగులు బీరన్నను చేరి కీర్తించుట 372
47. బీరన్న గోసంగులతో అయితన్నను దర్శించుట 373
48. వీరభద్రుని ప్రార్థించి బీరన్న బీరము సూపుట 375
49. భీమన్న సిద్ధిరాజుకు బీరన్న నెరిగించుట 377
50. బీరన్న శక్తికి నలసిద్ధి బ్రమయుట 378
51. బీరన్న నలసిద్ధి పైకి నడచుట 379
52. సిద్ధిరాజు సరదార్ల పరాకు బాపుట 381
53. గోసంగి మూకలు, బీరన్న వైకుంఠమున కేగుట 382
54. నల్లసిద్ధి కొప్పుకొండలో దాగబోవుట 382
55. కొప్పుకొండలో కొమ్ము కనినేడు తారసిల్లుట 384

నాల్గవ కాండము

కరియావుల రాజు యుద్ధము

56. అయితమ రాజాదులు నలనన్న కడకు వచ్చుట 386
57. కరియావుల రాజు యుద్ధ సన్నద్ధుడగుట 387
58. జగన్నాథునికి నలనన్న అప్పనములు సమర్పించుట 389
59. అల్లు దాడెన్న కటకమునకు ప్రయాణమగుట 391
60. పల్లికొండ పగల నేర్పాటు చేయుట 391

		పుట
61.	అయితమరాజు భట్టుతో నలసిద్ధికి కబురుచేయుట	392
62.	కాటమరాజు–సిద్ధిరాజుల బలములు రణమున కలియుట	393
63.	కాటమరాజు పద్మరాఘవుడు సొగటాలాటలో పంతములు తెలియుట	395
64.	కరియావులరాజు యరసిద్ధిరాజును వధించుట	397

ఐదవ కాండము -బాలరాజుల యుద్ధము

65.	పోచయ్య పగతుర తలలు ఖండించుట	398
66.	పోచయ్య పంతమునకు నలనన్న మెచ్చుట	399
67.	ముమ్మయ్య మృతికి పోచయ్య విచారించుట	401
68.	పోచయ్య ఉగ్రుడై విజృంభించుట	403
69.	యుద్ధములో యాదవులు అలసి ఆవులన్న కదకేగుట	405
70.	నలనన్న యాదవులను ఓదార్చుట	406

ఆరవ కాండము

ఆవుల యెద్దుల జగడము-- యర్రయ్యల యుద్ధము

71.	నలనన్న పల్లికొండతో తమపాటు విచారించుట	408
72.	పల్లికొండ పంతము చెప్పుట	408
73.	పాపసిద్ధిరాజు తన దండుతో పయనమై వచ్చుట	409
74.	సంధ్య గోపాలుడు పాపసిద్ధికి సమయము చెప్పుట	411
75.	సంధ్య గోపాలుని మాటలకు వీరులు చప్పరించుట	411
76.	ఆవులు లేగలు అందరిని అదిరించుట	413
77.	పల్లికొండ యర్రయ్యతో పంపులేర్పరచుట	415
78.	యర్రయ్య యెద్దులను ఆవులను ఆహ్వానించుట	416

79. ఆవులు ఎద్దులు యుద్ధము సేయుట 418
80. ఆవుల యెద్దుల పోరునకు దేవతలు హర్షించుట 421
81. యర్రయ్య కలియబడి పాపసిద్ధిరాజు పనిపట్టుట 421

ఏడవ కాండము -కాటమరాజు యుద్ధము

82. కాటమరాజు పద్మరాఘవుడు యుద్ధమునకు సిద్ధమగుట 424
83. భక్తిరన్న రాలేదని పశువులన్న తలపోయుట 424
84. భక్తిరన్న రాకనుగూర్చి పల్లికొండ చెప్పుట 425
85. పశుపతి పల్లికొండ సెలవు వేడుట 426
86. నలనన్న రణమునకు నడచుట 427
87. నలనన్న రూపమును చూచి నలసిద్ధి ఆశ్చర్యపడుట 428
88. కాటమరాజు నలసిద్ధి కయ్యమున గలియుట 428
89. సిద్ధిరాజు మడియగా చింకర్ల భీమన పద్మరాఘవునితో పోరుట 431
90. యుద్ధభూమి వర్ణన 432
91. యాదవుల గెలుపునకు హరిహరులు మెచ్చుట 434
92. భక్తిరన్న వచ్చువరకు రణరంగమును వీరగంగ కాచియుండుట 435

16. అగుమంచి కథ

పుట
1. అవతారిక 437
2. పోలురాజు సంతానము 437
3. అగుమంచి సౌందర్యవర్ణన 438
4. అగుమంచి గుణములు 439
5. అగుమంచి రెడ్డను పిలువనంపుట 440
6. పాలేటినుండి అన్నల వార్తలు రాలేదని అగుమంచి శివరాత్రి జంగమార్చన చేయనెంచుట 441

7. శివరాత్రి తమయింట అచ్చిరాలేదని కొమరమ్మ అగుమంచిని వారించుట 443

8. అన్నల వార్తలు తెలిసికొనుటకై అగుమంచి గంగను వేడదలచుట 444

9. కొమరమ్మ బ్రాహ్మణులను పిలిపించుట 445

10. జంగమార్చనకు ఏర్పాట్లు చేయుడని అగుమంచి పెద్దలను ఆజ్ఞాపించుట 446

11. అగుమంచి తల్లి నగరుకు వచ్చుట 449

12. వదినలతో కలిసి అగుమంచి శివరాత్రి ఒక్కపొద్దుండుట 449

13. యాదవకాంతలు నల్లచెరువులో మాఘస్నానములు చేయుట 451

14. అగుమంచి జంగమార్చన చేయుట 451

15. అగుమంచి శివుని పూజించుట 453

16. శివుడు కళతప్పి ఎరుపెక్కుట 454

17. పాలేటి రణమున అన్నలు చెల్లుదురని అగుమంచి ఏష్యము చెప్పుట 454

18. అగుమంచి శివాది దేవతలను ప్రార్థించుట 455

19. శివరాత్రి జాగరము 456

20. గంగకు వేటలు బోనాలు తెండని సిరిదేవి చాటింపు వేయించుట 458

21. అగుమంచి వీరగంగతో పగడసాలాడుట 460

22. అగుమంచికి శిరసంటుటకై సిరిదేవి కోడండ్రు నిరాకరించుట 461

23. అగుమంచికి శిరసంటుటకై సిరిగిరమ్మ సిద్ధపడగా అపశకునమగుట 463

24. అగుమంచి శకున ఫలితము చెప్పుట 464

25. అగుమంచి స్నానవర్ణము 464

26. స్నానపు నీరు పనసలకు నిమ్మలకు పారుట 465

27. శివరాత్రి స్నాన ఫలితముగా తన తండ్రి అన్నలు రణమున చెల్లరని కొమరక్క అగుమంచితో చెప్పుట 466

28. అగుమంచి తన అన్నలకు కీడును శంకించుట 468

29. దాదులు అగుమంచిని శృంగారించుట 469

30. అగుమంచి తన అన్నలిచ్చిన చీరలు సొమ్ములు ధరింపగా అవి అపశకునముగా సొంపు దప్పుట 470

31. భక్తిరన్న రాక సూచన 470

32. కాటమరాజు మరణ సూచన 471

33. అయితన్న మరణ సూచన 472

34. భట్టావులన్న మరణ సూచన 472

35. కరియావులన్న మరణ సూచన 473

36. యర్రయ్య మరణ సూచన 474

37. ముమ్మయ్య మరణ సూచన 474

38. బసవన్న మరణ సూచన 475

39. బీరిసిని మరణ సూచన 477

40. అగుమంచి తన భర్త యిచ్చిన చీరలు సొమ్ములు ధరింపగా అవి శుభసూచకముగా సొంపు మీరుట 477

41. తనకు సాగుమానము లభించునని అగుమంచి ఏష్యము చెప్పుట 478

42. గంగను దర్శించుటకై అగుమంచి యాదవ కాంతలను పిలువనంపుట 479

43. గంగను పూజించుటకై అగుమంచి యాదవ కాంతలతో బయలు దేరుట 481

44. అగుమంచి గంగను శృంగారించుట 482

45. అగుమంచి గంగకు పాలు పోయగా అది రక్తమగుట 484

46. అగుమంచి గంగకు బోనాలు పెట్టుట 484

47. యాదవ కాంతలు గంగకు నివాళి నిచ్చుట 485

48. తన అన్నల క్షేమమును తెలుపుమని అగుమంచి గంగను ప్రార్థించుట 486

49. గంగ దుఃఖించుట 488

50. ఆగుమంచి గంగను దూరుట 489
51. యాదవ కాంతలు తిరిగి నగరుకు వచ్చుట 491
52. యాదవ కాంతలు ఆగుమంచిని ఓదార్చుట 492
53. గంగ ఆగుమంచికి కల చెప్పుట 493
54. ఆగుమంచి తల్లి నగరుకు వెళ్ళుట 496
55. ఆగుమంచి వదిన వీర గంగతో తన కల చెప్పుట
వీరగంగ కల విప్పి యాదవ వీరుల మరణమును తెలుపుట 500

17. భక్తిరన్న కథ

పుట

1. ప్రార్థన 510
2. భక్తిరన్న శ్రీశైల పర్వతముపై జపము చేయుట 510
3. తరమునాటి పెద్దలు తమకు గయలో పిండ ప్రదానము
చేయుమని భక్తిరన్నను కోరుట 511
4. భక్తిరన్న కాశియాత్రకు పోదలచి ధనకొండకు వచ్చుట 511
5. సిరిదేవి భక్తిరన్నను కాశికి పోవలదనుట 513
6. భక్తిరన్న తల్లిని కవిలెలు తెమ్మనుట 513
7. భక్తిరన్న కవిలెలు చూచి ఏష్యము చెప్పుట 514
8. పాపనూకను దయతో చూడుడని భక్తిరన్న బంధువులకు చెప్పుట 514
9. భక్తుడు కాశికి బయలు దేరుట 515
10. భక్తుడు మార్గమధ్యమున పుణ్యక్షేత్రములు దర్శించుట 516
11. భక్తిరన్న కాశి చేరి అచటి దైవములను సేవించుట 518
12. భక్తుడు గయకు వచ్చి శ్రాద్ధము లాచరించుట 519
13. భక్తిరన్నకు స్వర్గస్థులైన పెద్దలు కనిపించుట 520
14. ముమ్మయ్య పోచయ్యలు పిండములకై చేతులు చాచుట 523
15. బాలుర మృతికి భక్తిరన్న దుఃఖించుట 524
16. భక్తిరన్న దొనకొండకు మరలుట 524

17. భక్తిరన్న విశ్వేశ్వరుడిచ్చిన రథముపై దొనకొండ చేరుట 525
18. సిరిదేవి నగరులో భిక్షము గొనుడని భక్తిరన్న శిష్యులను బంపుట 526
19. భక్తిరన్న అర్ధరాత్రివేళ సిరిదేవి నగరుకు భిక్షకై వచ్చుట 527
20. సిరిదేవి కోడండ్రు అన్నము లేదనుట 527
21. భక్తిరన్న భార్య మేడాంబ తనయింట అన్నము కలదనుట 528
22. భక్తిరన్న మేడాంబ తెచ్చిన అన్నముపై విభూతిచల్లి వెడలుట 529
23. అయ్యగారికి ఎంగిలి అన్నము పెట్టబోతివని సిరిదేవి కోడలిని మందలించుట 529
24. ఉడికిన అన్నపు మెతుకులను మొలకెత్తించుమని సిరిదేవి కోడలిని పరీక్షించుట 530
25. సిరిదేవి కోడలికి గౌతమ సాటువ చెప్పుట 530
26, గౌతముడు పశులను మట్టి విడిచి పొమ్మనుట 531
27. గౌతముడు మట్టిని నరికించుట 532
28. వేయించిన విత్తనములను గౌతముడు మొలకెత్తించుట 533
29. మేడాంబ అన్నపు మెతుకులు మొలకెత్తించుట 534
30. సిరిదేవి తాను నోచిన నోములు కోడలికి చెప్పుట 534
31. సిరిదేవి కుష్ఠు జంగమును తెచ్చి పూజించుట 536
32. సిరిదేవికి శివుడు ప్రత్యక్షమగుట 537
33. భక్తిరన్న పుట్టుక 538
34. సిరిదేవి భక్తిరన్నను నగరికి పిలపించుట 538
35. సిరిదేవి భక్తిరన్నను గుర్తింపలేక పోవుట 539
36. యరణప్ప భక్తిరన్నను గుర్తించుట 540
37. పాపనూక ఎచ్చట నున్నదని భక్తిరన్న అడుగుట 540
38. యరణప్ప భక్తిరన్నకు పాపనూక వృత్తాంతము చెప్పుట 541
39. పాపనూకను మేడ బెట్టినందులకు భక్తిరన్న దుఃఖించుట 542
40. యాదవ కాంతలు కాశితీర్థమును గొని పాపనూక మేడకు పోవుట 543

41. పాపనూక మేడదిగి రాననుట 544
42. భక్తుడు ముసి నదివద్ద గాయపడిన బసవన్నను చూచుట 544
43. భక్తిరన్న బసవన్నను అనునయించి ధనకొండకు పంపుట 545
44. భక్తిరన్న పాలేరు దాటి యుద్ధరంగమును చేరుట 545
45. భక్తిరన్న యాదవులు పడియున్న రణభూమిని చూచుట 546
46. భక్తిరన్న కాటమరాజు కళేబరమునుచూచి శోకించుట 547
47. తమ్ముడు అయితమరాజు కళేబరమును చూచి భక్తిరన్న దుఃఖించుట 548
48. కరియావుల రాజును చూచి శోకించుట 548
49. భట్టావుల రాజును చూచి శోకించుట 549
50. పెయ్యల యర్రయ్యను చూచి శోకించుట 549
51. తన చిన్నతమ్ముడు ముమ్మయ్యను చూచి భక్తిరన్న అడలుట 550
52. పద్మరాఘవుని కళేబరమును చూచి భక్తిరన్న శోకించుట 550
53. పుత్తమరాజును చూచి శోకించుట 551
54. అల్లుడు పోచయ్యను చూచి వగచుట 551
55. నాచకూళ్ళ నాయుని చూచి దుఃఖించుట 551
56. చట్టువారి యర్రయ్యను చూచి శోకించుట 552
57. తమ్ములను మరదులను తలచుకొని భక్తిరన్న విలపించుట 552
58. భక్తిరన్న పడియున్న పల్లికొండను అవతార మూర్తిగా కీర్తించుట 553
59. భక్తిరన్నకు శివుడు ప్రత్యక్ష మగుట 554
60. కొమ్మి కశినేడు భక్తిరన్నను చూడ వచ్చుట 554
61. చనిపోయిన యాదవ వీరులకు గంగ ప్రాణములు పోయుట 555
62. వీరకథ ఎల్లకాలము నిలుచునట్లును, యర్రగడ్డపాడు పుణ్యక్షేత్ర మగునట్లును శివుడు వరమిచ్చుట 555
63. భక్తిరన్న చాగలకొండకు వచ్చి చల్లవారికై విలపించుట 556
64. భక్తిరన్న మంగలిపాడు వచ్చి ఒరగిన బొల్లావును బీరనేనిని చూచి దుఃఖించుట 557

65. బసవన్న ధనకొండ చేరుట 558
66. యాదవకాంతలు గుండమున కాయ త్తపడుట 558
67. సిరిదేవి కొమరక్క లక్కసిరి కూటాలలో అగ్ని కాహుతి యగుట 560
68. ఆగుమంచి సాగుమానము 560
69. బసవన్న ముక్కన్ను తెరువగా ధనకొండ పట్టణము భస్మమగుట 561
70. యాదవకాంతలు కై లాసమేగుట 561

అనుబంధము – i

యరనూకరాజు కథ

[మొదటి సంపుటమున పెద్దిరాజు కథకును పోలురాజు కథకును మధ్య నుండవలసిన వీరగాథ]

1. అవతారిక 562
2. ఎరుకల పగతీర్చుటకు యరనూకరాజు వీనుగమలను నిలుచుట 562
3. యర్రభూపతి తన దళములతో యరనూకరాజుపై దండెత్తి వచ్చుట 563
4. యుద్ధమునకు కట్టాయ త్తపడుడని యరనూకరాజు తన మంత్రి పులిముద్దు రాఘవుని హెచ్చరించుట 564
5. యరనూకరాజు యుద్ధమునకు సిద్ధమగుట 564
6. ఎరుకులను శత్రువుల కప్పగించమని యరనూకసీత భర్తకుచెప్పుట 565
7. శరణాగతులను శత్రువుల కప్పగించుట అధర్మమని యరనూకరాజు భార్యకు చెప్పుట 565
8. యరనూకరాజు తన దళములతో యుద్ధమునకు బయలుదేరుట 566
9. యాదవ దళములు యర్రభూపతి దళముల నెదుర్కొనుట 567
10. యాదవ వీరులు యర్రభూపతి సోదరులను జంపుట 569

11. యర్రభూపతి తన గజబలముతో యాదవుల నెదుర్కొనుట 569
12. యాదవవీరులు యర్రభూపతి గజబలమును మట్టుపెట్టుట 570
13. యరనూకరాజు యర్రభూపతిని చంపుట 571
14. యాదవవీరులు యుద్ధమున మడియుట 571
15. రణభూమి వర్ణన 573
16. యరనూకరాజు భట్లకు తన అడియారములిచ్చి ఇంటికి పంపుట 573
17. యరనూకసీత దుస్స్వప్నమును గనుట 574
18. యరనూకసీత యాదవకాంతలను పిలువనంపుట 574
19. యరనూకసీత యాదవకాంతల నాదరించుట 576
20. యుద్ధమున కేగిన భర్త ఏమయ్యెనో యని యరనూకసీత యాదవకాంతలతో చెప్పి చింతించుట 576
21. యరనూకసీత కల చెప్పుట-యాదవకాంతలు కల విప్పుట 578
22. భట్టావులరాజు గరిడిలో సాము చేయుట 579
23. భట్టు అడియారములను తెచ్చి యరనూకసీత కిచ్చుట 580
24. గరిడిలోనున్న భట్టావులరాజుకు భట్లు అతని తండ్రి మరణవార్తను చెప్పుట 582
25. భట్టావులరాజు దుఃఖించుట 582
26. భట్టావులరాజు తల్లి నగరుకు వచ్చుట 583
27. యరనూకసీత తన భర్త అడియారములతో సాగుమానము సేయ సిద్ధపడుట 584
28. రణభూమి కేగి తండ్రి కళేబరమును తెత్తునని భట్టావులరాజు ప్రతిన సేయుట 584
29. రణభూమికేగవలదని యరనూకసీత కుమారుని వారించుట 585
30. భట్టావులరాజు తల్లికి ధైర్యము చెప్పి తన్ను దీవించి పంపుమనుట 586
31. యరనూకసీత కుమారుని దీవించి పంపుట 587
32. పరివారమును వెనుకకుపంపి భట్టావులరాజు ఒంటరిగా యుద్ధభూమికేగుట 588
33. యుద్ధభూమి వర్ణన 589

34. భట్టావులరాజు రణభూమిలో తండ్రి కళేబరమునకై వెదుకుట 590
35. భట్టావులరాజు కనకనందులపెంట రణములో మరణించిన మామలను చూచుట 590
36. ఏకవీరపెంట రణభూమి వర్ణన 591
37. భట్టావులరాజు తండ్రిని గానక ఏకవీరను ప్రార్థించుట 592
38. భట్టావులరాజుకు ఏకవీర ప్రత్యక్షమగుట 593
39. భట్టావులరాజు ఏకవీరతో తరకవాదము చేయుట 593
40. ఏకవీర భట్టావులరాజుకు తండ్రి కళేబరమును చూపుట 595
41. తండ్రి కళేబరమును చూచి భట్టావులరాజు దుఃఖించుట 596
42. ఏకవీర యరనూకరాజునకు ప్రాణము లిచ్చుట 598
43. యరనూకరాజు పుత్రునితో సంభాషించుట 598
44. యరనూకరాజాదుల కళేబరములను ఏకవీర పట్టణమునకు చేర్చుట 601
45. తండ్రిని తెచ్చితినని భట్టావులరాజు తల్లికి నివేదించుట 602
46. యరనూకసీత భర్త కళేబరమును చూడవచ్చుట 604
47. యరనూకసీత పలపోత 605
48. సాగుమానము చేయుటకై గుండమును త్రవ్వుడని యరనూకసీత ఆజ్ఞాపించుట 606
49. భట్టావులరాజు తండ్రికి దహనసంస్కారము చేయుట 607
50. యరనూకసీత సాగుమానమునకు ఆయత్తపడుట, 608
51. యరనూకసీత కూతురు నాగమ్మకు చనుగుడిపి ఊరడించుట 608
52. యరనూకసీత తన బిడ్డలను పెంచుమని వదిన పుల్లమ్మను కోరుట 609
53. యరనూకసీత తన బిడ్డలను భక్తిరన్న కప్పగించుమని చెప్పుట 611
54. యరనూకసీత భక్తిరన్న గుర్తులు చెప్పుట 611
55. యరనూకసీత దానధర్మములు చేయుట 612
56. యరనూకసీత సాగుమానము 613

అనుబంధము -- II

యర్రయ్య తరకవాదము

		పుట
1.	గంగ ఆలమందలను చెదరగొట్టుట	614
2.	యర్రయ్య గంగను నీ వెవరవని ప్రశ్నించుట	615
3.	గంగ తన్నెరిగించుకొని తనకు మ్రొక్క పూజ సేయుమనుట	616
4.	కాటమరాజు చిల్లర దేవతలకు మ్రొక్కడని యర్రయ్య పలుకుట	619
5.	యర్రయ్య గంగ తప్పులెన్నుట	626
6.	గంగ తన మహిమలు పొగడుకొనుట	627
7.	గంగ ఆలమందలను కలవరపరుచుట	629
8.	యర్రయ్య ఆవులెద్దులను పాలేరు దాటించుట	630
9.	గంగ మట్టిపెయ్యను దాచుట	631
10.	కాలారులు గంగవార్తలు కాటమరాజుతో చెప్పుట	637
11.	కాటమరాజు వచ్చి గంగను ధిక్కరించి పలుకుట	637
12.	గంగ తాను యాదవుల ఇలవేలుపు ననుట	639
13.	గంగను కొలువదగునని పద్మనాయుడు కాటమరాజుతో చెప్పుట	640
14.	కాటమరాజు గంగకు కొలుపులు చేసి మ్రొక్కుట	640
15.	గంగ కాటమరాజు ననుగ్రహించుట	641

అనుబంధము - III

i అలుగులు పోలు

		పుట
1.	అవతారిక	643
2.	ముమ్మయ్య పోచయ్య వేడుక బొంగరాలాడుట	643

3.	ముమ్మయ్య పోచయ్యలు దేవతా బొంగరాలిమ్మని సిరిదేవి కొమరక్కలను కోరుట	644
4.	అశుభములను తెచ్చెడి దేవతా బొంగరాలు ఆడవలదని సిరిదేవి కొమరక్కలు బాలురకు హితవు చెప్పుట	644
5.	అగుమంచి దేవతా బొంగరాలు తెచ్చి బాలురకిచ్చుట	645
6.	బాలురు సంగడీలతో కలిసి పందెముల చవికెకు వెళ్ళుట	646
7.	బొంగరాలాట ప్రారంభము	647
8.	సంగడీలను ఉద్దీలుగా సమకూర్చుట	648
9.	పురస్త్రీలు బొంగరాలాటను వేడుకతో చూచుట	648
10.	పందెము కట్టుమని పోచయ్య ముమ్మయ్యను సవాలు చేయుట	649
11.	పందెము వలదని ముమ్మయ్య పోచయ్యకు హితవు చెప్పుట	650
12.	పందెము ఒడ్డుమని పోచయ్య ముమ్మయ్యను బలవంతము చేయుట	650
13.	ముమ్మయ్య తన పచ్చల కంఠమాల విలువను చెప్పుట	651
14.	పోచయ్య తన తులసి వనమాల మహిమను పొగడుట	652
15.	బాలురు పందెపు బొంగరము లాడుట	653
16.	ముత్యాల మలిసెట్టి ముద్దుకోడలు బొంగరాలాట చూడవచ్చుట	654
17.	ముమ్మయ్య వైచిన బొంగరము కోమటి బాచమ్మ కాలిలో దిగబడుట	654
18.	ముమ్మయ్య బాచమ్మకు ఉపచారములు చేయుట	654
19.	బాచమ్మ ముమ్మయ్యను దూరుట	655
20.	ముమ్మయ్య తన అన్నల వార్తలు చెప్పుమని బాచమ్మను కోరుట	656
21.	అన్నల వార్తలు సిరిదేవికి తెలియునని బాచమ్మ చెప్పుట	657
22.	బాలురు బాచమ్మను ఆమె అత్తవారింట దించుట	657
23.	సిరిదేవి కొలువుదీరుట	658
24.	బాలురు అన్నల వార్తలు చెప్పుమని సిరిదేవిని నిర్బంధించుట	658
25.	సిరిదేవి బాలురను మభ్యపెట్టజూచుట	659
26.	బాలురు సిరిదేవిని నిలదీయుట	660

ii ముమ్మయ్య పోచయ్య బొంగరాలు

1. ముమ్మయ్య పోచయ్యలు గంగరావుల బయలులో బొంగరాలాడుటకు సిద్ధమగుట 661
2. దేవతా బొంగరాలు తెమ్మని బాలురు సిరిదేవి కడకు బోడికలను పంపుట 661
3. ప్రమాదకరమగు దేవతా బొంగరాల నిచ్చుటకు సిరిదేవి నిరాకరించుట 662
4. సిరిదేవి పలుకులకు కోపించి, బాలురు దేవతా బొంగరాలు తెమ్మని సంగడీలను పంపుట 663
5. కొమరగిరి చెప్పగా సిరిదేవి సంగడీలకు దేవతా బొంగరాలిచ్చి పంపుట 664
6. బాలురు బొంగరాలాడుటకై గంగరావుల బయలుకు వెళ్లుట 665
7. సంగడీలను ఉద్దీలుగా సమకూర్చుట 666
8. పురస్త్రీలు బొంగరాలాటను వేడుకతో చూచుట 666
9. పోచయ్య-ముమ్మయ్యలు పందెము కట్టుట 667

అనుబంధము - iv

యర్రగడ్డపాటి పోట్లాట

(ప్రత్యంతరము)

పుట
1. అవతారిక 668
2. కాటమరాజు దక్షిణ భూములలో పశువులను మేపి తిరిగి పాలేటికి వచ్చుట 668
3. కాటమరాజునకు యుద్ధశకునము లగుట 669
4. యర్రయ్య గోవు భాషాంతరములు విప్పి చెప్పుట 671

5. కాటమరాజు రణోత్సాహము 672
6. యాదవవీరుల రణసన్నాహము 672
7. తనకు కోట లేదని కాటమరాజు చింతించుట 673
8. కోట కట్టుట వీరలక్షణము కాదని పద్మరాఘవుడు చెప్పుట 674
9. చల్లవాని తోడి తెమ్మని కాటమరాజు పద్మనాయుని పంపుట 675
10. చల్ల పిన్నయ్య సాగల కొండ ఠాణ్యమును విడిచి రా నిరాకరించుట 677
11. కాటమరాజు బొల్లావు మహిమను ప్రశంసించుట 679
12. పద్మరాఘవుడు వేగర్లచే బొల్లావును వెదకించుట 680
13. వేగర్లు బొల్లావును దర్శించుట 680
14. కాటమరాజు తన పరివారముతో బొల్లావును దర్శింపనేగుట 683
15. కాటమరాజు బొల్లావును అలంకరించి పూజించుట 685
16. కాటమరాజు బొల్లావును తనకు యుద్ధమున సాయపడుమని ప్రార్థించుట 685
17. కాటమరాజు బొల్లావును తోడ్కొని వచ్చి ఠాణ్యమున నిలుపుట 687
18. పద్మనాయుడు చిల్లర ఠాణ్యములను ఏర్పరచుట 688
19. బీరినీడు గోసంగి వీరులతో కొలువుదీరుట 689
20. కాటమరాజు తనకు ఠాణ్యమీయలేదని బీరినీడు చింతించుట 690
21. బీరినీడు తన గోసంగి దళముతో కాటమరాజును దర్శింపనేగుట 691
22. బీరినీడు కాటమరాజును ఠాణ్యమడుగుట 692
23. కాటమరాజు బీరినీనికి మంగల్లిపాడు ఠాణ్యమును నిర్ణయించుట 694

అనుబంధము - V

భక్తిరన్న కథ

(ప్రత్యంతరము)

1. అవతారిక 696
2. భక్తిరన్న శ్రీశైలపర్వతము మీద జపములో నుండుట 696
3. తరమునాటి పెద్దలు తమను ముక్తి పొందించుమని భక్తి రన్నను కోరుట 697

4.	భక్తిరన్న కాశియాత్రకు పోగోరుట	698
5.	భక్తిరన్న ధనకొండకు వచ్చుట	698
6.	భక్తిరన్న తల్లి నగరుకు వచ్చుట	699
7.	భక్తిరన్న తనను కాశియాత్ర పంపుమని తల్లినడుగుట	700
8.	కాశిపోవలదని తల్లి భక్తిరన్నను బ్రతిమాలుట	700
9.	కవిలెలు తెప్పించుమని భక్తిరన్న తల్లి నడుగుట	702
10.	భక్తిరన్న కవిలెలు చూచి గత ఏష్యములు చెప్పుట	703
11.	పాపనూకను దయతో చూడుడని భక్తిరన్న చెప్పుట	704
12.	భక్తిరన్న కాశికి పయనమగుట	705
13.	భక్తిరన్న దారిలోగల పుణ్యక్షేత్రములను దర్శించుట	706
14.	భక్తిరన్న కాశిచేరి క్షేత్ర దేవతలను ప్రార్థించుట	709
యెనియొక* ప్రియముతో అయితన్న తాంబూళం అందరికి నిచ్చ
యెదమున జేర్చె పల్లికొండను కొలచిన పరివారమునకు
కొమరమ్మ పుత్తమరాజు గొబ్బున కర్పూరవిడెము కాటమరాజు యిచ్చ
వొచ్చి పల్లికొండ ఆవులన్న పల్లకీలు
తమ బావ నలనన్నకు దండంబుబెట్టె యెక్కిరి
కరియావుల రాజు కడువేట్క-[52] తో పల్లవులు తిరుమందులు వయినాన
వొచ్చి గొలువ
కరుణతో నలసన్నను కమిగిలించు ఆ తమ్ములు గలసి అశ్వాల నెక్కి-
కొనెను బొలరాజులు యేలేటి పట్నానికి
వల్లభన్న వొచ్చి వందన మొనర్చె కదిలిరి
అల్లు డాడెన్న వొచ్చి అతి భక్తి తో
మ్రొక్కె-

---

*అనియొక 52. వేడ్క-

అమ్మకు కొమరిగిరికి అప్ప యరణప్పకు
మాధవుడు వచ్చెనని మరి వేగ చెప్పిరి
ఆవార్త కొమరగిరి అమ్మసిరిదేవి
యరణప్ప అప్ప అఘుమంచి
యాదవ సతులు
వీనుల పండుగ విని సంతసించి

కన్నుల పండుగ కలిగెను చూడ
కోలవారి నాగినేని గొబ్బున బిలచి
'వల్లపుల రాజు ధనముకొండకు
వచ్చుచున్నాడు
సిరిగల పట్నము శృంగారించు'
మనిన

కాటమరాజు స్వాగతమునకై దొనకొండ పట్టణమును అలంకరించుట

అని ఆనతిచ్చిన ఆ పనులవారు
పరికింప వీథులు బాగుసేయించి
వీథులు వూడ్పించి విడిసీళ్ళు చల్లించి
అంగళ్ళు అలికిరి అతివేగమునను
శ్రీగంధాన అలుకులు చిలికించి
రపుడు
కాంతలు చల్లిరి కస్తూరి వేగ
మెండైన గోడలు మెఱపన చేసిరి
అగరు పన్నీరు ఆడకాడకును
చిక్కని గంధము చిలుకులు చల్లిరి
వల్లపుల దివాణము వన్నెలు దీర్చిరి
తిరుమందులవారి దివాణము తిరుతిరు
పరచి
దొనకొండ శృంగారించి తోరణాలు
గట్టిరి
రాగాకు * తోరణాలు రాచలోగిళ్ళు

మామిడాకు తోరణాలు మర్లవారి
యిండ్ల
అందముగ తోరణాలు అంగళ్ళవెంట
తమలపాకు తోరణాలు తగువేట్క-
గట్టిరి
వట్టివేళ్ళ సపారాలు వాడవాడలను
కురివేళ్ల సపారాలు కూటాల నడుమ
పట్నము శృంగారించి బాగేరు పరచి
వారివారి లోగిళ్ళు వైనవైనాన
ముత్యాలతో పంచవన్నె ముగ్గులు
పరచి
పెడి పళ్ళెములో నివాళి బాగేరు
పరచి
మంగళా హారతులు దీర్చిరి మగువ
లందరును

---

*రాగి + ఆకు = రావియాకు

అంగనలు సంతోషమున అటు కొలువు "నాతండ్రి నీకీర్తి నధి నిధులకన్న
దీర్చిరి అన్నాళ్ళు వర్ధిల్లు అన్నరో నీవు!"
ఆవులన్న పల్లికొండ అయితమ ఘనమైన రాజుకు ఘనత తోడుతను
రాజు జముఖానము పరిపించి చదు
రేరుపరచి
పట్నము జొచ్చెను యాదవ పట్ట
భద్రుండు పల్లికొండ కూర్చున్న పట్టభద్రుండు
అడుగులకు సిరిదేవి అతిప్రియము వల్లవులరాజు యిరువంకల నుండి
తోను దివాణములో పరువాదిగు పాడవేసి
మడుపులు బరిపించ మాధవుడు శావలు [53]చేసిరి చెలువొప్పగాను
రాను ఆవేళ సిరిదేవి అక్కకొమరక్క
బజార్ల వెంటను పల్లకీలు జేర్చి కర్పూర విడెములు గంధకస్తూరి
అడ్డగోడలవెంట అందలాలు జేర్చిరి తబుకుతో తాంబూళము తల్లితానిచ్చె
వీర పరివారమును విడిమట్టున అందరికి పంచిపెట్టి ఆవులన్న
వుంచిరి యపుడు
మొగసాల ముందర రాజు తా నిలచె తాను విద్యము శాయక తలవొంచు
మొల్లల చవికెలో మొక మండపాన కొనెను
అల్లుని గనుగొనె అక్కకొమరక్క బాల కొమారుని చూచి భగ్గుమనె
బలాదూరు దిష్టితీసిరి పట్టపురాజుకు గుండె
పళ్లెమున నివ్వాళి పట్టి పాడిరపుడు "నీవేల తలవొంచేవు? నీకేల తండ్రి?
యదటను అవులన్న యరణప్పను కనుగొంటి నిన్ననే కాటమరాజ!
కనుగొని వినిపించు మందపరిణామము విన్న
పాదాలకు మ్రొక్కను పట్టభద్రుండు పము యేమి?
ఆవెనుక కొమరగిరి అత్తకు జయమొ అపజయమొ చెప్పవలెగాక
మ్రొక్కను జయము చాలదని నీవు చింతింపు
తమ తల్లి సిరిదేవికి దండంబు బెట్టెను చున్నావొ?"

---

53. సేవలు

కాటమరాజు తనకును తన చెల్లెలు పాపనూకకును జరిగిన అన్యాయమును సిరిదేవితో చెప్పికొని దుఃఖించుట

తలయెత్తి నఁటనన్న తల్లివంక జూచి పెందోట ముద్దమ్మను మాయమ్మ
తలుపులో శోకము తట్టు ముట్టాడి పేర్మితో బిలిచి
"యేమి చెప్పుదు తల్లి యెరుగరా నామారె నీవని నమ్మికె పుచ్చుకొని
మీరు? అప్పుడు ముద్దమ్మ అమ్మతో ననెను:
అమ్మను యేమందుఁ అయితన్నను కన్న కుమారుడు నాకు కాటమరాజు
యేమందు? తమ్ముడు రాఘవన్నతోటి దయ
యరణప్పను యేమందు? తనకు వుంచి పెంతు
యవ్వరున్నారు? వస్తుభూషణాలు వారి కిద్దరికి
పల్లికొండను దూర పనియేమి తనకు యిచ్చేను నమ్మవే యింతి సాక్షిగను
తమ్ముల దూరను ధర్మమా తనకు? చెంచీతిరాలి కన్న చిన్ని పాపమ్మను
మమతల మణిషివి మగువరో నీవు పెంచి యీడేర్తును పేర్మి తోడుతను
నీకులేని చయ మరి వకరి కేల? ఆరీతి కళ్యాణాన అరమర లేక
తమ తండ్రి పెద్దన్న పెద్దమా యెండ నీడ కన్ను యెరగక తాము
దేవులు కళ్యాణాన పెరుగంగ కరకంత
కళ్యాణము పోయి కాలము చేసిరి మూర్తి
సాహసమంతులు దామసాని మామలు వల్లవుల భక్తినన్న వచ్చె అక్కడికి
చెల్లిరి చెంచీతరాలు చెల్లెలు పాపనాక్షి
అయ్యగూడి చెల్లిరి యాదవులు కుందెన వొరిపాలు కుప్పించి పోసి
కొంత వల్లవులవారి వంశము యెత్తి
అమ్మగుండాన హతమయ్యె నాడు పాపమ్మ
అమ్మగూడి చెల్లిరి యాదవ సతులు పాపమ్మ గోత్రాలు పాడంగ వినియు
కన్న తల్లిదండ్రులు కళ్యాణాన తిరుమందులవారి వంశము తీర్చి
చెల్లగాను పాడంగ
దాపు దండె లేరు తమకు ఎవ్వరు లేరు

భారి గోత్రాలు పాడంగ భక్తినన్న వినెను
పల్లికొండ మొదులైన పందుమల వార్ని
చెలెలు పాడంగ శంకరుడు వినెను
శివగురువు విని చిరునవ్వు నవ్వె
ముద్దుచెల్లెలు మాటలకు ముచ్చట పడెను:
'మా పెదతండ్రి పెద్దమాదేవులు
దేశముగాని దేశములకు వొచ్చి
అన్నదమ్ముల బాసి హతమైరియీడ
కాటమరాజును కాంత పాపనాఖి
కలిగినారని విని కరుణతో నేను
వచ్చినాను యిక్కడికి వల్లవుల గురువ
పెంచి యీడేర్చినవారు పేర్మితో మీరు
చెల్లెలిని తమ్ముని చేపట్టినారు
అన్నదమ్ముల పుత్రులము అరమర లేదు'
అందుకు ముద్దమ్మ అప్పుడిట్లనెను:
'మాటయేమి యెరుగ కాడితిరి మాయలవారు మీరు
భూములు తిరిగేటివారి మాటలు భూటకముగాక
వారు యాదవులు సోమవంశము వారు
కుంభిళ్ళపై పెద్దరాజు కూలుట యెరుగవు
అంబ్యార వీధి రాగ అమ్మ పెద్దమ్మ

గుండానకు పయనమై గురుతులు చెప్పె
మాకు వప్పగించి మడిసి రిక్కడను
నావారు అంటివి నమ్మికగాను
నీవారు అయితేను నిజమేది మాకు?
మద్దులు మారేళ్ళు మారు పలుకవలెను
పెద్దన్న పెద్దమాదేవులు పేర్వేడ వలెను
రాతి నందులెల్ల రంకె వెయ్యవలెను
కలుకోడి కుయ్యవలె కలుపొన్న పుయ్యవలెను
సాక్షుల పలికించి సభ మెస్తేగాని
రాచబాలల యివ్వరాదయ్య మాకు'
అమ్మ ముద్దమ్మ ఆడిన మాటలకు
అన్న భక్తినన్న ఆలాగె యనుచు
సోమవారమునాడు సోమశేఖరుని
నమ్మి పూదించెను నరనాథగురువు
అమ్మ గుండాన అన్న భక్తినన్న
పువ్వులువేయించి పూక్యము దెలిపి
ఆరిన గుండాన అగ్ని పుట్టించి
వారిని బలికించి వారివారె యనిరి
మద్దుల బలికించి మారెళ్ళ బలికించి
గంగురావుల చేత ఖద్దు అనిపించి
పాడిగ గూర్చున్న ప్రజల మెప్పించి
సభవారి నందరిని సయ్యనిపించి
పల్లకీలు అందలాలు పదార్థములు
వస్తువ వాహనములు వరుసతో యిచ్చిరి

గెలసి తెచ్చి గురువు మమ్మ కడ గెలిపించి
కన్నవారిని అన్నమమ్మ కలిపెనని వుంటిమి
అయ్యవంక వారిని గలిస్తిమి అయ్యయో తల్లి
కన్నవారిని గలిస్తిమి కడతేర దాయెను
భ త్తినన్న యేమి చేసు భ్రమ యింతె కాక?
హరిగురువు పల్లికొండ అతడేమి చేసు?
పూర్వకృతము యీరీతి పూనివుండ గాను
అందరు కాపురాలు శాయంగ చెల్లిలికి అంత్ర మేడలాయ
పశువుల మందలో పట్నంబు తనది
యెద్దులగూడి తనకు యెతి పట్న మాయ
బసువన్న పాదానకు తన శిరస్సుకు ప్రతిలంకె చేస్తి
అయ్యనాటి ధేన్వలు అడివి పాలాయ
నీనాటి ధేన్వలు నిమిషమున చెల్లె
పెద్దలనాటి ధేన్వలు బెళమున చెల్లె
గుండ్లమల పాలాయ గోవులు కొన్ని
యత్రమలకు కోలుపెట్టితి యెద్దుల కొన్ని
బాలు బాలున అరిచ బసువమ్మ యెద్దులు

పాలుట్ల మల పాలాయ పాడేవులూను
శంఖుచక్రాల చక్కని యెద్దులు
అంక పొంకముగ దరికొని అవి కొన్ని చెల్లెను
దిక్కుదెస లేకుండ ధేన్వలు చెల్లె
వాగుల పాలాయ వడి లేగతల్లులు
కొలుకుల కన్నీరు గొదకొని కురియంగ
చిలుకలవంటి ధేన్వలు చెల్లెనో తల్లి
హంసల వంటి ధేన్వలు అడివి పాలాయ
సమిశను నేటితో సరిపుచ్చుకునెను
నీకు సొద లేదాయ నిజమంతురాల
నందుల వంటివి నక్రావులు చెల్లె
దగ దూపలు లేక తల్లడింపుచును
పొగలుచు ధేన్వలు పోయెను తల్లి
మన్నె కవులావుల వెన్నులు వెండి
కన్నీరు బెట్టుచు గడగడ వణుకుచు
సాగెమ్మ సగిలేటి వెంట సత్యమ సురుభులు
వొర్లుచు అవి కొన్ని వొరిగెనోయెమ్మ
యెన్ని చెల్లిన తనకేమియని వుంటివే?
మందలావులు చెల్లంగ మంచిదే తల్లి?
పశువులు చెల్లెను పగదీరెనా తల్లి?
యెద్దులు చెల్లంగ యేటికని వుంటివే.
గుర్రాలు వున్నంగ నక్రావులు యాలనని
సిరిగల ధేన్వలు చెల్లగా నీవు సిరి నమ్మి వుంటివే చల్లంబో తల్లి?

అందలాల నమ్మి మందలు మరచి పేరు నడుగవైతివి పెద్దురాజు
చిందైన ధేన్వలు నీకు చిత్తాన లేవు సుతుడని
పల్లకీలు నమ్మి పశువుల మరచి తోడికోడలు కొడుకునుగాగ దొరియ
మూడుకోట్ల ధనము ముందర చూచితివి
వున్నంగ యెందు బోయ మామీద దయ యేటికి
కోడేలు చల్లంగ నీకు గుండె లెటు లేదు
నిలిచ పగవార మైతిమి పరామరిక లేదు
యేడుకోట్ల ధనము నీయెడుట సిరిదేవి మామీద చిత్తంబు లేదు
వున్నంగ న్యాయమా నీకు నర్రావుల నూక?
అడివిన వున్న రాజుమీద అణికె కోమలి నీవు గన్న కొడుకులైతేను
లేదాయ ప్రేమవుంచి వారిని పెంపు
పల్లెలు పట్నాలు బంధువుల జూచుక సేయుదువు
రాజ్యభూములు జూచుక రాణువను పుణ్యాంగన నీవు గన్న పుత్రులైతేను
జూచుక మన్నించక తమవలె మరిచేవ తల్లి?
ఆవులన్నను తలవని ఆత్మ వున్నాదె? రాజ్యభూములు యేలించి రాజుల
నీ కొమాళ్ల జూచితే నిండెనా మనసు? శాయక
మామీద నీకెట్లు మర్లు లేదాయ? యలనాగ నీవు యూల యేరుచేసేవు?
అల్లుండ్లు ఆడబిడ్డలు అల్లుదామెర తల్లిదండ్రులు వుంటే తమకు యిలాగ
బలుగము కారడవి పట్నము కట్టుదురా తల్లి?''
బావకొమారుడను తల్లి పగవాడను పల్లికొండను దూరి బాంధువుల దూరి
గాను తమ్ముని అయితన్నను తల్లిని దూరి
మేలు కీడు యెరుగవు మేలటే తల్లి? ఆందోళన పడంగ ఆవులన్నను చూచి
ఆవులమంద పరిణామము అదియేమి రఘుపతి పల్లికొండ రాజును జూచి
యెరుగవు సిరిగల పుత్తమరాజు చింతింపసాగె
మరచితివె కవులావుల మా తల్లి నీవు కొలుకుల కన్నీరు కొమరగిరి
యారాలి బిడ్డలముగాగ యరపరికము దెచ్చెను
చేస్తివి యరణప్ప దుఃఖించె యాదవ సత్తులు

నలనన్న దూరంగ నారసాలాయ శివశివా యని ప్రొక్కి సిరిదేవి లేచి
బావకొమారుని మాటలకు భగ్గుమనె రాజు చరణములకు వొరిగె రామ
గుండె రామా యనుచు

సిరిదేవి కాటమరాజును ఓదార్చుట

"నా తండ్రి! నా యన్న! నా బావ పసిమసి యన్నారు ప్రళాపము
పుత్ర! యాల
మాకు అధిపతిని మా యయ్య! నీవు కోటి లేగలు పది కోట్లగా బెంతు
యేటికి రావోయి వో యెట్టి కొమార! పచ్చిక లేకుండ పడ్డలావుల యీడేర్తు
నీ తమ్ముడు యేలే భూమి నీవు కూడు బెట్టి పెంతును కోటానకోట్లు
యేలుట గాద? ముత్తరిపి లేగల ముత్యాల వలెను
పాలకీలు అందలాలు పాదార్థ మెల్ల యెత్తువడ్డ గోవుల యీడేర్చి పెంతు
నీ సొమ్ములు గావ పుత్ర! ఆనాటి ధేన్వలకు అనుమాన పడకు
నీకేల చింత? వెయ్యిలక్షలుగా పెంతును
బావలు మదురులు యింత బలుగము యీడేర్తును తండ్రి!
గలిగి మానాటి ధేన్వలకు మగువ మంచిది
తండ్రి! నీ యంతేసి తమ్ములు గలిగి కాదు
అప్పలు చెల్లెండ్లు గలిగి ఆత్ములు యీనువడిగా మందలు యీడేర్తు
గలిగి తండ్రి!
నీ వెనుకవారే నీ తమ్ము లెల్లాను పోయిన ఆవులు పొంకము గావు
నీ సొమ్ములు అవి, నీ కేల చింత? యిమ్మడి ముమ్మడిగా యీడేర్చి
పెద్దల నాటి ధేన్వలు సత్తె పెయ్య పెంతును
లుండీని యేడుకోట్ల ధనము యేటికి తమకు?
పదివేల గోవుల పాలు బోసి పెంతు గొబ్బున యీడేర్తు కోడెలావులను
తలావులు బోతేను తరుపుల వీడేర్తు మూడుకోట్ల అర్థము ముంగిట గలిగి
అయ్యలనాటి ధేన్వలు హతమైపోతేను తాత ముత్తాతల తండ్రుల పగలు
నీనాటి ధేన్వలు నిలిచీని తండ్రి! వుత్తముడ! సాధిస్తివి వొక్కడివె
వెన్న బెట్టి పెంతును వెలలేనిపెయ్యల చాలు

నాయన్న! పెద్దన్న నలనన్న! వినుమ!
పాయక నీవు కులపగలను దీర్చ
ఆ ఘనమే చాలు ఆర్థము యాల ?
పశువుల చావు ఘనమ? నీ ప్రాణమే
ఘనము
మీరు లెస్సై వున్నది మాకును చాలు
బాగైవున్నది భాగ్యంబు గలిగె
వో అయ్యా! నా మాట వొక్కటి
వినుమ

అక్కడ చెల్లిన గోకులముకు
అనుమాన పడకు
సాగెమ్మ సగిలేటివెంట చక్కగా నీవు
మిగిలిన గోవులు మీర యాదవులు
సగిలేటి వెంటను చాలుగ నీవు
యేటివెంట దిగిన యంతలోపలను
తటుకున నూటొక్క నూతులు
త్రవ్వింతు తండ్రి!
నూతులకు యాతాలు నూటొకటి
బెట్టి
బాగుగా నూటొక్క భావులు
త్రవ్వింతు
గోవులు నీళ్ళుత్రాగ గోలంకులు
త్రవ్వింతు

అగణితముగ నేను అరఘడియలోను
కుంటలు వేయింతు కోపము నీకేల?
తాల్మితో చెరువులు తగువేట్ల-
వేయింతు
కరువులు కట్టలు కట్టుకయుండిన
నీకు బుద్ధులు చెప్ప నిన్నుపోషింప
నాకు తరముగాదు ననుగన్న తండ్రి!
వేగమే నీవును యెద్దు లావులను
కడువేగ నంపించు కాటమరాజ!
తెప్పలుగ ఆనింతు చొప్పవాములును
తీగెవాములు బెట్టి ధేన్వల యీదేర్తు
కొండల పొడవున కొర్ర కుప్పలును
వున్న ఆవు బెంచి తండలు సేతు
ఆమనిగ సేయింతు ఆవులకు
యెద్దులకు
అల్లికె చొప్పవాములు అరిసె
గోవులకు
తమిచె వామిలు బెట్టింతు తరము
గాకుండ
కోరిన గడ్డిమోపులు కోసి తెప్పించి
గబటార్ల చాతను ఘట్టి వాములు
పెట్టింతు''

కాటమరాజు దక్షిణాదికి పోవుటకై తల్లి సిరిదేవి దీవెనలు కోరుట

అమ్మాడు మాటలకు అదిరిపడె రాజు
కోపము పట్టలేక కొడుకు తల్లికై
చూచి :

''స్త్రీవుల సిరిదేవి! నాతల్లి వినవె!
యరగని మాటలు యేటి కాడిలివి ?
సాగెమ్మన సగిలేటి చాలుగా నీవు

నూతులు త్రవ్వించేనని సుడివిడవితల్లి!
సాగెమ్మ సగిలేట నూతుల బండలు
బడును
యీ నూతుల యాతాలు యిరుసులు
యిరుగును
బావులలో చట్టుబండలు బడును
చెరువులు కుంటలన్ని చెట్లలో గలుసు
పెట్టిన వాములు పెనుచిచ్చు పడును
వాములన్నియు కాలి వట్టి కరువవును
అంత ఆగర్వ్ యిటువిను తల్లి!
పట్టరాదు చేకుచెట్లు బయలుగ మేపితి
యేపెకు వొరుగు యెడలేక మేపితి
గోడుగోడు మనంగ గుణమాడ
వొసిని
ఆ యావుల పంచితము అవి నీరులాయ
దవ్వుగాదు యిదిగొ దక్షిణాది భూమిన
ఆవులకు మేపులు అనుమానము లేదు
దక్షిణాది బోనగిరి తలుపుక వచ్చి
పచ్చిపూరి కసువు పరిపూర్తిగాను
కంచి నెల్లూరి దనుక కడలేసి మేపులు
మంచి మేపులు గలవు మందలావులకు
నెలకు మూడు వరుషాలు నెల్లూర గలవు
గౌరీలు మేపులు గలవని చెప్పిరి
పాకనాటికి బలిజలు పైనమై పోవుచు
మాకు చెప్పిరి మేపులు మందలావులకు
పరభూములు తిరిగిన పంచపన్నె
ధేన్వలకు
బలిబెట్టక ఆవులకు బడిలికె రారదు
కులగిరి పర్వతాలు తిరిగిన ఆవులకు
కుంభాలు పోరువలెను

కుంభాలు బొయ్యకగాని కూడదు తల్లి
ఆవులలో దొడ్డిగుడుపు ఆమనిగాను
భూములు దిరిగిన ఆవులకు భూతబలి
బెట్టవలెను
శకుల భుకుల చాలుననిపించి
కొండ భూతాలకు కోబలి బెట్టవలెను
ఆశించి వచ్చె మన ఆవుల వెంట
ఆవులకు జయము అందాక లేదు
అమ్మ కొమరగిరి ఆవులలోను
దొడ్డిగుడుపు సేయుడు దొరకొని
మిరు
చల్లంగ మందలో సరిపాలు బెట్టి
తల్లి సిరిదేవి మము దక్షిణాది బంపు
కోబలి అనిపించు గోవులలోను
అమ్మా! దక్షిణాదికి అంపుమా నేడు
కొమరగిరి నీవు దొడ్డిగుడిపిన వెనుక
దీవించి శాసలు ధీరత వేసి
అరువుల పాకనాటికి అంపుమమ్మ
యిపుడె
అత్త దీవెనలును అమ్మ దీవెనలు
మర్త్యలోకమున యీ మాట నిలిచీని:''
అమ్మాను కొమరగిరి ఆ మాటల
కవుడు
అమ్ములు గుచ్చినట్లు అభులు గుభు
లాయ
రుడుపు బుట్టి గుండె రుల్లుమనగాను
కొడుకాడు మాటలకు గోరకలై నట్టె*
జీవము యిట్లయి సిరిదేవి బలికె :

---

*ఘోరకలి అయినట్లై (?)

సిరిదేవి పాకనాటిలోని పాతపగలు జ్ఞప్తికి తెచ్చి కాటమరాజును పోవలదనుట

"యిటువంటి మాటలు నీవు యిట్లాడవచ్చున ?
కట్టడి దక్షిణాది పొమ్మన్న ఖర్మలు యవ్వరు ?
పాకనాటికి పొమ్మన్న పాపకర్మలు యవ్వరు?
వక్కనాటికి పాకనాడు వద్దోయి కొడుక!
అరువుల పాకనాడు అయిరాదు తండ్రి!
నీకు యవ్వరు చెప్పిరి నీలవర్ణుడ?
కంచి నెల్లూరి దనుక కదుల నీకేల?
మంచి పని కాదు నా మనవి వకటి వినుమ!
దక్షిణ బోనగిరి తలవకు తండ్రి!
మచ్చరములు వచ్చిని మాధవ

వినుమ!

తల్లవద్దు దక్షిణాది మీన తండ్రి!
పగలు వున్నాయి
పోలురాజు పగ వున్నది పోవద్దు కొడుక!
వాలాయముగ పాకనాడు వద్దోయి కొడుక!
పగభూములకు బోయేది పంతంబు గాదు
పగహారము గాదు యీ మాటలు పలుక
మేనత్త వద్దనగ మేము వద్దనగ
మానుమా తలంపు మాతండ్రి నీవు!"
అమ్మాడు మాటలుఅన్నియు వినియు
సమ్మతంబున కార్యసాహసంబునను
కాంతిగల చంద్రుండు కాటమరాజు
కాంతల మాటలు విని కవకవ నవ్వె

వినుమ!

కులపగ తీర్తునని కాటమరాజు ప్రతిజ్ఞ చేయుట

"పశువుల మేపులు అడుగ వొస్తె మొగవారికి చెల్లునా మగువలకు
పగదెలుప మన్నానా చెల్లుగాక
పగదెలిపితివి నాకు పరిణామమాయ కాంతసోముని పరమడిగె కాంత
చెప్పితివి గురుతులు సిరిదేవి యిఖను పెద్దమ్మ
మరచి వెరచి యుంటె మాకేమి కీర్తి?

కొడుకును యిమ్మనెను కులపగలు ఱూరుల సాధించని ఱూరత్వమేల?
డీర్చ వాలాయముగ దక్షిణాది వలగొని
తల్లి ప్రతిజ్ఞ నిలుప తగ వీరకీర్తి పోదు''
కల్ల గాదు జగములో కానవొచ్చిని తామగ దంపమువంటి బలుగము
పోయిన పగ మేము పొదలుగ చేసి తల్లడింపుచును
సాధించకుంటేను జన్మమా తల్లి? తెగ కార్యపు మాటలు నలనన్న
ఆరిన పగలు ఆడుగుజాడ యెత్త తెగువతో నాడె
కున్న

పగభూములలో పశువుల మేపులు వలదని సిరిదేవి వారించుట

ఆవులన్న మాటలకు అంతట సిరిదేవి: పిల్లల పేరుపేరు పేరు లణచేవ?
''అయిదుగురు మీతండ్రులు హత యలమంచి ఆకుతీగె కొనసాగెనని
మైన వెనుక వుంటి
అయిదుగురికి శిలమొదులు అన్నలార కొనసాగిన ఆకుతీగె కొనలు తుదిమెట్టి
మీరు రాజుల సంగడము పద్మరాఘవుడు
కలిగి కడతేరిరని కన్నుల ఱూస్తి బట్టె
యిరువంద కలిగి యీడేరి రనుచు నాయుని సంగడముబట్టి నట్టేట పుట్టి
మరి వెనకటి వార్తలు మరచి ముంచితివి
యున్నాము పద్మనాయుడు నాయింటికి
మరచిన మాటలు మంటలు చేసి పాపాత్ముడాయ
కొరువులు యగదొయ్యకు కొమార కాటమరాజు నాయింటికి కాలమృత్యు
నీవు! వాయు
ఆరిన పగలకు అందరు హతమైనారు యత్రయ్య నాయింటికి యము
బంధువులు చెల్లంగ బాలలున్నారు డయ్యేది యెరుగ
బాలల పాకనాటి పాలు చేసేవ? కోటి గొపాల్కులు దానవుల పగదీర్చ
పెద్దలు చెల్లంగ పిల్లలున్నారు

చట్టివారి యర్రయ్య చలపట్టుట
యెరుగ
వల్లవుల తిరుమందులవారిని
పురికొల్పి

వల్లవుల మొగరాజు వద్దయ్య పగలు
నామాట వినవోయి ననుగన్న తండ్రి
మారుభూములు మేప మానుమ తలంపు"

కాటమరాజు సిరిదేవిని దొడ్డికుడుపు కోరుట

అనిన హగ్రుడై ఆవులన్న బలికె :
"ఆడిన మాటలు ఆడకె అమ్మ
నన్నుబంపు దొడ్డిగుడిపి నర్రావుల
నూక!"
దొడ్డిగుడుపుమన్న మాటకు దొరకొని
అడిలె
చెడ్డపని యిది యేమని చేతులు పిసికె

"వింటివే యరణప్ప యీ నలనన్న
మాటలు
యీటెల పోట్లాయ యీ మాటలెల్ల
యలమంచి వొలురాజు యేలు
గాలమున
తామరదంపమైన తనయులు దాము
త్రుళ్ళ్రిమూగుచునుండె తుదను
మీ తాత
దొడ్డి గుడుపుచేసె దొడ్డ రణమాయ
అయిన పుత్రులు అయిదుగురు వారు
అన్నల మొఖము తమ్ములు గానక
ఖండ్రెల కేర్పడిరి మిమ్ముగన్న
వారలును
మాకు పెదబావ మీకు పెదతండ్రి

శ్రీవైష్ణుల వెనుక వేసుక చిందుభళ్ళా
శాలిని
చంపి తా చెల్లిరని చెప్పగా వినవ :
యెంటనే మీ పినతండ్రి యరనూక
రాజు
దొడ్డిగుడిపిన మరునాడు తొలగక
కొమార :
మరునాడు మందపోటు బోయ మరచి
రందరును
యరభూపతిరాజుతో యరనూకరాజు
వీరుడౌట యెరుగవా వినుము కొమార :
వారి నాటినుండి మన వంశంబువారు
మంద దొడ్డిగుడుపు మరచియున్నాము
దొడ్డిగుడుపు చేస్తేను దొడ్డరణమాయ
మందగుడుపు చేస్తేను మరి లెస్స గాదు
వక్కనాటికి దొడ్డిగుడుపు వప్పదు
తండ్రి:"
సిరిదేవి మాటలకు చిరునవ్వు నవ్వి-
"మరువవే యిన్నాళ్ళదనుక మహా
లెస్సాయ తల్లి:
యవ్వరిని దొడ్డిగుడుపు యేమిచేసింది:

కారుణము యిటువలె కానున్నదని పలికె
వారివలె బెదరించి వద్దనకు అమ్మ!
అందరి బెదరు నాకు ఆటు చెప్పకు తల్లి!
వారినాటి దొడ్డిగుడుపు వమ్మకుంటేను
నానాటి దొడ్డిగుడుపు నాకు వొమ్ము
నమ్మ
అయివొచ్చు దొడ్డిగుడుపు ఆవులకు
తనకు
అయిరాదని మాటలు అమ్మ వద్దనకు
నీవు దొడ్డిగుడుపు నీపాదాల సాక్షి
తలచిన పని నీవు తల్లి వద్దనకు
హరిగురువు కన్నను అధికులు లేరు
హరిగురుపు పాదమాన అడ్డపూడితి
వైన!
బసువన్న పాదమాన! బత్తుని ఆన!
ఆదివిష్ణు బొల్లావు పాదమాన!
హరిహరుల యాన!
ఆదివారంఅమావాస్య నేటికి అయిదు
దినము లున్నది
ఆదివారం దొడ్డిగుడుపు ఆవులలోను
పట్నములో వారు మీరు పైనమైవచ్చి
మెండైన దొడ్డిగుడుపు బెట్టు మేదిని
లోన యెరుగ"
అమ్మ సిరిదేవి అత్త కొమరక్క
మారు మాటాడక మంచిదని వొప్పిరి
ప్రజలు మంచిదనిరి పల్లికొండ వొప్పె
రాజుమాటలకు అయితమరాజు
తావొప్పె

"నలనన్న! యిఖ నొకటి నామాట
వినుమ!
నీ తమ్ముడు యేలే ధనముకొండ
ద్వారావతి బోలు
అమరావతి అయివున్నది
అన్నదమ్ములకు
పల్లికొండ మీరు పట్నము కేగి
యేర్పాటుగా పట్నము యేలు
మా తండ్రి!"
తల్లి ఆడుమాటలకు తలవంచుకొనెను:
"చెల్లంబో వో తల్లి! చెప్పితివి అవునె
ఆవులే తల్లులు ఆంబోతులే తండ్రులు
తొలుచూరి పెయ్యలు తోడబుట్టుకలు
మలుచూరి పెయ్యలు మాకు చెల్లెండ్లు
ఆవులలో ఆబోతు కోడెలు
అన్నదమ్ములును
నాయకమైన ఆడవారు నాకు సైన్యోడు
వారకాంతలు నాకు వావి చెల్లెండ్లు
దొనకొండ ఆడవారు తోడబుట్టువారు
యెరిగి యెరుగకను యేటి కాడితివి తల్లి!
అమ్మ! నిను చూస్తి అత్తను చూస్తి
పందుముల యరణప్పను జూస్తి
భ్రామిత బాశ
కడమవారిని చూడ కారణము లేదు
యీడ వున్నవారిని యిందరిని
చూస్తి
పరశ్రీలను చూడ పట్నము చూడ
పరమ పతివ్రత ప్రాప్తంబు లేదు"

అమ్మ నూకాంబికె అన్నము భోంచేయమనెను
సజ్జనాల మేడకు సయ్యన నేతెంచి
చిరిసాప బరిపించి సిరిదేవి యపుడు
పల్లికొండ నడుమ బావమరుదులు యిరుమేర

ఆవులన్న నడుమ అన్నదమ్ములు యిరుమేర
పంచపదార్థము పరుగ భోంచేసి
వారంత యెంగిళ్ళు వార్చించిరపుడు
కమ్మని గంధము కస్తూరి నలది
పచ్చిపోకలు మంచి పండుటాకులును

యిచ్చగా మరుదులకు యిచ్చె పల్లికొండ.
రాజును గొలచిన రాచ పరివారమునకు
షడ్రుచులు చేసి సంతోషపరచి
అయితన్న పల్లికొండ అప్ప కొమరప్ప
"పద్మనాయుని మహాప్రాణ
ప్రదముగాను

ఆశీర్వాదముచేసి అడిగితి ననుమి
యర్రయ్య చట్టివారి యర్రయ్య
యాదవుల
అందరిని అడిగితిమని చెప్పు
ఆవులన్న నీవు"

కాటమరాజు మందకు తిరిగి వచ్చుట

ఆప్తులన్న లేచి అమ్మకు మ్రొక్కిను.
తెరపురుగునవున్న దెస రాజుమ్రొక్కి
ఆలివేగ పల్లకీలు ఆందలాలు యెక్కిరి
ఆదరీల కందరికి అతివేగ చెప్పెను
దొడ్డిగుడుపకు రమ్మనెను దొరల
అయితన్నను
పశుపతిరాజు హనుమంతుని గమిని
పట్నము వెళ్ళి
రఘుపతి మొదలైన రాజు లందరికి
పురమని వొప్పగించి వుర్వీశ్వరుడు
గదిలె.

మూటివేళను మందకేతెంచె

కలవల రాజువొలె కత్రీడు రాగ
గుడారులో కొలువున్నవారు గొబ్బున లేచి
పద్మనాయుడు హంసల పాలకీ
యెక్కెను
యర్రయ్య చట్టివారి యర్రయ్య వేగ
సరస పల్లకీలు యెక్కి సంతోషమునను
గోపాల్కులు అతని పాలకులెల్ల
యాదవరాజుకు యెదురుగా వొచ్చిరి.
పద్మనాయుడు రాజు పల్లకి దిగిరి.
కమిగిట చేర్చుకొని కడుసంతసించి
"దిండు విడువనని నాతో దీమసము
బలికి

ఆడితప్పవె తివి యాదవరాజ!

యాడ మరుచునో యని యెదురు
చూచుచున్నాను...
యీక్షంబున వొస్తివి యిలనాథ
ఘనుడ!
మాయన్న పల్లికొండ మరిది
అయితన్న
తమ్ముడు పుత్తన్న ధనము
కొండవారు
ముమ్ముయ్య పోచయ్య ముద్దు
బాలలను
తమ వదిన యరణప్ప తల్లి
కొమరక్క
నలినాక్షి మాయత్త నర్రావుల నూక
చెల్లెండ్లు వదినెలు క్షేమాన వున్నార?''
''పట్నములో వున్న ప్రజలు
మనవారు

అందరు క్షేమ"మని ఆవులన్నజెప్పె.
ఆదివారమునాడు అమావాస్యనాడు
వారు దొడ్డిగుడుప వచ్చేరు మరిది.
ఆవులమంద పరిణామము అతి
వేగిరమున
వినిపించు రాఘవ! యిక్కడినార్త?"
ఆవులమంద పరిణామము అంతయు
చెప్పెను
చెప్పెను పద్మనాయుడు శ్రవణా
నందముగను
వారు జలకములాడి సుద్ది వస్త్రముల గట్టి
పాయక అందరు అన్నము భోంచేసి
మంచి గంధము నలది మల్లెలపాన్పున
ఆరాత్రి నిద్రించిరి అటు తెల్లవారె.

కొటమరాజు ఆలమందతో ఆరవెల్లికి పయనమగుట

వల్లవులరాజు యిరువంకలనుండి
తిరుమందులెల్ల కొలువుదీర్చి వుండిరి
అర్థవీడు చేరె రాజు ఆ మరునాడు
అర్థవీడు గంగకు ఆప్రొద్దు బోనాలు
పోలురాజు పట్నమని పొసగంగ నపుడు
పోలురాజు కాణయాచి యని కీర్తించి
పొగిడి
చెలరేగి కంభాన చేరిరందరును
సత్యముగల నరసింహులకు
సమారాధన సేయించి

వల్లవులు తిరుమందులు వరుసతో కదిలిరి
మంగలకుంటకు మరునాడు వచ్చిరి
రంగైన యెలుకొండ రాయుని చూచి
శ్రీవైష్ణవుల పిలిచి తిల్లకలు యెత్తించె
స్వామికి సమారాధన చేయించె రాజు
చేరెను వాగెమడుగు శీఘ్రంబుగాను
ఆరవెల్లి మిట్టల ఆవులన్న నిలచె
ఆరవెల్లిన గుడార్లు అతివేగ యెత్తించె
సకల దిగ్విజయుండు సార్వభౌముండు
నయముతో యెత్తించె నామగిరి గుడారు

పర(గ)దళముల వైరు పద్మరాఘవుడు
సిరిగలిగి యెత్తించె చిలుకల గుడారు
రాజు తమ్ముడు యర్రయ్య రాఘవుని
సరస
తేజమున యెత్తించె దివ్యమౌ
గుడారు
చలము విక్రమశాలి సార్వభౌముండు
చెలువమౌ గుడారు చల్లవారి
యర్రయ్య
యేరువరాజు గోకుళము నడుమ
హేరాళముగను
ఆరవల్లిన యెత్తించె గుడార్లు
ఆవుల నడుమ

తన మరిది రాఘవునితో తలపోత చేసె
తల్లిని పల్లికొండను తమ్ముడై తన్నను
వల్లవుల తిరుమందుల వరుస యాదవుల
కావట కలకూళ్ళు గంప జాతరలు
భావింప రమ్మని పంపె కాలరిని
కాలరి మారెన్న కదిలివచ్చె వేగ
ఆలాగు పల్లికొండ అయితన్న అమ్మకు
"ఆరవెల్లిన మందలు ఆవులన్న నిలచె
ఆరవెల్లి దొడ్డికుడుపు ఆవులన్న
రమ్మనెను"
కలిత సంతోష విశ్రాంతులై పొంగి
అలివేణి చాటించె ఆరవెల్లి దొడ్డికుడుపు
పేరుపేరు చాటించి పిలువుమని చెప్పె
పనిబడి చాటించె ప్రజలెల్ల వినగ

భూములు తిరిగెన ఆవులకు భూతబలి
బెట్టవలెనని

సిరిదేవి యాదవ కాంతలతో కలిసి ఆరవెల్లి దొడ్డికుడుపున కేతెంచుట

పట్నాన కలయట్టి భాంధవు లందరును
ఆరువేల వల్లవులు యేడువేల
తిరుమందులు
ఆరవెల్లికి బోనాలు ఆయత్తపరచి
వీరు వారనకుండ యింటింట బోనాలు
పారు గొల్ల బోనాలు పట్టించుకోని

తీర్థము నడిచినట్లు తిరుమందులు కదిలేరు
అర్థిమందారులు ఆ వల్లవులు కదిలేరు
కొమరగిరి సిరిదేవి గోపకాంతలును
కడువేగ రథమెక్కి కదిలె కొమరక్క
రథము బండియెక్కి రమణి సిరిదేవి
బుద్ధిమంతులు పురజనులంత కదిలిరి
వరక్షత్రియ శూద్రవైశ్యులు కదిలేరు

వరుసతో పద్దెనిమిది వర్ణములవారు
కుంకుమ బండ్లు కూతుళ్ళు యెక్కిరి
శంఖుదార వారు జనపతులు కదిలేరు
కాంతలు మొదలైన కాటమన్న
నల గంగ
సంతోషమున కదిలేరు సకల
యాదవులు
కూతుళ్ళు పల్లకీలు కోడండ్లు
అందలాలు
అందముగ ఎక్కిరి సుందరీమణులు
ఆవులన్న వీరగంగ అలివేణి కరి
యావులనాగ
ఆవేళ అందలాలు అతివేగ యెక్కిరి
భట్టావుల సూర ముమ్మయ్య
చినమల్లు
దండిగా అందలాలు తగువేడ్క
యెక్కిరి
పాలకీలు నడిపించె పణతి ఆగుమంచి
అలవేణి పాలకీ సరస వారి
అందలాలు కదిలె
ఆగుమంచి వీరగంగ అతివె
లందరును
మక్కువతో కదిలేరు మానినీ
మణులు
వింతగా ఆరవెల్లికి వేడుక తోన
పంతమున బోనాలు పారుగొర్ల
కదుపులు

కొల్లారు బండ్లూను కొందరు యెక్కిరి
చల్లని మామిళ్ళ సరసకు వచ్చిరి
పల్లికొండ వల్లవులు పైనమై వచ్చిరి
వల్లవులు తిరుమందులు వైనవైనాన
బోనాలు ముందర పుణ్యాకాంతలు వెనుక
అటువెనుక అయితన్న ఆ పల్లికొండ
పాపమేడ వొరుసుక పాలకీలు కదిలె
నిపుణుతముగ పొంగెను నెలత తాజూచి
వేకుళపడి పాపమ్మ వెలవెల బోయ
భేరీ మృదంగములు పెద్ద ధమామీలు
బూరకొమ్ములు చాల భోరు కొలువంగ
ఆరూఢి మ్రోవంగ ఆ రాజు కదిలె
కరియావుల రాజు ఘనుడు వల్లభన్న
సురరాజు ముమ్మయ్య శూరుడు
పోచయ్య
పరగంగ వేడుక*ల బాగుగా యెక్కిరి
వల్లవులు తిరుమందులు వరుస
యాదవులు
పల్లికొండ వుభయ పార్శ్వముల కదిలిరి
పల్లకీ లందలాలు బారు లేర్పడిరి
మల్లెల వాగును మరివేగ దాటి
నూటొక్క కొమాళ్ళు నెర మంత్రి
వరులు
నాటక సాలలు నడిపించిరపుడు
గుడిపాడు దాటి కూడ పారిరంత
పడిగెలు గొడుగులు పట్టించుకొని
బడుగుల రాజు తమ బలగము చూచి

---

* ఏడికల

వేడుక విలసిల్ల యెదురుగా వచ్చి
పల్లికొండను జూచి భయభక్తితోను
అల్లంతట దండములు అర్పించె రాజు
పల్లికొండ అంతట పల్లకీ దిగెను
వల్లవుల కాటమరాజును వాంఛ
నెత్తుకొనెను
తండ్రితోడ బుట్టిన అత్తకు దండంబు
బెట్టెను
తమ తల్లి సిరిదేవికి తగు వేడ్కతో
మ్రొక్కె
అన్నల దమ్ముల అతిగారవించె
తమ్ములందరు రాజుకు దండంబు
బెట్టిరి

కమ్మక పాపను కానక చింతించె
పల్లికొండను ముందర బెట్టుక
బాంధవులు తాము
గుడారు లోపలికి గొబ్బున వొచ్చిరి
పట్టు తివాశీలు పరిపించి రపుడు
పట్టభద్రులు చుట్టు పల్లికొండ నడుమ
కాల హేష్య మడిగెను కాటభూపాలు
యిల బుద్ధిమంతుల దీవించి పల్లికొండ
"చిత్రభాను సంవత్సర చైత్రదశమి
శనివారమునాడు
ఆ రాత్రివేగిన ఆవులలో పబ్బము"

దొడ్డికుడుపు వేడుకలు

ఆ రాత్రి వైభవము అపుడు గావించి
పర్వతపు యెదుళ్ళ పందిటి కింద
సరసమై వన్నెలు సమకూర్చిరంత
పంచవన్నెల ముగ్గుపలకల వేసి
పంచమ వాయిద్యములు బలువడి
మ్రోవంగ
కంభము కాకర్ల కల(ప)దెప్పించి
సంభవ బియ్యము పోలు చాలుగా
బోసి

పాలవెల్లి శృంగారించిరి పందిళ్ళకింద
ఫల పుష్పజాతులు పందిళ్ళు గట్టి
గంగనురుగులు చక్కరాలు
గజనిమ్మపండ్లు

శృంగారముగాను చెరుకుల గోలలును
గురుపోతు జల్లులు కుసుమ పువ్వులును
ఆరిట్టి నిమ్మకాయలు ఆ పనసపండ్లు
బోనాలకు వీరగంధము బూసి
ధన కనక వస్తువులు ధర్మ దేవతకు
బెట్టిరి
బసువ దేవుని దెచ్చి ప్రార్థన చేసిరి
పరగంగ భూమిపై పవళించెనపుడు
అంతట బసువన్నకు హారతులు బాడి
భూతబలి గావించి భూమి శక్తులకు
తుష్టి గావించెను శ్రిష్టిలోపలను
వరికూటి కుంభాలు వటా వృక్షముల
పొడువు

కొర్రకూటి కుంభాలు గోపురముల పొడువు
కూడును దీపములు గుళ్ళ పొడువునను
కడవల పానకం కల కూర వంటకం
వూర్జితము గావలెనని వొనర
భూతాలకు
నంజుడు కుంభాలు నల్ల కొండలవలెను
అప్పించె భూతాలకు అర్పితమాయ
"వొప్పిరి భూతమృగములు వో రాజ ! వినుమ
జంగిలి దైవములలో యెంగిలికి వొప్ప

గంగను యాదవులకు శివగంగను తాను
తమ్ముడు పోతురాజు అమ్మ భవాని
కడనుండి వూరికే కాబట్ట"దనుచు
దక్షిణ పారుగొర్ల దామెన యాటలు
నరికిరి
దక్షణంగా రక్తము తర్లి యేరులై పారె
దామెన యాటల తరుచుగా నరికిరి
ధీమంతుడు వేయించె దిబ్బేల పొడుగు
పొర్లైను నెత్తురు పోయె దక్షణము
మర్లవారి గంగ మనసందు వొచ్చి
అలివేణి సిరిదేవి అక్క కొమరక్క
కాలహేష్య మడుగ కదిలి వొచ్చిరపుడు

యాదవకాంతలు బసవన్నను పూజించుట

అడ్డ తెర లి చాటున అతివె లందరును
పడ్డలావుల చూచి బసువన్నను వేడిరి
"పశుపతివాహన ! పార్వతి ప్రియుడ !
పశుపతి మందను ప్రబలితివి నీవు
వసుధ జనులెల్లరు వందనము జేసేరు
రసికుడ బసువన్న ! రక్షించు నీవు
జయ మంగళము నీకు జగదీశ్వరుండ!
కరకంఠ వాహనమై ఘనముగా మందలో

కరమర్థి పుట్టిన ఘనుడవు నీవు
పరగంగ మమ్మేలు పంపాద్రిదేవ !
సరసమౌ బసువన్న స్వామివి నీవు
బసువ పురాణమున బాగుగ వున్న
సచరాచరంబు సరగంగ నీవు
పచరింప పంపాద్రి బాగుగ మాపాల
సుచిరముగ వున్నట్టి శృంగార మూర్తి !
నీలకంఠునికిని నిజ వాహనంబైన
సలలిత సత్కీర్తి పరగంగ నిలచి
కాలుదువ్వి రంకె కణేలున వెయ్యి
నీ యెదుట నిల్వను నెవ్వరికి తరము ?
పరగంగ మందలో భక్తితో బుట్టి

సరసముగ జగతిలో సరగంగ నిష కొమరగిరి సిరిదేవి కోడండ్లు అగుమంచి
పరగంగ మాపాల భక్తి వున్నట్టి మమతతో బసువన్నకు మంగళ
వొరుసతో నివ్వాళి వోస్వామి నీకు !" హారతులు ఇచ్చిరి

సిరిదేవి వీరుల ఆయుధములను పూజింపగా అపశకున మగుట

పొలతి వీరగంధము పోలుగా బోసి పట్టుకత్తి శేషువు పడగెత్తినట్లు
అలివేణి తెమ్మనె మూడు పడిగె మ్రోతలు మ్రోగ ఫణిజిహ్వవలెను
ఆయుధంబులును సిరిదేవి కొమరక్క చిన్నబోయిరంత
కాటమరాజు చేతిఘంటల కుంతళము యరణప్ప అగుమంచి యేణాక్షి వీరగంగ
పాటించి రాఘవుడు పట్టిన విల్లు గడగడ వణికెను కాంత సిరిదేవి
వీరన్న చేతిది పిడుగుల కత్తి కొడుకు కాటమరాజును జూచి
ఆరూఢి ఆ కత్తి అర్చించి నిలిపె గొబ్బున బలికె:
మొగతన విక్రమ మాధవు కుంతళము "కొడుకా! నలనన్న! వో కుల
ఘంటల కుంతళము యేడు ఘనముగ దీపమనుడ!
మ్రోగంగ కడువేగ దక్షిణాది కయ్యంబు గలుగు
వింటికి కోపంబు విరసము బూని పుడమిలో దక్షిణాది పోవద్దు కొడుక!
విల్లు వెక్కబెట్టిన విధమున నపుడు కణగిరి మలలకు కవులావులమేపు"
అల్లె కోపుయెక్క ఆర్భాటము లాయ

పోచయ్య కాటమరాజుతో పంతములాడుట

అంతట మరివొచ్చి ఆవులన్న బలికె: కమ్మిక కుంభాలకు కదిలెను ధేన్వలు
"వింతగా ముమ్మయ్య! వినుము పురుష వరేణ్యుండు పోచయ్యను
పోచయ్య! పిలువమనిరి
ముమ్మయ్య ధేన్వల ముందుగా కరమర్థ పిలిచిన కదిలి రావాయ
బిలువు: తిరుమందుల ధేన్వలు దీకొని నిలిచె

"మామా కాటమరాజ ! మాట
వినవయ్య !
కూటికి మీధేన్వలు కుంబాల కాశించె
పోటుకని మా ధేన్వలు పోక నిలిచినవి
పతి వీరకంకణం పగతులమీద
భూతేశ వినవయ్య భూపతి నలనన్న !
అప్పుడు నా ధేన్వలు ఆవులన్న వినుమ
కుప్పలుగా బొడుచు గురుతు నామాట"

రణముకు యేగుదామని రాకుండె
ధేన్వలు
ముమ్మయ్య ధేన్వలు ముందుగా వొచ్చె
వేడుక పోచయ్య ధేన్వలు యేగవాయ
నపుడు
ఆదబిడ్డ కొమరుండు ఆడంగి
రేకులవాడు
ఆడిన మాటకు ఆడకట్టు గట్టె

వీరగంగ తన భర్తయగు కాటమరాజును చూడబోవగా బసవన్న అడ్డువచ్చుట

బసువన్న తటకున అడ్డము తా వచ్చి
నిలచె
వచ్చిన బసువన్నను వామాషి చూచి
"అసమాన ఘనుడ! వో అవుతార
మూర్తి!
అడ్డముగ నిలుచుంటి అక్క
వీరగంగకు"
యేతట్టు చూచినా యెడము లేకుండ
అడ్డముగ నిలుచున్న దొడ్డ దుఃఖాన
చెడ్డకోపముతో గంగ శపియింపసాగె:
"అయ్యయ్యో బసువన్న
ఆత్మమందు నేను
యెన్నో వరాలకు విభు జూతుననుచు
కన్నుల పండుగాగా నమ్మియుంటి

ఆప్పుడు అగుమంచితో ఆవులన్న
వీరగంగ
"సంతోషమున వినవమ్మ సఖియ
వకమాట
నెలమితో వకమాట వినవమ్మ
మీయన్న నీలవర్ణుండు
కళలు చక్కనివాడు కాంతి
చంద్రుండు
సురరాజు భోగము సొంపైనవాడు
హరిమూర్తి కీర్తితో అమరినవాడు
చూపు చక్కని రాజును చూతును
అక్కన్న!"
చూతునని అడ్డతెర సుదతి తానెత్తి
అదు చూట బోయిన ఆడ
హరమూర్తి

హసమాన ఘనుడు నీవు అత్య గట్టుకొంటివి
దోషము అంటీని తొలగవే బసువన్న
పతులకు సతులకు యెడబాపినవారికి
అత్యంత పాపమని అనుకోంగ యెరుగవ?
సత్యమంతుడవు బసువన్న!చాటు దియ్యవయ్య!

సతి పతులనుచు బ్రహ్మ వ్రాశగాక
కండ్లచూపు లేవాయ గవిరీశ! యెన్నటికి"
యెన్నివిధముల వేడిన యిట్లట్లు కదలక
యున్నంత యాగంగ యోగి కోపమున్
కన్నుల వుదుకము కవగొని కురియంగ
చిన్నబోయి గంగ శిరసెత్తి చూచి
దీకొని బసువన్నను తిట్టంగ సాగె:

వీరగంగ బసవన్నను శపించుట

''పాకశాసనుడని భక్తితో కొలిచితిమి
పాపపు బసువన్న పాలేట నిన్ను
కోపాన గోరకుల కుమ్ముదురు నిన్ను
పతులకు సతుల కెడ బాపిన దోషము
తుపాకి వేట్ల చాత నీమేతు తునియలై పోను
కొప్పుకొండ నున్న కోరలపులి నిన్ను
తప్పక పట్టేని తథ్యమీ మాట!''
అని యిట్లు దూరి తాను అలమట పడెను
ఆవులన్న రాఘవునితో అప్పుడి ట్లనియె:
''దోయని బసువన్నను తోలినవారు

యవ్వరు రాఘవా యెరిగింపు''మనిన
ఆమాటకు రాఘవుండాడెను మాట
''మాయక్క వీరగంగ'' యని
పలికె నాయుడు
''సమర నిశ్శంకుడ! చక్కని మరిది!
అతివె మాటలు కాబోలు అంబులై తాకె
సంతతముగ పరమటి సముద్రాన
దోయని తోలిన దోషంబు బాయ
పరుమటి సముద్రాన పాయకనేను
బసువన్నపాదము భక్తితో గడిగి
దశకంఠు మిత్రులు ధనకోట నిలచి
ధనకోట వస్తువలు తగువేగ దెత్తు
ధనకోట స్తానంబు తప్పక సేతు''

విందు కుడుపులు

ఆని రాఘవునికి చెప్పు అటు సమ యాన
వణితెను కాంచి వల్లవులకు తిరుమం దులకు

యనయంగ అన్నము వేర్పాటుగాను నూటొక్క కొమాళ్ళు నూరు బంతులు
పరుమాన్నము నెయ్యి బహుపిండి సాగి
వంటలు అరిటాకు నైతెలు అందరికి వేసి
కాయకూరలు మంచికలుపు నేతులును పరువడి జలుకము పరుగ చిలికించి
కాటమరాజు కంపటీలందరికి పరుమాన్నము హేముపళ్ళెమున దెచ్చి
కోటి గోపాల్కులు కోటి యగ్నె పరపూర్తి రాజాన్నము బంతుల వొడ్డించి
ఫలము
పల్లికొండ సరుస పట్టభద్రుడు నల కజ్జాయము పిండివంటలు కడియపుటట్లు
నన్న అర్జభ్రతాపంబు అరిటిపండ్లూను
కాటమరాజు సరుస కరియావులరాజు వడపప్పు కూరలు వడియాల పులుసు
కరియావులరాజు ఘనుని యా సరుస చాల రసావళ్ళు చక్కెర తేనె
అరివీర భట్టావులరాజు అయితన్న అచ్చ ఆవుల నెయ్యి అమృతము
యిద్దరు మొదులు
పల్లికొండ వలపట పద్మరాఘవుడు యెచ్చుగా వొడ్డించ అనియేక రుచులు
అల్ల రాఘవుని సరుస అవుబాషి అన్నము భోంచేసి అన్నదమ్ములును
యర్రయ్య పన్నీట చైగడిగి బాగాలు అంది
పొసగ ఆతని సరుస పుత్తమరాజు అన్నలు దమ్ములు ఆత్మవర్గంబు
అతివేగ చట్టివారి యర్రయ్య సరుస వుండగా సిందేవి వొకమాట చెప్పె
కోటి గోపాల్కులు గోపాలవరులు

కష్ట సుఖములను కలసి అనుభవించుడని సిరిదేవి కొడుకులకు హితబోధ చేయుట

"వినవోయి కాటమా! వీరహంకార! దొనకొండ లోపల దొండపండు దొరికిన
అన్నదమ్ముల కొమాళ్ళు అందరు తగ అన్నదమ్ములు సరిగాను
మీరు భోంచెయ్యుడి"
ఆవులమందలో అరిటిపండు దొరికిన చెప్పిన తల్లికి చెయ్యెత్తి మ్రొక్కి

అప్పుడు తల్లితో ఆడె నొకమాట
"ఆడినమాట తప్పకు అమ్మ సిరిదేవి!
నీవు జెప్పినట్లు నిజముగా మేము
ఆలాగె భోంచేసేము అమ్మరో మేము
మరువవొద్దు యీమాట మనసులో
వుంచు
తప్పదు యీమాట తల్లి సిరిదేవి"
అనిచెప్పి అమ్మకు అ స్తముల్ మొగిచి
పల్లికొండ కాటమరాజు పద్మరాఘు
వుడు
పల్లభన్న కరియావుల రాజు వరుస
నైతన్న
యర్రయ్య చట్టివారి యర్రయ్య
ముమ్మయ్య
గుడారులోపల కొలువుదీర్చివుండిరి.
కొమరక్క సిరిదేవి గోత్రాల
పెద్దలు
చక్కని గోపకాంతులు సఖియలు
కొలువుండిరి
బంధుజన చింతామణిపట్టభద్రులందరూ
అందరు వొచ్చిరి అమ్మకొలువుకును
పల్లికొండకు సాష్టాంగము చేశ పశు
పతిరాజు
తల్లి కొమారునికి తర్లుమని శలవిచ్చె
పాకనాటి దేశము పదుమనె తల్లి
"కాట భూపాల! యో కాంతి
చంద్రుండ:
మగతన విక్రమార్క! మాట విన
వయ్య:
పాకనాటికి బోవలె పశువులకు
మేపులు గలిగిని

పాకనాడు బోయిన ఫలమేమి లేదు
వైశాఖ మాసానకు వరుషాలు గురిసీని
ఆరునెలలదాక అద్దంకి పొదిలిని
పరువతం మలల పచ్చికసువు గలిగీని
అయితన్న యేలు భూమి ఆవులన్న
యేలుమ
అయితన్నను పంపుమూ ఆవులవెంట
ధనముకొండ మేలుకీడు తగ ఆవుల
మంద
పాళ్ళుబంచుకొని పరగ భోంచెయ్యుడి
అయిదుగురు వక్క-తల్లికి అన్నద
మ్ములుగార:
అయిదుగురు కొమాళ్ళార: వో అన్న
లార :
యరగడ్డపాటి కురుక్షేత్రము వమ్మదు
మనకు
యరగడ్డ చెరుకూరు యేగి మేపె మీ
తండ్రి
ముక్కంటి పోలురాజు మునుపు
పోట్లాడిరి
ముక్కంటి పుత్రులు ముగ్గురు వున్నారు
జలోధీరుండు గుణోధీరుండు
మనోధీరుండు
మనోధీరుండనే మందలాపతికి
వారు పుత్రులు వీరు వరుస సిద్ధిరాజులు
పూరియు నీళ్ళకు పుల్లలకు భూమి
యిచ్చిన పగ యీదు యర సిద్ధిరాజు
వచ్చును కార్యము వలదయ కొమర !"
"కార్యంబు నాకేల వో కన్నతల్లి !
కార్యంబు వల్లను కవులావుల మేపుదు

వలసిన పుల్లరి వప్పించి వారికి
ఆవుల కదుపుల మేపుదు అమ్మ
సిరిదేవి''
''నామాట మీరితివి నాకన్న
కొమార !
ప్రేమ నే బెంచిన పిన్నలు గారు
కాటమేశ్వరుడవు కావు కరకంఠుడవు
గాని
కోటివేలు చేసు కొడుక నీ బుద్ధి
పట్టభద్రుని సంగడము పట్ట
భద్రుండు
పట్టిన ప్రైగ్నె పంత మీడేర్చు
రఘుపతి నీవు లక్ష్మన్న
యర్రయ్య
ఖగపతి నీవు కాపాడు నీ తమ్ముని
చట్టివారి యర్రయ్య సకల
యాదవులు
కలిగిన సంగడము కట్టడ నీకు
ఆ లక్ష యాదవులు ఆడగల
కంపటము
యిలాపతి తిరుమందులు యిల్లడ నీకు

ప్రేము నే బెంచిన బీరన్న వున్నాడు
ఆ మాట చెప్పెద ఆత్మందు వుంచు
పద్మ రాఘవుని విల్లు పట్టిన కుంతళము
కొడుమ సింహము బీరన్న కొంగవాలు
కత్తి
ముప్పిరి గొనె ఆయుధాలు మూడు
పోలు నడుమ
ముప్పిరి గొని శేషువు ప్రోతల చాత
పట్టు గత్తి కాదు ఫణిరాజు కాని
పట్టభద్రుడు తమ్ముని పంపకు పనులకు
బాటపరువులకు కొంచెపు కార్యములకు
నాయుడు బీరన్న నమ్మిన బంటు
నిను మొయ్యి కార్యము నే ధరించినాను
ఘనమైన యేనుగ గణాలమీదికి పంపు
పట్టభద్రుని తమ్ముని పదివేలకైన
పట్టభద్ర : దాచుమి పట్టుచీరె
వజ్రమువలెను
యేడువరాజు సగవారు యెదిరించు వేళ
రహతుల మొన మీద అంపుము
బీరన్నను''

సిరిదేవి కాటమరాజును దీవించుట

''అందరికి విద్య మిచ్చి అమ్మ
సిరిదేవి
కందువ దీవించవే వో కన్నతల్లి !
తల్లివి నీవు ధర్మదేవతవు

తల్లి దివెన ఆవద్ర తారార్కమై
యుండు''
''సురరాజు భోగంబు సురపతి బోలి
కరిరాజు గలిగిన మనకీర్తి గలిగి

పరమ పావనుడైన భగీరథుని పోలి
పరగిన శ్రీరామభద్రుని పోలి
కాళింగు మర్దించి కంసు రక్కసులు
యిల వధియించిన బాల కృష్ణుని బోలి
ముగురు మూర్తుల కాదిమూలమై
యుండు
ముగురు మూర్తుల కరుణ ముద
మొప్ప గలుగు
అమ్మదీవెనలు ఆచంద్రతార్కమ
య్యాని
కమ్మిక సాయమై కాపాడ వలెను"

యాదవకాంతలు తిరిగి ధనకొండకు వచ్చుట

తల్లికి పల్లికొండకు కాటమరాజు
దండంబు బెట్టె
కల్లరి రిపురాజు ఘనుడు యుర్రయ్య
తల్లికి అత్తకు ధరణీశుకు విన్నవించె
వల్లవ కులపతి వైనాన నపుడు
కరియావుల రాజును ఘనుడు
బట్టావుల రాజును
కరుణతో నలనన్న కమిగిట జేర్చె
అయితన్నకు మమ్మన్నకు ఆవులన్న
యపుడు
వయినాన విడియములు వారికి ఇచ్చె
మేన త్తకు దండమెట్ట మెలత దీవించె
అనువుగా యరణప్పకు అగుమంచికి
చెప్పి
కోడండ్ల అందరిని గొబ్బున దీవించి
నడలి పుత్తమరాజు నాచకూళ్ళ
నాయుడు
పట్టభద్రునికి దండ ప్రణామంబు చేసి
పుత్తమరాజు ఆ సత్యవ్రతుండు
వుత్తమాంగన పాప వున్నదని చెప్పె
పల్లికొండ ముందర పద్మిణీకాంతలు
నడిచిరి
వల్లవ కాంతలు వచ్చిరి ధనముకొండకు

కాటమరాజు పాకనాటికి పయనమగుట

*విషు సంవత్సర వేలయ కార్తీక
పసమించు శుక్ల పంచమినాడు
నయమైన గుడార్లు నంది దెక్కలు
ముసి దాటి గోకుళము మునగపాటు
నిలిచె
పొసగ కాటమరాజు పొడిలెను నిలచె
నమ్మగల కంపటము నాలక్ష
గోపాల్కులు
నిమ్మలాదుని సేవించి నిలచి ప్రార్థించి
"కైలాస గిరివాస! ఘన తపోద్ధార!

---

*వృష

యేనుగ చర్మంబు యిల పచ్చడంబు
ఘనము గావించిన కల్యాణమూ ర్తి
బెబ్బులి చర్మంబు పెంపొంద నికు
అబ్బురముగ దోవతి అతివేగ చేసి
నిబ్బరమైనట్టి నీలకంఠుండ''
సద్భక్తితో వేడి జనపతిరాజు
''చంద్రశేఖరుండ! జడల శేఖరుండ!
పొందగ ననుబ్రోవు పుణ్యచరిత్ర!''
ప్రణుతించి వేడియు ప్రార్థన చేసి
ఘనముగ సేవించి కానుకలిచ్చి
సంగడావులుజనపతి సకలయాదవులు
మరిది రాఘవుండు మందలావులును
మర్రిపూడి నూకలాంబను
మాధవుడు సేవించి
అద్రంకిపల్లె చేరి ఆప్రొద్దు నిలచి
అద్రంకిపల్లె కొండల ఆవుల మేపి
యెద్దుల యర్రయ్య యదువంశ ఘనులు
ప్రొద్దున కదిలించె బొమ్మిరెడ్డి పల్లెను
కనిగిరి తిప్పల కవులావులు నిలచి
కొన్నిధేన్వలు కోపలేట నిలచె

బసవన్నను పులి పట్టుట

కోరలపులి అపుడు గోపుల నడుమ
అప్పుడు బసువన్నను హాగ్రుడై
చూచె
కోపమున కాం.....
చెలువుడౌ బసువన్నను చారలపులి
చూచె
నీలకంఠుడు బసువన్న నెరికోప
మూన
కాలుదువ్వి పులివి చూచి ఖణీల్లున
రంకెవైచె
రాహు సూర్యునిమీద రాగడిల్లినట్లు
సాహసంబున బసువన్నను సారల
పులి బట్టె
కరి మకరంబులు కదిసి పోరినట్లు
కరి శ్రీహరివేడి కలసి వేడినట్లు
రాజు రాఘవుని జూచి రయమున బలికె :
''అజుడైన మందను అరికట్ట లేడు
సాటిగల బసువన్న సరిరంకె వైచె
పోటు రంకెలకు భూమి భోరుకొలు
వంగ
కోపలేట ఘాతగా కూతలు అయ్యో''

పద్మరాఘవుడు పులితో నిరాయుధుడై పోరి వధించుట

యేపున కదిలి వచ్చె యెలమి
రాఘవుడు
పులియును బసువన్న పోరాటము చూచి
కాలాగ్ని రుద్రుడై ఘనరాజు మరిది:

"వింట వేస్తినైన వీరశూరులు మెచ్చరు
కత్తారిని వేస్తినైన కాటమరాజు మెచ్చడు"
మెండుగా కేతువ చంద్రుని ప్రమింగిన రీతి
రెండు దాలువలు బట్టి రేఖమొయ్యా కుండ
రొమ్మున కాలువేసి రోకట గ్రుమ్మినట్లు
చెనికి నెత్తురుగ్రమ్మి చీరె కాలువలు.
పద్మనాయుని వెనుక బసువన్న వొచ్చె
పద్మరాఘవుండు పరాక్రమశాలి
నిమ్మళించి బసువన్న నిలిచి

కోవున నార్చిరి గోపాల పరులు
మద్ది మానుయెక్కిన పెద్ద కోతులును
వొద్దికతో చెట్లు వరుసతో దిగెను
రాఘవుండు రాడాయ రాజు తా వొచ్చి
రాఘవున్న తావుకు రయమున
వొచ్చి
పులియు రాఘవుండు పొదనీడన
వుండంగ
"పులిని చంపితివి రాఘవ! భుజశక్తి
మెరసి
కరి మకరంబులు కదిసి పోరంగ
కరి రాజును విడిపించిన ఘనుడవె
రాఘవ!
పశువుల నడుమను పులి బసువన్నను
బట్టెను
అంతటను విశదంబుగా బట్టి విడిపించితీవి"

కాటమరాజు పాలేటి వద్ద నిలుచుట

కంద విడియమిచ్చి కంపటీలు తాను
అందముగ పాలేట ఆవులన్ని నిలిచె

శ్రీశ్రీశ్రీ శ్రీరాములూ నీవే కలవు.

గంగ - కాటమరాజు తరకవాదము
('గంగ తర్కము' లేక 'పాలేటి కథ')

పాలేటి ఒడ్డున కాటమరాజు ఆలమంద నిలుచుట

శ్రీ రాజాధిరాజు రాజు కాటమరాజు
దక్షిణాదికి ఆవుల తర్లించుకోని
బలువైన సంపదలు పాలేట నిలచె
ఆరు నూరు గుత్తికవ్వము
యాదవులు కొందరు
తరమునాటి గోకులము వచ్చి
తాళ్ళూరు మిట్టల దిగెను
బొల్లావు యెద్దులు భోగావతి నర్రలు
వచ్చి
బొమ్మిరెడ్డిపల్లి మిట్టల వారి
బోదావులు దిగెను
జలతారు గుడార్లు జగజంపు
గొడుగుల
చల్ల వారు యేగురు సాహస ఘనులు
సకలాంబర భూషిత సంపన్నులై
వచ్చి
చాకిరేల మిట్ట వారి సలుగుటావులు
దిగెను
కొమరొప్ప రణభేరి గోకులము
గొబ్బున వచ్చి
కోపులేటిరేవున ఒసువన్న గొబ్బున
నిలచె
ఆరువేల గోపాలకులు అందెలు
యెద్దులు

అలవలపాటి రేవున వారి అందలాలు
దిగెను
మూడువేల లేగలు ఆవులు
ముద్దుమోము లేగలు
ముస్తీదులై వచ్చి మందపాటి రేవున
ముచ్చావులు[1] దిగెను
మర్ల వారి ఆవులు మట్టిపెయ్యి
మొదలుగాను
లింగాల కొండకు యెదురుగా
నిలచెను యెద్దులు
మారుట రుద్రుండు బీరన్న మంచి
గోసంగులు
చెలువుండు చెన్నయ్య తేజంబు మించి
మంగొలపాటి రేవున వారి మందలు
దిగెను
గొల్లలు కంపటీలు గొడుగులు
పడిగెలు గొనుచువచ్చి
కోటపాటి రేవున వారి కొట్టడీలు దిగెను
మిగిలిన నర్రావులు మీరిన యెద్దులు
తిరుమందులవారి ధేనువలు దివ్యదృష్టి
ఎరిగి
యేరుదాట నివ్వదని గంగయెద్దులు
తలపోసెను

---

1. 'ముచ్చటావులు' అని పాఠాంతరము

ఆంధ్ర కొంధ్ర మేరగారు వారి గంగను పరాభరిశింతామని ఆని
ఆవులు నిలచెను పలికి రందరును:
పద్మనాయుడు ఆవులన్న భరతుడు
యభ్రయ్య[2]

గంగ కాటమరాజును అడగించుట

ధర ప్రసిద్ధుడు కాటమరాజు ఆయుధములు చేతుల అమరంగబట్టి
దక్షిణాది భూములకు పాలేరు కోపులేరు పచ్చగడ్డలు నెరమోసి
కొలువుకు పోనివ్వనని గంగ యెగవుబికె వుదకము యెద్దులకు
కోపంబుతోను దాటరాదాయ
యేటి సాల్పున ముస్తిదులు యెత్తిన కాలువలకు యగదట్టి కవులావులకు
గుడార్లు దాటరాదాయ
ఆవులు యెద్దులు యాదవులనందరిని పాలేరు వుతకము కొండలకు
పాలేట ఆవులను పరుగులు యెగబారెను
పారింతునని పన్నెండు రేవుల శక్తుల గంగ
గంగ తా పయనమై ప్రక్కన వచ్చి పదిలముగ నుంచి
సురులు మెచ్చిన పషిణిపుట్టము భాగీరథి గుంటికి ప్రార్థించి వచ్చి
చిలుకల రవికె (దొడిగి) కూర్మంబు భేదిల్ల గంగ గుంటిపై కెక్కి
వీరసేన కొప్పు వీపున జడలు కూతలు వేసెను వోంకారములు చేసెను
ఆడుచు రాగాను అందెల పాదమున ఆవులు బెదిరెను అట్టిట్టు చెదిరె
చెంపల వీరగంధము చెవుల భాగీరథి పలుకులకు బలువైన శక్తులు
బవిరెలును బలవంతముగా బట్టిరి పాలేటివెంటను
కమ్మలు కుంచెనలు కంఠమున తీగె పేరుగల భూతములు పెద్ద బొబ్బలు
సరస గుత్తి పూసలు గురుగింజ పెట్టుచు
దండలు తలలు విరబోసుక ఆవుల తరమంగ
తీర్చిన భూషణములు తిలకంబు సాగెను
నొసట యేకజడల గంగ యేటినడుమున నుండి
హస్తమున పషిణి కంకణము ఆవుల కదలకుండా అరికట్టినంత
అమిరిన సొమ్ములు

---

2. 'పద్మనాయుడు అంగజుడు పరగ యభ్రయ్య' పాఠాంతరము

నిర్బంధముచేసెను గంగ నిలిపెను మందలను సీరజనేత్రితో రాజు నిలచి తా బలికెను

కాటమరాజు గంగకు భుక్తిపెట్టుటనుట

"వాలాయముగ వుత్తరాదిన వరుషములు లేక
ఆవుల మేపులకొరకు అంగణరో!
మేము పచ్చికసవు పాకనాట పశువులకు
కద్దనుచు చేకొని గౌరీలు చెప్పిరి మాతోను
ఆమాట మీదగాను ఆవులు మేమున్ను
గడి దాటిపోగాను కాటిపాప వలెను
కన్నులు ద్రిప్పేవు గంతులు వేసేవు
ఆటవారి పడుచువలె ఆడేవు సారికె
కొండ సెలలె కాని గొప్పనదులు గావు
యీపాటి నదులకు విచారము రాదు
ఆరూఢిగా నా యావులు వక్క జంగని దాటీని
సలుగు బెద్దులకు జంగాలకు చాలదు చౌకళించి దాటను
పయ్యావులు వురిమి నిను బాటలుగా దొక్కేని

పాతేరు నీ కింత పరుగు లేమిటికి?
తెలియక ఆవుల ముందర తెరచాటు
పైతిమె పలెను
పరువులు బారంగ నిన్ను పరామరి
శింపవలెను
మందలు మ్రిపూడి తర్లి పాలేట
కొలేరకము మేరగాను గోకులము
దిగెను
పారంగ నిన్ను మేము పరామరిశించ
వస్తిమి
రద్దిగాయక నీపేరు రవణి మాతోను
చెప్పవే మాకును తెలిసి వుండేను
యవ్వారి బాలవు నీవు యేమిటికి
వున్నావు?
యవ్వారు నిన్ను గొలిచిరి యెరిగింపు
మాతోను
రేపటి మజిలీకి తర్లవలె మేము
మన్నేరు చాయను తర్లవే కడకు
ఆశకు తిరిగితివైన అంగణరో నీకు
కించిత్తు భుక్తి పెట్టననెను కాటమరాజు

గంగ తనకు మ్రొక్కి పూజించుమనుట

కాటమరాజు కొలవనంటే గంగ కవకవనవ్వె ఆరూఢిగా కదసి ఆడె నొక మాట

"యేమోయి నలనన్న ! యెరుగవు నా మహిమ
ఆవులు యెద్దులు యాదవులు నీవు
పాకనాటి దేశమునకు పాలేడు దాటి
గడచి పొయ్యేనని వున్నావ కాటమ రాజ?
యదుకులాధీశ్వర! యేటి కే బుద్ధి?
నాతోటి మచ్చరము న్యాయమా నీకు?
గొంటుతనము బొయ్యేది గొరగాదు నీకు
ఘట్టిగా పూజించవోయి కవులావుల వెంటను
కాపాడుక వచ్చేను ఘడి దాటనిచ్చేను
భుక్తి పెట్టక పొయ్యెద నంటివి భూనాథ! నిన్ను
కొండలకు వురికింతు గోపాలకుల నెల్ల
దూడల ఆవుల తూలాడ చేతును
చేపట్టి పూజించవోయి చెలగి పాలేట
అర్థించి దక్షిణాదికి నీ యావుల యెంటను
పాయక వచ్చేను పశుపతి రాజ!
భాగీరథి మాటలకు పశుపతి రాజు
కినిసి యా గంగతో కేరుచు పలికె
"పలు గొంటు మాటలు ప్రగ్యలాడేవు
కలకంఠిరో భుక్తి కావలసిన దానవై తే
ఆరవెల్లి కుంభాలకు అరుదెంచు వేగ
నీవంటి శక్తులకు నిఖిలంబులోను
పప్పును కూరలు పాయసాన్నములు
కుప్పతెప్పలుగా బెట్టి వచ్చినాము కోమలిరో! పోవె
అగ్గడ వేతెంచి ఆరగించవలెగాక
కోపలేటను నిలచి కొలవమంటేను
సారెకు భుక్తి పెట్టను శక్తిరో పోవె"

గంగ కాటమరాజును దక్షిణాదికి పోనివ్వనంటుట

పెద్ద భూపతి సుతుని జూచి గంగ పెళపెళ నార్చి
ఆదిశక్తి కదసి యప్పుడిట్లనియె:
"యదువంశము రాజ: యెమ్మె నీ కేల?
చేరి పూజించవోయి చెలగి పాలేట
సద్దు శాయక పోతివై న సరసుడ నలనన్న!
ఆపద పుట్టింతు నీ ఆవులకు నెల్ల
కరుగదు నీ మనసు కాటమరాజ!
కొసరక నీ ఆవుల నేను కోపలేట ముంతు
సంగతిగా నాతోటి చలము నీకు వద్దు
బుద్ధిమంతుడవై తే పూజించు నన్ను
అడగ పలసిన వస్తువలు నా చేత అడిగి పుచ్చుకోవలెగాక
కంటు చేసుకుంటివై న కాటమరాజు
సరసముగ దక్షిణాదికి తర్లి పోనివ్వ"

కాటమరాజు గంగను తిరిగి పొమ్మనుట

బల్లిదుడు కాటమరాజు గంగతో
పరగ నిట్లనియె :
''క త్తి బట్టుక చేత కనకశూలంబు
బి త్తరి పోవె నీ బింకాలు మాని
పుల్లయెద్దు మట్టియెద్దు పురహరుడు
బసవన్న
కల్లరి కోడెలు గంగమైలావులు
కలకంఠిరో కానవు గర్వించినాపు
దేవతులు నామందకు జడదారయెద్దులు
కుర్రలు నర్రలు గుజ్జారి తరుపులు
వాసిగల కన్నెకలు వారి నర్రావులు
వీరన్న వరమున బిరుదు గోసంగులు
అరిదాసుడు చెన్నయ్య అచ్యుతుని
బంటు
ద్రిష్టింప తరమగాదు దిగ్గజముల
వంటివారు
పద్మనాయుడు యర్రయ్య బలిమి
గలవారు
వామాషిరో యెరుగవా వారిని గెలువ
ధీమసమున యంతటి ధీరులున్నారు?
అరుపరు[3] యాదవులు అంబుధి
మంద
బాల పాయము నీరూపు పడుచవు
నీవు
పోగునూళ్ళమారి ! పోగుల దుండి !
పసపూత చెంపల పలజడలు
దూలంగ
జగడము నీకు చెల్లదు జరగవే మళ్ళి"

గంగ ఆలమందపై సేసలు చల్లగా ఆపులు అల్లకల్లోలమగుట

భాషించి కాటమరాజును పాలేరు
దాటకుండ
నేర్పుతో వొచ్చి గంగరేవుల అరికట్టి
పచ్చని వీర సేస పశువులపై జల్లె
గద్దించి యెద్దుల గడిదాట దరిమెను
అర్భాటములకు మందలు హల్ల
కల్లోలమాయెను
కుదరక ఆవులు గుంపులు గూడెను
అరిమొన గట్టుక అర్లుయెత్తి చూచెను
మందనడుమను నిలిచి మరియు
నిట్లనియె
'నా మహిమ గంటివా నలనన్న నీవు?
యే రీతి నున్నవో యెద్దులావులును ?
ఆ రీతి నిన్ను జుట్టేది అనుమానము
గాదు
గొప్ప కొంచె మెరుగవు గోకులాధీశ!

---

3. 'అపార' పాఠాంతరము

కావరపు మాటలు కల్లలాడేవు
అబద్ధ మాడేది అడియెంత మాత్రము
నిబద్ధిగా పూజించవోయి నీకు నిష్ఠ
జూపేను'
అసుర సంహారిని జూచి రాజు
అక్కున నవ్వి
భానుతేజమూర్తితో పలికె నొకమాట
"యెరుకవారి పడుచవో
యలనాగ నీవు?
బుట్ట నెత్తిన బెట్టుక బూటకము
జూపేవు
ఆర్భాటము శాయకు మందలో
ఆవులు ద్రొక్కేని
కత్తి రుళిపించేవు కన్నులు ద్రిప్పేవు
కరకంఠుడు నా మందలో ఘనుడు
బసవన్న
ప్రత్యక్షమై వున్నాడు పదరక నాతోను
యేటివెంటను పరువులు యేటికి నీకు?
సాటిగా నాతోటి చలము నీకు వద్దు
బట్టాపులు ద్రొక్కిని భాగీరథి
పోవమ్మ[4]
కుందనపు బొమ్మవలె కులకేవు సారెకు
పాలేట నిలచి నీవు బాదళించేవు
సెలగోల సింహాలు చేపట్టరు నిన్ను
భూమండలిలో పోవె భుక్తి నీకు
పెట్టను"

గంగ తన మహిమలు చెప్పుట

భూనాథు మాటలకు గంగ భోరున
పలికె
"వినవోయి కాటరాజ! వివరంబుగాను
సందడని పొయ్యేటి శక్తినిగాను
చెన్ను మీరగ పూజలు నీచేత
చేయించుకొందు
వాడ కాట్లాటలు వద్దోయి నాతోను
బింకాలు మిక్కిలి నీ బిగువు లెల్ల గంటి
బసువన్న సాటిగా పలికితివి నాతోను
ఆ మాట యెరుగుదును ఆవులన్న నేను
మరుగుదెల్పి చెప్పేది మాటనాసి గాదు
గుట్టున వుండవోయి గుణవిశాలుండ!
మూడు లోకములు నేను ముక్కంటి
నేను
వనయంత్రములో[5] నేను వాక్కున నేను
జప సంధ్యలును నేను జగములు నేను
తీర్థనిధులు నేను దిశలెల్ల నేను
అకాశమందు నేను అమరులు నేను
యిన్ని రూపులు తనవి యీశ్వరుడు
యెరుగును
అవుతారాల కన్న యెచ్చు యాదవ
రాజ!
కోరి పూజలు చాయవోయి
కొనసాగనిత్తును"

---

4. 'పారిపో వేగ' పాఠాంతరము 5. 'వనక్షేత్రముల'

కాటమరాజు ఆడశక్తికి మ్రొక్కనను ట

గంగాడు మాటలకు కల్యాణమహీపతి
నిలచి యా శక్తితో నిమ్మళాన బలికె
"మాయమారి మాటలేల మగువరో
నీకు?
మునుపటి వార్తలు మూలమైన
మాటలు
ఆడితివి నాతోను అంగనరో నీవు
వల్లవుల వారి చేతి పూజలు పప్పినా
నంటివి
సంతోషమాయను సఖియరో మాకు
మళ్ళవే దొనకొండకు మందవెళ్ళి నీవు
పల్లెకొండ పెద్దలు పట్నాన వున్నారు
నందుల సిరిదేవి నాతి అగుమంచి
పొందుగా పూజలు పొలతు లందరును
కొలిచేరు మ్రొక్కేరు గొర్రెల గోసేరు
ఆడశక్తి పూజలు అరమర లేక
అందుకోవలెగాక ఆడవారి చేత
ఆవుల మంద పూజలు అరవవు నీకు
యాదవులు కోపించేరు ఆవులు
ద్రొక్కేని
తియ్యా బెల్లి మాటలు తిరిగి పోవమ్మ!
అక్కజముగా నీకు హస్తములెత్తి
మ్రొక్కను"
రాజు మ్రొక్కనన్నప్పుడు మొల్ల
సుగంధి

తిమురుచు కాటమరాజుతో గంగ
తిరుగ నిట్లనియె
"నాకేటికి మ్రొక్కవు నరనాథ నీవు?
మ్రొక్కితే బ్రతికేవు మోసములేదు
యల్లప్పుడు బస్వన్నకు యూల
మ్రొక్కుచున్నావు?
బస్వన్న యవ్వరు? పశువులెల్ల
యవ్వరు?
కంట చుట్టు యవరు? కరకంఠుని
శిరసందు యవరు?
యీ జగమెల్ల యవరు?
జనులెల్ల యవరు?
పూరి నీళ్లు యవరు? భూదేవి యవరు?
వురుము మెరుపు యవరు?
వుదకమెల్ల యవరు?
ఆయుధమందు యవరు?
ఆత్మలో యవరు?
పాల సముద్ర మందెవరు?
అతని పాదమందు యవరు?
నలుపు తెలుపు యవరు?
లంకయందు యవరు?
యే బాట జూచినా యెడల సందులేదు
వుడదలవాని పుక్కిట వుండు నేనెపుడు
కుడి భుజమందు[6] చూసుకోరాజ!
కూర్మము మోసియున్నాను

---

6. 'భాగమందు' పాఠ.

యెడమ భాగమందు[7] చూసుకోరాజ ! అక్కడిక్కడ జూచేవు దవడ
యేకమైయున్నాను లాడించేవు
ముందు పారజూచుకో రాజ ! తక్కేవు చొక్కేవు తలజడలు
మూడు లోకములు నేను ద్రిప్పేవు
యెనక మళ్ళి చూడు రాజ ! సారెకు వేపేవు చలపట్టి వచ్చేవు
యేకమై వున్నాను మిరేవు కేరేవు మిన్నంటి వచ్చేవు
యే బాట వున్నాది ? చేరేవు మీరేవు చెల్లెక్కబొయ్యేవు
యే సందు వున్నాది ? పొంచేవు మించేవు పొమ్మన్న బోక
యెవ్వరికి మొక్కిన యెరుగవు గాక తరుఫులను తరిమేవు తప్పక చూచేవు
అన్ని రూపుల వుందును దేవరకైతే యీ బుద్ధి దేశాన లేదు
హరిహరుల వద్దను లఘువున వచ్చేవు లంచమడిగేవు
సాధకపు మాటలు[8] చల్లని గుణాన యెరిస్తివో జడిస్తివో యెళ్ళు నామంద
ఆవులన్న పూజించవోయి దొమ్మరిదాని వలె దొరకొని ధరమీద
అడుగు తర్లనిత్తును" పాడేవు ఆడేవు పల్లటీ లేసేవు
చలపట్టి గంగతో రాజు సయ్యన పలికె పల్లదా లాడేవు పండ్లు గొరికేవు
"నాతోన యెదిరేవు రంకె లేసేవు యేగిరాలాడేవు యెడ్లు ద్రొక్కేని
బిరమున వచ్చేవు పేరెములు బాడేవు యెన్ని బోర్వెములు బోయినా
పడిరేవు వదిలేవు పాతర లాడేవు నీ కేమి కద్దమ్మ ?
మెదిలేవు కదిలేవు మెడలు ద్రిప్పేవు కోరి పూజలు శాయను గోకులము
వూగేవు వూచేవు వురిమేవు గంగ వెళ్ళుమ!"

గంగ కాటమరాజుకు ఆర్ల పెంట రణమును జ్ఞప్తిచేయుట

కాంతమునితో[9] గంగ కదసి మరిస్తివో తొల్లిటి మాటపట్టు నీవు ?
వాపించెను నీవు యెరుగుదువో యెరుగవో
"ఆవులన్న నా తోటి హాంకార యెరిగింతు నీకు
మేల నీకు ?

---

7. 'భుజమందు' పాఠ 8. 'సాధకములు మాని' పాఠ.
9. 'కాంత సంహరి' పాఠ

కల్యాణమందున కడుచిన్న బాలుడవై యుండి
యెదక వొస్తివి రణము యేడేండ్లనాడె
కల్లి నడుమ గంగరేగుల బయట ఆర్లపెంట రణమందు
అల్లిమాని వద్దను సాహసుడు మీ తండ్రి
సమిసి యుండగాను కానక మీ తండ్రిని ఆ కల్లిమధ్యమున
రెయ్యిన్ని పగలుగా మీ తండ్రిని రెణమంచు వెదకి
నెలవులు గానక వృక్షమునీడను గూర్చుండి
పలువరింపుచు నీవు దేవతుల ప్రార్థన శాయంగ
ఆ గగన మధ్యమున నుండి కల్లికి దిగి వస్తిని
నిలిస్తిని నీ యెదుట నీవేమంటివి రాజ ?

మరిస్తివో? యీమాట నీమనసున లేదొ ?
పెద్దరాజును జూపమంటివి పెట్టే నంటివి భుక్తి
కల్లలాడితివి రాజ! యేసాటి గణుతి కెక్కేవు?
నాటిమాటలు నాటికి చెల్లెనో నీనాలుక పొడుగాయెనో
చెడ్డతనము వచ్చిని శంకింపకున్నావు
ఆపాటి వాడ వయితే యాదవరాజ !
యేది నీ మహిమ యెద్దులను తర్లించు
నాయాగ్న చాతను నర్రావులెల్ల
మేత నీళ్ళు లేక మెడవిరచి యున్నవి
కోడెలు అర్రువంచి పూరి కొరకంగ లేవు
లేగలు పాలులేక లేశమాత్రమును
తర్లలేక యున్నవి వాటి తల్లుల దగ్గరకు
మేను వాడి పశువులకు మెళ్లు మిదిసెను
వద్దు పూజించవోయి వల్లవుల రాజ!
కాపాడుక వచ్చేను కలకాల మందు''

యరగడ్డపాటి పోట్లాటలో గంగకు తృప్తి కలిగింతునని కాటమరాజనుట

మదన వల్లభుడు[10] గంగతో మరియు నిట్లనియె
''మంచిమాటలాడితివి మగువరో నీవు ఆర్లపెంట రణాన నేను అన్న మాటలును
తప్పుదునటె నేను తరుణి యిటు వినుమ :
యేటిమీద ఆరునెలల నాటికి యరగడ్డ పాటను శత్రువుల నెల్లను చెలగి చెండాడి

---

10. 'మందవల్లభుడు' పాఠాంతరము

భూతళంబున నీవంటి భూతాల కెల్ల
యిక యెనకటి ముచ్చటలు యేల
చెప్పెదవు
వల్లమ్మ గొలిచె నంటివి వస్తువలు
యిస్తానంటివి
యలమంచి తావంటివి యెరుగుదురు
పెద్దలంటివి
పూని యీమాట నీబుద్ధిలో నుంచు
ఆ రీతి పంపాద్రి అయ్యలనాడు
దేశము విడచి యీ దేవతాభక్తిని
ఆరుదెంచ దలచిరి అయిదుగురు
నాడు
పంపాద్రిలో పాళ్ళు పంచేటి కొరకు
దివాణములో వస్తువలు దివ్య
భూషణములు
మంద నడుమను వుంచిరి మంచి
వస్తువలెల్ల
దొడ్లనడుమ పల్లికొండ దొరసినట్లు
గాను
అయిదు వాకిళ్ళుదీసి ఆవుల పంచిరి
అందరికి అన్నిపాళ్లు సరిపోవగాను
అధిక మయిన పాలు వొకటి ఆవుల
మంద నడుమను

ఆవులు యేనూరు అర్థమొక కొంత
బంగారు జలపోత పషిణి పూజల పెట్టె
మందనడుమ నుండేను మరి యవ్వరికి
పొత్తులు పోక
అందుక విచారించుక అయిదుగురు
రాజులు
ఆడబిడ్డను బిలచి అళ్ళెము యిచ్చి నారు
కొమరక్క-తావచ్చి గొబ్బున నిలచి
అన్నివస్తువలు విడచి మాయత్త
కొమరక్క
ధనముపెట్టె యెత్తుక దాచుకొన్నాది
కొలిచేను కొమరక్క గోరతి నెలను
ఆడబిడ్డకు అల్లెమిచ్చినామని అతివెరో
మేము
తిరిగి ఆశించరాదు దివ్య పురుషులు
మెచ్చరు
కోరిమా పెద్దలు కొమరక్క-కు
యిచ్చినామనిరి
యలనాగ మాతోను చెప్పి వున్నారు
పూజలు యే తావున పుచ్చుకున్నావు
ఆ తావుకే పోయి ఆరగించవలె గాక
నీళ్ళ నడుము నిలచి నీరజనేత్రి !
గొప్ప మాటలాడకే కొలువను నిన్ను"

గంగ కాటమరాజుకు అంబరీషుని సాటువ చెప్పుట

వల్లపుర రాజుతో గంగ వయ్యన
బలికె :
"వోయి కాటమరాజ ! వనధి
గాంభీర్య !

మూలికె మాటాడితివి ముమ్మాటికి నన్ను
వినిపింతు యీమాట వృత్తాంత మెల్ల
తిరమందులు కొలిచేరు తిరిగి
పొమ్మంటివి

కొమరక్కకు అళ్మెమిచ్చినామని కొలువ నంటివి నాతోను
యే రీతి కొలువక యెట్లు పొయ్యేవు? ఆ సందు నీకు తెలపేను ఆవులన్న!
వినుమ ఆవులు జగత్తందు లేక అమృతము లేక
కొండ బెళము నందు గోవులు వున్ననాడు
ఆ నాటికి హరిహరులు ప్రార్థించి ఆనతిచ్చిరి నాకు
ఆవలకు కర్తలు యాదవులు మునుపు
వారిచాత పూజలు వలసినట్టుగాను యిచ్చేమని నమ్మించిరి యిలమీద దేవతలు
అంభోజి బెళమున అనేక యేండ్లు
వుంటిని శాపంబు పూర్జితమాయ
శాపంబు చెల్లెను జగతికి దిగివస్తిని
ఆవులకు దిక్కుగలిగె అంబరీషులు[11] పుట్టిరి
కామధేనువలు లేక కలియుగ మందు
జగతి నడువదని దేవతులు
తలపోసిరి
హరియ రాజులు ముగ్గురు[12]
అరుదెంచి బెళముకు

అచ్చోటన నిలచి అంబరీషుని[13] బిలచిరి
ఆవులకు రాజుగమ్మని అభయస్తమిచ్చిరి
మునులతో బలికిరి ముగ్గురు దేవతులు
తమ నిజరూపులు మందలో నిల్పెద మనిరి
దేవతులు మందలో పుట్టిరి జగపతి గంపింప
శిముడు బసువన్న శ్రీహరి బొల్లావు
కమలజగర్భుడు పుల్లెద్దు కన్నెకలు తరుపులు
గంగమైలావులు ఘనతతరూపు
సురులు దేవతులు యెదులు సుందరీ మణులు
దేవతులు యెద్దులు దేవేంద్ర మొదలుగాను
యీరీతి బుట్టించిరి యీశ్వరులు నాడు
భాగీరథమ్మను ప్రార్థించి నన్ను
తెరువు యిచ్చిన బెళానకు ధేన్వుల కళ వచ్చెను
పాషాణమై వున్న ఆవులకు ప్రాణాలు వచ్చెను
అప్పుడు సంతోషించి అంబరీషుని బిలిచి[14]
అప్పుడు నా చేతికి అప్పగించిరి నాడు

---

11. 'అంబుధులు' పాఠాంతరము
12. 'హరి హరాదులు ముగ్గురు'
13. 'అంబురుడు' పాఠాంతరము
14. 'అంబురుని బిలిచి'

Acc No: 10772

గంగ నా మారని కరకంఠుడు చెప్పెను
ఋషికి రాచపట్నము రుద్రుండు గట్టెను
అడ్డబొట్టు యీబూది అరుడు[15] ధరియించెను.
తిరుమణికాపు జేసి శ్రీవిష్ణు గోత్రాన
స్థిరమండూలని పేరు పెట్టిరి వేగ
పశుపతి సింహాసనానకు ప్రధాన పట్టణము గాను
విజయాంభోజునికి గట్టెను విష్ణు దేవుండు
అతని వంశమువారు హరి దాసులైరి
పీర ఆంభోజుకు శివపూజకు భక్తుడాయెను
శైవులు వల్లవులు, చెన్నుని దాసులు స్థిరమందులు[16]
హరి కట్టడి చేసిరి హరి హరాదులు నాడు
వల్లమ్మ కోడండ్లు వజీత లైదుగురికి
పొత్తుబోకయుండంగ పొలతి తానపుడు
వల్లమ్మ కొమార్తె పక్కతె కనుక
ముద్దు కూతురి చాత పక్క ముద్ద బెట్టించెను
నీలకంఠుడివి నీవు నిజరాజి తాను

యిందుకు బేదము లేదు యినవోయి రాజ!
నరనాథ! భుక్తి పెట్టువోయి నాకు ఘనుడివి గాను!''
పరుగున నవ్వొచ్చి రాజు పల్లవ నేత్రితో
పల్లవనేత్రితో పలికె నొక మాట:
''గాయక మేటికే గంగరో నీకు?
వుయములు వురిమేవు వుదకము బుట్టించేవు
రాగతనమున వచ్చేవు రాతిపై నెక్కి
రాతిపై నెక్కేవు రంకెలు వేసేవు
ఆర్చేవు కూర్చేవు ఆవులు ద్రొక్కిని[17]
నీ మహిమ జూపితివి నీరజనేత్రి!
నా మహిమ జూడుమా నర్రావులెల్ల
కోపాన వున్నవి కోడెలు సహగాను
యర్రయ్య సెలవు లేక యెద్దులు నిన్ను
యేమనక వున్నావి యెళ్ళు నాముందు
సాధువని వున్నావి తరుపులు నీవు
వూరికే పాలేట వుదక మెల్లాను
అడుసుగా ద్రొక్కేని అది యెంత మాత్రము
పెల్లురికి పాలేరు పెద వొడుదామ
వరషము కురిపే[illegible] లాడు
నీ మనసు[illegible]కే గంగరో నీకు

15. హారుడు
16. 'తిరమందులు' పాఠభేదము
17. 'బెదిరేని' పాఠభేదము

V.R. NARAYANA MEMORIAL LIBRARY
V.R.NARDA
D.P.R.I.
Acc. No.
CC No

కామధేనువులు త్రొక్కేని గంగరో : చూడు
వాడుగో యర్రయ్య వచ్చేని చూడు
వీరుగో గోపాలకులు యిటు
చూడవమ్మ
పంతము నీకు చెల్లదు పాలేరు విడచి
తొలగవే కడకు త్రొక్కేని
యెద్దులు[18]
ఆవులు యేటికి అరుదెంచెనైన
నీళ్ళనడుమ మెదలకుండా నిన్ను
మట్టు బెట్టేసి
పదరకు వెళ్ళవురుకు పాలేరు దాటి''
నలనన్న మాటలకు నవ్వెను గంగ :
''ఆడితివి మంచిమాట ఆవులన్న
వినుమ
యవ్వారు కొలిచిరి యెరిగించు మంటివి
చెప్పేను యీ మాట జననాథ
యినుమ[19]
తొల్లి నీపెద్దలు దొడ్డగా నన్ను
తుమ్మపూడి యలమంచి త్రుళ్ళెముగా
వుండంగ
ఆవుల వల్లమ్మ కొలిచెను యాదవ
కాంత

చిలగి వారిచేతి పూజలు చెల్లిన వెనుక
పల్లమ్మ కోడండ్లు వనిత లైదుగురు
సీతమ్మ, పెద్దమ్మ, సిరిగల కాంతలు
యరసూక, నలసూక, నందుల సిరిదేవి
పట్టి పూజలు గొంటిని పంపాత్రికోను
ముందు కొలిచిన వారికి ముదమొప్ప
నేను
అమితమైన వస్తువులు యిస్తిని అడిగి
నట్లుగాను
పశువుల మేపులకు పాలేరు దాటి
పరిణాన బోవుచున్నావు పాకనాటి
దేశమునకు
నరనాథ పూజించవోయి నాకన్న
ఘనుతవు
కోడెలు అమ్మకానికి కొనసాగి రావు
పుల్లరికి కాసైతె పుట్టించలేవు
పెంబడి[20] వచ్చేను యేరు దాట నిచ్చేను
కొదవలేని రొక్కం కోట్ల
పరియంతము
నరనాథ ! కూడబెట్టేను నమ్మి
నామాట

గంగ కాటమరాజుకు వసుదేవుని సాటువ చెప్పుట

యవ్వారి బాలవని యూల అడిగితివి? యెరుగవా నా గురుతు యేమోయిరాజ?

---

18. 'త్రొక్కేని ఎద్దులు తొలగవే కడకు' అనిన గణభంగము లేదు.
19. వినుమ
20. 'ఎంబడి' అన్నచో యతిభంగము లేదు

ముందు నందుని యింట ముద్దుల పట్టినై
వుండంగ యెరుగవా వుర్వీశ నన్ను?
అందుకు ఆనమాలు చెప్పేను యాదవరాజ
వక కార్యము కొరకు వనర జన్మించి
వుంటిని రేపల్లె లో వుర్వి గంపింప
మామను చంపుట కొరకు మాయవేషమున వచ్చి
పుట్టవా మధురలో పుండరీ కాంక్షుండవై
అతని మహిమకు వెరచి అంత పరాక్రమము లేక
పారిపోయి వొచ్చిన వారి ప్రెగ్గె లేపాటి ?
మామకు వెరచిన మాట నీమనసున లేదొ?
యెరిగినందుకు యాల యదుకులాధీశ !
పల్లదాలు పలికేవు పాలేటి వొడ్డున
తల్లిదండ్రిని వొప్పగించి తర్లితివి పట్నంబు[21]
ధరలోను రేపల్లెలో దాగేనని వొస్తివి
యేరులు వుప్పొంగె యగవుబ్బె యమున
ఆకాశము ప్రమోసెను అవని ఘూర్ణిల్లె

సురులు వెరగందిరి చుక్కలరాజు జడిసెను
అంధాకార మాయెను అవనీశ! నాడు
వసుదేవుడు వెరగంది వాక్కున నన్ను
యేమని ప్రార్థించినది యెరుగవా రాజ?
కన్నుల తెరువని బాలుని కడతేర్చు మనెను[22]
ఆనాటికి వసుదేవుడు అనేక విధముల
తలచి ప్రొక్కడా నాకు ధరణీశ ! తనకు
యెమ్మెగా సీవు నాతో యెదిరించినావు
ఆనాడు ప్రొక్కనందుకు యాదవ రాజ!
విలసితముగ తెరువు యిస్తిని నాడు
న్యాయముగ క్రిష్ణమ్మను నా మరుగున దాస్తిని
ప్రాణాలు రక్షించుకుంటివి పగవారిని గెలిస్తివి
అందున నాగురుతు యరగరు యాదవులు మీరు
యదు వంశమును నేను అనేక వేల యేండ్లు
కాపాడుక వస్తిని కడతేరిస్తిని నేను
పిల్లకాలువలు యెంతని బింకమాడేవు

---

21. 'పురిటిల్లు' పాఠాంతరము
22, రక్షించుమనెను (దరిచేర్చు)

కాల్వలే నదులుగా జేతు గంగ నా పేరు
రానిపోని మాటలకు రచ్చకెక్కేవు
భూనాథ! పూజించవోయి నీకు
బుద్ధిలలేదు?"
కరకంఠు రాణితో రాజు గ్రక్కున
బలికె.
"ఆడ వేల్పువు నీకింత అసురతన
మేల?
లేని మాటలు పుట్టించేవు నెళవులు
యెతికేవు
కోపంబు చేసేవు కోడెల తరిమేవు
కేకలు వేసేవు గద్దించ వచ్చేవు
గుంటిమీద యెక్కేవు గుడ్లెర్రజేసేవు
చేతులు జాచేవు చేరి వొచ్చేవు
కలకల నవ్వేవు కల్లలాడేవు
బిరబిర వచ్చేవు బిగువు చూపేవు
వాదులు చేసేవు వలదు పోవమ్మ
వాగులెండబడి వున్నావు వంటిరిగ నీవు
పేలేవు పెరిగేవు పెక్కులాడేవు
జంకేపు బొంకేవు జగడ మాడేవు
సారెసారెకు తిరిగేవు సలపట్టి వచ్చేవు
మరుగులు దెలిపేవు మద్దు లెక్కేవు
కొంటె చేతలేగాని కోమలిరో నీకు
స్థిర బుద్ధి లేదాయ దేవతవు కావు
యీసారి[23] నను జూడు విధమెల్ల నిన్ను
ఖండింతు యాదవుల చాత నిన్ను
కదలకుండాను
ఆపించక యిప్పుడు నా ఆవుల
మంద విడచి
పోవమ్మ నీకింత ప్రొద్దేల బోదు!"

గంగ ఆవులను గగ్గోలు పరచుట

అచ్చట నిలచి గంగ ఆ రాజును
జూడంగ
కోపించి అదలించి కోపాన అరచి
పురిమిన ఆవుల వురికించి తలిమె
కొమ్ములు వంచుక ధేన్వలు కొట్టు
మిట్లాడెను
మెరుపులు బుట్టెను మేఘములు
గ్రమ్మెను
ప్రళయ వాయువులు విసిరి పట్టెను
వర్షములు
పారెను నదులెల్ల పశువులకు మోపాయ
పోచేత్తి పాలేరు పొర్లి పారసాగెను
వరదలు ముంచెను వాగులు నిండెను
కసురెత్తి పాలేరు కానుగలు ముంచెను
గుంటి మీద వుదకము కొండల
పొడుగున
పొలుపార వెల్లి బుట్టి పొర్లి పారసాగెను
ఆవు లేగను గానక ఆరవంగసాగెను
శంభుని మందంత చల్లాచెదరమాయ
మందలు ముంచెను మద్దులెక్కి పూచెను

---

23. 'ఈ తూరి' పాఠ భేదము

కోడెలు చీదరగొట్టి కొమ్ములు వంచెను
చిల్లరై పోయెను పశువులు చెల్లెక్కి-
వురికెను
మందలు వుద్ధరించెను మందలావులు
తరిమెను
యీతలాయెను ధేన్వాలకు నీరు వెల్లి
విరిసెను
అరినిక్కులాయెను యెద్దులకు ఆకాశం
వురిమెను
మోరలె త్తి చూచి మొద్దుపారి నిలిచెను
నలనన్న యెదుట నధిక కోపమున
అపరూపమున గంగ అప్పుడిట్లనియె:
"యేమోయి రాజ ! నీమంద చూడు
యెద్దులు చూడు
ఆవుదేగను చూడు అరవంగ లేక
తెప్పలై నీళ్ళపైన తేలాడుచున్నవి
ఆపద పాలేట నీ ఆవులకు బుట్టెను
కరగదా నీ మనసు కాటమరాజ !
యీతూరి మనుజూడు యిదమెల్ల
నిన్ను
ఆవు యెద్దుల యాదవుల మిమ్ము
మనుకును పాలేట ముమ్మాటికి నేను
మాకుమాటాడకు మాధవ నలదన్న!
గొబ్బున పూజించవోయి రాజ !
కోరిన వస్తువులు యిచ్చేను"
సోదవంశమున రాజు సోద్యంబు
గాను
ఆదరాధిగా నిలచి అప్పుడిట్లనియె :

"భద్రాణి ! వినవమ్మ పాలేడ నీవు
గట్టిగా పూజలు కావలసినదాన వైతేను
బుద్ధిమంతునితోను పోరు నీకేల ?
శ్రీవిష్ణు బొల్లావు దిగ్గజము లెద్దులు
హరిహరాదులు మంద అలివిగాదు నీకు
గిరి కూతురు పెండ్లి గినిసి యాడిన
యట్లు
బసవవాహనుడు వాడుబో బసవ
న్నను చూడు
రుషులు తపస్వులు రుద్ర గణాములు
పురహర ప్రమథులు భూపతి నందన
సలుగు పెద్దులై జన్మించె సంగతిగా
నప్పుడు
అష్టదిక్పాలకులు కావిలి యాదవుల
మందకు
దిమ్మరి ! వగలమారి ! దిష్టించి చూడు
యక్కడ నీలవేణివో
యెమ్మెకత్తెవో కాని
సోలేవు పేలేవు సొమ్ములు దూలంగ
గాంభీర్యము నీకు లేదు గద్దించ వచ్చేవు
గుట్టున పోవమ్మ కొలవను నిన్ను!"
యెద్దులు పాలేటికి యేతెంచి రాగాను
గరిమితో దొనకొండ గంగమ్మ యపుడు
మొగధీరుని కాటమరాజును
మోసపుత్తు ననుచు
రాజుయెదటికి శక్తుల రమ్మని పిలిచెను
పంపులు పుట్టెను పాలేటి వెంట :

గంగ శక్తి దేవతలను రప్పించుట

"అంగనరో రావమ్మ ఆరవెల్లి గంగ! మలుచమ్మ ! పోచమ్మ ! మహ
మందలావుల వురికించు మ్రిపూడి మ్మాయి! మీరు
దనుక మంగోలుపాడికి ఆవుల మళ్ళించ
చక్కని వేగుచుక్క ! సఖియ రమ్మ !
రావమ్మ ! కొల్లాపురి రావె కోపలేటి గంగ !
సలుగుటావుల వురికించు సాకిరేల కోడెలు ఆవుల వురికించు గోపాలకుల
గంగ ! నెల్ల
కోరిన వరములు కొంగు బంగారమై కామాక్షి రావమ్మ కావేటి గంగ!
కోడెలావుల వురికించు కొమలేటి యెద్దుల తర్లిపోకుండ యేటికి
గంగ ! తరుముడి"
పరుగున రావమ్మ బట్టుపల్లె గంగ ! తన తమ్ముని పోతురాజును దాయంగ
పయ్యావుల పోకుండ పదిలముగ బిలచి
వుండు అక్కలకు తమ్ముని అరుషించి పిలచెను
నాకు తోడు రావమ్మ నందాల "కోడిపుంజుల తోటి కోలాటకాడ !
యల్లమ్మ ! మేకపోతుల తోటి మేలాటకాడ !
నడియేటికి వురికించు నర్రావుల నెల్ల గంగలకు తమ్ముడ ! గావు పోతున్న !
మావురమ్మ ! మారెమ్మ ! మాంకాళి పొంగుబారి యెద్దులను పోకుండ నిలుపు"
దేవి ! అందరికి సెలవిచ్చి గంగ
కమ్మక రారమ్మ ! ఆవుల గడి అర్భాటము చేసెను
దాటకుండ కూడిరి శక్తులు గుంపులు గుంపులుగ
ముద్దుచెల్లెల రావె ముత్యాలదేవి ! పేరెములు బారుచు ఆవులమందర
స్థిరమందులవారి ధేనువలు తిరిగి వేట్లాడ[24] సాగిరి
పోకుండ అర్భటములు చేసి గంగ గుంటిపై
చిన్నారి పొన్నారి చిట్టేలి గంగ ! కెక్కెను
రాజు ఆవుల వురికించు రామతీర్థము డక్కలు చీకట్లు గప్పి దిగ్గజములు
వరకు వణికెను

---

24. 'వేట్లాడ' పాఠాంతరము

శూలంబు జళిపించ సురులు
యరగందిరి[25]
పోలేక యెద్దులన్ని పోటురంకెలు
వేసెను
నాలుకలు చాచుకొని నర్రావులెల్ల
కడుపులుబ్బి పడెను కళదప్పి యంత

గోపాలకులు రుడిసిరి కొల్లాయ మంద
ఆవుల యెద్దుల యాదవుల జూచి
పక్కాన నవ్వెను భాగీగథి గంగ
అక్కాజముగ గంగ ఆరుభటము చూచి
కాటమరాజు
మంద గోపాలకుల జూచి మరివేగ బలికె:

కాటమరాజు శక్తులను ధిక్కరించి ఆలమందను ఏరుదాటించుట

"జడదారు మండలి! జట్టి బోయిన
గోపన్న![26]
పరువునబోయి శక్తుల పట్టితెండి
మీరు!
మృత్యబోయిన పాపన్న! ముంగర
రంగయ్య!
ఆవుల తరుమకుండ అరికట్టుడా
మీరు!
శంకుదార మల్లయ్య! చెవుల
నారయ్య!
జడలు తూలాడేటి శక్తులబట్టి
కానుగుల గట్టండి గట్టిగా మీరు!
కొండగొడుగు ఎంగట! గోవుదార
లక్కుమయ్య!
ముందల ఆవుల తోలుడీ ముస్తీదులై
మీరు
యరణన్న యెద్దుల యేర దాటతోలుడి

యర్రయ్య! చట్టివారి యరణన్న! మీరు
పెద్దిబోయిన రామన్న! చల్లవారి
యర్రయ్య
సలుగుటావుల తోలుడి సాక్షి తప్పకుండ
తప్పక ఆగుండు తలకోలలు వేయుడు
పట్టిగ కదలచేసి పశువుల తోలుడి"
అని యిట్లు సెలవిచ్చి యాదవుల బంపె
పొందుగా ప్రార్థించిరి బొల్లావు
బసవన్నను
ఆవేళ అవతారమూర్తులై
అకలంకముగ వచ్చి
ఆవులన్న ముందర అటువేగ నిలచి
బసువన్న రంకె వేసె పశువులెల్లి లేవ
బొల్లావును చుట్టుకొని ధేన్వలు
పొడెములు త్రొక్కుచు
సలుగు దెద్దులకు కళవచ్చి చొకళించి
దాటెను

---

25. వెరగందిరి

26. 'జడదారు గోపన్న జట్టిబోయిన మండలి' పాఠాంతరము

కోడెలు తరుపులు గోపాళవర్గము ఘూర్ణిల్లెను భూదేవి కొండలు ధ్వను
యేరుదాటిన యెద్దులు యేకరంతు లెత్తెను[27]
లాయను లింగాలకొండ వీరులు నిలచి చూచేరు
ఆవల రవధూళి ఆకాశము గప్పెను

గంగ మట్టిపెయ్యను గుంటి క్రింద దాచుట

కోడెలు యెద్దులు గోపాళవర్గము సురులు వెరగందిరి చొక్కెను గంగ
సిర్మలాన గోకుళము వచ్చి మళ్ళవాయను పశువులు గంగకు మరి
లింగాలకొండవద్ద నిలచెను వశము గాదాయ
ముందల గోకుళము మురువైన యెద్దులు తిరుగ వక బుద్ధి తెలసెను
మాలకొండ మేరగాను వారి త్రిపుర సంహారికి
మందలు దిగెను అల నీలవేణికి అసురసంహారికి
నీలకంఠుడు బసవన్న లింగముద్ర పరుగులు జారంగ గంగకు
ఎద్దులు పైచెమటలు పుట్టెను
పోలుదాజుకొండ యెక్కి పోటు యెద్దుల రవధూళి యేకజడల గంగకు
రంకెలు వేసెను కప్పెను నిండార కావురి రీతి
గంగరేగులు చుట్టుక గంగ రాల్చుచు నిప్పులు రాతిపై ధుమికి
మైలావులు ఆవల నడుమ మట్టిపెయ్యను
శిలలు చూచి యెద్దులు తిరిగి అరుంధతి రీతి
ముమ్మారు పొడులుచు పోగాను గంగ పోడెమున
బాలు బాలున అరచెను పశువులు త్రొక్కుచు
దిగి వచ్చెను నిళ్ళనడుమ లంకించుకొని నిలిపెను
సబ్లా పిన్నయ్య సకలభోగమున వచ్చి గుంటికింద
సాగల కొండపాటి మేరగా వారి తరుపును గుంటికింద దాసి వేగంబె
సంపదలు దిగెను ధారుణి కక్కటిల్లంగ తాండవమాడె
పాలేటికి దక్షణము భాగంబు నందు పంకజనాభుడు కాటమరాజు పాలేరు
పాటికి దక్షణము భాగంబు నందు దాటెను

---

27. 'దొణలిచ్చెను'

కొండకు తూర్పున భాగంబు నందు కొలువు దీర్చి వుండంగ గోపాళ
పర్గము
యేపెల చెలికెలో యెల్ల గుడార్లు పెద్దమంద కంపటీలు పేరు గల
యాదవులు
యెల్ల గుడార్లు యెత్తించె హేమాద్రి క్షేమంబు కాటమరాజుతో చెప్పవచ్చి
రాజు నారు
హస్తమానము అయ్యెను ఆవుల
మందలు నిలచెను
గోపాలచంద్రుండు కొలువుగుడారు
లోను

కాటమరాజు మట్టిపెయ్యను వెదకించుట

"రఘురామ చంద్రుండ! రాజ గోపాలకుల పిలిచి గొబ్బున పలికెను
కాటమరాజ! "యే జాడన వున్నదో యేగంబె మీరు
మట్టిపెయ్యను వెదకితిమి మన జాడలు కట్టుడీ తరుపును వెదుకుడీ"
మందలో లేదు అని చెప్పి ఆ రాజు హాచ్చెర్యమంది
పాలేరు వెదకితిమి మన పశువుల భావింప ధనుముకొండ పల్లజడల గంగ
మంద చూస్తిమి ఆవును గుంటికింద అమరంగ నుంచి
అపరూపమై వున్నది ఆవుల గుండెక్కి ఆ గంగ గుజ్జాన ధుమికి
మందలోను" వాలవాలా యని వాలలాడి వచ్చెను
నరనాథుతో చెప్పి నవ్వె ఆ రాజు గుంటికింద తరుపును కూర్మితో నిలిపి
గంగమహిమ దెలిసి ఘనుడు వాలాయముగ బుజ్జగించి వచ్చెను గంగ
కాటమరాజు నిజరూపు గైకొని నీరజనేత్రి పలికెను:

గంగ కాటమరాజుకు మల్లికాదేవి సాటువ చెప్పుట

"మల్లికాదేవి తొల్లి మహాభక్తురాలు మగువ నీ మందను మాయధేనువై
నీవు చంద్రగుప్త పర్వతమందు పుట్టెను
సెలగి వేలిన నాడు [28]

---

28. చెలగి ఏలిననాడు

అతనికి సాయముగాను అందరు అపుడు
మందలో వున్నాము మాయవేషమున
నీలకంఠుడు బసవన్న లింగముద్ర
యెద్దులు
ప్రమథగణాదులు పశువుల మందలోను
సలుగు పెద్దులై జన్మించె సంగతిగా
నపుడు
వారి సతులు ఆవలవరుసతో పుట్టిరి
యేకాంగులు కోడెలు తన రూపు
గంగమైలావులు
యెద్దుల యీ రీతి బుట్టించెను
యీశ్వరుడు నాడు
పూజ చేసి పోతివైన భూనాథ నీకు
మంచిది
నన్ను కొలవక పోతివైన గోకుళము
రాజును
పెన్న యీ సందున పెట్టింతు" ననుచు
ఆ రూపు మన్నించి ఆవురూపు దాల్చి[31]
తరుపును గుంటికింద తగ నొప్ప గించి
ప్రళయకాలమూర్తి వుండె పాలేటి నంత

అరవై వేలేండ్లు పూజించి[29]
శంభునికి అమరత[30]మార
గించెను
పాలారగించి శివుడు పర్వతముల
యందు
కైలాసము యిచ్చెను కపిలావు
వరములు
ముందల కలియుగమందు
కామధేన్వారో! నీవు
యదువంశమున వొలురాజు
యెలమితో బుట్టును
వలు రాజు కులసతి వారణాసి కన్నె
వారణాసి కన్నెకు వరము లిచ్చి
వున్నావు
ఆమె గర్భమునందు ఆవుల వొలు
రాజుకు
పోలురాజు పుట్టెను
కామధేనువులై కరకంఠుని కృపను
ఆవుల మందలో పుట్టెను యాదవుడై
అపుడు

పోలురాజు గంగను ప్రార్థించుట

లింగాలకొండ నుండి నిజలింగమూర్తి
తర్లి వొచ్చి జొన్నవిని సన్నుతిన[33]
నిలచి

ఆరాత్రి[32] పోలురాజు అమృత
భోగలింగము
ఆవులన్నతో గంగ అలిగి వుండ
గాను

---

29. 'పూదించి' 30. అమృత
31. 'చేసి' 32. 'ఆవుల' 33. సన్నిధిని

ప్రార్థనజేసెను పోలురాజు కోరి పూజలు గొంటివి గోకుళము
భాగీరథి గంగను: వెంటను
''శరణె భయంకరి! శరణె శంకరి! కాటమరాజు కొలువడని కపటంబు
శరణె పరంజ్యోతి! శరణె భవాని వుంచకు
శరణె గవిరీశ్వరి! శరణె జటాజూటి! బాలలు యెరుగరు నిన్ను పట్టి
శరణె జొన్నవి గంగ! శరణె పూజలు శాయను
పల్లవపాణి: తరమునాటి వేల్పువు దయ
శరణె పల్లవపాణి: శరణె పరం వుంచవమ్మ
జ్యోతి: మందలు అరికట్టకు నీ మనసున
ఆవుల మందలు నీవమ్మ! అలుక వుంచకు
నీకేటికి: కార్యము ముందల వున్నది గంగరో!
ప్రాణమే నీసొమ్ము భక్తి యెరుగవా?
వుంచవమ్మ! తరుణి గంగవు ధలామేళకు
కోపంబు శాయకు గోపాల్క-లమీద యాదవుల రాజును
అమ్మా! నీ బాలలు యాదవులు మీ తెప్పించేను మీసేవకుల రక్షించ
వారము వమ్మ !''
యదువంశమున నీవు అనేక వేల
వేండ్లు[34]

గంగను కొలువుమని పోలురాజు కాటమరాజుకు కలలో చెప్పుట

అని యిట్లు గంగను అటు తనయుడు కాటమరాజు తగు
శాంతపరచి వేడ్క-తోను
మరి వెనుక పోలురాజు మందలోకి నిక్మలాన గుడారులో నిద్రించగాను
వచ్చి మారుట శంభునివలె రాజు
శ్రీ మహాదేవుండు శివలింగమూ ర్తి మతియందు చెప్పెను

---

34. ఏండ్లు

''కాంతిగల చంద్రుడా! కాటమారాజ! గంగ మన మందలకు[35] కలిగినా గంగను కొలువక పోరాదు కాదనరాదు పూదించి దక్షిణాదికి భూనాథ! తలచిన కార్యము వీడేర్చు పోలురాజు నాపేరు పొందుగా ఆదిశక్తితో కంటు ఆవులన్నా! ఆనవాలు యిచ్చెను అయ్య అరిగెను' అయ్య చెప్పిన మాట అది గడవ రాదు[37].''

మన పెద్దలు తొల్లిగంగను కొలిచిరి పెంపాయను మంద గంగను మందయాన గంగను కొలువుడీ పూజితమయ్యానిని[36]'' లీలగా పోలురాజు నిష్ఠలు చూపెను మళ్ళెను లింగాలకొండకు మరి వుదయమాయ అంతట వల్లవుల కాటమరాజు నిద్రవయినాన లేచి పద్మనాయుని పిలిచి పలికె నొక మాట:

కాటమరాజు గంగకు కొలుపు చేయించుట

"ఆవుల మేపులకొరకు దక్షిణాదికి అరుదెంచి పోగాను కలహము పాలేట కల్పించె గంగ మట్టిపెయ్య లేదాయ మందలు తర్లవాయ కలలోను పోలురాజు గంగను కొలువమనెను

వనర యాదవుల నందరిని వక్క్ర పొద్దులతోను రమ్మని పిలిపించి రాజు తా లేచెను ఆడెను జలకములు ఆరుద్ర[38] వస్త్రములు గట్టెను రణభేరి వేయించి రాజు తా తర్లెను పాల కావిళ్ళు ముందర పదివేలు కదిలెను గోనెల బియ్యాలు కొట్టిడీలు కదిలెను యాభై వేల యాదవులు యలమితో వచ్చిరి

---

35. 'మన వంశముకు' పాఠాంతరము

36. 'ఊర్జితమయ్యేని' పాఠ. 37. 'అడుగు దాటరాదు' పాఠ. 38. ఆర్ద్ర

ముందర బసవన్న లింగముద్ర యెద్దులు
గోపాలకులు కదలిరి గొడుగుల నీడన
పద్మనాయుడు ఆవులన్న భరుతుడు యర్రయ్య
బీరన్న చన్నయ్య బిరుదు గోసంగులు
చట్టివారి యర్రయ్య సాహస ఘనులు
గంగను వేడను కదిలి రందరును
ముందల రెణభేరి ముక్కమ్మి కుంతలము
నరగలు వీరణాలు నాగసొరములును
బూరగలు కొమ్ములు భూమి గంపింప
ఆరూఢిగా మోగ యాదవులు కదిలిరి
నరనాథు కదిలెను నడిచె ధమామీలు
పాలేటికి ఆవులన్న భాగీరథిని వేడెను
ఆనందభరితుడై ఆరుదెంచె నచ్చటికి
వొలురాజు మన వంశ మని వొనర సంభ్రము జూచి
మాయముగ మట్టిపెయ్యను దాచి గుంటికింద
భావింప ధనకొండ పల్లజడల గంగ
వాలాయముగ గుండెక్క యెదురుగా నపుడు

గాంభీర్యముగ గంగ కనక పుట్టము గట్టెను
గుత్తముగ దొడిగెను కుసుమ పువ్వుల రవికె
మగటమున కిరీటము మంచి భూషణాలు
అమరంగ ధరియించి హస్తమున బట్టెను
ముంజాత కంకణము మురువైన చక్రము
వక చాత శంఖు వనరంగ బట్టి
ఆయుధము వకచాత అంబు వకచాత
శూలము వక చాత సురటి వక చాత
కత్తి వక చాత గద వక చాత
వినపకోల వక చాత వీటె వక చాత
అసుర పునికెల పేర్లు అమరిన సింగాణి
పషిణి అంబులు పట్టి నొక చాత
గదా ఆయుధము గంగకు కనకశూలంబు
ఆరూఢిగా బట్టెను అఖిలోక మాత
అమరగా గుంటిపై ఆనంద మాడుచు
వుండెను యాదవులు రాగ వున్నంత మెరసి
చక్కన మొకమున సన్నపు సిరినవ్వు
పషిడి పుత్తడిబొమ్మ పగడపు కొమ్మ
లింగాలకొండకు యెదురుగా నిలచెను గంగ

చల్లని వేళను సరుసుడు నలనన్న
బాగీరితి సరసను పశుపతి నిలచెను
కంపటీలను [39] బిలచి గ్రక్కున
బలికెను:
"హస్తమానముగాక తలికె
యాదవులార మీరు
పొంగళ్లు పొంగించుడీ పొందుగా
మీరు"
అని చెప్పి ఆవులన్న ఆదిశక్తి
గంగకు
సంపూర్తిగా పూజలు సకల
యాదవులు
చేకొని యెదిరించిన జాన్నవికి
యిపుడు
పాలతో గుంటిపై జలకంపు లార్చి
నీళ్ళతడి యొత్తి నిండు వొన్నెల
చీర గట్టిరి
వాలుజడల గంగకు కంఠమాల
సొమ్ములు
పురువున ధరియించిరి పురువైన
సొమ్ములు
మల్లెలు విరజాజులు మంచి గేదంగులు
పువ్వుల దండలు భుజకీర్తులు
ధరియించిరి
ఆభరణములు ధరియించి ఆవులన్న
నిలచెను:
ఆరగింపులు గంగకు అర్పించివేగ
సాంబ్రాణి ధూపములు సాలుగ
వేయించిరి

కాటమరాజు పద్మనాయుడు గంగను ప్రార్థించుట

నిండు వేడుకతోను నీరజ నేత్రి
పద్మనాయుడు ఆవులన్న సద్భక్తితో
నిలచి
ఆరూఢిగా ప్రార్థించిరి ఆదిశక్తి
గంగను:
"హర హర శాంభవి! ఆదిలక్ష్మి
గంగ!
త్రిపుర పురములు నీవు దిగ్గజ
ములు నీవు
మాల్యవంతములు నీవు మహాపర్వత
ములు నీవు
ప్రళయ వాయువులు నీవు
పరంజోతివి నీవు
పరంజోతివి నీవు పరమేశ్వరివి
నీవు
మూడు కన్నులవాని సతివట ముజ్జగ
ములు నీవట

---

39. 'కంటతీలను'

జంట కంటను నీవట [40] సకలంబు నీవట
మింట కంటను నీవట మిగుల వేల్పువు నీవట
కల్పవృక్షము నీవట కామధేనువు నీవట
సాగరములు నీవట సంజీవు నీవట
కాశీపురము నీవట ఖడ్గంబు నీవట
సురగణములు వేంచేయ సురకీర్తులు మెచ్చ
మునుల ప్రార్థన నుండి మూడులోక ముల నుండి
పాపసంహారివి పాలేటనుండి
పూజలు మా చాత పుచ్చుకోవలసి
దిట్టముగ మందలో నిష్ఠలు చూపితివి
హర హర శాంభవి! అవుల రక్షించు
మట్టి పెయ్యను మా కిచ్చి మన్నించవే గంగ
అర్ధపూజలు యిప్పటికి అమరెను నీకు

యేకపూజలు ముందర యేనుగ మెదడులు
పరిపూర్తిగా గంగ పెట్టింతు నీకు
తిమిరేటి రాజుల శిరస్సులు గొట్టి
దొరకొని నీకు తోరణాలు గట్టిస్తును
గుర్రాల బారుల నరికి గుట్టలు వేయిస్తును
అమితముగ గావింతును ఆరగింపులు నీకు
ఆవుల పోలురాజు పగలు మాకు అనుకూలమయితేను
నరపతి శిరస్సులు గొట్టి రాసుల పోయిస్తును"
అని యిట్లు గంగను అతిశాంతపరచి
ఆవులన్న పద్మనాయుడు అతిశాంత పరచి
నిలచి ప్రార్థన శాయగాను నీరజనేత్రి
ఆవులన్నతో వీరగంగ అప్పు డిట్లనియె
సంతోషమున పొంగి ఆడె నొక మాట:

కాటమరాజుకు గంగ పంచలింగాల వృత్తాంతమును తెలుపుట

"పశుపతి: నలనన్న! పాలేట నన్ను కొలువక మునిగి సలమున బోతిరి మీరు ముందెరుగలేక
పూజలు అందేను భూలోకమందు రాజ! విను కాటమరాజ! నన్నెరుగవు గాక!

---

40. 'చంటవంటను నీవట'

కర్తను పాలేట్కి కావని మీరు
తావులు జేసుక తరాతరమందు
లోకస్తులై మీరు అయిదుగురు
యరగడ్డపాటను
పూని తపస్వులై హరిహరుల
మెప్పించి
నెలవుగా వుండంగ నేర్పున వచ్చి
చండప్రచండాలు శంకరులు వారు
చెరుకూరు యేలుచుండిరి జపతప
ముల చాత
వారిలో వారికి వైరంబు పుట్టి
మహా విద్ధము చేసి మడిసి
రచ్చటను
దివ్యఋషి దివాకరఋషి దీర్ఘఋషి
మహేశ్వరఋషి
వీరు భక్తులు గనుక శిముడు
ప్రత్యక్షమై
వారితో పలికె నొకమాట యిటు
వినుడి
కైలాసము యిప్పుడు మీకు లేదు
యేదో తరమున యదువంశమున
పుట్టి
అందరు కర్తలై మీరు అంబరుషులై
పుట్టి
ఆత్మ సంతానము కలిగెనని సకల
భోగములతోను
కరకంఠ భక్తుడు కలియుగానకు
శంభుడై నీమీద హరివిష్ణు లీలను

హరివిష్ణు లీలను అల్లుడున్నాను
యతీశ్వరులతోను యరగడ్డ పాటను
హరుడు నమ్మించినందుకు అంకసరి
పుట్టిని
అంకసరి పుట్టిని హరి కృప వలన
కలియుగమందున కామధేనువులు
కలసి
అఘోర యుద్ధముచేసి ఆవులతో
ప్రాణాలు
వొప్పగించకగాని అందరికి ముక్తి
లేదు
అని యిట్లు నమ్మించి హరిహరుల
నాడు
అడిగనుక పాలేరు ఆనాటి పెద్దలు
తమకు మోక్షము లేదనిరి
శిముని అడిగి పుచ్చుకొన్న ఆదిశక్తిని
నేను
పట్టి పూజలు గొందు పశుపతి నీచేత
యేష్యమెరిగి పుచ్చుకొందు
యెరుగవుగాక
కాటమరాజ! యీ స్తళముగాచితి
నేను
పాలేరు ధనముకొండ యరగడ్డపాడు
అయిదుగురు పెద్దలు అందరిని నేను
తెచ్చివుంచి నేను వెలసి ముందెరిగి
ప్రాణాలు అయిదుగురు
పంచలింగాలకుగాను
వున్నార కాటమరాజు వుర్విలో వెలసి

పలుకరు యిప్పుడు పశుపతి: వినుమ పల్లికొండను
పాకనాటి దేశమున నీవు పశువులు అరుషించి మీరంత అన్నదమ్ములును
మేపుక పల్లికొండ రాకగాని పలుకరు
తిరిగి భూమెల్ల స్థిరపతులు[41] లింగాలు
సేవించి చండప్రచండాలుగా శంకరుని
మగిడి పాలేటను మందలావులు వంశమున
నిలచినపుడు పుట్టినారు అమరలింగాలు
దొనకొండ రాజులు దొరలు మునిమనుమలవారు

గంగ కాటమరాజుకు సెలవిచ్చుట

పగవారు దక్షిణాదిన పట్టజాలక ఆవుల మేపుక పోలురాజు పగలు
వున్నారు సాధించి
ఆ భూమిలోకి పోయి అరుదెంచి మీరు క్షేమాన రమ్మని" సెలవిచ్చెను గంగ

కాటమరాజు గంగకు చెయ్యెత్తి మ్రొక్కుట

ఆవులన్న పద్మనాయనికి ఆదిలక్ష్మి అందరిని దీవించి అక్షింతలిచ్చెను
గంగ అమరంగ యాదవులు గంగకు
పట్టుమా వీరశాస వైభూత గంధము అస్త్రములెత్తి మ్రొక్కిరి
చెలగి రాజులకు యిచ్చెను చెయ్యెత్తి అదిలక్ష్మి గంగకు హారతులు చేయుమ
మ్రొక్కిరి నుండిరి యాదవులందరు
వేయిన్నారు కోట్లు యాదవులకు శ్రీ మంగళం...
యేకజడల గంగ

---

41. తిరుగుతులు

కాటమరాజు దక్షణాది ఆవులమేపు

('ఆవుల మేపులు-దక్షణ కాండం' లేక 'జన్నివాడ కథ')

కాటమరాజు తాను సాధించిన పగలను బంధువర్గమునకు తెలుపుట

శ్రీరాము వంశమున సిరిసంపదలు గలిగి
(వారి) మందలోపల గలరు మంచి సజ్జనులు
ద్వారావతి మొగరాజు (తన)తమ్ములు తాను
ఆర్చి భూముల నెల్ల ఆవులు మేపిరి
అయోధ్య మొగరాజు అన్ని దేశములు
గో(వు) గణములకు మేత కొదవ లేకుండ
ఆమెత చేయించి(నాడు) యాదవ రాజు
తన గోకులములోనున్న తగిన బంధువుల(ను)
పొందుగా బిలిపించి పొసగ నిట్లనియె–
అసమాన ధీరుడైన ఆవులన్నకు మరది
ప్రభగల వేట్కతో పద్మనాయని బిలచి

శశి భాస్కరుని వంటి చిన్నతమ్ముని బిలచి
యెలమితో (రమ్మని) పెయ్యల వెర్రయ్య బిలచి
కరి (వీర) వైరులకు గనుడు కరి యావుల రాజు
తమ్ముడా రమ్మని నళనన్న బిలచి
జలాచంద్రుని బట్టి చట్టలు చీరిన
అట్టి భీముని నెలవు అవుకుల మరది
చట్టవాతి యర్రయ్యను (రాజు) దగ్గ రకు పిలచి
బల్లిదురు వేగరు బహు విక్రమ పరులు
కల్లలాడని సత్యగణపు నిల్లనగ
చల్లవారిని రాజు తాల్మితో పిలచి
దంటవైరుల తున్మి తలలు కంద్రించి
మీరిన మారాజు మేటి తమ్ముడనంగ
బీరినాయుని అత్యంత ప్రేమతో బిలచి
మంద గోపాలకుని మరియు మన్నించి

కంపటీలను పిలి(పిం)చి కవుగిటికి చేర్చి
యాకర్ణ ముష్టులను వేట్క-తో బిలచి
పెద్దలను బిలిపించె (రాజు)
పెద్దరికమూన
మనవి చెప్ప దొరకొనెను మాధవుడు
ఆవులన్న
'ముందు మన పెద్దలు మూడు లోకములు
కదనిల్పె వలురాజు గనుడు
మన తాత
అతని కొమాళ్లు యెంచితే అతి బల దేవులు
పంచమ యేదాంతులు బల్లిదు రేగురును
మించిన దేశాద్రిపతులు మెచ్చి
కొనియాడి

అంచితంబుగ కవులావులు పంచుకొని పాళ్లు
అంచితంబుగ పుణులై అటు చెల్లినారు
వారిని చంపిన వారిని (తా జెప్పెద)
వినుడి
ముత్తాత పగవాణ్ణి మొ త్తివేసితిని
తమ తాత పగవాణ్ణి సంహరించితిని
సింహాద్రి (రాజు) పగవాణ్ణి చీలి వేసితిని
పెద్దిరాజు పగవాణ్ణి పెరికి వేసితిని
యరనూక (రాజు) పగవాణ్ణి యేపణగించితిని
నలనూక (రాజు) పగవాణ్ణి నరకి వేసితిని

కొటమరాజు సిద్ధిరాజుపై పోలురాజుపగను తీర్చుకొన గోరుట

పోలురాజు పగవచ్చె (తమ్ములార!)
పోరాదు మనము
వాడు (దగ్గరకు) వచ్చెను సిద్ధిరాజుల
వారికి మనకు
పొందులు చేసికొని పోరాదు మనము
అమ్మ (సిరిదేవి) వద్దనంగ
(పాకనాడు) ఆవుల మనము
ఆగరులమై వ స్తిమి వారి భూములకు

వారి భూములకు వచ్చివలసినట్లుగను
పుల్లరి ధన మొప్పి పెన్న లోపలను
కల్లలాడకుండ (దేవగణంబులు)
సాక్షులున్నారు.
యల్లదేశములు మన కథలు
యెన్ని కెక్క-వలెను
పాని లోపల(మన) సత్యము పాటి
వుండవలెను

వొప్పు తప్పులు లేకుండే(గాని) వుచితంబు గాదు
తగువు గెలిస్తేగాని ధర్మంబు గాదు
పత్రాలు చించక (కాని) భావ్యంబు గాదు
సిద్ధిరాజూ మనము సత్యమున వుంటె
(వారికి) వడబడ్డ (పుల్లరి) ధనమెల్ల వప్పించవలెను
వరహాలు వక రాశి వంచించక పోసి
మాడలు వక రాశి మంచివ్వగాను
యడగర్ల చేతను యెంచించవలెను
సిద్ధిరాజును పిలచి (మనము) చెయ్యి పుచ్చుకొని
'మా(వద్ద) పుల్లరిధనము మీకు చెల్లి సిమి
నీరును పుట్టిన పూరెల్లను నీవు మా కిస్తిపి
నీరున పుట్టిన వాడవు నీవు సాగాను[1]
నిన్ను కొనుక్కుంటిమి నీవు మా సొమ్ము

నిన్ను నీరు చేయక నిలువ మిచ్చోట'
(అని) పగదెల్పి కయ్యంబు
(ముందు) బలిమి చేతాము(గాని)
అందాక మేపుడి (మన) ఆవుల చేత
(నెల్లూరి రాకకు) కందుమతో
మేపరయ్య (మన) కవులావుల చాత
పశువులు (వచ్చె) వచ్చేనని భూమి పారిపోవలెను
యేటిమీద ఆరునెల్లు యడ చేసి
భూమి (వచ్చినారు)
యడ చేసిన షరతు యాడాది వెళ్ళెను
కడచేసి పోదాము (యీ భూమి)
కవులావులు మేపుడి
చెలగి యీ భూమిని చేసు సాగాను
మెయ్యనియ్యండన్న (గోపాలకులు)
మేలాయెనని వచ్చిరి

యాదవులు నెల్లూరి భూములలో తమ కవులావులను మేపుట

యగవిడిచిరి కవులావులు యారాళముగను[2]
నెల్లూరి పడమట గన్నవర య్య
పంజుము నాగవారము పరగ నున్నది
యేళ్ళలి యలగర్ర యరగుడిపాడు

1. సహాగాను 2. హేరాళముగను

మరిమాడు రేమాడు మరి మల్లెపాడు
యామల భీమవరం యెలిముద్దపాడు
కోటి గుంపులపల్లి కోటేలపల్లి
రాక్షగుళ్ళపాడు రావుల కొల్లు
గంటి కోటపాడు కంపమడుగుల
పాడు
పడమట వెలుగొండ పంచలింగాల
కొండ
కరివెద్దు యాకురవ కంభమ్ము
స్తనియ
ఆదూరు పండ్రేల అన్నిబోయనిపల్లి
(మీరగను)

యగవిడిచిరి కవులావులు యారా
శముగను
ఆ రాజునుండ నావులు పరవడిమేసె
పెన్నవెంట గోకులము పేరుసాగి
నడచెను
విరివిగా ఆ పెన్న విడిమేల నుండి
జన్నెవాడదాకా జమిడి గుడారులు
యెత్తించెను రాజు యే కొదువ లేక
మించిన పడిగల మీగడాంబరములు[3]
అంచితమ్ముగాను గుడారులు
అమరంగ యెత్తించెను

కాటమరాజు తనవారికి భూరిదానము లిచ్చుట

పడిగలు గొడుగులు పంచమారూధి
మరుదులు గొలువంగ మన్నీలు
దొరలు
పెన్నలో స్నానమాడి ప్రేములు గూడి
వాలలాడిరి గోపాలురు ఆలమ్మలు
గూడి
స్నానములాడి చాలించి దౌళ[4]
వస్త్రములు గట్టిరి
తిరుమణి తిరుచూర్ణము తిరుమందులు
ధరియించిరి
యాభూతి వల్లవులు యేట్కతో
ధరియించిరి

సూర్యప్రధానులు సొంపుతో జేసిరి
బ్రాహ్మలకు దానమిచ్చిరి (తన)
ప్రధానులు తాను
శాస్త్రగంధము అక్షంతలు సొంపుతో
అలది
భూరి దానంబులు పొసగంగ జేసి
మంచి గంధంబు మరుదులకు పూసి
కస్తూరి తమ్ములకు కలయంగ పూసి
వస్తువులు దెప్పించి వారికిప్పించి
లక్షలకు దేదిన పక్షల కడియాలు
సక్కని తనరాచ తమ్ములకు నిచ్చి

---

3. మేఘడంబరములు 4. ధవళ

చెక్కిన (నవ)రత్నాల చావంపు
కడియాలు
మక్కువతో తిరుమందుల మరుదులకు
నిచ్చెను
తీరైన కిరీటకములు తిరుమందుల
వారి కిప్పించెను

మాణిక్యాల కిరీటకములు మర్లవారి
కిచ్చెను
చెంకునఁ చక్రాల కిరీటకములు
చల్లవారి కిచ్చెను

కామరాజు జన్నివాడ గుంటి నెక్కటి

యెల్ల రాజుల కీర్తి యెక్కువగాను
గొల్లరాజులకీర్తి గోత్రకుల
పావనుడు
చల్లనివేళను జన్నివాడ గుంటికి
చేరంగ వచ్చెను కులశేఖరుడు తాను
ఆ గుంటికి రాజు అనశ్వరించి మొక్కి
'యీ గుంటితో సాటి యేఁటికైన
పాటింప జగతిలో పరగంగ గలద?'
అనుచు దగ్గరకువచ్చి ఆశీర్వదించి
మొక్కి
నిచ్చెండ్లు గావించి నిడిగంటి గుంటికి
ఆపైన మేగడాంబరములు గుడార్లు
యెత్తించెను
(మెరసి ఆమీదను) పడిగలు
గొడిగలు పట్టుదెక్కెములు

దట్టముగ విరిమేల పట్టు గుడార్లు
మందలాలు యెగసి మదనవల్లభుడు
గుంటు దిరుగ వారు గుడార్లు
యెత్తించెను
సిచ్చెళ్ళు జేర్పించిరి నిడిగంటి గుంటికి
బ్రాహ్మలు దీవింప భట్లు పొగడంగ
నిడిగంటి గుంటెక్కెను నిర్మల
చరితుడు
ఆపైన గోపాల్కులు పట్టు సాలక
నెక్కిరి
పుత్తములు కొందరు'గోవుగో'యనిరి
చెలగి వల్లపులంత 'శివశివా' యనిరి
కొందరు గోపాల్కులు 'గోయింద
(గోయింద)' యనిరి

కాటమరాజు పద్మనాయునితో చదరంగమాడ దలచుట

గుంటెక్కిన నలనన్న కూర్మితోడుతను "యినవయ్య వెప్పేను యిప్పర్ల
పద్మనాయుని బిలిచి ప్రార్థించి పలికె: నాయుడ!

---

5. శంఖులు

యింటి ఆర్జున చరిత్ర: యిను
రామచేంద్ర!
యిప్పర్ల పోతునేడు గర్భరత్నకార:
మందలో ప్రధాని: మరిది
పద్మరామవ:
యినుము గంధర్వ గనుడ!(యినమ)
విన్నవించెదను
(యీ)జన్నెవాడ గుంటిమీద
సద్రాంగముర్ అడవలె (మనము)
యెల్లరాజులు ఆడే చద్రాంగము
యీడుగాదు మనకు
బారెడు బాసికాలు చేత పట్టవలదు
మనోగ్నాన మేర్పరచి (మన)
మందను తర్లించి
అట్టి యెద్దులపేరు యేనుగులబారు
కూడి యావులపేరు గుర్రాలబారు
చెలగి గోపాలకులు చిత్రకారులును
పెదబిళ్ల యాకరులు పెద్దసేదార్లు
ముష్టిగల కంపటీలు ముంగలబారు''
(ఆని) సద్రాంగ బలమును జయ
మేర్పరచిరి
పసిణి బాసిబాలు పట్టుకొని చేత

యిట్లాగనె నలనన్న యివరంబుగాను
''విను పద్మరామవ: వీరు వారనక
వోడు గెల్పులుడవలెను (మనము)
ఆడినందులకు
కేడువచ్చిన యబులాకు మనము
కోరుకోరాదు
యెందుకు సద్రాంగము
యెల పుచ్చరాదు
శశి రామచంద్రుండు చెలగి
వుండన్నాళ్లు
(తన) పశువులు కాస్తిమి
ప్రఖ్యాతిగాను
అనుమాన మేటికి అరగడియలోను
బ్రాహ్మణ్ణి అడిగినగాని శద్రాంగము
ఆడరాదు నాయుడా''
అనిన గోపాలకు లప్పుడేపోయి
నెల్లూరి పడమట ఆ దినమంతయు
తిరిగి
[ఆ] కాటమరాజుకు కరములెత్తి
మ్రొక్కిరి
'' యెందు వెతికిన బ్రాహ్మణుండు
మందుమార్గ మాయెను''

పద్మనాయుడు కాటమరాజు శౌర్యమును ప్రశంసించుట

ఆని విన్నవించగ ఆ పద్మరామపుడు "కడల చుక్కల రాజ! (వో)
అక్కున తా నవ్వి అపుడిట్లగనియె: కాటమరాజ:

---

6. చదరంగము

యీపాటి పనికి బ్రాహ్మణుని యేటికి అడిగితివి?
(అక్కడ) తనకోటలోపలికి దట్టించి యురికి
పాతాళ భూమికి పరుగున పోయి
పోయి దేవతలందరిని పొగడమని మెప్పించి
ఆయిదు వస్తువులు మూడు బిరుదులు
పట్టించి వస్తివోయి పశుపతి రాజ!
మఱావతారమున (వస్తివోయి) మనద వల్లభుడ!
పొడమెగసి వస్తివి (వో) భూపాలకుండ!
అటిమంటి నాడు నీ కనుమానము లేదు
యీపాటి పనికి బ్రాహ్మణు నేమిటికి అడిగితివి?
న్యాయమా సంపూర్ణ నరనాథ వరుడ!
జగతిపై ఆరుగురు చక్రవర్తులనైన
పదహారుగురు మహా ప్రభువులనైన
తగవు గెలిచి సాధించి ధరణి లోపలను
పరులకు వాడని బలభద్ర రాముడవు నీవు
బ్రతీసు ఆయుధములు బరగిన ఘనుడవు (నీవు)

చెప్పితివి యీమాట వొప్పరాదు తనకు
గొప్ప దుర్గమ్ములు కొట్టి సాధించి
భ్రాత నాడు సాధించి జయమేసు కొంటివి
(చక్ర) కూటముల దేవరాజుల కొట్టి సాధించి
భూచక్రాల బిరుదులు పొందుగా నీవు
పుచ్చుకొని వస్తివోయి భూపాల కుండ!
కొంకణ దేశమును కొట్టి సాధించి
వకిణి కీలుకొమ్ము వసుధపై చెల్లిస్తివి
పరకీర్తి ఘనుడవు అరవకట్టు రాజ్యమున
అవుల మేపించిన ఆనాడు సాగాను
బ్రాహ్మణ్ణి పిలిపించి బలమడుగుదా మన్న రాజువు గావు
యాభైయారు దేశములు యెద్దు లావులు మేపించిన నాడు సాగాను
బ్రాహ్మణ్ణి పిలిపించి బలమడుగు దామన్న రాజువు గావు
యాభైయారు రాజ్యములు యసు వంటి వంటె-
అంగ, వంగ, కళింగ, కాశ్మీర, కాంభోజి,

కామరూప, సవిర, సౌరాష్ట్ర,
మహారాష్ట్ర,
మగధ, మాళవ, నేపాల, కేరళ,
చోళ, పంబెళ్ళ, గౌళ, మళియాళ,
సింహనందన, ద్రవిళ, కర్నాట,
కరాట,
కూరాట, అహనాట, నాట, రయ్యాట,
పులింద, కుళింద, విదర్భ, విధేయ,
బమిళిక, బర్బర, కేయక, కొసరక,
కుంతల, కొరత, శూరసేవ, వంగ,
తెంకణ, కొంకణ, మత్స్య, భద్ర,
సైంధవ,
వాచ్య, హరిసిత, గుజ్జరి, యౌవన,
జాలవిందు, సప్పరసిందు, ఔబ్య,
జన్మ,
విశేష, మాళాహళ, నేపాళ, మాగధ,
పాంచాల, చోళ, మృత్య, పుళింగ,
శూరసేన, వంగ, బర్బాట,
గాంధారి,
కాశ్మీర, కూరిసెల, బంగళ, గుజ్జరి,
సల్వ, సింధు, కొంకణ, వంగ,
సివంగి, వంగ, లలాట

అనినొప్పు యాభయ్యిఆరు
రాజ్యములు
ఆవుల మేపించిన ఆనాడు సాగాను
బ్రాహ్మణ్ణి పిలిపించి బలమడుగుదా
మన్న రాజుపు కావు
నీరు మంటల కోన, నిప్పుల కోన,
పాముల కోన, తేళ్ళ కోన, విషపు కోన
కారుచిచ్చు కోన, చీకటి కోన, వస
నాభి కోన,
మాతంగి పర్వతం మహోశ క్రుల
కోనలోను
ఆవుల మేపించిన ఆనాడు సాగాను
బ్రాహ్మణ్ణి పిలిపించి బలమడుగుదా
మన్న రాజుపు కావు
యీపాటి పనికి బ్రాహ్మణ్ణి యేమిటి
కడిగితివి ?
యీ అక్కర కొరకు బ్రాహ్మండు
యెక్కడా లేడు
నీమాట వృథగాదు నిజమౌటగాని
నీమనోగ్నానమున వక అవుసర
కార్యము పుట్టక పోరాదు
జన్నివాడ గుంటిమీదను సద్రాంగము
జయములేదు రాజ!"

పల్లికొండ పెరుమాళ్ళు బ్రాహ్మణవేషమున కాటమరాజు వద్దకు వచ్చుట

అనిన కాటమరాజు అపుడిట్లగనియె "కీడుగానియ్యి మేలుగానియ్యి

ప్రతిగ్నె సద్రాంగం పట్టియాడ
వలెను"
అనంగానే పెన్న పాంచము†నున్న
పల్లెకొండ పెరుమాళ్ళు
బలం చెప్పుతానని బ్రాహ్మడై వచ్చెను
తన మతిలోను సంతోషించి తల
పోయ దొడగెను:
యల్ల దేశముల (ఆవులు) మేపించి
(నాడు) యాదవరాజు
చెల్లంబో ! నెల్లూరికి చేరంగవచ్చెను
జన్నెవాడ గుంటిమీద చద్రాంగము
ఆడుచున్నాడు
ఆడిన సద్రాంగము అనుమాన
మాయెను
(వారి) పశువులమీద (సూర్య)
గ్రహణం పట్టనున్నాది
(ముంగల కోయ) బోయలనుండి
పోరు పుట్టనున్నాది"
ఆ కాటమరాజు అడిగెనుగనుక
సత్యంబు తమకని పల్లికొండ
పెరుమాళ్ళు
బలము చెపుతానని (తానే వక)
బ్రాహ్మడై వచ్చెను
ధారుణీశ్వరు కడకు భోరున (పల్లె
కొండ వున్న దేవళంబు) వెడలెను

కాషాయవస్త్రాలు కనకకమండలాలు
పవిణివన్నె నుదుట పట్టెపర్ధనము
దండాపు కోలకు తగిన క్రైవళ్ళు
మెండైన జపమాలిక మెరుగు జంజెంబు
గొబ్బున వకచాత గొడుగొప్ప బట్టి
దర్భవుంగరములు తగ వ్రేళ్ళ బెట్టి
అక్షంత పుటికలు అరచేత బట్టి
చెంగావి వలిపంబు చంక పుస్తకము
ఆవుధరించుకోని అటువలెనే (పల్లె
కొండ పెరుమాళ్ళు) వెడలి
బలము చెపుతానని (వక)బ్రాహ్మడై
వచ్చెను
ధారణేశ్వరు[7]డు కడకు
దబ్బున వచ్చెను
'శుభమస్తు' అని వచ్చి శుభ
ముహూర్తమున
రాజువున్న గోకులము సొరబడి
వచ్చెను
గోవులు గోపాల్కులు గొబ్బున
చూచిరి
పశువులు కంపటీలు భావించి చూచిరి
గొల్లిండ్ల (దాను) గూర్చుండి కుల
పావనుండు
కాటమరాజు(వున్న)కడకు ఘనుడు
రాంగాను

---

† ప్రాంతము > ప్రాంత్సము > పాంచము 7. ధారుణేశ్వరు

కాటమరాజు బ్రాహ్మణుని పూజించి బలము చూడుమని కోరుట

బ్రాహ్మణుడు వచ్చెనని భటులు చెలువొప్ప నమస్కారంబు చేసి
చెప్పంగ యిట్లగనియె :
ఆమాటవిని (కాటమ)రాజు ఆనంద "యెచ్చోటనుండి నీవు యేతెంచి
మున బొందెను నావు ? వో బ్రాహ్మణయ్య !
గొప్పున సద్రాంగము గుండు దిగ యేమి మీ దివ్యనామంబు యెరింగించ.
వురికి వయ్య !
బ్రాహ్మణునికి యెదురుగా భక్తితో యిచ్చోట కేతెంచిన యేమి కార్యంబు
బోయి (తమ) వల్లవులు తిరుమందులకు
కన్నంత మునుమ్రొక్కి గనత వయనమైనాను
తోడుత తెచ్చి (గాచ్చార)[9] బలము చూడవయ్య
స్నానంబు చేయించి (సన్నద) సద వో బ్రాహ్మణో త్తముండ !"
రాంగముపైన అని ఆనతివ్వగాను యాదవులజూచి
కూర్చుండబెట్టెను కులపావనుండు తీరుగా అందరిని దీవించి పలికె
(అ స్తరు)[8] పన్నీరుతో బ్రాహ్మణుని బంధుజన గోపాల పరివారంబు దాను
పాదములు గడిగి గ్రంద మచ్చంతలు[10] కడుకొని
తనపైన జల్లుకొనెను ధారుణీశ్వరుడు దెచ్చెను
చల్వగంధ పుష్పములు చందనము
ఆలదెను

బ్రాహ్మణుడు యాదవవంశ క్రమమును వివరించుట

దీవించి బ్రాహ్మణుడు దివిజులుప్పొంగ మంథార ధారుండ ! గంధర్వకుల
"(వో)యాదవ గాంభీర్య ! అఖిల (విక్రమ)
వినోద !

---

8. అత్తరు 9. గ్రహచార 10. గంధమఱింతలు

మీ యాదవవంశపు చాలు
అవుతారము వినుడి :
ముందు మీజన్మంబు మూలమట్టుగను
కందువతో చెప్పేను(మీ) కథ యెల్ల
వినుడి
మంథాద్రి (గిరి సముద్రము) తర
వంగ మరి గోవు పుట్టె
గోవుల యెంటనే(గో)వుల రక్షకుండు
(పుట్టెను)
గోవుల రక్షకుండు కొనితెచ్చిన
అమృతము
హరిహర దేవాదిదేవతలకు పంచి
పెట్టించెను
ఆ యుగం పొడిమారి ఆదియం
దుండెను
గోవుల రక్షకునికి జయంత్రుడు యని
వక కొమారుడు జన్మించెను
ఆ కొమారునికి అగసనందనుండు
అని వక కొమారుడు జన్మించెను
అగసనందన కొమారుడు సింహ
నందనుండు
సింహనందను కొమారుడు అగస
నందనుడు
అగసనందను కొమారుడు
ఆదినారాయణుండు
ఆదినారాయణుని కొమారుడు
బ్రహ్మ

బ్రహ్మ కొమారుండు [11]బృంగు
మహాముని
బృంగు మహాముని కొమారుండు
అమృతుండు
అమృతుని కొమారుండు ఆది విశ్వ
బ్రహ్మ
ఆది విశ్వబ్రహ్మ కొమారుండు
సూర్యుడు
సూర్యుని కొమారుడు చెనేశ్వరుడు
చెనేశ్వరుని కొమారుడు నయ
నేంద్రుండు
నయనేంద్రుని కొమారుడు కాల
శంకరుండు
కాలశంకరుని కొమారుడు
త్రిశంకరుండు[12]
త్రిశంకరుని కొమారుడు
హరిచ్చంద్రుండు
హరిచ్చంద్రుని కొమారుండు
లోహితాస్యుండు
లోహితాస్యుని కొమారుడు
దుందుభానుండు[13]
దుందుభానుని కొమారుడు
యవనాశ్వుండు
యవనాశ్వుని కొమారుండు
మహాందాత[14]
మహాందాత కొమారుండు
కృతాసంధనుండు[15]

---

11. భృగు 12. త్రిశంకుడు 13. ధుంధుమారుడు 14. మాంధాత
15. కృతసంధుడు

కృతాసంధనుని కొమారుండు హరి కొమారుండు హర్జుడు[21]
దాత్వసందనుండు హర్జుని కొమారుండు దశరథుడు
దాత్వసందనుని కొమారుండు దశరథుని కొమారుండు
ककस्तुंडు[16] శ్రీరాఘవుండు
ककస्तుని కొమారుండు కల్మష శ్రీరాఘవుని కొమారులు కుశలవులు.
బాంధవుండు[17] కుశలవుల కొమారుండు
కల్మషబాంధవుని కొమారుండు కుంచ గోపాలకుండు
అమిత సత్వ్ండు కుంచగోపాలకుని కొమారుండు
అమిత సత్వుని కొమారుండు సర్వేశ్వరుండు
ఆంబరీషుండు సర్వేశ్వరుని కొమారుండు
ఆంబరీషుని కొమారుండు సోముండు కేళ గోపాలకుండు
సోముని కొమారుండు డిల్లీబు[18] కేళ గోపాలకుని కొమారుండు
డిలీబుని కొమారుడు బగిరాజు ఆనంద గోపాలకుండు
బగిరాజుని కొమారుడు రఘు ఆనంద గోపాలకుని కొమారుండు
రఘువు కొమారుడు భాస్కరుడు వసుదేవుడు
భాస్కరుని కొమారుడు అగ్ని వసుదేవుని కొమారుండు
వరుండు[19] శ్రీకృష్ణుండు
అగ్నివరువి కొమారుడు శీగ్రగతుండు శ్రీకృష్ణుని కొమారుండు మన్మథుడు
శీగ్రగతుని కొమారుండు బసాసు మన్మథుని కొమారుండు
బసాసుని కొమారుడు మగిలి ఇంద్రదేవుండు
మగిలి కొమారుడు పులివారి ఇంద్రదేవుని కొమారుండు ఆనంద
పులివారి కొమారుడు ధీరుడు సేనుండు
ధీరుని కొమారుడు యక్షధీరుడు ఆనంద సేనుని కొమారుండు
యక్షధీరుని కొమారుండు కుక్షి ఆంభోదు
కుక్షి కొమారుండు వినకుక్షి[20] ఆంభోదు కొమారుండు ఘట్టంబోధి
వినకుక్షి కొమారుండు విస్సట ఘట్టంబోధి కొమారుండు వీరంబోధి
విస్సట కొమారుండు హరి

---

16. కకుత్స్థుడు 17. కల్మాషపాదుడు
18. దిలీపుడు 19. అగ్నివర్ణుడు 20. వికుక్షి 21. అజుడు

వీరంబోధి కొమారుండు
విజయంబోధి
విజయంబోధి కొమారుండు
రాయంబోధి
రాయంబోధి కొమారుండు
చంచుంబోధి
చంచుంబోధి కొమారుండు జలంబోధి
జలంబోధి కొమారుండు కనకంబోధి
కనకంబోధి కొమారుండు
యయాద్రి[22]
యయాద్రి కొమారుండు కవులావుల
గంగురాజు
కవులావుల గంగురాజు కొమారుండు
ఆవుల భూపతి
ఆవుల భూపతి కొమారుండు ఆవుల
అమృతయ్య
ఆవుల అమృతయ్య కొమారుండు
ఆవుల వలురాజు
వలురాజు కొమారులు అయిదుగురు,
వారు యెవరంటే-
సింహాద్రిరాజు, పెద్దిరాజు,
యరనూకరాజు, నలనూకరాజు,
పోలురాజు,
యయాద్రి పెండ్లెన కొన్నాళ్ళకు

తెరియాట[23] వెళ్లెను రాజు
తేజంబుగాను
అసురుసురు మని దప్పిక జిక్కి
ఆ కాట నిలచి
విషసర్పంబును రాజు వెనుకంట
వచ్చి
అక్కడ శుక్రాచార్యులు అతికూర్మి
బిడ్డ దేవయాని
రాక్షసేశ్వరుని కొమార్తె రమణి
శర్మిష్ఠ
కారణమున యయాద్రి కైకొనె
నిద్దరిని
వారి యిద్దరికి యదు తుర్వసు
ద్రుహ్యా
అను పూరు లనువారు అయిదుగు
కొమాళ్లు
యదు వంశమున పుట్టిన యాదవులు
మీరు
పురహరుడు వంశమున
పుణ్యాత్ములు మీరు
వారిలోని వారే వల్లవులు
తిరుమందులు
వైనవైనాన సూర్యవంశము మీది

బ్రాహ్మణుడు కాటమరాజు పూర్వజన్మ వృత్తాంతమును చెప్పుట

కృతాయుగమాయెను త్రేతాయుగ మాయెను ద్వాపర యుగమునాటి ధర్మాత్ములు మీరు

---

22. యయాతి 23. తెరవేట

ఆదిమూర్తులై జన్మించి యాదవుల యిండ్ల
యిలవెల్ల సరదోలు యిప్పటిప్పటికి
గోవురూపమై జన్మించె గోయిందమూ రి
సురులు గోపాలుర్కలై సొగసుగా పుట్టిరి
సురకాంతలు గోపికా సుందరులై పుట్టిరి
విష్ణుతో జన్మించి (గోపాల) వీరులై తిరిగిరి
ద్వాపరము నాటి బిరుదులు దక్కించు కొనిరి
నందుని కుమారుడవై నారాయణ మూర్తి!
దూడల గాస్తివి తొణికి కొన్నాళ్ళు
హరుడవై జన్మించి అయిదవనాడు
భూపాలకుండవై (పుడ్తివి) గోపెమ్మ యింటను
ఆ గోపెమ్మ గర్భమున కూర్మి పుత్రుడవై
యేశోద పెంచుకొన్న వాసుదేవుడవై (వస్తివయ్య)
చెలికాడవై పుడితివి చిన్నవరులాకు
వడుగు జాజెంబు వేసిరి గార్గాది విప్రులు
పై ది వుత్తరీయం వెండి వుత్త జందెంబు

కనుక మీపాలను గలిగి వుండేను
(నాడు) దేవేంద్ర లోకము తెగి కొల్లలాడిన
కందర్పజనకుడు మీమంద నావై పుట్టి
సామాంత రాగోల జమిలి పెక్కెములు
శ్రీమంతు డివ్వంగ (మీకు) సేమాలు గలిగె
ముందురొమ్ము పోట్లు నాది ముమ్మరముగాను
కురుక్షేత్రమున మీరు వొరిగిననాడు
మెచ్చి శ్రీమన్నారాయణుండు
మిమ్ము వైకుంఠాని కుంచెను
ముందు రుక్మిణి పెండ్లి కందువతో నాడ
శిశుపాల దంతవక్త్రుల శిరసులు నరికి
పాండ్రక వాసుదేవుల పట్టి సాధించి
యిలయెల్ల సరదోలు యిప్పటిప్పటికి
గట్టిగా బిరుదులు గైకొంటి వనియు
(యీ) కలియుగ ప్రాంతమున కాట భూపాల!
పెద్దమ్మ దేవులకు పెద్దిరాజునకు
కల్యాణ సోమప్ప ఘన వరముచేత
కొమరుడవై పుట్టితివి కోర్కె తోడుతను

బ్రాహ్మణుడు జన్నివాడ గుంటి చరిత్ర చెప్పుట

యెక్కితివి నీవు గనగ యీ నడిగంటి చదరమైవున్నది (నీ అంటి రాజులకు;
గుంటు సద్రాంగమూడ
వొకరై తె బస్మమై వొరుగుదు నిగిడివేసిన పర్వతము నిడికల్లు
లిచ్చోట అవును
నిడిగండి గుంటి అవుట నిజము పారవేసిన పర్వతము పాండ్ర
చెప్పెదను కల్లవును
పాండ్రగంటి గుంటి అగుట బలము జార విడచిన పర్వతము జన్నెవాడ
చెప్పెదను గుంటు
జన్నెవాడ గుంటి అవుట జయము యీ గుంట చద్రాంగమాటి తొల్లి
చెప్పెదను గంధర్వులు వోడినారు
రాముని కులసతిని (సీతను, వారుయవరంటే—
రామణబ్రహ్మ బట్టు విక్రమార్కులాడి గిట్టి
చెరం గొంపోయి లంకలో పోయినారు
వుంచిననాడు విధియాడి మహంధాత విధిచేతనే
డెబ్బదిరెండు వేలు (సిరిశానలు) వాడెను
దండు గూర్చుకొని దేవతలు యీ గుంట సద్రాంగమాడి
వనచరోత్తములెల్ల వారాధి గట్టంగ స్వర్గము కోల్పోయి సతమతమయిరి
వనచరులు కొండలు వడి తెచ్చు వేళ కార్తవీర్జుండు యీ గుంట సెద్రాంగ
అనుమంతుడు పర్వతము అందుకొని మాడి
రాంగను కరములు గోల్పోయినాడు పరశు
(అప్పుడే) వారాధి కట్టబడిన వార్త రాముని చేత
విన్నాడు ఆర్గురు చక్రవర్తులు పదహార్గురు
అనుమంతుడు పర్వతము అవనిపై రాజులు
విడిచెను. యీ గుంట సద్రాంగమాడి హతా
విడిచిన పర్వతము వేల్లపొడుగున హతమై పోయినారు
పెరిగి(యుండెను)

అటుగాసి మీరు సద్రాంగమాడ బోవు వోడు గెల్పు కానరాకున్నది వో రాజ
చున్నారు మీకు

కాటమరాజునకు నెల్లూరి సిద్ధిరాజుతో ఏడుతరాల పగలు గలవని బ్రాహ్మణుడు చెప్పుట

నాటనున్నదయ్యా నెల్లూరి రాజులకు పశువుల యేమర్లకుండుడీ పగటి
మీకు వింతగాను
యేడు దరాల పగలు మీ యెదమున వుండుడి (మంద) యేమరక (మీరు)
వున్నవి వుచితంబుగాను
పన్నెండు దరముల పాతబోయిన యెల్లుండి వుదయాన్నుండి యద
పగలు మందు మీరు
పాతబోయిన పగలు మీ పాల కలిగి ఆదవుంచుడి దయ వో యాదవు
వున్నాయి లారా !
(ఆ) పగలు ముంగల వుండంగ ముందు ఈశ్వరనామ సంవత్సరము
బలిమిగై కొంటివి నుండి
(ముందర కోయ) బోయలనుండి సిరినబుట్టిన పూరి సీవుగై కొంటివి
(యీరికి) పోరు పుట్టనున్నాది ఆడిగినంత పుల్లరి (తనము) ఆతనికి
యిరవై యొక్క దినము వొడబడితివి
యికముందు నాటికి ఆతడే సత్యాన వుంటేను సీవు
పశువుల మీద (సూర్యా) గ్రాణము సత్యాన వుంటేను
పట్టనున్నాది అతడికి వడబడ్డ పుల్లరితనమెల్ల సీవు
పట్టినా గ్రాణము పగటి వింతగాను గై కొంటివి
వల్లవులకు తిరుమందులకు యీ సిద్ధిరాజు మనసు సంతోషపరచి
గొల్లలకునెల్ల అటువెనుక పోయి పగలు వున్నవని
కల్లగాదు తగిలేని గ్రాణ కీడింత బట్టులచేత లెక్కలు పెట్టించు రాజ

ఆ వాదు మీమీద వుంటేను అది మీకు
స్వర్గంబు లేదు
ప్రాణమే అవునిచ్చితంబు[24] మానమే
ఆచంద్రతారార్కమవును
ప్రాణము శరీరాన బుట్టినది మానము
మాటన బుట్టినది
(అటుగనుక) మాట దప్పరాదు
మహిపతులకెల్ల
యిటువంటి (మీ) కార్యము యీడేర
కున్నది
యరగడ్డపాటి మీద యామారకుండ
పదిలమై వుండరయ్య బడుగుల రాజ !
పోయి వచ్చెదనయ్య
పుండరీకాక్షుండ !
దయవుంచు మామీద ధర్మాత్మకుండ
దేవబ్రాహ్మణులాము మా దీవెన
బొందుమీ''
అనిన కాటమరాజు అతి వేట్కతోను
తన రొండు బుజములు తలదాయ
బెరిగి
ఆనందమును బొంది వేగంబె బల్కె:
"శుభమస్తు ! జయమస్తు ! దీర్ఘాయు
వస్తు !
అనందమున దీవించి అక్షంతలు వేసి
మందవెళ్ళుచు బ్రాహ్మణుడు
మాయమైపోయె
అందరు చూడంగ అక్కడ
అదృశ్యమై పోయెను

అందుకు యాదవులు అపుడిట్లగనిరి :
బ్రహ్మో ! విష్ణో ! యితడు
పరమేశ్వరుండో !
కాని చిల్లరదైవము కాబోడు యితడు
మానవజన్మములు జెప్ప మరి
మహాత్ముండు గలడ ?
వంశవార్తలు జేసి వుంచుకొన
లేమైతిమి"
ఆడిన యాదవుల జూచి కాటమరాజు
అపుడిట్లగనియె :
''యితడు యెవరనుకున్నారో వో
యాదవులార !
యితడే నెల్లూరు పల్లెకొండ పెరు
మాళ్ళు సుమ్మీ !
మనకు పంచాంగ బలము చెప్ప
వొచ్చినాడు
మనకు పంచాంగబలము చెప్ప
వొచ్చినప్పుడే
మన బాలరాజులు అవ్వన సూకడ
సుమ్మి వో పద్మనాయుడా !''
ఆమాట విని పద్మనాయుడు అపు
డిట్లగనియె :
''యెల్ల రాజులతోటి పొందవును
మనకు
తనతోటి సంగడమట తమకు యీ
యనకు
నెత్తురుకూటి పొందు నెలనైన మరిది!"

---

24. అనిశ్చితము

ఆలమందలను స్వేచ్ఛగా మేపుడని కాటమరాజు యాదవులకు అనుమతి నిచ్చుట

అనిన కాటమరాజు అపుడిట్లగనియె కుదురు ఆరామడ కదులు
"యితడు ఆడిన మాటలు అన్నియు పన్నెండామడ
నిజము కదలిన వోయి కామధేనువులు
కల్లకాదు అన్నియు కానున్న పనులు కామధేనువులు కాంబోధి మేసెను
వల్లవులు తిరుమందులు వారు వీరనక చల్లవారి గోగణములోను చవిడి
యెల్లినేటి తనక యెడబాయ కుండుడీ గుడార్లు
యెడబాయకుండుడీ వో యాదవ గుడార్లునీడను కొలువుతీర్చి
లార ! కూర్చుండిరంత
కడు వేట్క-తో మీరు కలిసి పుల్లెద్దు బొల్లావు మట్టెద్దు బసవన్న
వుండరోయి గట్టిగ గుడార్లునీడ కదలక వుడెను
యిక పుల్లరి వారిసొమ్ము భూములు వుండిన వేడుకతోను వుర్వీశ్వరుండు
మన సొమ్ము చెలగి పద్మరాగమునితోను కాటమరాజు
పశువులు యెగవిడిచి మేపుడీ చదరంగమాడ సాగె
భయమేమి లేకను వెయ్యివేలక చద్రాంగము వేసి
యెడ్లను యెగవిడిచి మేపుడీ యాదసాగె
యేమి గావచ్చెను ; పదిలక్షలకు చద్రాంగము పట్టి
కవులావు లెగవిడిచి మేపుడీ యాడసాగె
కాదన యవరికి కారణము లేదు"
అనిన మాధవుని మాటలాకు
మందనావులు ఎగవిడిచినారు

కాటమరాజు గోగణములు పాకనాటిలోని వరిచేలను వనములను ధ్వంసము చేయుట

పశుపతిరాజు గోకులములోను వరియనక పంత అనక వారి
పరువాడి పాకనాటి కవులావులు

మాధవుని కవిలావులు మదుగోరి మేసెను
యెండితూము చెరువెనక యెల్లడములు మేసెను
పైడితూము చెరువెనక పాలంకి మేసెను
రాగితూము చెరువెనుక రాజనములు మేసెను
కనుతూము చెరువెనుక కాంభోధి మేసెను
భూపాలుని కవిలావులు భూములు గప్పుకొనెను
భూతలించి ఆంబోతులు గోదేవుల మెచ్చెను
గొడ్డుటావులు మేసె అడ్డమార్గము లేక
పాలు గురుస్తున్న వరి మేసెను పండువరి మేసెను
పద్మరాఘవుని కవిలావులు పరువడి మేసెను
చాకిచెర్ల ఇరిమేల చల్లవారి కవి లావులు
వచ్చిచేరినయట్టి వరి భస్మంబుచేసెను
పంటకాలువలు త్రొక్కెను బట్ట బయలుగాను
పొట్టికరువులు మేసె మట్టు మల్లాడెను

జొన్న పునాచులు మేసె జన్నెవాడ ఫలము
కనుచూపు యిరుమేల కాలి ధూళాయెను
వుసిరికల చెరువులు గొప్పగ వారి వుక్కుటావులు మేసెను
మొక్కొళ్లపు యెద్దులు వరి మకువారగ మేసెను
బీరనాయని కవులావులు పెంట్రాలు నిండెను
మొగళ్లచెరువు గప్పుకొని బోడావులు చెన్నయావులు
కదబడి రారుట్లు విరుగగమేసె
కనిగిరి చెరువులు కాంభోధి కారుజొన్న కదబడిమేసె
కంబల చెరువులోను వారి అంభారములు మేసె
పొంగుటూరు యిరుమేల బోడావులు మేసెను
అగ్రహారములు యిరుమేల అగర మషావులు
వుగ్రకోపముతోను వుర్లబడి మేసెను
జాల బొల్లావులు సంగటావులును
నేల యీనిసరీతి నెల్లూరి యిరుమేల
తెల్ల బొల్లావులు వక దేము డెరుగును
యెర్ర మషావులు యెన్నూరు గోట్లు
ముష్ట కవులావులు మున్నూరు కోట్లు

యల్ల కవులావులు వెయ్యిన్నారు కోట్లు
పెదవెల్ల కవులావులు పదిన్నారు కోట్లు
బాలాజి కవులావులు పట్టుసాలక భూమి
యలమ కవులావులు యెల్లివిరిసి భూమి
పంటరెడ్డి కవులావులు పట్టుసాలక భూమి
అర్భితపు కవులావులు అన్నియు గూడి
నిర్భితపు కవులావులు అయిన నికళంబులలోను
గోవు గణంబు లక్కడ కడగుర్తు లేదు
శృంగారపు తోటలు చీకాకుపరచె
మక్షరంబున వనములు మట్టు మల్లాడి
పషిణిమ్మ పనప పిప్పలి నిమ్మ పాదిని మగుళ
గణతార సంతోష కార్మ వనములు
మలియించు కర్పూర మహా తురంగములు

చెల్లించి కురువంగ జంబీసతరువులు
తాళిత పింతాళ నారికేళవనము
పుష్పసొగసున వొళ్లుపూరి పుష్ప
బహుళ పరిమెళ వినుత
కదలె మందనావులు కదుపులుమేసె
చెల్లించె త్రుళ్లుచు వడిగెల్చుచూను
చెల్లించి దాటుచు చెలగె వృక్షములు
రాశి ఖణేలున రంకెలు వేయుచు
యెస సిద్ధ టప్పుసూను వషఫలములు మెరసి
గోవులు చెల్లింపుకొనుచు కడువార వచ్చి
అంభారములు మేసి కేవుబు జేరి వికసించి
ఆత్మ అనుచుపై యితను మోపు పెంచటల్లు చూను
పెల్లుగా బిగువారజేసె జల్లున నిల్పక
జల్లు నిల్పక ప్రక్క చెల్లించెపాలు
చుముకులై వేడ్కతో జోరిచ్చు విచ్చగాను
నెమరువెట్టుచు వృక్షములకింద జేరి
ఆవులు వుండినట్లే వుండి అటు చెల్లింపుకొనుచు

వడ్ల జాతులు :

ఆ నెల్లూరి చెరువు వెనకాల కాటమరాజు

మేసిన వరిసేలు యెషుమంటి వంటి-
కస్తూరి నిగనాలు, గాజుగౌరిలూను

రాజనాలు, రవిగుత్తులూను
రెక్కలు రెక్కార సంగులూను
దినసరులు, ముత్యపుసరులు
గజదంతాలు, మొగటకందలు
యర్రమచ్చలు, గోధుమలు
దొమ్మరకేతువులు, కర్రవసంగులు
కళింగ పూవులు, యర్ర వొడ్లూను
గుమ్మడి గుత్తులు, కొమ్మగొరులును
కాంబోడి వంకెలు, రామగిరివంకెలు
పులి పిసాలు, సాటిలూను,
ఆత్మసరులూను, త్రివెంగళి మెచ్చులు
తెల్ల మారావులు, యర్ర మారావులు
యలిక మోరలూను, విప్రరావులూను
కళింగ వొడ్లూను, పొన్నలూసు,
గొంతెలూను, మునిపళ్లు,
రాణి రాక్షమోక్షలు, రామద్వార
కలును
కాటికాడి కన్యలు, యాగబండ్లును
పున్నమి వెన్నెలలూను, వింటి
సింగళ్లూను
మార్తపుగుటకలు, పడుగు ఆకులు
మొలకలు, గగ్గాజాలలూను,
పచ్చగన్నేరువడ్లు,ఫలాతులూను,
తదియ రోజనాలు, ముత్యపుచారలు
కవిపురియాలు, విమరామలు
వంకిళ్లు మొదలుగల రాజని
రాగుమ్మళ్లు
మంచి జిలకరవడ్లు వట్టివడ్లూను
పొట్టు మోకలవడ్లు తోకకణీలు

కాటిక పెక్కాలు వీగిబండలు
జాడీ రాక్షసూలు, పున్నమివెన్నెలలు
వింటి సింగళ్లు, రాణి ఖర్జూరము,
రామాయణ కరంబ చెక్కిళ్లు
గజపతి గుళ్లు గదప గన్నేర్లు
శ్రీరామవంకెలు, సీతభోగులూను
గురపు తోకలు, గుజ్జుమొలకలును
రాజనపువడ్లు, రామతలంబ్రాలు
తేజముతో ముత్యాల అరుదైన వడ్లు
శాంభవీవడ్లును, సన్నవడ్లూను
కాంబోది వడ్లును, కన్నెపు
గుత్తులును
యెనుగామోదములు. యెలవంగిపు
వడ్లు,
పిచ్చిరికూనిరాలు, బిరుదులు,
నల్లవడ్లు,
అక్షము గనెపలు, అతికె సన్నవడ్లు
అచ్చరువుకరాలై, యెలమిన
అంసలు
యతపువ్వువంకెలు, విరివల్లు వడ్లు
సితకోరలై జిగులు సన్నాలు
వాసిగాలినయట్టి వరింపు వడ్లూను
బావిళ్లు వరులు, బంగారుతీగెలు
సందిగాల వొడ్లు, సంబంది వొడ్లు
మోదురుతోటి మేలైన మొదలైన
వొడ్లు
కరిణి పిషిని శూల కాకిరెక్క-వొడ్లు-
యిటుమంటి వొడ్లు మేపించినాడు
ఆ కాటమరాజు

అటువంటి వొడ్లుమేసి ఆవుల పెల్లుగా పొదుగులు బిగువారగ జేసి
మందలన్ని జెల్లున నిల్పక చెల్లించె పాలు

పంట పొలములు ధ్వంసము కాగా నెల్లూరి కాపులు సిద్ధిరాజునకు కొండెములు చెప్పబోవుట

అటువలె గతకొన్ని మెయ్యంగను కద్దా యిటువంటి కర్మమెక్కడనై నా
ఆసీమ కాపులందరు జూసి అసూరు భూమిలో రాజులంతా పుల్లరికిత్తురు
వుసూరుమనిరి గాని
పసిబిడ్డ బాలలు ప్రణాలింప దొడగిరి నీరున బుట్టిన పూరెల్ల యివ్వ
పల్లవాది నల్లసిద్ధిరాజు భూమి నీతమా తమకు?
ప్రజలు అల్లడ తల్లడ బడిరి ఆ ఖర్మ్మడిచ్చిన కవుళ్లు కాలవేసి
అల్లాకుల్లారమైరి నెల్లూరి ప్రజలంత భూమిని
అసూరు వుసూరుమనిరి ఆ సీమ పాడుజేసి పోదామనిరి పాకనాటి
కాపులు ప్రజలు
యెన్నడు యీ పాపము యెరుగరు వేకమున పోదామనిరి యీ భూమి
వారు కాకిపాడు జేసి
యెక్కడనుండి వచ్చెనోగాని యీ ఆ మాటకు అన్నిదిక్కుల చౌదరులు
గొల్లరాజు అందరు గుమిగూడి
వీడి యావులు పోటుబోను మాకు పశువులు జాడ చెప్పుదామని వక్క
ఆగరువు లాయెను పరుగున కదిలిరి
చెరువులు చేలన్నిమాకు యెరువులు వుద్దగిరి భీమనేడు, వుదయగిరి భీమ
జేసెను నేడు
యెరువులు జేసెను మాకు యీ గొల్ల సిద్ధపట్ల తిమ్మనేడు, శృంగారపు
రాజు మల్లిరెడ్డి
మరుగుమోసమాయె మనరాజు బుద్ధి గండికోట గంగరెడ్డి, గణపతి
శాత మాదిరెడ్డి
వద్దనలేమైతిమి మనమంతా అతని ఆదివెళ్ళి మాదిరాజు, అందరు
వద్దనే యుంటిమి గుమిగూడుకొని

బొజ్జలు చెమటగాను ధోవతులు వూడగా
సిక వీడి తలపాగలు జీరాడగాను
వెర్రి అనుకుంటూ మొర్రో యనుకుంటూ
మొర్రోయనుకుంటూ మూకలు గూడుకొని
పరుగున కొండెము చెప్ప బారలు చాపుకుంటూ
చొప్ప కట్టలవలె చేతులు విరుచుకుంటూ
పొట్టచెరువులు మాదిరెడ్డి కదసి
కొట్టుకొనుచు యర్రగుంట మాదిరెడ్డి మళ్ళ
యదురాడుకొనుచు
కోమల జమదంకి కాపులు అందరు కదిలిరి
కూడిరి యెలమలు రెడ్లు గుమిగూడి కొనిరి
కొండెములు సిద్ధిరాజు కొలువులో నిలిచిరి
చెయి చాచమని వేగ చెప్ప దొరకొనిరి

సిద్ధిరాజులవారి కొలువుకూట వర్ణనము

ఆవేళ సిద్ధిరాజులవారి కొలువు యే విధముగా నుండెను-
శ్రీ విక్రమార్క సింహాసనాపురము
అన నొప్పు నెల్లూర అతివేట్క-తోన
పాలింప భానుండు బాహుబలుండు
పల్లవాదిత్యుండు పటుసాహసఘనుడు
బలిమి చెలిమియుగల బసవశంకరుడు
కాలరుద్రుండు భూకాంతుండు యితడు
పత్ర వీర మరగజ భానుతేజుండు
విరసించిన రాజులకు శిరసు ద్రుంపతడు
మురిసేటి రాజులకు ముక్క-కొయ్య యితడు
కరికన్నులు చింతామణి కలయట్టి రాజు
చేతుల పరశువేణి చెన్నందగల రాజు
పరగ సత్యము యేర్పాటు గలవాడు
కలలోన బొంకని కరుణా సముద్రుండు
పాటిదప్పని యట్టి పరమపుణ్యుండు
అసహాయ శూరుండు అతిభయంకరుడు

వెరపు మరపూలేని విక్రమశాలి కుటిల కుంతల వక్ష్యకుంచయు
కోటి లక్షల దుర్గములు కొల్లలాడిన గలవాడు
ఘనుడు శుందారమణి అగుసు నట్టిగాను
దట్టించిన రిపులకు దనుజ వల్లభుండు గనుపట్టి సింహాల గద్దెపై నొరగి
మన్నీలకు జనులకు మదన వల్లభుడు పెనుకొని దాకాల పెనమలగరించి
పుడమి గలిగినయట్టి నలసిద్ధి రాజు కన్నుల కిరీటమున రాజు గరిమతో
కోర్కెతోడుత యిలాగునే కొలువు బెట్టి
గూర్చుండగాను వజ్రాల పతకంబు నారాజు వల
వింజామరంబులు వెలియ వకలక నొప్పవేసి
పసిణి బద్దలవారు పరగ కర్పూర మిళిత గంధ మాత్రలు
వెయ్యిన్నూరు పన్నీరు పొదియించి బాగుగా నలది
యెండి బద్దలవారు వెయ్యిన్నూరుకోట్లు విద్యామంతులు కైవారం చేయంగాను
గరిమి తోడుతను కలిమిగల్గిన తెరుగొప్ప భూలోక దేవేంద్రుని
వేడ్కతోను కొలువు
అలిపంబు వక కొత్త అడపంబు అని చెప్పబడెను అటువంటి కొలువు
బట్టి

కాపులు సిద్ధిరాజుతో గొల్లరాజు ఆగడములు చెప్పుట

కొలువుకూటములో రాజు కూర్చుండ మాడలకు ఆశపడి మమ్మమ్మో
గాను కొంటివి
చెయిసాచి మనవిగా కాపులు చెప్ప చిత్త నెయ్యకు ఆశపడి నీవు యేలే
దొడగిరి సీమమ్మకొంటివి
"యెన్నడు యీ పాపము యెరుగము రాశి వరహాలు యెంచుకొనేవేగాని
రాజ ! మోసపోతివి రాజ !
నిర్మూలమాయెను నెల్లూరు రాజ్యము పుల్లరికి ఆశపడి వోరాజ ! భూమమ్మో
గొల్లరాజుకు భూమి కొల్లలుగా కొంటివి
యిస్తివి

యే సీమ రాజులయినా యెరుగుదును గాని
యీ సీమ రాజ్యమంతా నిర్మూల మాయెను
గ్రాస బెట్టి గొల్లరాజును కర్మాన బొందితివి
పుడమిలో రాజులంతా పుల్లరికిస్తురు గాని
నీరున బుట్టిన పూరెల్ల రివ్వా నీతమా నీకు?
నీరున బుట్టినాడవు నీవు సాగాను

నిన్ను కొనుక్కున్నామంటే నీవేమి చేయగలవు రాజు?
నుడుగులోనే వకమాట కడుగాన వైతివి
కీడు రానున్నది తెలియదు నీకు
కానవు గొల్లరాజును వక కడకు గెంటించు మనెను
నీమాట కొరకు నిలచితిమిగాని
కాకుంటె వక భూమికి కడు జూర బోదుము"

సిద్ధిరాజు కాపులను ఓదార్చి ధనమిచ్చుట

ఆ మాటకు సిద్ధిరాజు అనుమానం పడెను
తన వద్ద చౌదర్లను దగ్గరకు బిలచి
గణతార సంతోష కల్మితుండై[25] పలికె:
"గొల్ల రాజుకు కౌలు కొల్లగా యిస్తిని
యిచ్చిన యీ కౌలు యిక తప్పరాదు
మాట దప్పితే రాజుకు మతిచప్పే ననేరు
వాటంపు సభలోను వప్పుకాదనేరు
నూటికి వెయ్యిన్నూటికి నుడిగి బొంకరాదు

పాటించిన అవుసు భస్మమై పోవును
వినుడు పలికేను వీరు వారనక
పండదు పాకనాడు పారదు పెన్న
యీ యేటికి యెండిపోయిందనుకోండి
వో కాపులార!
మీదటికి మీకు మాన్యములిచ్చేను గాని
యేటి యెంట మాన్యాలు యిచ్చేను గాని
మన్నేటి యెంట మాన్యపొలాలు యిచ్చేను గాని
యిత్తులు కూలి కొలిచి యెగ విడిచి మీకిస్తును

---

25. ఘనతర సంతోష కలితుడై

కోరి కయిళ్ళు బాయకుండుడి కోటేలు పండిన
కొలతూమున కొలవక వ్రాస్తు కొటారిని పెట్టక
కంప కోట కట్టించి ఘనమేరపరచి
యిదిమాట దప్పను వీరుల కంపను
కొటారికి అడ్డుబెట్ట కొట్టు తిట్టు లేకుండ
యిప్పుడే సెలవిస్తిని యికనేమి అనుకోకండి
అబ్బరాములు కాని గాదులు అందు కోండి మీరు
యవరు మొరపెట్టినా యరగమనండి
దండి నేను యుండంగ దనమేమి లెక్క?
గొల్లరాజు యేడు పిడికిల దనము యిస్తానన్నాడు
పెన్న పాలేరు అడ్డము గట్టు చాలును మనకు
కోరి కవుళ్ళు యిచ్చేనుగాని మీ కొండాలు మానుడీ
యిప్పుడు అడివి కవులావులు గాసే గొల్లరాజు మాట నిలిపినాడు
మనము మాట దప్పితే మార్గంబు గాదు

సత్యంబు తప్పరాదు దేవతలు సాక్షులున్నారు
మచ్చరములు చాయరాదు కర్మము అట్లే విచ్చేదనుము
మన కోటకు పెట్టముగాని అబ్బురము కాను గాదులు
అబ్బురము కాను గాదులు అవరగా నిచ్చేను"
యిచ్చిన గైకొందరు యెల్ల చౌదరులు
వచ్చిరి సిద్ధిరాజును యెచ్చకము లాడిరి
తమలోనే తాము సంతోష పడిరి
"సిద్ధిరాజు యెందు బోతేనేమి? అతని సీమ యెందు బోతేనేమి?
గొల్లరాజు యెందు బోతేనేమి; అతని గోవులెందు బోతేనేమి?
యేటి పంట యేటిని పోవునుగాని మన యింటికి రాదు
పశువుల జాడ జెప్పవస్తేను మన కింత పదార్థము గల్గెను
ఆవుల జాడ చెప్పవస్తేను మనకింత అర్థము గలిగెను
ధనమందుకొని కాపులు రాజు దగ్గిర గూర్చుండిరి

మరికొందరు కాపులు 'గొల్లరాజును పొడిచి మందలను కొల్లలాడింతు'మనుట

మరి వెనుక కొందరు కాపులు మండుచూ వచ్చిరి
మండలాధీశ్వరుండు మంది మేళము తోను

సానవరులై [26] వచ్చి సయ్యన నిట్లనిరి
"లజ్జమానిన చౌదరులారా? వోరాజ! మీదగ్గర లంచమందుకోని యితరులవై వచ్చి యాడనున్నార?"
అని ముఖము సూడక నాడిరి
మునుపటి వారిసి వారుగాక మళ్ళీ పదహారుగురు చౌదర్లు వచ్చిరి
వారు యెటువంటి వారంటేను—
ధనమివ్వ నేరరు పుచ్చుకోనేరరు
అటువంటి చౌదర్లు వారు
సావిడి కొండికాడు జలదంకిరెడ్డి
సందువీగివచ్చి సలాము చేసెను
నగిరి కొండిగాడు నందివాడ పోతినాడు
నామనవిగావచ్చి నామనవి వినమనెను
జూతకానికి పెద్దవాడు బొమ్మనరెడ్డి
యింట్లో యేడుయీగలు యెత్తుడి చచ్చు యెనగంటి సింగన్న
వొట్టి వొట్టేగాని బాసిగాడు వొట్టి మాటలుకాని
కనుగిల్పి సైగజేసి కనుగంటి నాయుడు
సంబానికి బాసిగాడు చాగిచెర్ల బొమ్మసీడు
యీ నెల్లూరికాపులు గట్టబడేరు అనంగ పన్ను అంటె పడి చచ్చును పందుముల పెద్దినీడు
యింతవాటి వారు అంతాగూడి యెంత కెత్తుకొనిరి?
"గొల్లరాజును పొడిచి మంద కొల్ల లాడించి అతడు యిచ్చేధనము మేము యిచ్చే" మనిరి
మడివేసిన కాపులు ముంగర విడుగడలు
"తానై న గొల్లరాజును ముందుగా జంపితేను
చిల్లరగోపాల్కుల సిమెల్లదోలి
తోలి తెచ్చినవారి గోకులము మీదొడ్డి గటగలము
కొల్లలాడి వారి పదార్థము దెచ్చి మీ కొటార్ని బెట్టగలము
నీమాట గలిగితే చాలు నిమిష మాత్రమున
మసిబూసి గొల్లరాజును మరకటించ గలము
నీ కొలువులో వకమాట కావాలంటేను
కోయబోయలను రప్పించి మంద కొల్లలాడించి
బందిపోట్లు బడి మంద బజ్జిజుచేసి
కోటలో పెడుదుము వోరాజ! నీమాట గలిగితేను"

---

26. చనవరులై

సిద్ధిరాజు కోపించి కొండెగాండ్రను కొలువునుండి గెంటింపుడని ఆజ్ఞాపించుట

అ మాటకు సిద్ధిరాజు ఆగ్రుడై మండెను :
వీళ్ళను మన కొలువులో వెళ్ళ దోలించ'మనెను

గొల్లరాజును పొడవమన్న మాటవిని సిద్ధిరాజు పొలపొల పొక్కెను
'సావిడి కొండిగాండ్రను తన సముఖాన వద్దు' అనెను

చంపమన్న మాటవిని సిద్ధిరాజు తల వంచుకొనెను
'మాటవెనుక మాట మలిపుట్టకుండ బందిగాన వేయించి మరి పదిలము చేయించ'మనెను

'పాపసిద్ధిరాజా! యిది పాపంబు' అనెను
పాతప్పులు యివ్వమని బరతాలు పెట్టిరి

'కొండెకు సిద్ధిరాజ! కుమార సిదిరాజ!

ఓరుగంటి బాసన్న సిద్ధిరాజుతో యాదవుల ప్రతాపమును చెప్పుట

ఆవేళ వోరుగంటి ప్రతాపరుద్రుండు పంపిన పరిచారకులును
కాపుల యెదుటనిలిచి యేమను చున్నాడు ?

తన మేనల్లుళ్లను యుగాషణము ఆపి రమ్మంచే
"వో రాజ ! మునుకోలలు దీసికొని మీరు మూకలై పోయి

ఆపర్యాసు కాపు బాషన్న ఆ రాజుల సన్నిధిని పరగకూర్చుండెను
గొల్లగోపాల్కులచేత పెట్టుబడి రాను కట్టడి వున్నది

ఆ కాపు మాటలను బాసన్న ఆలించి వినెను
అది తుదిమొదలు వెరగానితోడనే మీరు వో సిద్ధిరాజ !

చదురు దిగ్గున లెగిచి ఆ పరీషు కాపు బాసన్న
యీ కాపుల మాటల విని గొల్లరాజును పగజేసికొనకుము

అతడు అవుతార పురుషుండు ఆవుల
నలనన్న
వొక్క రెణములో జంపిరి
వోరుగంటి ప్రతాపరుద్రుణ్ణి
వొచ్చిన వొప్పుకై నీలాన్ని
అయితమరాజు మరిది
పురిమెట్ల చెన్న కేశవు పేరిట వాడు
పుత్తమరాజు
అశ్వాన్ని స్వాధీనముచేసెను
అసుమాన విక్రముండు
యిక మట్టి సూతమని
యీరప్రతాపుండు
వుక్కుటలగుల గద్దె వొనరంగ
బన్నించినాడు
సన్నవలిపంబు సీరలు ఆమీద
పరపించినాడు
జాజులు పరపించి జననాథుండయి
తమ రాజును
పలిపించి యాదవుల్ని పిలిపించి
మోదంబుతోను
పిలపించి మోదంబుతోను
వుక్కుటలుగుల గద్దెమీద వొనర
కూర్చుండ మనెను
అందు కయితమరాజు అనుమానపడక
తనపాల శంభుణ్ణి తగ భక్తితో దలచి
'శివ శివా! మహదేవ! శంకర!
సర్వేశ్వర!

ఓహుదూర పరమాత్మ!
భక్తమందార!
నందివాహన! సకళ ఆనంద
భూతేశ్వర!
విందు చేరకె మాకు యీ వరములిమ్ము'
అనుచు ప్రార్థన చేసి ఆ శంభునికి
మ్రొక్కి
చవుకళించి కూర్చున్నాడు చక్కని
రాజు
పుడమెగసి కూర్చున్నాడు భూపాల
కుండు
కత్తులు నాటవలెనని కట్నాలు
తెప్పించి
వుక్కుకబాయి తొడిగించె భోజ
రాజుకును
ఆవి కట్టువర్గములై వుండెను కాంత
చంద్రునికి
యింద్రు [27] భోంచేయవలెనని
అయితమరాజును వక
విడుదుకు పంపిరి
పన్నెండు పిండి వంటలు
పాలకడియములు
దివ్యాన్నములు తెప్పలుగా వొడ్డించిరి
రారా! వోరి కాపు బాసన్న! నీవు
యూభై య్యారు దేశములు
చెల్లించి తెచ్చిన కాలకోటి విషము

---

27. విందు

కూరల్లో సంధించిపెట్టి గొల్లరాజును
చంపమంటేను
మునుపు ఆ యాదవులకు విషము
నేనే పెడితినయ్య వో నలసిద్ధిరాజ!
నీ పాదంబు లాన
అన్నము వొడ్డించినాక ఆయుధ
ఘనులకు
జుర్రు జుర్రున భోంచేసి గర్రు
గర్రున తేపిరి

ఆ విషము విరిగి అమృతమై
యుండెను ఆ యాదవులకు
అందుకు ప్రతాపరుద్రుండును మహా
సంతోషించి యిట్లగని పలికెఁ:
'వోయీ గొల్లరాజ! యిప్పటి
వారిలోకి
నీవు భక్తుడవై తివి ఆ నీలకంఠునికి
మెచ్చితినోయి' అని గొల్లరాజుకు
యిచ్చెను పచ్చల పల్లకి''

సిద్ధిరాజు కొండెగాండ్రను బంధించుట

ఆ ప్రతాపరుద్రుని మాట రాజు
మనసుకు దెచ్చుకొని
గొల్లరాజును పొడవమన్న మాటవిని
సిద్ధిరాజు పొలపొల పొక్కెను
చంపమన్న మాటవిని సిద్ధిరాజు
తలవంచుకొనెను
'పాప సిద్ధిరాజ! యిది మహా
పాపంబు' అనెను
'కొండికి సిద్ధిరాజ! వోయి కుమార
సిద్ధిరాజ!
వీళ్ళను మనకొల్వు వెళ్ళ దోలించ'
మనెను

'సావిడి కొండి గాళ్ళను మన
సముఖాన వద్ద'నెను
'ఆ మాట వెనుకమాట మరి
పుట్టకుండ
బందిగాన వేయించి వీళ్ళని పదిలము
చేయించ' మనెను
పాతప్పులు గొనమని బారతాళ్ళు
బెట్టిరి
బందిగాన వేయించిరి బందిగములో
కాపులు పలవరించేరు

కొందరు కాపులు పట్టపురాణి త్రిభువనదేవితో మొరపెట్టుకొంద మనుట

''మనమొర్రు మొక్కదాయె
మనమాట చక్కదాయెను
పేదసాదలు బ్రతికేది మనము
గతిలేదు మనమాట కడతేరదాయె

మంచిమాటలాడిన వారికి మంచి
మాటలే దొరికెను
పశువులు గల గొల్లరాజుమీద
మనము పాపము దలిస్తేను
ఆ పశువుల హత్య మనకు తగిలిన
దని వారు
మన కొరకై మహామనిమిక
జెప్పితేని
మనమాట వినక వున్నాడు ఆ
మదనవల్లభుండు
చెప్పిన మాట సిద్ధిరాజు చెవినిబెట్ట
కున్నాడు''
కొందరు చౌదర్లు సొదబెట్టుకొందా
మన్నారు
కొందరు విషం బుచ్చుకుందామన్నారు
అందులో కొందరు కాపులు అందుకే
మనిరి?
''పట్టపుదేవికి బోయి మొరబెట్టు
కుందా మనిరి
యీజాయగా నగరము యేలేటి పెద్ద
దేవరాయల కుమార్తె త్రిభువనదేవి
దివ్య రత్నాంగి దిక్కు అని మనకు

ఆ త్రిభువనదేవిగాని మన బాధలు
యీడేర్చ గలదు
అందులో కొందరు కాపులు అందుకే
మనిరి?
అంత మార్గమున రాజును యేకాంత
మునను
సాయితపు పయాము శాస్త్రమునాను
సూస్త్రమెక్కించి
మాధవుని మరి పిలిపించి మాటాడత
బరచి
నిటలాక్షు గోష్టలంపు మూట
కట కటా కాపులార! యిట్టి కటికి
నాయము
చేయగా దగున మీ వెర్రి బుద్ధిగాక
మరి మరి బందిగములు
మా గర్భంబు లందు
దయవుంచు కాపులను దగ్గరకు బిలచి
మన్నాను భయమాని మరిపించ
గలదు
పదరయ్య పోదాము మనకు బాధలు
లేవు''

మరికొందరు కాపులు చిన్నరాణి కుందమాదేవితో కొండెములు చెప్ప నిశ్చయించుకొనుట.

అందులో కొందరు కాపులు
అందుకేమనిరి?

''యిప్పుడు త్రిభువన దేవిమాట
యేమి పారకున్నది

యిప్పుడు ఆ దేవులమాట వాసరించి మందై పోయినాడు విందుకు
నాడు రమన్నా రాడు
యిప్పుడు త్రిభువన లోకాసలేని ఆమెతో విచారానికి రమ్మన్నారాడు
దివ్యరత్నాంగి భయమెంతయు లేక పట్నపుదేవులను
కుందను పెండ్లాడినాడు కందర్ప అంటరాదని కుంద అనపెట్టినాది
ఘనుకు పట్టాభిషేకరుండు పగటి
పడవీటి పట్నంయేలేటి విదర్భ భోగంబులాను
రాజుకుమా రై యేవేళ కుందతో యెడబాయ
బావరాజు చెల్లెలు బంగారు బొమ్మ కున్నాడు
ఆ కుందను పెండ్లాడిన నాటినుంచి ఆ కుందకు చెప్పితే మనమాట
పట్టపుదేవిచేతి అన్నానికి రాజు కందువపడేను"

కాపులు తమ బందిగాలు మాన్పుమని కుందమాదేవితో మొర పెట్టుకొనుట

అని ముక్కాళ కాళకు ముప్పైయేసి తొల్లిటివలె కాదమ్మ నీ యిబుడు
వరాలు లంచంబులిచ్చి మంచి దోసకారి ఆయెను
వెడలి కుందమాదేవి మేడకు పోయిరి కడితేరి బ్రతుకేది కానరాదమ్మ
"వో కుందమా దేవులూ ! మీ యేటిమీద ఆరు నెలలాయెను
కుమాళ్ళమమ్మా! యెడచేసి నీ యిబుడు
దయవుంచి మామీద తప్పు భూమి పశువుల కెగవిడిచినాడు
పాలించవమ్మ! బాయమా తల్లి!
పుల్లరికి వొప్పి నీ యిబుడు యాదవరాజు యేడు పిడికెల
భూమమ్మినాడు ధనము యిస్తేను
మన్ననతో వుంటిమి నీ యీ పెన్న పాలేరు అడ్డముగట్టు
మాన్యపూళ్ళలోను చాలునని
యెన్నడు యీ పాపము యెరుగము నీరున బుట్టిన పూరెల్ల యివ్వ
తల్లి ! నీతమా తమకు?

నీరున బుట్టినవారు నీవు నీ యిబుడు
సాగాను
నీ పసుపు కుంకాని కిచ్చిన పందుమ
నాగవారము
వారి పశువులు పాడుగా మేసె
నో యమ్మ!
నీ కోమల జలదంకి కొంగు బంగారం
నీ తలగడ కట్నాలకిచ్చిన
జన్నెవాడ పొలము
వారి పషువులు వో యమ్మ పాడుగా
మేసె

కుందగిరి పట్నాలు కుంద పొలాలు
గొల్లరాజువారి గోవులచేత
కొల్లలుగా మేపించినాడు
కుదార్తముగా దలచి
యెంత యర సిద్ధిరాజు యెన్ని
జెప్పినగాని
సత్యము దప్పనంటున్నాడు దేవతలు
సాక్షులున్నారనుచు
మా బందిగాలు మాన్పవో యమ్మ!
యెందైన పారిపోయేముగాని"

కుందమాదేవి గొల్లరాజు ఆలమందలను పొడిపింతునని కాపులకు అభయమిచ్చుట

ఆ మాటకు కుందమాక్క అధిక
కోపమూని
మన్నించ మాము కొదువ
మార్కొనినట్లు
కొండలు డీకొన్నట్లు వురుములు
పడినార్చినట్లు
వురుములు పడినార్చినట్లు మెరుపుల
చందమూన
కోసాములు వేగరంగ కాంతళములు
యివవంగ
కట్టుకోరి అడవినా కోపమూన
యిబునిమీద పెళ్ళున మెటికలు
యిరిచెను
మాటలై మండుచు కుంద
కంటకమునాను

"యినరయ్య కాపులారా!
వెర్రులై తిరి మీరు
ముందెరిగితేను గొల్లరాజును
యీ సందుకే రానీయను
వుబుసుపోక సిద్ధిరాజును యెవరో
యిసగొల్పినారు
పషువు దొరికిన కొరకే తన
ప్రాణమమ్మినాడు
యిక నన్నైనా అమ్మగలవాడే
యీ భూమియందు రాజులు
పుణ్యంబు గలదు
నమ్మించి గొల్లరాజును నడుకల్లిలో
పొడిపింతును
కల్లజేసి గొల్లరాజును కొల్లలాడింతు

యక్కడ సత్యంబు? యక్కడ దేవతలు?
సత్యము తప్పనని సిద్ధిరాజు అంటూవుండగాను
తన అన్న పడవీటి భావరాజు దగ్గిర
లెక్కలేని కోయ బోయాలున్నారు.
వారి ఆవులు వేయింతును అడ్డమార్గములేక
గొరకలు వేయింతు వారి గొడ్డుటావులను
సురకలు దగిలింతు వారి చూలి పడ్డావులను
కోడెలు వేయింతు వారి కాళ్ళు విరగాను
వీడు వాడు వస్తేను గొల్లరాజును వకనాడు బోవునుగాని''

కుందమాదేవి తన అన్న పడవీటి భావరాజును రప్పించుట

అని కాపులందరిని అక్కడే వుంచి ఆ కుందమాక్క
తన అన్న పడవీటి భావరాజుకు పంపె నొక జాబు
జాబు పంపినప్పుడు వస్తూవున్నాడు అన్న భావరాజు
పందిరప్పలు మనుబోతులు పట్టించుకోని
తేనె తెల్లని బెల్లం తేటపన్నీరు
కావిళ్ళు చక్కిరాయలు కజ్జాయమూలు
పట్టు చీరెలు రవికెలు పసిడి కడియములు
బంగారు గాజులు మంచి బంగారు సరములు
అక్కచీరెలు గొంచు అలర భోగములు
మక్కువతో మేడెక్కి వచ్చిరన్నలును
అన్నలు వచ్చిరని ఆ కుందమాదేవి
విందుగావించెను నింది నిదానమును మరచి
షడ్రశోభితమైన అన్నము సౌఖ్యముగా గూర్చి
పేరిన నేతులు బెల్లపచ్చులును
పన్నెండు పిండివంటలు పాలకడియములు
దివ్యాన్నమూలు తెప్పలుగా వడ్డించెను
పాయసాన్నములు మంచి పంచ భోజనములు
కజ్జాయములు భోంచేసి గర్రు గర్రున తేపిరి
తీర్చి వారు మంచి తేట వుదకాలు

వర్చించి యెంగిళ్లు కూర్చుండిరంత
కలకలా నవ్వుచూ అన్నలకు
కట్నాలుదెచ్చె
అన్నలకు యిచ్చెను ఆ కుందమాదేవి
అందరు వినగాను ఆడె నొకమాట

కుందమాదేవి తాను విషము పుచ్చు కొందుననిఅన్నలను బెదిరించుట

"భావరాజ వో యన్న ! ప్రతి
రామచంద్ర
గోయింద గోపాల గుణ విశాలుండ !
చిన్న తమ్ముడ వో యన్న !
చెన్న కేశవన్న !
మీ అయిదుగురి తోడబుట్టి వోయన్న
తాను అడవిపాలు దాగి
నామనవి వించేను నమ్మిన దాన
నవుదును
కాకుంటె వకమాట కడమాట జెప్పి
లేకుంటె మందుబుచ్చుకొని
మణుగుదును యీ మేడలోను
యీ రాజ్యభోగము లేమిటికి తమకు?
విషము పుచ్చుకొని ప్రాణము
విడుతునో యన్న !"

పడవీటి భావరాజు చెల్లెలిని బుజ్జగించి కోరికను తెలుపుమనుట

"వోయక్క ! వో పాప ! వో
చిన్నదాన !
వో ముద్దు వో బాల ! వో గీరువాణి!
విషము దాగి వేసార నీకేలనమ్మ ?
మేమిందరము కలిగియుంటిమి వో
యిందీవరాక్షి !
కుమల నీకేల వో కుందమాదేవి ?
నిన్ను దూషించినయట్టి దోష
కర్మనిబట్టి
తెగవేసి ఆగ్నె సేతు అక్కరో ?
వినుమ
యెక్కడ లేనిమాట లేమిటి కాడితివి?
పసిడి చాయలవంటి బంగారు నీమేను
కుసుమ చాయలు విడిచి కుముల
నీకేల ?

శేషజమువంటి చెరుగు నీమేను చక్కని తారతో సరియన వచ్చు
నీవాసి దిగ విడిచి చివదల నీకేల : నిన్ను
మగువరో నీబుద్ధి మానువుదుగాక అవుతార దాక్షిణ బొందినాను నీకు
తెగువతో నీ విభుణ్ణి దిగ విడనేల అపకీర్తి లేదు
కామిణి అవుతారము కవీంద్ర మండోదరితో సాటి మరి యనవచ్చు
భోగము నిన్ను
యలనాగ నీ యిభుణ్ణి యడబాయ ఆరాము సేనలతోను ఆరడి బొందిన
దగున ? ఆరాము సీతతోను సరియన వచ్చును
తెగువతో నీ యిభునిపైన చిచ్చురికి నీవు మక్కువ పడనేల మదిరాయ
తేను తాక్షి ?
మెచ్చును పరమేశ్వరుండు యిచ్చును యెక్కువ పనులకెల్ల మేముండగాను
వరములు నీకు దిక్కులేని దానివలె చివకనీకేల ?
ఆ వరముకు యీవరము కావరము బిడ్డలు లేనట్టి గొడ్రాలవైతివి
చేయదగునా ? ఆడ్డమాడకు విభుని కర్థాయుసౌను
నీకు గర్వంబు యాల ? సర్వంబు నీ యిబుని కొకమాట యిన్నవించ
యెరిగి చెల్లెల చావగోరెదావు వమ్మ !
వుర్రి పెట్టుకున్నా జీవుడు వెర్రిపేడ్రి నీ యిభుని యేకాంత మొకరికి
దిరుగును యినిపించరాదు
నూతబడి చచ్చిన జీవుడు భూతమై స్త్రీలలో కెల్ల నీవొక శ్రీరత్న
తిరుగును మగుదువు
విషం పుచ్చుకున్న జీవుడు పిశాచి పురుషులలోకెల్ల నీ యిబుడు వక
అగును పురుషో త్తముండగును
గాసబడి చావనేలనే వో మళియ మొగవారికి సరిపోయిన మగువలు
భద్రాక్షి? గలిగితేను
అహల్యాదేవి తొల్లి ఆరడ బొందేను ఆ మగువలు నోచిన నోములు మంచి
యేగురు తోను యెన్నంగబడకు వనబడును

సిద్దిరాజుకు తగును నీకు సిద్దిరాజుకు తగును
సరిలేరు మీకు జెప్ప జగతి లోపలాను
తలపొయ్య నీకేల తగిన వల్లభునికి
కలుగుట భాగములు వక మళియాయ

భద్రాక్షి :

నీమేను స్త్రీలకు నీచతురంబు లాకు
వసుధ కస్తూరి కాంతిగల రాజు
వరులట మెరుగంగ
పషిణి కమ్మని చాయ బంగారుటద్ద
ముల వంటి మేను
బ్రహ్మ్రవాసిన వ్రాలు ఫలముండ
గాను
కలహాము సేసుకునేది కలదటే బుద్ధి
నీవద్ద యెల్ల చెప్పుమా వినివుందుము
గాని''

గొల్లరాజు ఆవులను వేయించుమని కుందమాదేవి అన్నను కోరుట

ఆమాటకు కుందమాదేవి ఆడెను
వకమాట:
''యెంతపనిలేదు వోయన్న వొట్టి
పసలేనిమాట
యెక్కడనుండి వచ్చెనోకాని యీ
గొల్లరాజు
చెరువులు చేలు విరివిగా చెరివెను యీ
గొల్లరాజు
మరుగు మోసమాయెను మన రాజు
బుద్ధి
కలదా యిటువంటి కర్మమెక్కడనైన
మనభూమి పరిబుచ్చి చెరచెను
కవులిచ్చినాడు సిద్దిరాజు కాళిధూళి
ఆయెను
మనభూమి వారి కవులాపులచేత
మేపించినాడు
సత్యము తప్పనని సిద్దిరాజు తాను
అంటూవున్నాడు
మీరు మాన్యము యిచ్చిన యెనిమిది
వూళ్లలోను కాళిధూళి ఆయెను
నామాన్యపూళ్లు మట్టి పాలాయెను
కుందగిరి పట్నాలు కుంద పొలాలు
కుదార్థము దలచి గొల్లరాజు వారి
గోవులచేతను మేపించెను
వారి ఆవులు వేయించుడు వోయన్న
అడ్డమార్గములేక
గొరకలు వేయించు డోయన్న వారి
గొడ్డుటావులను

చురకలు తగిలించుడు వారి చూడి వారి కోడెలు వేయించుడి కాళ్లు విరగ
పడ్డలాకు గాను''

పాపకార్యము తలపెట్టిన చెల్లెలిని భావరాజు దూషించుట

ఆమాటకు భావరాజు ఆగ్రుడై తమ పడవీటి యంతయు పాడుగ
మండెను: దలిస్తివే వో పాపకర్మురాల:

''విడువడ వస్తేను గొల్లరాజు వక అట్లే సముద్రము తరువంగ ఆ
కడకు బోవునుగాని అంభోధిలోను

యక్కడ గొల్లరాజు? చెల్లెలా! కాలకోటి విషము[29]పుట్టినట్లే
యక్కడ తలపోస్తి వి? కలిగితివి మాయింట

యక్కడ నీబుద్ధి? యక్కడ నీవెర్రి? తార పుట్టంగనే ఆ తారమెల్లగా
యంతపనిజేస్తి వే అని వుంటిమిగాని అనెను

సిద్ధిరాజుల వారిల వెరికి[28]లేక మంద రేణుక పుట్టంగనే పోనిమిలోను
చిందు చెయ్యమంటివి బగరాముపై సుపుత్రుని చేతను

పట్నపు రాజెరుకలేక తమ ప్రాణాలు క్షత్రియ కులమెల్లాను నిషితంబై
కొనజూస్తివే వో పాప కర్మురాల: పోయెను

విందుకని వస్తేను మాకు మందు భూపతిరాజు పుత్రిక ద్రౌపదిదేవి
బెట్టితీవి పాండురాజు కులమెల్ల భస్మంబు

ముందెరిగితేను మేమీ సందుకేరాము జేసె
కాదమ్మ నీపంటి గణితలెవ్వరైన అటువలెనే ఆరవెల్లి వీరనాయకు
తొల్లి జాదు జేసినవారు జగతిలో రాలివై పుట్టి

గలరా? కార్యంపూడి రాజులందరినీ కళ్లిలో[30]
చేత పట్టంగనే లంక చెడుననిరి తొల్లి జంపి
అటువలె మాయింట అగ్గివై పుడితివి మాచెర్ల కారెంపూడి మట్టిపాలు జేసె

28, ఎరుక 29, కాలకూట విషము 30. కళ్లి

నీమాటలు యిక మాను నీతంబుగాదు చెల్లెలని వస్తేను మాకు చేటు దలస్తివి
పట్నాలు నీకేల? తమ ప్రాణాలు అప్పవని వస్తేను మాకు అపకీర్తి
పోనేల? దలస్తివి అన్నెకారిదాన!"
వూళ్లు నేకేల? వుదము నీకేల? అని వేసారి చెల్లెలుమీద అలిగె
గొల్లరాజుతో పగయాల చెల్లెలా? భావరాజు
నీ పొట్టకావరముగాక! అని దూషించి భావరాజు మేడదిగి
పల్లవాది సిద్ధిరాజును ప్రాణములు వచ్చెను
గొనజూస్తివే వో పాపకర్మురాలా!

కుందమాదేవి అలక

అప్పుడు అన్న చెప్పక పోయాడని తమ తండ్రి సుతుడనెడి తమ
ఆ కుందమాదేవి అడిలెను బ్రతుకేల?
శోకమూన తన పుట్టిల్లు పాడగుట
ముప్పిరగు శోకమూన మునితి పొడవీటి పట్నము అంతా
చింతింపుచూను బూడిదపాలు జేతును
తప్పేమి యరగని పుత్తడిబొమ్మ పల్లవాది సిద్ధిరాజు ప్రాణాలు గూర్చి
ధరమీద వొరిగెను ధవళ మరి కుంద గొల్లరాజును గెలిపింతు"నని
యడలి కరములు అస్తకంకణములు కుందమాదేవి
మెరియంగ ఆనబెట్టినాది విడిచి కదసి
కడలేని శోకంబు కాంత శోకింపగాను వుత్తమాస్త్రీ
కుచములుపైని కన్నీరు కురియంగ తనమేడలోవున్న రత్నభూషణములు
నిట్లనియె: తెచ్చి ధరణిపై వేసె
"యే తల్లి యే తండ్రి యీ మేడమీద మైల చీరాగట్టి మరి వేగమూన
యే యన్న యే తమ్ముడు యెవ్వరిని కోటలో కుందమాదేవి కూలంగ
యెరుగను బడెను

గొల్లరాజు మందలను పొడిచి వత్తుమని కోయబోయలు కుందమా దేవిని ఓదార్చుట

అడలంగ కోయబోయీలందరు వినిరి భావరాజుల వారి యెరుక లేక
అపుడిట్లగనిరి: పసువుల వేయగలము
కుంద శోకం మాన్పకుంటే దోషంబు యడ్లను వేసేది తమకు యంత
తమకనిరి మాత్రంబు?
భావరాజు యరగకుండా వక్క గొడ్లను దోలేది మా కులమై
పరుగున వచ్చిరి: యున్నది
"అక్కరో! నీకింత అడల నేమిటికి? అడ్డమార్గములేక వారి ఆవుల వేతుము
పశువులు వేయించమని భావరాజుతో అక్కరో! వినుము
సలజెప్పితివి సిద్ధిరాజుకు వెరచి వుంటిమి గాని
యే కాంతమున మాకు యెరిగించ గొల్లరాజును పొడిచి మంద కొల్లలాడ
వైతివి గణము
గోపిన చెపితేను వారి గోవుల నీ సెలవు గలిగితేని నిమిష
వేతుము మాత్రమున
సిద్ధిరాజు యెరుక లేక సీమవారి వారి ఆవుల వేతుము అక్కరో!
యెరుక లేక వినుము"

కుందమాదేవి కోయబోయలకు ధైర్యము చెప్పి ఏడువారాల సొమ్ము లిచ్చి పంపుట

ఆ మాటలకు కుందమాదేవి అక్కున సిద్ధిరాజు మాటైతే సంకబెట్ట గలము
నవ్వి ఆడెనొకమాట: సిద్ధిరాజు మాట తన చిటికెనేలు
"నా కన్న ఘనులార! నాయన్నలార? మాత్రమున
నా కంటె చిన్నవారు నా తమ్ములార! సిద్ధిరాజు నామాట అతిక పడలేడు
సిద్ధిరాజుకు మీరు వెరవ నేమిటికి? తాను కూటాలలోను కూలంగ
సిద్ధిరాజు నా మాటకి అతిగా పడితేను
పాడలేడు

కూలంగ బడితేను రాజు కొలువుకు బోడు
తాను అలిగి వుండన్నాళ్లు అన్నము ఆరగించడు
తన ఆకలి దీర్చకాని రాజుకు అతివేడుక లేదు
నా కన్న ఘనరాలు పట్టపు దేవులు విజయనగరము యేలేటి పెద్దదేవ రాయలు కుమార్తె
త్రిభువనదేవి దివ్యరత్నాంగి ఆ పట్టపు దేవులు మేడకు సాగాను
ముదమొప్ప తన చెలువులో కాకాని దాని ముంజల ద్రొక్కడు
మనసు వినమతితో మాట్లాడ వెరచును
యెంత పనైనా తానే యీడేర్చగలను మీకు మనవిగ జెప్పేను మాయన్నలార!
వారి యావుల వెయ్యవలె అడ్డమార్గము లేకుండ
గొరకలు వేయుడి వారి గొడ్డు టావులను
సురకలు తగిలించుడి వారి చూడి పడలాను
కోడెలు వెయ్యండి కొదవ లేకుండ ఆ మాట మీకు మనవిగ జెప్పేను మా యన్నలార!
వారి మనుసులు వేయకుడి మనకు మార్గంబు గాదు
వారి సలుగు పెడ్డను వేసి నూసి మసిజూడకుంత జరుగుడ వక కడకు
ఆ మీదట పనులు తానె వీడేర్చగలను మీకు మనవిగ జెప్పేను మాయన్న లార!"
అని రత్నభూషణములు యేడు వారాల సొమ్ములు ఆ బోయీలకు యిచ్చేను
ఆవులు వేయమని వారిచేత అభయ హస్తంబొందెను.
పెట్టిలో బాణాలు పేరైన సొమ్ములు బరువులు గట్టుకొని వారంత వక్క పరుగున వచ్చిరి
భావరాజు యెరుగకుండ వక్క పరుగున వచ్చిరి
పరుగున వచ్చిరి బలములో కలసిరి.

గొల్లరాజు పశువులకు హాని కలుగరాదని సిద్ధిరాజు భావరాజును హెచ్చరించుట

ఖలములు గూర్చుకొని పడవీటికి పోంగాను
అయిదుగురు సిద్ధిరాజులు అన్నదమ్ములాను

మెల్లంగ చెరువుకు సారివెళ్ళి మగడి
వస్తూవున్నారు
గ్రక్కున యదురాయె భావరాజుకు
ఆ గాళ కోపలాను
అంతట భావరాజు రాంగాను సిద్దిరాజు
అనుమాన పడెను
'ముస్తీదు కోయ బోయిలకు నీవు
భావరాజు! నీ వైన యెందు
బోతివయ్యా?'
ఆ మాటకు భావరాజు అపుడిట్లగనియె:
'వినవయ్య సిద్ధిరాజువారు:
విన్నవించెదను
పసిడింతబోదు పందియేటలాను
యెడపొద్దునే పోదు యేదియేటలాను
గ్రక్కుననేబోదు కవుఁజు
యేటలాను'
అనుట విని విద్దిరాజు అనుమాన
పడెను
"వోయి భావరాజూ! గొల్లరాజు
పశువులు మన సీమలో
వున్నవ్నాళ్లూ
యాటలు మాను భావరాజ! మనకు
వేడుకలేదు
యిందులో యవ్వరై నా సత్యంబు
దప్పితేను
నిర్మూలమై పోవును దేవతలు
సాక్షులున్నారు
మనము తిరుగబడరాదు వారి మన
సందు మేరయున్నది
యేటిమీద ఆరునెలలు యెడసేసినారు
యెడసేసిన చెరియ యేడాది వెళ్లెను
యిక నాలుగైదునెల్లు మాత్రమే
వున్నది
పొదకూర కొయ్యరాదు భావరాజు!
బోనొగ్గరాదు
వాగును జూలారి భావరాజు
వలవెయ్యరాదు
పెయ్యకాలినిం గనుక ఆవగింజంత
పేడు విరిగితే
పెట్టము పుల్లరి తనమన్నారు వో
భావరాజ!
ఆవుకాలినిం గనుక ఆవగింజంత
పేడు విరిగితే
అంపినాము చిద్దు అన్నారు సుమ్మి
వో భావరాజ!
వారి మందలోను చుట్టుకొనబోతేను
పట్టు చీలి విచ్చేనని
వొప్పినాము సుమ్మి వో భావరాజ!
వారి మందలో గొడ్డలి బోతేను
బంగారపు గొడ్డళ్లు
యిచ్చేమని వొప్పినాము వో
భావరాజ!
చోరులు కోయబోయలను పదిలము
చేయించమని
బ్రాహ్మణుని పాదములు
ముట్టించినారు
వారి పశువులు మన సీమలో
వుండన్నాళ్లు బాసతప్పరాదు
కుందతో కవీంద్రభోగము కడుకొనె
చేయమనిగాని

కడ యా రాయభారములకెల్ల నే వొక
కర్తవు సుమ్మి వో భావరాజ!''

ఆ మాటలకు భావరాజు అపుడిట్ల
గనియె:

''నీ పాదములు ఆన; యాటలు
మానితినయ్య

నీకు మాటరానేల?
ఆ మాటవిని మించి భావరాజుని
అంపి వేగంబె

పంపినప్పుడు భావరాజు పయనమై
కదిలె.

కుందపంపిన యట్టి కోయబోయ
లూను

వారి కవులావులు చూసి కటకట
మనిరి

'రాజనాలు మేసేటి దోసమిట్టు
చూడుడ'

ఆనతిగల చెరువుకట్ట కాల్వలలోకి
దిగి వచ్చిరపుడు

భావరాజును చెయ్యిబుచ్చుకొని
చెప్పిరి వొకమాట

ఆవులను వేయుటకై బోయలు భావరాజు సెలవు కోరుట

''యేలినవారికి యేకాంత మొక్కటి
తప్పక ఆపని చాయంగరాదు
చెప్పి చేసిన పనులకు శంకేమిలేదు
తమకు కుందమాక్కచేతి

యన్నముకు దాతమాయె
అక్కచేతి కట్నాలు ఆ రోళ్ళముగా
అందితిమి మేము

అల్లంత ప్రొద్దువేళకు వారి ఆవులు
వేసెయ్యమని

అబయ అస్తమిస్తిమి వో భావరాజ!
ఆవులను వెయ్యకుంటేను అసూయ
వుసూరు మనును వో భావరాజ!
ప్రాణాలు విసుగును వో భావరాజ!

యిటువినవయ్య గొల్లరాజును యేమి
సూసేవుగాని వో భావరాజ!
చెల్లెలును చూడవలెను వో భావరాజ!
అక్క చేతికట్నాలు ఆరూళముగా
అందినాము మేము

పదునైదు యెడ్లను బాణాలువేసి
కాని వారివలెను వక కడకు బోదాము
మాపిటిపొద్దుకు అవుకు వేట్లుపడి
మందకు జేరుతేను

పశువుల యేట్లుచూసి గొల్లరాజు
పారిపోయేను

గొరకల యేట్లుచూసి గొల్లరాజు
వకకడకు బోయేనుగాని

గంట వొంటి రక్తంబు జూచి సెలవియ్యవయ్య వో భావరాజ!
గొల్లరాజు వకకడకు బోయేనుగాని శ్రీఘ్రతంబె మాకు''
కాకుంబె వో భావరాజ! యదభూమి
కరువును బొందేను

భావరాజు బోయలను మందలించుట

ఆమాటకు భావరాజు ఆగ్రుడై శ్రీరామ కవులావుల చిందుచేయరాదు
మండెను దేవత కవులావుల తెగువ చేయరాదు
''మండి యలమైన యెంత యలమల కవులావుల వెయ్యి
మాటలాడితిరిగాక యెవరికి కారణంబు లేదు
యక్కడ కుందమాక్క యక్కడ యద్దులావుల బాస వారి యగ్రయ్యకు
తలపోసె దెలుసు
ఆ కుంద ప్రాణాలు విడిచిపోతేను యగ్రయ్య బాస యద్దులకు దెలుసు
సిద్ధిరాజుకు అతి భారములేదు వారి చెలువు[31]లేదయ్యగాని మనల్ని
ప్రాణమొవ్వొబ్బ రాగాతంబు యిప్పుడే చంపగలవు
ప్రాణమే అవునిచ్చత మన్నారు రాజు పాదమా నంటేను యెద్దుల ఆన
మానమే ఆచంద్ర తారార్క తప్పరాదు
మన్నారు కాకుంబెగోవులు మృత్యపాతకమున
గోల చుట్టుకొనేను''
ప్రాణ మే శరీరాన బుట్టింది అనిన భావరాజు అందర్ని
మాన మే శరీరాన బుట్టింది పయనంబు మాన్పి
మాట శరీరాన బుట్టింది పడవీటి పట్నానికి పదమనె నంత
ఆటు గనుక మాట దప్పరాదు హూట మరిపించి యాటకాళ్ళపుడు
మహిపతులకెల్ల మరిపించి ఆ మాట పాడువడి జేసి
మాట నిలిపితే కూరకు సిద్ధిరాజుకు పట్నా న భావరాజును మరిపించినారు.
తాను యెటు జేసినాడు
కాటమరాజు యెడ్డను వెయ్య యెవరికి
కారణములేదు

---

31. సెలవు

కుందమాదేవి తన పెంపుడు చిలుకచే కాటమరాజు ఆలమందలను బెదరగొట్టించుట

ఆవేళ కుందమాక్క ఆమేడలోను చిలక పలుకులకు ధేనువులు
బంగారు స్తంభాల పంచిరిలోను చికాకులగును
అస్తకంకణాలచాత అందుకొనెను పరిభాష యెద్దుల పంతాన బిలచి
చిలకను పెన్నదాటదోలి ప్రేమతో
చక్కెర పంచదార జవ్వాది మేపి ర"మ్మనెను
"అబ్బ సమ్రాయమందు అని వేగ యెగవేసె మేడలో యలనాగ
అమ్మనిటావు యపుడు
వోడవర్తకులు చిలుకని వెయ్యి నే యెగసె డామచిలుక యేడు
దెచ్చను యోజనాల పొడుగున
రాజుకు నాకు కనగాల నారిపేరే వారి ధేన్వాల కడకు వయ్యన బోయి
శాంతరోనిన్ను శ్రీగంగరమైన వనముల నీడలోను
పెంచుకొనమని చెప్పిరి చెలగి యా కవులావులు మెరువడి
పెద్దలందరును యుండగాను
నువ్వే తన కొమారుడవు నీవే ఆమ్ర మధ్యమందు ఆ చిలుక నిలచి
రామన్నవు కాకి పలుకులు ఆ చిలుక కల్లుగా
గొల్లరాజు అటుభూమి గొబ్బున గూసెను
బోయి కాకి పలుకులకు ధేన్వలు కల్లుగా
కాకి పల్కులు పల్క కల్లున కుయ్యి బెదిరెను
కాకి పలుకులకు ధేనువులు కల్లున గువ్వ పలుకులు చిలుక గుబ్బటీలు
బెదరును గూసెను
గువ్వ పలుకులు రాము పగులుట్టుగ గువ్వ పలుకులకు ధేన్వాలు గుబగుబ
గుయ్యిమా బెదిరెను
గువ్వపలుకులకు ధేనువులు సిలక పలుకులు బల్క చీకాకుగా
గుబగుబా బెదురును గూసెను
చిలక పలుకులు బలికి చికాకుగా సిలక పల్కులకు ధేనువలు చీకాకు
జేయుమా! లయ్యేను

అల్లారు కొల్లారు మాయెను ఆగుబ్బుగా బెదిరెను
ఐసవన్న బొల్లియావు పసువులకు ధీరలు
సాటిగల బసవన్న సరిరాము జేసెను

కులగిరులు అదిరెను గుమ్ము గుమ్ము మనెను
పదివేల పిక్కగులు ఆవుల మంద మీద పడ్డ చందమాయెను

కాటమరాజు ఆనతిపై పద్మనాయుడు చిలుకను బాణముతో కొట్టుట

కాటమరాజు పద్మనాయడు కలిసి కూర్చుండి
జన్నివాడ గుంటిమీద చద్రంగ మాడంగను
ఆడి ఆడి చద్రాంగము ఆ రాజు ఆట సాలించి
"నాయుడా! నాయుడా! నా చిన్న మరిదిఁ
పలవాయి బాణాలు మన పశువుల మీద
యారముగ పగవారు యే తెంచినారు
కాబోలు
పసువుల మీద యేమొ బారంబు లాయెను"
పదివేల చద్రాంగము పంతాన నిలిపి
వెయ్యి లక్షలకు చద్రాంగము వేసి ఆటు నిలిపి

జన్నివాడ పర్వతము సరుగున దిగిరి
అందలాలు యెక్కి అందరు వారు
చంద్రకి వీటెలు చేపట్టు కత్తులవారు
కదలి శంభుని కనకనందుల వారు
ఆరువేల వల్లవులు యేడువేల మన్నె తిరమందులు
పన్నెండువేల వీర పర్యారము[32] కదిలెను
బరిసెలు డమామీలు పెద్ద బూరలును
రుంజలు కైవళ్లు రూటికొమ్ములును
యినవంబులుగ కంచు వీరమద్దిళ్లు
అచ్చట కదలిరి ఆ యాదవవీరులు
పరుగున ఆ రావు వదలి పయనమై వచ్చిరి

---

32. వీరపరివారము

రాజు రాఘవుడు రాంగ పగవారు పంపిన చిలుక
రాజుల యెదుటను రావివృక్ష మీదను వ్రాలెను
పరిభాష యెద్దుల పంతంబున బిలిచెను
రవలెత్తి కూసెను రాజుల యెదుట

ఆ చిల్క-పల్క-లకు రాజు ఆశ్చర్య పడెను
"నాయుడా! నాయుడా! నా చిన్న మరిది!
యెండి అనుసుల పల్లకి యెలపతి రాఘవ!
వేళ్ళ వుంగరాలు వెలపతి మరిది!
నాదిళ్ళలో పైడివారింట నాతిపెళ్లికొడక!
నగిరి కంటద్వారం నాయుడా! మరిది!
దీనికి ధనముకొండకు విప్పర్ల పోతినీడు
గర్భరత్నమై బుట్టిన ఘనకీర్తి మరిది!
నెత్తురుకూటి సంగడా! మా నెలమైన మరిది!
కులము యెలమదొరవు చెలగిన గొల్లవు
పారాయి సంగడమా! మరిది పద్మనాయుడ!
యాభై యారు దేశములు యద్దులావులు మేపితిగాని

యీ చిలుకపలుకులు నేను యెన్నడు యినలేదు రాఘవా!"
ఆ మాటకు పద్మరాఘవుడు ఆడె నొకమాట:
"చెలువొందె గద్దె ఆవుల చెన్నస్వామి లింగమా!
వల్లవులు వో భావ! వకమాట వినుము
పోరుకు మనమీన చిలుకను పంపింది వినుమ
పాపాత్మురాలు పణితి కుందమాదేవి
చదువు చెప్పించింది చిలుకకు వినుమ
రాత్రి నాలుగు జాములు చిలుక రామాయణము చదువును
పగలు నాలుగు జాములు చిలుక భారతంబు చదువును"
ఆ మాటకు ఆవులన్న అపుడిట్లనియె:
"పగవారి చిలుకైతె బాణమేయ వలెను"
గజివిల్లు అనేబాణము గ్రక్కున అందుకొనెను
విల్లు యెక్కు-బెట్టి వెసగంగ దొడిగెను
ఆ మాటకు ఆవులన్న అనుమానపడెను
"నాయుడా! నాయుడా! నా చిన్న మరిది!

రాయాకు పక్షనశిరామచిలుక పచ్చన
రాయికొమ్మ తెలుపు రామచిలుక పాదములు తెలుపు
రాయి యిగురు యరుపు రామచిలుక ముక్కైన యరుపు
రాయాకున బుట్టింది రామచిలుక వేగ
చిలుకను దప్పిన బాణము చిగురాకుకు నాటితే
కాశీలో బ్రాహ్మణుని చంపిన పాపాన బోదుము''
ఆ మాటకు పద్మనాయుడు అపుడిట్లనియె:
''పరమేశ్వరుండు మెచ్చి యిచ్చిన పంచపన్నెబాణాలు
వృధియ కాలమందు[34] బాణాలు వెయ్యనే పోయి
సప్త సముద్రాలయందు స్నానంబు లాడి
పగరాజుల మీద రాయబారంబులాడి
తిరిగి మాపిటివేళకు బాణాలు పొదులకు
మళ్ళి తిరిగి వచ్చును మరియ బాణాలు
ఆ పాపాత్మరాలు పణితి కుందమదేవి
ఆనమాలు పెట్టి బాణాలు నెల్లూరి పట్నాన అంపునేకదా!

ఆ మాటలకు ఆవులన్న ఆగ్రుడై మండెను
బెజవాడ పెట్టుకాడ పెయ్యల వెర్రయ్య
బారులు నెల్లూరి పప్పానకు దర్లి
గములు తొలగవేయించి చిలుకసు వేసిన బాణము
యేడుగట యేనుగలమీద యరగడ్డ పాటికి
తిరిగి తెప్పింతును రాఘవా: తేజంబు మీర''
ముదమొప్ప ఆ రాజు మూడు సెలవులిచ్చెను
విల్లు యెక్కువ పెట్టగ వెసగంగ దొడగెను
బాణము తియ్యనని పిలుచుచుండెను
ఆనమాలు పెట్టిన తావున నిలుపుమని
అనివేలు చిలుకను వెయ్యివేలుగాను
వేసిన బాణము చిలుక యెదమందు బెట్టుకొని
ఆకాశం పొడుగునా ఆ పక్షి లెగిచె
నెత్తురు చారంగ ధరణికి వొరిగి పలకంగసాగెను
''దక్షిణ దేశంబు మాది
పరగంగ నెల్లూరి పట్నమ్ము మాది
అన్నలార! నన్నుజంపి మీరు

---

33. రావియాకు పచ్చన
34. ఉదయకాలమందు

యెన్నాళ్లు బ్ర*కేరు వో యాదవులార!
మూడునెల్లు పద్దెనిమిది దినముల నాటికి
మీరంతా యరగడ్డపాటిని వొరగ నున్నారు''
అని పగలు సాటింపుచు ఆ రామచిలుక

పరగంగ నెల్లూరి పట్నానికి బోయెను
పగవారి సిలుక పారిపోయిన వెనుక
మగిడి జన్నెవాడ గుంటికి మళ్లి వేతెంచిరి
కాటమరాజు పద్మనాయుడు కలిసి కూర్చుండి
జన్నెవాడ గుంటిమీద చ(దంగమాడు చుండిరి.

దెబ్బతినిన చిలుకను చూచి కుందమాదేవి దుఃఖించుట

ఆవేళ కుందమాదేవి ఆమేడలోను
పగడంపు తరికోళ్ల పట్టెమంచంబు
పట్టె మంచం మీద పరువైన జువ్వు
పరువైన జువ్వుమీద మల్లెల పాన్పు
మల్లెల పాన్పుమీద మదిరాక్షి తాను
నిద్ర సుఖించుచుండె నీరజగంధి
బాణము యెంట రక్తంబుధారలు
కుందమాదేవి కురుల మీద కురియం
గసాగె
సన్నవాన కురిసి నట్లుగా వుంటెను
తుళ్లిపడి కుందమాదేవి దిగ్గున లెగచి
పక్షిని పట్టిన హస్తములు పచ్చి రక్త
మాయెను
యదము రక్తము తుడిసి వెతపోవు
చూను

పాట :

''పాలుదాగే ప్రాయమునాడు
రామాచిలుకా,
పసిణి గోరుపెట్టి సాదుకొంటినే
రామాచిలుకా!
యెన్నడినే ప్రాయమునాడు
రామాచిలుకా,
యెండిగోరుపెట్టి సాదుకొంటినే
రామాచిలుకా!
శ్రీగంగ వనములో సిగురు మామిడి
కింద రామాచిలుకా
కొమ్మల కిందను గోవులు మేసిన
రామాచిలుకా!
రాజు రాఘవా పద్మనాయుడు
రామాచిలుభా,

జన్నెవాడ గుంటిమీద
చద్రంగమాడ రామాచిలుకా!
గొల్లబిడ్డా యెంత కోపాదారోగాని
రామాచిలుకా,
పక్షి నేసినా పాపకర్ముడు
రామాచిలుకా!

పద్మనాయుడు గాజు వింటను
రామాచిలుకా,
పన్నుగా నిన్ను కోరిపెడితినే
రామాచిలుకా!"
ఆని బాణము తియ్యంగనే చిలుక
ప్రాణము విడిచెను
అగ్నిదానము చేసెను ఆ నీలవేణి

కుందమాదేవి బోయలకు రహస్యముగా జాబులంపుట

కడలేని దుఃఖమున కరకర జాబులు
కర కర జాబులు కరిచించి వాసెను
కడమ పావురాల మెడల
కమ్మలుగట్టి
"భావరాజుకు యెరుకలేకుండ
పట్నానికి మీరు

పట్నానికి మీరు పరుగున వెళ్ళి
మరుగున వీ కమ్మలు మరివేగ
యివ్వరమ్మ"
పట్నాన భావరాజును మరిపించినారు
సందజాముకాడ వారి ఆవులను
వెయ్యి జరిగిరి కొందరు

బోయలు మాటుగా కొటమరాజు ఆలమందను చేరుట

మునిమాపు పొద్దువేళ వాసు
మత్యాలాడిరి
సరిపొద్దువేళను జాడలు చెప్పుకొనిరి
యేకువ తెల్లవారంగ యెడలిరి
బోయాలు
భావరాజును యెరగకుండ
కోయబోయాలందరును
యెరవక వారి యెడ్లను వెయ్యను
కదలిరి
వారు యెవరెవరంటే-

పరగసాలబ్బినీడు, పట్టల పిన్ను
జోతుల సోమనీడు, అతనికి మరిది
అతనికి మరిది అగ్గి మైసినీడు,
దబ్బినీడు, అబ్బినీడు, దబ్బి సరివి
నీడు,
మీనుగా మళ్ళినీడు, మీసాల తిరుమళి,
కనకపు మళ్ళినీడు, గట్టికొప్పు
మూతినీడు,
తొమ్మిదివేలమంది తొడబడి మూకలు

తీగల చెరువుగట్టి కాల్వలోకి దిగారు విళ్లు
రిక్కలు యాలలు పెట్టుచును రొట్టము మిసురుకొనుచు
వక్కసి వడదోళ్లవాట బల్లెములు
వేపిమాకుల వెండలుగొని వారి యెడ్లను జూసిరి
కణికిమాకుల యెత్లనుగొని వారి కవులావులు జూసిరి
జిల్లేళ్లు యెడ్లుగొని దిగసిరి విల్లు
తంగేళ్లు ఆండగొని తలవిళ్లు జూసిరి
దోకల అంబులు దొడగి తొడలు సరసుకొని

అనుముగా దను వియ్యక అనుమానపడిరి
చిరిగల ఆవులు సింహాల పొడుగున
వొక్కొక్క యెద్దు యేనుగుల పొడవు
యీ ఆవుల గాసే గోపాలకులు మహాధికులనంగ బోదురు
వారు యెక్కడ వున్నారో అనుకుమయితేగాని
వారి ఆవులు వెయ్యేరాదనిరి
చూపుల చొప్పన్న బోయనుబోయి చూసిరమ్మనిరి
మాటుగావుండి చూస్తవున్నాడు వారి మార్గంబులెల్ల

గోపాలకులు ఆవుల ఆదమరచి పెన్నలో ఈదులాడు చుండుట

ఆవేళ గోపాల్కలు ఆవులు మరచి పెన్నలో గోపాల్కలు పేరుబంతు లాడుచున్నారు
ఆల్ల పల్లికొండ పెరుమాళ్లు బ్రాహ్మణుడై వచ్చి బలము చెప్పిన నాటి దివసం చేరికై వచ్చె
హెచ్చరికంబుగా పెన్నలోను వీదులాడు[35]వారు

పట్టపగలు సూర్యగ్రహణ పట్టింది గనుక గ్రహణస్థితి ఆడుగువారు గంతులు వేయువారు
రావుచేతను సూర్యుడు నాడే కట్టుబడెను నాడే వారి గోవు గణములకు ప్రాణమ్మీది కొచ్చెను
ఆవేళ గోపాలకులు ఆవుల మరచి

---

35. ఈదులాడు

పెన్నలో గోపాలకులు పేరుబంతు లాడుచున్నారు
ఆంటు ముళ్లువేసి ఆలంకుపడువారు
అట్టే పట్టుబడ్డాయని అంటె కూయుచూను
బిళ్లలాడు వారు పిల్లి దిప్పలాడుచూను
గడ్డెరి బొడ్డెరి గట్టాడుకొనుచు
గండాభేరుండా లాడువారు కావరంబునను
పసువులు యేమల్లిరి పడుచులు ఆటలాను
వుబ్బుచుపోక గోపాలకులు యిసిక లోపలను
సుద్దులు జెప్పమని సోరాదిగ గూర్చుండబెట్టిరి

గొబ్బిలా బొండంగ వుబ్బి సింహాలు పుట్టినగాని
వుర్విపైబడి పొర్లాడంగ యెర్లు మా అతికమాయెనని
వురదాళ్లు తీసికొని వోరుగా కొట్టుకొనేటివారు
తొల్లిటి శాపంబు తగిలిన కాడను
తొల్లి దుర్వాస మహాముని శాపంబు దగిలి
యమునలో గోపాలకులకు యాదవులకు అవులకు సాగాను
ప్రాణహాని ఆయెను బాగీర్తి సాక్షిగాను
ఆవులను మరచివుండిరి యాదవులు అపుడు

బోయలు ఆలమందలను వేయుట

అనిన సూపుల సొప్పన్న బోయ పోయి చెప్పినాడు బోయీలకు
చెప్పిన బోయీలు సైగలు చేసికొనిరి తమకు యిదేసందు ఆయనని
కుడేళ్లకొండ యిరుమేల వారి గోవులను అరికట్టిరి
నపరాత గురుగుంటన ముడి బట్టుకొని

యెగరేసి చెలువారు యెద్దులావులను
తేనెరేపిన కితిని తెగువతోడుతను
వలపట యెద్దులు వలబడదోసిరి
చెదురుకొని ఆవులు చిచ్చుకు బారినట్లు
అర్లుచెత్తి చూచుచు వారి చెలువు లేకుండగాను
బోయగాలికి ఆవులు పోగులై నిలచె

కాత్రీణి[36]కవులావులు యేక రెణమాయెను
పల్లెకొండ ఆవులకు బాణాలు నాటెను
తామరనాటి యెడ్లకు తాకెను బాణాలు
మందనుండి ఆవులు మరివేట్లు పడెను
గొదగొని వేసేరు వారి గొడ్డుటావులను
కొట్టి యిలపడవేసిరి లోదులుం భంగూల
చంద్రగిరి బాణాలు యెడ్లకు చెక్కిళ్లనాటెను
శిరసు వాలముగానుండి సిరిపాదము దాక
యెతికి నవ్వ్యగింజవేయు యెడములేకుండ
ఆలలంబోసాల అంపకోలలు నాటెను
బాలుబాలున అరిచె వసిలేగలెల్ల
పరుగులు బారంగ చురకలు తగిలించిరి
చురకలు తగిలించిరి వారి చూడి పడ్డలకు
కోడెలవేసిరి కాళ్ళు విరగంగ
శ్రీరామ కవులావులు చిందుచిందుగా
వేల్పుల కవులావులు వేసిరి

వుత్తపూసురభులను వులకుట్టు వేసిరి
చుక్కపెయ్యా లరువంగ చూడియావుల వేసిరి
చూడియావు లరువంగ చుక్కపెయ్యల వేసిరి
పాడియావులు అరువంగ పక్కలేగల వేసిరి
పక్కలేగలు అరువంగ పాడియావుల వేసిరి
కరవులు వనరంగ కడికాళ్లున బొడిచిరి
బడి వచ్చేటివారి వుక్కటావులను బొడిచిరి
పొర్లబడి వచ్చేటివారి బోడావుల బొడిచిరి
పొగరు వయసు వచ్చేయెడ్లు పోటుకెదురెక్కి
అంబోయుని యెద్దు రంకెలకు ఆంబోదులు కదిసి
అట్టేపూని పొడువుతామని వచ్చి పొంకముగ నిలచి
"ఆవులనలన్న సెలవులేక మన మంది పొడవరాదు
బసవన్న సెలవులేక మనము పట్టి పొడవరాదు
కాత్రీణి సెలవులేక మనము వారిని కదిసి పొడవరాదు

---

36. కాత్రేని

యర్రన్న సెలవులేక మనము
యవ్వారిని పొడవరాదు
యెన్నడు యకనారి నాయన్న
యెడబాడ లేదు
నేడు సూర్యగ్రహణము కానంగ
వచ్చెను
యిచ్చోట యేట్లు బడ కారణమువుంచి
కాబోలు మాకు
మాయచేత చిక్కితిమి మనము యీ
బోయాలచేత"
అని యరవక జరవక యరిచించి
పారిపోక

మనోగ్రహణమున యెడ్లు మార్కొని
నిలచెను
యెనక తీసిపోక బోయీలు వాడి
యంబులు దొడగిరి
యేపెరిగి వేసేరు వారి యెద్దు
లావులాను
వుర్లబడి బాణాలు గట్టిగా వేసిరి
హూనవతి యంబులు ముక్కగోళ్లు
గొట్టివేసిరి
యెండి చుప్పి బాణాలు యెదముల
గొట్టిరి
బోల అంబులు నెత్తిపుర్రకు[illegible]
గొట్టివేసిరి

MEMORIAL LIBRARY V.R.NARLA V.R.NARLA B.B.R.I. Acc. No.

గాయపడిన ఆవుల రక్తము వరదలై పారుట

సింగిణి బాణాలు యెడ్లకు చిత్తవర్ష
మాయె
దొన యింటి కోలలు యెడ్లకు సోన
వానాయెను
తొండమతి యంబులు యెడ్లకు
తొడలు దూట్పాకెను
యిక వింటి యమ్ములు యెడ్లకు
యీపులకు దగిలెను
గాజ దారసాలు గంగడోలుల దూసి
పారెను
గన్నేర్లకు అలుగులు యెడ్లకు గుల్గ
టూసి పారెను

కుప్పికోలలు యెడ్లకు కుబుడింపు
లాయె
చంద్రవంకి బాణాలు యెడ్లకు
చెక్కళ్ళ నాటెను
చిరువాలము నింపి సిరిపావములందాక
యెతికిన నువ్వుగింజ వెయ్య యెడము
లేకుండ
వొల్లెల్ల బాణాలు వొత్తుగనాటెను
యెడ్లకు రూపులు దప్పి యెదురూప
మాయెను
ముంగల యెడ్లకు దగిలి వెనక
ఆవులకు దూసుకొని పారెను

యెద్దురూపుదప్పి యేదురూప మాయెను
వోడిమోన బాణాలు యెడ్లకు వొత్తుగ నాటెను
పొదిలోన బాణాలు వేసిరి బోయి నాయకూలు
సూర్య కట్టలును జముదాళములు బోయముప్పిళ్లు
జారె జారిళ్లు నావరలు దూసుకొని
వురవడిగావచ్చి యెడ్లను వురువులుగా బొడిచిరి
కణించివచ్చే యెడ్లను కముట్ల నరికిరి
చేరివచ్చే యెడ్లను చెక్కళ్ళు నరికిరి
యెటుగా గురకాలు వాటు బలాలు బొడచిరి
యేనుగుల యెడ్లకు యేట్లు పోట్లు అయెను
ఆరునూరు ఆవులకు అంబుగాయాలు నాటెను
కాటమరాజు ఆవులకు గాయాలు నాటెను
ఆరు నూరు అనుమంతు యెడ్లకు యేట్లు పడెను
యాభై నూరు లింగముద్ర యెడ్లు యేట్లు పడెను
పన్నెండు లక్షల బసవముద్ర యెడ్లు యేట్లు పడెను

పొన్నమాడ బొల్యావులు పొడిచిరి బోయాలు
పోట్లు యెంట రక్తంబు పొట పొట కురియంగ
కారేటి రక్తంబు కాలవలె పారంగను
కురిసేటి రక్తంబు కుంభ ధోరణమై[87] పారంగను
యెడ్లను గొట్టిన రక్తంబు యేరుపాలై పారంగను
కాలుపల వెంట రక్తంబు కాలువలై పారంగను
బోరున వానకురిసినట్లాయెను
రక్తము పెన్న వెళ్ళివిరిసి పారాయె నాటు
ఆకనిగిరి చెరువులోకి రక్తంబు కాలవలై పారెను
పల్లెకొండ పేరిటి అరణపు ధేనువులు వేట్లు పడెను
యేసిరి బోయాలు యెరగండి రపుడు
గ్రేణ[88] దివసవమౌట కానరు బోయాలు
ఆకాశం యరడాలు కప్పుకున్నాది
సూర్యుడికను సుతుడుగ మీరు
పసువులు వచ్చిన పాకములు ముంగ గాను
పనుగులు సుక్కలు పొడిసినను
పాపంబు తకనిరి

---

36. కుంభద్రోణమై 37. గ్రహణ

సెలవులేక కవులావులు మనచేత చల్లవేట్ల పడెను
ఆవులు వొడిచేమంటేను తమ అందరిని చంపగలవు
యెడను పొడిచేమంటేను మనము యేమి చేయగలము
యేక జాడ రాకున్నది వక వంకకు జరుగుదామనిరి
దాను గోవులు సంపించే తగ పాపకర్ములాలు
యాలాలు వలెనూ వేలలు బెట్టు కొనుచు
వారివారి సావిగివులు వడి సెప్పుగొనుచు
బొగ్గుమల సాపులు బట్టుకొని బోయాలు తిరిగిరి
దుగ్గానులై పోయి దేశాలు దూరిరి

గాయపడిన ఆవులు ఎద్దులు జన్నివాడ గుంటి చుట్టును చేరుట

సాగవారి బోయ పారిపోయిన వెనుక ఆవులు యెడ్లను రణమేలు కొనెను
గోవులు ముచ్చులు గొబ్బున దెలంచిరి
అంపకోలలతోను వెడ్లుకొట్టు ముడడుచూను
బాణాలతో యెడ్లు ఆవులు బాలు బాలున అరచును
పేగులు జీరాడంగ పెంటకు మళ్ళిరాను
మార్చిట పొద్దుకు ఆవులు యేట్లుబడి మంద పెంటకు జేరెను
పెన్నలో యేట్లుబడి పెయ్యలు తెగసెను
చెల్లంబు జన్నివాడ గుంటుకి చేరి రంతటాను
వెడలేని బాణాలు వెడ్లకు వేట్లు పోట్లాయెనని
జాడకొరకు రక్తము జన్నెవాడకు అరెను
పేగులు జీరాడగావచ్చి ఆవులు యెడ్లును
పెనుగొని జన్నెవాడ గుంటికి పొర్లబడి యర్రయ్యకు అర్లు జాస్తుం బేను
గొళ్ళిల్లలో దొరబడి గొటరించ సాగెను

గాయపడిన ఆలమందను చూచి కాటమరాజాదులు అడలుట

ఆడి ఆడి చద్రాంగ మారాజు అటు ఆవులు యేట్లుపడెను అవస్థగ
సాలించెను వచ్చెను

గుప్పునా చద్రాంగము గుంటె దిగ యాభైయారు దేశాలు ధేనువులు
పురికీ మేపితిమిగాని

గట్లయెంట రక్తంబు పొందుగా యీ కీడు తమకు యెదుట యన్నడు
తొడసి లేదు

ఆవులు యెడ్లు యేట్లు పోట్లు జూసి చెవులేక యెడ్లు వారికి చెల్ల యేట్లు
గోపాల్కులు అడల దొడకొనిరి పడెను"

యెదము రక్తంబు దుడిసి అని అడల దొరకొనెను
వెతపడుతారు

పద్మనాయుని బిలచి పలికెను రాజు ఆ యావులన్న భీకర విజయుండు బీరినాయుండు

"యీనాడు యినవోయి నా అంశరుడై వచ్చి అన్నకు మొక్కి
సిన్నమరిదిః చిన్నబోయిన వాడవు చెంచన్న

మన యద్దులావులు యేమయ్యేనో మనెను
యవరు గల్గిరి

యద్దులను జూసి నా యయారవున కన్నులు సోక విచ్చిణి కమ్ముసు
జొచ్చినాను యదురూపమై వచ్చినాను విడలిరి

మోదుగులు బూసి బూరుగుల మీన కొమ్మున యీడు వచ్చి గోవులను
వ్రాలినట్లుండెను జూసి

బూరుగులు బూసి మోదుగుల మీద యన్నడు రాని దుఃఖముల
వొరిగి నట్లాయెను యెలుగెత్తి అడలేరు

నెత్తురు మడుగుల నేలను పగిలిన రీతి ఆరువేల గోపాల్కులు అంచరు
కోసారక వేట్లు పడెను గోవులిచ్చోట వచ్చిరి

ఆవులను జూసి యన్నడురాని
దుఃఖాన యెలుగెత్తి అడలేరు

గోసంగులు, యర్రయ్య కోపించి నెల్లూరును ముట్టడింతుమనుట

కత్తి మొన గోసంగులు కారుచిచ్చువలె కారుచిచ్చువలె వచ్చి అన్నకు వచ్చిరి మ్రొక్కి:
ఆంక్ష గోపాల్కులు అందరు వచ్చిరి ''సీతాల్మి యికమాను ధర్మశేఖరుండ
యిట్లని పలికిరి వీర తేజంబుతోను: నీ కోపంబు లేదయ్య గుణవిశాలుండ
''గొప్పదుర్గములని కణిగి మన ఆవులను వెయ్య యవరికి
కొదవుచేయకుము రాజ! కారణము లేదు
దుర్గములు బొడిపించి దలిచెంచి యడ్డను వేయించినవాడు పంతకు
వత్తము ఆవుల నలనన్న నలసిద్ధిదాజుగాని
ఆలనాడు అనుమన్న లంకకాల్చి మనమది మరివొక కరువుపగ
భస్మంబు చేసినయట్లు చేయలేదు
పట్నము కాలవేసి పాడుజేసి కోయ బోయాలచేత పొడిపించగా
వొత్తము అన్నా ఆవులన్న: కాచిగల గేలాలు పుచ్చుకొని చిత్ర
నల్లమేడ స్తంభాలు నడిమికి రౌతులూను
వేయింతుమంటే అన్నా తరిమి నెల్లూరు పట్నము దాడియాడు
ఆవులన్న ! వత్తుమంటే ఆవులన్న
రాణివాసము అంతా లగ్గము పట్టింతు యెద్దులు వేయించిన యేగురు
మంటే అన్నా ఆలవున్న''! సిద్ధిరాజులను బట్టి
అనిరి గోపాల్కులు ఆ రాజుతోను బద్దెగొర్రెలుగా నరికింతు మన
పెనుపు కోపమున పెయ్యల భాగీర్తి గంగకు వో అన్నా!
వెర్రయ్య ఆవులన్న!''

ఆవులన్న యర్రయ్యను శాంతపరచుట

అనిన ఆవులన్న అపుడిట్లగనియె: ''నా సహదేవుని వంటి సక్కని
తమ్ముడ! వినుమ

శోకము లేదు మనకిలసురులా
వినుడి
చచ్చిన వెడ్లను ధరణిపై నుంచి
కచ్చికి పోయేది వుచితంబుగాదు
యేట్లుబడి ఆవులు యెడ్లు
పొర్లాడగాను
మతముకు పొయ్యేది మర్యాదగాదు
సిద్ధిరాజు మరిది పడమటి భావరాజు
పర్యారము దాను మన్నిలా
పండుగగా పంపమన్నాడు
తీసుడు పువ్వులకు వచ్చి అతడు
తిరిగిపోయినాడు
అతని యెరుకలేక బోయాలు మా
యెడ్లను వేసినారు
యడ్లను వెయ్యటము సిద్ధిరాజు
యెరుగునో యరగడో గాని
సిద్ధిరాజు మనము కల్లలాడరాదు
మీకు మహా మనవిగ జెప్పేను
మా యన్నలోర:
అమిణిలో రావణుని బాణము తగిలి
లక్ష్మణ అన్నాయని మూర్చిల్లి
పోయెను
తల్లి పోక రాగ వుండు తమ్ముని
కొరకు

హనుమంతుని పర్వతము పంపి
సంజీవితెచ్చి
సంజీవితెచ్చి తమ్ముని కలుసుకొని
తరిమి రావణాబ్రహ్మ తలలు
ఖండించిరి
అది యెరికి కలిగి వున్నది అందరికి
మీకు
దేవసాక్షులు మెప్పించి వారి
అప్పనము చెల్లు అనిపించి
సిద్ధిరాజును సాంతముగా తప్పినాడు
అని
దేవతలు సాక్షులు పలికించి ఆటు
వెనక
చెల్లుగాను గుప్పుమని సెలవిత్తు మీకు
మీ మనసార పగదీర మరిసాల
కుంటేను
యతకి యీ భూమి యంతయు
యాటాడుదుప్రగాని
సేనలు హింసలవలె అఘోర
పడుతూవున్నావి
అని మనవిగ జెప్పి తమ్ముడికి
కోపములు మాన్పెను

యాదవులు ఆలమందకు తగిలిన బాణములు తీసి భద్రపరచుట

పట్టుగల్లు దెప్పించి యడ్లవంటి
బాణాలు
పాలించి తీస్తవున్నారు పరగ
యాదవులు

చిల్లాల అంబోది సేరి చెల్లంబో
శివుడా
గొరకల అంబులు దీసె యెద్దు
అగోరంబు పడంగాను
కడుపులో చిక్కిన బాణాలు వారు
పాలించి తీశారు పట్టుగొల్లుల చేత
ఐల్లెపుటలుగులు ఐలిమిగా పట్టి
తీశారు
కొత్తెలు విరిగిన బాణాలు పట్టి
తీశారు
చట్టవారి యర్రయ్య పట్టి తీసేను
పాడియావుల వెంట బాణాలు
తియ్యంగ
పద్మనాయుడు బాణాలు పట్టి
తీయంగ
ఆవులు యెద్దు బాలుబాలున అరచి
ప్రాణాలువిడిచెను
జోరున రక్తంబు జొటజొట
కురియంగను

కారేటి రక్తంబు కాలవలై
పారంగను
పింజలాల వంటి రక్తంబు
పిక్కటిల్ల సాగెను
గజగండమైయున్న గాయాలు జూసి
బంగారు బిందెలతో రాజు పన్నీరు
దెప్పించి
అభయ మంత్రించి రాజు ఆ
మంద మీద చల్లించినాడు
యేడు లక్షల యడ్లకు యేట్లు పోట్లు
మూసుకొనెను
ఆరు లక్షల ఆవులకు ఆంబుల
గాయాలు మానెను
కాటమరాజు ఆవులకు గాయాలు
కప్పుకొనెను
యడ్లని వేసిన యేడుపెట్ల బాణాలు
ఆవులు వేసిన ఆరుపెట్ల బాణాలు
అమరంగ పెట్టిలోపల పెట్టి
లక్కముద్రలు జూచ్చి రాజు
నగరున వుంచిరి.

చనిపోయిన ఆవులను ఎద్దులను చూచి కాటమరాజు శోకించుట

"మూడుభూములు బాయ మూడెద్లు
చెల్లినను
యేడు లక్షలు బాయను ఆవు
వొక్కటి చెల్లినను

తిరుమల తిరుమందలు నట్టి
అమ్మపాల వచ్చిన
ఆ మాలక్ష్మి అనేటి ఆవు వొక్కటే
చెల్లితేను

తల్లిని బోలిన ధర్మధేనువులు
చెల్లెను
అగుమంచి ఆడబిడ్డను ఆవు
వొక్కటి చెల్లించినను
పాపనూకను బోలిన పసిలేగలు
లేచెను
నందులవంటి యెడ్లు నాడి కంకళ్లు
చెల్లినను
భక్తిరన్న పేరిట బస్వలింగముద్ర
యెడ్లు యేట్లుపడెను నాయుడా!
పల్లెకొండపేరిట అరణపుధేన్వలు
యేట్లు పడేను నాయుడా!
ముమ్మయ్యను పోచయ్యను బోలిన
ముద్దులేగలు చెల్లెను
చిత్రభాను సంవత్సరం చేరికాయ
నాయుడా!
కాలాంతము చేరికాయెను
కవులావులకు

తమకు అంతట సల్లవారికి సాగించి
సావిజి పాగబొమ్మ
నీవు పోయిన పీనుగులను నమ్మ
వచ్చును"
పొమ్మన్నాక తలికే యెక్కవ
ప్రొద్దుజాడలకు యెడతిలె నాతడు
మారిపోయి బోయల యిడుమాట్లు
జూసి
పసువులు వచ్చిన జాడనే బోయి
పరుగున మళ్ళివచ్చి
చెప్పెను కాటమరాజుకు చేతులు
మొక్కి:
"అన్నరో! వోయన్న! అన్న
ఆవులన్న!
మన ఆవులు యెడ్లను వేసిన
బోయాలు
బొగ్గుమాలలో వున్నారు పోయి
చూశాను"

గాయపడిన పశువులు పగ తీర్చుకొనుటకే బ్రతికి యున్నవని కాటమరాజు చెప్పుట

అనిన కాటమరాజు అపుడిట్ల గనియె:
"యిరవై యొక్క దినము నాటికిగాని
అది జగడము ముడిచిరాదు
ఆ చూవులు దప్పిగాయములు దగిలి
జరిగిన వారికి యెడ్లు జీవాలు
విడువక

నెల్లూరు రాజుల మీద పగదించు
కొరకు ప్రాణాలు విడువక
యరగడ్డపాటి యెదురు బారులమీద
పగదీర్చమని యెడ్లు పంతమున
వుండెను"

యడ్లను గొట్ల గాయకులప్రతి యాబూది ప్రసాదం మేసితే గాయాలు కాసినాయి రీతి కట్టబడె నపుడు

వాటిలో యిరవైయొక్క ఆవులు పదిహేను యెడ్లు ప్రాణములు విడిచెను

చనిపోయిన ఆవులను ఎద్దులను యాదవులు కైలాసము పంపుట

ప్రాణములు విడిచిన అవులును యెడ్లును కాబండ్లమీద బెట్టుకొని పంచమా వాయిద్యములు వాయించు కొనుచు శ్రీరాము కవులావులు యడ్లను శృంగారించుకొనిరి సిరువులు వుప్పొంగుచూను తిరుమందులు వల్లవులు తిరుగువారు కొనుచు చెలగి వల్లవులెల్ల శివశివాయనిరి కొందరు గోపాల్కులు 'గోయింద గోయింద' యనిరి వుత్తములు కొందరు వుగ్గోవుగ్గో అనిరి తండువాపరి పంపులైరి దాసాన దాసుళ్లు ఆడుతు పాడుతు ఆపెన్న వొడ్డుకు వారు అందరు వచ్చిరి

సమాధులు దీయించిరి జంగాలను బిలిపించిరి శీలామంతులు యెలు తిరుగువారు కొనుచు పంచగంటలు ప్రోవంగ పరమేశ్వరుం డాలకింప దేవగంటలు ప్రోవంగ దేముడాలకింపగాను దిగిపోయి గొబ్బిలలో దించిరి యడ్లను ఆవులను మారేడు పత్రి మంత్రి హరిపత్రి నేరేడు పత్రి యానె మగకాయలు పూజలు పాంచాలి సాది విచ్చి పై కొలుసు బోసిరి గనమైన సాదులకు గచ్చువిల్లు[39] సేయించిరి. శివలింగ యడ్లకు దేవపూజలు జేసిరి సత్యముగల సురభులకు చెయ్యెత్తి మ్రొక్కిరి

---

39. గచ్చు ఇల్లు

దిగివచ్చి పెన్నలోను తీర్థంబులాడిరి
తిరుమందుల వారి యెడు చెల్లినందు
లకు
పల్లికొండ యెదురేవున స్తానంబు
లాడిరి
వల్లవులవారి ఆవుల చెల్లించినందులకు
సంగపు యెదురేవున స్తానంబులాడిరి
తడి పట్టు చీరెలు ధరణిపై విడిచిరి
దివ్య వస్త్రములు గట్టిరి తెరుగొప్ప
గాను
గోత్రాల వారెల్ల గుడార్లు జొచ్చిరి
పంచరాత్రి నాటికి సమాధులు
పాలించిరి[40]

లింగమా ర్తు జేసిరి జంగాల
కన్నము వోసించిరి
దాసోగ మాడించిరి సర్వేశ్వరుని
కొలువులోను
పొదివెలు దివ్యరథములు పట్టు
కొనుచు
పల్లికొండ గుడినాథుని పంపటనిలచి
అత్తుల కిండ యడగిరినాథునికి
యాకాంతులు వొప్పించిరి
గంట వాయించిరి యడ్డను కవిలేశం[41]
బంపిరి

చనిపోయిన పశువులు రంకెలు వేయగా కాటమరాజు వానికి అభయమిచ్చుట

అంభోయని యగచె ఆరు
యోజనములు
అ మీదట హరిహరా దేవేంద్ర
దేవతలు
పగిడి రథములు పట్టించిరంత
అంత్ర రథములు యెక్కక
ఆకాశమున ధేనువలు
కాలుదువ్వి ఖణేలున రంకెవేసెను
పుష్పరథములు యెక్కక
భూపాలుని యద బాయలేక

ధేనువులు పలవరింపసాగెను
రంకె నాదులు విని రాజశేఖరుండు
యిట్లగనియె :
ఆకాశమున ధేనువుల ఆర్భాటము
లాయెను
పద్మనాయని బిలిచి పలికెను రాజు :
"ఆకాశమున రంకెలు అదియేమి
నాయుడా ?"
అనిన మాటలకు పద్మరాఘవుండు
అపుడిట్లగనియె :

---

[40], పాలు పంచిరి 41. కైలాసం

"యినుము కాటభూపాల! యిన్న వించెదాను
యెద్దుల సావిగ్నెలు[42] తమ్ముడు యర్రయ్యకు దెలుసు
యర్రయ్య సావిగ్నె యెద్దులకు దెలుసు"
అనిన మాటలకు యర్రయ్యను ఆ రాజు బిలచి
"హరిహర దేవేంద్ర దీపతల పేరిట తమ్ముడ! యర్రయ్య వినుము
కాలంబు యెరుగుమవు మరి హేష్య కాలంబు యెరుగుదువు
సాధ్యే వర్తాంబు యెరుగుదువు తమ్ముడా! చాల శాస్త్రంబు
లెరుగుదువు
నిన్ను నేను యన్నడు అడుగలేదు
అడిగితిని తమ్ముడా! అంత్యకాలముకు తరమెరిగి చెప్పవోయి తమ్ముడు
యర్రయ్య నీవు
ఆ మాటకు యర్రయ్య అన్నకు మ్రొక్కి యిట్లగసియె;
"చిత్రభాను సంవత్సరము మనకు చేరికయ్యెనయ్య
యిక ముంగర చరబహుళ అమాస మొదలుకొని
మూడునెల్ల పద్దెనిమిది దినములనాటికి
యరగడ్డ పాడున వోయన్న! వొరగ నున్నాము
ఆమితము వొరగవలె యెద్దు యడబాసి సోతువున్నామని
నిన్ను పాయలేకి యెద్దు పలవరించే నన్న
అభయమిచ్చి పంపవేతన్నరో! నీవు"
ఆ మాటకు కాటమరాజు ఆవులకు యద్దకు
ఆవులకు యద్దకు అభయ హస్త మిచ్చెను
"వో చక్కని తమ్ములారా! వో సహోదరులారా!
మీరు వైకుంఠము వెళ్లిన మూడునెలల పద్దెనిమిది రోజులకు
యరగడ్డపాటున తమరు యేట్లుపడి మువ్వతమైతేను
గ్రక్కున మిమ్మును కలియవస్తాము"
అని మనవిగ జెప్పి పంపేను ఆ యావులన్న

కాటమరాజు గొల్లెనలు ఎత్తించి కొలువు దీరుట

మగిడి జన్నెవాడ కూను మళ్ళి భూచక్రాల గొడుగులకింద భూపాల
వేతెంచిరి, కుండు

---

42. సంజ్ఞలు

కొలువై కూర్చుండెను కులభూష ణుండు
జన్నెవాడ గుంటను కాపేషణలు వ్రాయించినారు
ఆవులను యడ్లను ఆ గుంటను మలిపించెను
నందులగా మలిపించెను సూత్రం బుగాను
నరవలన్నిటిని లక్షవరాలు ధనము
ఆ గుంటను నిక్షేపము అప్పుడు జేసిరి
సిద్ధిరాజుకు విధము సిద్ధించదాయెను
సత్యము దప్పక విధానము దశబుజ నిక్కడ
ఆని నిక్షేపము చేసిన అమరనాడు
జన్నెవాడ గొల్లిళ్లు ఆక్షణము తీయించి
పల్లెకొండ ప్రాయెదురేవున బారుల వత్తించెను
యెత్తించిన గొల్లిళ్లు యే కొదువ లేకుండ
పట్టు గొల్లిళ్ళ పసిడి కొండలాలి
యల్ల గొల్లిళ్లకు యెర్రిడి కుండలాలి
కాగి గొల్లిళ్ళకు కంచు కుండలాలి

నీరు గొల్లిళ్ళకు రావి కుండలాలి
యిలవేలి యట్టె యెల్ల గొల్లిళ్ళు
దాతనైనా సకల దూదిపట్టు గొల్లిళ్ళు
చిలకవన్నె గొల్లిళ్లు చిత్తరువు గొల్లిళ్లు
వ్రాసిన చిత్తారు వన్నెగొల్లిళ్ళు
నామగిరి గొల్లిళ్ళు నవనందుల గొల్లిళ్లు
తెలివైన రతచెల్లి తీగ గొల్లిళ్లు
తామర పూవన్నె దాతు గొల్లిళ్లు
పొలుపు మీరగ సూర్యపుటము
గొల్లిళ్లు
కొమరప్ప చందిర కావి గొల్లిళ్లు
సాయాలు కుదేరిన పక్షపట్టు గొల్లిళ్లు
ఆ గొల్లిళ్ల మీదను గరుడ
పడిగలును
కంఠీరవం పడిగ యును
హనుమంతుడు పడిగలును
ఆలవాటములు వివిధమున గొల్లిళ్ళు
బారులుగా వేయించెను భాను
కులజుండు
భూచక్రాల మండపము క్రింద
భూనాయకుండు
కొలువై కూర్చుండెను కులశేఖరుండు

సిద్ధిరాజును తోడి తెమ్మని కాటమరాజు కంపటీలను పంపుట

పెన్నలోకి తోడితేరోయి వక్క పరుగునపోయి
వెడలిరి కంపటీలు వేడుకతోను

కీడురాను ముట్ల మూమున్నేడు
యేకాల తిమ్మనీడు

పెదవెళ్ళి అమ్మినీడు కవుటావుల కమ్మిచెంచు
యిష్టమైన పదార్థము మీరుయెన్నుకో వలెను

అందలాలు యెక్కి వారు అందరు కదలిరి
యాభై యారు కనకరాసులును గరుడా స్తంభములు పోగాను

పల్లకీలు యెక్కి పరుగున కదలిరి
వరాహాలు అంభ్యముగ రాసులు

ఆవేళ సిద్ధిరాజు అన్నదమ్ములను యల్లగొడుగుల నీడల
పొంచి మాడలు యిచ్చి పొడుగున రత్నములు

యింజామరములు విసరంగ కాలితే నవరత్నములు కాంతులు మెరియంగ
యెంచి మీరు అయిదుగురు అన్న దమ్ములును

ఛత్ర చామరములు చేరిపట్టంగను చతురంగ బలములతోను సిద్ధిరాజు సారివెళ్ళినాడు
సహోదరులకు ప్రధానులకు యిచ్చి మీరు ఆడిగిన కవిళ్లో లెక్కలుగాన యాభై యారు దేశాలు గెలిచి తెచ్చిన వస్త్రములు నేటితో మహారాజు పాలుచేసినాడు

ఆవేళ గొల్లరాజు అదుగో వచ్చేనంటేను
ఆందులకు మహారాజు అతి వేడుకతోను

యెదురుగా సిద్ధిరాజ వేతించినవేళ
తడవు చేయక రావయ్య యే దినాన తప్పకుండగను

"మన్నించు సిద్ధిరాజ! మా మనవి వినుమ
గుడి దిరిగి పాటికి వీ రాసకాగ్యములు పాత్రాడముగ రావయ్య బాసలకు

చెప్పుడు మాటలు వింటే వో సిద్ధిరాజు మా చెతురు దెవసము డగ్గరకు వచ్చెను
నిలువ వలెను

మాశమగుమము తిరిగిపోవలెను పెన్నదేవునికి పెసాదానము పట్టుకొని
మడిగిపోయి మేము మామందలాకు

మాపిన్న పెద్దలు మీరు పెసాదానము పట్టుకొని యన్నార పుల్లరి ధనముమీరు యెన్నుకోవలెను
తరమునాటి పెద్దలు తమ్ములు నీవు వై నమై రావయ్య వో పల్లవాది సిద్ధిరాజ"

నిజములు దెలిపించి నిష్టలు చూపి

సిద్ధిరాజు గొల్లరాజును చూచుటకై బయలుదేర బోవుట

ఆ మాటకు సిద్ధిరాజు ఆనందమును పొందెను
పదివేల విధముల పార్థసము చేసి
"సూ స్తిరటయ్య చక్కని
తమ్ములార! గాంభీర్యులార!
దండినాయకులార!
ధర్మవ్రతులార!
క్షత్రియో త్తములార! సరినిగ్గులార!
నాదు రాజ్యంబు యిచ్చిననోయి
నా సహచరులార!
సర్వశాస్త్ర ప్రధానులార!
సరినిగ్గులార!
వినుత విక్రములార!
వింటిరా మీరు?
కడనుండి కడదాక గొల్లరాజుతో
పొందు కాదంటిరి మీరు
మనకన్నా సత్యము కలవాడు
గదరోయి అమరవల్లభుండు
పసుపుల మెప్పించిన మాత్రాన
తన ప్రాణమిచ్చెనన్న
యిక్కడ పసువులు వచ్చినంతలోన
అతనికి ప్రాణము
యవ్వాని యెచ్చుఅనినను అతనిని
జూదము యీ క్షణంబు నను"
పైనమై రమ్మని చాటించెరాజు

సర్వసేనలు తమ్ములు దాము చదురు
దిగున లేచిరి
ము స్తీదులై రి తాము
అంతఃపురంబులోను అరిగిరివారు
అంతలో కుందమాదేపులు తన
యిబునికి యెదురుగా వచ్చెను
పాదములు విచ్చి దిష్టితో నిచ్చాళి
తీసుక పోయెను
జలకమొవ్వగ నాది ధవళవస్త్రంబు
తిలకంబు కస్తూరి దిద్దిరి నొదట [43]
కడువేట్కతో నపుడు కమ్మని
రుచులు
అన్నము బోంచేసి అవనీశ్వరుండు
దివ్యగంధము పూసి దివ్యాంబురాలు
కట్టెను
దివ్యభూషణములు పెట్టి
దివ్యమాణిక్యములు
దివ్యకిరీటకములు దరియించిరి
రవి కంటములు నిండు
రత్నారములును [44]
పునర వినోదముగాను
కన్నుల సరిది
తెలివైన రావణము తత్వాలు పాకట్లు
బెట్టిరి

---

43. నుదుట 44. రత్నహారములును

గండ్రాపెండెములు కారవొప్పి రాయిచ్చిరి
కరముల దండ కడియములు మెరియంగను
నవరత్నగచితమైన వజ్రాల వుంగరాలు
శ్రీ గంగరాముగా సిద్ధిరాజు తగుట కబాయిలు
సిరులు వుప్పొంగ దొడిగి దగవగా మణి పసిడి
దగదగామణిపసిడి తగుటపము గాను
గుబగుబ మనగాను ముఖమున బుఖాయి పూసి
పదివేళ్లకూపది పసిడి వుంగరాలు
కదసె భావుల భుజకీర్తులు మెరియం గను

నవరత్నమైన బిరుదములు అన్నియు బెట్టి
తానమూర్తి గణమైన తనరద్రోహ మెరుగ
చిరమించి బంగారు చెరుగుల ఖాలి
కారములు లింగవార గట్టించె రాజు
అటువలె సిద్ధిరాజు అతివేట్క తోను
కాటమరాజు ముందుకు కదలి వచ్చేను
అడప మాదవుని బిలిచి రాజు అపుడిట్ల గనియె:
"రావోయి అడప మాదవన్న !
గొల్లరాజుకు మంకు గొబ్బున పోవలెను
కందువతో గొల్లరాజుకు కట్నాలు దేవోయి
మంచి సొమ్ములు గొంచు ముందరకు బోవలెను"

గొల్లరాజును చూడ బోవలదని కుందమాదేవి భర్తను వారించుట

అనిన కట్నాలు పట్టించుకొని కదలి పోవంగను
కుందమాక్క యెదురొమ్ము గొప్పు గుప్పు మనెను
తన మనసున కుందమాదేవి వూరు కున్నాది
అంతలోనే కుందమాదేవి అపుడిట్ల గనియె :

"పువ్వులు వేయించిన దానను నేను వేసినవారు బోయలు
యెట్లాగునైనాను గొల్లరాజుతో మాట వచ్చింది కాబోలు
అని కోటలు యెల్లకుండ రాజును మాట మరిపింతును
మాట మరిపించకుంటేను గొల్లరాజు మక్కటించ గలడు"

అరి విషముచేత కుందాన యిబునికి
అడమె త్తించెను
''గొల్లరాజు మందకుబోయిది మనకు
మార్గంబుగాదు
మండలాలు యేలేరాజులు వారి మంద
చూడరాదు
దొడ్డరాజులు మీరు వారి దొడ్డి
చూడరాదు
పసువులు కాసే గొల్లరాజులు
మీ పౌరుషము యెరుగరు
మోసము రానున్నది గొల్లముక్కు-
వారు
నుట మూ ర్తమున దనకు యెడబాసి
కడకుబోరాదు
బిడ్డలు లేనట్టి నేను గొడ్రాలునై తిని
కేదారి గౌరంబు నోము బట్టినాను
పంతమున గౌరమ్మ పలమి స్త
నన్నాది
యెల్లి నేడు తనను యెడబాసి కడకు
బోరాదు
కడువేడుకతో యీ ర్తి మనము
కలసివుండవలెను''
అని చెయ్యిబట్టి తియ్యబోయెను

''పట్టకే నను నీవు భావ్యంబు గాదు
చతురు భుజుండై న సొమ్ములు
సింగారించుకోని
పరవశితుడై చూడబోపుచున్నాను
వారి మందలో మందలు యెరుగ
మార్గంబు లెరుగ
వారి ధేనువలు దేవత కవులావులు
వారి పసువులే బ్రహ్మ రుద్రులౌను
వారి మందకు బోయివచ్చి నీ పూట
వినేను గాని''
అని చెయ్యి విడిపించుక అతి
శీఘ్రముగను
పైనమై కదలెను పల్లవ సిద్ధిరాజు
ఆ పైనము మాన్ప వలెనని
కుందమాదేవి కణ కణ అడిలె
అడిలి నప్పుడు రాజు అనుమాన
పడెను
''పడుచు బుద్ధివి గాంగ పలవ
రించెదవు
పోకుండ జేస్తి వే పొలతిరో నీవు
అష్టభోగములు గలిగి అలాగ
నేమిటికి?''

జననాథదేవి

తాను దుస్స్వప్నము కంటినని కుందమాదేవి భర్తతో చెప్పుట

ఆ మాట విని కుందమాదేవి ఆడె
నొకమాట
''కలగంటి ప్రాణేశ కలగంటి నయ్య
కల విని నామాట కాదనకయ్య

యీ కన్నకలలు పెద్దలకు జెప్పి
కాకున్న పనులై తె అక్కడకు కదలి
పోవయ్య
తిక్కనామంత్రి నిక్కడికి పిలి
పించరయ్య
ద్రోణు నరసింహ బట్లును తెప్పించ
రయ్య
అరతలు సోమయ్యకు మీరు
యెరిగించ రయ్య
బిక్క తిమ్మబట్లును యిక్కడికి
పిలిపించరయ్య
గూని తిమ్మబట్లును గొబ్బున
పిలువుడి''

పిలిచిరి పెద్దలను ప్రేమతోడుతను
వచ్చిరి పెద్దలు వవ్వరి చొచ్చిరి
కూర్చుండ బెట్టిరి కూరిమితోను
కుందమాదేవిని చూచి కూర్మితో
బలికిరి
''వో కుందమాదేవులూ! నీవు
కలగన్న విధమెల్ల
కలగన్న విధమెల్ల గ్రక్కున
జెప్పవమ్మ
పయనమై వున్నాడు రాజు పంప
వలెను మనము
నీవు కలగన్న విధమెల్ల గ్రక్కున
జెప్పమమ్మ
శివశాస్త్ర పురాణములు మేము చెప్ప
గలము

వేదశాస్త్ర పురాణములు మేము
చెప్పంగగలము
మనోజ్ఞానపు కలలు మేము మరి
చెప్పంగగలము''
తత్తరపడకుండ తబ్బిబ్బులాడక
మాయదారి కలలు కుందమరి చెప్ప
సాగెను
''యాభై యారుదేశాల రాజుల వార్తలు
తనకు
యెరుక లేదాయెను యెక్కడ
రాజులు
యెక్కడకు బోయిరేమి తనకు
యేమిటి కార్యము?
బరిణలో ఆమరిన అభరణములు అన్నీ
మందసమున ఆమిరిన వర్తంబు
భూషణములు వలెను
మరుగున ననెను ''వకరి మాటలు
తనకేలనయ్యా?
యేసీమ గొల్లరాజు మన సీమకొచ్చె
దర్మకవుళ్ళకానిచ్చె మనరాజు భూమి
అరవకట్టు రాజ్యాన వారి ఆవులు
మేపుకోంగాను
అరవ కోయబోయలు వారికి
తక్షణాదం బిట్టి
తక్షణాదంబట్టి గొల్లరాజును చంప
దలచి నారట
వారి రాజ్యములో గొల్లరాజును
చంపుదామని

చంపుదామని వారు చెవులాడక పోయిరట
అర్వభూపతి విని ఆగ్రుడై వణికె
వారిని జంపరాదు మన రాజ్యములోన
మారురాజ్యము పోయి మరచి వుండైన గాక
అరవ చిక్కకోయి కోయిబోయాలు పగ
అది యెందుకు పోరాదు గనక
కడకు బోయినాక వారి కవులావులు
మనసీమ జాడ రాకుండ జంపి జరుగుదామని గాని
యిప్పుడు కాదనక నా మాట వినక వుండరయ్య
మరి వెనుక గొల్లరాజు మన సీమకొచ్చి
జన్నెవాడ గుంటిమీద సద్రాంగ మాడంగను
వారి అరివాణ బోయాలు ఆకుడజాలు వచ్చి
ఆ గొల్లరాజు ఆదమరచి వుండగాను
యడ్లను బడవేసి యాగరణము చేసి
వారి పసువుల బాణాలువేసి ప్రాణాలుగూల్చి
మనసివాజడ వేసి మన సీమకూను
జాడలు లేకుండగాను జరుగ కలగంటి నయ్య
సోబనముందు తాను యెడ్లను వేసి గొల్లరాజు
యెడ్లసు వేసి గొల్లరాజు యెత కుడువని కలగంటినయ్య
కలవరపడి గొల్లరాజు యవరిని కానంగ లేక
నిన్ను అడగాలని కలగంటి నయ్య వో సిద్ధిరాజ!
నిజముగ తాను మిమ్ములను అడగాలని కలగంటినయ్య వో మదన వల్లభుడ!
అడిగిన గొల్లరాజుకు నీవు అడ్డము చెప్పి వెరపించవయ్య నివ్వాడ కల గంటినయ్య!
కాలముకు కీడు యెట్లు రానున్నదో వచ్చువారికి''
అప్పుడు విప్రులు ఆ రాజుతో అనతిచ్చిరి;
''విను సిద్ధిరాజ! కుందమా దేవులు చెప్పిన మాటలు
యియన్నీ నిజమే నీవు సత్యము పయిగా నున్నావు
గొల్లరాజుకు కైనికి పెనుగులాడు చున్నావు
యిక్కడ మీవారు అవుట యెరుగము గాని
వారుపశువుల బాణాలువేసి ప్రాణాలు గూల్చి
గోవులను వేసి తిరు గొడువ లేకుండ
వారి పాడియావులు వేసి పారిపోతా నిజము

నీమీద దయగలిగి యిందీవరాక్షి
కుంద కలగా మంటే ప్రాణము కద
ముట్టెగాక
వాడి బంపిన మాటలకు మెరుపునమై
పోతే
యెంత కామేమున యేకారణము
జంపుమురు
యాదవ నలుగు యీనైన గొల్ల
రాజును
గుణము తెలియకగాని మీరు పోరాదు

పెద్దలన్న దమ్ముల పంపవలె నని
కట్నాలు పెట్టి మీకు యిష్టమైనట్లు"
ఆ మాటకు సిద్ధిరాజు ఆనందమును
బొందెను;
కుందమను మన్నించి తొడలపై
కూర్చుండ బెట్టుకొని
కడలేని వేడ్కతో కొంత నిట్టనెసు.
"నీవంటి సత్యభామ అష్ట దిగ్గాల
గలదా?"

సిద్ధిరాజు తనకు మారుగా పరివారమును పంపుట

పట్నము సాటించెను ప్రజలు వినగాను
వారి పశువుల మందకు బోను
పెద్దలను పిలిపించెను.
కోమట్లు బలిజీలు గొబ్బున
పొమ్మనెను
బలిజీలు దెసయ బంపె నందరిని
వారితో తిక్కన్న మంత్రి గ్రక్కున
కదిలె
వారితో నెల్లూరి ప్రజలందరు కదలిరి
పెన్న లోపలికి బలిమిడి పిన్న
పెద్దలును
ప్రియము తోడుతను పెన్నలోనికి
వచ్చిరి
సత్యము పలికించి వస్తిమని
పనివారిని పంపిరి
గొల్లరాజు కడకు ఆంసిన పెద్దలును

పంపిన పనివారు వొక్క పరుగున
పోయి
"వోయి యాదవ గాంభీర్య! యద
వంశ తిలక!
మా నెల్లూరి పిన్న పెద్దలు అన్న
దమ్ములును
పంపితే వస్తిమయ్య వో పశుపతి
రాజ!"
అనిన కాటమరాజు ఆవార్తలు విని
ప్రభగల వేట్కతోను పద్మరాఘవుని
బిలిచి
"ఆడగవయ్య రాఘవ ఆవార్త పని
వారిని"
అఖిల రాఘవుండు అపుడిట్లగనియె
పట్నము వారితోను ఆ పద్మ
రాఘవుండు:

వారి పిన్న పెద్దలు విద్వాంసులు
వచ్చి నారయ్య
యినకులాధీశ్వరా! యినవయ్య
మనవి"
ఆ మాటకు కాటమరాజు అంపె
కంపటీలను
పంపెను రాజుకడకు పరగ వేడుకను
పంపిన కంపటీలు వక్క పరుగున
బోయి
పెన్నలో నిలచిరి పిన్న పెద్దలముందు

"అయిదుగురు సిద్ధిరాజులు ఆన్న
దమ్ములు
వొక్క పరుగున వస్తిను మాపట్టపు
రాజు కడిలి వచ్చెను
రాకుంటే మా కంపటీలు అక్కడికి
కదిలి వచ్చేరు
మీరు యవరు వచ్చినారో యెరిగించ"
మనిన
అమాటకు పనివారు అపుడిట్ల గనిరి:
"పల్లవాది రాజులు రాలేదు వోపద్మ
రాఘవుండ!

సత్యమును పలికించుడని యాదవులు సిద్ధిరాజు పరివారమును సవాలుచేయుట

మీరు సత్యము దప్పినను మేము
సత్యము దప్పినాను
పారేటి పెన్న పడమటికి
కైదట్టవలెను
తూర్పు ముఖముండు దేముడు
పడమటికి వుండవలెను
గుడిమీద నందులు గుబ్బటిలవలెను
రాతినందులు యిపుడు రంకె
వేయవలెను
యంపలూరి కాలభైరవుడు
యేక బొబ్బపెట్టవలెను

యడ్లను వేసినావి యేడుపెట్లు[45] బాణాలు
ఆవులు వేసినావి ఆరుపెట్లు బాణాలు
ధనము పెట్టిలనే దేవళ్ళ సన్నిధిని
నిలిపిరి
"మీ సత్యము పలికించి ధనము సారి
పుచ్చుకొనమనిరి
వరహాలు వకరాశి వంచివ్వగ మీరు
మాడలు వకరాశి మంచివ్వగాను
యెడగళ్లు చేతను యెన్నించుకోమనిరి
మీరు మేమును దేవళ్ళకేమొ
పరదక్షిణము తిరిగి

45. ఏడుపెట్లులు

మేము యవరము గొల్లరాజులకు
శత్యము దప్పినాము గాషని
పెట్టెలో బాణాలు కట్లు విడిపించి
కట్టుకోమనిరి''

యిరుగులు పోలేరమ్మ 'యెరుగుదు
యెరుగుదు' అనవలెను
నీలకంతదేవుడు నిజము నిజమని
పలకవలెను
అన్ని దేవస్థలాలు 'ఆవును అవు'నని
పలకవలెను

కుందమాదేవి పెంపుడు కొడుకు పిన్నయ్య సత్య ప్రమాణము చేసి చచ్చుట

ఆ మాటకు పిన్నయ్య అపుడిట్లు
గనియె
సిద్ధిరాజులవారి వంశము సత్యము
దప్పినాముగామని
కుందమక్క పెంచుకున్న
పెంపుడుకొడుకు
పిన్నగారి పిన్నయ్య పెన్నలో
మునిగి
దోసిడు వుదకాలు దోసిట
పుచ్చుకొని
యేడు మంటపములు యెడలి
తిరిగి వచ్చెను
మేము గొల్లరాజులమీద సత్యము
దప్పినాముగామని
పలికెను పిన్నయ్య పతి సాక్షిగాను
పలికినప్పుడే పిన్నయ్యకు ప్రాణాలు
బోయెను
ముక్కనోట పిన్నయ్య రక్తంబు
గ్రక్కెను

గిరిగిరా దిరిగిపడి మూర్ఛబోయెను
పిన్నగారి పిన్నయ్య పడ్డప్పుడే
వోడితిమి అనుకొనిరి
పల్లెకొండ దేముడు పదమట మొక
మాయెను
గుడిమీద నందులు గుబ్బటీలసాగె
రాతినందులన్ని రంకెలువేసె
యిరుగులు పోలేరమ్మ యెరుగుదు
యెరుగుదును అనెను
యంపలూరి కాలభైరవుడు యేక
బొబ్బ పెట్టెను
నీలకంత దేవుడు నిజము నిజమని
పలికెను
అన్ని దేవస్థలాలు అవును అవునని
పలికెను
అంతట గొల్లరాజులు గెలిచితిమి
అనుకొనిరి
క్రొవ్వి క్రొవ్వాన ఆర్చిరి కోపంబు
తోను

తిక్కన మంత్రి పిన్నయ్యను తిరిగి బ్రతికించుట

అందుకు తిక్కనా మంత్రి ఆగ్రుడై మండెను
"వోరి గొల్లరాజులార! మీకు వైరంబుయేల?
యెటువలె గెలచితిరి? మీకు యెలిమిగ వచ్చెను?
యీ దేవళ్ళకు యెక్కడ సత్యము? మీకు యెక్కడ సత్యంబు"?
పెన్నలో వుదకంబు దోసెడు దెచ్చి
పిన్నగారి పిన్నయ్యమీద ప్రీతితోజల్లి
"యీ పెన్నదేముడా! యితడు సీ పేరిటవాడు
యితడు మా కుంద పెంచుకున్న పెంపుడు కొడుకు
యితనికి పడిపోను యేమి కారణము లేదు
ప్రసాదము సాలిల్లెకు మూర్ఛలు దెలిసి పిన్నగారి పిన్నయ్య
దిగ్గున లేచెను అంతట తిక్కనమంత్రి యాదవులజూచి మంత్రి యే మను చున్నాడు?
"వలపక్ష దేవుళ్ళ పోకిళ్లు యెరుగుదుము మేము
యీ దేవుళ్ళ సాక్షులు మాకు నిజము గా"దనెను

ఆవులను వేసిన బాణములను యాదవులు తిక్కన మంత్రికి చూపుట

అందుకు కంపటీలు ఆగ్రులై కణిగిరి
దేవతలు సాక్షులు గాకుంటే ధనము కట్టు కోమనిరి
అందుకు పిన్న పెద్దలూను అందరు లెగిచి
పెట్టెలో బాణాలు కట్టుగావిడచి
గ్రక్కున జూసిరి పశువుల వేసిన బాణాలు
వారి పిన్న పెద్దలుజూసి పడిమూర్ఛ పోయిరి
పడి మూర్ఛపోయిరి బల్లిటల్లులోను గ్రక్కున జూసిరి గోరబాణాలు
యేమనిరపుడు?
పింజలవంటి రక్తంబు పిక్కటిల్ల గాను
అంప కోలలవెంట రక్తంబు జడజడా కురియంగ

నెత్తురు యేరులై నెరిబారంగను
దబ్బరికండ్ల రక్తంబు దప్పెను
యెక్కడి బాణాలు యివి మాకు
యేమి కారణము?
ఆ మాటకు యాదవులు అనుచు
వచ్చిరి
'యివి మీరు వశువులను వేసిన బాణాలు'
ఆనిరి

'యివి పడవీటి భావరాజు పండియేట్లు'
అనిరి
'యివి మీ బొగ్గుమల బోయాలు
వుక్కుటల్లులు' అనిరి
'యివి మీ కనిగిరి బోయాల
గొరకలు అంబులు' అనిరి

దేవతలు యాదవుల యెడ పక్షపాతులైయున్నారని తిక్కనమంత్రి నిందించుట

ఆ మాటకు తిక్కన మంత్రి
అప్పుడిట్లగనియె
ఆ సిద్ధయ్య బీమనేడు శీఘ్రంబె బలికె
పల్కుచేవాసిగల ప్రధాని
పలెక్కనావేళ
'యీ బాణాలు మావంటేను
భయంబుగాదు గాని
అప్పుడు దొంగలు అవునానబడును
యీ దేవళ్ళకి యేమి సత్యంబు?
మీకేమి సత్యము?
చెలగి నెల్లూరి సీమను
భయంబుగాదు గాని
మీరు కవులు బుచ్చుకొని
మీకవులావులు మేపిననాటి నుండి
మాకు దేవస్థలాలమీద పరామరిక
లేదాయెను
తంతీలు చేసెడి శావలు దప్పెను

వోయి భోగము చేసేటి వరసలు
దప్పెను
నీరున బుట్టిన పూరికి మీరు తిరణము
గట్టుకొని
ముట్టడివేసినట్టే వుండంగాను
దేవస్థలాలమీద ముస్తీదు దప్పినను
ముక్కబియ్యమైనను మూడు
జాములకు లేదాయెను
మీ పశువులు మంద వుండంగాను
తమ పర్యారము రావెరుతురు
తింతలుగ వస్తేను దేశాల ప్రజలు
గుపితెను
మీకు కూడా నీ వన్నముగనుక
మేము దేవళ్ళకు తిగబుట్టు
అయినాము
అవరగ మీ అవుపాలు పొయ్యంగాను

యవరు గంగనేమని మేము యెగ్గు చాయమైతిమి
యాభైయూరు దేశాల దేవళ్ళ పేరులు బెట్టుకొని
ఆవులు పితికి యెల్లగాల పీనుగులు పిలువంగను
పాలుతాగుతా దేవళ్లు మామీద పక్ష మాడినావి
పర్వాతాల మల్లప్ప మీ యింట భక్తిరన్నై పుట్టినాడు గనుక
యీ పెన్న పల్లికొండ పెరుమాళ్లు మీయింటను
అరిగురువై జన్మించినాడు గనుక
కడమ దేవళ్ళు కవులావులై పుట్టినారు గనుక

అట గనుక దేవళ్ళకు యేమి సత్యంబు? మీకేమి సత్యము?
ఆ మాటవిని గొల్లరాజు కంపటీలు గొదకొని వచ్చిరి
"వోయీ తిక్కన మంత్రి! నీవు యదుశాస్త్రము గనుక
ఘనుడవని తమరిని యెగ్గు చాయరాకు యే దైవము తొల్లిటి దేవతలు యవరికైనాను
పాపము చేసినవారికి భక్తినై నా వుండును
కల్లచేసిన వారికి కనినై న వుండును
తప్పకుండా చెప్పకుంటివై న మీ తావులు జేర్చ" మనిరి

శివభక్తుల శాస్త్రములు చెప్పి తిక్కనమంత్రి యాదవులను నిరుత్తరులను చేయుట

ఆ మాటలకు తిక్కనమంత్రి అక్కున నవ్వె
చెలగి తొల్లిటి శాస్త్రము చెప్ప దొడంగెను
"పరమేశ్వరుండౌట యరగక పాండువారి అర్జునుండు
వెనువెంటనే తగిలి ముందిల్లు చొచ్చుకొని
పడవేసి మీద పరగ వొండుగా

బ్రతిమాలెను పరగ విడిచి పెట్టెను
అటువంటి అర్జునుడు అప్పుడిట్లగను మెచ్చి
పంచపాదములిచ్చె పరమేశ్వరుండు
కాళశ్రీ వీశ్వరుణ్ణి వో కష్ట బోయివాడు
చెప్పుకాల నాట పూని తప్పున దన్నె
పుక్కిటా వుదకంబు పైనింద వూసి
కరకుట్లు దినిపించి కల్లు దాగించె

దొక్కి

అటువంటి బోయవానిని అప్పుడే మెచ్చి
ప్రమథుడిగా జేసె భక్తితోడుతను
అందకా బోనెలయి పొదిలోపలాను
నిమ్మపు భక్తురాల రోసేలంబిచ్చు
రేవులు వాగులు నెత్తిని మొత్తెను
కొట్టినా నిమ్మపుభక్తి గొబ్బునా
పొదిలెడు వరాలుకై సంతోషమిచ్చె
యీ దేవళ్ళకు యక్కడ సత్యము
తొల్లి ఆ కాట కోటేశ్వరుండూను
వనక దిస్తిరమునాను మేక పెంటిక
కొడుకు యక్కంటియ్య అనువాడు
సవిడేడు మందల పాలుదెచ్చి
యిన్నిపాలు యింటికి పోయ నియ్యక
తాగుమని పొయ్యంగను
యిసిక లోపలికి పోంగాను యక్కడి
ఆకలి గొన్నవాడని పోయుండగాను
అంతట వింటికాడనుండి కంటి
వెలుపలి కోపమున పెడకాల
ఆమేక పెంటి నయ్యపుడు తన్నిన

తమ తండ్రి తలనరికి ధరణిపై వైచెను
అంతట మేకపెంటికలోను మెరసెను దేముడు
తన్నుదు ననివాడు తనకేల అనక
తండ్రి ప్రాణము లిస్తాను కొడుకును
దగ్గిరికి రావోడును
అంతట దవ్వనేమిటి అయ్యా! మీ అయితమరాజు
వోరుగంటికి పోయి నీలకంఠుని జూచి
నిజభక్తి పేరిట ప్రతాపరుద్రుడై పుట్టెను
అటువంటి ప్రతాపుని అప్పుడే వోడించి
మిమ్మును గెలపించాడు
పాపపు శంభులింగము కని పుట్టి నావట
యడచేసి యిటువంటి దేవుళ్లు మిమ్ముల కలసిరి
నాడు నరసాళులు కూడదని మీరు
దేవుళ్ల గుణములు యెరిగి దేవ సాళులు కోరినారు
అ దేవుళ్లు మిమ్ము ఆని కాలిచ్చినను
వారు సత్యము దప్పిన వారు కారు
ఆ దేవళ్లు మిమ్మునే కూడిని మీరేమి కారణము

మీరేమి కారణము మేమడిగి
పోదాము"
ఆ మాటవిని కంపటీలు అనుమానం
పడిరి
మారుమాటాడక మళ్ళి చూచు చూను
జాడ బోయిన వారు చంది వెరుక
లేక

పెదిమలు దడుపుచు పెంపిళ్ల
మొవ్వుచూను
కడు చిన్న బోయి భీతిల్లి నానా
దిక్కులు చూచుచుండిరి
తిక్కనమంత్రి శాస్త్రమూన చిక్కు
బరిద్దరూను
యేమాట తెలియమున యనమక
వుండిరి

గోసంగి వీరులు బోయల తలలు నరికితెచ్చి సత్యము పలికించుట

అంతట దొంగల జాడాలు బోయిన
చొప్పల్లు వొచ్చిరి
చొప్పల్లు వొచ్చిరి చూపులు వారు
చెప్పిరి అవేళ
పది యెనిమిది దినము లాయెను
చూపుల జాడాలు బోయిన వారు
యడ్లను జాడ బోయాలు యడబాసి
రాంగాను
జాడ బట్టుకొని పోంగాను కొండ చెల
లున్నారు
అని పశువుల వేసిన బోయాల జాడ
కాళ్లు జూసి
జాడకాళ్ళు జూసి యేలపదాలు బాడు
చున్నారు;

జన్నెవాడి యెడ్లనేసిరి- వో
నాయుడన్న!
మేము కండ్ల గానకుండ బోయిరి
వొల్లేర్పగాను వారు
అవులు యెడ్లుకు గొరకలు వేసిరి-
వో నలనన్న
ఆవులు యెడ్లుకు గొరకలు వేసిరి
మళ్లి మళ్లీ సూసుకుంటాను- వో
నాయుడన్న
కల్లరపూడి చెరువు దాటిరి
నల్లా నల్లని వాళ్లు
ఎర్రా యెర్రని వాళ్ళు
జాలి విళ్ల చక్కనివాళ్లు
కొల్లలుగా వారి ఆవులు యెడ్లను

ఏలపదము:-

"నిన్నో మొన్నో యెరుగ జూసి

వేసిరి- వో నాయుడన్న
పల్లమే పల్లమే పోయిరి

గొల్ల రాజుల ఆవుల యెడ్ల
చాల మేపిరి బోయాలెల్లను
మగిడి కొండా చెరువు దాటిరి-
వో నాయుడన్న
గొప్పయెడ్లా భూమిగూలేరు- వో
నాయుడన్న
విండ్లవచ్చి గుండ్లు వెక్కిరించిరి॥"
అని పసువులు వేసిన బోయాల
జూసి
యాల పాటలు పాడంగాను
నంజుళ్ళు కరకుట్లు నల్లని కాళ్లు
మది దప్పి సుందరాంగి మత్తీబట్టి
వొకరి కాళ్ళు వకరు వొనర బెట్టుకొని
నిళ్ల[46]పొదరిళ్ళలో నిద్రబోవంగాను
అదిరిపాటుగ దొంగలను ఆగుబ్బుగా
బొడిసిరి
బీరన్నతమ్ములు బిరుదైన మగలు
చెన్నయ్య తమ్ములు చిత్రమన్నీలు
సూరి కటార్లు బుచ్చుకొని చెండు
బొందుగా బొడిచిరి
చికాకుగా నరకిరి చెక్కళ్ళు
ముక్కలు
చెక్కళ్లు ముక్కలు చెవులు
బావులును[47]
పిక్కలు పిసుదులు యేళ్ళును
కరములు
కాళ్ళును పాదములు నరములు
శిరములు

నరములు శిరములు నలినలి నరికిరి
యిచ్చగా బొడిచిరి యిలమీద
గూల్చిరి
చీకాకుగా బొడిచిరి చిందు బెందుగాను
సక్కసక్కగా నరికిరి సంహారంబు
గాను
దొంగలు బ్రతిమాలంగాను కొందరు
పారిపోవంగాను
తమకములు దప్పి తగిలి దొంగలను
ఘాతుకులు పొయ్యాక కనిగించిరి
స్తరువులలోను గొందులలో దాగిన
కొందరిని గూల్చిరి
కల్లుగాను గాడించిన యట్లు కల్లుగా
జంపిరి
డాసేటి రిపులను యెన్నుదగిలి
నరికిరి
కుంభిని పైబడ గూల్చిరి కొందరిని
పొడిచిరి కొంద చాల్పుల బాటను
కొందరిని
కొందరిని పొడిచిరి కొందరిని
దూషించిరి
పొలియక దొంగల బొడ్డులు కోసిరి
అయిదుగురి పెద్దదొంగల విరిచి
కట్టుకొని
అయిదు పచ్చితలకాయలు నరకుకొని
వక్కపరుగున వచ్చిరి పెన్నలోపలికి
వొచ్చిరి పగటింతగాను పెద్దమాట
రంతులు

---

46. నీడలు 47. బాహువులును

పెడబొబ్బల పిల్లల పెద్ద రంతులకు
సిద్దిరాజు వారిమూక పొగడంగను
పచ్చి తలకాయలు అటువచ్చి
పలుకమని పిలచిరి
దేవతల సత్యాన రాతినందులు
ఖణేలున రంకెలు వేసినాను
చచ్చిన శిరసులు ధరణిపై వేసి
రంతటను
ఆవలించే శిరసులు 'అవుదువు
అవుదువు' అనెను
ప్రాణములతోడి అయిదుగురు
దొంగలు బ్రతిమి లాడంగ

అప్పుడు తిక్కనమంత్రి చేతికి
అడుగమని చెప్పిరి
అడిగిన చెప్పిరి ఆ దొంగవారు
"అన్నంబుపెట్టి ఆ పాపకర్ములాలు
అవులు వేయ్యమంటిను మేము
అచ్చ[48]గట్టు కొన్నాము
యేడు వారాల సొమ్ములిచ్చి యెడ్లను
వెయ్య మంటిను
మేము యేసితిమయ్య యిక యేమన్న
చెయ్యండి"

సిద్ధిరాజు బలములు పారిపోవుట

అందుకు తిక్కన మంత్రి అటు
విన్నబోయె
ఆ మాటలువిని సిద్ధిరాజుల బలము
వెరచి పారిపోయిరి
ఆ మందివారు తమకు ఆపద వచ్చెనని
వురికిరి వక కొందరు
కొందరు గొల్లరాజు గెలిచె నన్నప్పుడే
తమురుకొని కోట నున్నారు
అందలాలు పడదుమికి సందొలగు
వారు
పల్లకీలు దిగ వురికి పారిపోయేవారు
తిక్కన మంత్రి పట్టుబడెను తమకు
దిక్కులేదాయెను

'సిద్ధమాయలరుచి చిక్కసోమయ్య
బలమంతు చెన్నుండు పట్టుబడెనయ్య
యెట్లు వస్తిమయ్య యీ చెడుగా నక'
అని పారిపోవంగాను అభయస్త
మిచ్చేరు
యాదవులు అందరిని మన్నించి
అభయస్త మిచ్చేరు
నమ్మించి మరల రమ్మని
'పారిపోగరోయి
పర్యాములార! పారిపోగరోయి
భయమేల మీకు బట్టు బ్రాహ్మణుండు
ఆర్తి ఆడబిడ్డ యజబులు మారు

---

48. హత్య

ఒక్కసాము గనక' అని అబయస్త మిచ్చినను
గొల్లరాజుల వారికి చేయెత్తి మ్రొక్కిరి

ఆ మాటవిని సిద్ధిరాజుల వారి ప్రతాని ప్రజలు మగిడి వచ్చిరి
ఆనంద మందిరి గొల్లరాజులు

చెల్లెలి మాటలువిని భావరాజు గోహత్య చేయించెనని ప్రజలు సిద్ధిరాజుతో చెప్పుట

గొల్లలు గెలి స్థిరని గొబ్బున మెచ్చిరి సిద్ధిరాజు వోడెనని సిగ్రంబె బల్కిరి
కలతేలు దాస్త్రులు గొబ్బున దీవించిరి పెన్నలో స్నానంబులు సల్పిరి
అప్పించుకోని గొల్లరాజులు గెలిచినారని గొబ్బున బోయి
పోయి సిద్ధిరాజుల గూడి పొగులుచు చెప్పిరి
అమ్మా అక్కా అని ప్రజలు అసురుసురు మనిరి
''వో సిద్ధిరాజ! మీ కుందమాదేవులు యెంతపని చేసెనయ్యా!
పాపంబు దలచి గోహత్య వడిగట్టు కొనెను

పడవీటి బోయాలచేత వారి పశువులు వేయించినాది
పశువులు వేయించంగాను మన బాసలు తప్పె
గొల్లరాజుకు పగాయె మనము
చెల్లెలు మాటవిని బావరాజు చెడుబుద్ధి తలచె
వారి పశువులు వెయ్యంగాను మన ప్రాణాలు దప్పెను
నేరములు వచ్చెను మన నెలవులు దప్పెను
అపకీర్తి వచ్చెను ఆవుల వెయ్యంగను
అల్లకల్లోల మాయెను నెల్లూరు ఆగుబ్బుగా జేసెను''

సిద్ధిరాజు భావరాజును బోయలను బంధించుట

ఆ మాటవిని సిద్ధిరాజు ఆగ్రుడై మండెను
ఆ మాటవిని కొమార సిద్ధిరాజు ఆగ్రుడై కణిగె

పడవీటి మీదబడి బాపరాజు నపుడు
పట్టి తెప్పించి బందిగాను [49]
వేయించెను
పడవీటి పట్నాన వుండే బోయాలను
దెప్పించి
బోయాలను దెప్పించి కోటలో
వేయించెను
గొల్లరాజుకు తరతరములు
యెరుగుదునని సారె సారెకు
యెడతాకి చిక్కల్ల
భీమనేడు గాదియంత వట్టి చేసిన
వాడు
భీమనేడు చెయ్యంగ మన భూములు
పోయెను
లక్ష వరహాలు వారిచేత లంచమందు
కోని
పలుమారు ఆ పాతకి తమ భూములు
బయలు చేయించెను
మందలోకి వారి మన మాటలు
జాబులు అంపుచున్నాడు

కచ్చు గుడపదట్టి వారిలోని పోయి
కలికున్నాడు
కొట్ట బీమనెన్ని [50] కోటలో వెయ్యి
మనిరి
పట్టి బలిమిని పదిలము చెయ్యిమనిరి
గూడెమంచె బోయాల వలసలు దీసి
మన కోటలోకి రమ్మనిరి చాటించెను
రాజు
యేలిన పల్లెలు పేటలు విడిచి
కోటలోకి రమ్మనిరి గజబుమీలు
విడిపించి
నెల్లూరి కాపరపు పట్నాలు విడిచి
బల్మిగుదములు పదిలము చేయించెను
తుర్యముగా పదిలమని చెప్పె
తనర పదికోట్లు బటులతోను
వుత్తర గోప్రము యొక్క
వుర్వీశ్వరుండు
గగనమున ఆటుదాయ తమ్ములూను
సిద్ధిరాజు తలపోత చేసెను-

నెల్లూరును ముట్టడింతుమని గొల్లరాజులు సిద్ధిరాజుకు జాబులంపుట

అంతట గొల్లరాజుల జాబులు అప్పుడె
వచ్చెను:
'అంతట లెక్కలు సాధించుకోని
అవ్వాని మన్నీలు
యెద్దుకు యెడిసికోని ఆవులు అరసి
కోని
మూడునెల్ల పద్దెనిమిది దినముల
నాటికి ముట్టడి వెయ్యకపోము'

---

49. బందిఖానా 50. భీమనేనిని

అని జాబులు తెచ్చి గుమ్మముకాడ తమ్ములు దశవాయులు దండి నాయ
చెలికందించి పోయిరి కులతోను
అవి సందించుకోని సిద్ధిరాజు విషరాములు చేసి

యాదవుల శక్తిని తలచుకొని సిద్ధిరాజు భయపడుట

గొల్లరాజుకు పుల్లరి కొదవగ చేసిన తన చేతను చిక్కడు
యిస్తిమి గొల్లరాజు
యిచ్చిన గొల్లరాజు యిరువులు చక్కని అచ్యుతమరాజు యితనికి
చేసికొనెను తమ్ముడు గలడు
నీరున పుట్టిన పూరెల్ల యిస్తేను యేరు వారమునాను కొండలు
నిలపంగను ఆడదాని మాటలువిని యేలిన రాజు
బావరాజు అంతనె పలికి అపకీర్తి తమ వోరుగంటి పటాప పుత్రుని [52]
దెచ్చెను వోడించినాడు
యింత కర్మము వచ్చెను దినమందు గనుడు కాలాకోటి విషము
యెరుగమైతిమి అమృతము ఆరగించినాడు
మునుపు ఆడిగినంత ధనము యిచ్చే అతని అంత సినగబాబులు వారి
మంచేను పద్మనాయుడుకు సోరుకు పోరాదు
ఆశపాతమున మోసము వచ్చేది యరచిన పనిగా వేగిరంబు
ముందెరుగ [illegible]ని చేయరాదు
యేడాదిలోనె వారి పాని [51] పుల్లరి గొనమందేను గోపాల్కులు
యాడేరెనని యెంటిమి కొలదిగాదు
అడిగితిమైన దేవతలు సాక్షులు మూర్ఖాన గలయ వా యర్మలార
పలికినారు మనమాట నిలిపికొనగ వారమైతిమైన
మనకు తెగువ చేయరాదు కోటలు పల్లెలు కొల్లలాడ వలెను
కాలి వెలుసిచ్చిన వెనుక తిరిగి జన్నెవాడ దాక వారి దొడ్లను
కయ్యానికి పోరాదు చెల్లినందులకు

---

51. కాలు ('పాణి' కన్నడము) 52. ప్రతాపరుద్రుని.

సరిపోను మన నెల్లూరి బైట
పనిచారకులు కొందరు చిందు
బిందు గావలెను
మరియు దేవతలు మెప్పించి వారు
మగది పోయిన వెనుక
మనము పుల్లది యివ్వమనిన
మార్కొని పోంగాను
బలములతో కూడి వారు తరిమి
లాడంగాను
బజ్జిజ్జు చేసి ఆ పశుపతి రాజు
అడుగంగ పుల్లరి యియ్యకుంటేను
సెలవిస్తు మరి యెనుక
సంహరింతురు గాని
అమితతో వుండరోయి నా
తమ్ముల్లార మీరు
మందబోయాలు అంటేను మనకేమి
భయము
మన సత్యము కొరకే మాట
నిలుపవలెను
బాణ పరాక్రమశాలి వారి
పుత్తమరాజు
యెంత మచ్చేడు గనుడు
పాండవ భీమునియంత బలిమి
కలవాడు
చట్టవారి యధ్రయ్య
హరి బీరినాయుండు చాలు బింకంబు
లణచ

హరి బొల్లావు చాలు పొంకంబు
లొనర్చ
వారి యెడ్లే చాలు యెన్నిగల
పొడువగను
గుర్రాలు పొడువ వారి గోసంగులు
చాలుదురు
కోటానుకోట్లను చంపను వారి
గోసంగులు చాలుదురు
కాలిదళముల పొడువను వారి
కంపటీలు చాలుదురు
కోట పోట్లాట కొదువగాకుండ
నామాట నిలుపగలిగితిరైన నా
యన్నలార
నా మనవి వినరోయి నా
తమ్ములార
యెట్లైన జన్నెవాడ కాడను వారి
యెడ్లు చెల్లినందులకు
గట్టిగా నెల్లూరి మీదను ముట్టడి
వెయ్యకపోరు
నెల్లూరి విరియేల[53] నేల గతము
చెయ్యకపోరు
పోరినకారితి గోపాలకులు
పోనీయరాదు
నామాట వినరోయి నా తమ్ములార
అటు కోటలు వెళ్ళకవుండుడా
యేమాట వినక

---

[53] ఇరుమేల

కోటబోయిగాని, కొమ్మలోయిగాని
నామాట లేకను కోటలు వెళ్ళకుండిరీ
మీరు''
అనుచు తమ్ములకు రాజు మనవిగ
జెప్పేను
కొలువు యీడు గొలిపి గొబ్బునా
లెగచి

పనివారిని బిలచి పలికెను రాజు
గొల్లరాజు ఆవుల మీదను
గోపాల్కుల మీదను
అంపకోలలు వేసి అని సేస్తిరైన
అడ్డముగ నరికింతునని సాటించెను
రాజు

మేడయెక్కి చుండగా సిద్ధిరాజుకు గోహత్య గోరు చుట్టుకొనుట

గముల్లు వేయించి కదిలె మేడలకు
అడప మాధవుండు దాను మేడ
లెక్కితాను
అడప మాధవుని బిలిచి రాజు
అపుడిట్ల గనియె
'తనసాటి రాజులలోను తలవంపు
జేసెను
దాని సూరకత్తుల మహా విషము బట్టి
కండ్రలు చేసి నోటికి అందింతు'నని
గిటగిటా పండ్లు గీటుచు రాజు
అని విచారము చేసి ఆ రాజు
అపుడు
మేడలెక్కితుండంగ మెట్టు జారె
కాలు
గోరు విరిగి బొట బొట కురియంగ
రక్తము
'యేమి అడప మాదవన్న!
యెన్నడు యరగను

నేడు గోరు విరిగిన తనకు
యెదరొమ్ము గుప్పుమనె తనకు'
అనిన మాటలకు మాదవుండు
అప్పుడిట్ల గనియె:
"మొదలని ఆడదానికి అర్థము
చెప్పుకున్నారు
స్త్రీల మాటలు విన్న పురుషులకు
యెంతైన కీడుసుమ్మి రాజ!
స్త్రీ మాటవిని నరేంద్రుడు శిశుహత్య
పొందడా?
స్త్రీ మాటవిని రావణుండు శిరసులు
గోల్పోయినాడు
ఆడదానిమాట మీదైన నీమాట
కిందాయెను
మద్ది కులమున నీమాట దప్పించెను
చయ్యన బాధలు పెట్టి చంపి స్తివైన
స్త్రీ హత్య గోహత్య సిద్ధించి నపుడె

పశువులను వేసిన పాపము హత్య
చుట్టుకొనెను
గోహత్య సుట్టుకొనెను మీకు కొదవల
కొచ్చినను
పాపకర్ములకు జోడే పాపమయ్యే
మనకు

సిద్ధిరాజు తన తల్లి గుణమతిదేవి నగరుకు వెళ్ళుట

''అవురా అడప మాదవన్న! దాన్ని
పన్నెండ్లు యేండ్ల నుండి పాయక
వుంటిని
తన అమ్మను జూస్తేనుగాని తన
యదము చల్లారదు''
అని దిగందిగన మేడలకు దిగి వచ్చె
నపుడు
తాను అమ్మ మేడలకు వచ్చెను ఆ
సిద్ధిరాజు
తల్లి గుణమతిదేవి తడువులకు
వచ్చెను
తన కుమారుడు అనుచు అగ్ర[54]
పాద్యంబు లిచ్చి
ఆ గుణమతిదేని అప్పుడు పలికె;
పలికిన తల్లిని భక్తితో బిలచి
ధరణి సాగిలబడి మ్రొక్కి దండంబు
బెట్టి
తడయక మ్రొక్కిన తల్లి తన
కొమారుని అక్కునజేర్చి
దివ్య మాణిక్యాల దిష్టి దీయించి
పలికెను

మీ అమ్మను జూస్తేనుగాని దేహము
గుబులు అణగదురాజ!
నీ తల్లిని జూస్తేనుగాని నియెదము
గుబులు అణగదు రాజ!''

కుమారుని మొగమున కోపంబు జూసి
''వో కన్న కొడుక! వో గారాబాల
పట్టి!
వో నిధికుమార! మరకత గాంభీర్య!
పన్నిద్దరు సూర్యులు ప్రకాశించే మణి!
వున్నతమైన కాంతి లేకున్నది
మొగము
చిన్నబోయి వున్నావు సిద్ధంబుగాను
తూర్పు పడమర వుత్తరము
దక్షిణమున
పందెము వాడి వచ్చేవో పట్నము వాడి
వచ్చేవో
దగ్గము ఆడి వచ్చేవో చెప్పవోయి
కొడుక
కుంచను తెచ్చిన నాటినుండి నాచేతి
అన్నానికి మంచైపోతివి
సీకు వచ్చిన కొదవలు చెప్పవోయి
వో కన్న కొమర!''
అనిన మాటలకు సిద్ధిరాజు అపుడిట్లు
గనియె;

---

54. అగ్ర్య

"అంతపని అయితేను యిందాక
వత్తునా!
తల్లిమాట విన నైతిని తనకు
నిజమాయె
నీవు వొద్దు అనగా తెచ్చిన కుందమూ
దేవులు
కుందమాదేవులు మంది మేళమును
తన అన్న పదవీటి భావరాజు చేత
వారి పశువులు వేయించెను

సిద్ధిరాజు బాసతప్పినాడని దేవతలు
సాక్షిపలికినారు
ఆటువంటి గొల్లరాజు నెల్లూరు
ముట్టడి చేయకపోతు"
ఆ మాటవిని గుణవతి దేవి అక్కున
పలికె;

కుందమాదేవిని విడిచి త్రిభువనదేవిని ఏలుకొనుమని తల్లి కుమారునికి చెప్పుట

"మాట యినవెతివి నా తనయ నీవు
యెన్ని జెప్పిన వినక యింతపని
జేస్తివి
భ్రష్టుదాన్ని దెచ్చి ప్రతతము
జేసితివి
యీవేళ దొంగలచేత పొడిపించి
నట్లాయెను
అదృష్టము కడలేని పాపలు కట్టి
తమ వింటను[55]
పశువులు వేయించ మనిన పాపంబు
గలదా?
ఆవులు వేయించ మనిన అత్య తమ
వింటను
గోవులు వేయించమనిన గోహత్య
గోరు చుట్టుకొనెను

తన కోడలు ధర్మ పతివ్రత
ధర్మము దేవతలు అడిలె
త్రిభువనదేవి దివ్యమాణిక్యము
ప్రాణము మీద వచ్చినా యింతపని
చేసునా?
అటు తేరక త్తె గాంగ యింత తెగువ
జేసును గాక
యీ పట్నవు దేపు లైతే యింతపని
చాయంగ గలదా?
కుల భార్యను విడిచిన కులకర్ముడవు
నీవు
పణితిని బొడిచిన పాసిష్టుడవు నీవు
యీవేళ కాంతమేడకు రాక యెడబాసి
వుంటివే

---

55. తమ యింటను

యెడబాసి వుంటివే యింత కాలము దాక
కరిసుత్రి కారణ సుబాసి
భోజసుమంత్రి అయిన శూర భక్ష
సేకమ్మ
వారి కులముద్ధరించ యీ వింతినిరి[56]
విడిచిన దోషము
కుందను తగిలిన కీడు కొడుకా!
యిక నైన

నీ యాకాంతము నీవు యాకాంతము గాను
యిడువకుండ వోయి కొమార!
యేడుకతోను''
అను మాటలకు కొమారుండు ఆ తల్లికి
మ్రొక్కెను.

త్రిభువనదేవి సౌందర్య వర్ణన

కనకమేడ యెక్కి పోంగాను కడు వేట్కతోను
కడమేడలోను బంగారు ప్రతిమ
పలెను పర్మిని గంధి
మందసమున ఆమిరిన నవరత్న
భూషణముల వలెను
మారుని సతికిని మరి సరిపోను
శృంగార నవరత్న భూషణము
వలెను
పద్మరేకుల బోలు పసనించు కనులు
తుమ్మెద రెక్కలబోలు తూగిన
కురులు
నెలవంక చంద్రునిబోలు నీటైన
నుదురు
కుంకుమ ముత్యాల పాపిడి బొట్టు

మిసిమిగా కన్నుల కాటుక తేరు
వచ్చిన వంగిన కామాక్షి బోలును
తిన్నని తిరుమణి తిలకంపుబొట్టు
కలికి ముక్కున ముంగర అమరుచు
నుండెను
పలువరుస పెదములు పగడంపుతీగెలు
మృదువైన చెక్కిళ్లు ముత్యాల
బావిరాలు
కమ్మలు చెవలపువ్వులు కర్ణములు
నిండును
రవికంఠముత్యాలు రత్నహారములు
మంగళసూత్రము రంగైన తీగ
ముంగల బరువున మోయంగలేక
కుచముల నడుమను యేలాడు
నవరత్నహారములు

---

56. ఇంతిని

కరములు మృదువైన కంకణంబులు యలనాగ వగతీరు యెక్కువ గంధి
మెరియ కలికి కోకిల గీర్వాణికి వున్నంతకేళి
పాటులైన పిరుదులు బాగైన తొడలు తన భక్తి వేడ్క కన్నులపండువ
కోమలి పిక్కలకు కుదురైన గాంగ
పాదములు గౌరవించిన పణితి తననగుర
అమరికగా జేయ అతివె శృంగారము పదవంగు
బంగారు కళలతో పద్మిని గంధి దాదుల దగ్గరబిలచి పణితి
తామర పూవువాసన తరుణిపై విట్లగనియె
గంధము

త్రిభువనదేవి పోలేరమ్మను పూజించి వరములను బడయుట

"యనమండుగురు దాదులు రాజుల కడమ పనులకు నిన్ను వల్లన్మమ
వద్ద నిన్నే నమ్మినాను నీకుమ్రొక్కినాను
సేవక ధర్మమ్ము సేస్తూ వుండరమ్మ మ్రొక్కు వొప్పుకోవమ్మ ముక్కంటి
కడమ దాదులు నేను కడువేట్క రాణి
తోను కుందతోను అలిగి కండువవాడి
యిరుగుల పోలేరమ్మకు బోణాలు తన యిబుడు నన్నెరిగి వచ్చినాడు
వొప్పించి వచ్చిన మోహము జూస్తిని యీ
గాంభీర్యమునను మొక్కప్పగించి మొక్కు వొప్పుకోవమ్మ!
వచ్చేదాకను "పణితి తావచ్చినను అని గంద్రకత్తితోను శిరసు గరేలున
బోణెలు గుచ్చ వుత్తరించెను
గవిరమ్మ గుడి దగ్గరకు వచ్చినను వుత్తరించిన శిరసు వురువడి లెగిచెను
కడుభక్తితోను యెగసిన శిరసు జూచి యేకానపోయి
బోణాలు మాన్పించి ఆ త్రిభువనదేవి దుర్గ మును పదిలాన తానందుకొనెను
అందరు వినంగాను అడె నొకమాట తన భయభక్తితోడు తీరుగా శిరసు
"యెన్నడు కుందని యెడబాసినాడె? అతికించి
నాయిభుని మొకము జూస్తేను చాలు తీరుగా అతికించి తన దివ్యానదీవించి

యదము గుప్పున నదిరి అదళించి పలికె
''వంచమ్మ నీవయను కావరము కాక
వాసి యెరుగక మోసవుచ్చితివి నన్ను
యేసీమ మగని తలయైన మొక్కు
యీడ్చేర్చెననెను అప్పగింతురుగాక శిరము
వుత్తరించెను వుచితముగ నీకు ముందు నాతోను
మాట ముదలకించ వైతివి
గ్రక్కున తరిగివెయ్య వొప్పుగా నీకు
నీవు నోములాంటి వుంటివె నలినాయతాక్షి
నిన్ను నోమనిత్తునటవె నెలతిరో నేను
యిల రూపంబు విడచి పాపంబు వచ్చెగద
పణితించ తమకు పట్నపుదేవుల
రట్టుచేస్తివి నీవు
ఆ పట్నపు రాజులు వింటిరను తమకు
బాదలు వచ్చును
గుట్టుతో నీవిభుని కూడికిని పోయి
ముందు యీ పట్నాన మొక్కు
వచ్చినవారు
మొక్కువచ్చినవారు ముదములై
వున్నారు

నీవు అయిన మేలు నిష్ఠలు జూసితిమి
యే పోలిమినిన రాగ నిక్కము
పల్కుము''
తనరూపు రేఖలు తనసక్కదనము
మూర్తించి తన కత్తి తనయింపు
తన సొంపు
సకల యీ సొమ్ములు సర్వంబు దెచ్చి
ఆ త్రిభువనదేవి అమరంగనపుడు
జోగి వలెశృంగారించి సొమ్ము
లన్నియును
కారిన రక్తంబు కస్తూరిజేసి
చిక్కని రక్తంబు శ్రీగంధము చేసి
పచ్చకళల చక్కదనము పద్మాక్షి
యపుడు
కలకల నవ్వుతా కమిగిట జొచ్చె
వరమిచ్చి దీవించెను వనితను
చెయ్యిబట్టి
హస్తముల కానుకొని అమరంగనుంచి
"ఆమ్మ! జీవాలు లేని బొండిమీద
నీ అస్తాలు వాలితే
ప్రాణము వచ్చేటి వరము పణితి
నీకిస్తి నమ్మ!
వో ముదిత నీకిస్తినే" నని చెక్కిలి
నొక్కి
అక్కున జేర్చి వరమిచ్చి దీవించె
వణిత చెయ్యిబట్టి భక్తితో కడకు
వోర్చిల్లెను

ఆలో త్రిభువనదేవి అంతఃపురము తన యిబునితో గూడి తరళాక్షి
నకు అరిగెను వుండెను.

యాదవులు నెల్లూరి కోటను ముట్టడించి ధ్వంసము చేయుట

అంతట గొల్లరాజు ఆవులు యెడ్లు పనస పొన్నలు నరికించి పార
కోటపై నడిచెను కోటానుకోట్లు వేయించిరి
కోటపైకి వచ్చెను మాట మాత్రమున మరియు కర్జూర వనములు నరికించి
నెల్లూరి యిరుమేల నేల యీనిన రీతి దొడ్లు వేయించిరి
వల్లవులు తిరుమందులు వారి నాగమల్లి తోటలు నరికించి కలయ
కవులావులు ద్రొక్కించిరి
చల్లవారి కవులావులు వుల్లి మిరియము పసుపు వుల్లాసముగ
సలుగు దెడ్లూను ద్రొక్కించిరి
మేడలుగా వచ్చివుంటే పాడి మరి యీ చిలగడము కంద
యావులును మట్టుమల్లాడి
కోడెలు కదుపులు కోటానుకోట్లు దోస పచ్చ తోటలు దోచమని
కోట యిరుమేలను గొడ్డుటావులును విడిచిరి
గాటముగ యిరుబయల గాసి నడిమి నరికించిరి నారికడియములు[57]
వుండినను ఆరుట్లు[58] నరికించిరి అడ్డమార్గము
సలుగు దెడ్లు మంచి లేక
సంగటావులును మరి శృంగారపు తోటలు చిచ్చు
ముంగల బారులై మొన లేరుపడెను వేయించిరి
యనక ముందల గదిలెను యాక మక్షరంబున వనములు మట్ట
బారుగను. మల్లాడిరి
పోక వనములు నరికించి దూడలకు ఫలములు కాసేటి బలువైన
పోగులు వేయించిరి మాకులును
నిమ్మలు నరికించి నీడలు వేయించిరి

---

57. నారికేళములు 58. అరటులు

నిమిషమాత్రాన నరికించి నీడలేయించిరి
యెడలేని నిమ్ములు యేరు పనసలును
పువ్వు దీగలు దెచ్చి పొదరిళ్లు జేసిరి
కావులు గలిపించిరి దుర్భళము గాను
వనమెల్లను గాడ్చి వనపాలకుల గొట్టి
తరువులు నరికించి బృందావనము లూను
పురములు గాల్చిరి అంభోధుల గల్పిరి
ఆ వనము యీ వనము అనకుండా
ఆకుతోటలు ద్రొక్కించిరి
చెండు బెండు లాడిరి శృంగార వనములు

ఆడేటి గానుగల అడ్డు పెట్టించిరి
పొనకలు బెల్లాలు పెయ్యలకు మేపిరి
గొబ్బిళ్లు పొనకలు గోవులకు యెగవిడిచిరి
అంతట కాపులు 'శరణు శరణ'నిరి
'కావు కావు' అనిరి కాపులు తెరువుకు
కాపులు తెరువుకు బోకుమని కవులిచ్చి రాజు
గుండెలు మెడలును గుబ్బదిల్లంగను
అంతట కొన్నాళ్ళు అల్లకొల్లార మాయెను.

పాకనాటిని ధ్వంసముచేసి కాటమరాజు యుద్ధగడ్డ పాడులో గుడారము లెత్తించుట

పల్లెపట్లాలెల్ల పాడుగ జేసిరి
వాగర్తి మేరగాను వలసలు దీసిరి
బొగ్గుమలలు బట్టిరి బోయాలు విడచిరి
చిల్లరి ప్రజలంతా చెడి పారిపోయిరి
ఆపద వచ్చెనని ప్రజలు అడవుల బట్టిరి
పాకనాడంతాను పాడై పోయెను
శిరమున పెరమున చిచ్చు వేయించెను
గెంట్లు రాగూల్చి అంటే యెలనాడు బలిగెను
బయలు పల్లెలు బొగ్గము పాడాయెను
మాలి కొండలు యేలేటి మన్నీల బొమ్మినీడు
నిన్ననే విడిచెను నెడబాసైన
యేపేల, యరగుర్రు, యరగుడిపాడు
మరుమూడు, రేమాడు, మన్ను విడిచినను
తొలినాడు పాడాయెను
దొరమన్నివారు

అంతట గొల్లరాజు గుడార్లు ఆక్షణము యత్రగడ్డ పాడున యెత్తించెను రాజు తీయించి

(శ్రీరాములు. పరీధావి నామ సంవత్సరములో మార్గశిర బహుళ దశమీ ఆదివారం నాటికి జన్నివాడ కథ సంపూర్ణము. వ్రాసినవాడు గుజ్జర్లపూడి కోటయ్య కొమారుడు పెంటయ్య వ్రాసిన పుస్తకం.)

★

భట్టు రాయబారము

(కల్లి రాయబారము)

నల్లసిద్ధిరాజుభట్టు కాటమరాజును దీవించుటకు:-

సీసమాలిక :

''బ్రహ్మయువుర నీకు బహు కుటుంబాధార! గృహమస్తురా నీకు గోపాల చూడామణీ!
రమ్యతో యాదవ రాజచంద్ర! బాహుబల సోమతరు పరశురామ!
శుభమస్తురా నీకు సమర నిశ్శంక! సా కుసల మస్తురా నీకు కుసుమబాణుని తేజ
హస విక్రమా! అసహాయ శూర! వసుమతి యాదవ వంశ(కుల) తిలక!
ఐశ్వర్యమస్తు నీ కమరావతీ పురీ జయమస్తురా నీకు జననాథ!
సింహాసనానేక స్థిరము వెలయ మరియును
కల్యాణ మస్తురా (నీకు) కార్తిక కరుణింపు యాదవ గాంభీర్య
మందార! ఘనుడ!''
పారిజాతో వుభయ పావనుండ!

కాటమరాజుభట్టు కొమారబంగారము సిద్ధిరాజుభట్టును కులగోత్రములు అడుగుట:-

ద్విపద :

పశుపతి నటువలె ప్రస్తుతి శాయంగ క్రమమొప్ప నతని కన్నెదుట నిలచి
రసికుండు పశుపతి రాజుల భట్టు నమస్కారము చేసి నీతిమార్గమున
కొమార బంగార మనేటి భట్టు అమర చండేశ్వరునితో
గొబ్బున వచ్చి అప్పుడిట్లయె:

---

1. శోభిల్ల

"దండమయా నీకు దైవగురుమూర్తి తూర్పు పడమర తుది పూర్వ
నిండు వేడుకతోడ నిలచి మెక్కడ?
మా మందలో తెరగొప్ప మీ రాజు దేశంబు పేరు
అన్ని మార్గముల మహారాజును పరగంగ నీ పున్న పట్టణం పేరు
అవిశ్వర్యము గదిలింపగా మనుజేశు పేరేమి? మంత్రి పేరేమి?
విన్నప్పుడే మాకు చెన్నుదీపింప గొనకొని నీ రాజు గోత్రంబు పేరు
నిను జూడ గలిగెను మేము మహా కృతి నీవు గొలిచిన దేవుని పేరు
కృతార్థుల మైతిమి అన్నదమ్ముల పేరు అతిప్రేమతోను
కన్నుల పండుగాయ కరుణ సోబెల్ల[1] కన్నతండ్రి పేరు ఘనత నిపేరు
దీవించి చదివేవు తావెక్కడిదినీకు తప్పక మాతోను తాత్పర్య మొసగి
కేవలము నీ మహిమ కేఁపరాదు చెప్పుమా! భట్టు వేవేగ చెవుల
భూసురులో భట్లొ భూతేజనంబులో పండవగాను"
యే సీమ మన కులము? యేమట్లు
మీరు?

సిద్ధిరాజుభట్టు రాజశ్యంగావళి తన వృత్తాంతము తెలుపుట

అడిగిన మాటకు అవనీశ్వరుని భట్టు ధీరుత పాకనాడు దేశంబునందు
పలికెను వకమాట బంగారముతోను: పన్నుగా తరుజడల ప్రబలి యున్నట్టి
"ధారు? మేరగా దక్షిణాది భూమి బాలాది గంగకు సరివచ్చు పెన్న

వ. ఆనది కా సమీపంబున-

సీసమాలిక:

భూలోక సారమై పొగడంగ నెల్లూరు
శ్రీ వీర విక్రమ సింహ్మపురము

ఆ పట్టణంబున అమరంగ తూర్పున
చూకంద చందన మహిత వనంబు

---

1. గొబిల్లు

ఆ నగరంబున కడు దక్షిణంబు
చెలువార వేమారసెట్టి బావి
ఆపురి పడమట అంభోజ రాజిచే
ప్రాకటంబైన తటాక మమరు
ముప్పారు నవ్వీటి వుత్తరపు దిక్కున
మున్నేరు కెదరైన పెన్నదనరు
ఆ రాజధానికి మహారాజ మార్గంబు
గంధర్వ సింధూర బంధురంబు
ఆ పుటభేదన మందున్న పణతులు
రత్నంబు బొమ్మలు రమణమెరయ
తే గీ. సకల విద్యల ప్రవీణత చెల్వుమిగిలి
.....
వీరభటులకు నెలపైన విభవమనగ
వినుతి కెక్కిన నెల్లూరి విభవ మహిమ[2]

మంజరీ ద్విపద

గజ శృంగములకు కట్టు మట్టు
కురకరపట్నాలకు గుండెదిగులు
కరపట్నాలకు కన్నతల్లి
కుంభినిమీద శంభుని గుడి సాక్షి
అంభోజ నెల్లూరు ఆ ఠావు మాది
తొల్లి ధరణికోట అమరలింగానకు
బ్రాహ్మల కన్యకు జన్మించినవాడు
మూడు కన్నులవాడు ముక్కంటి
యీశ్వరు ముక్కంటి కొమారుడు జనోధీరుడు
జనోధీరుని కుమారుడు మనోధీరుడు
మనోధీరుడి కుమారుడు
మన్మసిద్ధిరాజు
కొండొక సిద్ధిరాజు గండగోపాల
సిద్ధిరాజు
కస్తూరి సిద్ధిరాజు కొమారసిద్ధిరాజు
తల్లియేగురు సిద్ధిరాజు దళవాయు
భీమన
భారద్వాజా గోత్రుండు పట్టభద్రుండు

---

2. ఈ పద్యమే యించుక మార్పుతో చాటు పద్యమణి మంజలి ప్రథమ భాగమున నున్నది. చూ.పుట 30.

వరవితరణ గుణ వంశ వర్ధనుండు బలువైన ఘనుడు భారద్వాజగోత్ర
నవరసాలంకార నవ మన్మథుండు కులుండు
శివకీర్తిగలరాజు నల సిద్ధిరాజు అతనికి ప్రధాని అతిసత్యవాది
భానుజుతేండు సార్వభౌముండు పృధివిలో చింకర్ల భీమనేడొకడు
జగమేలు శానాధిపతి సిద్ధిరాజు మనుజేశు నల సిద్ధిమంత్రి అయినట్టి
ధరమీద షోడశమహాదాన వినోద కరుణాకటాక్ష గాంభీర్య సమర్థుండు
శుభకీర్తిగల రాజు నలసిద్ధిరాజు స్థిరకీర్తిగల వంశ తిక్కన్న పౌగడ
వాసికెక్కిన సూర్యుని వంశమున రాజభూషణుడు రసికుడు
జనించె మా తండ్రి
శేషుడనదగు నల సిద్ధిరాజు గాయకుడు నా పేరు రాజ్యశ్యంగావళి
మంత్రులు గొల్వ భూసురులు మీరిన కవులకు మేదిని నమస్కరించి
గొనియాడ
సిద్ధిరాజనంగ లోక ప్రసిద్ధి రాజు భారతి సుతుడనగ పరగ సహోదరుండు
దక్షిణ సముద్రము దరిమేరగా
యేలు భువిలోను వుభయ పూజ్యుండ నేను
తూర్పు సముద్రము తుదిమేరగా బహుమాన్య వర్యుండు నాపేరు
యేలు భట్టుదేవరను''

కొమార బంగారము రాజశ్యంగావళిని వచ్చిన పనియేమని ప్రశ్నించుట

''భట్టయ్యగారు! భళా! లెస్సాయె యితడి వేడిన యిచ్చు అష్టభోగములు
గాను అన్నదానము కొరకు ఆశించ వస్తిరా
భట్టుదేవర వైతె భాగ్యంబు సిద్ధించె పశగంగ పెట్టించు పాయసాన్నములు
యాచిగ లక్షణాన యే తెంచి వస్త్రదానము కొరకు ఆశించి వస్తిరా
మా రాజును ప్రస్తుతించి యిచ్చు పట్టు వస్త్రములు
అనుసరించితి వైన అవనిలోపలను భూషణము లేదని పొగడగ వస్తిరా
దానధర్మాత్ముడు యితడు ధర రసికు డెన్నగ యిచ్చు రత్నాంబ
గుణశాలి రములు

కనకంబు లేదని ఘనునిపుడు గంటివా
యిప్పుడే యిప్పించు యెన్ని వొలసినను
పరిమళ ద్రవ్యాళకు ప్రస్తుతించి వస్తివా
గురుతుగా యిప్పించు పునుగు జవ్వాజి
గ్రాసము లేదని ఘను పొడగంటివే
రాశిగా బోయించు రాజనములు
యేరు సాగదున్నవచ్చి యెడ్లనడిగితివే

కోర్కెతో యిప్పించు కోడె యెద్దులును
గోదానమిచ్చిన కొంపోదు నంటివే
లేదనక యిప్పించు లేగ లావులును
భూదాన మిచ్చిన పుచ్చుకునే నంటివే
అడిగిన యిచ్చు మా అయితమరాజు
యేమి నీమనసున యేమి కోరినను
కామితా ర్థము లిచ్చు కాటమరాజు
దాసి యేశ్యలు రెండు తప్పక విడిచి
అంతైన ఆశపడి యేమి అడిగెదవు
అడుగుమా రాయశ్యంగావళి భట్లు!''

రాయశ్యంగావళి పుల్లరి అడుగుట

''బ్రహ్మవాయువుశి కావలె బతుగుల రాజ!
ధర్మంబు గలయట్టి ధర్మాత్ములు మీరు
పొగడ వచ్చినయట్టి భూసురులకు బొట్లకు
యడపక మీరన్ని వస్తువులు యియ్యగలవారు
సకలగుణాధారు: సర్వజ్ఞ యవరు
వొక పనికి వచ్చిన వొఖటి అడుగ రాదు
యేమి నిత్యమని యెరిగించు మంటిమా
ఆ వార్త నీతోడ ఆనతి విచ్చెదను
ఆవులమేపు కై ఆంపిన వడంబడి

వివర మంతయు మీరు విన్నారో వినరో
ఆలనాడు మీ యాదవులు అందరూ గూడి
నెల్లూరి లోపలికి నేర్పున వచ్చి
అందలాలలో గూర్చి ఆర్భవంచుకొని
యేక చక్రంబుగా యేలినయట్టి
సిద్ధిరాజనగ లోక ప్రసిద్ధిగల రాజుతో
అపుడు మీ యాదవులు అడిగి రొక మాట
'అమరావతీ భూమిని యాదవుల మేము
అమరావతీ భూమి ఆ కరువాయ

శి. బ్రహ్మయువు

పశువులు పదమూడు లక్షలు గల వారలు
కొమర తొమ్మిది కోటి గోవులు గలవు
యేమి అడిగిన పుల్లరి యిచ్చేము మేము'
అని పలుమారు ప్రియములు పలుకు కొంచు
భీమినేనికి చాల ప్రియోక్తులు చెప్పిన
అప్పుడు మా భీమినేడు మారాజుకు తగ యుక్తి జెప్పె
పూరికి నీళ్ళకు పుల్లరి వడంబడి
మాడలు కోడెలు మంచి యావులు వెయ్యి
యీడాది నాటికి యిచ్చేము మేమని
సమ్మతముగా రాగి శాసనాలు వ్రాయించి
యిచ్చిన వచ్చిరి మునుపు మీ యాదవు లెల్ల
ఆడిన మిత తప్పె అంపిన రాదాయ
అందుకు మాసిద్ధిరాజు కోపగించి
కోర్కెతో పెట్లు కొలువు కూర్చుండి
వీరభటుల పరివారమును వేగంబె పిలిచి
తాకీదుచేసి పుల్లరి ఘనముగా తెమ్మన్న

అందుకల మారాజు యోలిని యొక జెప్పి
వీరభటులను పంప విహితంబుగాదు
వారిమీది పుల్లరి వచ్చేన యేమి?
గొల్లమీది పుల్లరి గోవుమీది బచ్చలి
మెల్లనే బోయి మందలించి
పచ్చేనని వస్తిమి వసుధేశతిలక!
మాడలేమన్నా వూడకున్నాయో
కోడలేమైనా చన్నుగుడుస్తున్నావో
చమురు చాలకుండా లేదో తరిచుట్టు కొన్నారో
వారిలోవారికి వైరంబు పుట్టెనో
వఖరి మాట పకరు వనగూడ కున్నారో
కారణంబేమిగా కలిగియున్నదియో
విదితంబుగా నెరిగి వివరింతునంటి
గుట్టుమార్గమున నీ గుణమెల్ల గంటి
రట్టుశాయక ధనము రాబట్టు తెలసి
యాదవులమీదను అలుగ నేమిటికి?
నే బోయి యా వార్త యేర్పున చెప్పి
మరువార్త కొంచు మగుడి పోవస్తిని
యిందు నిమిత్యమై నిను చూస్తినిరా!
ఔ భట్టనౌదు తేగము యియ్యమని రాను
యాచిక లక్షణమున యేతెంచి వచ్చి

ఆనుసరించవచ్చిన అర్థిని కాను పల్లవాది రాజుల భట్టును నేను''
పుల్లరి ధనముకు పూనివచ్చినయట్టి

కొమార బంగారము యాదవుల సత్యసంధతను నిరూపించి పుల్లరి నిచ్చుటకు నిరాకరించుట

''ఓ వెర్రి! వో జీవ! వో వెర్రిభట్ట!
యీ వెర్రిబుద్ధుల యెక్కడ బుట్టె
యిచ్చినమాత్రము ధనము యితని
చాత
పుచ్చుక వెచ్చానికి అందుకు
వెళ్ళవై తివి భట్ట!
వొకటి అడుగమంటే వఖటి
అడుగబొయ్యేవు
వులవ లెత్తుమంటే వూళ్ళడగ
బొయ్యేవు
అలువడి తలపోసి అంటే చందాన
దాన మడుగమంటే దగ్గరవచ్చి
భూనాథుని యెదుట పుల్లరి
అడిగితివి

యిట్టి వెర్రిబుద్ధి యేమనగలను?
పుట్టిననాటి నీ తలపుర్రె గుణమెల్ల
నీ రాజు యెట్లంపె? నీవెట్ల వస్తివి?
యీ రాచకార్యము నాకేల ననక
కొలూరి సిద్ధన్న కదులుమన్నపుడె
యేము మరగ రాత్రి వెన్నెలబైట
వేమాలసెట్టి నూత వన్నెలబైట
పుడమి సంకీర్తిగల పుణ్యుని యెరవు

నాటికి పాకనాటికి నడుమ పాలేరు
కదుమ నుండి
నలనన్న పుడమి రాజుల వలనే
పూరికి నీళ్ళకు పుల్లరి మాట్లాడి
మీరు అడిగినంత ధనము వొప్పెను
మా రాజు
కొలుపత్రాలును పెన్నలో బెట్టి
సభవారు మీ సిద్ధిరాజు సంతోషమంద
బాస తప్పి మీ సిద్ధిరాజు పశుల
వేయించి
ఆస నిప్పుడు ధనము అడుగు
నట్లంపె
అప్పనము ఆడిగినంత ధనము
వప్పె మా రాజు
చిరుమన యేలువాడు చిక్కర్ల
భీమినేడు
మరి తిక్కన మంత్రి మన్నీల
బొమ్మినేడు
బచ్చుల కోమట్ల బలిజల వారు
వచ్చిరి పెన్నలో వసుధీశు కొలువుకు
పుల్లరి పత్రాలు పుచ్చుకొని వచ్చిన
కమ్మ చెన్నమనీడు అతడు బా తెచ్చె

మన్నీల బొమ్మినేడు మంత్రితిక్కన పెగడ
పిన్నలు పెద్దలు భీమినేడుండ
మీ రాజు కౌలువిచ్చె
మే మందుకొంటిమ
మీ రాజు సత్యంబు నిలుప లేదాయ
పాటి దప్పినవారు పాకనాటి దొరలు
పాటి తప్పిన మాట పట్టంగరాదు
పాపాత్ముడు సిద్ధిరాజు పలికి
నందులకు
కోపించి భీమినేడు గొబ్బున లేచి
'యెట్టి మా సత్యంబు? యేమిట
దప్పితిమి?
వట్టిమాటల దూర వలదుగాక!
మీకును మాకును మేదినియందు
సంగమా దేవుడు సాక్షి యున్నాడు
అతడు యెరుగని కల్ల యేమి చేస్తి?
మంచు
సేతాము బాసలు సయ్యన లె'మ్మనెను
పిన్నలు పెద్దలు ప్రేమతో వారు
పెన్నలో పల్లికొండ పెరుమాళ్ళు
సాక్షి
గయ్యాళి శాతల కదసి ముందుగాను
సయ్యన వచ్చెను బాసకు చింకర్ల
భీమినేడు
చంగాయి వస్త్రంబు జలము తడి నీరు
సంగమా దేవుని సమ్రదిష్టి నిలిచి
పెరుమాళ్ళ ప్రసాదము పెన్నలో
వైచె

శిలలు పలుక రాదాయ చిన్న బోయ
భీమినేడు
కొలువులున్న కంపటీలు గొబ్బున
లేచి
తీర్థ ప్రసాదాలు తెరగొప్ప
అందు కొని
ప్రార్థించి పెన్నలో పడవైచినపుడె
యేడు గడియలు పెన్నలో పడవైచి
యెదురొకయ దట్టె
గుడిమీది నందులు కూడి నట్లాయ
గుడ్లూరి సీలకంఠయ్య గుడి దిరిగి
యెద్దల వేసిన వారి మీదను శిలలు
వరిగినట్లాయ
యిద్దరు చూడంగ యెరుకలసాని
సిద్ధిరాజు మీద నరిగిరి కొట్టసాగె
సభవారు చూడంగ సంగమేశ్వరుడు
గర్భ గృహములు మూతలు మూసి
అంతట శారదనే బ్రాహ్మడు వచ్చి
రాగి శాసనాలు చదివె.....
యెక్కడి తగవోయి యర సిద్ధిరాజ!
మోసపోతిమని పెద్దలు
మొఖ మడ్డగించి
సన్నుతి పెద్దలు చప్పట్లు కొట్టి
సభ సత్యసంధులు ఝుల్లున లేచిరి
పెద్దలు నెల్లూరికి పెనుత్రోవ పట్టిరి
పాలిశోపాలి వోదితిమని పరివారము
చిన్నబోయెనాడె సిగ్గుబడె మీ నల
సిద్ధిరాజు
నాటి మాట మనసునందేమి లేక

చెల్లిన కవులు మొన్నోయి గొల్ల
రావోయి అంటేను రహితీర్థ మనేటి
మూడు యెద్దులు చెల్లె మూడు
భూములు శాయ
ఆవు వకటి చెల్లెను అప్పుడు పెద్దలు
పుల్లరి ధనము చెల్లెననిరి
ఆవు చెల్లిన ధనము అది లెక్క-జేసి
ఆర్నూరు జేసుననిరి
యెద్దులు వేసిన పసినంబులు యంత
చేసునంటే
యిన్నూరు చేసుననిరి
ఆర్నూటికి యిన్నూరు వెరసి
వేయగను
నన్నూరు యిచ్చేమనెను మీసిద్ధిరాజు

చచ్చిన యెద్దుకు నా రాజు సగము
పైకము యేమి?
పట్టనని వద్దని మా నలనన్న వచ్చె
పాలేటికి
నాటి మాట మనసునందేమి లేక
యేటికిని నిన్నంపె యెరసిద్ధిరాజు
అంపితేనేమి మీరు అర్థి వారుగాక
నీతి యెరుగక రాయభారము
నీవెట్లు వస్తివి?
వచ్చితివని నీవు వచ్చిన తప్పేమి
వచ్చి ధర్మముతప్ప పరుసగాదు
నీకు పాషాణములు పలికించి
పాలి గెలిచినాము
పుల్లరేడిది? తిరిగి మల్లిపో బొట్లు!"

దేవతలు యాదవ పక్షపాతము వహించిరని రాయశృంగావళి ఆరోపించుట

"వుత్తర కాశి గొట్లరాజు వుత్తముడు
నలనన్న
సత్యవాక్యానికి సాటిలేదనక
తట వట మాటలు తక్కిడిమార్చాన
ఆవులోడిన మాటలు ఆడపొయ్యేవు
అల్లనాడాడిసట్టులు నేడాడవైతివి
తగులూరి పందెము తగులబడ్డట్టు
వక మాట వక తప్పు నా రాజు
వడబడె గాక
ఆది యెటువలె నంటివే

బొడ్డుగల కోడెలన్నీ నా భూనాథునకు
యిచ్చే మంటిరి
నీరున పుట్టిన పూరెల్ల నాడితె నేమి
మా వాసి తప్పుట మందలావులచేత
తోట ఫలములు అన్ని తొక్కించి
మేపితిరి
వనములు నుగ్గాడి వరిచేలు మేపితిరి
కోటలు గాలించి కొల్లజేసితిరి
నిండిన పాకనాడు నిర్మూలములు
చేసి

పండిన పరిచేలు పాలు జొచ్చితిరి
కడిచేరి వుణ్ణంగ కానికె కోడలు
అడగ వస్తేమమ్ము అదలించి
వైచితిరి
యాడ పుల్లరి నెయ్యి యక్కడి
కోడెలు
మాటలాడక తిరిగి మల్లి పొమ్మనుచు
కొరగాని శాతలు నుడుగువా తప్పు
పూరిసేళ్ళు దక్కితే పుల్లరి దక్కెన
తటపటబు జేసి దేవండ్ల సాక్షిగా గోరి
అవని పుట్టిన పూరి అంతయు మేపి
రాతరంటు శాతల వచ్చి పెన్నలోను
బాసలు చేసి శిలలు పలికిస్తిరి
మీరు బాసలు చేసేది పాషాణాలు
పలికించేది యీ సంచు వుపాయము
యరగడు
ఆ సిద్ధిరాజు అది యెట్లువలె నంటివా
తొల్లి రఘుపతి సుగ్రీవుకు
అభయస్త మిచ్చినట్లు
బ్రహ్మ యిపుడు భాగీరథి గంగ
ఆలాగు మీకును అభయ మిచ్చినాది
చల్లవారి యింటను చతుర మొఖాల
బ్రహ్మ
పుల్లయెద్దై పుట్టి భూలోక మెరుగ
క్షీరాబ్ధి శయనుండు చలగి మీ
మందలో
ఆరూధి బొల్లావు అయి పుట్టినాది
ప్రమదలు చూడంగ పర్వతాల
మల్లప్ప

చదవల బసవన్నై జనించినాడు
కడమ దేవతులెల్ల కవులావులై పుట్టి
గంగ యిలవేలపై కాపాడుచున్నాది
నీరు గంగా మహిమ నిజరూపు గనుక
పారకుండా నిలిపె పెన్న వుదకాలు
పమిడిపాల శిలలు పలికిస్తు మనుచు
పుల్లరి యియ్యక పొయ్యేది విహిత
ధర్మమె నిత్యంబు
(ధరను న్యాయంబె)
వుపకారమే మరిచేసు వుచితముగాదు
పిన్నకరువున పెద్దకరువున చాల
చంబావిస్తి మనుచు సామెత వకటి
నిజమని జనులు కొందరును
నీరు జుంటి తేనైతే పూరి కర్పూర
మైతే
మహాత్మ మైళాంబము నీ మంద
మీదికి వచ్చె
అటువంటి వేళ మిమ్ము ఆదరించు
కొన్నది
అదివకటి విచారించు యాదవరాజు!
సిరి కినిసిన వచ్చేనా, మంచితనమున
వచ్చేని
కినిసి మా సిద్ధిరాజు కీడు దలచినగాని
పాళము చొచ్చినా పట్టి సాధించు
అంత వారి తోను ఆర్కాతుచేసి
గంతులు చల్లవు కాటమరాజ!
బుద్ధి మాని వెర్రి బుద్ధులు పోక
పెద్దరికాలు మాని పెట్టుమా పుల్లరి''

సిద్ధిరాజు యాదవుల ఆవులను బోయలచే వేయించెనని కొమార బంగారము ఆక్షేపించుట

"యిను రాయశ్యంగార కంచ బీడు చెలికె అరికట్టి
వివరంబుగాను తెమ్మనకుండ
మునుపు మీరు మూర్ఖపుతనము కంచి విజయనగరము గట్టి మీ
ముందర చెరుకులు మోపులు గట్టి సందు
యీ ప్రధాని భీమినేని పంపి మీ నీర్న పుట్టిన పూరి శలవంటి మీకు
రాజు గూడె మాడెలకు గోవులు బోయిన
యితకారి మాటలాడి రప్పించి నేడాడిన మాటలు నాటికి రావంటివి
మాయ వాదము చేసి మంచివాని వలె వకటి గనక బోయిన యీ మీ
దాయకులు సిద్ధిరాజు నేమంబు బలికె సొమ్ము
తానేలు నెల్లూరు పట్నంబు లోపల వకటి పదహారుగా యిచ్చెదనంటివి
పూని సత్యవాక్యం పుట్టించెను యీ పత్రానికి మొదలు
కవులు పరమేశ్వరుని కొమారుడు
యీశీమ కరుణము తిక్కన మంత్రి వినాయకుడి సాక్షిగాను.....
వ్రాసిన పత్రాలు వైనాన వినుమ పల్లికొండ పెరుమాళ్ళు పారేటి పెన్న
కడగి యీ విభవ కార్తీక శుద్ధ నెల్లూరి ఇరుగులసాని నెరసాక్షి
పంచమీ గురువారము నాడు మనకు మూలస్తానలింగము
పసిబాస తెలిపిన పరమపుణ్యుండు మొదమొప్ప
చెలువొందు కాంపటములు వైకుంఠ కంచి వరదప్ప సాక్షి
చెన్నమనాయినికి భూమి ఆకాశవాణి బొంకని సాక్షి
యియేలు సిద్ధిరాజు యేలిన కవులు పృధివిలో చెంచు వోబలేశ్వరము
యెన్నాళ్లు మీకవులావులు యే భూమి సాక్షి
మేసిన పర్వతాల మల్లప్పపతి సాక్షి
అన్నాళ్లు మాసీమ అగ్నిలేకుండ మనకు
యెచ్చోట వర్షం హెచ్చుగా కురిసిన వినుకొండ వీరభద్రుంకు వినయమున
అచ్చోటనెల్లమీ అవుల మేపుడి సాక్షి

అనుచు తన వ్రాలుబెట్టి ఆకులలో వ్రాసి
నమ్మ బాసలుచేసి నయములు బలికి
కమ్మ చెన్నమనాయుడికి కమ్మ వ్రాయించె
మము బంపె పూర్వకాలంబు నాడు
తమ్ములు సిద్ధిరాజు ధర్మంబు దప్పె
నందవాడ చెరువుకు మాయావులు శీఘ్రకురాగాను
మందావు వేయించె మనమ సిద్ధిరాజు
కవులు యిచ్చి తప్పిన ఖలచిత్తు మోము
కనుగొన దోషంబు కలలోననైన
మాట నిజమైన మానవేశులకు
మాటాడి తప్పితే మానంబు తప్పుట
వుడుముకు రెండు వుండు నాలుకలు
కవులు యియ్య వక నాల్క- కవులు యిచ్చి తప్ప
వాలాయము మీ సిద్ధిరాజుకు వ్రాసినటులైన
యిమ నిన్ను పంపుట యేమి కారణము?
బొంకు నాలుక చెరచుట వాయి దప్పుడు
రెండేండ్లకు యేట్లుపోట్లుగా వేసి
నాడు చేసిన శాత నాటితోనే సరి
తోడత నెల్లూరికి తోడక రావద్దుచు

పడమటి సముద్రాలు చాయ పశువులు గదిలె
దక్షిణపు సముద్రం దరిమేరగాను పెన్నవెంట యీ నెల్లూరికి పేరు సాగి కదిలె
పన్నుగా లక్ష్మిదేవి పున్నమపరువడి దినాలు
అరువర గండసిద్ధిరాజు యుద్ధాలు శ్రింగారమున నాయకుల పంపె బొగ్గిట వెంట
కల్గిరి చెరువెనక[4] కానకలు నీడ[5] నీలవర్ణుని మంద నిలిచివుండగా జూచి
పంచగిరి అమ్ములవాడు పడవీటి భావరాజు
వచ్చి ఆవులచూచి మచ్చరంబున కొక బెదుర్లుపెట్టి కొవ్వున నార్చి పోకుండ మందలావుల పొడిపించినాడు
పొడిచిరి యెడ్లు బోయనాయకులు పొద్దుబోయి పాలేలకు పొర్లిపోతాను
యేపెలు అండగొని యెద్దుల వేసిరి కానుగలండగొని కవులావుల వేసిరి
పోట్లు దాకిన యెడ్లు పడి పొల్లాడ గడగిరి కోలలు గజ నారసములు
ఘనమైన యెద్దులకు కందనములు నాటి
శ్రీరామ బాణాలు శిరసులు గాడి

4. చెరువు వెనుక 5. కానుగుల నీడ

గుమ్మడి గింజ అలుగుబు కుతికె
దింపాయ
పరువాతి అలుగులు పక్కలు గాడి
దొనవింటి అంబులు సోసలాయ నయ
యెద్దు రూపము దప్పి
యేదురూప మాయ
యెద్దు వొళ్ళు జూచితే యర్రహేమ
వర్ణ మాయ
వర్ణము లేని యెడ్లు వరణమును బడసె
మూడు భూములు శెయ్యు మూడు
యెద్దులు శెల్లె
అన్యమేలే తీర్థమనేటి ఆవు వఖటి చెల్లె
కావరంబున పూని ఘనుడు సిద్ధిరాజు
గోహత్య పాతకానకు యెరువక
మునుపు
కామధేనువను చంపె
కార్తవీర్యుండు

యెట్టితీరై పోయె యెరుగవా భట్ట?
అట పొట్టి శిరసులు అన్నితావుల
పడగొట్టడా తొల్లి గండగొడ్డట
భార్గవ రాముడు?
ఆరీతి మిమ్ముల అందరిని బట్టి
పోరిలో వఖరినైనా పోనియ్యక చంపి
బద్దిగొర్ల సేయింతుము భాగీరథీ
గంగకు
అయిన తడవాయ గాక అబిల
లోకముల
దైవకట్టడి మీ సిద్ధిరాజుకు
దగ్గర వచ్చి
వదరక పలుమారు వసుధీశు యెదుట
కదలి రమ్మను మీ మీ కలవారినెల్ల"

రాయశ్యంగావళి సిద్ధిరాజుల యుద్ధ పరాక్రమమును ప్రశంసించుట

అనిన రాయశ్యంగావళి
కనుగొని అతసితో కమ్మటి పలికె:
"వోయి మాకు ముందట వోడక నీవు
శాయ బాకీతనము శాయ బొయ్యేవు
గయ్యాలి చాతల గడిచెర మాధనం
యియ్యా బైశహాలి యెట్లాడుతావు?
మరపు వోసారి మరి
సాయ నాయకులు
యెరుగక యేసిరి యెడ్లను మూటి
వేసిన యెద్దులకు యేకాల పడిలరి
చాల పశువులు గలచోట
చచ్చేవెన్ని లేవు

పల్లవ నలసిద్ధి పట్ట భద్రునికి
పుల్లరి వడబడి భూమికిరాగ
వుత్తరలో చిత్త వక్కొక్కచోట
యెత్తుబడి మీ ఆవులు యెన్ని చావవు
యిలలో
అందులో యివి కొన్ని అనుకోను
తగును
అంటువంటి తెగువ నీయందున లేదు
తెడ్డడిగినప్పుడే కొయ్యడిగినట్టు
వదిగి ఆ సామెతై వచ్చె మీ వద్ద
తగిలి పెట్టుమనంగ తగవే స్తిమందురు
తగవు లోపల బొంక తావచ్చె మీకు
అయిన పశువులు యెన్ని? అరయ
ధనమెంత?
మీ మందెమేలమున మిక్కిలిగాగ
గొంకక పట్టిన కోటలో జొచ్చి
వంకదారులకాడ వారి జేరినట్లు
పుట్టిన సీమలో పూరెల్ల మేసి
పెరిగిన యెద్దుల పెద్ద కోడెలను
అరయంగ యేడు వేలు
ఆంపుమనంగ
పల్లవ నలసిద్ధి పట్ట భద్రునికి
తోలి అంపినాడు.....
అందులోపల మంచి అరుదైన వాని
ముందుగా పుచ్చుకో మూటికి మూడు

గుర్రపు పిల్లలకును లేగటావు
నర్రావులను దోలె నాడందులోనె
అందులోపల మంచి ఆవులుగాను
వొప్పుగా పుచ్చుకో వకటికి రెండు
కాక మాతోడను కక్కసాలాడి
మా కవులు వెయ్యి మాడెలు కోడెలు
పుడమీశు కీయక పొయ్యద మంచేను
కడగెలిచి మిమ్మును కదలి పోనీడు
పుసురుతో మా ధనము వొడ్డించి పిదప
యసగంగ రాజ్యానికి యేగుడీ మీరు
పరవుపకారిని పగయేటి కనుచు
తెరగెల్ల మీతోను తెలుపుచున్నాను
కాసేపు మనసు దిలాస చేసుకొని
ఆలోచనను జేసి ఆపైన రండి
ఘనముగా పోరాడగలవారు కారు
గజములు అశ్వాలు కల లొటిపిటలు
భూకంపటం బెల్ల పూని యేతెంచి
పెళ పెళ ఆర్చిన పెదవులు
తడవుచు
అదవుల కురికేరు యాదవులంత
కోట్ల పరియంతంబు కూడిన వేళ
పోట్లాట కుడుముల వేట్లాట కాదు
గద్దరి చేతల గద్దించ రాకు
పెద్దరికాలు మాని పెట్టు పుల్లరిని"

కొమార బంగారము యాదవవీరుల పరాక్రమమును పొగడుట

" విను రాయశ్యంగార! పనిబూని వస్తివి పసిపుల్లరికిని
వివరవంతుడని

అనుపు చదువులు చెప్ప అన్ని
వివరములఁ
ఘనుఁడ నంటివి యీఁడ గర్వించి
యిప్పుడు
యేతావు చదివేవుఁ యేతావు చెప్పేవు
వసపోసినట్టుల వదరేవు గాక
వక్కొక్క విధమున వరసి
చూచినను
చక్కగా వకమాట జవాబు లేదు
యవ్వరని చూచితివి యాదవవరులఁ
వివరించి చెప్పేను వినవోయి భట్ట !
ద్వాపర మేలేటి ధర్మసేనుండు
ఆపద బాంధవుడు ఆ పల్లికొండ
పల్లికొండ యాదవుల బ్రహ్మాది
ముఖుడు
భీమ బలసేనుండు బిరుదు వీరుండు
సార బలశాలి ఆ చట్టువారి
యర్రయ్య
అమిత పరాక్రముడు అర్జునుండు
జనియించె
రేచర్ల గోత్రుండు రణశూరు డతడు
పద్మనాయడు భోగభాగ్యాల పంట
సకల విద్యాకళా సత్కీర్తి ఘనుడు
నకులుండు నాచకూఁచనాయుండు
చూడ
సహదేవు డాతడు సాత్విక గుణుడు
భూదాన సేనుండు పుత్తమరాజు
యేవురు పాండవులే యాదవులును
వేడుక యరగడ్డపాడు కురుభూమి

వీరు ఐ తిరుమండులు వినుత
సాహసులు
అనుచు త్రేతంబున అవని యాద
వులు
రామచంద్రుని వార్త రసికత వినుచు
చతుర్వేదముల కై సాగరంబులను
వెదకి సోమకుని జంపి వక
రూపమునను
చక్కగా రాక్షసుని చంపి కొమ్మునను
వుర్వితా నిలిపెను వక రూపమునను
కనక కశ్యపునిదే కడుపుత్రయ్యలుగ
వనర నఖముల జీరె వక రూపమునను
అల వామనుండై అడుగులు గొల్చి
బలిచక్రవర్తిని పరిచె నొక్కటను
వాడక క్షత్రియులు వైనాన నరికి
గండ్రగొడ్డంటను కార్తవీర్యుణ్ణి
వొండొండె ద్రుంచెను వక రూపమును
జగమేలు ఆ రామచంద్రుడై పుట్టి
వొగి రావణుని జంపె వొక
రూపమునను
ఆ రీతి మిము జంప అఖిల లోకము
లెరుగ
మా రాజు జనియించె మరి సాహసమున
సీతాపతియైన శ్రీరామచంద్రుండు
యీతడే ధరమీద యెంచి చూచినను
యితనికి సహోదరుండు యిన
వంశకులతిలకు
ఆదిశేషుడె లక్ష్మణుడు అతడు
యరనన్న

దశరథ రాజేంద్ర తనయుడు చెప్పిన అంపుదురె శిలావంతులు
భరతుడు గడినుండు పాలేరు గంభీర వార్ధి
అసమాన ఘనుండు అయితమరాజు పుడమి ఆ రావణు పురము యేమి
సుమిత్రా మహాదేవికి సుతుడు పురము?
శత్రుఘ్నుండు భూనాథు క్షేమము పుల్లరిమాట
రమణతో కరియూవుల రాజశేఖరుడు జానకి ముద్రిక చప్పినవెల్ల
భరతుండేలిన అయోధ్యపట్టణము యిచ్చిన పత్రాలె ఇల రాము ముద్ర
దొనకొండ వచ్చిన కంపటి వాయుసుతుండు
వరుసతో శృంగార వనము పూదోట పచ్చరెక్కల చిలుక...లంకయిండ్లు
అంబెట్ల పెద్దమల ఆరుట్లకోన పక్షి నేసిన బాణమే పవనజు వాలు
పశువులున్న కోన పరుణసాల పదిలమౌ నెల్లూరు పట్టణము లంక
ఆరుదుగా అలయించు తుద రావణుడు సిద్ధిత్తుంగ
ఆ మాయమృగము యరగడ్డ
ఘనముగ మీ భూమి పశువుల మేపు ఆ రాత్రి చంపుదుము అందర మిమ్ము
చరుకూరి జగడమే సీతామహాదేవి వదరక పలుమారు వసుధేశు నెదుట
చర గొంపోయిన రావణుడె కదలి రమ్మను భట్ట!
మీ సిద్ధిరాజు మీ కలవారినెల్ల''
కవులెల్ల వెదకంగ కానలో జూడ

రాయశృంగావళి యాదవవీరులను కించపరచుట

''వినవోయి యాదవ వీరుల భట్ట! గుర్రంబు పొడగంటె
పనుపడ మీవారి పౌరుషంబెల్ల గుట్టి కురుకుదురు
మించి మా ముందర మితిమేర లేక వెర్రిగొల్లల బిరుదు వెయివేల గతులు
యెంచేపు సారెకు యెక్కువగాను కలవి లేనివి కొన్ని కల్పించి ఆడ
అడవుల తిరిగేటి యాదవ వరులకు యాదవ వంశంబు యిలగూల్చు
యక్కడి సాహసంబు? వరకు
యాడ పౌరుషము? వుబ్బించి పురికించి వొరుల పడగొట్ట

దబ్బర బుద్ధులు తప్పవుగాక
యిట్టి అనేకులు నీమందలోను
చేటు దెచ్చుకొనేది క్షేమంబుగాదు
యాడ బుట్టినవార్ని ఆడ చల్లార్చి
.... వారు భట్టున గాక
యగ్రద్రోలినప్పుడు యెగసి
యా మిడత
అగ్గిలోపల బడి అట మడియుగాక
అటువంటి చందంబు యాదవులెల్ల
గట్టిగా నీ బుద్ధిగైకొని వినుము
నీచుబుద్ధులు మాని నీతులు చెప్పి
చచ్చేరు యాదవులు సత్యమీమాట
వారు చావగ నీకు వచ్చునా కొంత
వారు లెస్సగ నుంచే వచ్చును గాక
తన్నేలు రాజుకు తప్పొప్పు లేక
మంచి బుద్ధులు చెప్పి మగుడింప
వలయు
యేకులతో బాకులు యెంత చేసినను
నాటనోపునా అవి నలియును గాక
పచ్చిపాలను గ్రాగి పశువుల గాచి
మచ్చరింతురు వారు
మదమచ్చరమున
పేదవాని కోపము పెదవుల తీట
చేతగానిది యేమి చేయంగ గలడు
పూని దీపము చూచి పూనకము లెల్ల
మలుప వచ్చి ఆదియందు
మలగునా యెట్లు
కోపించు నీ మంద గోపాలులెల్ల
చావక పోదురే సమరంబులోన

కదనంబు కేగిన కాటిగుర్రాలు
చదరక జగడంబు చేయంగ గలవె?
పెరుగు పాలును గ్రాగి పెద్దబాకులను
కావళ్లు గ్రమోయంగ కడలేక పెరిగి
బొర్రలు పెంచుక బోగువలె నుండు
నర్ర మానిసులెల్ల ననిసేయ గలరె?
యంత గాత్రంబైన యెద్దులపొజు
దంతిఘటతోడ వుద్ధతి పోరగలదె?
నర్రావుల కదుపు నాణ్యం బెయ్యైన
గుర్రపు పొజుతో కూడంగ గలవె?
యాదవ సైనికులు యెందరేగాని
నెల్లూరి సాహసుల నెదిరించ గలరె?
పొడవుగాగను చెప్పి పొగడేవు సారె
యేమిటికి పొడవులు
యెంచి చూచినను
బూరుగు తానెంత పొడుగు
పెరిగినను
చందనముతో నది సరితూగ గలదె?
యలమి జీలుగు చెట్టు అదెంత
లాయైన
అల మేడకంబాల నాచంగ గలదె?
పాములు బారలు పదినూరులైన
విష్ణువాహనముతో వివదించగలవె?
యలమి దూదికొండలు యెంత
ఘనమైన
అనలంబు వకయంత అణపంగ
గలవె?
మదియించి యున్నట్టి
మత్తేభములును

పొదలి సింహము కూడి పోరంగ గలవె?
ఆరుదైన నీమంద ఆవులెంతైన
పరికింప బెబ్బులి పట్టంగ గలవె?
వదనుండేటి వార బలిమికి
కబ్బి చెప్పుకునేవు ఘనత మీరంగ
వూరక యుండంగ పుబుసు పోదేమొ
వారిని పొగడుదుగాక వద్దన నేల?"

కొమార బంగారము యాదవులను పురాణ వీరులతో పోల్చి చెప్పుట

"వో రాయశ్యంగార! వనరంగ వినుము
సాహస ఘనుడితడు సార్వ భౌముండు
మనసున వాక్కున మరి చాతలందు
అని చేయ యితనికి అమలచిత్తంబు
యేడేండ్లకును సాము చేసేటినాడు
వేట్కతో రణమున వెదకబోవంగ
కడువేట్క బాంధవుల కలసేటి యపుడు
గడినుండి శత్రువుల కదిసేటియపుడు
కడుసాహసుండగు కాటభూపతికి
పుడమిలో యితనికి వడినొక్క దృఢమె?
మంచి గంధము చాల మైనలదు నపుడు
మించి అని రక్తంబు ముంచిన యపుడు
యెంచి పూబంతుల వేసేటి యపుడు
కూడి అంబుల వాన కురిసేటి యపుడు
పంచబాణుని బోలు బడుగులరాజు
యెంచి చూచిన యితనికి
యిదియొక్క దృఢమె?
బసువశంకర బిరుదు పట్టమెక్కే టప్పుడు
పశువుల క్రేపులపై వచ్చునపుడు
దుర్మార్గుడవు గనుక దూషించితీవు
రాయబారులైతేను రాజ సముఖాన
వసుధపై దండెత్తి వచ్చేటి యప్పుడు
కుసువ బాణుండగు గోపాలకునకు
వసుధతో యితనికి వడినొక్క దృఢమె?
శ్రీరామ చరితంబు చెవుల విన్నపుడు
విమతుల ఆర్భాటములు వెసవిన్న యపుడు
తమ్ముల గనుగొని తగ మరియు నపుడు

సమరంబులో రిపుల చంపేటి పరశురాముని తోను పరికింపగాను
యపుడు సరిగ కీర్తింపనౌ సతీ్క్రర్తిపరుడు
అమిత సత్య్రవతుడు యాదవ రావణ కుంభకర్ణాదుల గొన్న
రాజుకు రామచంద్రుని సాటి రణములో
యితని కెంచగ యిప్పుడు యిది యితడు
యొక్క దృఢమె? కురురాజ బలముల కూల్చిన యట్టి
యితనికి సాటిగా యిప్పటి రాజు అల కిరీటికి సాటియగు చూడ నితడు
ప్రతి యెంచరాదు యే పగతురనైన కలగక మధురలో కంసు పొరిగొన్న
కృతయుగ త్రేతాయుగ ద్వాపరములు బలభద్రరాముని ప్రతిబోలు నితడు
యితని యెంచగవచ్చు యెవ్వరికైన నాటి న్యపులను గాని సాటిగా నిటను
కార్తవీర్యుని బట్టి గర్వంబు నడచు నేటి వారలనెంచ నేరంబ యగును"

యాదవుల నమ్మకద్రోహమును రాయశ్యంగావళి అధిక్షేపించుట

"రావోయి యాదవ రాజుల భట్ట! మన్నిల బొమ్మినేడు మందావుల
కారుణ్యముల బల్క కర్తవు గావు జూచి
మీరేమి చేతురు? మిమ్మాడదగదు మన్నె మాకులతోను మళ్ళి తోలించ
వనములోపల జొచ్చి వడి ప్రాకులెల్ల కనుగొని యాదవ కంపిటీలు వచ్చి
చెట్లెల్ల గొడ్డండ్ల చెలరేగి కొట్ట మన్నిల బొమ్మినేనికి మనవిగా జెప్పి
అట్టి కట్టడి దొంగ అందులో నొకడు గోవు గ్రాసము నొప్ప కొదలేని
వారిలోపల జొచ్చి వడి ప్రాకులెల్ల పుణ్యం
జక్కగా నరికిన చందంబునాయె గోవుల రక్షించుకోండి యీవేళ
విలకట్టు నేరములు చింకర్ణ భీమినేడు అడిగినంత ధనము అంపేము మేను
యీలాగు చేయుట యెరుగడు రాజు అవుల నొకయేడు ఆదరించు మనె
మీరు వచ్చినరాక మీరున్న వునికి సకల వస్తులు మీకు సమకూర్చ
అది చూచి మా రాజు అడుగంగ తగదు గలము
గడ్డి నీళ్ళును లేక కారియలాడు వకయేడు మీభూమిని వుండ
గొడ్డ భూమికి తోలుకొని వచ్చునాడు నిమ్మసియు

అని యిట్లు పత్రము అప్పుడే వ్రాసి
పల్లవరాజుకు పంపిన జూచి
యక్కడి గొల్లరాజు వెయెరుగము
మనము
యేమి అవసరమాయ వెయెరిగి
రమ్మనిన

అతడొచ్చి మీచేత అంది కట్నములు
కవులీయ నీమంద కంపటీల తోడ
మా రాజు కొలువులో మరి వేగ నిలిచె
అపుడు యాదవులు మాట్లాడ నేరకను

బూడిద కప్పు నిప్పుకై వడిని
త్రొక్కిన కరువని శేషుని రీతి
చివికి పోయిన కొండచిలువ చందాన

వెడమాట లాడంగ వెర్రులు వీరు
అడిగినంత ధనము అంపేము మేము
అనినంత దయ దలచి అప్పుడవనీశు
చేత నొక్క కవులు చీటి నిప్పించె

మాసీమ నుండంగ మాంచి మాటలును
ఆమీద ప్రళయంబు లాయ మీపనులు
పేరేమొ లొటిపిటల్ పెదవులు
మృదువు

కోరింత పొదలెల్ల గోరి నట్లాయ
తేనెను మా భీమినేనికి యిచ్చి
యీనేల వకయింత లేకుండ మేపి
పాలేటి గడిచేరి బలిమిని మాటలు

ఆడంగ జనులు మిమ్మవు నందురోయి
చావక పసులకు సంజీవియిస్తే

మురగకుండగ బొమ్మ మురిపే
దటంచు
రక్షించువారిని రమ్మని పిలచి
భక్షింప జూచిన పనిలేదు యింత
కరువుబడి వచ్చిన కాలమైతేను
కాకినెపముల యెన్నగా దగు మీకు
కేలింత లాడంగ గెలుతురే మీరు
చెల్లు కాలము మీకు చేరువయాయె
యెక్కడ పోయెదరో యింక
రాజునకు

చిక్కితిరి మీమీద శివుదయ తప్పె
యన్నడు నారదుడు యేతెంచి మీకు
పంచాంగమును జూచి ఫల
మెన్నినాడో
అప్పుడే నీపని యంతయు దీరె
మితి అరమాసము మీద నున్నాది
చిక్కడు దివసాలు చిక్కి
యుండగను
యెక్కడ చాతల యెంతైన జెల్లు
అరమాస మది మీకు అధికమై
యుండ
పనులకు మీకును పాలేటిలోను
కూలునని చెప్పిన గురుతు నామాట
వర మిచ్చినతడైన వధియించు మిమ్ము
యేమిటికి చచ్చేరు యేగశాక కడరో
యిట్టి దుర్భ్రమ మీకు వలవదీవేళ
చచ్చిన ధనమీక స్వర్గంబు లేదు

యిచ్చిన కలుగును యింద్రలోకంబు సగము పుల్లరియిచ్చి సమ్మత పరచి
అలనాడు పంపెద మన్నట్టి ధనము పరిణామ వుండుడీ ప్రజలతో పెద్దలు
వడబడి నంతయు పనగూర్చి మీరు ఆడితే తప్పని అధిక నేర్పరులు
మనవిగా చెప్పికొని మరిమీద దక్కి- పలికితే బొంకని పరమపుణ్యులును
నేడు మా వల్లను నేరమున్నాది పసి పట్టభద్రులు బ్రహ్మని కొప్పి
అని విన్నపము చేసి యసగ బొంకిన పాపము
అభయ మడిగినను యేమిట బాయు?
కరుణ తోడుత మిమ్ము కాచు స్థిరకీర్తిగల మంత్రి తిక్కన
మా రాజు ప్రగడకు
శరణని వచ్చిన మరణము చేయడు అరువేల వరాలు అప్పుడిత్తుమని
శరణాగత బిరుదు జరపినవాడు వొడబడు మిమ్ము వకరైనగాని
మితియు మేరయులేని మిక్కి-లి బాధింపగా వొడబడితిరో నాడు?
ధనము కార్య కక్కి-ర్తిన కరణాని కప్పుడు
మీరు గడించినట్లు మీరు చెప్పితిరి వొడబడి లేదనుట వొగి లెస్సగాదు
మీరు గడించిన మితిమేర ధనము విప్రద్రోహముకన్న
ఆపద కొకవేళ అడ్డు పడనీక విషమైన మేలు
దాచంగ ఆ ధనము దక్కి-నా మీకు? చప్పగా వినవొకో శాస్త్రంబునందు
ధనకాంక్షబడి భూమి దాతురు బ్రాహ్మని సొమ్మును బ్రాహ్మని కిచ్చి
కొందరు ....
అది గానకయ మిమ్ము సామెత చెప్పుదురు స మైన యిచ్చి
ఆడుగంగ రాదు నామాట విని పొండి నమ్మి సద్గతికి''

కాటమరాజు చప్పన్న దేశములను జయించిన మహా వీరుడని కొమార బంగారము చెప్పుటఃు

''విను రాయ శృంగార తత్తరించగ బట్టి తలలను ద్రుంచి
వివరంబుగాను కొంకణ దేశాలు కొట్టి సాధించి
ఘనమైన రాజు మా కాటమరాజు వంకీణి కీల్కొ-మ్మ వరుస చెల్లించె
వుత్తర కాంభోజ వుర్వీశులెల్ల కాళింగ భూమిని కౌలావుల మేపి

వెలయంగ సత్కీర్తి వెలసినవాడు
ద్రావిడ దేశాధి ధరణీశ్వరుల ద్రుంచి
క్రొవ్వు లంచంబుగా కుడిపిన వాడు
మాగధ మాళవ మతిమార కాత్ముడై
మగసింహ బిరుదాంక
మాన్యుడైనాడు

ఘూర్జర నేపాళ కువలయేశ్వరుల
చెల్లగా గుడియచే చెల్లించినాడు
సింధు కాశ్మీరాది క్షితిపాలకులను
గమనించి వారిచే కవులందినాడు
పరగ పులింద భూపతుల నిర్జించి
హేలతో రణభేరి వేయించినాడు
కుకుర కొంకణ భూమి గోవుల మేపి
సకలాభిరాముడై చతుగత మెరసి

సుధేష్ణ చాళుక్య చోడ భూములను
యెదురించు వైరుల యిల అణచినాడు
అంగ వంగ భూమి అవుల మేసి
భంగ ప్రతాపుని పడజంపినాడు
పాండ్య సౌవీరాది పతుల నుగ్గాడి
చాణూర మల్లుల చంపినవాడు
పాంచాల భూమెల్ల పశువులమేపి
యంచ కీర్తులచేత హెచ్చినవాడు
వుభయ విదర్భ విరోధుల నణచి
భుజ పరాక్రమముచే పొలు
పొందినాడు

కోసల కీరాత కుంతలంబులను
వాసిగా మూకల వధియించినాడు

సౌరాష్ట్ర వీరాట సౌర దుర్గముల
నవకోటి బిరుదంబు నడిపినవాడు
మరాట లాటముల మందావుల మేపి
నెర సాహసంబుగ నిలిపిన వాడు
శూరసేన క్షితి పాలకుల గొట్టి
బిరుదు పెండెరము కాల బెట్టినవాడు
మచ్చ కురుభూముల మందావుల
మేపి
చెలగుచు వారితో చెలిమండినాడు
మలయాళ గాంధార మహా
రాష్ట్రములను
చెలరేగి బిరుదులు చెలగించినాడు
బాహ్లిక గాంధార బహు భూము
లందు
బహు బలశాలియై ప్రబలిన వాడు
కర్ణాట తుళుభూమి ఘనతతో మేపి
దుర్జయ రాజుల దునిమిన వాడు
కాశ్మీరపతులను కన్నడుల నోర్చి
భాను తేజుండై పరగిన వాడు
కావ్వీర భూమిని కొలావుల మేపి
నవనాథ సిద్ధుల నయము గన్నాడు
కర్ణాట ద్రావిడ గహన భూములను
కోవరాలుండంగ కూలార్చినాడు
యవ్వరు కదియించి యవరు
కినిసినను
యవరు ఆ రాజుతో యెదిరి నిలిచినను
వాని పోనీయక వసుధపై కూల

పోర నావులచేత పొడిపించినాడు
వడసార మీరాజు వధియింతు ననుచు
కంకణంబుబు చాత కట్టుకున్నాడు
నిలుచుట ముందర నీతియు కాదు
వెలసిన సాహస విక్రమఘనుడు

రాయశృంగావళి, కొమారబంగారము మాటలను అతిశయోక్తు లనుట

''అవునోయి యాదవ అవనీశ భట్ట:
కవితకు పోషణము కలదు మీవల్ల
యేనుగు వక కొంత యెదిరి
పొడిచినను
యీవలావల దూరి యేగ నేర్పరివి
కా సొకటియక కల్లలు నాటి
యీగి కర్ణుండని యెంచ నేర్పరివి
అప్పులతో ఆట లాడేటి నాడి
అతడు కుబేరు డంచనగ నేర్పరివి
గంధంబు కస్తూరి అందనివాని
చందనంబే యని చెప్ప నేర్పరివి
తంగేడు పూవొకటి తల నిడనివాని
వాసవ భోగని వదర నేర్పరివి
పందె మొక్కటిగాని పట్టనివాని
ఆసహాయ శూరుడంచనగ నేర్పరివి
యన్నడు సుఖమనుట యెరుగని వాని
తేవతాసఖుడని తెలుప నేర్పరివి
శ్రీలతో చెలిమిని చేయనివాని
అల మన్మథుండని అనగ నేర్పరివి

పలుకు రూపెరుగని పనికి మాలిన
వాని
వాల్మీకుడని గొప్ప పలుక నేర్పరివి
బ్రహ్మయువని వచ్చి పాడని వాని
తుంబురుతో తులదూప నేర్పరివి
యింత లేకుంటేను నీ మందలోను
యాదవులందరు అవుననుట యెట్లు?
యవరి ముందర నివు యెంచ
బొయ్యేవు
ఖూరె గంపల కాడ పొర్లుదండాలు
వడి ముక్కగా నిన్ను వద్దనరాదు
అయిన నిటువలె యిప్పుడాడెడి
మాటకు
వుత్తరమీయక వొగి నుండరాదు
పిమ్మట దలపోయ వెర్రితనమగును
నెరసాహసాత్మలై నేడు మా
ముందు
సారెకు చెప్పుట జంకు పుట్టుటకు

వుప్పెన కదులునే వుడుత పోతపాల ద్రాగె పొట్ట బట్టినదో
చప్పుడుకు ? అతడెవ్వరి తోను అని సేయగలడు?
సరిసేయ యివి గూబ జంకులు బోడావుల చెన్నయ్యను పొగిడితివి చాల
గాక యూడ పొడిచి గెలిచె ? యెక్కడ
యవ్వాడు సరసుడు ? యవ్వాడు చంపె?
సుకృతుడు ? చెప్పట్ట కత్తులు చెంపశిఖలే కాని
యెవ్వాడో యీ మహిని వెరవక చెప్ప నేటికి అతని చాత నేమౌను ?
చెప్ప ? యరనన్న ఘనుని మహ యెక్కువగ
చెప్పేపు
చల్ల పిన్నయ్యను సాహసుం డనెదవు సరిసేయ యే రాజు సాటికి వచ్చు?
తొల్లి అతడు యవ్వరితో పోరి గెలిచె? పారెడి ఆవుల పట్టనేగాని
ఆతని తమ్ములు అతి శూరులంటివి చేరి జగడ మొకింత చేయగాలేదు?
అటుక్రితం బెవరితో అని చేసి చట్టు వారెర్రయ్య సాహసుడంటివి
గెలిచిరి ? మొదలు చట్టుగల్లు మొనలపై
నిలుచునా?
వారివద్ద జాంబలివాడ సంతతి భట్ట ! నాచకూళ్ళ నాయని నాయము
పరికింపగా జమిడి పంబను వాడు చెప్పేవు
పోటు బంటని చాల పొగిడితివి నీవు కొంచెపు బండ్ల నెంచ కొదవయు గాదు
సాటిగా యవ్వరి చంపినాడతడు ? అతిపరాక్రముడని ఆయితమ రాజు
బొల్లావు నెక్కువగ పొగడి చెప్పేవు సారెకు మాతోను చదివేవు ప్రజ్ఞ
బొల్లావు మునుపేడ పోరిలో గెలిచె అతడు పాహసి యైతె అట చెరుకూర
మసిలినేని పుత్రుడు మన్నీడు పోలురాజు నొసటి పోటును దాకి
బీరినాయడు మర్రికి తలకడగ మందలో జెల్లె
అసహాయ శూరుడని అతని తండ్రిపగ తీర్పక తానెందు బోయె?
జెప్పితివి యెక్కువ సంపదల యలమంచి
పుట్టిన అయిదోనాడు పొలిసె పోయి
తలిదండ్రి నాడు రావెరచిన వాడు నేడు రావెరచు
నాడె గైకొని పెంచె నందుల సిరిదేవి పుత్తమరాజును హూని చెప్పేవు
తల్లి చన్నులపాలు తనివార యెత్తు సొగటాలాట యెరుగని వాడు
గుడిచెనా? తల్లి తండ్రులవద్ద తగ పెరిగి నాడో

తన కడ గెలిచితే దగ్గరవచ్చు కరియావులన్నను ఖడ్గస్థు డందువు
అనువు గాకుంటేను అటు మళ్ళి పోవు వోరుగంటి జగడాన వొకనాడు
బుద్ధి పోవిడి దుష్ట బుద్ధులు దలచి పిలిచె
అనిలోన బడి చావ అతనికి నేల? వోరుగంటి మూక నొకనాడు గదిమె
పోచమ్మ ముమ్మయ్య పొగడితిందాక శారికకు దెలువను శాస్త్రమున్నాదె?
వే చూపు మెక్కడ వెలసి రనిలోన? పెద్దరికములు జెప్పి ప్రేలేవు గాక
పలుమారు లాతని బలము చెప్పేవు తరచు వదరక ధనము సరగున
లోట చేత్తామని లోకంబునెరుగు పంపు"

కొమారబంగారము యాదవవీరుల పరాక్రమమును పేరుపేరున ప్రశంసించుట

"రాజుతో పలుమారు రావోయి వరుసతో మీపురి వద్దనునిలిచి
యెదుట ముయ్యేడు దినములు ముట్టడి వేసె
రాజుల చెప్పేను రాయశృంగార! అతడు చేసిన చాత అది నాటలేదొ?
యే రాజు సాహసుడు యే రాజు ఘనముగా నలసిద్ధి ఘనుడన్న మాట
ఘనుడు? అస్తవ్యస్తుండు అతడని చెప్పనేల?
యే రాజు పుణ్యాత్ముడు? యెరిగింప దండు గూడిన యపుడె తలచూప
వోయి! వెరచు
క్రొవ్వూరగా బలిసి కొలువ యరసిద్ధిరాజును యెన్నకుభట్ట!
గూర్చుండి యెక్కడ పొడిచెను? యెక్కడ
జగజంపు మాటచే చాటి పల్కెదవు గెలిచె?
సొరిది సమ్మతముగ సోమరుల నెల్ల కదిసిన చిబోతు గాంభీర్యమేను
యేల చెప్పెదవీడ యెక్కువ చేసి? నలసిద్ధిరాజును తలపకు భట్ట!
మతిమాల సుజనుడని మరిమరి యెడమచేయి కుడిచేయి యెరుగని
పొగిడేవు వాని
మనుమసిద్ధిరాజు మరియెన్న తగదు కొని యాక పొగడుచు కొండ
దశరథ రాముండు తన పౌరుషమున చెసెదవు

పాపసిద్ధిరాజు ప్రజ్ఞ చెప్పకుము
జగద మింతెరుగడు సాహసి కాడు
నీతిమంతు డటంచు నీవు చెప్పితివి
యేరీతి యెరుగని యేకాంత మతడు
పిక్కతో చేసిన పిశైన పాయ
కొమర సిద్ధిరాజు గుణమైనవాడు
పలికితి సభలోసు పలుమారునీవు
కల్లలాడితి భట్ట కావరంబునను
రాయబారాసకు రాజని వస్తివి
పోరు పొందెరుగవు బుద్ధేమి లేదు
తిక్క యెత్తెనొ లేక దెస తప్పినావొ
బలుపైన భూతము పట్టెనో నీకు
పైత్య మెక్కెనొ లేక భ్రమను
గొన్నావొ

యెప్పుడు చాదస్త మేమైన కద్దొ
పాడి గాని మాట పలికేవు గాక
వొప్పిన మాటయు వొకటైన లేదు
బ్రహ్మ రాక్షసి నిన్ను పట్టెనో లేక
తడబడ నేటికి దగ దొట్టినావొ
రాజశ్యంగావళి రమణతో నీవు
తగవు వివేకము తప్పి తిరిగేవు
యేల యీలాగున ప్రేలేవు భట్ట!
ప్రజ్ఞలు యిచ్చట పని సేయరావు
కడుక్రొవ్వి మాతోను కచ్చకు రాకు
చెడ కారణము మీకు చేరిక యాయె
మునుపును మీరును మూర్ఖులని చాల
మమ్ము నడుగ వారి మనముల నడప
మరి మేము కోటపై నెరయ దండెత్తి
లావులు మెరయించి లగ్గల కెక్కి
పట్టణంబును కొల్ల బెట్టేటినాడు
నీ రాజు రాలేదొ నీవపుడు లేవొ
బలిమి చెడిపోతిరో పరిజనము లేదొ
పోయి బంట్లును దండు పోయి
రాలేక

సిద్ధిరాజుకు మొదలు సిగ్గింత లేదొ
కోరి చేతుల కూర కోయ బోయితివొ
మదియించిరోచూడ మది దప్పి
నారొ

వరుసతోను నగళ్ళవారు దోచంగ
పొంచులు నున్నారొ ప్రొద్దులు గూక
చెలగి మీపట్నంబు చెరుకూరు సేయ
పగ నిర్వహించని బ్రతుకది యేల?
కటకటా క్రిందు మీదు కానవు గాక
కుటిల బుద్ధులు మీకు కొరగావు భట్ట!
వడముడిగా జొచ్చె వాంతి వెళ్ళంగ
మరియును వినవోయి మా మందలోను
మిన్ను చెడబడ నురిమి మీద
వచ్చినను

అరచేత ఆచేటి అధికు లున్నారు
సిద్ధుడాతడు పరశ్రీ వర్జితుండు
వితరణ కర్ణుండు విఖ్యాతి పరుడు
మతిమంతు లెంచగల మంచి సజ్జనుడు
పుణ్యాత్ముడగు పెద్ది భూపాల
సుతుడు

కాంతి చంద్రుండు మా కాటమరాజు
యెరగవా వో భట్ట? యిఖ వక్క
మాట

యెరుక మరపు లేదు వెన్న పగ యాదవరాజును యెంచిన చోట
వారికి యెంత వానినైన యేపణగించు
యెన్నండు చూపండు యెన్ని బలము చెప్పేదు భట్ట నిలిచి
చూచినను మా యెదుట
చేతప్ప వాతప్ప చెదరని గుండె యెద్దులే చాలు మీ యేనుగుల చంప
పిరికి కండయు లేని బిరుదు సలుగు పెద్దులు మిమ్ము సమయింప
రాహుతుడు జాలు
కాటమరాజుతో కలియుగములోను బొల్లావు మీరాజు పొరిగొనజాలు
యవ్వడు రణభూమిని యెదిరించ దిక్కులు చూచేరు దెసదప్పినారొ
గలడు! పలికిన నూటకు ప్రతి పల్కలేవు
డాకతో మారాజు టముకు సేయంగ వున్మాదమేమైన వున్నదో యేమొ
దక్షిణదేశంబు తల్లడంబందె దిమ్ము తలకెక్కెనో దెసదప్పినావొ
పాకనాడు చెదరె పలినాడు వణకె కటకటా! పుల్లరికా నీదు రాక?
గౌడదేశంబెల్ల కళవళమందె యరుకగల రాజు మా అయితమరాజు
ములికి నాడంతయు వులికిపడె నాడు అర్థి కల్పకము మా అయితమరాజు
కాకినాడంతయు కాకిపారాయె కొట్టి పగవారిని గుట్టలు పెట్టు
కంచి భయంబందె కటకము జడిసె అజి నుత్తముడు మా అయితమరాజు
గుత్తి రాజులకెల్ల గుండె దిగులాయె ఆయితమ రాజుకు అతికూర్మమరది
చంద్రగిరి రాజులకు చింత ఘనమాయ పుణ్యవైభవశాలి పుత్తమరాజు
ఆదోనిరాజులకు మోదంబు దప్పె పున్నమ చంద్రుండు పుత్తమరాజు
ధేనుకొండ రాజు పెద్దరికము లుడిగె భుజ పరాక్రమశాలి పుత్తమరాజు
కాటమరాజును కడు జెప్పినపుడె కొప్పుకొండ భూమి కొదవలేకుండ
కడుపులో పిండాలు గజగజ వణకె కడు సాహసంబున గవనిలో జొచ్చి
చెలగి మా రాజును చెప్పినచోట భీకరంబుగ బట్టి బెబ్బులి గొట్టి
భూమెల్ల మంచువలె భోరున గప్పు బబ్బరించగ గవని బయటకు దెచ్చి
పెద్ది భూపతిసుతి పేరన్న యపుడె కొంకుల గాలాల గుప్పించి పట్టి
వెన్నిచ్చి మన్నీలు పెన్నబడి చనిరి వీరన్న కంబాన విరిచి కట్టించె
వలురాజు మనుమని వార్త విన్నపుడె అట్టి సాహసుడు మా అయితమరాజు
వాగర్తి మేరగా వలసలు దీసె భూసురాశీర్వాద పుణ్యాత్ముడగును

పుత్తమరాజు తా నుక్కు కంబమును
వైనాన తన్నెను వగి నొక్కనాడు
కక్కసపు వైరుల కడుపులు చించి
చనగిన పగవారి చర్మము వొలుచు
గబ్బి విరోధుల కండలు చెండి
చెండాడి రాజుల చెలరేగి పొడుచు
రట్టడి పగవారి రణమున ద్రుంచు
ఖట్టైన పగవారి బలము నుగ్గాడు
కుచ్చితపు రాజుల గుండెలు పొడుచు
సిద్ధిరాజుల బలము చీకాకు పరచు
పుత్తమరాజొకడు పోరిలో సిద్ధి
భూవరు దళమంత పొరిగొన జాలు
యరనన్న పౌరుషము యిటు విను
భట్ట!
రాజు తమ్ముడును విరాజుల దిగులు
కలనైన శంకను గననట్టివాడు
పదివేలకైనను పదరనివాడు
లక్ష్యపెట్టడు నూరు లక్షలనైన
వొరసిన రాజుల వొక్కలాగునను
దుర్మార్గులను బట్టి తృటిలోన
ద్రుంచు
సమరంబు చేసేది సమయంబునందు
ఆడిన మాటను ఆడని రాజు
నిర్మూలముగ జేసి నెల్లూరునంత
రమ్మన్న వచ్చును రాయశ్శంగార!
వెస నొక్కమాటను వినవోయి భట్ట!
కడగొట్టు తమ్ముడు కాటభూపతికి
ముమ్మయ్య యనువాడు
మొనసినవేళ

కెరళి మూకలనెల్ల కిటకిటపరచు
వెన్నిచ్చు సేనల వెనకంజవేసి
సమరంబులోపల చంపేనుగాక
విడుచునా వూరక వీరుండు రాజు
భట్టునని వచ్చేవు బంధుల పిలిచి
పారిపొయ్యేవారు భట్టు ననదగునె?
భట్టావుల వల్లభన్న పౌరుషము
వినుమ
యేనుగు ఘటములు హేరాళముగను
యెత్తి వచ్చినగాని యెల్ల యేనుగుల
సింహంబు కైవడి చీకాకు పరచు
మరలి సంగరవీథి అరుల సాధించి
అవలీలగా వొడుచు ఆ రాజ
ఘనుడు
అతనికంటెను ఘనుడు అతి
విక్రమమున
కలిగి వెలసిన వాడు కరియావులన్న
వాలి సుగ్రీపుల బాహావిక్రమము
కలిగి వెలసిన వాడు కరియావులన్న
గజరాజుకంటెను భుజపరాక్రమము
కలిగి వెలసిన వాడు కరియావులన్న
చక్కనివారిలో చక్కనివాడు
బిరుదుల గన్నాడు పేరెక్కినాడు
తోరంపు రత్నంపు తొడవులవాడు
మీరిన వైరుల ధీరత మెరయ
వనరంగ యాదవ వంశంబు నందు
కలియుగ భీముడు కరియావులన్న
రట్టడి తనమేల రాయశ్శంగార!
గట్టిగా యిటువిను గర్వంబుమాని

యేల శంకిల? వీరులు యెదిరిన గాని
కాలాంతకుండగు కాటమరాజు
దమర త్రిశూలంబు తగ మూడు
కండ్లు
కల దేవుడెంచ మా కాటమరాజు
తగ శంఖ చక్రముల్ ధరియించినట్టి
కరివరదు డెంచ మా కాటమరాజు
వర్ణింప యాదవ వంశంబు నందు
కర్ణుడౌ యావిని కాటమరాజు
అర్జునుకైవడి అరిపీర వరుల
గర్జించి గెలుచు మా కాటమరాజు
కండె తుండెంబులు గాజేయు ననిలో
గద్దించు రిపుల మా కాటమరాజు
పాండునందనులతో ప్రీతి యనవచ్చు
రణశూరుడైనట్టి రాజశేఖరుడు
వినుతి కెక్కిన బాహు విక్రమోన్న
తుడు
తనరు షోడశమహాదాన వినోది
వినయ భాసురుడు వివేక
సంయుతుడు
అతుల ప్రతాపి మహా ధైర్యశాలి
దురిత దూరుండు బుధ
తోషితేంద్రుండు
శాస్త్రపాత్రుడు సర్వశాస్త్ర
కోవిదుడు

నిఖిల సమర్థుండు నీతిపాలకుడు
కాంతి చంద్రుండు మా కాటమరాజు
పొట్ట కావరమున పొదలి యిచ్చోట
భట్టనంచును వచ్చి పలికేవుగాక
వొకని కిరీటంబు వొక పౌరుషముగ
వొకని మా ముందర వొక కొండ
చేసి
పూని చదివెద వీడ పొద్దేమి పోద?
అందెల బండివలె ఆరడికి సైచి
నిందలు పల్కను నీతియా నీకు?
టక్కులు నిక్కులు టక్కరి
మాటలు
ఆడకు మూర్ఖతను అటు చాటుకొనకు
హరికి ఆదరువై అవనిలోపలను
గురుతుగా వెలసిన గొలలు మీకు
పాదుకొని సంపదలు ప్రఖ్యాతిగాను
యదువంశమౌటను యరగవా భట్ట?
యవ్వని ముంగల నీ ప్రజ్ఞలెల్ల
దవ్వుగా నలసిద్ధిధవు దెలిపెదవు
పేరు సిద్ధిరాజు పెద్దరికమేగాని
యేకాంగి జగడము యెక్కడ చేసె?
పొడిచేటి మావద్ద పొగడకు భట్ట!
బంటుతనముల నీడ పచరించబోకు

రాయశ్మంగావళి యాదవులను గేలి చేయుట

"ఏవోయి! యాదవవీరుల భట్ట జనసమ్మతంబుగా చెప్పెదబుద్ధి

సారెకు మాతోను సామ్యము లేల? పశువుల తోడ్కొని పోయి
సామంత దేవుడని సరగ బెదిరింతు భూములను
బేతాళు డగుగాక భీతేమి మాకు? కసవు మేపినయట్లు కాదు
గట్టిగా నీబుద్ధి గైకొని వినుము కయ్యంబు
నదియ్రర మంటిపై నడచెనో యేమొ బాస పత్రాలిచ్చి పండిన చేలు
య్రర పొర్లాడదా య్రరమంటిలోను? గాసిపుచ్చినయట్లు కాదు కయ్యంబు
సాముచేసిన వారు జగడంబు చేస్తె అడవుల కొండల ఆవుల మేపి
యీమహి జనులెల్ల యేడ గడిసేరి యున్నట్లు కాదు
బ్రతుకుదురు కయ్యంబు
అలనాడు సాము సేయగ యాలదవుతో సిద్ధిరాజుల భూమి చెలరేగి మేపి
కౌలువన్నట్లు కాదు కయ్యంబు గద్దించి పడునట్లు కాదు కయ్యంబు
బలమి పీనుగులై రిపులు సమసినపుడు చెలగి మాటలె కాని చేతనేమౌను?
కలహమాడినయట్లు కాదు కయ్యంబు మాధవుడు నలనన్న మాసాటి కాడు
అన్నదమ్ముల రాజ్యము అది క్రుంగ మా రాజు జగడాన మీరు చాలుదురే?
ద్రొక్కి మనసున వారిధుల్ మరి దాటవచ్చు
ఘనత నెక్కినయట్లు కాదు గనుకొని కాలువ కడు దాటరాదు
కయ్యంబు మాటలే పోట్లైతె మదగజము చంప
తలపొలములో బెదరి నిలబడ్డ గోవు యీచెలు కత్తులు యేల గడింప?
కలవిలుచుకున్నట్లు కాదు కయ్యంబు పొడువు పొడువుమన్న మాటె
అవుల కాపరివి అటు పాలు నీళ్లు పోటులై తాకితే
కలిపి త్రాగినయట్లు కాదు కయ్యంబు కడనుండి సేయరా కయ్యమెంతైన
మురిపాలును జున్ను ముద్దలు చావడికిని రాక సమరసం బగునే?
మెసవి వివర మించుకలేక వెర్రివై నావు
గ్రుక్కిన త్రేపుట కాదు కయ్యంబు రచ్చలేటికి నీవు రాజు నేరిచితే
చేసిన వెన్నల సెగపొంత కాచి యిచ్చవచ్చిన ధనము యిత్తురు నీకు
కాసున కమ్మట కాదు కయ్యంబు పొర్లింపు మాటల పొర్లబొయ్యేవు
గోవు లావుల పాలకుండల నించి కురుచ బుద్ధులు నీకు కూడునే రాజ!
కావళ్ల మోయుట కాదు కయ్యంబు చుట్ట చుట్టుక యెంత నుడిగిన పాము

పుట్ట జొచ్చేటప్పుడు చట్ట నెత్తింతుము సర్వదా చూడు
పొడుగారవలదే? యరనన్న మీవద్ద యడబాయ దివిని
దూతాన మీరెంత దురుసు లాడినను నరిగాలు నానించి నప్పటికి గాని
నేర్పుతో బల్కుడీ నెల్లూరి ధనము వొప్పింపంగ తలపరు మీరు
నృపులతో యింత చేసినగాక యెటువలె
గొల్లమంద బుద్ధులు కూడ నుందురో!
వికృడను పుల్లరీయక మీరు పొగులు
గుట్టుతో మా ధనము చుండెదరో!
గురి తీర్చుకుంటె పంతాలుమాని మా పైక మిచ్చెదరో!''

కొమారబంగారము రాయశ్యంగావళిని దూరుట

"మేలుభళా! భట్ట! మెచ్చవలె నిన్ను యేవూరు సాహసంబు? యేవూరు
గాలి జముదాడివలె కరము వదిరేవు రాజు?
యింక నీ బుద్ధుల యేల చెప్పేవు? చేబాసి మాటలు చక్కనేర్చితివి
బొంకులే వుగ్గుగా పోసింది తల్లి యాచకులకు పరియాచకుడగుచు
వంకర దండాలు వడవడ మాటలు చూస్తిమి నీయందు సుకృతము లేదు
మాకు కానగవచ్చు మరియేల చెప్ప ఆ సాదిగాని వలె ఆప్పటప్పటికి
అదిగోను పులి అంటె అదిగోను తోక మూస్తు తెరచుచు వత్తువు మురిపెమే లేక
కానవచ్చే నంటి కడు నేర్పుతోను
సిద్ధిరాజెచ్చట? సేనలు యాడ? బ్రహ్మపురివాడలో తమ్మిదొరసాని
వచ్చె యీశ్వరు దండు వచ్చెడు యెమ్మెలు యెత్తులు యిచ్చోట
నంటివి చెల్లవు
వూరకే పొగులుచు వూగులాడేవు యే తావుమాటలు ఆ తావునందె
అవనిలో యేలాగు అగ్ని రాజెడును? చాతకాని వాదాలు సైచవు మాకు
వెర్రివిగాని వివేకంబు లేదు వదుకూతల నిట్లు వదరకు
సారెకు సిద్ధిరాజు సాహసుడనుచు మనుచు
ఆరూఢి జెప్పేవు యాదవుల యెదుట చదువు చెప్పిన గురువు చాటడా నీకు

వుపదేశ గురుడైన వాగి చెప్పలేదొ? పుల్లరేడది భట్ట? కల్లలాడితివి
ఱెప్పక యుండంగ చెడు గుణము పల్లవ నలసిద్ధి పంపెను నిన్ను
పీకు సద్గుణుండని చాల సభవార లెంచి
తప్పించగాలేరు ధరనెంతవారు చదువుల శారదను చాలినావెందు
సజ్జనులకు బుద్ధి సరిజేయవచ్చు చదువ నేమగు? సెలవి సత్యంబు
మూర్ఖుల దెలుపను ముక్కంటి లేదు
వశమె? అంధుని బోలినట్లైతివి నీవు
వదరుబోతులు యెంతవారి వద్దనైన మంచివాడ వనంగ మహిపతియొద్ద
ప్రాప్తంబు లెరుగక పడుదురు భువిని కొంచెపు బుద్ధులు కొరగాపు భట్ట
భూసురాశీర్వాద పుణ్యులౌవారి ప్రల్లద మాడేవు పుల్లరి యనుచు
దూషించువారును దుర్గతి పడుదురు చెల్లదు నీ ప్రజ్ఞ చాలించు మికను
భయమెరిగి నీతులు పలుకంగ నెల్లూర నుండంగ నీతి గాదనుచు
వలయు పల్లవ నలసిద్ధి పగగల్గి పంపె
పట్టభద్రుండైన పశుపతి యెదుట అంపిన వస్తివి అస్తవ్యస్తుడవు
మొట్టె గోడిగవలె మిట్టి పడియేవు కాక కంపటులు మీ కైరగాండ్లనక
రాయబారము మాడ రారాదు భట్ట! పసుల పాతరలోకి వస్తివిగాక
నీతి మాటొకటైన నేర్చుకోవద్ద? పసువులు ద్రొక్కని పారిపో భట్ట
కాకర కాయలు కడుపెద్ద కాగ పయ్యావు తొర్లించి పడద్రొక్క
చేదు యెక్కువౌనట్లు చెలగె నీగుణము పొయ్యిని
గాదకొని రోషాలు కొప్పరించుకొని చయ్యన నొక దిక్కు జరుగుమా
ఆదలంచ వచ్చేవు అంత కంతకును భట్ట!
దురుసు మాటలవేమి? దుర్భాష లేమి? సిద్ధిరాజునకును బుద్ధేమి లేదు
చలిచీమ గరిచిందో? జన్ని బుట్టిందొ? వద్దని చెప్ప మీ వద్ద ధృతిలేదు
వులికి పడుచున్నావు వొక్కొక్కవేళ పెద్దవాడవె కాని బుద్ధింత లేదో?
కూతులు పంతాలు నిక్కులు నిన్ను
దొర్ల సరసనుండి దొరసితినందు గబ్బి పగనేరిస్తివి
బర్ల కాపరి కావు భట్టువుగాని అర్హుడవు గావంచు ఆవంత గూడ
వెర్రెత్తికట్టుల వెక్కిరించేవు చేపట్ట డెన్నడు సిద్ధిరాజు నీమాట
తర్లిపో నినెత్తి దయ్యము గొట్ట

యీశ్వర పుత్రుడని యెంతురు జనులు
కాసుకు కొరగావు గైకోరు నిన్ను
పూజమానుండవై రాజువద్ద వుండ
బాధ్యుండ వనగావు అబాధ్యుడవె గాని
యీడ ఆడని దిక్కు లింతియే కాని
యన్నడు యింతేసి యెరుగము మునుపు
యరసిద్ధి దళములు హేరాళమనుచు
వెరపింప వచ్చేవు వేసాల భట్ట
మందలించగ నేల ముందుగా నిన్ను?
నూర్లు ఆ పై పది నూర్లు లక్షలును
తర్లి రమ్మనకుంచె తలి దండ్రు లాన!
యెందరు వచ్చిన యేమి చేసేరు
మండలాధీశుని మాధవుని బలములు
అమిత విక్రమ శాలులు అత్యంత బలులు
సమరమన్నప్పుడే సంతోష మగును
కొల్లకాండ్రడ మూక కోటానకోట్లు
పల్లవల రాజుల బలము లెంచెదము

కాయకున్న పెద్ద కమికెమున్నాడు
దగ్గరికి పోవంగ ధైర్యంబు లేదు
దూరాన బెట్టిన తురాయుల దండు
అలకోల పెట్లకు ఆగదన్నట్లు
ఆశవచ్చిస వారు చేసేర రణము
పోటు మాటుల నెన్నో పోనేర్చు కొంటివి
వారిధి జూములు వర్షించినట్లు
హేరాళముగ వచ్చి యేమి చేసేరు?
అగ్నితాకు నిమిత్తము అడలి రణభూమి
ఆగ్నితగులుబడి అడవంతగాలు
అంతటి వారు మా యాదవుల నగ
సంతతి రాజుల సమయింప గలరు
యదువంశ తిలకులు యాదవ పుణ్యులు
అదరు గుండెలులేని అసహాయ వరులు
బెదరించ వచ్చేవు బెబ్బులి వలెను
తిమరక నెల్లూరు తిరిగిపో భట్ట!"

రాయశృంగావళి సిద్ధిరాజులను పాండవులతో పోల్చుట

"ధనమది యంతమాత్రము గొల్లరాజ!
తగవు దప్పితి గాక ధనముకై నీవు
ధనముకై మీతాతలు చావబోదురుగాక
అట్టంట యేమంట యాదవరాజ!
మంచితనంబున మా భూమికి వచ్చి
పశువులు మేపితిరి ప్రఖ్యాతిగాను
గోగణము మేపితిరి కొదవలేకుండ
అందుకు సహాయించె నల సిద్ధిరాజు

అదియైన దలపవు యాదవరాజ! కొమర సిద్ధిరాజును గృహస్థు
అన్యాయ మగునీది యాదవ రాజ ! డందురు
సత్యముగల సిద్ధిజన పాలుమీద సహదేవుకంటెను శాస్త్రజ్ఞుడనుచు
స్వామి ద్రోహము తోడ సణిగితివి పాప సిద్ధిరాజును ప్రజ కొనియాడు
గాక అయిన ఆ పాండవులు అయిదుగురి
యిక్కడ అక్క డ యవరు చూచెదరు కంటె
యీశ్వరుండును నీకు యిచ్చెనో లేక పాటి సేయగవచ్చు ప్రభువు
ధర్మ మింతయు లేదు తగదు మీ సిద్ధిరాజు
బుద్ధి ఆ రాజుతో సాటి లేరు యెక్కడను
ప్రల్లదమాడంగ పౌరుషం బగునెఁ బయిసి మాలును నీకు బాగులేదింక
పాండు భూవరు సుతులు మా రాజు చేజిక్కి మరియును తిరిగి
పరగ నందరును యెక్కడికి పోగలడొ యీ
ధర్మజుకంటెను తగ బుద్ధిశాలి గొల్లరాజుఁ
నలసిద్ధిరాజును నమ్మజాలుదుము పగచెడి మందల పారెడుగాక
నకుల నందనుకంటె ప్రకట చలము శాయక ధనము
విక్రముడు చెల్లించురాజ!''

ఎట్టియ్య నెల్లూరును ముట్టడించుటను, పద్మరాఘవుడు
కుందమాదేవి చిలుకను కొట్టుటను కొమారబంగారము
జ్ఞప్తి చేయుట

''పాలిలో పాలిగెల్చి ప్రజల అన్నరో! వో యావులన్న! ఆలింపు
మెప్పించి లేక లేకను గల్గె లోకరక్షణము
మలిదేవి వెంటను మందావులుండ పాలిలో పాలిగెల్చి ప్రజల మెప్పించి
కడు పట్టభద్రుడు కాటమరాజు అరుదెంచినావు మహానందమనగ
కొలువు తీర్చియు రమ్ము తమ్ముండ! యయ్రయ్య!
దాను కూర్చుండగాను అనిపిలిచి
అంతట యేమని యయ్రయ్య పలికె ఆవుల ప్రేమించి నందుకు నేడు

మన్నెదుర్గాలను మరి పొడిపించు
ఆవుల వ్రేయించినందుకు అరువై
ఆరు కరపట్నాలు అటు పొడిపించు
ఆవుల వ్రేయించి నందుకు ముందు
పసుల వ్రేసిన వాని వ్రల్లద మడపు
ముమ్మారు సెలవిచ్చె తమ్ము
డెర్రయ్యకు
వ్రేలి వుంగరము ఆనవాలుగా యిచ్చె
ఆనవాలందుకొని యర్రయ్య అంత
రథసప్తమీ తిధి రవికి పొంగళ్లు
పెట్టించ వలెనని పెన్న వెంబడిని
పచ్చాకు పందిళ్లు పంపించె నతడు
పాలతో పొంగళ్ళు చాల చేయించి
సూర్యునికి చెల్లించి
సూర్యోదయమున
జమిలి మందకు నడుమ
జయభేరి వేసి
సమనేడు కోటుల సంకె ధేనువలు
మిడుతల దండుగా మీరి ఆమందలు
అన్ని నెల్లూరిపై మిన్నంది కదలె
నేల పల్లెలు బెదరి నెల్లూరు బట్టె
వలురాజు మనుమని వార్త విన్నంత
వాగ్రు మేరగా వలనలు దీరె
పెద్దిరాజు కొమారుని పేరు
విన్నపుడె
పెన్నబడి రాజులు వెన్నిచ్చి చనిరి
ఆరిగెలును మేసె అగిసె గోరాడె
పండు తొగెలు మేసె పనన కోరాడె

నిత్య వెయి పుట్టేటి నిమ్మ గోరాడె
పరువుగల సంపెగలు
పరగంగ మేసె
ప్రొద్దు వెయి పుట్టేటి పొగడిత గాంచు
బొడ్డు పల్లెలు మేసె బోడావు లిలను
నల్లమల తోటలు నర్రావులు మేశ
బుల్లిని అల్లము పురుల మేపించి
కోసేటి రాజనము కొయ్యకరికట్టి
వేసేటి కుప్పలు వేయకరికట్టి
యెండువరి ప్రొక్కించి పండువరి
మేపి
వేమాల బావిలో వేనీళ్లు చేది
నలసిద్ధి చూడగావలెనని రాజు
కూర్చు తమ్ముడు తెలిగుడారు నెత్తి
కోరుడు మేపియు కోటపై రాగ
కుందమాదేవుల కూరిమి చిలక
వోడబేరి పంపిన వొప్పుల కుప్ప
వడపప్ప బెల్లము వరుసగా మేపి
పంజరంబున చిల్క-పదిలము సేయు
బంగారు గొలుసులు పరగ తీయించి
చిలుకను పంపెను వెలి కుందమ్మ
చిలుక పలుకులకును చిత్తాలు మండి
వేలుపు ధేనువులు విసవిసలాడె
పసిభాష తెలిసిన పరమ పుణ్యుండు
యీ రాజు చెలికాడు యీ
రాజుమరిది
పద్మనాయడుచూచి పరగ విల్లందె
నాయడు వింటికి నారి యెక్కించె

పిదిపట్టు ముత్యాలు పదివేలు సేయు చలమకులమున బంటు చట్టువారి
యెకుపట్టు ముత్యాలు యభ్రయ్య
యేడువేలు సేయు చిగురు మామిడిమీద చిలుక
తలగడ ముత్యాలు ధగ ధగ మనుచు దోలించె
సూర్యుని ఆ వింట చూచినట్లుండు యెగుర దోలిన చిల్క-ను యేసె
చంద్రుడు ఆ వింట జ్వలియించు రాఘవుడు
చుండు చిలుక బాణము తాకి సిద్ధిరాజు
భ్రమానువిల్లు గాదు మరి భూతవిల్లు నగర
పోలురాజు బాణము పొదివెళ్ళదీసి భ్రాలె కంబాన ఆ బాణముతోడ
వాలాడి బాణము వంకలు దీర్చి బాణము తీయించె పట్టపుదేవి
తన తమ్ముడును చౌదంతి యేనుగుల చిలుకయు మూర్ఛిల్లె ఆపువరి కట్ట
జగ జంతు క్రోల్పులి సామంత వెంబడి చిలుకను వెస పారవేసి
గొల్ల బాణము తన నగర భద్రంబు చేసే
చట్టువారెభ్రయ్య సరగున బిలిచి వింటికోల రాక కాని విడిదికి రాను
రావోయి తమ్ముడా: పొదికోల రాక కాని బోంచేయరాను
రమ్ము యభ్రయ్య: తూరుపు తెల్లవారె తార పొడువంగ
పండ్లకు వచ్చిన పక్షులై తేను పడమట పొద్దుగూకె బ్రహ్మాదు
యింతకు వచ్చేన యెటొ లెరుగ
పారిపోవు పైడిగుబ్బల గొడుగు
పోర వచ్చిన చిల్క- పోక నిలిచింది పద్మరాఘవుడు
శృంగార వనములో చిగురుమామిడిని పారటిగె గదలి వచ్చి నిలచెను
చిలుక భ్రాలినది కూర్చిన యట్టి చక్క-గా దూరాన సర్వేవల్లి
చిలుక గవనివద్ద
వెయ్య పంతముగాదు చల్లవారి గోసంగి చమిడినాయని
వెలయంగ మనకు బొమ్మ
కోటి గోపకులచే కొవ్వున నార్చి తూరుపు కొత్తకాన తూగుటయ్యాల
చెప్పట్లు కొట్టించి చిలుక తోలించు ఆరువేల పిడికత్తులు అనుమనాయని
అన మహ సంతోష మాయెనని పలికె చెన్ను

పిలిచెను వారి రాచకొమాళ్లు
పావురాలు దోలేటి వయ్యాళి బైట
దేవపూజ గుడార్లు ధేనువు నిలిచె
పెనుగొండ గవనివద్ద పెరుసాల బైట
పెయ్యల యరనన్న యెద్దులు నిలిచె
కోటసందున చవుదంతి
కొమ్మ దేనుగుల
జగజంతు క్రోల్పులి సామంతగొల్ల
చట్టువారెర్రయ్య సలుగు దెద్దులు
నిలిచె
బాసిగాలు యెద్దులకు బంతులుగట్టి
హరిగురు మంత్రాల ఆవులెద్దులకు
సంగడావుల సంకె సంకల్పమునను
వేలాది యెద్దుల మేలుకొలిపించి
అందెల యెద్దులు అవుగుళాల్ దాట
పెండేల యెద్దులు పేరెములు వార
పొగరుమై సంకెడ్లు పోటు రంకెలు
వేయ
యెద్దులకు యరనన్న యేకాంతమాడె
ముందరావుల ధూళి ముత్యాలమేడ
నడిమి ఆవులధూళి నల్లమేడలను
కోడెల రవధూళి కోటయెల్లక్రమ్మె
రాహిని వాస్వాదాంక లగ్గడివులుగా
పొడిపించె
కొప్పెర పానకాలు గోపకులచేత
కొల్లలాడించె నల్గులకు బెల్లాలు
బసువయెద్దుల మేపి పరగ అమీద
కొలువు దీరిచి రాజు కూర్చుండు
నట్టి

రంతగు ఆ చెల్వరాయి నరికించి
పంతమాడి వచ్చిన పన్నిద్దరు రెడ్లను
పట్టి పట్టుకోకలు చుట్టలు చుట్టి
మందలోకి ఆ రాయి మరి
తెచ్చినాడు
గోలెలు తొలిపించి పాలు పోయిస్తే
గముకులు పొడిపించి తముకు
సేయింప
కానాలి గంగరాజు గడిలోన లేడొ?
పల్లెల పట్నాల పరిజనము లేదొ?
(నగర) సద్యోగమై నరపతులు
లేరొ?
సాకిన గుర్రాలు సైన్యాన లేవొ?
సైన్యాన నవకోటి క్షత్రియులు
లేరొ?
న్యాయశీలుడు రాజు నాడు నెల్లూర
లేడొ? నెల్లూరను లేవైతివో నీవు?
నాడె జగడము సేయక నయములు
పల్కక
యెందు పోయితివోయి వెర్రిభట్టు!
వుప్పరిగ పైనెక్కివున్న మీ దేవి
శరణోయి! శరణు! నీ చెల్లెలిమారు
పరగ కల్యాణము పాపన్న మారు
అన్నల చెల్లెలు అగుమంచి మారు
పందుమల యరణప్ప పైడివారి
తల్లిమారు
ఆడవారు చెప్పేది అపకీర్తి మీకు
ఆరునెలలాయె మా యర సిద్ధిరాజు
వెలికొండ చాలుగా వేటాడబోయె

నెల్లూరి పట్నాన నలసిద్ధి లేడు
కోవూరి మిట్టలకు కోటలై రాకు
మందలో బాణము మళ్ళసంపింకు
అని వేడె శరణంబు అందరు చూడ
శరణాగత బిరుదు చెల్లించు మనెను
రాజు తమ్ముడు యర్రయ్య
అంతటను
అరయమంటే కాచి యాదవ బిరుదు
తన ఆలమందను తర్లించుకొనెను
గజనిమ్మ తోటలు ఘనమైన మేడలు
అన్న మాటకునై విరుగ్రదొక్కించి
కోవూరి మిట్టలను కోరిక నిలిచె
పళ్ళెము నిండను మాడలు పోసి
పట్టుకోకను పొదిగి పట్టపేనుగుపై
వీటిలో ముయ్యేడు వీథులేగించి
మందలో బాణము మళ్ళసంపించె
వింటి కోల వచ్చెనని విడిదికి వచ్చె
పొది కోల వచ్చెనని భోంచేయ వచ్చె
వారి పళ్ళెరమున వారి మాడలను
వారు పంపినయట్టి పట్టు చీరయును
వారి పట్టపు దేన్గు పరగ నెల్లూరికి
పసుపు కుంకమలకై పద్మరాఘవుడు
పరగంగ దేవికి పంపంగ లేదొ
వదరకు పలుమారు వసుధేశు నెదుట
కదలి రమ్మనుమీ మీ కలవారి నెల్ల!"

రాయశ్యంగావళి గొల్లల వెంగలితనమును పరిహసించుట

"వోయి బంగురుభట్ట! వొనరంగ
వినుమ
యింత గర్వంబేల యీ మందలోను?
అప్పసొమ్మడిగితే అదిరదిరి పడెదవు
పొగురు డికొల్పుచు పోరేటిమీద
వడి రంకె వేసిన వార్త నిజమాయ
రూపంబు గలిగితే కోపంబువచ్చు
కోపంబు బ్రహ్మత్య కొనితెచ్చు నట్లు
మీ సీమ కరుపైన మా సీమ కొచ్చు
నాడెందు బోయెను నపుడు కోపంబు
యెందు బోయెను కోపము యాదవ
రాజ!
మేతనిళ్ళను బేక మేనులు డస్సి
పాలేమి లేకుంటె పశువుల తోలుక
వచ్చి మా భూమిలో వదిగి
యుండియును
నలిని ధర్మాత్ముండు నలసిద్ధిరాజు
నెల మూడు వర్షాలు నెల్లూర గురియు
మీరు వచ్చిన మొదలు మేపులు గలిగి
పచ్చి పూరిని దిని పశువులు బలియు
ఆ పాలు బ్రతాగి మీరు ఆడనేవచ్చు
అమిత సత్యవ్రతుడు ఆ సిద్ధిరాజు
తిమిరి పలుమారు నిందించేరు సారె
రామరామా! అతని రంగెంతురోయి

పాపంబు యెన్నటికి పాపుకోగలరు?
కాశికి పోయిన కడ తొలిగి పోదు
ధరణికి నెంతయు తాలిమికద్దొ
అంత తాలిమి కద్దు అవనీశ్వరునకు
యీవికి కర్ణుండు వితరణశాలి
సత్యహరిశ్చంద్రు సదసేయవచ్చు
ఆడిన తప్పడు అవనీశ్వరుండు
వకపాటి రాజైతె వోపిక గలదు
మేలైన కోరుదల మేపితినంటివి
నీరబుట్టిన పూరి కోరనిచ్చితిమి
గడ్డి భవిష్యానకు ఘనుడు సిద్ధిరాజు
యాల కనిపించుకొను యెరుగరు
మీరు
చిలుక జంపితిమని చెప్పేరు ప్రజ్ఞ
చిలుక జంపను రామ చిలుకెంతగద్దు?
వోడపేరుల చాత వొప్పైన చిలుక
తెమ్మంటె దీవుల తెత్తురొక లక్ష
చిలుక మాత్రమునకు సిద్ధి
భూపాలుడు
అలుక చేసునటోయి! యాదవరాజ!
నిండిన చెరువుల నెరయ ప్రవ్వితిమి
పండిన చేలెల్ల పరిచేస్తి మంటిరి
యెంతైన కష్టపడి వేయిస్తెగాక
మొగలిగున్న చెరువు మొగ్గలెట్టగను
అది పౌరుషంబని అనుకొనదగదు
శృంగార వనములు చేకొని నరకి
రంగైన పూదోట రాచ అవులను
మేపితి మంటిరి.....
ప్రొదిజేసి వనములు పోషించవలెను

చీడపురుగులు చేలు చెరిచెయ్యంగ
బయటి తోటలన్ని వరిజేస్తి మటిరి
కోటలో మేలైన తోటలు లేవ?
రసవర్గములు పండు టాకులు లేవ?
కోపించి చలువరా కొట్టి నరికించి
గోలెలు దొలిపించి గోక్షీరములను
పోయించి అందుల పోషిస్తి మంటిరి
మతిభ్రష్టు గొల్లలకు మరి బుద్ధిలేదు
కొంచుపోయి యాదవుల
కూర్చుండరాద?
అడవుల యందును తిప్ప లేకుండె
పరగ దొనకొండను వప్పంగరాద?
అది జూచి హర్షించు అయితమరాజు
మేలు మేలని చాల మెచ్చును
మిమ్ము
తెలియకపోయ మీ తెలివెంచనేల?
వెను కచింతించుట వెర్రిపనిగాని
రాయి కావలెనని రాజు నడిగినను
దాని మీరిన రాయి దయసేయు
ఏనును
మీరు చేసిన చాత మీకు తగుగాక
వెర్రి గొల్లలు మీరు యేమిచేసినను
మనసున నుంచడు మా రాజ
ఘనుడు
అట్టి సాత్వికునిపై అలుకతో మీరు
కొంచము అట్టిట్టంటిరి కొలుపు
లోపలను
చల్లని నీళ్ళును సముద్రాము దాక
మెల్లనే పారును మితిమేర లేక

తిన్నంగ వుణ్ణంగ తిమిరేరు గాక
పులులతో స్నేహంబు పొసగ
భుజగముల
పొందు చేసిన వారు పోదురు కొద్ది
వోర్చించి పలికెదవు వక
గొప్పగాను
గోభ్రకప్పకు నోరు గొప్పది లేదఁ
దెబ్బల యెలుగువలె బొబ్బరించెదవు
దబ్బర కాదు మా ధనమును యిపుడు
గొల్లవంకరబుద్ధి గొబ్బున మాని
చెల్లించుమీ రాజ! చెడిపోక మీరు''

కాటమరాజు కోపించి, సిద్ధిరాజుభట్టును శిక్షింప నెంచుట

ఆ మాటలను విని అధిక కోపమున
గమకించి కాటమ కాంతి చంద్రుడు
కన్ను లెర్రగజేసి కనుయెదుటనున్న
తన మరిది పంకను తప్పక చూచి—
''నాయడ! వినవోయి!
నా చిన్నమరిది!
వెలలేని సంగడీడ! వేమ
నాయండ!
పాయరాని సంగడీడ!
పద్మనాయండ!
కులమున వెలమ! నా చెలిమిని గొల్ల!
చెలికాండ్ల చిత్తమ! చెరగున పైడి!
గట్టిగా యీ భట్టు కడుక్రొవ్వి
యెదుట
మాట మాటకు చుల్క మాటాడుగాని
గొల్ల గొల్లని యంత క్రొవ్వియున్నాడో
వేలగట్టి అమ్మల వేయించ వలదఁ
చూచేటి నయనాల సూదులు గ్రుచ్చి
తిత్తి వలిపించియు తిమురులు అణచి
మందలో మ్రోయించి మన రణభేరి
గుళులు గుళులున గుండె
ఘూర్ణిల్ల గాను
వాయింగ వలదటో
పద్మనాయుండ!''

దూత అవధ్యుడని పద్మనాయుడు కాటమరాజును వారించుట

ఆ మాటలకు భట్టు అతి భీతి పొంది
గడ గడ వణకుచు కడు వేగమునను
పద్మనాయని వెనుక భట్టు తా నిలిచె
కోపంబు గల రాజు కోపంబు తొలగ
పద్మనాయడు మంచి వాడౌట చాత
కాటమరాజుతో గ్రక్కున ననియెఁ
''కాంతి చంద్రుండఁ వో కాటమరాజ!
నిజలోక పుత్రుడ! నీలవర్ణుండ!

వంచన గల యట్టి వసుధేశగండ: అదిగాక వకరాజు అంపెను గనుక
పెంపున వినవయ్య పెద్దిరాజు పగరాజు మాటలు పలుకక తగదు[6]
కొమర: మన భట్టు పోయిన మనమన్నమాట
భట్టన బ్రాహ్మణ ప్రవరుడనంగ పగరాజు వద్దను పలుకక తగదు
వుభయ దళాలకు వుర్వీలింగాలు వారికి కట్నాలు వలనుగా యిచ్చి
భట్టును బ్రాహ్మని కొట్టినవారు వారి భూమికి భట్టును వసుధేశ పంపు''
తిట్టిన వారును ధృతినెందు లేరు

కొమార బంగారము గొల్లల గొప్పతనమును కీర్తించుట

అనియాడు మాటకు యాదవభట్టు ముద్దు గోపాలుడు మూరితి గొల్ల
గొనకొన్న పులివలె కొలువులోపలను వత్సుని జంపిన వాడును గొల్ల
పలికె పల్లవరాజు భట్టుతో నతడు- శబలుడై ఖరదైత్యు చంపెను గొల్ల
''మాటమాటకు గొల్ల గొల్లడనియేవు యితడు సామాన్యుడే యెంచిచూడంగ
ముదముగా యీభూమి మోసెను బ్రహ్మదేవుడు గొల్ల పశుపతి గొల్ల
గొల్ల బ్రహ్మనుకన్న శ్రీపతియును గొల్ల
తరికొండ లాగంగ త్రాడాయెగొల్ల పావనరుద్రుడు యేర్పాటైన గొల్ల
సాగరము రెక్కల చల్లెను గొల్ల దేవేంద్రుడును గొల్ల దివిజులు గొల్ల
వేడుక ప్రేపల్లె వెలదుల గూడి భావింప రుద్రుండు పరగంగ గొల్ల
కొల్లలాడిన వాడు గొల్లతడు కాడ: మా కులమున బుట్టె మదనగురుండు
కన్నులు తెరువని చిన్నబాలుండై మా కులంబున పుట్టె మరియు
కోపించి శకటంబు కూల్చెను గొల్ల సూర్యుండు
ముద్దుల బాలుడై మూడవ నెలను మా కులంబున బుట్టె మరియు
దానవి చనుబాలు త్రాగెను గొల్ల చంద్రుండు
యాడాది కుర్రడై యిల తృణావర్తు మా కులంబున బుట్టె మౌని గణంబు
మెడబట్టుకొని వాని మృతిచేసె గొల్ల మా కులంబున బుట్టె మరియెక్కువేది:
తల్లి వెన్నలకునై తను రోలగట్ట అవునోయి భట్ట: నీవాడు కోతగును
కొమరుడై ముద్దులు కూలంగయీడ్చె గొప్ప మాటల నెంత కొప్పరించేవు

---

6. తగదు—తప్పదు.

భట్టు నంచునువచ్చి బైసిపోవుటకు
కాటమేశ్వరు నిట్లు కారులాడితివి
దేవేంద్రు డెక్కిన దివ్యరథంబు
భావజ హర వరభక్తుండు యెక్కె
పరులకు వెన్నిని బాహు బలుండు
పరకాంత తల్లిగా భావించినాడు
యిటువంటి రాజు కనుయెదుటను
నిలచి
తాటోటు మాటలు తప్ప బలికితివి
సుగ్రాన నుంటివో చూడునామంద
వుగ్రసింహము కోరలు వూచంగ
తరమె?
బెబ్బులి మీసాల పెనగాడ నలవె?
వరసి రాజును చెనకి వకరాజు వశమే?
మరసి రాజును చెనక మన్నిల
కగునె?
పారిపోవగ చంపు పోర బొమ్మగట్టు
పేరుగల దొరలకు పేటులె త్తించు
జారి పోయినవారి చంపు నిశ్చయము
తత్తరించకు భట్ట! తడబడకు సభను
మిత్రాన కంపటీలు మీర యెద్దులును
కాటమ ప్రభువెంట కదలి రాగాను
శత్రు రాజులు చెదరి చెలకట్టరైరి
మాధవుడు మీభూమి మగుడి
వచ్చినను
మన్నె రాజులకెల్ల మదములు దీయు
మేటకుడ! వో భట్ట!మెరవ బొయ్యేవు
వూళ్ళు వుడ్డాటెరు వుపయగిరి బెరరె
సావిళ్ల సందనాగె చంద్రగిరి బెరరె

త్రోవ చూచుకొనియు తొలిగేది లెస్స
గ్రహియించవో భట్ట! ఘనుని
మందకును
మేడలు చూస్తివి మాడలాసకును
కోడలు ద్రొక్కేని గోకులం బెల్ల
అలసవైతివి భట్ట ! ఆస్థానమునను
పొసగించు నుడిలేదు బొంకేది తరుచు
వస్త్రాగు పిట్టవలె వదరేవు చాల
పోక సోకెత్తెనో పొదిలేకొ గాక
తిక్కయెత్తెనొ లేక దెస తప్పినావొ
ప్రతి గింజల వలె పండ్లు తెరచెదవు
నూతిలో కప్పవలె కాతరించేవు
ఆ రాజు భట్టుగా అర్హుడవు కావు
పూజారివై వూళ్ళ పొట్టబోసికొను
తల్లి పోగొట్టగా తంబళి కాన
గేలి మాటల చాత గెల్తురటోయి !
కూడు లేదంటివా కులకాయకమున
కారడవుల కేగి కట్టెలు గొట్టి
కాసు కమ్మిక నీవు కడుపు పోసు
కొను
భట్టవా భారంవు భట్టవు గావు
భట్టవా నీవు యెంబెట్టవు గాని
యుద్ధము ఖాయక వసగము ధనము
సిద్ధిరాజును రమ్మను శ్రీఘ్రంబు నీవు
యేసీమ రాజులకు.....
తాలిమి దివ్యాయుధముల పోట్లాడ
మా రాజు కాటమ క్ష్మాపాలు డిపుడు
ఆవు కొమ్ముల ఆయుధాలు చేసి
యేరుగునకు యెద్దు అభ్యానికావు

తరుపుకు తట్టువ బంటుకు బంటు కదిలి రాని రాజుకు మా గండుకాలి
రాజుకు రాజు కాలారికి కంపటీడు బొమ్మ
మీ సిద్ధిరాజుకు మా యెద్దుకాలి రాకుంటె దిగుపంతము రమ్మను వేగ
బొమ్మ వేగమె సిద్ధిరాజును వెడలి
రణము కాయగ యెత్తి రాగ రమ్మనుము
మారాజు పట్టు కోకల జుట్టి పలుపుగా పెనచి
తల్లి రాని రాజుకు తరుపు నాకు పెనచుటగాదు మీ కల్లి యందు
పొలిబొమ్మ తగ సిద్ధిరాజులకు దామెన పలుపు"
చెల్లిరాని రాజుకు చెడికాలి బొమ్మ

కాటమరాజు సిద్ధిరాజుభట్టుకు కట్నములిచ్చి అంపుట

అని భట్టుతో చెప్పిఅందరు చూడ అంపించె సంతోష మధికంబు గాగ
వినయాన కట్నాలు వేగ తెప్పించి వచ్చెను నెల్లూరు వడి మీర భట్టు
పంపించె పశుపతి ప్రజలెల్ల మెచ్చ

ఫలశ్రుతి

యిచ్చెను శంకుండు యిహపర వాటంబుగా విన్న వనుదేశ్వరులకు
సుఖము రాయభారంబని రంజిల్లు జగతి
యిది విన్న వ్రాసిన యిష్ట ఆయు రారోగ్య భాగ్యంబులు గలిగి
భోగములు పూజ్యమై యీకథ పూర్ణమై
సదయుడై యిచ్చును సర్వేశ్వరుండు యుండు
కాటభూపాలుని కథ యవ్వరైన శ్రీ మంగళ మహా.....
....

కోటపాటి తాటివృక్షం తెచ్చే కథ

సిద్ధిరాజు పంపిన భట్టురాయబారము విఫలమగుట

అంత నా భూపతి యాదవులు కొలువ బుద్ధిగలిగియు భట్ట; పోపో''మ్మ
సంతసంబున సభాస్థలి నుండగాను టంచు
నలువెంద నెల్లూరి నలసిద్ధిరాజు పట్టుకోకను వక్కపలుపుగా మెలిచి
చెలిమితో బంపిన చెలగి ఆవేళ భట్టుకు మెడజుట్టి పరగ భూపాలుడు
రాయభూషణ నుతుడు రాజుల భట్టు అనియె నా భట్టుతో అందరు వినగ
రాయభారము వచ్చి రంజిల్లివేట్క- "నిను జేయుటనుగాదు నిన్నేలు
పశువుల మందలో ప్రబలుచున్నట్టి రాజులు
పశుపతి పొడగాంచి ప్రస్తుతించియును యేవురి మెడలను యింపొందు కల్లి
అసమాన ధీరుడై అప్పుడిట్లనియె తావున యిట్టులే దామెన యనుచు
''వసుధాధిపతికి వడబడినట్టి ధనము తెలిసియుండగ నీకు తెలియ జెప్పితిమి
యిచ్చి యివ్వక నీవు యిటువలె తలకకు''మని భట్టును దగ్గరకు
నుంట పిలిచి
మంచి కార్యము కాదు మా మహారాజు ఘనవస్త్ర భూషణ కలితుగా జేసి,
పుల్లరి ధనముకై పొసగ నన్నంపె "యినకులాధీశ్వరులు యేవురిని
పల్లవాధీశ్వరు పైకంబు యిచ్చి యిపుడె
పోవుట వుచితంటు భూపాల?'' పైనమై రమ్మను బలముల గూడి''
అనగ అని భట్టు బొమ్మన్న యాదవరాజు
"అవుర మిక్కిలి క్రొవ్వితివి యదట ఘనమైస యట్టి గోగణముల మంద
నిలచి తనరుచు నున్నట్టి తావును గడచె
గద్దించి పలికిన గర్వంబడంతు నెడనెడ వణకుచు నెల్లూరి తోవ
యుద్ధంబు శాయక వసగను ధనము కడు వేగమున భట్టు కదలిన వెనుక
సిద్ధిరాజును వేగ చలగి రమ్మనుము

కోటపాటి నుండి తాటికమ్మను తెమ్మని కాటమరాజు చట్టువారి యెర్రయ్యను నియోగించుట

అంత కాటమరాజు ఆ మరునాడు మంతనంబున తన మరది కిట్లనియె:

"పరగండ భైరవ పద్మరాఘవుడ
నరనాథుడైనట్టి నలసిద్ధిరాజు
పూజితుడగు రాయభూషణనుతుని
హేజీబుగా నంపె యీ మండలోకి
భట్టు వచ్చినయపుడె పగ నిశ్చయంబు
ఘట్టిగా తెలివిడిగా మదిదెలిసె
అన్నదమ్ములు మనము
అందరొకటైతె
పన్నుగా పగవారు పై శాయలేరు
కమ్మలో యీ వార్త గట్టిగావ్రాసి
తమ్ము డైతమరాజుకు దండు
రమ్మనుచు
అమ్మ వున్నపట్నానకు అంపవలె
కమ్మలు
సమ్మతంబుగా మంచి సొరని ఆకు
కొనగల మోవాకు కుదురు చక్కనిది
కనుగొన మందలో కమ్మ దొరక"
దన
అందుకేమని నవ్వి ఆ రాఘవుండు
మందర ధీరుతో మరియు నిట్లనియె
"కొనగల మోవాకు కోటపాటియును
వనరగ నున్నది వుర్వి నెన్నగను"
అన నగుచు మరదితో అవనీశుడనియె
"తాటివృక్షంబని ధర నెన్నుటంతె
తాటి వృక్షముకాదు దనుజులకోట
కుదురు పొడుగునుజూడ కొండయై
తోచు
అది మతంగుల కొండ అగును
వో మరిది!

రాజాధిరాజులు రాపోని తావు
గాజుకొండకు అసుర కావలున్నదియు
కొప్పుకొండను పెద్ద కోర పందొకటి
యెప్పుడా తరువున యామరక
యుండు
గచ్చయు కోరింద కలియ
బలిసినను
అచ్చుగా తరువున అల్లియున్నదియు
మొగబంటు లెవ్వారు మోవాకు తేను
తెగువ యీ మందలో
ధీరులగువారు?"
అనిన భూనాథున కనియె రాఘవుడు
"భీమబలుండను బిరుదు పొగిడించు
సామజంబుల వైరి చట్టువారెర్రు
వున్నత సత్త్వుండు వగి శూరు"
దనుచు
పన్నుగా బలుకుచు పద్మరాఘవుడు
అప్పుడు తిలకించె యర్రయ్య వంక
అప్పుడు చూచిన అతివేగమునను
భీకర శక్తితో పృథిపీశు నెదుర
ముకుళిత హస్తుడై ముందర నిలిచి:
"కాట భూపాల! వో కాంతి
చండుండ!
మాట మాటకు అతి మాత్ర
పౌరుషము
యేమని చెప్పేదము? యెంత
మాత్రంబు?
భూమిలో అదియొక్క భూరి చెప్పితివి
మన ముందలో గల మగవీరు లెన్న

ఘన శౌర్యములు గల కదన సాహసులు
వకరి కంచెను పకరు వుత్తమోత్తములు
ప్రకటింపనేల నీ బలముల గూర్చి;
మొనజేసి నన్నంపు మోవాకు దెత్తు"
అనగ యా నలనన్న అల సహోదరుని
భూషించి యావేళ భూపాలు డపుడు
భాషా చమత్కారి పద్మరాఘవుడు
కర్పూర గంధము కస్తూరి అగురు
పుప్పొడి గందవొడి పునుగుజవ్వాజి
తెప్పించి యిచ్చిన తెరగొప్పనంది
అప్పుడు రాఘవుం డనియె తమ్మునికి
'సాహస విక్రమశాలి! యర్రయ్య!
బాహుబలంబున పైనమై వేగ
పనివడి యా కోటపాటికి నీవు
వనరంగ పోయి యా వక తాటికమ్మ
అనుర క్తి తెమ్ము నీ' వనిన
యర్రయ్య

ఎఱ్ఱయ్య తాటికమ్మ కొరకు కోటపాటికి బయలుదేరుట

ఘనవేగమున విడిది కడకేగి యపుడు
ఆనువైన కొత్త చల్లాణము తొడిగి
కనకాంబరము గట్టి తలను గొజ్జంగి
పూల దండలు జార బూన్చి తలపాగ
తెలివైన వనమాల తిరుమణి నొసలికి
ఆణిముత్యాలను అమరు శలగోల
వేణువాద్యము తగ యడమ భుజమునకు
గంద్ర గొడ్డలి పూని కరమున బాకు
కుండలంబులు కర్ణకోటి కింపెసగ
సందిట తాయెతులు సరికొత్త మెరయ.
విలసిల్లు గోడిగలు వెంటనే తేర
కొలువగా యర్రయ్య కోటపాటికిని

తాటి వృక్షమును కాచుచున్న రాక్షసిని, పందిని, గండు చీమను ఎఱ్ఱయ్య జయించుట

రాగ అచ్చట వక రాక్షసి చూచి
తేజమై జనులెల్ల దిగులు కొనంగ
కొండ గాసెడి గాజుకొండ దానవియు
మెండుగా వచ్చియు మిడిగుడ్లు కొలిపి
కన్నుల నెర్రయ్య గద్దించి దైత్య
పండ్లు గీటుచు రాజు భయపడ బొబ్బ

రింపుచు రాగాను యుర్రయ్య అపుడు మెండుగా మోచేత మోకాట మెదిపి
ర పెప్పర్లు కొట్టేటి రాక్షసిని చూచి పెరికిన నా పంది పృథ్విపై వరిగి
భీకర శక్తితో పృథివి యల్లాడ సొమ్మసిల్లియు కొంత సేపటి దాక
ఆకొన్న పులివలె ఆగ్రహంబెసగ దిమ్ముపట్టగ నుండి తెలిసి
గొడ్డలి త్రిప్పుచు కొట్టగా అడలి దిక్కులను
వడ్డు కూలిన క్రియ వసుధ మూర్ఛిల్లి కురుచ బారిన గోవ కోడె చందాన
తెప్పిల్లి రాక్షసి దేహంబు స్రుక్కి చూచి చోద్యమైన చొప్పున అనుచు
తెప్పు తెప్పునబడి తిరిగి చూచుచును కొమ్ముల వేగడ కోరి యా పంది
వడి వడి నా తరువు వదలి దవ్వుల నెనయగ దండి వేగమున
కొండలను పోయిన పిమ్మట భుజగంబు లెల్ల
పడిపోయె అంతట పంది దాయగా వచ్చిన తరిమిన వుట్ట
వక్కటియు దిక్కుల గానక తిరిగి వేసారి
పొదలోన నుండి ఆ భూమీశు యక్కడ చంపునో యీ రాజటంచు
గనుచు కారాకు క్రిందుండె గండు
మదియించి కోరలు మాటి మాటికిని చీమయును
వదకొని చరియించి వడి గీటు హేరాళముగ వెడలి అడ్డంబు నడువ
కొనుచు అచ్చట ఆ చీమ నరికాల రాచి
యెదురు దాకినయంత గ్రచ్చ కోరిందయు కడకు పోనొత్తి
యర్రయ్య దాని నిగ నిగ నామంబు నిలువున దోప
రెండు కొమ్ముల బట్టి దండి తరువున నుండి అంతట నిట్టులనియె
రోషమున

ఎట్టయ్య కమ్మకు మారుగా తాటివ్యఖమునే పెకలించుకొని వెనుదిరుగుట

"పరగ కాటమరాజు పద్మరాఘవుడు ముదురు లేతయు చూచి మోవాకు
పరువున వక తాటిపత్రమ్ము తెమ్ము వకటి
అని నన్ను బంపినా రంతియే కాని సదయుడు మాబావ చప్పకపాయ
అనురక్తితో బోయి అంతట నన్ను

యిది యది యని యెట్టు లెరుగుదు నేను
వుదురు బిడుకున వచ్చి పోవగా నేల ?
చప్పని పని యొకటి చెట్టాకు వకటి
వప్పుగా గొంపోవ వలవదు నేను
వాలాకు కమ్మలు వారికే తెలియు
యీలాగు చింతింపనేల నా కనుచు
పెంపైన యాతాడి పెకలించి నేను
కొంపోదు మా బావ కొలువులో కంత"

అని నిశ్చయము చేసి ఆరాజఘనుడు
వనరగ వుంగరంబుల చేత తరువు

కోటపాటి రాజు ఎఱ్ఱయ్యను అడ్డగించి పరాభూతుడగుట

పెక్కు బలములు వచ్చి భీకరాకృతిని
కొని పోవు చున్నంత కోటపాడేలు
మనుజ నాయకుడును మన్నిల గూడి
యెదిరించి 'నీవు యెందేగుదు ? నిలువు !
యేది నీ యూరు? నీ వెవ్వర?' వనిన
తాడిని చేబూని తఱిమి యర్రయ్య
దూడ లావుల దొడ్డి తోలిన యట్లు
కోటపాడేలేటి కుంభినీశ్వరుని
కోపలో చొరద్రోలి కోట తలుపులును

వూచి మూచియును ప్రాణాక కొంత సేపు
అచ్యుత వరభక్తుడు ఆత్రేయ గోత్రుడు
అలనాడు రామ కార్యార్థమై పోయి
తెలివొప్ప సంజీవి తెచ్చిన వాయు
నందను తన మది నపుడు ప్రార్థించి
అందున్న పక్షులు అట్టిట్టు చెదర
కుదురైన యాప్రాను కూకటి వేళ్ళు
పదపడి పెకలించి పటు శౌర్య మహిమ
చక్క బోవగ మళ్ళి సాహసంబునను

వేసిన పిమ్మట యర్రయ్య పలికెః
"పశుపతి నలనన్న పద్మరాఘవుని
యెరుక లేకను తలుపు లెవరు దీసి నను
ధరణిలో తోకకు తగిన బందెయును
తియ్యక విడువము తెలిసుండు దనుచు
వెయ్యేసి విధముల విన జెప్పితింతె"
అనుచు వేగమె తాడి నటు గొంచు పచ్చె.

తాటివృక్షమును పెకలించి తెచ్చిన ఎఱ్ఱియ్యను కాటమరాజాదులు ప్రశంసించుట

అనువొందు నలనన్న ఆ ప్రవర్గంబు
కొలువుగా కూర్చున్న కొలువు
లోపలను
పొలుపుగా కూర్చున్న బుధ
జనోత్తములు
భటులు గాయకులును బహుమన్నె
వారు
పటు ప్రవీణులు వీరభటులు
గోపకులు
చౌషష్టి విద్యల జనపాలు రంత
''అవురఁ! యీక్రియ నెన్న అజునకు
వశమె?''
అనుచు భూసురకోటి ఆశీర్వదింప
వినయంబు తోడుత యర్రయ్య
అపుడు
కొనగల సురమాను గొబ్బున దెచ్చి
ధనకొండకును జాబు దనర వ్రాసేది
గొనకాని యారాజు కొలువలో
నిలువ
అందుకు నలనన్న అతి సంతసిల్లి
మందర ధీరుండు మరిది కిట్లనియె:
''ఆత్రేయ గోత్రుండు అసహాయ
శూరుడు
యీ చట్టువారెల్ల యంత ధీరుండు!
తాటాకు దెమ్మన్న తటుకున బోయి

తాటివృక్షము దెచ్చి తగనిల్పె నిచట
అతులిత భుజశక్తి అతి పరాక్రముడు
యితనికి సాటిగా నెంచగా వినవె
ధరమున్న అంజనీతనయుని వకని
పరగంగ ఆ సింహబలుని వక్కరుని
యిరవుగా భూప్రజలు యెన్నుదు
రెపుడు
సరిగాయ వారిలో సమమైన శక్తి
పరికింప నాల్గవ భాగంబు కలదు''
అని చాల హర్షించి అవనీశ్వరుండు
ఘనమైన కస్తూరి గంధంబు పూసి
కప్పుర విడియంబు ఘనతతో నిచ్చి
అప్పుడు వ్రాలాకు కనువైన కమ్మ
కత్తించి ఆ వెక్క 'కడువేగ తాడి
చిత్రవేగంబున చెలువొప్ప మునుపు
యక్కడ నుండే ఆ తావునందు
మక్కువ నీ తరువు మరినిల్పి
రమ్ము!'
అని వేగమున నంప అయరన్న
మునుపు దెచ్చిన తావు ముదముతో
చేరి
పాదులో నా తరువు పదిలమై యుంచి
మరలి గ్రక్కునవచ్చె మది సంతసిల్లి
సరస నలనన్నకు సముఖాన నిలిచె.

కాటమరాజు అయితమ రాజాదులను యుద్ధమునకు సాయము రమ్మని లేఖలు వ్రాయించుట

పెద్దిభూపాలుని ప్రియ తనూజుండు
వద్దిక రాఘవుండు వనర మెల్పునను
తలకొని ధనకొండ ధరణీశ్వరులకు
చెలగుచు లేఖలు చెప్పివ్రాయింప
భాసుర కీర్తి ప్రధానశేఖరుడు
లేఖలు వ్రాయను లియించి చదువు
ప్రాకట ఛప్పన్న భాషాధికారి
కాట భూపాలుని కరుణ తోడుతను
మేటియై ప్రభవొందు
మితభాషణుండు
కందర్ప సాటిగాగల రామచంద్రు
చెలగుచు పిలిచి ఆ జనపాలు డనియె:
"చెప్పెదవిను రామచంద్ర!
వివరంబు
ప్రమదమున మా బావ పల్లికొండకును
కొమరక్క సిరిదేవి కోర్కెయిద్దరికి
చెలువొప్ప మన యోగ క్షేమంబు
వ్రాయు
చెరుకూర అలనాడు చెల్లిన రాజు
తెలియ జెప్పిన వార్త తేటగాయిపుడు
తలపులో బారంగ తగ నొప్ప
వ్రాయు
కరుణతో అంతట కరియావులన్న
వరుసతో ఆవెన్క భట్టావులన్న
అంత అయితమరాజు అవనీశ్వరునకు
పుత్తమరాజుకు పొందుగానీవు
వేయి భంగుల గొప్ప విన్నపముగాను
మా యోగక్షేమంబు మరివేగ వ్రాయు
అటమీద యీకయ్య మయ్యేటి వార్త
వివరంబు
తటుకున వ్రాయుమీ దండు
రమ్మనుచు
పసుల మేపిన వార్త పసుల
జంపినది
పసుల జంపిన యట్టి పాపాత్ము
వార్త
మదిలోన పగవారు మడియింప గోరి
యెదిరించి యిచ్చోట కదిసిన వార్త
పదివేల విధముల బాగుగ వ్రాయు
కదలి రాగలిగిన కలియ వచ్చేది"
అని రామచంద్రునకు అవసీశు చెప్పె
వినయాన లేఖలు వివరంబుగాను
పల్లికొండకు నపుడు ప్రత్యేక
మొకటి
తల్లిసిరిదేవికి తాల్మితో వకటి
బాలరాజులు వుండు పట్నాని
కొకటి
వాలాయముగ వ్రాసి వైనాన జూచి
తప్పొప్పు లేకుండ ధరణిపుడు
వినగ
అప్పుడు లేఖల నన్నియు జదివె
విని చాల వేట్కను వేగంబె రాజు

వనధి గంభీరుండు వంశ వర్ధనుడు
తన వ్రాలు చేసిన తగు లేఖలన్ని
ఘనముగా జలజైను కడు
చంద్రికలును
వరుసతో జేసియు వైనాన బట్టి
పురు వైన తన చేతి వుంగరంబునను
లక్క ముద్రల జేసిగ్రక్కున
నపుడు

కూటమరాజు కాలారిచే కమ్మలను దొనకొండకు పంపించుట

శబురున నా రాజు కాలారి బలిచి
కాలారి చేతికి కమ్మలంనించి
'వైళంబె కమ్మలు వైనాన గొంచు
బాలరాజులు వున్న పట్టణము పోయి
బాలరాజులకును పల్లికొండకును
వ్రాలు కమ్మల నిచ్చి వరల వేగమున
చదివించుకొని దండు సన్నాహ
ములను
యదుకులాధీశుల యిటకు
రమ్మనుము' అని చెప్పి కాలారి నపుడు బోధించి
అనియేక వివరాల అతనితో దెలిపి
అమరంగ చద్దిమూటంత గట్టించి
కొమరొప్ప నా దనకొండ కంపించె
అంతట కాలారి ఆ కమ్మ గొంచు
అతివేట్క ధనకొండ కంత నేతేర
ముదమొప్ప నడుదారి ముసి గాంచి
యందు
వుదకము చేరువ వనరగా నిలిచి
ముసిలోన గావించి ముఖమార్జనంబు
పొసగ తిరుమణి చాది బొట్టు
ధరియించి
పలు తెరగుల సూర్యప్రార్థనము చేసి
ముదమొప్ప ఆ చద్దిమూటయు విడిచి
సదయుడై కడుపార చద్ది భోంచేసి
జలముల చేతుల చయ్యన కడిగి
చలగుచు సవరించి జతనాన లేచి
తడవు ళాయక అందు తరలి వేగంబె
పడమట అరజూము
పరియంతమునకు
ధనకొండ పట్నంబు
తాత్పర్యమునకు
ఘన వేగమున జేరి కాలారి సూడ

దొనకొండ పురవర్ణనము

ఆవేళ ధనకొండ అతి సంభ్రిమ
మున
దేవేంద్ర భోగమై తెలివి దీపింప
అలర వాద్యములును అంగళ్ళవెంట

చలగుచు ఘోషించు శంఖ చప్ప చోద్యంబైన చాలు
కాహళులు రావులును
ఘుమ ఘుమ వాసించు కుంద అచ్చట గలిగిన అటకు చేరువను
జవ్వాజి రచ్చగా కూర్చుండి రాజు
కమనీయ మగు మంచి కస్తూరి తమ్ముడును-
అగురు అమ్మనుజాధీశు అల్లుడైనట్టి
యే దిక్కు-చూచిన యెల్ల భాగ్యములు ముమ్మయ్య-పోచయ్య ముద్దు
శోధించి చూడనే చోద్యమై యొప్పు బాలురును
జాజి మించిన మంచి జాతి సెంపెంగ కొమరొప్ప జగజంపు గొడుగులనీడ
భావింప మొల్లల పరిమళంబులును ఆమరంగ బొంగరా లాడుచు నుండ
ఆ భావులను జూడ మందలో కాలారి మారన్న రాగ
అమృతోదకములు ముందుగా సిరిబాల ముమ్మయ్య చూచి
మెలికల సోపానములు మించి 'అన్న కాటమరాజు అంపిన భటుని
యుండు కన్నుల పొడగన గలిగెను నేడు
యే గరిడిలో వారి నెలమి గైకానిన యే వార్త తెచ్చెనో యెలమి వేడుకల
వకరి మించినవారు వకరు శూరులును ఆ వార్త నాయనను అడుగుద'
యే కవీశ్వరునితో యెదిరి భాషింప మనుచు
ఆ కాళిదాసాదు లనవచ్చు కవులు బాలలు యిద్దరు పరుగున బోయి
యే గృహంబున జూడ హెచ్చుకళ కాలారి నప్పుడు కౌగలించుకొని
గలిగి పేవేగ కర్పూర విడియంబునిచ్చి
బాగైన చిత్తరువు ప్రభవింపు ఆవుల పరిణామ మడిగె ముమ్మయ్య
చుండు "వినవయ్య కాలారి! వినర మారన్న:
యే సావిడిని కొలువెవరు కూర్చున్న గొనకొన మావారి గోగణంబులకు
భూసురాశీర్వాద పుణ్యవర్తనులు ఆరూఢి క్షేమమా? అన్న! కాలారి!
ఆ సభాపతియైన అయితమరాజు పేరుకెక్కిన పెద్ద పృథివీశ సుతుడు
వాసవు నట పోలి వసుధ నింపొంది నలనన్న, ఆ పద్మనాయు, డెర్రయ్య
మేడలు మిద్దెలు మేలు చవికెలును చెలగుచు నున్నారె క్షేమాన వారు?
వాడలు శృంగార వనముల తోడ చేదంతి యేనుగు చట్టువారెర్రు
వప్పైన ధనకొండ పూరి ముందరను అవిరళ స్ఫూర్తిచే ఆనంద ముగను

బొల్లావు వినుమన్న బొ...ద కూకులను
చల్ల వారేవురు సాహసోన్నతులు
అండగల కంపటము యాదవులు
లక్ష మండలాధిపులైన మన్నె మూకలును
మందలావులు పెక్కు మసలు కోడెలును
యెద్దులు ఆ సలుగు దెనుము లాదిగను
పరిణాన నున్నారె భవహరు కృపను?
బీరన్నయును లక్ష బిరుదు గోసంగులు
అందరు సేమమే? అన్న కాలారి!''
అని రాచ ముమ్మయ అడుగు మాటలను
వినియు మారన్నంత విన్నపము నేసె;
"అన్నరో! ముమ్మయ్య! అల్లుడ!
ముద్దు!
యెన్నగా పోచయ్య! వినరయ్య మీరు
ఆలమందలనుండి ఆరుదెంచు వరకు
ఆవులెద్దులు యాదవాళి యర్రయ్య
ఆవులన్నయ్య నాయండు క్షేమంబు
మెండైన ధనకొండ మేదినీపతికి
గడినుండి నలనన్న కమ్మలంపించె
కడమ వార్తలును యీ కమ్మలో
గలవు'' అని యిట్లు మారన్న ఆ బాలురకును

వినిపింప సూర్యుండు వేగంబె గ్రుంకె
ఆవేళ కాలారి ఆత్మలోపలను-
'యీవేళ యీ జాబు లిచ్చితినేని
అయితన్న బందుగులు అయిన వారెల్ల
వైనాన జూచి యీ వ్రాలు కమ్మలను
ఆపద పడియెదరు అది నిశ్చయంబు
యీ పాప కర్మంబదియేల నా'కనుచు
మదిలోన తను తానె మార్గంబు తెలిసి
'వుదయంబు గానిచ్చి వుర్వీశ నకును
గొదకొని కొంపోయి కొలువు కేతెంచి
సదయుడై యున్న ఆ జనపాలునకును
చదివించు కొమ్మన సమయంబు గాని
యీ సంజ చీకటి నియ్యరా'దనుచు
భాసురంబుగ నున్న బాలు రవ్వేళ
అమ్మకు సిరిదేవి కాబాలు రపుడు
సమ్మతంబుగ జెప్ప సరగ సిరిదేవి
యెమ్మె మీరగ క్షేమమెన్న 'కాలారి!
సదమలాచారుండు జనపాలవరుడు
అధిక సాహసుడగు నలనన్న మంత్రి
పద్మరాహువుడును పయ్యె లెర్రయ్య
మంద నావులు మన్నీలు భటులు

సాధు పోషకుడగు చట్టువారెర్రు
పరిణామమేఁ' యన పలికె కాలారి:
'సురభులతో జను సుజనపాలునకు
క్షేమమే' అనినను సిరిదేవి అపుడు
ప్రేమతో దాసుల పిలిచి చెంబులను
జలముల తెప్పించి సరగ నిప్పింప
చెలగుచు స్నానము చేసి కాలారి
వచ్చి కూర్చున్న ఆ వనితల చేత
పంచ భక్ష్యంబులు పచ్చళ్ళు పెరుగు
భోంచేసి కాలారి పొగడుచు లేచి
సిరిదేవి సెలవడిగి చెప్పిన విడిదికి
అరిగె నంతట కమలాపుడు గ్రుంక.
అంతట అయితమరాజు అప్పుడు
కొలువు
అంతయు జాలించి అంతఃపురముకు
సంతోషమున వచ్చి స్నానంబు చేసి
కృత్తివాసుని పూజ బత్తి గావించి
దివ్యగంధంబును తెరగొప్ప నలచి
దివ్య మాల్యంబుల తెరగొప్ప దాల్చి
తెరగొప్ప భోంచేసి దివ్య తేజమున
చేరి యిరుగడలును సేవక వృత్తు
లొనరింపుచును చెలులొక కొంత
నడవ
జననాథు డైతన్న చెలులు కొల్వగను
మేలిమి బంగారు మేడలో కరిగి
చాల వేడుకతోడ శయ్య పవళించి
సరస సాహిత్య ప్రసంగ సంగీత
పరులు పురాణముల్ వక
కొంత పొద్దు

ఆ రీతి గడపిన అటు నిద్ర చెంది
తారల చంద్రుడు ధవళమై కాయ
నాలుగో జామాయ నటచుక్క
పొడువ
తెలివిగా పశ్చిమాద్రిని శశాంకుండు
గ్రుంకిన కోకములు గుబులుగా కూయ
ఆ కమలాపుండు అంత తూర్పునను
గట్టుపై నెక్కియు కాంతి తా జూపె
ఆ వేళ పట్టణంబందు పెల్లుగను
పటహ మృదంగాది బహుభ్రుతుల్
చెలగ
నిటలాక్ష భక్తుండు నిజమానసుండు
అటమున్నె మేల్కాంచి
అయితమరాజు
ఘటితమై మెరయ కల నావి నొంది
మరి వేగముగ ముఖ మార్జనము చేసి
పరగ దివ్యవిభూతి ఫాలమున దాల్చి
శంభుని బూజించి జననాథు డంత
గాంభీర్యమున కొల్వు గద్దె కేతెంచి
కూర్చిన ముత్యాల కొల్వుచావడిని
కూర్చున నా రాజు కొల్వులోపలను
అన్నలు తమ్ములు ఆప్తవర్గంబు
మన్నీలు దొరలును మంత్రులు
భటులు
పల్లికొండయు సరస భట్టావులన్న
పుత్తమ రాజును వుత్తమ మనుడు
కల్లరి రిపువైరి కరియావులన్న
సత్య సంధులు రాజు సముఖాన
నిల్వ

భట్లు పొగడంగ బ్రాహ్మలును పాడేటి ఆటల పాటలవారి
దీవింప కనుచు పురాణముల్
జట్లును తమలోన సాధనలు చాయ వినుచున్న యంత

కాలారి కమ్మలను అయితమరాజునకు సమర్పించుట

ఆవేళ కాలారి అప్పుడు వచ్చి భానుతేజుం డిటకు పంపినలేఖ
వేవేగముగ భూమివిభు కొలువు సహజవ్రాతయుగాదు సన్న
జొచ్చి చిన్నెలును
పల్లటి వేసి ఆ పలికొండకు యీ జాబు తెలియదు యదుకులా
మ్రొక్కి ధీశ!
అల్లటి వేసియు అయితన్నకు అనిన అయితమ రాజు అప్పుడిట్ల
మ్రొక్కి నియె:
కడియాల చేతుల కమ్మలందియ్య "వినవోయి మంత్రి! యీ విశ్వంబు
వడికముగా ఆ రాజు వుత్తరాలంది లోన
రాచకరణంబగు రామచంద్రుడును భప్పన్న భాషల శేషాహి వనుచు
లేచి యా రాజుచే లేఖ లందుకొని వప్పుగా పొగుడుదురు వన్నెవాసిగను
చంద్రికలో ఆకు చయ్యన దీసి నీవెట్టి వ్రాలైన నిమిష మాత్రమున
అందులోపలి వైనమంతయు దెలిసి వివరించి చదువను వెలయ
మండలాధీశుడు మరివేగ నిపుడు వ్రాయంగ
దండు రమ్మను వార్త తా విన్న దిక్కుల కరణాలు దిన దినంబునను
వించక మక్కువగా నెన్నమంత్రిరో! వినుమ
మనసులోపల నుంచి మంత్రి నీకు తెలియదటన్న నెగులొందు
శేఖరుడు మదిని
ఘనవేగమున కమ్మ గట్టిగా చుట్టి చేకొని యీకమ్మ చదివేటి మంత్రి
మానవేశ్వరునితో మంత్రి నీవె దెల్పు"మటన్న నెరమంత్రి
యిట్లనియె: మదిని
"మనుజేశ! వినునేడు మందలో
నుండి

సిరిగిరమ్మ మాత్రమే కమ్మలను చదువగలదని అయితమరాజుమంత్రి చెప్పుట

భావించి పలికె: "భూపాల చంద్రుండ
నేనెంత వాడను యీ యుర్వీలోస
ఘనులెక్కువగు వారుకలరు నాకన్న
పరమేష్ఠి సతియైన భారతీదేవి
కోరితమును జేసి కూరిమి చేత
వారిజ పువుబోడి వారిజనేత్రి
వారిజగర్భుని వరమున గన్న
నీ ముద్దు కూతురు నీలాలవేణి
ప్రేమతో గొల్చియు ప్రియమార
పార్శ్వ
తెలుగు అరవంబును (తుళువ
మరాఠి)
చెలగి కన్నడమును చదివె నాగరము
నరనాథ! మీ పుత్రి నలినాయతాక్షి
తెరగొప్ప ఛప్పన్న దేశీయ భాషలు
అక్కమలాక్షికి అంత తెలివిడియు
మక్కువ మీర మా మనవి చేకొనియు
అక్కడికి యీకమ్మ లంపక కాని
తక్కిన వారికి తగదు తెలియంగ"
అని విన్నపము గాయ అంగీకరించి
ఘన వేగ యా రాజు గద్దెపై లేచి
ఆట పాటలనన్ని అపుడు ఆలించి

సాటువ కెక్కిన సభవారి నంపి
బంధు సహోదరులు
పల్లికొండయును
అందరు నగరికి అప్పు డేతెంచి
మరివేగ శారదా మండపంబునను
ఆరూఢి వరుసతో అపుడు గూర్చున్న
అప్పుడు కూటాల కడ్డ తెరగట్టి
కప్పుర గంధుల కడు వేట్కబిలిచి-
"కొమ్మలారా! మీరు గొబ్బున పోయి
అమ్మ నూకాంబికకు అటువిన్న
వించి
సిరిదేవి కొమరక్క సిరిభోగ లింగ
సరసన అగుమంచి చట్టు మారమ్మ
పందముల యరణప్ప పైడివారి తల్లి
ఆందరిని తోడుకొని అతివేగ రారె!"
అని వారి లోపలికి నంపి అయితన్న
తన ఆప్తు లందరు తన చుట్టు కొలువ
గంగరేగుల మంచి ఖర్జూరములును
బంగారు పళ్యాల బాగొప్ప నుంచి
పంపిన లేఖలు ఫలముల నడుమ
పప్పగా నుంచియు వారితో ననియె;

అయితమరాజు కమ్మల శుభాశుభములను గూర్చి ప్రశ్న చూచుట

''వినరయ్య సభవార! వివరంబు గాను
జననాథు డంపిన జయలేఖ లిపుడు
సకలంబు నావలి సందేహ మెడల
వకప్రశ్న చూతము వనగంగ మనము
పరమ పుణ్యాం డిటకు పంపు లేఖలును
సిరిదేవి కడకిపుడు శీఘ్ర మంపినను
నా చిన్న కూతురు నారి సిరిగిరియు
చూచి తన మదిలోన చోద్యంబునంది
ఫలముల ఖర్జూర ఫలమందె నేని
చెలువంద మన పనులు జయము కాగలవు
పొలతి జయలేఖలు పుచ్చుకొన్నంత
కలహంబు పాలేట కలుగట నిజము''
అని నిశ్చయింపంగ అంతనా చెలులు
అణు మాత్రమున బోయి అంతఃపురమున
కొమరగిరి సిరిదేవి కోడండ్రతోను
కలసి మెలసియున్న కాంతల బిలువ
కనక పూబోడుల కైవడి తోను
చనుదెంచి అడ్డతెర చాటున నిలువ
కుసుమ కోమలు లెల్ల గొబ్బున వచ్చి
పసిడి పీఠములెల్ల పరగ దెప్పించి
ఘనవేగముగ దెవ గదెల మీద
పొసగ కూర్చుండిరి పొలతు లందరును
అంచల గద్దెపై అక్క కొమరక్క
సమముగా ఆదండ చట్టి మారెమ్మ
చెలులు సిరిదేవియు శృంగారముగను
అలివేణి తొడలపై ఆ సిరిగిరమ్మ
పగడాల గద్దెపై పందుయుల యరణప్ప
తగనొప్ప పైడివారి తల్లియు సరస
కొమరక్క కోడండ్రు కొమ్మ లందరును
అమరంగ కూర్చుండి అక్క కోడండ్రు
సిరిదేవి కోడండ్రు చిత్తరువుల వలె
వరుసతో గూర్చున్న వైనాన సరస
నెలత లందరు గూడి నెమ్మితో గొలువ
ఫలములు లేఖలు పంప నచ్చటికి
వడిమీర సిరిదేవి తొడలపై నుండి
అచ్చట సిరిగిరి అవి చూచి తాను
పళ్ళెములో నున్న ఫలముల విడిచి
వేగంబె జయలేఖ వెలది యందుకొనె
అందిన వార్తల అటు పెద్దలకును
చందనగంధులు చెప్పి రంతటను

చెప్పగా వినివారు శకున ఫలంబు
అప్పుడు రఘుపతిని అడిగిరందరును

శకునఫలితము యుద్ధమని పల్లికొండ ఏష్యము చెప్పుట

''జనులార! వినుడు యీ శకున ఫలంబు
అనికి సిద్ధమగుదురు యాదవులెల్ల
వలురాజుసుత కంటె వలురాజు కంటె
యిలలోన యీ జగడ మెక్కువ గలదు
గాంభీర్యలక్ష్మి! వో కాంతాలలామ!
అంబుజనేత్రి!వో అలినీలవేణి!
ఆయితన్నపట్టి! వో అల సిరిగిరమ్మ
వయినాన జయలేఖ వరుస వినిపించు"
అని పల్క రఘుపతి నందరు పొగడ
జననాథు డంపిన జయలేఖలపుడు
అడిగిన వివరంబు అంతలో దెలిసి
కడువేగ రఘుపతి కలవారి కనియె

కాటమరాజు పల్లికొండకు వ్రాసిన జయలేఖను సిరిగిరమ్మ చదువుట

అందరు పెద్దలు అయితమరాజు
ముద్దుకూతురు జూచి ముదము ననిరి
''అమ్మరో సిరిగిరి! అమ్మ వినవమ్మ!
నెమ్మది చదువంగ నేర్చితివమ్మ!
పాకదేశమునుండి పశుపతిరాజు
భూనాథుడే తనకు పుత్తెంచినట్టి
జయలేఖ లిపుడు నీ చేయిబట్టినట్టి
దయచేసి మాకిపుడు ధరణీశపుత్రి
వినిపింపు జయలేఖ వివరంబుగాను''
అనిన చంద్రిక దీసి ఆ సిరిగిరమ్మ
పెనుప్రేలు వ్రాలాకు బెట్టి అప్పుడును
ఛప్పన్న భాషల శేషాహిమూర్తి
అంపిన జయలేఖ అందరు వినగ-

''స్వస్తి సమస్త విజయగుణాధార!
హస్తి పైడి బిరుద! అబ్ధి గంభీర!
భువన జనారాధ్య! భోగ దేవేంద్ర!
రవితేజ! సర్వజ్ఞ! రక్షకుండైన
భావ రఘుపతికిని పరగ మీ మరిది
నలనన్న దండప్రణామంబు చేసి
చెలగి విన్నపములు క్షేమసుందరము
యీ యెడ అభిలాష యే యెడల మాకు

పాయని మోహవిభ్రాంతియ అనురక్తితో మంద కరుడేర వలయు
యపుడు అలనాడు మీతోడ అయ్యో పోలాజు
అనియేక మార్గముల ఆత్మ మీ వదన చిలుకలమ్రికడ చెప్పినవార్త
వనజములుగన వాంఛయున్నదియు చిత్తాన నుండెనా శీఘ్రముగ వచ్చి
యాదవరాజ్య మేలించి యీడేర్చ నిత్తెముగ యరగడ్డ నిలువుడీ మీరు
ఆదిమూర్తివి నీవ అవనిలోపలను పాటను నిలువుడిమీరు మీరు ఆటు
అనువొంద గతహేష్యమంత యెరుగు కానక
దువు విన్నపమంతయు యిది" యనుచు

కాటమరాజు సిరిదేవికి వ్రాసిన జయలేఖను సిరిగిరమ్మ చదువుట

అటు వెనక వకలేఖ అప్పుడు దండు గడిపిన వాని తనయు
చదివె- డైతన్న
"శ్రీపార్వతీదేవి సీత భగవతియు అండగల కంపటీలందరు మాకు
శ్రీపాపనాశని శ్రితలోక గంగ చేతులో చెయివేసి చెప్పి యొప్పితివి
అరుదైన యట్టి యా అన్నపూర్ణయును యే తావునను మీకు యేమి గల్గినను
సరినొప్ప భారతసావిత్రి సతియు ఆ తావు ఫలము మీరందరు గూడి
పరమ పతివ్రతా పద్మినులైన అంచిత పుత్ర మిత్రాదులతోను
వారి సమానమై వైభవమొందు పంచుకభోంచాయ పద్ధతి యిదియు
అక్కకు బావకు అమ్మకు మొదలు అని యిట్లు దీవించి ఆప్పుడంపితివి
చక్కగా నలనన్న సాష్టాంగముగను అనియేక విధముల అప్పుడు
మ్రొక్కి పంపిన వివరము వనరంగ బోధించి
వినుడి అల పాకనాటికి అంపితి మమ్ము
అక్కడ నుండి మీ అనతి చాత తల్లిరో! అ మాట తనలోన నిలచె
కార్తిక మాసాన కదలి వచ్చితిని మనములోపల మిగుల నున్నాది
వార్తగా దేశములు వనర దిరిగితిని అమ్మరో! నీమది నెమ్మదినుంచి
భారతి కృప చాత పరిణాన మేము అంత విన్నప" మని అటనుంచి
సురభులతో యెడ్లు సుఖమేపులందు అపుడు

కాటమరాజు అయితమరాజాదులకు వ్రాసిన లేఖను సిరిగిరమ్మ చదువుట

అంతట పక లేఖ అందుకొని పడవీటి కాదరాజు పాపాత్ము డగుచు
చదివెఁ

"స్వస్తి శ్రీమత్సు గుణ సంపన్ను లైన
సుస్థిరముగ ధర్మ సుగుణపయోధి!
బంధు శిరోరత్న! బాహుబల రామ!
మందర నగధర! మానుషయోధ!
శాస్త్ర వాక్య ప్రతిష్ఠాపనాచార్య!
శ్రీకాంత పరిపాద సేవాధురీణ!
నాక సుత ప్రౌఢి నాయకులైన
చేకొని శుభముల జయరాములైన
కరి ఘటముల వైరి! కరియావులన్న!
పరశక్తి భట్టావుల వల్లభన్నకును
పొసగ అయితమ రాజు పుత్తమ రాజుకు

పశుపతి నలనన్న పంపిన లేఖ
మాఘ త్రయోదశి ఆదివారముకు
బాగుగానున్నాము బలముల తోడ
లక్ష కంపటమును రాఘవుడు మేము
దక్షిణ దేశాన తరలి ధేనువుల
పరగంగ నాసేతు బంధనము కరిగి

మరల వచ్చియును మా మందలనెల్ల
జన్నవాడను నిల్పి చలగి వేడుకల
మన్ననచే ముది మరచి యుండినను

పొడిపించె యెద్దుల బోయల చాత
మూడు భూములు చేయు ఆవును చెల్లె
దొరకొని చంపెను దుర్మార్గుడయ్యె
పశుల వేసిన యట్టి పాపాత్ము తలలు
వసుధ గూల్చిన కాని వచ్చుట లేదు
తరమైన పగయాడ దాగెనో యనుచు
వెరవున భూములు వెదకుచు రాగ
యేడు తరముల పగ యరగడ్డపాట
యాడైన జగడము యింపుగా గలిగె
పుల్లరి వడంబడి భూమి మేపితిమి
పల్లవ రాజుతో పగయు యేర్పడెను
శ్రీదేవి పతియైన శ్రీహరి కృపను
వాదించి వసులెల్ల వనగూడె మనకు
అలిగి పోవగ విందు అయిన చందమున
కలిగె నాకును యిపుడు కయ్యంబు కాయ

గ్రక్కున మన శక్తి కలిగిన యిపుడే

వక్కటై యీపనులు యీడేర్ప ప్రవిమల యెదురు కోలు
వలయు ప్రఖ్యాతిగాను
అటు గాక మీయంత ఆత్మవర్గములు సకల వాద్యంబుల సన్నాహమలర
నిటలాక్షు కృప చాత నిందరు సకల పార్థివు లెల్ల సన్నుతింపగను
గలిగి యెంతో వేడుక పెండి కేతేరవలెను
పగ నిర్వహించేటి పశువులు గలిగి అంత బంధువులు మీ రరుదేర
హిమసేతు మేరగా యీ జగము వలయు
పొగడ తాత వక్కడు మన తండ్రులు
విమతుల నిర్జించి విఖ్యాతి మింతు వేరు
అంత శక్తియు మాకు అత్మలో తాత తండ్రుల పగలు దరికొనివచ్చె
గలదు వచ్చి కలియుడి మీరు
యింత వార్తయు మీకు యెరిగింప వాలాయముగను
వలయు నిశ్చల చిత్తాన నిటకు వచ్చేది
అలనాడు సిరిదేవి ఆడు వాక్యములు కాక మీ మనసులో కపట మందినను
కలిమి కొరకు గాను కమ్మలంపితిని యీ కమ్మలను జూచి
ఆలాగె మీమది హర్షంబు పుట్టి యీ క్షణంబునను
వ్రాలాకు విన్నంత వచ్చి యిది మీరు యెక్కువ కాపురాలు యెసరెడి
దండ్లు కూర్చుకొని మీ దళములు ప్రజలు
మీరు తక్కిన దూడలు దళముల నెల్ల
పెండ్లి చందము వలె ప్రేమతో తల్లించుకొని కృష్ణ దాటుడి మీరు
రండి పుల్ల గడ్డ యలమంచి నుండుడా
సోమేశ్వరుని శుభ శోభనములైన వెనక్క
ప్రేమతో బసవన్న పెండ్లి మన విదియ తదియలకైన వేవేగ
యింట యిటకు
యిల సిద్ధిరాజింట యింతి పూబంతి కదలి వచ్చియు నీవు కలని
వెలయంగ బసవనకు వేడగ వలయు శోధించి
మాఘ బహుళంబున మంచి లగ్నంబు చన్నవారిని జూచి సమరంబు లోన
బాగుగా గలదని బ్రాహ్మలన్నారు వున్నవారిని జూచి వొగి రణము
శివరాత్రి దినమున స్థిర లగ్నమందు గుడిపి

పోరాడి రణములో పొలిసిన యట్టి
వారి కాంతలనెల్ల వైకుంఠ మనుపు
అంతలో సేనకు అన్న భక్తిరన్న
అంతట రణముకు అరుదెంచె నేని
సాయుజ్య పదవికి సోపాన పదవి
శాయంగ గలవాడు జగతి లోపలను
ఆటు మీద పనులకు
హరిగురువు లడుగు

తటుకున వీలైతె తరలి వచ్చేది
యిది కార్యమని మీకు యింత
వ్రాసితిమి
యిది మదినుంచేది వివర
మంతయును"

యుద్ధలేఖలను వినిన సిరిదేవి శోకమున మూర్చిల్లుట

అని లేఖ చదివిన అంత సిరిదేవి
విని చాల మదిలోన విభ్రాంతి
బొంది
తన సుతుడు అయితన దండు
బోయినను
తన మది నెటువలె ధైర్యంబు
నిలుచు?
మొగము వెల వెల బారి మోమును
వంచి
సోగ కన్నుల నీళ్ళు జొట జొట
కురియ
అదరుచు ఆ దేహమంతయు వడక

పదములు భూకాంతపైని నిల్వకను
చేతుల పిసుకుచు చెల్లబో యనుచు
ఆ తన్వి శోకాబ్ధి అవనిపై కొరగి
వనజాక్షి కన్నీరు వసుధపై గురియ
ముగిణిముండై కడు మూర్ఛయు
నొంది
అప్పుడు సిరిదేవి అవనిపై వరిగి
తెప్పరిల్లకున్న సిరిదేవిని జూచి
అన్నల చెల్లెలు అగుమంచి వచ్చి
కన్నీరు తుడిచియు కడు లేవదీసి
మెరుగు పట్టుశాలు మెడనిండ కప్పి
వురమున చేర్చుకొని వువిద యిట్లనియె!

అగుమంచి తన తల్లియగు సిరిదేవి పక్షపాతమును ఆక్షేపించుట

'కట కటా! వోయమ్మ! కడు
దైన్యపడుచు
యిటు వలె మూర్ఛపో నేటికి నీకు?
పరగ దక్షిణముకు పంపి నీ కిపుడు

పరికింప నలనన్న పగవాడు నాయ పలికిన మాటకు పంపెను గాక
యేరాలి కొడుకును వేరుగ చూచి అసహాయుడే యమ్మ ఆవులన్నయును
మారు భూమికి పంప మన సెట్లు పసుల చాతనె తన పగ గెల్వగలడు
నిలిచెఁ భూనాథు డయితన్న పోకున్న గాని
నీకన్న కొడుకైతె నీవు అంపుదువఁ కానున్న పనులెల్ల కాకపోవిపుడు
ఆ కాటభూపాలు నంపితివి గాక చెలిమితో దీవించి జయము గమ్మ
పక్షపాతివి గాక పశుపతిని నీవు నుచు
దక్షిణాదికి పంప ధర్మమా నీకుఁ అలివేణి నీ సుతుల అంపవే తల్లిఁ
ధరణిపై వానికి తల్లి యుంటేను వలదు నిష్ఠూరంబు వలదె వోయమ్మ!
పోరాడ రిపులపై పొమ్మనునె తల్లిఁ నీకు మూర్ఛయు పోను యేటికి
కట్టని చీరెలు కావు వో యమ్మ! యిపుడఁ"
కన్నకడు పేమియు కాదమ్మ నీది అని దూరబలికిన అంత సిరిదేవి
యేటి మాటలు నీదె వేరుబంధమును తన మూర్ఛ తెలివొంది తనలోలెనె
పాటించి నీ సుతుల పాటి లేదమ్మ తాను
యెంత కపటివిగాక యెన్న నీసుతుల అంతంత పెదవులు అటు తడుపు
సంతోషమున బంప చాలవైతివిని కొనుచు
పగపాటు దలపోసి పాకనాటికిని చింతించి సిరిదేవి శివుని తా దూరె
సగమైన బలమును సాయమంపకను "వో పార్వతీనాథ! వో భక్తవర్య!
ఆలనాడె నలనన్న నంపితివమ్మ ఆ పగభూమిలో ఆవులకు మేపు
తెలిసె నీ కపటంబు తేటగా నంత కద్దని చెప్పి యా కాటభూపాలు
యతని పొమ్మనగానె యిటు మూర్ఛ సిద్ధిరాజున్నట్టి సీమ కంపితివి
వచ్చె పీరికి వారికి సరిపోరు పెట్టి
అతని పొమ్మన సోరు ఆడెనె తల్లిఁ యేరీతి దాగితివి యేచుందు నిన్ను
దశకంఠుడాది ఆ దైత్యుల నెదరి పట్టభద్రుడు దండు పైనమైనాడు
వసుధపై గూల్చేటి వైభవం బెసగ యెట్టు కట్టడి చేస్తివీశ్వరా!"
అంత శ్రీరాముండు ఆ నలనన్న యనుచు
పంతగించి యా రిపుల పరిమార్చు మగువలు దానును మందిరంబునను
నిజము పొగుచు ఆడలుచు పొలతియున్నంత
అలనాడు వకమాట ఆరవెల్లి కడ

జయలేఖలు విని సంతసించిన అయితమరాజు యుద్ధ సన్నద్ధుడగుట

అంత అయితమరాజు ఆ వల్లభన్న తురిమెర్ల కాకర్ల తొండమనేడు
కాంతి సమానుండు కరియావులన్న అరయంగ చెన్నారు ఆరణి జేర్చి
జయలేఖ విని వారు నంతోషమంది అర్థవీడు దొనకొండ అల రెండు
'దయమీర బంధుసోదరులును దాను యెరువులు
ద్వాపరమేలిన ధర్మరాజైన అద్దంకి వినుకొండ అమ్మన్న బ్రోలు
ఆ పల్లికొండల అనుమతితోను అరుదైన మూకల అటుపిల్వనంపి
వుభయ పార్శ్వాలను వుండి తమ భీకరంబుగ రణభేరి వేయించు
పనులు నయముగ ఆ సభానాయకుల నిల్పి
అభిమతి నొనరించు ఆప్తుల' మనియె అమిత వైభవముల అయితమరాజు
'అన్న కాటమరాజు పంపిన లేఖ తమతల్లి నగరికి తద్దయు వచ్చి
విన్నప్పుడును నుండ విహితంబు తల్లిని వూరార్చి తానంత వేగ
గాదు జలకమొప్పగ నాడి శంభుని నపుడు
దక్షిణ భాగాన దండు గుడార్లను చెలువొంద పూజించి శ్రీఘంబె వేచి
యీ క్షణంబున బోయి యింతె చూ' పాలుపొంద భోజన శాలలో కరిగి
డనిన అన్నలు తమ్ములు అపుడు భోంచేసి
ధరణీశు శలవున తద్దయు నండె పన్నీరు గంధంబు పైనింద నలది
తగురీతి పయనమై దక్షిణముగను అడపవాకెల్లరు ఆకు చుట్టియ్య
డేరాల నెత్తిరి తెరగొప్ప వారు కడువేగ మొగసాల కడకేగుదెంచి
ధారుణీశ్వరునితో తగ విన్నవించి కొలువు మొగసాలలో కొమరు మిగులంగ
పలువగ నేజా తుపాకులవారిని కులబాంధవులు రెండు కొలువ
అనువైన యా భత్రి సాయుధము కరణాలు
వారి పరగంగ రఘుపతి పుత్తమరాజు
ఘనమైన యా భద్ర గజములవారి ధరబలాధికుడైన అయితమరాజు
తోడైన గుర్రాల దొరమన్నె వారి కల్లరిపులకు వైరి కరియావులన్న
దండు పైనంబని తగ జాటిరంత వల్లభన్నాదిగా వరుస కూర్చుండి
పలను మీరగ దళవాయుల కనియె: సకల శాస్త్రపురాణ సంపన్నులైన
'కులకులందు పాము కొచ్చర్ల కోట సకల విద్యలవారి సరగ రప్పించి

ఆ రాత్రి జాగరమటు చేసినట్టు
భారత పురాణములు బాగ వివరించి
సభను సత్కవులెల్ల సన్నుతులు
సేయ
విభవాన దేవేంద్రు విధమున బోలి
వీర శూరత్వమును వివరించి చూడ
ఆ రూఢి విక్రమార్కుని బోలి
తనకత్తి దిక్కుల ధరణి వేయంగ
ఘన దానమునను ఆ కర్ణునిబోలి
వృత్తమోత్తమ కళల వొగి చంద్రు
పోలి
సత్యభాషల హర్చించ్రు బోలి
యీ రీతి కొలువుండి
యిలతలాధిపుడు
దారుణి సురులకు తన యాచకులకు
గాన విద్యాప్రౌఢ కవి తార్కికులకు
దానంబు లిచ్చుచు తగ వేట్కనుండె
ధరణి చీకటి వాసె తగ చుక్క
పొడిచె
నెరిగొండపై నపుడు నిలిచె
సూర్యుండు
ఆ సమయంబున అష్టదిక్కులను
వాసి మీరగ కదలివచ్చెను దళము
అచ్చుగా గావించి అయితమ రాజు
వీర పరివారము విందారగించి
వారికి విజయముల్ వరుసతో నిచ్చె
సొమ్ములు కట్నాలు సొన్న టంకాలు
గమ్మున వాసించు కట్టు వస్త్రాలు
జల్లులు సవరాలు జమిలిపెక్కములు

వల్లవ కులపతి వరుసతో నిచ్చె
బేరీమృదంగముల్ పెక్కు
వాద్యములు
ఆరూఢి మ్రోయంగ అవనీశ్వరుండు
నావంటి పెద్దను మల్లెనోకాని
వేవేగ పిలిపించి వేట్క నిట్లనియె:
"గొప్ప తేజీలును గోరాజములును
జల్లులు సమకట్లు చాల సవరించి
వల్లన గట్టు" మని పలెక్కనం
తటను:
రాజు శలవందియు రావలన బోయి
వాజుల కన్నిటికి వైన వైనాన
వాగెలు బంగారు వన్నె సమకట్లు
బాగైన కట్టాడి బన్న సరములును
పికిలి తలాటాలు బిరుదు జల్లులును
నకలంక బంగారు నాదు టందెలును
బాలార్క బిళ్ళల పగడ నేవడాలు
పాలసంకుల పేర్లు పసపు రుమాళ్ళు
తరచైన బంగారు టంగీ బిగించి
పరిగె పట్టెనములు పైని సవరించి
సిగె జందు జీరాలు సింగిణి విళ్ళు
తగగ బొమిడికములు తగ ధరియించి
వృత్తమ రాజు పువ్వుల నీలనికి
కత్తుల కళ్ళెంబు కంచు పక్కెరము
ముత్యాల ముఖ మరుగు మూడు
ముఖములది
వింతగా రిపులపై విజయంబు నొందె
కొంతైన చాలువ గొలుసు
లిరుగడల

పంతగించిన క్రియ పట్టుక రాగ
అయితన్న యెక్కేటి అపరూప
రాయనికి
రావిరేకలు మణి రత్నభాషికము
లావణ్య ఖనియైన లాలుసరి జల్లి
అసుర ముఖముల అందె హనుమంత
బిరుదు
పసిమించు యర్ర గోపాలమను
బిరుదు
వేగంబె ధరియించి వేడుకతోను
వరభక్తి భట్టావుల వల్ల భన్న
యెక్కు-
తురగంబునకు నొక తొండ
పల్లమువైచి
సరిబోర రత్నాల సరి ఫెన వైచి
అరివేగ అల్లు దాడెన్న యెక్కేటి
వున్నత హయముకు వొనర వేగంబె

పులితోలు పల్లంబు పొందు
వాగెయును
పసడి తలాటంబు పట్టువైది అందె
పసిమించు పువ్వుల పేరులు వేసి
కరియాపులన్నెక్కు- గండ కత్తెరకు
బిరుదైన మువ్వల పిగిలి జల్లులును
తక్కిన గుర్రాల తగ నఫంజోశ
పక్కెర తేజీల పల్లన కట్టించి
మావంటి కడుమర్లు మరివేగ వచ్చి
అవనీశ్వరుని తోడ అంత వినిపించె
అప్పుడు అయితన్న హయ శిక్షకునకు
కప్పుర గంధంబు కడువేట్కు- నిచ్చె
బంధు సోదరు జూచి పలికె
అయితన్న:
"అందరము పైనమై అతివేగ రండి
యించు జాగేలయ్య: యిది పండు"
గనుచు

మేడబెట్టిన పాపనూకను తోడి తెమ్మని అయితన్న బాలరాజులను నియోగించుట

నందుల నూకాంబ నగరు కేతెంచి
అప్పుడు అయితన్న అతివేగమునను
పప్పుగా ముమ్మయ్య అల్లుని జూచి
కప్పుర గంధుల కడువేట్క బలిచి
అప్పుడే అందలము అతివేగ బట్టి
"బాలల వెంబడి పైనమై పోయి
అల మేడలో నున్న అతివె పాపన్న

మనసు లోపలి చింత మాన్పి
మీరంత
ఘనవేగమున నిటకు గ్రక్కున
రండి"
అని వారి ఐంపిన ఆలాగె పోయి
నిబ్బరంబుగ మేడ నిచ్చెన చేర్చి
గొబ్బున మేడకు కోర్కెతో నెక్కి

చేడెలు పోచయ్య చిన్నమమ్మయ్య హేరాళమగ దండు వెడలుచు
మేడ అంతరువుకు మేకొని యెక్కి మిమ్ము
ఆ పాపగనుగొని అని రిట్టు లంత: కన్నుల చూచి పోగల వారయనుచు
''వో పరమ పావని! వక విన్నపంబు మన్నెరాజయితన్న మిము
కరియావుల రాజు ఘనుడు మేడదించి
అయితన్న తమ సముఖానకు తరలి రమ్మనెను''

పాపనూక మేడ దిగిరా నిరాకరించుట

అనెడు అన్నల మాట కతివశోకమున వారందరును మేడ వైళంబె డిగ్గి
కన్నులనీర్నించి కా.త యిట్లనియె: ధారుణీశ్వరునితో తగ జెప్పి
''వో చేడెలార! మీ కుచితమా యిట్లు? రపుడు:
అవనీశ్వరుడు మిమ్ము అంపె "అన్నరో! పాపకు అనియేకములుగ
యేలాగు? విన్నప మొనరింప వినక యా పాప
మాతల్లి సిరిదేవి మరి వేగ మునుపు అన్నల పెద్దల నా సిరిదేవి
అయితన్న మొదలైన ఆ దూరుచు మిము చాల దూరె
సహోదరులు మీ చెల్లెలు''
కన్నుల పండువుగా జూచుచుండు అని విన్నపము శాయ
యెన్నడు రఘుపతి మన్ననతోను అయితమరాజు
కడమేడ నుంచియు కన్నతల్లియును తన మది చింతించి తల్లిని దూరి
కడసాగి యిటు పిల్వ కారణంబేమి? వారిధి గంభీర వంశ వర్ధనుడు
నను మేడనుంచియు నాతి సిరిదేవి ధరణీశు డైతన్న తా పైనమయ్యె
కనుగొన దోషంబు కలలోననైన చీనాంబ రంబులు చెలు వొందగట్టి
అంత్య కాలము వచ్చె యాదవుల చక్కని ముత్యాల చౌకట్లు పెట్టి
కిపుడు కెంపుల వుంగరాల కేల కడియములు
యంతైన గాని యీ మేడ దిగనన:చు సొంపైన ముత్యాల జోడు హారములు
అన్నదమ్ములకును అతి వేగ మీరు కడు పెద్ద ధరియించి గండ
విన్నపంబును జేయుడిది బుద్ధి'' పెండెములు
ఆనిన నడుమున వడ్డాణము నేమమునను

మస్తకమున వజ్ర మకుటంబు బెట్టి
కస్తూరి గంధంబు కరమొప్ప నలది
చన్న రిపులకు వైరి జమిళియు గట్టి
పున్నమ చంద్రుడై పొంకంబు
మెరసి
అన్నలు తమ్ములు ఆత్మ బంధువులు
మన్ననతో బావమరుదు లాదిగను
ఆ రీతి భూషణాల లలవడ దాల్చి
ఆరూఢిగా వచ్చి అయితమరాజు
యిరుగడలను గొల్వ
యిలతలాధపుడు

తల్లి సముఖానకు తా తరళి వచ్చె
వల్లవ కులజుడు వచ్చుట జూచి
కొమరక్క సిరిదేవి కొలువుండె నంత
అమిత విక్రమశాలి అయితమరాజు
వుల్లంబులో భక్తి వుల్లసిల్లంగ
తల్లికి అత్తకు దండంబు బెట్టి
"వో యక్క! వో యమ్మ!
వొనరంగ మీరు
దయమీర వర రిపు దళములపైని
వీర శూరత మాకు విఖ్యాతి గలుగ
ధీరతతో మమ్ము దీవించు తల్లి!"

రణమున కేగనున్న అయితమరాజును తల్లి సిరిదేవి దీవించుట

అనుపుత వాక్యముల కంత
సిరిదేవి
మనమున భీతిల్లి మరియు
నిట్లనియె:
''వో యాదవాంభోధి!
వో పూర్ణచంద్ర!
దయమీర వో ధర్మ ధర్మవర్తనుడ!
యెన్నో నోములు నోచి యే నిన్ను
గంటి
అన్నరో నే నిన్ను అంపుదున దండు!
తొల్లి శాప ఫలంబు తోడయ్యెనేమొ
వలని సాహసములు వద్దన్న వినరు
అలనాడు వద్దంటె ఆ మాట వినక
నలనన్న తాబోయె నట దక్షిణాది

పరభూములకు పోయి పశువుల మేపి
కెరలి వారలతోడ కయ్య మేమిటికి?
అందిన కార్య మేలాగైన జేయక
యిందరి కీలాగు లేఖ లంపించి
అంపిన జయలేఖ లంది మీకిపుడు
వప్పుగా పైనమై యున్నట్టివారి
అంపక పోరాదు ఆత్మజులార!
అంపితే అట మీకు అయిన కొదవేమి?
కదలిన శకునాన ఘన పుణ్యులార!
కదనంబులో రిపుల కల్లగా జంపి
అరిపు బలముల కపజయం బొసగి
విరివిగా మీ బలము విజయంబు
నొంది

పశుహత్య జేసిన పాపాత్ము తలలు
వసుధపై ఖండించి వైభవంబునను
యిల జనుల్ పొగడంగ యెంతొ వేడుకను
తలపూవు వాడక తరలి''రమ్మనిన
అను వాక్యములు విని అయితమ రాజు
మనవిగా తల్లికి మరియునిట్లనియె
"తల్లిరో! మామీది దయచాత నీవు
పల్లవరాజుల బలములు విడిచి
తల్లి మము దీవించ దగునటో యమ్మ!
యల్లలోకములోన యన్నగా తల్లి
యిరు బయిజ్వలమీద యెక్కు-కైవడిని
పరగంగ దయయుంచు ప్రఖ్యాతిగాను
దూషింప వలదమ్మ! దుర్జనులనైన
భూషింపవలె దగ పుత్రులవలెను
సత్యంబు నిలిపిన సమకూరు శుభము
నిత్యమా దేహంబు నీటిపై బుగ్గ
సత్యంబు నిలిపిన సకల పుణ్యములు
సత్యంబు నిలిపితే సాటెవరెక్కు-
సత్యమే జయమని చాటు వేదములు
సత్యసంధుని బోలి చరియించువారు
సత్యలోకానను సన్నుతించెదరు
సత్య వ్రతము బోల సాటి లేదెంచు
ఆటు గనుక వారిపై అతిభక్తి నిలిపి
తటుకున యిటు మాకు తగ శాసలిడక
పాలేటి జగడమౌ పాలి గాకుండ
పాలిపంతంబు లేర్పరచి పోరాడ
వీర కథ లోకమున విరివి కమ్మనుచు
ఆరూఢి దీవించి అంపవే తల్లి!
అని యిట్టు లైతన్న ఆడుమాటలకు
విని వేట్క- సిరిదేవి వేవేగమునను
తన సుతుల శిరముల తగ సేసలిడియు
వనజాక్షి దీవించి వైళంబె యపుడు:
"నా యన్న; నా పుత్ర! నా వంశతిలక!
యియ్యెడ దీవన లిటు వినరయ్య
దశ దేశములు ద్రుంచి ధాత్రి బాలించు
దశరథరాముని దయ మీకు గలుగు
విమలశౌర్యుడు కార్తవీర్యుని జంపు
జమదగ్ని రాముని శౌర్యంబు గలుగు
యెలమీద స్వాదుల యేపణచినట్టి
బలభద్ర రాముని ప్రఖ్యాతి కలుగు
విరటు ధేనువులెల్ల విడిపించినట్టి
కిరీటికి గలయంత కీర్తియు గలుగు
పగతురకు వెన్నిక బాహుబలమునను
పగతుర యరగడ్డపాట పొడవగను
అసురేంద్రు పొగడంగ ఆ రాజు మీరు
సమరంబులో నొక్క- సమయాన బోరి
కలియుగ మెన్నాళ్ళొ కడతేరు దనుక
నిలుపుడీ మికీర్తి నిఖిలంబులోన''
అనుచు దీవెన లొసగ అందరు నపుడు
మనసు సమ్మదముగా మరియుండి రంత

అయితమరాజు ధనకొండ పరిపాలనను తన చెల్లెలు అగుమంచికి అప్పగించుట

అంత అయితమరాజు అగుమంచి వెలయ బాలించుమీ విశ్వాస పరుల
జూచి కలలోనన్నైన బొంకని సత్యవ్రతుల
యొంతొ సంభ్రమముతో యిట్లని ముద్దు బాలకులను ముమ్మయ్య
పలికె: పోచయ్య

"అన్నల చెల్లెలా! అగుమంచి వినవొ యిద్దరి నిట పుత్తు యిక తోడుగాను
అన్నమందకు మేము అరుగంగ దొంతేటి నుండి మన దొరమన్నెవారి
వలయు మంతెన ఱూకతో మరల నంపెదను
యిది మొదలు శివరాత్రి యిటవచ్చు దిన దిన వార్తలు దినచరులచాత
దాక అనువంద పంపెద అక్కరో! నీకు
పదిలముగ దొనకొండ పాలించు పాలేటి వార్తలు పావురాలచాత
నీవు వైళంబె లేఖలు వ్రాసి యంపుమను
పంట యేరువరెడ్ల పద్మనాయకుల నేటినుండి శివరాత్రి నెలమాన మెరిగి
వంటరిగానున్న వక్కొక్క బలము మాన కేతెంతురు మఠము జంగాలు
పటుబలంబున జనుల పాలించు నీవు వడయుల కన్నంబు వడి తృప్తిగాను
కట కట యిదిగొ యీ కాపు కరణ తడయక అంపించు తగువేట్కతోను
ముల

అయితమరాజు ముమ్మయ్య-పోచయ్యలను బుజ్జగించి రాజీవాస రక్షణకు నియమించుట

అని యిట్లు అయితన్న అచట అగ్నిదేవ కుల వరప్రసాదకులు
బాలురకు మీరన్న!
ననియేక విధముల నచ్చన బుచ్చి విఘ్నంబు కాయక వినుడొక్క మాట
"సిరిబాల ముమ్మయ్య! సింహ ఆవులన్నయు లేఖ అంపినందులకు
విక్రముడ! పోవలెనటు మేము పోకున్న తప్పు
కరివరదు నిజదాస కల్లందులపోచ ఆవులమందకు అతి వేగ పోయి

ఆవులన్నను గాంచి అతిభక్తితోడ
ఫాలలోచనుడైన పసులన్న గాంచి
యిలలోని వింతల యింపుగా దెలిసి
పసుల మందల వార్త బాగుగా దెలసి
దశమి తిథి వచ్చు నంతట వత్తు
మిటకు
ఆవులన్న అనుమతిని అంపించు
కొనియు
వేవేగ క్రోల్పుల వెల్లకొండల
చాల్పులను
తెరగొప్ప వేటాడి ధీరత మెరసి
కరి సింహ శార్దూల శరభముల్
మరియు
చిలుకలు సావురాలు చెలగు డేగలును
తెలివగు సారంగములు
జక్కవములు
రాచ గోర్వంకలు ఆరామ భూములను
కాచిన ఫలములు కర్పూరములును
పరగంగ భట్టుచే పట్టించు కొనియు
మరలి వచ్చెదమయ్య మహా
వేగమునను
యిచ్చోట మీరిద్దరు యెసక
మెసగంగ
అచ్చుగా బొంగరాలాడుడీ చాల

రాజి వాసమునకు రణశూరులయ్యో
పోడిమి ధనకొండ పురినుండు
డయ్య!''
అని యిట్టు లయితన్న అలర
బాలురకు
అనియేక విధముల హర్షంబెసంగ
అక్కిరెడ్డి మొదమాము అనువుగ
బిలిచి
మక్కువ మీర నా మహిపాలు
డనియె:
''వినుడి సాహసులార! నివరంబు
గాను
ధన ధాన్యముల మీద ధనకొండ
మీద
కెర కుటుంబము గృహముల మీద
సరవి హెచ్చరికతో పరగుడి మీరు''
కయి జీతగాండ్రను కడువేగ పిలిచి
అయితన్న వారితో అప్పుడిట్లనియె;
''సాహసఘనులార! సజ్జనులార!
బాహుబలంబున ప్రఖ్యాతి గలిగి
పడిలాన వుండుడీ పట్నంబులోన
యిదె నిల్వు డెచ్చరిక యిదె పోదు''
మనియు

అయితమరాజాదులు దండుతో ఎఱ్ఱిగడ్డపాళికి పయనమగుట

అందలంబులు పైడి అల పల్లకులతో దండుపైనము లయ్యు తగ వేట్క-
నడచు

మన్నీలు దొరలును మంత్రి వర్గంబు నందివాహను సరస
సన్నాహములతోడ చయ్యన కదలి నతిసొంపుతోను
రారాజు ననుమతి అటుమున్నగానె పందుముల రఘుపతి పల్లకి కదలె
కోరిన వస్తువులు కొదువలేకుండ పరగంగ పల్లికొండ పల్లకి కదలె
చక్కర కట్నాలు సన్నబియ్యములు కరియావులన్న గండకత్తెర నడచె
బుక్కలు గందవొడి పునుగు ఆ వెనుక పల్లకి అయితమరాజు
జవ్వాజి వే వేగముగ నెక్కి విజయంబు
పోకలు కంట్లాలు పొన్నుటాకులును ఠాయ
చేకొని యొకకొంత చేరువగ నడువ అరుదుగా గదలెను ఆ సరస నపుడు
పట్టు తివాసీలు పరజాలు కొన్ని నాచకూళ్ళ నాయడు నేతివారి
దిట్టముగ ముందర ధీరత నడవ ముద్దయ్య
పట్టెమంచాలును పరుపులు దిండ్లు ఆ చెంత గదిలిరి అశ్వాల నెక్కి
పెట్టెల చీరలు పెద్ద అడపములు ఆరువైన ఆ సరస అందలం బెక్కి
గొట్టడి యెద్దులు గొబ్బున నడువ వరసెట్టి భట్టాపుల వల్లభన్న కదలె
ముట్టడి సేయంగ ముందుగా గదిలె పుత్తమరాజును పొంది యేతెంచె
గొప్పైన గూడార్లు గోడ సరాదులు అవిరళంబుగ మేఘమతి అనుతేజి
వొప్పుగా యెత్తిన యెద్దులు నడచె అవనీశ్వరుని సుతుడు అల్లుడాడెన్న
అటు ముందుగా జండ అది గొని మెండుగా తేజిపై మెరవడి గదలె
కదిలె కొండు వారి కొండయ్య గోవుల
అటు వెనుక ఠానలు అంతయు గంగయ్య
కదిలె మెండైన మూకతో మెరసి చనుదేర
విలుమూక యాటెలు నూరిన కేడెములు నేజాలతోటి
వెస తుపాకులును నెరితెగ కదలెను నేతి ముద్దయ్య
వెలు గొందగా నూరు వెల్ల కొలువు గడలు మంచి గొప్ప
ఛత్రములు బంతులును
గంభీర వాద్యములు గాలి గొలవారి నాగినేడు గొబ్బున గదిలె
బెక్కెములు వెండి కుప్పె కటార్లు
శంభుని పల్లకి సరసనే కదలె వింజామరములు

దండిగా పిన్నయ్య తాకదలె నంత
జగజంపు గొడుగుచు జమిలి
బెక్కెములు
పగడంపు చాయల పటువైస నగలు
తందరను భేరీ మృదంగములు
మ్రోయ
సందడింపుచు రాజ సన్నాహములును
సరదార్లు తోటట్లు సయ్యన గదలె
ఆ రాజు యిరుగడల అను వొంద
భట్టులు
చేరి కైవారముల్ చేయుచు రాగ
వరుసతో బ్రాహ్మణ వరులు దీవింప
విరివైన ధనకొండ వీథు లూరేగ
బొలరాజులు పోవు పయనంబు
తెలిసి
చెలియ లందరు వేగ సేసలు
గొనుచు
విలసిల్లు శృంగార వీథి కేతెంచి
చెలియలు దీవించి సేసలు వైవ
భూతలా ధీశ్వరు పొడగని పొగడి
ఆ తరుణులు కుంకు మటు చల్లిరంత
తగ నొప్ప అయితమధరణీశు చూచి
మగువలు గందవొడి మరి చల్లి
రపుడు
జనునాథులను చూచి చెలగి యావేళ
ఘన వసంతము దెచ్చి కాంతలు
చల్లిరి
అంత నా మూకలు అతి భీకరమున
పంతంబు లాడుచు పరి పరి గతుల

గంగ వారుపు గమిడి గడిమన్నెవారు
పొంగుచు కడిలిరి బోరు కలగంగ
విండ్ల చెరువు గమిడి విడిమూక
కొంత
మెండుగా కదలిరి మెరసి
యాడుచును
అచ్చాళి మూకతో అశ్వాల నెక్కి
కొచ్చర్ల గమిడిని గొయ్యిన గదిలె
గుడిపాటి గమిడిని గుర్రాల వెక్కి
వడివడిగా దండు వచ్చె నాక్షణమె
పొట్టపాటి గవని బొందియల బార్లు
కట్టుగా కదిలిరి కడు మోవమునను
హనుమంత గవనిని అయితమ రాజు
తనతోడ మూకల తరలించి కదలె
పాడి గొర్లను విడిచి పడ పొడిపించి
యిల పిక్కటిల అశ్వదళము కెల్ల
శ్రీరామ మాడలు చేతుల కొలది
యిర వంద నిచ్చుచు యేతెంచుచున్న
కొల్లకాండ్రందరు కూడి ముందరను
మల్లెల వాగును మని వాగు చూప
ఆ సమయంబున అయితము రాజు
యెసగంగ దొడ్డతన మేలు మన్నిల
దనకొండకును వారి తగమల్లి అంపి
యినకులాధీశుండు వేగంబె కదిలి
పొదిలి నిమ్మనాధుని పురముకేతెంచి
పొరిలె నిమ్మనాధుని పొడగాంచివారు
ఆంధ్రగిరి పల్లెకు అయితన్న వెడలి
అంధ్రగిరి భీమేశ నపుడు సేవించి

అయితమరాజు దండు పాలేటు నిలచుట

తలకొని వక లక్ష దళముల లోడ
బాల రాజయితన్న పాలేటు నిలిచె
నించె గుర్రపు దండు నిలచె
నేనుగులు
నిలచె దళములు పెక్కు నిలచె
రఘుపతియు

గండ భేరుంచని గ్మచ్చ హనుమంత
జెండాలు వెసనెత్తి చాటించి రచట
సూర్యుడంతట గ్రుంకె చుక్కలు
పొడిచె

ధరణిపై యాదవధవు కీరి పొగడు
విధమున చంద్రుండు వుదయించె
తూర్పు
అది చూడమనినట్లు నడచెను మింట
అంత అయితమ రాజు ఆల సఖులు
తాను

సంతోషమున నున్న సరదార్లు
పొగడ

బిరుదైన వాద్యములు
పిల్లగ్రోవులును
భేరులు శంఖములు పెద్ద భూరుగలు
పంచవాద్యంబులు బలువిడిమ్రోయ

పంచాయి దివిటీల బారుల గాంచి
యెచ్చరింపుచు దండు
యేగుచు వారు

అచ్చటచ్చటనిల్చి అటు లెచ్చరింప
పాలేట నీ రీతి ప్రఖ్యాతిగాను
వలనొప్ప రఘుపతి వసుధేశుడుండె
ఆవేళ నలనన్న ఆ రాఘవుండు
దేవేంద్రు జనుదెంచు
దివ్య తమకమున

సమముగా గూర్చుండి సందడాలించి
కొమర భంగరుభట్టు గొబ్బున బలిచె
"యిటు విన వో భట్ట! యీ
ప్రొద్దదేమొ
పటునాదములు చాల పాలేటి వెంట
పెనుమ్రోత మ్రోగెను భేరినాదములు
యిను డస్తమించెను యీ సంధ్యవేళ
మన దళంబులొ లేక మరివకరి
దళమొ
సరగ మనపై వచ్చు శత్రులోకాక
యెవరైన మిత్రులో యేమిటో తెలిసి
వేవేగ రావలె వినుమొక్క మాట
పోరుకు తొడిబట పోరాదు మనము
దూరంబు తెలియక దొరకొనరాదు
నీవేగి యీవార్త నేర్పున దెలిసి
వేలేగ ర"మ్మన్న వేట్కొనా భట్టు

కాటమరాజుభట్టు వచ్చి అయితమరాజు దండును ప్రశ్నించుట

పరువున బోయి యా బలముల జూచి తోచి యుండగవలె దొడ్డ కార్యంబు
ధీరుడై యా భట్టు తెరగొప్పపలికె ధాతకైనను మంద దాచంగ రాదు
"వో వీర పరివార! వొనరంగ వినుడు పౌరుటిగైనను పౌలియంగ రాదు
యీ వసుధేశ్వరుం డెవ్వడు? యిటకు చూపుల వెరుమాన చూడంగ రాదు
సాహసంబున వచ్చు చందంబుదేమి? భూపతులకు మంద పొడగట్ట రాదు
సాహసంబున మందసరస కొచ్చితిరి యిదిప్రొద్దు యిదివేళ యీ
రణవిజయుండు మా రాజు నలనన్న పటాటోపము
కణగి శత్రులనెల్ల కల్లుగా జంపు యిది వచ్చి నిలుచుట యేమి
బలువైన ఠాణ్యాలు పరిపించి కార్యంబు?
యిపుడు మీది గోత్రము పేరు మీ తండ్రిపేరు
బలువుగా యరగడ్డ పాటను నిలచె పదపడి మీరేలు పట్టణము పేరు
భటులు ముప్పదివేలు బహు అదియంత వినిపంపు డతివేగ మీరు
కాల్బలములు గొదకొని మీరేల కూడినారిటను?
నిటలాక్షుతోనైన నెదిరింప గలరు బందుగులో మీరు? పగవారొ మాకు?
దాచక చెప్పుడీ దళములోవార! చందం బదేమిటో చాటింపరయ్య

ఆయితమరాజుభట్టు తమ వృత్తాంతమును దెలుపుట

అనిన అంతట భట్టు ఆ భట్టుతోడ పోలురాజు కొమారుడు భోగ
యినకులాధిపుడున్న విడిపట్టుకేగె దేవేంద్రుడు
అడిగిన యర్థంబు లంత తెలుపుటకు బాలరాజై తన్న పట్టభద్రునకు
వినయాన భట్టుతో వివరంబు పలికె అల పల్లికొండకు ఆదిపెద్దలకు
"కొమరబంగారమా! కొమర ధనకొండ యేలేటి ధరణీశ్వరులకు
వినవయ్య! అన్నదమ్ములకును ఆత్మపర్వముకు
అమిత విక్రమశాలి యాదవరాజు జయలేఖలను గొంచు చెలగి కాలారి
బలరాజు మనుమడు వార్తమన్నీడు వైనాస ధనకొండపచ్చి లేఖలను

నన్న కాటమరాజు అంపించె ననుచు
వున్నతంబుగ జెప్ప వొయ్యన లేచి
అన్న అంపిన కమ్మనంది శిరసునను
కన్నుల కద్దుక కడువేగ జూచి
పైనాన వల్లవుల్ విన చదివించి
పైనమై వచ్చితి బలములతోను
అత్రేయ గోత్రులు అమృతపల్లవులు
ధాత్రి వెలసిన యట్టి ధర్మవర్తనులు
యసగంగ విభవ దేవేంద్ర సము
లగుచు
వసుధ మించినయట్టి వంశవర్ధ
నులు
పల్లికొండ రఘుపతి భట్టావులన్న
వల్లవకులజులు వంశవర్ధనులు
భుజ బలాధిపుడైన పుత్తమరాజు
గజవైరి భీకరుడు కరియావులన్న
నాచకూళ్ళ నాయుడు నేతి ముద్దయ్య
రాచ బలములు కొంత రౌతు అల్లు
దాడెన్న

మెరసిన యొకలక్ష మెండు
రాహుతులు
పరగిన మూకతో బసవదేవునికి
పెండ్లని వినిమేము ప్రేమతోడుతను
తమ్ముడు అయితన్న తగవచ్చె
ననుచు
తెగువ చెప్పినమాట తెచ్చి మదిలోన
పగవారు గారనుమి బాంధవులనుమి
అన్న నలనన్నకు అయితన్న చాల
మన్ననలు చెప్పెనని మరి
విన్నవించు''
అని భట్టుకును చాల హర్షంబు పుట్ట
ఘన భూషణంబులు కడువేగ నిచ్చి
అంపిన ఆభట్టు అతిసంభ్రమమున
యింపొందగా వచ్చి వృత్తాంత
మంత
నలనన్నకును దెల్ప నాత్మలో మెచ్చి
పల్లికొండను జూడ పైనమైనంత

కాటమరాజు వచ్చి పల్లికొండ అయితమరాజాదులను సంభావించుట

మందర ధీరుండు మహిసత్వ ధనుడు
పద్మ రాఘవుడును పైనమైవచ్చె
యరనన్న చట్టువారి యర్రన్న
మొదలు
పరివార మొక కొంత బలిసి
కొల్వగను

సరదార్లు వకకొంత జతనమై నడువ
అందలం బెక్కును ఆవులన్నయును
అందమౌ పల్లకిని అల రాఘవుండు
హేమ పల్లకిపైని యర్రయ్య యొక్క
అమితమౌ బంగారు అందలము
పైని

చుట్టు వారెర్రయ్య సయ్యనయెక్కి
దిట్టమౌ కాగు దివిటీలు వెయ్యి
పట్టించిరప్పుడు ప్రభలి శంఖములు
దిట్టమై వూదుచు దిద్దిమిధ్వనుల
బూరలు దారలు వూని గౌరులను
ఆరూఢిమోవంగ అవనీశ్వరుండు
వచ్చుట గనుగొని వారికెదురుగను
యచ్చరికె అయితన్న యాదవులు
గొల్వ
తమ్ముల పుట్టేటి తగవచ్చె నంత
తమ్ముల గనుగొని తమ అందలములు
పల్లకీలను తగ్గి భావ రఘుపతికి
నలనన్న మనసులో నటు మ్రొక్కి
నంత
కన్నుల దీవించె ఘనుడు రఘుపతియు
వినయంబునను రాగ వీరశేఖరుడు
దండంబు బెట్టినను తరిని యర్రయ్య
దండంబు బెట్టెను చుట్టువారెర్రు
అందరిని దీవించి ఆ పల్లికొండ
అందరు పొగడగా అపుడు నలనన్న
కమిగిట జేర్చుక ఘనుడు
రఘుపతియు
నగుచు మెల్లన నలనన్న కిట్లనియె:
''పసుపతి! నలనన్న! టట్టాభిషేక
వసుధలో యాదవంశ కుల తిలక!
ముమకొని మీ తాత ముత్తాతలందు
యనయంగ మీ తండ్రులేవురు
మునుపు
అగబడ నిర్వహించిరి కాని...

పగవారి నిటువలె పాలించలేదు.
భప్పన్న దేశాల ధేనువులమేపి
వొక్కొక్క దేశావున్న శత్రువుల
వుక్కణగించితిమి వుర్వీలోపలను
మానవేశ్వర! అపుడు మనుజ
లోకమున
పనిబూని వెలసిన పరమేశ్వరుడవు
యనయంగ నూటిరువది యేండ్లు
మీరు
యిల తాత తండ్రి పగలీడేర్చినావు
యీనాట నినుబోల యింత
సాహసుడు లేడు
నంత''
అని చాల భూషించి అక్కున జేర్చి
మనసున సంతోషమున నొప్పుచుండె
ఆ సమయంబున అయితమరాజు
యసగ తమ్ములు సుతులు
యదుకులాపతులు
భావలు మరుదులు భందువులతోటి
ఆ వీర శూరులు అందరు వచ్చి
పసుపతి నలనన్న పాదపద్మములు
పొసగ మ్రొక్కిన వారి పొగడి
దీవించి
అయితన్న గనుగొని ఆవులన్నియును
దయమీర గొనియూడి తమ్ముల
నపుడు
కర పల్లవములచే కడు లేవడీసి

వురువార నెత్తికొని వుర్వీపై దించి కదలివస్తిమి మేము కాటభూపాల!"
అనుజుల తమ్ముల ఆత్మబంధువుల అని విన్నపము ణాయ అయితన్న
కొనియాడి నలనన్న గొబ్బున పలికె నవుడు
"పోలురాజు కుమార! భోగదేవేంద్ర! అనియేక విధముల అపుడు
బాలరాజైనట్టి పట్టభద్రుండ! గొనియాడి
అందరు వస్తిరి అలరిన వేట్క- తన మరిది రాఘవు తనుజేరి కొలువ
ముందు నా తమ్ముడు ముమ్మయ్య దొరకొని హరిగురువు తోడుగా నడువ
యేడి నరనాథుడయితన్న నలనన్నతోడ
యేడి నా అల్లుడు? యేడి పోచయ్య తన ఆత్మబంధువులను తగిన పెద్ద
కడువేగ మీ వెంట కదలి రాలేద? లును
కాశాత్ర పోయిన కడు పుణ్యఘనుడు మరలి వారందరూ మాటలాడుచును
వాసిగా మిము గలసి వారు రారైరి అరుదుగా అరువది ఆరుకంభాల
కానిమ్ము దైవసంకల్ప మెట్టిదియొ!" చెలువొందపట్టు జముకాళ పరచి
అను వాక్యములకును అయితమరాజు అంత పువ్వలపాన్పు అటు పరచి పైని
వినుమని నలనన్నతో యిట్లని పలికె: పందుముల రఘుపతిని పరగంగ
"అరయంగ శివగురువు అన్నభక్తి నునిచి
రన్న అందరు నలనన్న ఆవ లీవలను
పరిణాన గయచుందు ప్రఖ్యాతినుండు పొందుగా గూర్చుండి పొద్దు
యిప్పటిమము గలియ యిటకురాలేదు చూచుచును
యప్పటికి వచ్చునో యెరుగంగరాదు కద్దు లేదనకుండ గల ణానలెల్ల
ముమ్మయ్య పోచయ్య ముద్దుబాలకుల ఆరాత్రి పెండ్లి యాలోచన రీతి
అమ్మ వున్నట్టి యా ధనకొండలోను రఘుపతి నలనన్న రాచకార్యములు
సమ్మతముగా కొంత ణానలగూర్చి పగసాటి పంతములు భాషించుచుండె
నెమ్మది వక కొన్ని నేర్పులు దెలిపి శ్రీరామార్పణమస్తు
పదిలమని ధనకొండ పట్నాన వుంచి శ్రీరాములు నీవే గలవు

వేడుక బొంగరాల కథ

(ఆలుగుల పోలు)

అవతారిక

శ్రీపార్వతీనాథు చిత్తమువ దలచి
గోపాలకృష్ణుని కోరి నుతియించి
బ్రహ్మదేవునివేడి భాగీరథికిమ్రొక్కి
సింహయానకు మ్రొక్కి చెలగి
గణపతికి
సాష్టాంగ మొనరించి సరగున
మ్రొక్కి
అష్టాది వర్ణాల[1] అయ్యల గొనియాడి
ఆది మహాకవులకు హస్తములు
మొగిచి
చెప్పనేర్చినవారి సేవకుడ నేను
పృథివిలో ముమ్మయ్య
పోచయ్య లిద్దరు
ధనకొండ లోపల తగ వేట్కతోను
పనిబడి కతసతి బాలలిద్దరును
బొంగరాలాడిన పూనిక వినుడి
సంగతి చెప్పెద శ్రవణానందముగ
యింపుగా సభవారు యిందరు మీరు
కంపింప యీ కథ ఘనులార వినుడి.

ముమ్మయ్య పోచయ్యలు వేడుక బొంగరాలాడుట

ముమ్మయ్య పోచయ్య ముద్దు
బాలలును
అమ్మనగరు బొంగరాలు అందుకొని
వేగ
కనకసరి పచ్చల కంఠసరి బాలలు
అనుదినము బొంగరా లాడుచు నుండ
పధ్నాలుగు యేండ్లు పర్యంతము
దనుక
అరుదైన బొంగరాలు ఆడుచునుండిరి

చిత్రభాను సంవత్సర శివరాత్రి
దినము
శాస్త్రవంతులైన చిన్ని బాలలును
దేవేంద్ర వైభోగ ధీరులై వుండి
దేవతా బొంగరాలు దినదినము వారు
సంతోషచిత్తులై చతురత నాడ
అంత్యకాలము వారికి అయ్యేటి
తుదకు

---

1. 'అష్టాదశ విద్యల'

వేడ్క-తో నాడిరి పెంపి ములికి బచ్చన బొంగరాలు పదివేలు
బొంగరాలు చేయించి[2]
ఆడి చాలించిరి ఆవి ముద్దరించి

ముమ్మయ్య పోచయ్యలు దేవతాబొంగరా లిమ్మని సిరిదేవి కొమరక్క-లను కోరుడ

పోచయ్య ముమ్మయ్య పొంకంబు మెరసి యిన్నాళ్ళ దనుకను వేడుక బొంగరా లాడితిమి
"పెద్దలనాటి బొంగరాలు పెట్టెల నున్నవి పదిలముగ దాచినారు బంగారు బొంగరాలు
యిద్దరము పలుకరించకగాని యివ్వదు తల్లి" సుదమొప్ప అవి మాకు ముందర బెట్టించు
అని యిట్లు తలపోసి అమ్మనగరుకు వచ్చి సిరిలక్ష్మి పార్వతి సరివచ్చు మీరు వెలదిరో! యిప్పుడు హేమ
చనవున బాలలు తల్లి సమ్ముఖాన నిలచి బొంగరాలు
కామిత ఫలార్థులై కరములు మొగిచి మారు మాటాడక మంచి వాక్యమున తీరైన బొంగరాలు దీవించి
"పద్మలోచనలార! పద్మినులార! యియ్యండి"
విద్వాంసులైనట్టి వో వెలదులార!

అశుభములను తెచ్చెడి దేవతా బొంగరాలను ఆడవలదని సిరిదేవి కొమరక్క-లు బాలురకు హితవు చెప్పుట

బాలల మాటలకు పణతు లిట్టనిరి: దేవతా బొంగరాలు తెమ్మని రిపుడు
"వాలాయముగ బాలలార! అవి మీకు వద్దురోయి అన్నలార
వచ్చి మీరిపుడు వినుడి

---

2. 'పదిలము చేయించి'

ఆరుగురు[3] చక్రవర్తులు పదహార్గురు రాజులు
పరగంగ నాడిరి పనిబూని వారు
వరుసతో వారంత వర్ధిల్లరై రి
అంతలేసిఁారు సహ ఆ యుగమందు
కంటసమున కొందరు కలహమున కొందరు
పోయినారను మాట భూమిలో విందుము
జయముగాని బొంగరాలు షేమాన వుండి
ఆడ మీకేటికి అన్నలార: వినుడి
పాయక ఆడిన ఫలమేమి మీకు
యప్పటివలె మీరు యేర్పాటుగాను
తప్పులు వొప్పులు తరువాత లేక
నేను చేయించిన బచ్చన బొంగరాలు
బోడికలార! మీరు బొంగరాల బయట
ఆడుడి అన్నలార: అందముగ మీరు
దేవతా బొంగరాలు తెమ్మనవచ్చునా:
రామలక్ష్మణులు రమణతో నాడి
సీమెల్ల యెరుగంగ సీతను గోల్పోయిరి
బలభద్ర కృష్ణులు పరగంగ నాడి
జగములో ద్వారక సమయదే నాడు
నాటి నుండి బొంగరాలు నేటి దనుకాను

తరతరము బొంగరాలు తరవనే వెరతు
వశముకాసి బొంగరాలు వద్దు మీ''కనిన
సిరిదేవి కొమరక్క చెప్పిన మాటలకు
వరుసతో బాలలకు వ్రజాలు నాటి
వీపున మొనలు వెళ్ళి నట్లాయె:
''సంపదల కాశించి శరీరములు దాచుక
బతికేటి వారికి భయమటే తల్లి:
తతికాలము చేరుంవ సవత్సరము తిరిగింది[4]
వోయమ్మ సిరిదేవి! వద్దనక నీవు
పసిడి బొంగరాలిచ్చి పంపవే తల్లి:
దేవతలాడినారు దివ్యబాణములవంటి
బంగారు ములుకుల బాగైన బొంగరాలు
అవి తెచ్చి మాకిచ్చి అంపవే తల్లి!''
కంఠసరి బాలల కదలికలు చూచి:
''నేనైన బొంగరాలు నేనియ్యరాదు
అగుమంచి యిస్తేను ఆన్నిటికి లెస్స
సరియని బొంగరాలు సైదోడు ఇస్తె
అనుమాన ముండదు అన్నలార!
యెపుడు ఘనవేగ బొంగరాలు గ్రక్కున దె''
మ్మనిన

---

3. 'ఆర్వూరు' 4. 'చేరికాలము దగ్గరకు వచ్చె సంవత్సర ఫలము

అగుమంచి దేవతా బొంగరాలు తెచ్చి బాలురకిచ్చుట

సిరిదేవి మాటవిని శ్రీఘ్రమే పోయి పుచ్చుకొండి బాలలార! పుత్తడి
హరిహరాదుల ప్రార్థించి అర్ఘ్యంబు బొంగరాలు"
లిచ్చి హెచ్చుగా ముమ్మయ్య యలమి
మందసము తలుపులు మరివేగ పోచయ్య
దెరచి అందిరి బొంగరాలు అగుమంచి చాత
దండైన బంగారు జలపోత బొంగ కందువతో లింగముద్ర కలిగిన
రాలు బొంగరాలు
జాల వల్లికలోను జననాథు చెల్లెలు ముమ్మయ్య అందుకొని మ్రొక్కెను
అతివేగమున దీవించి అగుమంచి వేగ
యిచ్చె. విష్ణుముద్ర బొంగరాలు వీర
అలరంగ సన్నపట్టు చీరె పరిపించి శూరుండు
అమీద కనకము రాశి పోయించి పచ్చందుల పోచయ్య పరగ తానందె
రాశిపై పెట్టుక రమణి తానపుడు అక్షయంబుగ వారు అతి వేట్కతోను
వేమారు అక్కస్తి వెలది తాదెచ్చి అంపించిన బాలలు అమ్మనగరు
శేషుని బోలిన జలపోత బొంగరాలు వెడలి
అతివేగ దీవించి అగుమంచి యిచ్చె: రంజిల్లు అయితము రాజు
"ప్రతి వాదించక బాలలార! మీరు కొలువుండేటి
వోడు గెల్పులు లేక వుర్వీపై మీరు మద్దికాయల మేడ వద్దకు వచ్చిరి.
ఆడుడి బొంగరాల హరిహరుల బోలి

బాలురు సంగడీలతో కలిసి పందెముల చవికెకు వెళ్లుట

పట్టయిన మేషాలకు పల్లాలు వైచి గజ బిరుదు అనువాడు గ్రహరాజు
పట్టు వాగెలు బట్టుక బాలలకు అనువాడు
దెచ్చిరి వదలక బొటికలు పరగంగ నపుడు

ముగమొప్ప వేడుకల* మ స్తీదు చేసిరి
వేడుకల నెక్కి్కరి యిద్దరు సంగడీలు
అందలాలు యెక్కి్కరి అతివేగమున కొందరు
కొందరు సంగడీలు గు్రాలు నెక్కి్కరి
కొదువలేని బొంగరాలు గొలుసుల పేర్లు
కుంటు కొమ్మ వేడుకలకు సూర్య పుటము వాగెలు
పట్టు కుచ్చుల మంచి బంగారు పల్లాలు
ముత్యాల కుచ్చులు ముఖ మరుగులూను
పుత్తడి తీరుట్లు పువ్వులమంచి
డాకాలపెండెము జగ్గుల మ స్తీదు
భీకరంబై నట్టి బిరుదు మేషముల
కొదువలేని బంగారు గొలుసుల పేర్లు
మట్టు సొమ్ముల బటువైన వేషములు ధరియించి
బొటికలిద్దరు కడు వేడుకల వచ్చిరి
వేడుకలవంక జూచి చుట్టాలు వేడ్క-పడి అపుడు
ఆచ్చగా పల్లకీలో అలర వేడుకను
యెచ్చుగా ముమ్మయ్య యెక్కి్నా వేళ
పచ్చందుల పోచయ్య పల్లకీలోను
మచ్చికతో నెక్కి మరివేట్క కదిలె

ముత్యాల గొడుగుల నీడ ముమ్మయ్య కదిలె
చిత్తజుడు పోచయ్య శీ్రమమే అపుడు
పటుగొలని సభ బాగొప్ప గదిలె
ముందుగా బొటికలు పొట్టేళ్ళ నెక్కి్
అ దలాలు యెక్కి్ మరికొందరు గదిలిరి
కొందరు సంగడీలు గోడిగల నెక్కి్కరి
సూర్య సోమవీథులవెంట శూరులైన బాలలు
పేరేల ద్రొక్కించు బిరుదు మేషముల
తప్పెట్లు పిల్లగ్రోవులు దారలు బూరలు
వుపాంగములచేత వూరు వెళ్ళిరాగ
అప్పుడు ఘోషించి అవని కంపింప
నెట్టన వాద్యములు నెరసి మ్రోయంగ
పట్టణము వారెల్ల బ్రమసి చూడంగ
విష్ణుండు పోచయ్య యీశ్వరుడు ముమ్మయ్య
వాలాయముగ బాలలు వచ్చిన విధము
ముప్పై అయిదుగురు బాలలు ముమ్మయ్యను గొలచిరాగ

---

* వేడుకలు = ఏడికలు

అప్పుడు ముప్పైయింటికి అల్లుని వాగెల కురుసాలెలు[5] వారందుకొనిరి
గొలచిరాగ మేఘముల వెంట నీలమేఘముల
యిద్దరువెంట అరవైపై గా దెచ్చిరి[6]
యిరుగడల రాగ మరివేగ సురపొన్నమానుల కట్టిరి
అరుదైన గచ్చుటరిగెలు పట్టంగ యిరుగడల సంగడీలు యెక్కిన
బంగారు బొంగరాలు పట్టించుకోని అందలాలు
సంగడీలు దాము సయ్యన కదలిరి అన్నరావుల బయట అందలాలు
బొడ్డుగంటలు పేరెములు బారుచూను దిగెను
వేడుకల బోడికలు హెచ్చరికతోను ధన్యులకు బట్టిన జగజంపు
వడివడి బాలలు వచ్చిరి కదలి గొడుగులు
పాలుపొందు వేడుకలు పోడిములు కొండరావుల క్రింద గొడుగులు
దొలకంగ జేర్చిరి
బాలకులు బొంగరాల బయటికి పండిన పనసల క్రింద పల్లకీలు
దెచ్చిరి చేర్చిరి
తెట్టెరావుల బయట దేవుని పందాల చవికలో బాలలు సంగడీలు
గుళ్ళవద్ద అందరు కొలువుదీరి అతివేట్క-
పుట్టమెగసి బాలలు పొట్టేళ్ళ దిగిరి నుండిరి

బొంగరాలాట ప్రారంభము

అలరంగ బొంగరాలు రాముడు లక్ష్మణుడు రమణతో
ఆడుదామనుచు నాడిరి
కొలువున్న బాలలు గొబ్బున లేచి ధరయెల్ల యెరుగగా ద్వాపర
కాశలు బిగువార కట్టిరి వేగ యుగమందు
వాసిగా బొంగరాలు వారందుకొనిరి బలభద్ర కృష్ణులు పరగంగ నాడిరి
కుశలవులు ఆడిరి కొంతకాలంబు దూర్వాసు శాపమున డుల్లిరి
త్రేతాయుగమునాడు తెరగొప్పగాను యాదవులు

---

5. కురుసోలలు 6. శేషువు బోలిన వేషములు దెచ్చి

పేరుల కలియుగమున పెంపొంద అంభోధి వంశమున ఆయెపరీక్షిత్తు
వలెనని పరీక్షిత్తు వంశాన బలువైన
బ్రహ్మ త్రిమూర్తులు పరగ బొంగరాలు
దీవించిరి తరతరము నాటినుండి దాచిన
అంబోధి బిలమున అంబరీషుకు బొంగరాలు
గొల్ల దాచిన బొంగరాలు ధాత్రిపై నిలిపి
కుంభిని మీద రాళ్ళల్ల గోవులై పోచయ్య ముమ్మయ్య బొంగరాలు
పుట్టెను అడిరి

సంగడీలను ఉద్దీలుగా సమకూర్చుట

పొంగుచు బాలలు బోడికల జూచి మరవక మీరిద్దరు మరివేగ వుద్ది
సంగడీల వుద్దీల సమకూర్చిరపుడు: కరియావుల కనకన్న: గాలము
"జెట్టి బోయినమల్లు: జడదార వెంకట సత్తన్న
యిట్టె మీరిద్దరు వుద్ది గమ్మనెను పరగ మీరిద్దరు పద్దుడు వుద్ది
చిట్టెబోయిన కఠారి: సింహాద్రి మట్టెబోయిన పాపన్న: మట్టియాపుల
జక్కన! చెన్ను!
ఘట్టిగా మీ రిద్దరు కడువేగ వుద్ది అందముగ మీరిద్దరు ఆడుడి వుద్ది"
శంఖుదారి చెన్ను: చవుల అని పల్క సంగడీలు ఆడిరి
నారాయణ: బొంగరాలు
పొంకముగ మీరిద్దరు బొంగరాల పోడిమితో బాలలు బొంగరాలాడంగ
వుద్ది వనముల నీడల వ్రాసిరి గెర్రలు[7]
తరికోటి ధర్మన్న: తమకము
తాతన్న!

పుర స్త్రీలు బొంగరాలాటను వేడుకతో చూచుట

భామలు నీరుమోయ బావులు మూడు అగుమంచి కట్టించిన అగ్రహాల బావి

---

7. వచ్చిరి ప్రజలు

ముమ్మయ్య కట్టించిన ముత్యాలబావి
నిమ్మలు మాకెల్లు నేరేళ్ళు చుట్టు
సిరిదేవి కట్టించిన చెంగల్వబావి
ఆరువేళల బావికి అటు దక్షిణాన
కల్లోల కాంతలు గంగరావుల బయట
మల్లెలు జాజులు మారేళ్ళు పనసలు
గురుతైన శంభుని గుళ్ళు దాపునను
కూర్మితో బావుల కూడలి నడుమ
వుద్దీలు వకరొకరు వొనరంగ బట్టిరి
అరుదైన బొంగరాలు ఆడుచుండిరి
బాలల ఆటలు వచ్చి ప్రజలు చూచేరు
పాలకావిళ్ళవారు బారుగట్టుకొని
సిరిబాల ముమ్మయ్యను చేరి చూచేరు
తిరుపతి పరుషవలెను తిరుగు
బారుకొని
భోరున చూచేరు పోచయ్యను
ముంచుకొని
మురుస్తూ చూచేరు ముమ్మయ్యను
ముంచుకొని
కాంతలు మగువలు గంధర్వస్త్రీలు
సంతోషమున చూచేరు సభవారు
నిండి

సంగడీల ఆటలు సభవారు చూడంగ
బొంగరాలాడేరు పోచయ్య
ముమ్మయ్యు
వకచేత బొంగతాలు వకచేత జాలెలు
డాచేత బొంగరము వలచేత జాలె
పుచ్చుకొని బొంగరాలు పృథివెల్ల
ఎరుగ
పదివేల దీరింది పాలమాని
బొంగరము
పాలమాని బొంగరానికి పగిడిది
ములికి
యేనూటికి దీరింది యేదెమాని
బొంగరము
యేగెమాని బొంగరానికి యెండిది
ములికి
పట్టునూలు దాపిన బలువైన
బొంగరాలు
చుట్టిరి జాలెలు చోద్యంబుగాను
సిరిబాలలు ముమ్మయ్య చిన్ని
పోచయ్య
వేశుక బొంగరాలు వకవిడుత
నాడిరి

పందెము కట్టుమని పోచయ్య ముమ్మయ్యను సవాలు చేయుట

ఆడి చాలించియు అపుడు పోచయ్య వల్లపుల ముమ్మయ్యతో వక
మాట పలికె

"కల్లరిపులకు వైరి కంఠసరి ముత్యమా!
అమర విభునికి జోడు మాయమ్మ సైదోడు
నా మీద ప్రేమగల నా మేనమామ!
అలరు పుత్తడిబొమ్మ! అమృతంపు గుమ్మ!
వలసి పగదపుకొమ్మ! సిరిభామవమ్మ!
విప్పపముచేసేను వినవె వోమామ!
యిన్నాళ్ళ దనుకను వేడుక బొంగరాలు

ఆకితిమి యింతదనుక అవునని మెచ్చగ
వోడు గెల్పులులేక వుల్లాసమునకు వడిగల వో మాము! వాది ప్రతివాదించి
ఆడవలె బొంగరాలు అవనెల్ల నెరుగ
వోడుగెల్పులు రెండు కనవచ్చు గాకిపుడు
వాటముగ పందెమిపుడు వప్పుకో మామా!"

పందెము వలదని ముమ్మయ్యకు పోచయ్య హితవు చెప్పుట

పోచయ్యమాటలకు పోలురాజు సుతుడు:
"రచ్చరావుల చిలుక! రఘువంశ తిలక!
కొమనాల సింహమ! గుణవిశాలంబ! సమర బలభీమ! సర్వజ్ఞ వినుమ!
చిటినూక పట్టి చెలగి జగజెట్టి
గట్టిగ యేనుగును బట్టి కరముల గొట్టి
హరివంశమున బుట్టిన అగుమంచి పట్టి!
రవితేజఘనుడ! రాజులకు అల్లుడ!
భావజు సమానుడ! బలభద్ర బలుడ!

వసర అమృతపు తేట!
వన్నెల మూట
ధరణి కనకపు కోట! ధర్మజుని మాట!
పోర రిపులకువైరి! పోచయ్య వినుమ!
పరగ వాదింతాము పందెమది వినుమ
వసర యిద్దరిసందు వోడుగెల్పు అయితేను
అనుమానము కలదు అల్లుడ! పోచయ్య!
నీవు గనుక వోడితే నేరంబు తనది

తాను గనుక వోడితే తల వంపు నీది
వోడు పందెము వద్దు నద్దికతో మనకు
ఆటలకు బొంగరాలు ఆడుదాము
వినుమ
దేవతలు ఆడి తొల్లి దేశములు
విడిచిరి
కౌరవులు పాండవులు ఆడి కాపురాలు
విడిచిరి
తాతలు ఆడిరి ధనములు వోడిరి
బలరాము కృష్ణులు పరగంగ నాడ
జలములో ద్వారక సమిశను నాడు

రాముకు మళి సెట్టి రమణతో నాడి
జమదగ్ని గోల్పోయెను చీకటి
కోనలోను
రామ లక్ష్మణులును రమణతో నాడి
సీమెల్ల చెరుగంగ సీతను గోల్పోయిరి
కుశలవులు తమరాడి ఘోరాజిలోను
యసగంగ తండ్రి మీద
యెదిరించినారు
వోడు గెల్పులులేక వూరికేమనమ
ఆడుదాము బొంగరాలు అల్లుడ!
పోచయ్య!''

పందెము ఒడ్డుమని పోచయ్య ముమ్మయ్యను బలవంతము చేయుట

మరివేగ పోచయ్య మామ మాటలు
విని
అరయంగ వకమాట ఆనతి యిచ్చెను:
పందెము వప్పుకొమ్మని పలికె
పోచయ్య
కందువతో ముమ్మయ్య కలకల
నవ్వె;
"యంత చెప్పినగాని యెరుగవు నీవు
పందెము కావలెనని పదిరేవు సారె
యేమి పందెమడిగిన యిస్తును నేను
ధీమంతుడ! కోపంబు తెచ్చుకోవద్దు''
మామూడు మాటలకు మరి చిన్ని
పోచయ్య
పంతముతో పోచయ్య పలికె నావేళ

''యంత మాటాడితివి
యదుకులాధీశ:
పోరు వచ్చిన వెనుక తల్లి పుట్టింటి
పేరు చెప్పుకుంటేను బిరుదు దక్కేన:
వెనుకకు తియ్యనేటికి వినవే
వో మామ:
కనకము వక పందెము కవులావులు
వక పందెము
మెడనున్న సొమ్ములకు మేటి
పందెంబు
వీటితోనె వోడుగెల్పులు వినవె
వో మామ:
అడుగు దర్లక వొడ్డు''మనెను
పోచయ్య

అల్లుడు మాటలకు అప్పుడు
ముమ్మయ్య
వొప్పుగా పోచయ్యతో వొనర
ఇట్లనియె:
''అక్క కుమారుడవు ఆడితివిగాక
తక్కిన వాడైతె తలవంచ గలన?
వక్కపందెము నీవు వొప్పితివి
యిపుడు
రెండో పందెము లేదనరాదు
మూడో పందెమున కంటు మొనసి
ఆడితేను''

ముమ్మయ్య మాటలకు మరిజెప్పి
పోచయ్య;

''మామరో వో మాము! సిరిబాల
ముమ్మయ్యా!
నీ మెడను వుండేటి పచ్చల కంఠ
మాల
లక్షలకు దీరినది పచ్చల కంఠమాల
వనమాల కంఠమాల వక్కసరిచేసి
భూనాథ! బొంగరాలు పూని
ఆడుదము''
అని యిట్లు పోచయ్య అడిగినందులకు
అనిన అల్లుని జూచి ఆగుడై బలికె;

ముమ్మయ్య తన పచ్చల కంఠమాల విలువను చెప్పుట

కడువేగ కోపాన్ని కన్నుల
దొరయంగ
బడబాగ్నిరీతిని పలికె ముమ్మయ్య;
"కట కటా! నక్షత్రాల
కంఠమాలకును
కొయ్యపూసలు సాటి కోరితివి నీవు
వొయ్యన నిట్లాడ వాకెట్లు దోచె
చెల్లెలు కొడుకువు కాంగ చెప్పితివి
గాక
చెల్లున యిటువంటి చిన్నమాటలును?
రావణ బ్రహ్మను రణములో బట్టి
కావరం బణచిన యీ కంఠసరిమాల
తాటకిని మర్దించి ధనుస్సును విరిచిన

ఘనమైన వజ్రాల యీ కంఠసరియు
ధనకోటి స్తానంబు తగనాడి తెచ్చి
వనరంగ రత్నాల వజ్ర
కంఠమాలకును
వడ్డంగి చేసిన వనమాలపేరు
దుడ్డుచేయని దెట్లు తోచె పోచయ్య
అమ్మ వున్న ధనకొంత అంగళ్ళవెంట
అమ్ముదురు కాసుకొకటి ఆ
తులసిపేర్లు
కుబేరు చింతవద్ద కొండ వాగులను
సైలెస్సగా బెరిగి చాల వున్నావి
కూలి వాండ్లుబోయి కోసి రంపాల
వెలబెట్టి అమ్ముదురు రాగికాసులకు

వాసికెక్కినయట్టి వజ్రాల సొమ్ములకు
దాసరిపూసలు సరిశాయ తగునె?
గంద్రతనంబులు గ్రక్కున మాని
వుండుమా పోచయ్య!
వుండుమచ్చోట"

బాలుడు ముమ్మయ్య ఆడు వాక్యములు
కల్లందుల పోచయ్యకు కత్తులైనాటె
ఘనమైన యాటెలు నాటినట్లాయె
గురిజెసి బల్లాల గుమ్మినట్లాయె
ధారుణి మిన్నును తారసిలినట్లాయె
సమర నిశ్శంకుండు సరగ నిట్లనియె:

పోచయ్య తన తులసి వనమాల మహిమను పొగడుట

"తోచని మాటాడెదవు
దొరనంట నీవు
యాచకులు పెట్టుదురు యిటువంటి సొమ్ము
లెక్కదీరిన సొమ్ము నీవు పెట్టలేవు
లెక్కదీరని సొమ్ము నే పెట్టినాను
మేనమామవు గనుక మించి వకమాట
ఆడితివి గనుకను అవును కాదనక
తడవు బట్టిన ముమ్మయ్య! తాళితి గాక
సాక్షాది దేవుండు సకల జీవుండు
వంచనము లేనట్టి యీ వనమాలపేరు
ముగ్గురు త్రైమూర్తులకు మూల స్తంభమైన
జగమెల్ల రక్షించు చెక్కుని వనమాల
పుట్టింప గిట్టింప భువనంబు లెరుగ
యిట్టి వనమాలకు యీ డేడగలదు?
యేనూరుకోట్ల భూమండలం బెల్ల
యనభై నాల్గు లక్ష జీవులనెల్ల

కాపాడు వనమాల కడతేర్చునెపుడు
శాపము కోపము శాంతగుణములును
వోపికతో రక్షించు యీ వనమాల పేరు
దాపులు మాపులు నీ ధాన్యవస్తువులు
కృపతోను వనమాల గురుమోక్ష మిచ్చు
వనమాల కొంచనము వున్నదా మామ?
కానక ఆడుచుంటివి ఘనుడ ముమ్మయ్య!
నీసొమ్ము మహిమీద నిక్షేపముచేస్తె
పాషాణమై యుండు బాల ముమ్మయ్య!
వో మామ ముమ్మయ్య! వకవార్త వినుము
సామెత జెప్పేను జగమెల్ల ఎగుగ
మీ తాతలు యేడుతరాల వారు
ఆయిదుగురు మీతండ్రుబు పోట్లుబడి
హతముగా జెల్లిరి

వారికి మోక్షముగల్గె ఈ వనమాల కలిగిన తావు కలుగ తెలిపెను మామ
నుండి సీ బలువై న కంఠమాల భరియించిన
ఏడుతరాల వారికి ఇహపరమ ల తావు
త్రోవ చెప్పుమా మమ్మన్న: సరిపోను తనకు

వలురాజునకు తులసితీర్థము పోయుట

తమవారినుండి మీ తాత తండ్రులకు వక్షమున పోట్లునాటి వరిగె మీ తాత
అమర పురికి త్రోవ అలనాడు కలిగె అచ్చోట మా తాత తరిముత్త బోయ
బొంకు గాదామాట బొల్లావు డుండగాను
పాదమాన మీ తాతకు తులశితీర్థంబు యిస్తేను
వావిళ్ళ గుట్టల వంగల బయట యిహపరములకు త్రో వగలిగె
కాపుల కరణాల వెనక వేసుకొని పిబుధనాధుడు మెచ్చె
కలభూత గంగురాజుమీద కదిసి సురలోక పుణ్యము చూడలిగేసు
యుద్ధంబు అచ్చోట నా వనమాల వశీకరము
చేసెను ఘనుడు మీతాత వలురాజు ఆయ
కాలము కురుదలించ గంగదయ నీ కంఠమాల యేమి వశీకరము
త ప్పె మామ:
వురు స్తలాలు [8] మీతాతకు గాయాలు
నాటి

సింహాద్రి రాజునకు తులసితీర్థము పోయుట

ఇంకను వకమాట వినవె ముమ్మయ్య యిడిబడి యుద్ధము చేసి (వీరుడై
శ్రీ కూర్మము మీద మీ పెదతండ్రి చెలగి)
సింహాద్రిరాజు గట్టిగ యెదురొమ్మున గాయాలునాటి
శ్రీ వైష్ణవుల కొరకు సింధుభళ్ళాని సింధుభళ్లాని రాజుల శిరసులు నరికి
రాజులమీద

8, ఉరస్థలాన

చంద్రాయుధములు నాటి చెల్లె మీ తండ్రికి తులశితీర్థములు పోసెనో
మీతండ్రి మామ!
ఆచోట మా భూనాథ శంకరుండు
వుండగాను

పెద్దిరాజునకు తులసితీర్థము పోయుట

మావి మీద మీ తండ్రి పెద్దిరాజు హతముగా చెల్లెను మీ తండ్రి
మారాచ పగలకు మరిదండు కదిలి పెద్దిరాజు
యేడేడు కుంభిళ్ళ్ళాయేక తెగటార్చి అచ్చోట మా తాత దామసాని
కడ కుంభిణి మీద కదసి పోరాడి పోతినేడు
బహువాకి పోట్లు పెద్దిరాజుకు దామసాని పోతినేడు దండిగల
జూంతికె తొలువులాయ శూరు డుండగాను
యిమ్ముగా రొమ్మునయాపెలు నాటి తులశితీర్థములు యిచ్చెను మీ
లక్షవెయ్యి జాంబుల రాజుల తండ్రికి
సంహరించి ఆచోట నా వనమాల వశికరమాయె
వన్నెగల పలుగురాళ్ళ వరిగె మీ నీ కంఠమాల యేమి వశికరము
తండ్రి మామ?
ఆర్లపెంట రణమునందు అల్లిమాను
వద్దను

యరనూక రాజునకు తులసితీర్థము పోయుట

యరుకుల పగలకు యరనూక రాజు యేనుగుకొండ తావాయెను యర
యేనుగనాథు కొండకు యేతెంచి నూక రాజుకు
పోయి ఆచోట పులిమద్దుల రాఘవుండు
యర్ర భూపతితోను యెదిరించి పోరి పుణ్యాడుండంగ
యెదురొమ్ము గాయాలు యేకముగ తులశితీర్థము యిచ్చె మీ తండ్రికి
నాటి

ఆచోట నా వనమాల వశికరము ఆయె నీ కంఠమాల యేమి వశికరము మామ?

నున్న బెజవాడను మీతండ్రి నల నూకరాజు నడికల్లున చెల్లె మీ తండ్రి నలనూక రాజు

కంచుకు కాలు దువ్వి కదసి పోరాడి నంది కేశవరాజు చేతి నరుకులు తగిలి అచోట మావద్ద సూరినేడు వుండంగ తులశితీర్థము యిచ్చె మీ తండ్రికి

పోలురాజునకు తులసితీర్థము పోయుట

ఆవుల పోలురాజు అతి విక్రమశాలి శ్రీరంగనాథుని చిత్తమున సేవించి సీమ భూములకు మల్లిరాగాను చెరుకూరికి పడమర చిలకల మర్రి చిలకల మర్రి దగ్గర ఆవుల మంద వుండంగ జంగాలు వచ్చి మీ తండ్రి మరుగున జొచ్చిరి మరుగున జొచ్చిన జంగాల మరల బట్టియ్యక శ్రీశైలమునకు బంపెను మీ అయ్య పోలురాజు జంగాల కొరకు మంచువంటి బోయదండు మంచు వంటి బోయదండు మంద మీదికి నడిచె మంద మీదికి వచ్చిన బాణములు మర్రిమీదప డెను వృక్షము తిరుగు వోకర వీర క్షేత్ర మాయె కాయలు రాలినట్లు కంపటీలు రాలిరి అకులు రాలినట్లు యాదవులు చెల్లిరి మర్రి క్రింద రక్తము మడుగులు గట్టెను అప్పుడు పల్లికొండ రఘుపతికి ముప్పైమూడు కోట్లు ముప్పిర్లు నాటి అరవయ్యారు గాయములు అతి భీకర మాయె పట్టలేను ప్రాణంబు నిలుపలేను బొండి గంటలో కైలాసము పంపవే మామ!

అని యిట్లు అడిగినందులకు అపుడు పోలురాజు
విభూతి మంత్రించి పల్లికొండ గాయాల వె చెను
పల్లికొండ గాయాలు సోణలాయె నక్కడ
అక్కడ పోలు రాజుకు అతి భార మాయె

నొసలు పోట్లు వాకి మీ తండ్రి వొరిగి వుండగాను
మా తండ్రి తులశితీర్థము యిచ్చె మీ తండ్రికి
అచ్చట నా వనమాల వశికర మాయె
నీ వనమాల యేమి వశికర మాయె మామ?

కల్లందుల పోలినేనికి తులసితీర్థము పోయుట

యికనొక మాట వినవె వో మామ! కల్లందుల పోలినేడు రాళ్ళదిద్ది
భైరవుని కురువ దగ్గిర జాల ధీరుల జంపి భానల నరికి
గట్టిగా యెదురొమ్ము గాయాలు నాటి చిత్త వొత్తుగా నరుకులు
తగిలిననాడు అప్పుడు మా తల్లి చిట్టినూక గుండానికి
సాగుమానము కావలెనని సయ్యన లేచి పయనమై అప్పుడు పరుగున రాగ
యేడు నెలలు బాంనై వుంటిని నేను వల్లవుల కాంతలు తిరుమందుల కాంతలు

శీఘ్రముగ వచ్చిరి చిట్టినూక కడకు చిట్టినూక కొల్లు సిరిదామర కొల్లు
పొచయ్యను పెంచుకొనేము అని వచ్చిరి అప్పుడు అగుమంచి అతి త్వరగ వచ్చె
వచ్చిన అగుమంచి చేతికి వయ్యన చిట్టినూక అందముగ నిమ్మపండు
అగ్నిదేమునికి యిచ్చిన చందాన యిచ్చెను అగుమంచి చేతికి వయ్యన చిట్టినూక
మండలాపతి తోడ మడిసె గుండమున

యర్రగడ్డపాడులో బాలరాజులకు తులసి తీర్థము ఆవశ్యక మనుట

యిక నొకమాట ముమ్మయ్య యర్రగడ్డపాటికి
బాలరాజు లందరు పైనపై పోయినారు
కాలము వారికి నిండి గాయాలు పడితేను
యిల యల్ల వెరుగంగ యుద్ధములు* చేసి
వాలాయముగ బ్రహ్మ్మవ్రాత చెరిగితేను
యెదురొమ్ము గాయములు యీపలావల వెడలితేను
ముద మొప్పగా తులశి తీర్థము ముందుతీయవలెను
వల్లవులకు తిరుమందులకు వైకుంఠము లేదు
వుల్లసము లాడగ మామ వుచితంబుగాదు
పందెము సరిపోతె పరగంగ నివుడు
సందేహము పడక జాలెలు చుట్టు మామ!
పొసగంగ సరిపోను బొంగరాలాట"

బాలురు పందెపు బొంగరము లాడుట

ఆనిన ఆల్లునిజూచి అతి సంతసించి
పచ్చని కంఠమాల పరగ వనమాల
సరిపందెము చేసి జాలెలు చుట్టిరి
పరగంగ నప్పుడు పలికె ముమ్మయ్య
"ఆవులు ధనములు అక్కరప్పకు
మేము భావింప సరిసొమ్ము పాలిచ్చినాము
వనరంగ వాటికి వప్పను పందెము
వనమాల కంఠమాలకు వప్పె పందెంబు"
బిరబిర శికాశాలు* విగువారజుట్టిరి
ఆటలకు బొంగరాలు ఆడంగ సాగిరి
ముందుగా పన్ని వొడ్డి ముమ్మయ్య
వైచె
వెనక బిన్నివొడ్డి వెసె పోచయ్య
పుచ్చుకొనె బొంగరము పుడమెగని
ముమ్మయ్య
వెచ్చగా కుంభిణి వొడ్డి వేశ నావేశ
వోడు గెల్పులు లేక వక విధత
నాడిరి

---

*విద్ధములు-యుద్ధములు వి. 'శిఖకానెలు' (–తలపాగలు) కావచ్చును

వడివడిగ నాడంగ వచ్చె కోపంబు ఆబ్బరంబుగ ప్రజలు అందంద
తగవేట్క బొంగరాలు జాలెలు జూడ
జుట్టిరి మబ్బు పొడుగున వెగశి మాయ
యగశి కావున నార్చి యాదవ బొంగరం
కులపతి సభవారికి కానరాకుండ రుధిన
యవ్వరు జూచిన యరుగరాకుండ వెగసె
రివ్వున బొంగరం నిలచి తానేశ

ముమ్మయ్య వేసిన బొంగరము కోమటి అచ్చమ్మ కాలిలో దిగబడగా ఆమె మూర్ఛిల్లుట

వెగసిన బొంగరం యవ్వరు అదరిపాటున బొంగరము అతివకాలు
యరుగకుండ నాటె
దిగదిగ బొంగరం తురుతున వచ్చి దద్దటిలి యా కాంత తబ్బిబ్బులాయె
అంత సభవారిలో ఆశ్చర్యముగాను కత్తివలె బొంగరం గాడి పదనాట
అంత్యకాలము వారికి ఆయ్యేటి నెత్తి సిళ్ళకడవ నెలత తానపుడు
తుదకు భుజమున బట్టెను పూబోణి యపుడు
బాట దప్పి అడవిలో పడ్డ ముత్యాల మల్లిసెట్టి ముద్దుకుమార్తె
చందమున వుత్తమ పతివ్రత వొరిగె ధరమీద
చేటుకు బొంగరం చేడె కాలు నాటె వజ్రాల మల్లిసెట్టి వాసిగల కోడలు
గరీన మీగాలు గాడి యా సజ్జనోత్తమురాలు సొమ్మసిలిబోయె,
బొంగరము ఆ కాంత మూర్ఛిల్ల ఆందరు జూచి
అరికాలు గట్టెను అవనిపై నొరిగె కోక పై గప్పిరి కూడి రిరుగడల

ముమ్మయ్య అచ్చమ్మకు ఉపచారములు చేయుట

అప్పుడు ముమ్మయ్య హరహర కర్పూర దెప్పించి కర్ణముల
యనుచు పూరించి

అచ్చమ్మ ముమ్మయ్యను దూరుట

కారున బట్టించి కడు నొవ్వకుండ
పెరికె బొంగరము పిరికి వారకుండ
గ్రక్కున దీయించి క్రమ్మర నతడు
పుక్కిట తాంబూలము పొత్తిగా వైచి
పట్టుచీర దెప్పించి పట్టలు చేసి
అదలుచు ఆ కాంత అసురుసురు
మనుచు
రుడిసి తోచినయట్లు తా దూరసాగె
"అయ్యయ్యో! ముమ్మయ్య!
శ్రీహత్య గట్టుకుంటివి
వయ్యన జనులెల్ల వోర్వలేని
మాటలు
ఆడికెలకు లోనైతి అన్న ముమ్మన్న!
తోడబుట్టుకలని తా జూడ వస్తిని
నేరము నావల్ల నిందమోపేరు
కూర్మితో పెద్దసెట్టి కూతురను నేను
కోటికి పడగెత్తెనవారి కోడలను నేను
తనసాటి వారిలో తలవంపుగాను
చేస్తిరి బాలలార! చెల్లంబో మీరు
చేకొన రత్తవారు, జనుల నోరు
ముయ్య మూకుడు గద్దటే ముమ్మయ్య
వినుమ?
పక్షపాతము చేసి పాపము
కట్టుకుంటిరి
మచ్చికతో బుట్టిల్లు మరిచేరనిచ్చేర?

గట్టిగా గాయము కట్టించె నపుడు
గాయము గట్టినపుడే యా కాంత
తా వేగ
దేహము వనట మాని తెప్పరిలి చూచి
కటకటా హెచ్చుగా కన్నుల
వుదకాలు
పొటపొట కురియంగ పూబోణి తాను
బడలిక బోలుచు పాప మెరుగకాను
మూడు ప్రాణాలు గొంటివి
ముమ్మన్న నీవు
బలిమి గలిగితె నీవు బ్రతుకవలె
గాని
నెలమితో వినయంబు నేడెరుగవైతివి
అయిశ్వర్యము చాత ఆత్య
గట్టుకుంటిరి
అందలాలు పల్లకీలు అణిగేది
యెరుగరా?
హెచ్చుగా మీయన్నల కొచ్చిన
ప్రోవలు మీకు యన్నడు వచ్చినె?
తన వుసురు మీకు యన్నడు
తగిలీనె?"
అని కోమటివారి అచ్చమ్మ
కోపించి పలికె.
ఆ మాటలు బాలలకు అలుగులై నాటె

భామాడు మాటలు బాలలకు బాకులై నాటె
సిరిబాల ముమ్మయ్య చిన్న పోచయ్య
గురిచేసి బల్లేల గుమ్మినట్లాయ
కల్లందుల పోచయ్యకు కడు
వేగమునను

కల్లిలో పగవారు కుమ్మినట్లాయ
వల్లవుల ముమ్మయ్యకు వజ్రాలు నాటి
ఒల్లేలు ప్రక్కల పరిమినట్లాయ
బాలలు కోమటి భామను జూచి

ముమ్మయ్య తన అన్నల వార్తలు చెప్పుమని అచ్చమ్మను కోరుట

చాల చక్కని యింతి సఖియ
మెరుగుల దొంతి!
మరుని పట్టపుదంతి మల్లెపూబంతి!
మరువంపు పూబొమ్మ మగువ
పుత్తడిబొమ్మ!
అమిత నవ్వుల కొమ్మ!
యలనాగవమ్మ
అలివేణి యరణప్ప ఆగుమంచి
మారు
పైడివారి తల్లి మా పాపన్న మారు
దయగలిగి యీ మాట దైవగతి
వినుమ

యివుడు ఆడిన మాటలు
యేర్పాటుగాను
దయగల్గి చెప్పవే వో కొమ్మ! చెల్లెలు
మారు
మొనసి కోమటి మాటకు మోసంబు
లేదు
కనకాంబరములు కట్నాలు సొమ్ములు

ధనకొండ నున్నాళ్ళు తోబుట్టుకవని
సారెలు నడిపోము సైదోడ నీకు
నేరము లేకుండ నేడు వో యక్క!
వనరుగ మీవారికి వప్పజెప్పేము
ప్రాణముగల పర్యంతము దనుక
పోడిమిగ పుట్టింటికి పోకుండ నీకు
సంతతముగా నీకు సారెలు నడిపేము
నాతి నీ వాడినవి నవ్వుల మాటలు
గావు
బొంగరము నాడబట్టి పుట్టుపూర్వాలు
ముందర వచ్చేటి మోసంబు తెలసి
ఆడితి వో యక్క! నీవాడిన మాటలు
కొమరప్ప సిరిదేవి కొల్వులోపలను
ఆ మాటలు వారితో అనతియవలెను
నలినాక్షి చెప్పవే నాతోను నీవు
యలనాగ నీప్రాణము యటువంటి
దమ్మ?
అమరంగ జెప్పవే అక్కరో నీవు."
అనిన ముమ్మయ్యతో ఆ కాంత బలికె;

"మేడిని కుమ్మరి మేటి జేసిన కడవ చక్కగా మా యనుజులు చనిన
కాదనక వినుమ నాగర్భమందొక్క యా వార్త
ప్రాణి చక్కగ చెప్పవే సఖియరో నీవు
నాదొక్క ప్రాణి నా యన్న లార! ధనముకొండ రాజులు తల్లిన వార్త
మూడు ప్రాణాలు కొంటిరి ముమ్మన్న దాచక చెప్పవే సైదోడ! నీవు
వినుమ" కొసరక యా వార్త గొల్లున
"అక్క నీమాటలు అనుకూలవమ్మ జెప్పుమి"

అన్నల వార్తలు సిరిదేవికి తెలియునని అచ్చమ్మ చెప్పుట

బాలల మాటలకు పణతి యిట్లనియె; దిమ్మి బట్టి మిమ్ము తిట్టితిని గాక
"కలియుగమున ధనముకొండ మీ అన్నలు పోయిన వార్త మీ అమ్మ
కడువేట్కతోను సిరిదేవి నడుగు
యేలిన వార్తలు యెరుగుదుముగాని మీ మేనత్త కొమరగిరిని మీ
ముప్పైనేల కోటలు మూడుదుర్గాలు రడుగుడు పోయి
యిప్పుడు స్థిరమై యేలింది అమరంగ జెప్పిని అన్నలార! మీకు
యెరుగుదుముగాని క్రమమున వున్నట్లె కన్నిపల్లి జెప్పిని
యలమంచి పంపాది యిడిచి అన్నల చెల్లెలు అగుమంచి నడుగుడీ
యెలుపలకొచ్చి వున్నట్లు జెప్పిని మీకు వుచితంబు గాను
పాలించి ధనముకొండ పట్టణము కోపము మాటలు గురిశాయ రాదు
లేలింది ఆపద మాటలవి నిజము గావు
యిటువంటి వార్తలు తా నెరుగుగాని పరవారి మాటలు పాటింపరాదు
కంతసరి బాలలార: కడమ వార్త పోరోరి బాలులార: పోరాదు నొప్పి
నెరుగ యెడపక పురిలోకి నే నెటువలె పోదు:
ముమ్మయ్య బొంగరము ములికి కడువేగ బంపరోయి కంతమాల
నాటినందులకు బాలలార:"

బాలురు అచ్చమ్మను ఆమె అత్తవారింట దించుట

యింపైన మాటలు వెలది*జెప్పినను
కంపటిలెక్కేటి కనకదండ పాలకి
జెటిబోయిన మలను శలవడిగి
యప్పుడు
ఆట్టి పాలకి దెప్పించి ఆ పాలకిలోన
అతివను గూర్చుండనుంచి
అతివేగమునను
పరగ బెస్తల చాత బట్టించుకోని
సురిటీలు విసరంగ శూరులైన బాలలు
తర్లి వారొచ్చిరి ధనముకొండలోకి
పెద్దలైన కోమటిపెద్దల బిలిపించి
వద్దికతో బాలలు వడంబడజెప్పిరి
యిద్దరికి తశిరీబులు యిచ్చిరి వేగ
''కద్దు వక నేరంబు కాయుడు మీరు
చేదప్పి బొంగరము చేరుదెగి వచ్చి
అతివకాలు నాటెనని అనుమాన
పడక

అనుమానపడవద్దు అయ్యలార! మీరు
నేరము తనవల్ల నిందకు మీరు
వరునతో పెనుకొండ పురహరులు
మీరు
మరివేగ నేరములు మన్నించు''
మనిన
ప్రియముగ వొప్పించ పెద్దలట్లనిరి:
"అయ్యలార! యంతటి వారలకైన
ఆటల తమిసి
వాతప్ప చేతప్ప వచ్చును వినుడి
యిది యంత పని మీరు వేంచేయు''
మనిన
అత్తవారింటికి అతివెను వప్పగించి
అతివేగమున బాలలు తమ అమ్మ
సముఖమైరి

సిరిదేవి కొలువు దీరుట

కూటాల నడుమను కురువేళ్ళ
చవికెలో
పాటించి సిరిదేవి ఖామలు దాము
పొంతి తా రత్నాలప్రోలు బోయించి
తెలివైన శీతాళ దిబ్బెంబు నిలిపి
కొమర బంగారపు కుప్ప బోయించి

కొమరక్క సిరిదేవి కొల్వు
గూర్చుండి
వియ్యాలు సిరిదేవి యిరుగడల
నుండిరి
పైట వాకిట సందుమూల యరణప్ప

---

*'యలది' అని జానవదుల ఉచ్చారణ

అగుమంచి మొదలైన ఆరుధాంగ సఖీజుల యాదవశ్రీలు సముఖాన
లచ్చుములు నుండిరి

బాలురు అన్నల వార్తలు చెప్పుమని సిరిదేవిని నిర్బంధించుట

పరుగున వచ్చిన బాలలు పొట్టేళ్ళ దిగిరి
దరవాజ లటు జొచ్చి తల్లి సముఖాన నిలచిరి
సిరిదేవి కొమరక్కకు శీఘ్రమే మ్రొక్కిరి
కొమరప్ప సిరిదేవి గొబ్బున దీవించి
గుప్పున బాలలను కూర్చుండ మనెను
నిబ్బరముగ బాలలు నిలచి యిట్లనిరి
''కొమరక్క వో యక్క! కృప నందులనూక!
సామజగంధులార! శ్రీకాంతలార!
బామినీమణులార! వో పణతులార!
వొప్పైన పల్లవుల వో వెలదులార!
మచ్చికతో వదిన మరదండ్లు మీరు
అలర వేకువచుక్క అక్కకొమరక్క
అలరంగ భూదేవి అమ్మ సిరిదేవి!
పన్నుగా వినరమ్మ పరాకు శాయక

విన్నపము జేసేము వినరమ్మమీరు
బొంగరములు మీ చాత పుచ్చుకొని మేము
ఆంగనామణులు మేము ఆడంగ బోతిమి
పాటించి బొంగరాలు పట్టి ఆడంగ
వేటుదప్పి బొంగరము వెలదికాలు నాటె
నాటిన కోపాన నాతి యిట్లనియె
'మీ అన్నల కొచ్చిన వ్రాత మీకెన్నడొచ్చినె?'
వో యమ్మ! యిట్లని వుల్లాసమాడె
ఆ వార్త జెపుమంచె ఆమెళ్ళిపోయె
నీవెంత లేదనక మేము ఆడిగిన మాట
అన్న పోయినవార్త ఆన తీయవమ్మ
కన్నతల్లివి నీవు కల్లలాడవని మేము
అడుగంగ వచ్చినాము అమ్మ సిరిదేవి
కడువేగ జెప్పవే వో కన్నతల్లి!''

సిరిదేవి బాలురను మభ్యపెట్టి జూచుట

ముమ్మయ్య పోచయ్య ముచ్చట్లువిని అమ్మయు కొమరగిరి అప్ప యిట్లనిరి:

"వివేక మెరుగని వో వెర్రి బాలులార!
యవరెందు బోయిరేమి? యేమిటికి మీకు?
ఆ వార్తలు మీకేల? ఆటల తమిని భూవల్లభులు రాజులా పూజితులై వుండంగ
యేమి యాటలాడేరు యిద్దరు మీరు శ్రీమంతులై నట్టి చిన్న బాలులార!
బొంగరాలాటలని పుట్టిన వార్తలేగాని సంగతిగా మీ యాటల తా చూడవలెను
తనయుల ఆటలు తల్లి చూచి మెచ్చి తేను
ఘన వేగ శౌర్యంబు కానవచ్చిని ఆడుడు బొంగరాలు ఆన్నలార! మీరు"
అని యిట్లు సిరిదేవి ఆడుమాటలకు క్రమమెరిగి బాలలు కలకల నవ్వి:
"యేమి మాటలాడేవు యెరుగని దాని వలెను
వాటముగ అన్నల వార్తలు జెప్పితే యెరిగి వుండేము తల్లి యాల దాచేవు?
గురుతుగా చెప్పవే కృప సందుల నూక!"

"యదువక[10] ధనముకొండ యాదవు లేలుచున్నారు
పరిణాన వున్న బాలలార! మీరు విష*వాకులు గోరేరు యెర్రి బాలలార
యెక్క డెక్కడి వారు హెచ్చరిక తోను
గ్రక్కున వేటలాడ కదలి పోయి నారు
దేవస్థలాలు కొందరు త్రిపురాంతముల కొందరు
భావజ గురుడైన పల్లెకొండ రఘుపతి మారకూపురి చన్నరాయునికి మహా సంభ్రమము గాను
శావలు చేయించ పోయినాడు శనివారము నాడు
పరగంగ యాదవుల పట్టభద్రుండు పర్వతపు మలల వెంట పంది వేటలకు
వుర్వీశ్వరుండు తిరిగి వచ్చి యిరుగుల సాని
కుర్వ వద్ద నాటక సాల లాడించు చున్నాడు
మాటవాసి కలిగిన మన్నెసింహంబు
ఘటియలో భట్టావుల ఘనుడు వల్లభుండు

---

10. వెరువక * 'యిష' అని జానపదుల ఉచ్చారణ

త్రిపురాంతక దేవుని తీర్థంబుతోను
కృపతోన జంగమార్చన చేయించి
కల్లూరి భామన్నకు గరుడభావ
చేయించి
వల్లవ కులజుండు వచ్చుచున్నాడు
త్రైలోక్య మాధవుడు ధన్యుడై తన్న
కై జీతపు దొరలు కలిగిన బాంధవులు
వెలికొండ సాల్పున వేటలాడ బోయి
నారు
బలుపైన మృగముల పందుల
యేనుగుల
గొలుసుల బట్టించు కొచ్చు చున్నారు
అని వాలాయముగ జాబులు వ్రాసి
అంపించినారు
కొమరమ్మ పుత్తమరాజు కొందరు
దొరలు
అమరంగ వూరిమెట్ల హరికి వేవేగ
తేరు తిరునాళ్ళ చేయించ పోయినారు
వూరిమెట్ల చన్నరాయునికి పుత్తమ
రాజు
పేరిట వాడని పెండ్లిచేయించి
వస్తూవున్నామని జాబులు వ్రాయించి
అంపించినారు

వరుసతో నేట రేపట వచ్చేరు
బాలులార!
తిరుమందుల వల్లవులు తేజమై
వున్నారు
చల్లావారి బొల్లియావు చట్టివారి
యర్రయ్య
పెయ్యల యరణన్న పద్మరాఘవుడు
వైనాన బీరన్న వారి గోసంగులు
బసవన్నయెద్దులు బలువైన ఆవులు
పశువుల దక్షణాదిన పరిణాన
మేపుక
పాలేరు దాటితిమని పట్టభద్రుండు
అటు వార్తలన్ని వ్రాసి కాటమరాజు
తనపేరట కమ్మల అంపించినాడు
వాటముగ కాలారి వచ్చెను మొన్న
వస్తువులు యక్కడెక్కడ నుండి
వచ్చేది యరుగరా?
వస్తువులు ధనకొండకు రాగ
చూడరా?
బాలులార! అంతేసి పనులేమి రావు
జాలెలు జుట్టిరి సముఖాన మీరు
ఆడుడు బొంగరాలు అన్నలార!
యిపుడు''

సుస్థిరముగ ధనకొండ సోమవంశ
మంత

తమ్ము దీవించి పాలేటికి పంపుమని బాలురు సిరిదేవికి ఆనలు పెట్టుట

అమ్మాను సిరిదేవి ఆనతిచ్చినను కడువేగ ముమ్మయ్య కల్లందుల పోచయ్య

ఆమరంగ వకమాట అడిరపుడూను; "తల్లిరో! యీ మాట దాచితివి నీవు కల్లలాడితివి నీవు వో కన్నతల్లి! అందరికి అన్నిపనులు అమ్మరో నీవు వందనపు మాటలు వో తల్లి సిరిదేవి; నీలాటి రేవుల నీళ్ళకడవల వారు వాలాయముగ ధనకొండ వారు వీరనక వాలాయముగ పోయిన వార్తలైన వింటిమి అన్న మందనుండి అతివేగమునను కాలారి మాయన్న కమ్మలు దెస్తేను కమ్మలు చదివించి తల్లి కడు మూర్ఛబోయె సొమ్మసిల బోతె చూచె అగుమంచి భ్రమ నీకు తెలియదటె తల్లి సిరిదేవి! యేమన్న వార్తలు మేము యెరుగమటె తల్లి; వో యమ్మ తల్లి! అన్నల వార్త లన్నియును అతి వేడ్కతో మిమ్ము ఆడిగితిమి గాక దేవాధిదేవుండు తొల్లి జీవములు గట్టి భావింప రథములు పంపిరి వేగ జాగాజాగాల సంభ్రమ మాయెనని ఆగతి బ్రాయించి పంపినారే తల్లి! బ్రహ్మ త్రిమూర్తులు బాటలు నరికించి శ్రీ కూర్మము కల్యాణము జాబులు యేనుగనాథు కొండకు పంపినారు బెజవాడ వద్దను పర్తులు పెట్టి కాపురము చెరుకూరికి కదలివచ్చిన వార్తలు జాబులు వస్తేను చదివించుకొంటిమి యీ భూమి రాజ్యము యిన్నాళ్లదాక యేలితిమి చాలు యెల్లైను తల్లి సరసంబుగాదు అలసించరాదు అంపవే తల్లి! అంత్యము వచ్చింది అంత నీ వెరుగవు చింతింప పనిలేదు శివుని దూషింప రాదు శమ తోరము కట్టి దీవించి మమ్ము అమరంగ పాలేటికి అంపవే తల్లి! పంపితివైన నీకు బ్రగ్గెన దక్కునమ్మ అంపకుంటివైన అపకీర్తి నీది బసవన్న పాదమాన పంపకుంటివైన యసగంగ త్రిమూర్తులు యెదురు చూచేరు అన్నల పాదమాన అంపకుంటివైన" మన్నిని తమ్ముని మాటలు విని కర్పూర గంధులు కడు చిన్నపోయి వప్పుగా వకమాట వనరంగ బలికిరి:

ఆయుధములు చూపి సిరిదేవి బాలురను భయపెట్టి జూచుట

"యటువలె జెప్పిన యరుగరు పటుతరముగ నిలిపిరి పరుజులు
బాలలు కిందుగాను
మాటలతో నిలుపలేము మనసులు ఆయుధాలు చూచి బాలలు
యరుగుదాని హాగ్రులై నిలచిరి
ధీరత యిద్దరి దిట్టతనము చూతాము భైరవుని రీతిగ ఆర్భాటంబు చేసి
సురియలు తెమ్మని సిరిదేవి బలికె సురియలు చూచుచు బాలలు
సురియలు జూడక కాని స్రుక్కరు శూరులై నిలచిరి
బాలలు వెరువక బాలలు వీరభద్రుని రీతి
అలుగులు చూడక కాని అణగరు పెడబొబ్బ లార్చిరి పృథివి
బాలలు గంపింప
బాలలు భయపడి కాని పైనాలు బడబాగ్ని రీతిసి పలికి యిట్లనిరి:
మానరు"
అట కలిపోలు బోసి ఆయుధాలు
దెప్పించి

అలుగులు పోలు చూచి బాలురు వీరాలాపము లాడుట

"అమ్మరో సిరిదేవి! ఆయుధాలు దెచ్చి నారసములై తేను నదురబే తల్లి?
నిమ్మళాన నీవు నిలిపినావె తల్లి చేరి పగతుల నుగ్గు సేయమరె తల్లి?
నవ్వులకు నిలిపితి నాతల్లి? నీవు సురియలు చూపి మమ్ము
ఆ వార్తలకు చెప్పక అడుగు స్రుక్కనాడ వస్తివా?
తర్జనీయము కరీన రొమ్మున కాటించు కుందుము
కన్న నుండెమేళమున కానీవుగాక ఆలుగుల జూపి మమ్ము అదిలించ
యన్నింగ లోకాన యెదురెవ్వరు వస్తివా?
తమకు

తొలగక మొనలపై దూకుదుమా తల్లి?
వుల్లసములాడ కే తల్లి వుచితంబు గాదు
కల్లరి రిపులను గండించగలము
చేడెలాడిన మాటలు చెవుల
విన్ననుండి
కడుపులో బాణాలు కళపెళ మనెను
తిరుగుచున్నవి మీకు తెలియదుగాక
వూరికారాడిన వార్తలు వింటేను
ఆప్పటినుండి తమకు ఉలుగులు నాటి
గుప్పున గుండెలు గ్రుచ్చినట్లాయె
ఆడవారాడిన ఆడికెలకు తల్లి!
దండిగ శరీరములు తాకినట్లాయె
యీ ఆయుధములు జూచి
యిట్లు బెదిరితేను
ఆలములో వైరుల హతము సేతుమె తల్లి!
యడపక వార్తలు యట్లు ఆడితివి?
గడినుండి పెద్దిరాజు కమ్మలంపించెను
యన్నాళ్ళు పట్నమేల యడము లేదు తల్లి?
పన్నుగా ఆయితన్న మూడు
గడియలు పట్నంబు యేల
ప్రాణబంధువులతో పాలేరు తల్లి
ప్రాణంబునకు వెరచి పంతంబు
విడచి
ప్రాపు చేసుక యిట్లాడ పరగంగ
దాగితేను
అపకీర్తి వచ్చును అన్నలు వింటేను

యిఖనైన పోకుంటె యిహ
పరములకు త్రోవ
లేకపొయ్యాని తమకు లేమరో!
వినుమ
క్రమమెరిగి కాశిబోయిన కంతమాల
గురువు
రహస్యము చెప్పిరమ్మని
పోయినాడు
హేష్యము కాశీలో యెరిగించ
కుంటేను
యేలేశ్వరుడు మమ్ము యన్నటికి
నమ్మడు
సదాశిముడు మాకు సాయుజ్య
మివ్వడు
దూరము తెలిసిమమ్ము దీవించి నీవు
అరయంగ పాలేటికి అంపవే పల్లి!
చెరకూర పోలురాజు చెల్లినాడు
ఆరువేల వల్లవులు ఆరువేల తిరు
మందులు
పన్నెండువేల యిండ్ల బాంధవులు నెల్ల
పిన్నల చేపట్టి పెంచుమని తండ్రి
ఆప్పగించి పల్లెకొండకు అయ్య
పోలురాజు
అప్పగించిన పూట అందరిని
తోడుకొని
పోయినాడు హరిగుడు పూట
వప్పగించి
యిప్పుడు మేము కదిలివెళ్ళక కాని

వొప్పడు తమ తండ్రి వో యమ్మ! వొడ్డిన పంజులపీద వొరగవలె
వినుమ తల్లి
వేవేగ పంపవే యరగడ్డపాటికి దండిగా చల్లవారు తొలునాడు
పూట వప్పగించిన వెనుక పోయి మరునాడు
కాశిలోకి అడ్డావుకట్టను ఆవులపోట్లాట
కంఠమాల భక్తినన్నను గ్రక్కున మరునాడు బీరన్న మంగవాలిపాటను
నడిగి అరయంగ యుద్ధము అయిదోనాడు
తోడితే బోవలె త్వరితముగ మేము తమకు
యడములేదు దెవసాలు యిద్దరము ఆవులకు యెద్దులకు ఆరోనాడు
పోయి జగడము
పలుకరించకకాని భక్తుడు రాడు వేవేగ రాజు రాఘవునికి యేడోనాడు
అమరంగ మమ్ముల అంపనట్లయిన జగడము
పోకమానము మేము పొలతి సిరిదేవి ముందుగా యుద్ధము ముదమొప్పచేసి
చేకొని పంపకుంటే శ్రీహరి కనక గొలుసుల కట్టించుకొని
పాదమాన! వస్తుము
యిట్లె మమ్ము పంపకుంటె యీశ్వరుని యిద్దరికి మోసంబు యిహపరములకు
ఆన! త్రోవ
దిట్టముగ పంపకుంటె దేవేంద్ర కందువతొ తమ్ముని కలపవలె తల్లి!
లోకాలు అమ్మరో! దీవించి అంపనట్లైన
పట్టి కొల్లలాడేము మాప్రగ్గె కొమ్మరో! బండారంత కొల్లలాడుదు
చూచేవా! మా తల్లి!
వినమమ్మ సిరిదేవి యింద్రాదిసురుల అతివేగమున నీవు అంపకుంటివైన
ధనకొండలోపలికి తోడుకవస్తుమా? శీతాళదిబ్బెము సిందుజేతము తల్లి!
మునుపు పోయినవారి పోట్లాట పలుమారు నీతోను పట్టి ఆడేది
ముందుగాక తలికె తగదు
వెనక పోయినవారు వీటిలోన డికొని అబుగు పోలంత హతము సేతుమా
వుక్కుటలుగులమీద వొరగవలె తల్లి తల్లి!
అక్కడివారి కయ్యముద్దక తొలికె

ముదముతో వకమాట ముదమొప్ప మారుమాటడితివై న మామీదయాన;
వినుము సిరిదేవి చెరుకూరి శిలలు పాదమాన!
మేదిని కొల్లగాను మేలుకొల్పి పల్లెకొండ పాదమాన;
వత్తుము పంపకుంటి వైన
పోవలె పాలేటికి ప్రొద్దున్నె తల్లి; బొల్లేవుపాదమాన! పోవలె తమరు
దీవించి పంపవే ధీగత తల్లి! అక్కన్నతోటి అంప కుంటి వైన.''
విడెమిచ్చి తిరుమందులకు వీరశాలువ దిక్కరించి బాలలు డీకొని పలికితేను
లిచ్చి యన్నగల కొమరక్క వెలది సిరిదేవి
కడువేగ పంపవే వోకన్న తల్లి! చిన్నబోయి యిద్దరు శిరసులు వంచిరి

బాలురను యుద్ధమునకు పంపుమని అగుమంచి తల్లికి చెప్పుట

అప్పుడు అగుమంచి అన్నల చెల్లెలు అయితన్నను పాలేటికి అంపేటి
వొప్పగ తల్లితో వనరంగ బలికె యపుడు
''కొమరక్క వోయక్క; కృప ధైర్యమువిడచి నోట తడిలేక
నందుల నూక! వుంటివి
భ్రమలు మీకేటికి వోభామలార? వకరిని వకచూపు వకరిని వకచూపు
దక్షణాది భూమి ధనముకొండ వలపక్షము చూస్తివి వప్పదు తల్లి
నుండి నీకు యిటువలె జూడ విహితంబు
అక్షయముగ రాజు ఆవుల గాదు
మేపబోయెను కొమాళ్ళ మీదనెల్ల కృప నందుల
కాటమరాజు మీద యింత కరుణ నూక;
లేదాయ సమముగా జూడకుంటె జనులు
భట్టావులరాజు పరగ యర్రయ్య యేన్నేరు
కరియావులరాజు మీద యింత కరుణ ముమ్మయ్య పోచయ్య అంటె
లేదాయ మోహంబు పుట్టె
పగవారిగ జూచి పంపితివి తల్లి; సమ్మతము గాదదే సఖియ వోతల్లి!

కయ్యము వచ్చిన వెళ్ళకన్నతల్లివి నీవు
వయ్యనె వేరు శాయవద్దు వోయమ్మ!
బాలుల దీవించి పంపకుంటి వైన
మేలు దక్కదు నీకు మేదినిలోన
మాటలు కథలై మరినిల్చుగాని
దిటము దెచ్చుక బాలల దీవించి
పంపు ''

బాలురను యుద్ధమునకు పంపజాలక సిరిదేవి దుఃఖించుట

కూతురి మాటలువిని కృప నందుల నూక
కాంతి మూర్తులు దప్పె కాంతకు నపుడు
కడుపులో భీతిపుట్టి కడు భయము నొంది
వాలు కన్నుల వెంట వచ్చు కన్నీరు
కలవరపడుచును కాంత సిరిదేవి
తాగన్న కూతురిని తప్పక జూచి;
''అక్కన్న! వుపకారము ఆడవైతివి నీవు
యెక్కులు దెలిపేవు యేమి పగ యుండెనే?
తోడబుట్టి తోడు దయతోడు యందురు
పిడుగులై మాటలు పెంపు జేసేవు
కన్నతల్లి నేను కడుచిన్ని బాలల
పన్నిన యీ దెల మీదికి పంపుదునె
యెట్లు?
చూసిచూసి పగవారి సుతియల మీదికి
పసి బాలుల యెట్లు పంపుదునె నేను?
ఆటపాయపు బానల అగుమంచి వినవె
పోట్లాటకు నేనేట్లు పొమ్మందు నేను?
బాలల దీవించి పగవారి మీదికి
యేలాగు అంపుదునె వెలది అగు మంచి?
భోగాన బెరిగిన భుజబల భీముల
పగవారి యీ దెల పాలెట్లు జేతు?
గర్జాన బెరిగిన కంఠసరి బాలల
యేరీతి బంపుదు యేమనివారి మీదికి?
చెల్లంబో అక్కన్న! మన్నె సింహముల
బల్లేల మీదికి పంపుదునే యెట్లు?
యీకాదశ రుద్రుల యమునివారి మీదికి
అగుమంచి యేరీతి అంపుదు నేను?
పదరె బాలుల వసుల పాతరిలోకి
కాదనక నేనెట్లు కలని కంపుదును?
పనస పండ్ల సూరవిడిచి
భక్తి నయ్యను గంటిని
గొనకొని పాలేట కూలేది యెపుగ!

అరిటిపండ్ల సూరవిడిచి అయితన్నను గంటి
అరయంగ పాలేట అణిగేది యెరుగ!
ముత్యాల చూరవిడిచి ముమ్మయ్యను గంటి
కత్తుల పాతాల కానలేనైతి!
సూర్యకాంత నోము నోమి శూరుల గంటి
మురివేము పాలేట మునిగేది యెరుగ!
చందకాంత నోములు నోమి చంద్రుని గంటి
చంద్రులు పాలేట సమిసేది యెరుగ!
దేవకాంత నోములు నోమి దేవతుల గంటి
ఆవలన్న పగతోటి అక్కన్న!
యెరుగ
ఆరవెల్లి వద్ద ఆడిన మాటలు
నేరములు వచ్చేది నేనెరుగనైతి
బాగుగా ధనము పంచిపెట్టే నంటి
గాక
పగపాలు పెట్టుమంటినా బాపురే
దైవమా!
పంపాద్రి యలమంచి పరిణాన
బ్రతుకంగ
తప్పదెచ్చె పల్లెకొండ తానేమి సేతు!
రామకుల గోత్రానికి రమణి యో
కూతుర!
యముడాయ పల్లెకొండ యేమి
సేయుదును!

సోమ వంశమంత శోధించి పాలేట
యముడు దివ్యబెట్టి యెదికేది
యెరుగ!
పాయక ధనకొండ
పట్న మంతయును
కాయలు కొట్టిన మానౌట కానలే నైతి
తల్లి దండ్రులు లేని తనయుల
దోడుకొని
తల్లి మన బాలల తావుంచదాయ!
సంతులేని బాలల తా తోడుకొనిపోయి
సంతుగల అయితన్నను
తా వుంచదాయ!
భద్రేభముల వంటి బాలుల
పంపకుంటేను
నిద్రవచ్చునంటె నేడు వో యక్క!
పాండవ అర్జున్ను నివంటి బాలల
బంపకుంటేను
గుండె కూడు బట్టునటె కూతుర!
తమకు
ధనకొండ పండిన ధాన్యాదులెల్ల
గోనెల బట్టుక పాలేటికి కొంచు
పోవుట యెరుగ!
హరహరబ్రహ్మాదు లందరును గూడి
కోరుపాలు చేసేది కూతుర! యెరుగ!
ధనముకొండ ఫలము దక్షణాన
పాలేట
పనివడి యమునివారు పంచేది
యెరుగ!
కోమటి అచ్చమ్మ కోపపు మాటలు

ధీమంతులకు యీ పెల్లై తగిలేది యెరుగ!
అత్తింటి కోడండ్లు ఆడిన మాటలు పొత్తపు నేజాల పోట్లాయ గదవె!
అమ్మయింటి బిడ్డలు ఆడిన మాటలు అమ్మరో! బాలలకు అంబులాయ గదవె!
అచ్చటాడిన మాటలు ఆగుమంచి వినవె
పోచయ్యకు బల్లెముల పోట్లాయె గదవె
ముత్తాల మల్లి సెట్టి ముద్దు కూతురు మాటలు
వుత్తమ క్షత్రియులకు వుక్కు టలుగులాయ
వజ్రాల యెల్లి సెట్టి వారి కోడలు మాటలు
బొజ్జలో జముజాలి పోట్లాయ గదవె!
యలమంచి ఆకు తీగె యెరువు కల్లైనని వుంటిని
చెలరేగి పూకొమ్మలు చిదిమేది యెరుగ
మొదళ్లు పడెను మోసులు యిగురు పెట్టెను
విధిదప్పి మోసులు విరిగేది యెరుగ!

కొయ్యకాలు యిగురు పెట్టి కొంచాన పండి
అయ్యయ్యో! యెరువై అతినిష్ఠ నుండంగ
పండిపైరంత పాలేటి వెంట
దట్టించి పగవారు తరిగేది యెరుగ!
కటకటా! బాలల కల్లి కంపితేను
తాటాకు మంటగదే తన మది వో యక్క!
ముమ్మయ్య పోచయ్యను మునికల్లి కంపలేను
కుమ్మరామము చిచ్చుగదే కూతుర!
తనకు తెగవచేసి బాలల దీవించినంటినా
మొగలిమాను సోడుగదె ముదితరో!
తనకు పగవారి మీదికి బాలల పంపమంటివి
తగునటే అక్క! నీకు దయ లేదు గాక"
దయతోడ సిరిదేవి దద్దరిల్లి పలికెను
భయము దెలుపసాగి పణతి అగుమంచి
సిరిదేవిని బిలిపించి సామెతలుగాను
చేరి అక్క బుద్ధులు చెప్పంగ సాగె

అగుమంచి తల్లికి ధైర్యము చెప్పుట

"తల్లిరో! నీ కొక్క ధర్మంబు చెప్పేను
తొల్లిటి వారికన్న దొడ్డటే మీరు?

రామలక్ష్ముు యిద్దరు లంకపైకి ఆరూఢి రేణుక అంపదా తల్లి ?
రాగ కవురవుల మీదికి ఘన పాండవుల
కంసల్య దీవించి కానలకు పంపదా? కుంతి
భూలోక మెరుగంగ పుత్రుల దీవించి ఆ వెలది దీవించి అంపదా నాడు !
ఆలనాడు కుశలవుల అంపదా సీత ? ఆరుగురు పదహారుగురు సహాయమై
వూర్జితముగ దీవించి వనర యశోద పోయిరి
అర్జుని మీదికి కృష్ణుని వారికంటె దొడ్డ వారటే వీరు ?
అంపదా నాడు ? బాలల దీవించి పంపవే తల్లి !
హనుమంతు దీవించి అంజిసీదేవి నేల మిక్కుగలంత కాలము నిలచీని
పనివడి పంపదా పాతాళ లంకకు ? మాటలు
పరశరాముని దీవించి పరగ గ్రక్కున దీవించి కన్నతల్లి
కార్తవీర్యుల మీదికి పంపవే ?"

సిరిదేవి బాలురను దీవించుట

అగుమంచి మాట విని అమ్మ పోయిరా కల్లందుల పోచయ్య! నీవు
కొమరక్క, రామలక్ష్మణుల బోలి రారయ్య మీరు
ఆయుధాలు విడిమేలు[11] ఆవేళ భైరవుని పగిదిని బలముల గెలిచి
దెచ్చి జయమొంది రారోయి చిన్న
సయ్యన దీవించిరి చక్కని బాలల: బాలలార!
"ఆచంద్ర తారార్కమై అవని సూర్యుని చంద్రుని సురలను బోలి
లోపలను మరివేగ ధనముకొండ మగిడి
పోచయ్య! ముమ్మయ్య! పురహరుల రారోయి
బోలి పైకొని వచ్చిన పగతుల నుగ్గాడి
వర్ధిల్లు ముమ్మయ్య! వాసుదేవుని జేయించి రారోయి సిరిబాల
కరుణ ముమ్మయ్య!
మర్దించి పగతుల మట్టి మల్లాడి తరిమె పగతుల బట్టి తలలు ఖండించి
వాయునందనుల బోలి వర్ధిల్లు నీవు! భోరున తిరిగి రావోయి ముమ్మయ్య!

---

11. విడ్యములు > విడెములు > విడిమేలు

ఆవులన్నను జూచి ఆయితన్నను జూచి
పల్లెకొండను జూచి బాలరాజుల జూచి
చల్లవారేగుర సాహసుల జూచి
బొల్లేవును జూచి బసవన్నను జూచి
అదరక బెదరక అన్నలార! మీరు
గాదకొని బీరన్నను గోసంగుల జూచి
బలరామ కృష్ణుల పార్థివుల బోలి
బాలలార! నేరించి పరిణాన రారోయి!
బలువు కార్యమైతె బావమరుదులు
బంధువర్గంబు
కాలు కాలు మెలుసుక కార్యంబు
సేయుడ!

వాలాయముగ కాశిబోయిన వల్లవుల
భర్తినయ్యను
వార్తలు వేవేగ వయినాన అడగి
ముహూర్తములు పన్నుడ మోదంబు
తోడ
యిలలోని బాలలార! యింద్రుని
బోలి

తలపువ్వు వాడక తలికె
ముమ్మయ్య పోచయ్యలు పాలేటికి ప్రయాణమగుట

ధనముకొండకు రాండి!
మేలు వార్తలు కొంచుక మేటి
ధనముకొండకు
రాజపూజితులార! రారయ్య మీరు!"
తేజముగ దీవించి తెరుగొప్పగాను
అమ్మాను కొమరక్క ఆయుధాలు
విద్యములు
ముందర కొమరక్క ముదముతో
నిచ్చె
సిరిదేవి పోచయ్యకు శ్రీఘ్రమే
యిచ్చె
సురియలు బుచ్చుక బాలలు
శూరులై యపుడు
అత్తకు సాష్టాంగము అగుమంచికి
మ్రొక్కిరి
ముత్తవ్వకు సాష్టాంగము మ్రొక్కి
పోచయ్య
బాలలకు వేవేగ పళ్లేలతోను
పొలుపుగా అన్నము బోంచెయ్య
బెట్టెను

బాలలు బోంచేసి పైనంబు లైరి
యలమితో సంగడీలు యేర్పడి రంత
బోడికలు బోంచేసి పొట్టేళ్ళ నెక్కిరి

గొడుగులు పడిగెలు కొల్వు
పెక్కేములు
అనోవేగమున అరిగెలు బట్టి

ఘనవేగ వచ్చిరి బాలలు కలకల
నగుచు
ఆశ్వీచింపగా[12] అలర పురోహితులు
వాసిగల బాలలు వచ్చిరి వేగ
భజింత్రీలు రుంజలు జహా
వాద్యములు
తేజముగ త్రోవంగ ధీరులై బాలలు
ఆదశ్రీల చాతను ఆంపించుకోని
పోడిమితో బాలలు పొట్టేళ్ళ నెక్కి రి
సంగడీ లెక్కి రి సరుగున తేజీల
గంగవరపు గవిడిని కదలిరి బాలలు
బటులున్న జెట్టీలు పరివారము
దొరలు

పెట్లు తుపాకీలు పెద్ద బాణములు
జల్లులు యీ దెబు జగజంపు
గొడుగులు
బల్లేలు నేజాలు బాకు జమ్ము జాలములు
ముమ్మయ్య కైజీతము మూడువేల
మూక
కమ్మగ యిరుగడల కదలి రావేగ
పొందుగా మూడువేలు పోచయ్య
కైజీతము
ముందర మూడు మొనలు ముస్తీదు
కదలె.

శకునములు

బాలలు పాలేటికి పైనమై పోగాను
పాలగరుడులు రెండు
పరవ కట్టగాను
యడమ నుండి కుడికి యేతెంచె
నపుడు
కుడినుండి యడమకు గుర్రిమిడి
బడెను పాలగరుడులు రెండు పర్వ
అది జూచి ముమ్మయ్య అల్లుని
బిలచి అరుషించి ఆవుల.....

యిలలోన యీశకునమెటువలె
నున్నది?
తెలుపుమా అల్లుడ! తెలువంద
నిపుడు"
"వలనొప్ప వినవయ్య వో మామ!
నీవు
పాలగరుడులు రెండు పర్వ
కట్టినందుకు
*

"భావింప కల్లందు బాల పోచయ్య (అసంపూర్ణము)

---

12. ఆశీర్వదింపగా

*'అలుగులపోలు' 'ముమ్మయ్య–పోచయ్య బొంగరాలు' అను పేర్లతో మరి రెండు అసమగ్ర అసంపూర్ణ ప్రత్యంతరములు లభించుచున్నవి. అవి అనుబంధము నందీయబడినవి.

యుర్రగడ్డపాటి పోట్లాట

అవతారిక

శ్రీ జామ్మ వీర[1]గంగ చిత్తమున దలచి
రాజితంబుగ విష్ణు రాజునకు మ్రొక్కి
కమలాక్షుని నాయకంబుగా గొలచి
కమలాక్షియగు ధవళకాంత గొనియాడి
కమలేశు కీర్తించి కమలాపు దలచి
కరిచర్మ ధరుడైన ఘనుని ప్రార్థించి
సౌషష్టి విద్యల సరసుల నుతించి
కవివరేణ్యులకు నమస్కారంబు జేసి
హరిపాద సేవకు డతిభక్తి పరుడు
యదు వంశ కులజుడు వేడుకపరుడు

గురుతైన కౌమనాల గోత్రాబ్ధి చంద్రుడు
యనయంగ గంగుల యల్లయ్య కూర్మి
తనయుడు సర్వన తగు సహోదరుడు
పినయల్ల యనువాడు ప్రియముతో జనులు
వలనొప్ప శ్రీనాథ వచన పద్ధతిని
అయితమరాజు భట్టుతో నలసిద్ధికి కబురు సేయుట

అప్పుడు అయితమరాజు ఆ శానల అపరూప సరస్వతి అను భట్టును
జూచి బిలిచి

''సిద్ధిరాజు కడకు శీఘ్రమే బోయి
యుద్ధంబు శాయను యిది మంచివేళ
పాలిబెట్టి ఆవు పాలగాకుండ
పాలిపంతము యేర్పరచి
ప్రఖ్యాతిగాను
వకరొకరు కదిసి వెనవెనాన
యల్లలోకములకు యెన్నికగాను
యుద్ధంబు శాయవలె వెరపు
యెంతైన లేక
రణమునకు యెదిరించి రమ్మనుము
సీవు"
ఆనతిచ్చిన భట్టు అతివేగమున
బోయి
పరుగున వచ్చి సిద్ధిరాజుకు ప్రస్తుతి
చేశ
'పరాక్రమశాలి కాటమరాజు భట్టును
నేను
చనుదెంచి యుద్ధమునకు సాగి
రాలేక
ఆదిరిరో భీరన్న ఆపద చాల
చన్నమ్మ చలరేగి చేసిన
యుద్ధమునకు

పరగ యాదవులంటె
భయమొందినారో
భయముచే కీరదు బ్రహ్మకట్టడికి
యేమి తోచక మీరు యీ రీతి
నున్న,
ఆయితన్న తమ్ములు ఆ
బావమరదులు
కదసి కయ్యము శాయ కారణము
యిపుడు
కనక యాదవులు మిమ్ము గడచి
పొయ్యేరు
సరగ మతములు విడిచి
సంతోషముగను
యుద్ధము శాయను యిది మంచివేళ
పిలిచి వివరించి రమ్మని యిటు
పంపినారు'
మేదినీశ్వరుడు విని భట్టుకు మేలు
కట్నాలు
రాకట్టు వుంగరాలు రత్నకడియాలు
భట్టుకు సిద్ధిరాజు బహుమానమిచ్చె.

కాటమరాజు-సిదిరాజుల బలములు రణమున కలియుట

అప్పుడు సిద్ధిరాజు అతివేగలేచి
భేరీ మృదంగములు పెద్ద
బూరుగలు
రణభేరి వేయించె రాణువ కదల

తమకంబుపై నెక్కి తానుదగాను
సరగ భేరి మ్రోతలకు సరదార్లు
మొదలు

మొనలు యేర్పరచి కదిసిరి
మొత్తముగ మూక
అప్పుడు నిలిచిన అయితమిరాజు
తాను చూచి
తమ్ములకు మరుదులకు తా శలవు
యిచ్చ
పంపు చేలు యేర్పడి యాదవులు
పరువడి రాగ
ఆవుదాలపై నిలచి ఆ సిద్ధిరాజు
పరువడి వచ్చేటి యాదవుల
పారంగ జూచి
చోద్య మందుచు నుండె శూరుడై
రాజు
ముందుగా జగడాన ముమ్మరముగాను
ఘనమైన బాణాలు కాల్చి
రొక్కడను
అటువెనక తుపాకులు
అగుబుగులుగాను
పెటపెటల తుపాకులు
పెట్ల కాల్చినను
గుబులు గుబులున కొండలు
ఘూర్ణిల్లుచుండె
బాణాలు జబుర్జంగులు పరగ
మ్రోతలతో
భూమి తల్లడించెను భోరు కలుగుచును
కదిసిరి విలుమూక ఖడ్గహంబేర్చి
మూకలు మూకలై మొనసి
యిరువంక

సరిగ నారిబిగువు సళ్ళకుండగను
తటతట పంచభూతములు
వాపోవగాను
ఆర్చుచు గుప్పిరి ఆంప
శరములును
యీటెలుతో కదిసి యుద్ధరంగమున
చౌకళింవుచు దూకి చలగి
ఝుళిపించి
వాటముగ పోట్లాడుదురు
పడుసు మన్నిలు
అడిదంబుల దట్టుచు యాదవులు
అటు చౌకళించి
సురియలతో నరికి రణశూరులై
నిలిచి
అరిగెలు తాటించి అన్ని యగదట్టి
గొదకొని గోపాలకులు
రణమొల్లుగాను
చీకాకు పరచిరి శిరము లెత్తగను
నరకుచు రణమున నార్చుచు కొంత
విడువక పోరాడు విధమున కొంత
పోచయ్య ముమ్మయ్య పోడిమి మీర
అప్పుడు బాలలు అశ్వముల నెక్కి
బాలరాజుల కదసి బలుయుద్ధమునకు
పల్లికొండ తమ్ము పైనము చేశ
ఆనతిచ్చిన క్రమమున
హరివంశపరులు
తప్పక వారితో తలపడి యుద్ధము
ముప్పరిగొన్న కోపమున శాయగను

కాటమరాజు-పద్మరాఘవుడు సొగటాలాటలో పంతములు తెలియుట

ఆ సమయమున వీరతమకమున 'యుద్ధములో వార్త యిటు
సున్నయట్టి దెలిసినట్లు'
పశుపతి నలనన్న పద్మరాఘవుడు అనుచు తన మరిదియందు ఆత్మ
పక్షిణి తమకంబుకు పైన గూర్చుండి సూయెంచి
రసికుండు యా పద్మరాఘవుం మేరువ ధైర్యంబు మెచ్చి సొగటాలు
డనియె: సారెలు పాళెపై చయ్యన నిలిపి
'అమితమరాజు బాలలు వసర నవ్వుచు నలనన్న పాచికెలు
అమరయాదవులు అందింప
సరగ యుద్ధము సేయు సమయంబు పద్మనాభుడు సారెలు పంపులేర్పరచ
యిదియు 'ఆరిదళములు యాదవుల ఆలించి
మనవార లే రీతి మసలుచున్నారో చూడు
పగవార లే రీతి పారుచున్నారో అరయంగ భూదెల్పు అన్నియు
అక్కడి వార్తలు మనకు అని నివ్వి
దెలుపయవరు యాదవ దళము యెరుపు
ప్రస్తి యని సొగటాలు పరదళము నలుపు'
పట్టియాడవలెను అని యిట్లు పొలిచెను ఆ
అందులో దెలుపుదురు హరిహరులు రాఘవుండు
మనకు ఆవులన్న తలచ ఆత్మలోపలను
పట్టుమా సొగటాలు పరగ గణపతిని దలచి హరుల
పట్టియాడుదుము ప్రార్థించ
బావరో తెప్పించు పాళెపాచికలు' 'యిక్కడ సొగటాల యీ
అని యిట్లు మరిని పద్మరాఘవుం చూటలోను
డనగ అక్కడ నా తమ్ముల అని
అవుననుచు కాటమరాజు హల్లున దెలుపవలెను'
నవ్వి

అని భారతిని తలచి పాచికలు విడిచె
'భారపండె'మని రాజు పక్కన నవ్వె
'యిప్పుడు నా తమ్ములు రిపుల విరగబొడిచేరు'
అప్పుడు రాఘవుడు అటు పుచ్చుకోని
'పండెముచూడ నేడు లెస్స ఆయినాను
నా పండెము చూడవా నరనాథ తిలక!'
అస్తములచే నలచి పాచికలు ఆవినిపై విడుచు
జక్కదగడవైచె సాహసంబునను
'పగదళంబులు సంసె బావరో చూడు
యిప్పుడు మించిన యిలగూలు హరిదళము'
అని సారెపొడిపించి ఆ యెరుపు గెలిపించి
అతివేగమున రాజు అప్పుడు వుచ్చుకొని
తప్పక హరిదలచి 'తమ్ములకు మేలనుచు'
అప్పుడు తా వైచె ఆ రాజఘనుడు
సదా అదేచూడ సంతోషమనుచు
సాహసంబున ఉన్న రెండు సారెల చీరె

పరగ యిరుదళములు సంసె
యా పాళములమీద
యాదవుల పోల్చిన యర్రని సారెలు
అయిదు కర్రెలుపండె అంతలోపలను
'నీ పంతమే నిజము నిజను నీదేను'
అని యిద్దరు వుప్పొంగి ఆని
యిట్లు వారు ఆడుతు వుణ్ణంగ యాదవుల రణమున
వక్కరొక్కరు కదిసి రిపుల వైనవైనాన
చక్కగా నరికిరి సమరంబులోను
నరికిన శిరములు నలిగులి ఆయె
హరి నెంచి మూర్ఛితు లయ్యేటి వారు
శంకేమియును లేక చలరేగి మించి
కొంకులు నరికిన కూలు అశ్వాలు
ఝళిపించి కటార్లు యాదవులు సాహసంబు గాను
సూర్య సోమ వీథులు యేర్పడ చొచ్చి నరకంగా
ధర మీద పీనుగులు తరచుగా నుండె
నేలపై పరువడి నిలచి పొడిసించినాను
మేల్వంతకారు లని మెచ్చియు వారు
తరిమి యాదవుల నరక దద్దరిల్లిరి కొంత
పారేటి రక్తంబు పై జల్లుకొనియు
చచ్చిన వారంను జొచ్చేటి వారు

నజ్జు నజ్జుగా సురియలు నరికిన బల్లాల నేజాల పాలై తి మనువారు
యపుడె తలపడి యాదవులు తరిగి పగతులను
ప్రాణాలు విడుచుచు పరగ నిట్లనిరి బలములు సమయించి భూపాలుల
తలి దండ్రులు భార్య తన వారిని జూచి
యడబాసి

కరియావులరాజు యరసిద్ధిరాజును వధించుట

యర సిద్ధిరాజు యెక్కిన యేనుగు తిరకట్టి మూకల తెగువతో నరికి
మీదికి యినప రాగోలలచే యిట్టట్టు లార్చి
కరియావుల రాజు గజము నడపించ యర సిద్ధిరాజును యేకాండముగ
అమిత విక్రమశాలి ఆ కాటమరాజు గొట్టె
తమకముపై నుండి తా, జూడగాను యర్ర సిద్ధిరాజు యెక్కిన గజము
యేనుగుపై నెక్కి యర సిద్ధిరాజు భోరున కొండవలె భూమిపై వరిగె
కమ్మక రాగాను కరియావుల రాజు కరియావుల రాజు ఖండించి పైచ.
కరులపై నురికించ గణక
తోడుతను

(ఈ కరియావుల రాజు యుద్ధకాండము అసంపూర్ణముగా తోచుచున్నది).

ఐదవ కాండము

బాలరాజుల యుద్ధము

పోచయ్య పగతుర తలలు ఖండించుట

సిరిబాల ముమ్మయ్య సింహ పరాక్రమమున
చేరిన మూకల నెల్ల చెండు బెండాడి
విడబడి వుండవెల్లి విరిగోపుతోను
చలముచే సాధించి సాహసంబునను
పోరి పగతుని రొమ్ము పొడిచి పడద్రోసి
దండి విరోధులనెల్ల ధరణిపై గూల్చి
పచ్చందుల పోచయ్య నిచ్చ పెళ్ళికొడుకు
కన్నె కుమారకము యేలే కమనము గంగు రాజును
చన్నపట్టణము వేలు దేవముని వెంగళయ్యను
తిరుణామాల తిప్పయ్యతో ధీరత బోరి
ఆగ్రుడై తన చేతి ఆయుధంబునను
తరమి వారి ముగ్గురి తలలు ఖండించి
తరిగిన శిరస్సులు తన చాత బట్టి:
'అలనాడు ఆరవెళ్ళి వద్ద ఆవుల పిలువ
ఆవుల పిలువంగ అవి రావటంచు

నలనన్న వోక్షము పెట్టి నవ్విన యంచుకు
పంత మిడేర్తునని ముమ్మయ్యతో పలికితిని
ఆవులు దక్షణాదికి అరుదెంచి నపుడు
ఆరువెళ్ళి గంగను ఆపుడు ప్రార్థించి
కుంభాలు బోయించి కోర్కెలీడేర
కవులావుల మంద ప్రక్కున లేవ
ముమ్మయ్య పోచయ్య ముద్దు బాలలార
ఆవుల పిలువమని అనతి యిచ్చ
అర లేక పిలిచితిమి ఆవుల మనము
ఆరవెళ్ళి వద్ద ఆవేళ నన్ను
పోనాడి నిను మెచ్చ పొందుగా మామ
పద్దు కొదువాయనని నేడు నా పంతమీడేర
బహు విధముల నార్చి పగ సంహరించితిమి
పగవాని శిరస్సులు పశుపతికి నేను
పాదకానుక పెట్టి పంత మీడేర్చి
వత్తును వో మామ! వక ఘడియలోను
అల్ల నేరేడు వద్ద ఆనవాలు గాను

అలసట దీరగ వుండు వో మామ! అరయూము
తాను మూడు ఘడియలకు మామతో తాంబూల మంది
జంబు నేరేడు కాడికి చారంగ వత్తు" అని యిట్లు ముమ్మయ్యకు
ఆనవాలు చెప్పి శిరస్సులు కొనివచ్చె శ్రీ వీర తమకమునకు
పల్లికొండ కాటమరాజు పద్మనాయునికి
పగతుల శిరస్సులు మూడు పాద కానుక బెట్టి
పరగంగ నివ్వాళి పట్టెను వేగ

పోచయ్య పంతమునకు నలనన్న మెచ్చుట

హల్లున నవ్వెను వల్లవుల రాజు వలె'
'ఇతని సాహసమెల్ల యిట్లని తెలియ
పోచయ్యతో రాజు పొసగ యిట్లనియె:
'చచ్చిన శిరస్సులు రణమందు చాల వుణ్ణంగ
తేజమైన శిరస్సులు యేర్పరచి తెస్తివాయిటకు?
యీ సరదార్ల నీవు సాధించి నరికి
తెచ్చిన మాటైతె మాకు తెలుపంగ వలెను'
ఆగ్రుడై మండిపడి పోచయ్య అప్పు డిట్లనెను:
'చెల్లెలి కొడుకని నన్ను చెదర నాడితివి
నీ తమ్ముడని ముమ్మయ్యను తగును తగునంటివి
నన్ను చిన్నబోనాడంగ చెల్లునచె మామ?
నాడు ఆవుల పిలువ లేడని నీవు నవ్వి నప్పటినుంచి నలనన్న నిజము
నారసాలై యుండె నామది యందు
నేడు గొడకొనిపోరి మోరాజిలో నేను
కోసి పగతుల శిరస్సులు మీ కోరిక మీర
పరగ మీ పాదకానికి పట్టితి నేను
మేలని తెచ్చినా మెచ్చుకో వైతివి'
మామ అల్లునితోను మరి యిట్టు లనియె:
'సాహసంబుననీవు పగతుల సాధించి నరికి
అల్లుడా! శిరస్సులు కానుక అట్లు తెస్తునంటివి
అంత వాడై తేను అల్లుడా! నీవు
చచ్చిన శిరస్సులు పలికించు చక్కని పోచయ్య?
అతి సాహస మందు అల్లుడా! నిన్ను'

మామాడు మాటలకు మరి చిన్న
పోచయ్యకు
గోరు చుట్టుపై యూదె గుచ్చినట్లాయ
పూని కటార్లు కొద్ది పొడిచినట్లాయ
మంటయై మిన్నంటి మరచి దేహంబు
అర లేక పరమాత్ముడంచె జీవంబు
యీ పద్దు గెలువమని హరుల
ప్రార్థించ
'వో పరమాత్మ! నా నిజ మొక్క-
డెరుగుదువు
పంతముగ శిరస్సులను పలికించ'
మనుచు
వేడిన శ్రీహరి వేడుకపడుచు
పరగ శిరస్సులకు ప్రాణంబు లిచ్చె
ఆగ్రుడై పోచయ్య ఆర్భాటంబుచేసె
మీసాలు యెగవేసి మిట్టిపడె
శిరస్సులు
ధరణి మున్నగ అదిరె తమకంబు
వణికె
రణవీర తమకానవున్న రాజు,
పల్లికొండ,
ఆశ్చర్యమందుచు అప్పుడిట్లనియె;
'యింత సాహసఘనుడు యితడు
పోచయ్య
అర్జనునికిసాటి అనవచ్చు యితని

బలపరాక్రమశాలి కాకుంచె పలకవు
శిరస్సులు
భీమునికి సరివచ్చు యితడు పృథివి
లోపలను
లంకలోపల తొల్లి రావణుని చంపి
ఘనముగ విభీషణునికి పట్టసు
గట్టిన నాడు
పలకవాయ శిరస్సులు వో
పద్మనాయుడా!
జరసంస్థునితోను[30] చలగి కృష్ణుండు
సరిపోరెనని విందు సమరంబునందు
నాడు
పలుకవాయ శిరస్సులు వో
పద్మనాయుడా!
కడు పరిశరాముడు కార్తవీర్యుజి
వేయి కరములు ద్రుంచె వేడుకమీర
నాడు పలుకవాయ శిరస్సులు
వో పద్మనాయుడా!
యితడు సత్యముగల సాహసుం'
డనుచు
పోచయ్య పగుగు పొగుడుచు చాల
'మేలు భళా' యని మెచ్చి అల్లుణి
అప్పుడు మూడు విడియము లిచ్చి
అతిసాహసాన వుండిరి
శలవంది రణవీథికి సరగ నేతెంచ,

30. జరాసంధునితోను

ముమ్మయ్య మృతికి పోచయ్య విచారించుట

జంబు నేరేడికాడ చారంగ వచ్చ కానరాడాయను ముమ్మయ్య కాంతి
పమిడి తంగేళ్ళన్ని పారంగ చూచ చంద్రుండు
కవగొని వెతకిన ముమ్మయ్య కాన 'నేను వచ్చిన దనుక అల్లనేరేడు
రాకున్న వద్ద
ఆలించి తన మామను అంసంది పిలిచె పంతముగ వుందునని పలికితివి
'వీరనందుల మామ! యిక్కడ లేవు మామ!
యక్కడ వున్నావొ నేను యేమి పంతము కాడికి వస్తిని పద్ధతులు
సేయుదును! గలచి'
విజయ నందుల మామ! కల కల నవ్వి పోచయ్య ఘనవాల
వనరంగ పలుకవే! వేసె
కంచునందుల మామ! కపటంబు 'వాలరా వోధీర! వంశ వర్ధనుడ!
చేసివి వాలరా వలవాది వంశకుల తిలక!
గజ నందుల మామ! నీకు యిక్కడ వాల వాలో నీకు వల్లవుల మామ!
గడి చెప్పి పోతిని వాలరా తావు విడిచిన వల్లవుల
యెందు పోతివి మామ! యెందు వెద ముమ్మకు వాల!
కెదను బొందికి పోయిన బాల ముమ్మన్నకు
కదసిన మీ దళములు మీ అన్న వాల!
కల్లుగా జంపంగ వాల వేయుచు పోచయ్య మందలించ
తామ సింషంగ లేక దళములపై సాగె
దూకి గాయాలతో ముమ్మన్న కళ దప్పి
చండాడు చున్నావ చేరి వోమామ యుండగా
ఆల జాలము లాడ నేను అల్లుణ్ణి ముమ్మన్న వీరజడల ముడిచిన
గనుక పువ్వులు
ఆనవాలు తప్పి అవలీలగాను తెప్పలుగ రక్తాన తేలుచు నుండి
దాగి వున్నావ నన్ను తందర జాయ!' జొత్తువలె రక్తాన సొంది వుణ్ణంగ
అని నాలుగు దిశల రణపీథిని వాలయు చాగ నెత్తురు వరదలోనుండి
జూచిన వాలన్నమాట వకకాస్త వినెను

మామను చూచి పోచయ్య మందలించ
సాగె
గాయాలతో మమ్మన్న కళదప్పి
యుండంగ
దగ్గిర కూర్చుండి తాత్పర్యముగను
తొణసి హస్తముల మామను
తొడలపై చేర్చి
మృదువుగా ఆల్లుడు, మామ ముద్దుల
ముఖము,
కన్నుల భాష్పములు కాలువలై పార
జిలుగు సన్నపు చంద్రశాలు చేపట్టి
దరదర ముఖమున రక్తధారలుదుడిచి
'చంద్ర బింబముబోలు చక్కని
ముఖంబు
కాంతి చెప్పగలేను ఘనుడ వో
మామ!'
కణగి నెత్తురు కరుండ్లున దేహంబు
చంగావి వలపంబు చేదుడిచ నంత
"వో మామ! యీ కాంతి కళలుగల
దేహంబు
పొ త్తెపు నేజాల పగవారు పొడిచిరా
మామ!
నేను వచ్చినదాక నేరెడువద్ద
నిలువక పగతులమీద యేల
నెదిరించితివి!
కదిసిన పగతులను కల్లిలోపలను
బారుల నరకంగ బాహులు
నొచ్చునటె మామ!

అండలేడని నన్ను అటు తిరుగు
చూ స్తివా మామ?
అప్పుడు సంధించి ఆముకొన్నదా?
మాయగా పొడిచిరదే మామ బల్లాన?
పూని శత్రువుల నీవు పరిమార్పగాను
పరుగంగ వేసిరా బాణాల నిన్ను?
యిరుగడలవచ్చి బాణాలు యడము
లేకుండ
వలపల నరుక దాపల వెడలెనే మామ
దాపల సరికట్టి వలపల వెడలెనే
మామ?
సూర్యకటారితో నీవు చూడ
చోద్యముగ
వెన్నంటి నరుకంగ మాయవెయివేలు
గూడి
నేజాలు వంకిణి నారసాలతోను
యదరొమ్మున పోట్లు వెడలెనా నీకు
వారిలో సాహసులు వజ్రాయుధ
ములును
వు త్తముడ పోట్లుబడి వురివిపై
నొరిగితివి
గన్నేరాకు అంబులు తాకెనటె మామ
దొనియింటి కోలలు తుదల దూసెనే
మామ?
వెడలెనే నీతో యె త్తివచ్చిన బాణాలు
ఝల్లు ఝల్లున బాణాలు నీకు సందు
లేకండ

కంచువంటి బొండికి ఘడియ లోపలను
కడుపులో బాణాలు కత్తులు నాటెనా మామ?
వల్లవుల వారికి వజ్రాయుధాలు నాటె
వై నముగ పోట్లాడి వరిగిరా ముమ్మన్న?
తిరుమందుల వారికి దివ్య బాణాలు నాటె
ధీరులై వరిగిరా దివ్యగణ మందుఁ
అమరంగ నీ వెంట నేను అద్దనైతినో యనుచు

కపటము వుంచకే ఘనుడ వో మామ!
వట్టి వగపులు గావు వల్లవుల మామఁ
పద్దుగా చూడు నా పరాక్రమమెల్ల
నిన్ను చంపిన పగవాణ్ణి నేను హతము చేతు
వీరతమకం రాజుమేను తగిలించు దును''
తన తొడలపై నున్న మామను ధరణిపై జేర్చి
పైగప్పి కనకవన్నెల పట్టుశాలువయు

పోచయ్య ఉగ్రుడై విజృంభించుట

ఆగ్రుడై పోచయ్య అశ్వాన్నియెక్కి
కాలు తాటించిన అశ్వం కరాళించి దూకె
చేరి విమతులతోను చేసె యుద్ధంబు
పోచయ్య వక్కడే పదివేలతో పోరి
అప్పుడే వెనుతగిలి హతము శాయంగ
కాల్బలంబుల నరికి కల్లుగా చంపి
ఆమీద పగతులు ఆముకొని కదసి
ఝుళిపించి బల్లాలు సంధించినాను
చాచి బల్లాలమీద చౌకళించి పోచయ్య
తడయని కోపాగ్నిచే తలలు ఖండించి
ఆముకొని పోచయ్య హతము శాయంగ

ఘోరు ఘోరుమనేటి విధము గోపాలకులనెల్ల
వేడుకమీరి బలము వెలయ నురుమాడి
యేనుగుల అశ్వాల యన్నగల బలము
విరివిగా రణమందు వరిగిన విధము
ఘోరాజిలో పీనుగులు గుట్టలై యుండు
దురములో శిరస్సులు దొంతుల భంగి
గుట్టలై యుండేను కొదువ లేకుండ
ఆరీతి రణమందు యాదవులు కదిసి
వెను దగిలి సరదార్లు యిల కూల్పగాను

తలచూప వెరచిరి తరచు మన్నీలు
విడిబడి రణమున వెళ్ళేటివారు
తడబడి రణమున దాగేటివారు
తాటి బొందుల సందు దాగేటివారు
పారిపోయి అడవులు పట్టేటివారు
చచ్చినవారికి కింద చొచ్చేటివారు
కడువేగ దొంతుల సందున కడవ
లున్నట్లు
తలల గుట్టల సందు దాగేటివారు
వెళ్ళేటి వారికి యాదవులు యేమియు
అనక
యెదిరించు మన్నీల వీరులై కదసి
అతి పరాక్రమశాలి అయితమరాజు
క్షితిమీద శత్రువుల క్షయముగా
నరికి
గండగోపాలరాజు కస్తూరి సిద్ధిరాజు
తోడుగా అందరితో మొనసి పోరాడి
యిరువుగా వుండవెళ్ళి వీరగోపు
అనువానిని
సిరిబాల మమ్మయ్య సింహ
పరాక్రమముగను
ఆర్చుచునరికిన వీరగోపు అవనిపై
వరిగె
కస్తూరి సిద్ధిరాజు మీద కదసి
అయితన్న
మదగజంబుల బొడిచి మంచి
అశ్వాల గూల్చి
కస్తూరి సిద్ధిరాజును ఖండించివై చె
కరియావులరాజు కడుసాహసమున

కదసిన బలముల కల్లుగా జంపి
యర సిద్ధిరాజును యేకాండమున
గొట్టె
నాచకూళ్ళ నాయకుడు నేతివారి
ముద్దయ్య
సాహసులై వైరులను రణమందు
గూల్చి
అలయక సొలయక అట్టహాసమున
పల్లికొండ చెప్పిన పద్దు మీరకను
వైనముగ వారి వారి వెరుల జంపి
మేరువ ధీరులై మేదినిమీద
ఆరూఢి పోట్లాడి అందుల రక్తం
అస్తమానమువేళ అవనిపై బారె
పాలేటికి యెదిరించి రక్తం దక్షిణ
ముకు
పారుచుండెను పగవారి రక్తం
అంబరవీధిని దేవతలు ఆనంద
మందిరి
అప్పుడు యాదవులకు అతిభారమాయ
యెక్కిన అశ్వాలకు యేట్లు
పోట్లాయ
వక్కరొక్కరికి అంబులు వైన
వెనాన
వజ్రాంగి సురియలు వంకిణీలు
నాచెను
తిరుమందులవారి దివ్యబాణాలు
అందరికి వక్క ఘడియలో అలుగులు
నాచెను

హరివంశ రాజులకు అటు మూర్ఛ దళము
లేక కాలి పరివారంబు కదనమున వరిగె

శ్రీహరి భక్తులై సిరిశకల తోను అనిలోన యాదవ బలము హత
పక్కార తేజీలకు బల్లాలు నాటె మాయ
పు తమ రాజు యెక్కిన అస్త్రాద్రికి సూర్యుడు అరుగు వేళాయ
పువ్వులనీడ కదిసి ఆవులు మందకు అటువచ్చు వేళాయ
కత్తుల యూటెల కసిగందు లాయ నీతిజ్ఞు లైనట్టి నీతిమంతులకు
వల్లభన్న యెక్కేటి వాసిగల తేజికి ధర్మయుద్ధము శాయను తగని
వళ్ళెల నేజాలు వడివడి నాటి వేళాయ
కడమ గుర్రాలకు కడు గురుతు పల్లవ నలసిద్ధి పట్టాభిషేకరుని
లేకుండ తమ్ములు చెల్లిరి చాల దళమును
యడలేక అంబులు యదముల నాటె మడిసె
యదువంశ కుల తిలకులు యాదవ యేనుగులు లొటపిటలు వెలయ
పుణ్యులు నశ్వములు
అదురు గుండె పిరికి కండలు లేని మరి రాచ దళములు మన్నె
ఆ సాహసులు మూకలును
యెదు రొమ్మున పోట్లతో యేకాంగి హేరాళముగ మడిశ రణమున
వీరులై యెడము లేకుండ
సమరమున చల్లక నిలిచిన హతమాయెనని రాజు హాశ్చర్య
సజ్జనమంతులు పడుచు
ధనముకొండ యేలేటి ధారుణీశ్వరుడు వుగ్రుడై యుండెను వురవీశ ఘనుడు
తప్పక వారిని గొలిచిన వనరైన

యుద్ధములో యాదవులు అలసి ఆవులన్న కడకేగుట

అప్పుడు అయిత మహారాజు అమర గాయాలు బాలవాటల కానరాగాను
యాదవులు వల్లవ కులాధిపులు వచ్చిరి మగిడి
జొత్తువలె రక్తంబు జొబ్బిల్లంగ తిరుమందు లైనట్టి ధీరులు మొదలు

కత్తులు నాటిన శరికశిలతోను
నాచకూళ్ళ నాయుడు నేతివారి
ముద్దయ్య
పోచయ్య ముమ్మయ్య పుత్తమ రాజు
కరియావులరాజు ఘనుడు అయితన్న
పరువుపకార భట్టావుల వల్లభన్న
మొదలు
బలాధిపులకు యదురు రొమ్మున
బల్లాలు నాటి
చీలికలై అల్లాడు కండల రక్తం
చిమ్మించి పారు
కశి గండలైనట్టి గాయాలు రక్తం
కమ్ముచు యాదవులు కలకల
నవ్వుచు
బూరుగ వృక్షాలు పూసిన యట్లు
పారుజాతపు పువ్వులు పరగ
ధరియించి నట్లు
బాకుల పోటు గాయాలు పువ్వుల
బంతులే యనుచు

గజ నారసంబుల పోట్లు యెర్ర
గన్నేరులే యనుచు
మల్లె పువ్వులు ధరించినట్లు మరి
వేసిన బాణాలు
వేసిన బాణాలు యడలేక నాటె
వెరగొప్ప పువ్వుల బంతులై
తేజంబు మెరసి
పనసలు మామిళ్ళు ఫలమంది నట్లు
యసగంగ పువ్వులు పిందెలు
వికసించినట్లు
ఆరీతి యాదవులు హరికృప వలను
అశ్వాలు కోలుపోయి ఆచోటు బాసి
వుశ్వాస నిశ్వాస వూపిర్లతోను
అయిగూర్చి నట్లు అప్పుడు వచ్చిరి
అయితన్న వెనువెంట అంది
యాదవులు
పొందుగా దాసాని పువ్వులు గూర్చి
నట్లు
ఆవులన్న కడకు అప్పుడు వచ్చిరి.

నలనన్న యాదవులను ఓదార్చుట

తమ్ములు రాగాను తప్పక చూచి
తమకముపై నుండి ధరణిపై దూకి
యెదురుగా వచ్చి వారిని యెత్తుకొని
దీవించి
సతుల వర్జితుండు సంగ్రామ
విజయుండు

భక్తిగా తమ్ములతోన పలికె నొక
మాట:
"నాకన్న ఘనులార! నాయన్న
లార!

పగతుల మీదికి మీరు పైనమై పోయి
భూకాంతుపై నిలచి భుజశక్తి మెరసి
చలముకొని వారితో సమరంబుచేసి
కోలాహలములై మీ కోరిక లీడేర
దండి బారులనెల్ల ధరణిపై గూల్చి
వేడుకతో మీవంతు దళము వెస
గూల్చు వరకు
మీ దేహాలు బడలెనా దీనాత్ములార!
పరగ ధనముకొండ పట్టణమేలుచు
మల్లెల పానుపులమీద మసిలేటి
దేహాలపై
అంబులు నాటినవి అతిబలులార!
పరగ జాజులమీద పండిన దేహాలు
అందరికి బలాలు నాటినవో
అధిపులార!
పన్నీట స్నానంబు అమర్చి పంచ
ప్రాణాలు
పల్లికొండ పంచిన ప్రజ్ఞ యీడేర్చి
యెడకత్తుల పోట్లు నాటి తమ్ములార!
కమ్మని కస్తూరి గంధం అలదేటి
మేనులను
కారేటి రక్తం కరుండ్లపైని
కస్తూరివలె రణదువ్వ
కప్పియున్నాది

చిమ్మించి రక్తం చింది కాశలపైని
రణములో రామభద్రుని తమ్ములు
వలెను
నా యిరుగడల అందరు వెలయు
విధములును
కరకంఠ కృపవలన కారణమిట్లాయ
వున్నదేచాలు"నని తమ్ముల
వూరడించి,
తన పట్టు శాలువన రక్త ధారలు
తుడిచి,
కళదప్పి ముఖములు కావురుగప్పి
కందు బారివుణ్ణంగ కాటమరాజు
రవశాలు చేపట్టి రవధూళి తుడిచి,
అందరికి విడిముట్టు ఆనందముగను
గొప్పగా శివనందుల గుడారులోను
పట్టు జముఖానములు పరిపించి వేగ,
అయితన్నకు పట్టుతివాసి అమర
అవయకుండ
భారంపుగాయాలకు తులసిపత్రి
తెప్పించి,
ప్రాణహాని గాకుండ పట్టు వస్త్రాల
ఘట్టిగా గాయాలు కట్టించె అందరికి

ఆరవ కాండము

ఆవుల ఎద్దుల జగడము - ఎఱ్ఱియ్యల యుద్ధము

నలనన్న పల్లికొండతో తమ పాటు విచారించుట

నలనన్న ఆ పద్మనాయుడిద్దరును
వెలయ పల్లికొండతో వేడుక నిట్లనిరి
బలభద్రమూర్తి, నో బావపల్లికొండ!
చెలగి మన యాదవులు చేసిన
యుద్ధంబు
మాఖబహుళ అమావాశ్య
మంగళ్వారంబు మొదలు
బాగుగా తంబళ బ్రహ్మరుద్రయ్య
దశమి గురువారము నాడు తగచల్ల
వారు
యసగంగ బొల్లావు యేకాదశినాడు
అమర ద్వాదశినాడు అమర బీరన్న
త్రయోదశినాడు తగ బాలరాజులు
యనయంగ రేపట యవ్వరి వంతు?
పల్లికొండ వో బావ! పరగ
అనతిమ్మ"
ఘనుడు పల్లికొండ కాటమరాజు
కనియె

పల్లికొండ పంతము చెప్పుట

"పరగ సిద్ధిరాజు బలములతోను
యసగంగ పోరాడ యుద్ధరంగమున
చట్టవారి యర్రయ్య సాహసంబునను
శ్రీకంఠము రాజుమీద చలరేగి
మించి
ఘట్టిగా పోరాడ కట్టడి కద్దు
మరివేగ పగవారి మగజంబులను
మన సలుగుపెద్దులు కదిసి సమరంబు
చేసి
కదనంబులో చంప కట్టడి గలదు
కోరి యా పగవారిని పుల్లయెద్దు
బసవన్న
ఆరూఢి యెదిరిని అందరిని గూల్చు"
అని యిట్లు పల్లికొండ అను వార్త
వినుచు
ఆ రాత్రి వుండిరి అష్టభోగముల

పాపసిద్ధిరాజు తన దండుతో పయనమై వచ్చుట

అక్కడ సిద్ధిరాజు ఆగ్రుడై మండి మతిమంతుడై నట్టి మన్నీల
జామున తెల్లవారున శరదార్ల బొమ్మినేడు
భటుల మొదలైన పరివారము మొనలు
రమ్మని పిలిపించి రాజు తా పలికె: యేర్పడియు
"యాదవుల మీదికి యేగుగ ఘటముల నడిచెను దళములు నపిరి భేరీలు
ఆశ్వాల నన్నిటి ఆయిత్తు పరచి నవాదుచేసిరి నాదు యడలేక
ఆ పరివారముకు అధిపతియైన ఘన బిరుదు బెక్కములు
పాపసిద్ధిరాజును పైనము గండభేరుండములు
గమ్మనుము" కురురాజును బోలె కుంజరము నెక్కి
"అరికించి రణమునకు అరుగంగ విరుగడల రాజుకు వింజామరంబులు
మాకు వెయ్యి తొండాల యేనుగులు
శలవిమ్ము నలసిద్ధి జయశేఖరుండ!" దొడ్డిమీదికి వచ్చి
అడిగిన తమ్ముని అలర దీవించి మెండైన శానలు మెరసి యేతెంచ
నలసిద్ధిరాజు వారిని నని శాయ యేకోజామున [31] మందకు
బంపె. హేరాళముగను
పొలు పొందగా సూర్య పుథముల ఘనమైన యేనుగులు
నీడను కాల్బలంబులును
కదలె తురంగములు కనక పౌడి రాల గుర్రాల బారును గొదకొని వచ్చ
బలములు యిరుగడల బాగుగా నడిచె నలుదళములు జూచి నర్రావులెల్ల
పడగ గొడుగులు గల పరగ మిర్రి మిర్రి చూచెను యిర్రులవలెను
నాయకులు మద గజంబుల చూచి మరి
వెనువెంటనే కదిసి వివరముగ సలుగుబెడ్లు
నడువ గదసి రంకెలు వేసు కాలు దువ్వుచును
వక ఘటం బేనుగులు వడి మావటీలు కాలబలం చూచి కంపటీల్లె
పాపసిద్ధిరాజు పన్నిద్దరు చాలుగా నిలచిరి సమరంబు శాయ
దళవాయువులు

---

31. వేకువ జామున

దివ్యదృష్టిగల మంద ధేనువలు కనుక
అశ్వాల నెదిరించి ఆవులు నిలచ
యేనుగుల నెదిరించి యెద్దులు నిలచ
బలముల యెదుట గోపకులెల్ల వరుస
యేర్పడి నిలచెను యా రాజదళము
మరి చూచి యాశ్చర్యమును బొంది
యిట్లనిరి
"గజముల అశ్వముల
కాలబలములను
వక్కటే బొల్లావు లక్షలుగూల్చె
అటువంటి యెద్దులావులు గల
యాదవుల మంద
యీ మందమీదికి యిప్పుడు వస్తిమి
మనము కుయి చప్పటము లేకుండ
కూటుట నిజము"
అని కద సుసమయాన
అగుబుగులుగాను
తుడుము డమామీలు తుదిమేర లేక
తడిమి కడిమిన భూమి దిగులు
కొనగాను
పరగ తుపాకి బలము లందరును
యాదవుల ఆవుల యెద్దుల మీద
గుభగుభ యని కదసి
గుబ్బటిలగాను
వెస కాల్చిరి తుపాకులు యడము
లేకుండ
తొడిబడి యాదవుల మీద తుపాకి
గుండ్లు

వడగండ్ల తొలకరి వాన
గురిసినట్లు
తొడి బడ గురిసెను తుపాకి గుండ్లు
యిరు మూకలవారు వేగంబె కదిసి
తెలివైన అంబులు తొడిగి తెగనింద
దీసి
బాణాలు మందపై పరువడి వేశ
మంచువలె బాణాలు ముంచుకొనె
మంద
కుంభిణి మీదను కదిసి ఘోర
యుద్ధంబు
యిల పాలె యనుచును యీ తెల
వారు
పరువడి సేయుచు దూరిరి బారు
లేర్పడుచు
అంతటంతట కదిసి జగడము వారు
అటు శాయగాను
యాదవులు యెద్దు లావులు
యరపింత లేక
పల్లికొండ శలవు లేక పగతులపై
బడరాక
నిలిచిన మైలావుల నీతి యెరుగ లేక
పాప సిద్ధిరాజు బలము లందరును
మనస్సున దలపోసి మరియు
నిట్లనిరి:
"మన మొనలు యుద్ధమునకు మరి
కదిసినారు
యాదవులు రణమునకు యెదురెక్కి-
రారైరి"

ఆ సందు దెలియక సంధ్య గోపాలుని బిలిచి పాప సిద్ధిరాజు గోపాలునితో పరగ నిట్లనియె:

"పరగ మన దళములు యెదురెక్క పరువడి చేసి మందపై తుపాకి మందు గుండులును యెడపక బాణాలు వెసగాల్చి విడిచిన యెదురెక్కారాని కారణము యేమిటిది సంధ్య గోపాకు?"

విని సంధ్య గోపాళు విన్నపము చేసె:

సంధ్య గోపాలుడు పాపసిద్ధికి సమయము చెప్పుట

"విను రాజశేఖర! వివర మంతయును పరగ యాదవులకు పెద్ద పల్లికొండ కలడు ఘనుడు పల్లికొండ అనాగతములు చెప్పవలయు వెలయు పల్లికొండకు హేష్యములు తెలుసు పల్లికొండ శలవు లేక యేపనులు కావు దిన దినమున యెవరెవరికి ద్రిష్టి నూహించి చల్లవారు బొల్లావు సరగ బీరినేడు ఆయతమ రాజు యాదవులు అంద రిదివరకు పల్లికొండ చెప్పిన పంపున యుద్ధము

చేసిరి యీవేళ యవరికి శలవు గాలేదు యిప్పుడు యెద్దులావులు యాదవులు కొందరు పైనమై వున్నారు మన పంజుల గూల్చ పల్లికొండ శలవు లేక పైకి రాలేదు పల్లికొండ కాటమరాజు పద్మనాయుండు యెద్దులకు శలవిత్తురు మన యేనుగుల చంప ఆవులకు శలవిత్తురు మన అశ్వాల గూల్చ కాలబలంబుల హతము చేయుదురు యాదవ ఘనులు యిప్పుడు వారికి శలవు యిస్తు వున్నారు"

సంధ్య గోపాలుని మాటలకు వీరులు చప్పరించుట

అని యిట్లు పంతములు అటు చెప్పగాను

ఆ పరివారమువిని ఆశ్చర్యమంది వీరనాయకు లెల్ల యిట్లని పలికిరి:

''పరగంగ సంధ్య గోపాల! పంతము చెప్పితివి
ఆ వేళ బొల్లావు పంతము చెప్పితివి
అపువంటి ఆవులని నీవు అమర చెప్పితివి
బొల్లావు రూపంబు యీ ఆవులలో పోల్చి యెతికినాను
వక్కటైనా లేదు వనరంగ వినుము
యిప్పు డావుల మందపై మన దళము కదిసి
గడికొని తుపాకులు కాల్చిన అపుడె
మిర్రి చూచి యెద్దు లావులు యిరుల భంగి
బాణాల మ్రోతకు ఆవులు పరగ వురకంగ
తొలిగి పోకుండ యాదవులు దొడ్డితోలినట్లు
మళ్ళించకుంటె యీవేళకు మలలకు వురుకు
వూర జంగలి ఆవులతో సంధ్య గోపాళు!
చాలించు యీ పంతము చక్కగా'' దనిరి.
పలికిరి యిట్లని పరివార మెల్ల
విని పాప సిద్ధిరాజు విస్మయమంది
యేమి తోచక రాజు యేమనకుండ
మది నుస్వాయింపుచు మరియు నుండగను
కొల్లకు వక...గుంపులైరంత
అల్లంతటను నిలచి ఆవుల చూచి

రాజ సమ్మానవున్న రాణువులెల్ల
'వూర జంగిట ఆవులను వార్త నిజమె
పోల్చి చూచిన బొల్లావు వంటిది వక్కటియున్న
దళములు కదసివుండే ధూకి తలలూడ తన్ను
యేనుగల అశ్వాల యెడలేక చంపు
అందరిని యీ వేళకు హతముగా గాల్చు
అమరంగ యీయెద్దు లావులన్నింటికి
మరియు చిన్నవాండ్లు ఖేయని మలుపుచు
అన్నిట మేపుకొని అటు తోలుక తెత్తురు
పణతులు కట్టివేతురు యీ పాడావుల నన్నింటిని
దొరకొని చిక్కిన హటి దొడ్ల పెట్టుదురు'
తమలోను యీరీతి తలపోత చేసి
'పోటుకాండ్ల వలెను బోరున మనము
గొల్లరాజు మంద అంటే కొల్లకు వసిమి
వొట్టు టావుల తాళ్ళు పట్టుకోరాక
దండైన సరదార్ల రాజు బలము చూచి
యిలవర గండరాజు యింటికి పోయి
యీడె బోతే మాడ యిత్తునని వసిమి
యీడె బోయన మాడ గొనకపోడు

తల కోలతోగాని అవుల తర్గించ లేము
ఆవులు దొరికితే అవి లక్షపరహాలు'
అని విచారము చేసి ఆ యూటెలన్ని
మట్టుగా తలకోలలు మడిసేతు మనుచు
రాళ్ళసందున బెట్టి కొన్ని రయమున విరచిరి
కాళ్ళ దొక్కిపట్టి గడల కొన్ని విరిచిరి
తాళ్లు లేవాయనని తలపోత చేసి
కొంత ధట్టీలన్ని గొబ్బున చించి
చేతాళ్లు పేనిరి చలరేగి అంత

తల కోలలు గట్టిరి తగవేట్కతోను
తల కోలలు చేపట్టి ఆవుల దాయంగ వచ్చిరి
పోల్చి ఆవుల జూచి పొసగ నిట్టనిరి
పెయ్యావు నాదని పలికెను వకడు
నల్ల పొడల యావు నాదనె వకడు
వుల్లావు నాదని పోల్చెను వకడు
మైలావు నాదని మరి పలికె నొకడు
యీరీతి పోలుచుచు వెలయ వుబ్బుచును
బారుగా నిలిచి తలకోలలు పట్టుక యెత్తిరి

ఆవులు లేగలు అందరిని అదిరించుట

తలకోలలు చూపిన అవులు త్వరితముగలేచి
జిరకొట్టి యెద్దులావులు చీదర రేగి
తాచుబాముల రీతి తరమంగ సాగె
తలకోలలు అటువేసి దైవమాయను
మళ్ళిమళ్ళి చూచుచు మరివేగ వురికి
వేసిన తలకోలలు వెలయ నురుమాడుచు
త్రొక్కుచు నురుమాడుచు తోక లెత్తుకొని
కాళ్లు దువ్వుచు కడు రంకె వేయుచు
మొనసి వురికెడు వార్ని మోరెత్తి చూచుచు

వుండిన యెద్దు లావుల చూచి వుర్వీశ బలము
హల్లకల్లోలమై అటు పారి పోయిరి
కొల్లకాండ్ల మూకలు గుంపులై వురికి
ఆడ మొత్తముగా నిలిచి ఆడిరి వకమాట;
''పంతము సంధ్యగోపాళు పరగంగ చెప్ప
తత్తవలు గాదని రాజువద్ద పరివార మెల్ల
అవి పూరజంగి లావులని వాటిని బట్ట

తగినన్ని యాటెలు తల కోలలు చేస్తిరి
ఆవులు యెదురెక్కినపుడే ఆన్నీడ వేసి
వేగిరాన రాకున్న మన తలల పెంచులుగా ద్రొక్కి
వెక్కి డొక్కలు చినగ కొందరిని దొరకొని పొడుచు
ప్రాణాలు గడుపుకొని పరుగున వస్తిమి"
అని యిట్లు వారంత అనుచుండగాను
ఆవుల ముందర లేగలు ఆడుచు నుండి
చల్లాటము లాడుచు చంగలింపుచును
ఆవుల యడబాసి దూరముగా ఆడుచునుండె
చిన్న లేగల జూచి చేరువకాండ్లు
ముదమొంది నాయకులు మొనసి యిట్లనిరి
"అన్నలారా! మీకు యింత ఆపద యాలా!
ఆవులన్నియు మనకు హస్తగత మాయ
దూరాన వున్నవి త్రుళ్ళుచు లేగలు
ఆవులతో కలియకుండ అడ్డము పోయి
లేగలు తోలుకరావచ్చు లేశమాత్రమున
తగ వీటి తోలితే తల్లులన్నియును

తమకు తామే వచ్చు మన తావుల దనుక
ఆగర్లు గొట్టుచు అవె వచ్చుననుచు
పదగొట్టకుడి లేగల తడెగుడెలతోను
సూక్ష్మమైన సన్నపు చువ్వలతోను
వూరపశువుల లేగల వొగి తోలినట్లు
ఆవులతో తోలుదము" అని అందరు చేపట్టి
హేపెట్టి తోలంగ యెగిరె లేగలును
శానలు తోలంగ ఆవులు ధిక్కరించి
చిరికొట్టి ఆవులు చిర్రుమ్రాడి
పట్టి తోలుమని బలములు గదిశ
చలరేగి లేగలు చంగళింపుచును
క్రేపుల నట్రొక్కి కికురుపడె దళము
ఆగర్రు గేయని ఆరచి ముత్తురువురులు
లేగలు ఆర్లుకొని లేళ్ళవలె యెగసి
మేదినిపైజూచి మెండైన దళముల
తాటించి తన్నిన తలలూడిపడెను
కాలు తాటింపుచు కడులేగలెల్ల
లేళ్ళ గుమిచూచి సింహములు లేచినట్లు
యడపక పగతుల యదములు పగుల
తన్నుచు త్రొక్కుచు లేగలు దళములు గూల్చి
నాలుకలు చాచుచు నతికోపమునను
పగవారు శత్రువులు అరికట్టబోయి
పురికి తల పునకలు వూడిపడ తన్ను
తోకలు గిట్టలు చిక్కి దొర్లెడ కన్నె

ధేనువుల దగ్గరికిపోను తెరువు లేర్పడను
యదరించి లేగలు యస గూల్చె భువిని
ఆవుల దగ్గరికి పోకుండ అరికట్టి వారిని
పొట్టేండ్లవలె తాకిన లేవలేక
'యరగక లేగలని వస్తి' మనుచు యదపడువారు
ఆశకు వచ్చిన ఆ కొల్లగాండ్ల
రోషించి లేగలు దరిమార్చి చంపె
గొదకొని లేగలు పగతులు ఘోషించగాను
పద్మనాయుడు రాజు పల్లికొండతోను
'మరి వేన సిద్ధిరాజు దళము మందపై కదసి
యెద్దులావుల తెరవురా వెంతపరచి

చెల్లాటము లాడుచు లేగలచెంత నుండగాను
పగదళము చుట్టుకొని లేగలపట్టి తారినారు
కోపించి లేగలు కొట్టిమిట్టాడి
చుట్టుకున్న దళములు సుడివడ చంపుచు
ఆ గుర్రు గేయని తల్లులు అటు పిలిచినాను
నీ శలవులేక యెద్దులావులు చెల్లింపు చున్నావి
యెద్దులావులకు శలవు యిచ్చి పంపు లేర్పరచి
యిప్పుడు యెవ్వరెవ్వరిమీద యెదిరించవలెను:
శలవిచ్చి పంపు' మని చెప్పెను రాజు

పల్లికొండ ఎఱ్ఱయ్యతో పంపు లేర్పరచుట

పల్లికొండ లేచి పంపు లేర్పరచె
పేరు పేరున కాటమరాజు పిలిచె
నందరిని తమ్ముడు యర్రయ్యను డాయంగ బిలిచి
మరిది చట్టవారి యర్రన్నను మరివేగ బిలిచి
'యిద్దరు మీరు నిలచి యుద్ధము సేయుడి'

అని చెప్పి తమ్ముని మరిదిని అటు కౌగిలించి
'మా కోర్కె పగతులపై మనసు రంజిల్ల
మించి పగతుల మెదడు మేదినిమీద
కుప్పలుగ రాలంగ ఘోరయుద్ధంబు
వో తమ్ముడా! వో మరిది!
వుదయా స్తమానంబు

సీతాపతి కృపను సేయుడ యుద్ధంబు నవరత్న భూషణాలు నపుడు
యెద్దుల డీకొల్పి తమ్ముడా ! ధరియించి
యేనుగుల బొడిపించు కరమొప్ప వక పెను గద తీసుకొని
అవుల డీ కొల్పి ఆశ్వాల బొడిపించు హరులతో పోరాడ అప్పుడేతెంచ
ఆ మీద పముజుల మీరు పశుభాష తెలిసిన పరమ పుణ్యుండు
హతము సేయండి' పశువులలో నిలిచి పగతుల మీదికి
అని శలవు యిచ్చిరి హరిగురువు పయనము గమ్మని భావంబు దెలిపె
రాజు అప్పుడు ఆవుకు హరిమంత్రం
పనిచిన రాజుకు పల్లికొండకు మ్రొక్కి యెద్దుకు గురుమంత్రం
యరనన్న యర్రయ్య వేడుకతోను వినిపించి వీనులకు యిది
కడువేగ రణముకు కట్టాయుత్తు మోక్షమనుచు
పడిరి గురి దెలసి యెద్దులావులు గుప్పున
అప్పుడు కట్టిరి హనుమంత కాశ నిలచి
వీరులై తలకురులు వీరజడ లల్లి ఆత్మభావము దెలిసి అవి లేచ ననుచు
విరజాజులు రణమందు వేగ ధరియించి అప్పుడు పగదళమును హతముగా
మెడను పువ్వులు గంధములు జంప
మేలు హారములు పల్లికొండ జెప్పిన పంపకం దెలుప
శర కుంతలంబులు చాతను బట్టి అన్నిటి పేరుపేర ఆవుల బిలచి
బెజవాడ బెబ్బులి పెయ్యల పల్లవాది రాజు బలముల పైకి
యర్రయ్య యచ్చరికెతో బిలిచి యెద్దులావులను
వేడుకతో రణరంగ వీథి కేతెంచి భీకర లీలతో పృథివి గంపింప
యర్రయ్య, సాదంటి సట్టిహారి బాగుగా డీకొల్పె యెద్దులావుల
యర్రన్న బలములమీదికి

ఎఱ్ఱయ్య యెద్దులను ఆవులను ఆహ్వానించుట

"సురభి ధేనువులార ! సురకాంత కరుణతో మాపాల కలిగితిరైన
లార ! పచ్చిన దళములమీద వుగ్రులై మీరు

యిప్పుడు దీకొని పొడిచి యిల గూల్పవలయు
వాహిణి సిద్ధిరాజు వచ్చిన దండు రాశిగ రంపమారె చెడ బొడవు
శ్రీకంఠము రాజు శానలేతెంచు యేకాంబర నాథ మెదిరించి పొరువు
గుత్తి గుద్రంకొండ కూటమునెల్ల ప్లంహాదు తండ్రిని బట్టి పరగ చీరినయట్లు
అల్ల నృసింహ మూర్తివై ఆదికొని చంపు
కుంభకోణము మూకలు కూడెను దండు
సరగ వేదములకై సోమకాసురుని చంపినయట్లు
జాంబవనాథ! నీవు చెల్లించి పొడువు
మారొక్కనవచ్చును సామంత మళయాళదండు
ఖలిని భూదానము అడిగి పాతాళ మునకు
అణగద్రొక్కిన శ్రీహరి కృపవలెను
కోరొక్కండ గిరినాథ ఘోరించు పగతుల
మట్టి నురుమాడవలె మాయగా నిపుడు
కాశ్మీర కర్నాట దళములు గడికొని వచ్చె
పరశురాముడు కార్తె పరగ వీరుణ్ణి[32]

వేయు శిరములు ద్రుంచిన విధమున నిపుడు
హరిమల్లె చెన్నుడా అవిరిపడ పొడువు
వేవేగ నల్లమల యద్రమల నుంచి
వచ్చిరి తుపాకి వరస నాయకులు
హరిరామ కృపచేత ఆ రావణునిమీద
పరగ శ్రీరాముడు పంపైనయట్లు
గొడుగుమల్లె చెన్నుడా! ఘోరించి పొడువు
మదగజంబులు చాల మందమీదికి వచ్చె
మధురలో కృష్ణుండు మామకంసుణ్ణి
తల విదలించినట్లు తడువు శాయకను
కదిరి వోబళనాథ! కలుగా జంపు
పుల్లయెద్దు మట్టియెద్దు పురహరుడు బసువన్న
కల్లగాదు నేడు కట్టడి మనకు
కటక జగన్నాథుని కరుణను మీరు"
యెద్దుల వెసకొల్పి వెనయ దీవించి
ఆవుల బిలిచెను అతివేగమునను
"ఆరురాజ్యపు మూకలు ఆదికొని వచ్చె
పొచ్చి పొడుతువు రావె పోగలనెవలి!
మొరసరాజ్యపు మూకలు మునుకొని వచ్చె
భాగీరథీ గంగ! బలముతో పొడువు
వాగర్తమూకలు వచ్చెను దండు

---

32. పరగ కార్తవీర్యుని

శ్రీలక్ష్మి! గుర్రాల చీరుదువు రమ్ము: దివ్య తేజముగల సప్తద్వీపమా![35]
గోదావరీ:రమ్ము గొంతి! గాంధారి: రమ్ము
భూదేవి! సరస్వతి! పొందుగా రమ్ము దేవకన్నిక! రావె, దేవకి! గమ్ము
భూతేశ గిరిజ! వో భూమిదేవమ్మ: భోగావతీ: రమ్ము, బొండుమల్లెరొ!
భైరవి! విరాళి! భద్రగిరివినుత: రమ్ము
దుర్గ: మహాంకాళి: దుందుభి! రావె గాంధారి; రావమ్మ కయ్యము శాయ
సౌమిత్రి! జాంబవతి:సముద్రాదేవి: వైనముగా యిక పిలువ వడిప్రొద్దు
కంసల్య: రేవతి: కాళింది! రమ్ము లేదు''
ధర్మదేవత! చంద్ర తగమతిదేవి:[33] అన్ని ఆవుల బిలచి తన హస్తములు
ఆల్య![34] ద్రౌపతి! రమ్ము, అరుంధతి యెత్తి
దేవి! మ్రొక్కి పగతుల చూపె మొనసి
అమ్మ సీతా: రావె, అంజనీదేవి: యిరుగడల
పార్వతమ్మా! రావె, భద్రకాశెమ్మ! శలకోల యెత్తిన ఆవులు చల్లించి
పద్మాక్షి! రావమ్మ, పాంచాలి!రమ్ము లేచ.
పాలపెద్ద: రావె, పతితపావని:రమ్ము
త్రిపురసంహరి: రావె, దివ్యాంబరీ!
రమ్ము

ఆవులు ఎద్దులు యుద్ధము సేయుట

నాగుపాముల రీతి నర్రావు లెల్ల రుడుపును యెరుపును శంఖయు లేక
పంపులు యేర్పడి ప్రఖ్యాతిగాను పొడువు, చంపు, త్రుంపు, పొడువు
మానవేంద్రుని అశ్వభారముల చేర్చి మటంచు
నట్లు యెద్దులు చెలరేగె యేనుగల మీద
వుణ్ణంగ ఆవులు వడి మిర్రుచూచి దంతి ఘటములతోను తగిలి పోరాడి
పొంకముతో మెరసి పొడెము కొమ్మున చిమ్మిన కుంభస్థములు
త్రొక్కుచును పగిలి

---

33. తగ చంద్రమతిదేవి 34. అహల్య 35. (సప్త) దీపమా (?)

యేనుగులన్ని భూధరమున కూలె చెక్కళ్ళ పొడిచిన కొమ్ములు చౌలకు
ముమ్మరముగ యెద్దులు మొత్తముగ కూరు
దూకి పక్కల బొడిచిన కొమ్ములు బరులకు
తలలూడ తన్నుచు యేనుగుల తగ వెడలు
పొడిచి చంపు కుతికల బొడిచిన కొమ్ములు
గుర్రాల మీద అవులు గొదకొని గుండెలు తునిగె
కదసి వెన్నున కొమ్ములు వెళ్ళగుమ్ముచును
నర్రావు లన్నియు నతి కోపమునను పకాళించి తన్నిన కుంభస్థళములు
పరగ వాలముల యెత్తి పాదముల పగిలి
తాటించి మెదడు కుప్పలుగ రాలు మేదిని మీద
చాల రోషమున చౌలు[36] దిక్కరించి యర్రన్న యర్రయ్య చూచి వేడుక
తూరి గుర్రాల పొడిచె తుది పదము పడుచు
గాను కరుల నురుమాడుచు యెద్దులు
వెను వెంట యర్రయ్య కల్లిలోపలను
వెసకొల్పుచున్న కావు లావులు యెద్దులు రణకల్లి
చంగళింపుచు యెగసె శంఖయు లేక శాయంగ
అశ్వాలపై రౌతుల తన్నిన అటు యర్రయ్య చట్టవారి యరనన్న
తలలెగసి యసకొల్పగాను
అరుచుచు ధరణిపై అన్నియు వ్రాలి చూచి పాప సిద్ధిరాజు చోద్యపడు
యెగసి పడుచుండెను యా తల లన్ని కొనుచు
భావమరిది చూచి పకపక నవ్వుచును యేనుగులు గుర్రాలు రణమున
వ్రాలిన శిరసులపై నడిచె నర్రావు యేకముగ వొరిగి
లెల్ల వుణ్ణంగ పన్నిద్దరు దళవాయువులను
అశ్వాల బారుల కెదురెక్కి పిలిచి
హతము శాయంగ పలికె నిట్లని రాజు బిరుదు మన్నిల
సలుగు పెద్దులు యేనుగుల తోను
సాహసంబునను

---

36. చెవులు

'వేగ సంధ్య గోపాలుని మాట కల్లని చాయల బల్లాలు ఝుళిపించి తళుకు
పలికితిరి గణుతింప తీగలై ఘన మెరుపులు
యేనుగల అశ్వాల యెద్దు లావులు గాగ
గూల్చె యసగంగ సూర్యపుతములు యింద్ర
దళములపై కదిసి యిక తాచుల ధనువులు గాగ
భంగి వసుధ తుపాకిగుండ్లు వడిగండ్లు
అందరూ కదిసి యెద్దులావుల గాగ
హతముగా శాయ వలెను' సిద్ధిరాజు శానలు చెలరేగి యప్పుడు
అని చెప్పిన తుపాకులు అగ్ఘుగులు యీరీతి భావమున యదము లేకుండ
గాను సాహసంబున గోవుల చలరేగిపొడిచి
యెద్దులావుల మీద యెడమ లేకుండ కదిసి గోవులు పొడిచిన కడు
కాల్చిరి తుపాకులు రణఘొల్లు గాను వొరుగు వారు
రణము రణమున రణభేరి వాయించి కలసి విలుమూకలు కయ్యంబులోను
కదిసిరి యీ టెలు కత్తులు వారు యెద్దులావుల మీద బాణాలు
మందపై విలుమూక మంచు చందాన యెడము లేకుండ
చలగి సమరము చేసిరి చదరక పరగ గురియింపంగ పంతపు
నిలచి ధేనువులు
సలుగు టెద్దులు ఆవులు పగతులు గొదకొని చలరేగి గోవులు పొడిచ
సరికొని పోరంగ కదసి గోవులు పొడిచి కాల్చలంబులు
యర్రనన్న యర్రయ్య చూచి వొరిగె
వేడుక పడుచు కదసి విలుమూకలు కయ్యంబులోను
బావమరుదులు యిద్దరూ రణములో గోవుల యెద్దుల గోపాలకుల మీద
భావంబు పోల్చి యదలేక బాణాలు వెస గురియించిరి
పరగ యిరు దళముల కోపమే గొదకొని అశ్వాల
ప్రళయ వాయువు గాగ కొమ్ము చేనుగులను
వురువైన వాయిద్యములు వురుములు కూలిచెను ఆవులు ఘోర రణమందు
గాగ

ఆవుల ఎద్దుల పోరునకు దేవతలు హర్షించుట

హరి హరులు దేవతలు అటు మహా ముసులు
గన్నేరాకు అంబులు ఆవులకు ఘడియలో నాటె

రుషులు కిన్నెరులును రూఢిగా జూచి
దోనెయింటి కోలలు యెద్దుల తొడల సరికట్టె

యెద్దు లావుల పోట్లాటకు వేడుక పడిరి
యేనుగుల చంపే పోతుటెద్దులు వరిగె

ఆవులెద్దుల మీద పువ్వుల వరషంబు హరులు గురియించిరి వెనువెంట
ఆలంబులో చాల అంపకోలలు నాటె

అక్షింతలు విడిరి ముసులు మరి సంతసంబున యెద్దు లావులు మదిని
భోరు భోరున అరిచె పొడిలేగ లెల్ల చదరక యేనుగుల చెల్లించి పొడిచి

'హరిహరులు మాపై అక్షింతలు వేయుట పాపనివారణంబాయ యిహపరము
సలుగుటెద్దులు వరిగె సమరంబు లోను

లరుగుదుమన అనుచు సంతోషముగనున్న ఆవుల మీద వేడుచునున్నట్టి యెద్దులమీద
అంతట గోపాలకులు ఆవులెద్దుల చాత

సంసంగ చిక్కిన సాహసులు కదిసి వేసిన బాణాలు వెలయు నంబులును యడలేక వేసిరి వేయువిధములాను
యెంతయు పగతులమీద యెసగూల్చె దళమును యేనుగుల తగగను అశ్వాల

యెద్దు లావులకు పోట్లు యడ్డుక నాటె ఘనమైన యెద్దులకు గాయాలు నాటె
కూల్చిరి రణమందు కొదువ లేకుండ యదరించిన దళమును యంతయు గూల్చి

యెద్దులావులు వొరిగె పద్దులు వేగ చెల్లె

ఎఱ్ఱయ్య కలియబడి పాపసిద్ధిరాజు పనిపట్టుట

తలపోసి యర్రయ్య తడవాయ ననుచు
కదిసెను పగతులమీద కయ్యంబు శాయ

కోర్కెతో జగజంపు గొడుగుల నీడను
సిద్ధిరాజువెంటను శ్రీకంఠమురాజు
పన్నిద్దరు దళువాయువులు బారుల్తై వుణ్ణంగ
మదము చేనుగుల దీర్చి మావటీల చూచి
వేవేగ నవ్వుచు యర్రయ్య చట్టవారి యర్రన్న
అధిక శూరులమీద అప్పుడు కదిసిరి
మహిపాలకునివద్ద మదముచేనుగులకు
ఆయుధాల కొమ్ములకు అమరించి కట్టి
కడువేగ గొలుసులు తొండాల గట్టించి
ఘోరాజి ఢీకొల్పి కొమ్మచేనుగులను
మదగజంబుల మీదికి మరి చట్ట యరనన్న
గద తీసికొని కదిసి గమనించి మించి
చేరి విక్రమశాలులకు శంఖయు లేక
మెండొడ్డి కదిసిన యేనుగుల మించి గదయెత్తి
అప్పుడు కదిసి హుంకారుల్తై పోరి
పిడుగుతో సరియైన పెను గదలతోను
దట్టించి యేనుగుల దాసి కొట్టినను
కుంభస్థళంబులు పగిలె కుంజరంబులు వరిగె
అవుల యర్రయ్య చట్టవారి యర్రనన్న

అగ్వాలమీద చెలరేగి హోర్గుల్తై మండి
వడిసి శ్రీకరమురాజు శిరస్సుపై వజ్రాయుధంబు బూని
భీకరశక్తితో నరిగి పెరిగి పడవైచిరి
బావమరదులు యిద్దరు పాపసిద్ధిరాజును జూచి
కయ్యంబు శాయను కదిసి రావలెను
పరగ గజముపై నుండి పాపసిద్ధిరాజు
కదిసిన వారిపై కరిని ఢీకొల్పి
ఆగ్రుల్తై కదిసిరి అవనిఘూర్ణిల్ల
సాహసులు ఢీకొన్న చందంబు వీర
తమకముపై నుండి తగ నలనన్న
చూచి వేడుకపడగ చోద్యంబుగాను
పింజ పింజ కదిసి బాణాలు పృథ్వి గంపింప
కడువచ్చు బాణాలు గదను యగదట్టి
భీకర లీలతో పెను గద యెత్తి
కొట్టిరి రిపులను గుట్టలు వేయుచు
రంజిల్లసాగెను రణవీథిలోను
కృతయుగంబున లక్ష్మణు లంకమీదికి కదిసి
వేగ రావణుమీద యదరించినట్లు
ఆ సిద్ధిరాజుమీద యుద్ధంబు అటు శాయగాను
సురులెల్ల దివినుండి చోద్యపడగాను
తరుచైన అంబులు యడతడవు లేకుండ
కంచు తుపాకి గుండ్లు వడిగండ్లవాన చందమున

పనివడి పోరాడి పాప సిద్ధిరాజును
చేరి యా యర్రన్న శిరమంట పొడిచ
అప్పుడు యరనన్న ఆయిదు
అంబులు తొడిగి
వైచిన రాజు గజము వుర్వివై నొరిగె
వెనువెంట యర్రయ్య యోజనంబుల
తోను
రాజ సిద్ధిరాజును రణమందు గూల్చె
తక్కిన ఒలములు తందర
లాడుచును
చిక్కిన బలములనెల్ల చేరి రణమందు
యెదురు రొమ్మున పోట్లతో యేకాంగి
వీరులై
చదరక నిలచిరి సమరంబులోను
గోపాలకులు వరిగిరి గోవులు మడిసె
పరగ నంతటికిని భానుడు గ్రుంకె

మగిడి వచ్చిరి యిద్దరు మందలోపలికి
అని గెలిచి యిద్దరు ఆవులన్నయదట
నిట్టూర్పు లూర్చుచు పోట్లతో నిలచిరి
యిద్దరును
కనుగొని నలనన్న కవుగిలించుకొని
మునుపటి తమ్ముల ముంచర
వుంచెను
గాయాలకు శ్రీతులసి పత్రి గట్టించ
గొదకొని యిద్దరిని కూర్చుండ
నుంచిరి
పల్లికొండ, రాజు, బంధువర్గంబు
శివపురాణము వినుచు యేకచిత్తమున
నుండి
శివరాత్రి జాగరము చేసినయట్లు
అతివేట్కతో నున్న అర్కుడు
పొడిచె.

ఏడవ కాండము

కాటమరాజు యుద్ధము

కాటమరాజు పద్మరాఘవుడు యుద్ధమునకు సిద్ధమగుట

అంతట మరువాడు అమావాస్య నాడు
పపంపు నలసిద్ధిరాజు బారు లేతెంచ
కడువేగ యెదిరించి కాటమరాజు
పద్మనాయుడు తాను పైనముగాను
కట్టిరి హనుమంత కాశలు వేగ
హనుమంత కాశపై రేమంతముండ్లు
చామంతిపువ్వులు బంతులు వేసిరి
చలగుచు వేగ
కనక వడ్డాణము కట్టిరి మీద
మేలుతుమ్మెద రెక్క మీరిన వన్నె
సంపంగి నూనె వంపించెను చక్కని
కురులు
వీరజడ లల్లిరి వేడుకపడుచు
ముడిచిరి గేదంగులు జడ
ముంచుకొనియుండ
ఫాలమున కస్తూరి బాగుగా దిద్దిరి
పచ్చల జెక్కిన వులిగోరు
పతకములు ధరియించిరి
సన్నపు రుద్రాక్ష సరులు ధరియించి
వన్నెగా బిరుదులు వరుస ధరియించి

చల్లవారి పుల్లయెద్దు సలుగు బెద్దులకు
కొమ్ములకు కుందనపు కుప్పెలు
దాపి
ఘంటలు మెడను బొడ్డుఘంట
ధరియించె
నాల్గుకాళ్లను నాదుటందెలు ధరియించ
పంచవన్నె జల్లులు పట్టెండ్లు వేసె
ముత్యాలు దాపిన మువ్వలు దాల్చె
శంఖ చక్రంబులు చెవుల నమరించ
శివనంచుల గుడారు వెడలి
చిరునవ్వుతోను
పరగ తా కోరికదీర యూ
పల్లికొండను
తానుండు సింహాసన తమకముపై
నుంచి
మానవేశ్వరుండైన మాధవుడు
నలనన్న
అల్ల రఘుపతిని చూచి అప్పుడిట్లు
నెను:

భక్తిరన్న రాలేదని పశువులన్న తలపోయుట

"వావరో వో బావ! పల్లికొండ రఘుపతి! అన్నిట సంతోషమాయ బావ!
అమరంగ వినుము

యీవేళ బత్తిరెన్న లేడాయ బాప! పగవాని శిరస్సు గంగకు పాదకానుక
చలగి యా కురురాజు శానల రీతి పెట్టు వేశాయ
నలసిద్ధిరాజు బలములతో యెద్దు హరి హర బ్రహ్మరుద్రులు అమర
లావులు ననిసేయు విధము దేవతులు
కన్నులజూడ బత్తిరెన్నకు కారణము సురలోకమున నుంచి చూస్తు
లేదు వున్నారు
నేటికి రాడాయ నేనేమిసేతు యింతలో బత్తిరన్న యిటకు
మనసు తీరగ నేను మరి సిద్ధిరాజును వచ్చునో రాడో
మట్టల కుంతలమున నేను వాని బాపరో; తెలుపుమీ పంతపు మాట''
శిరము ఖండించి

భక్తిరన్న రాకనుగూర్చి పల్లికొండ చెప్పుట

విని పల్లికొండయు విస్మయంబంది- పరశు భిండివాల పట్టిసంబులతోను
"వో మరిది కాటమరాజు! వినుము పగతుఱ మీద నీవు యెద్దులు పరగ
వార్త చెప్పేను డీకొల్పిన
యీ జగడ వృత్తాంతము భక్తుడు చేసేటి యుద్ధము చెల్లేటి బలము
యరగడిన్నాళ్ళు కాశిలో నీ యుద్ధము కానవచ్చేని
దశమి యేకాదశి ద్వాదశి మొదలు అప్పుడు భక్తిరన్న ఆ విశ్వనాథునికి
యీశ్వరుని పూజ శాయగా యేక వప్పుగా సాష్టాంగము వనరంగ
చిత్తమున మ్రొక్కి-
వున్నాడు యెరుగదు వొగి పెద్దలకు వేవేగ దొనకొండకు పేంచేసు నతడు
నేడు కనక రథములో వచ్చు, కాటమరాజు!
అక్కడ పెద్దలకు మోక్ష మందించు కాశి తీర్థంబును గయసున్న విభూతి
వేళ దేశాంత్రి అయ్యగారు తెచ్చేని యిటకు
కదిసి పగతుల చంప కారణము నీకు పరగ మున్నాట యనభై ఆమడ
యసయంగ తుదియుద్ధం యిపుడు నేట రేపటగాని నెళవుగా రాడు
నీవు యరగడ్డపాట

దివ్యదృష్టిగల భక్తుడు లేడను ద్రిష్టి
నికేల? కాటమరాజు! మీయన్న వున్నట్టి
నాకు కొదవేమి? యిరువురు వంశముల వారికి
యిహ పరము లియ్యి అరిగెను భక్తుడు వుత్తర కాశియాత్ర
ఆవులు మేప దక్షిణానికి అరుదెంచి
వస్తివి

పగలు చేకూరెను పశుపత్‌రాజ!
నీవు ని పగతుల నిర్జించువరకు
తల్లివంకవార్ని తండ్రివంక వార్ని
యేడు తరాల పెద్దల వెంటబెట్టుకొని
భక్తుడు వచ్చేని నీవు పగ
సంహ్వారించు"
పల్లికొండమాటకు పశుపతి నవ్వి
'విన్నపం వున్నాది బావ! వినుమని
పలికె

పశుపతి పల్లికొండ సెలవు వేడుట

"పరగ యాదవులు పరవుపకారులని
తర తరముల నుంచి ధాతిలోపలను
పొగడబడుచు వుండ పోట్లాట
గలిగె
తగిన రాజు లేడు ధాత్రిని
యిన్నాళ్లు
నా పుణ్యవశమున నే కోరినట్లు
ని పాద పద్మములు నే చూడ గంటి
రాజువు గురుడవు రక్షకుడవు నీవు
భానుకులజుండగు పల్లవాది రాజు
యేనుగ ఘటములతో యదరించినాడు
యదరించి యుద్ధము శాయ మాకు
మాకు యేది వుపాయంబు?
కదనంబు చేసేటి క్రమము లెల్ల
నేడు

యీడైన రాజుతో యుద్ధంబు గలిగె
తమకు సెలవిచ్చి నీవు తమకముపై
నుండి
చూడుమా వో బావ! చోద్యంబు
అనక".
అను రాఘవుడు తాను ఆ
పల్లికొండకు
వినయులై అనేక యిష్టములు జెప్పి
ముగ్గురు మూర్తులు యిచ్చిన
ముక్కమ్మికుంతము
డాబేత కుంతలం డాయంగ బట్టి
ఖడ్గ త్రిశూలమనే గాండీవ మంది
పగతుల వడి గూల్చ పద్మరాఘవుడు
కనక నంబుల పొది గాజు విల్లందె
కొందరు కనకపిడి కోలలు బట్టిరి

అందరు యాదవులు సూర్యకటార్లు అంది మునుకొని మహాములు దీవింప
గొనకొని వక లక్ష గోపాలకుల నడుమ పరగ తుంబురు నారదాదులు పొగడ
ఆనాడు శ్రీరాము పెండ్లికి అరుగు చందమూను గవకూడి యా దేవకన్నెక లంత
గలిగి పేరంటాలై గంగయు రాగ 'కల్యాణమే గౌరి కల్యాణమే' యనుచు
పెనగొని త్రిమూర్తులు మంగళ శుభకార్యమైనట్టు రాజుకు
పెండ్లిపెద్దలు గాగ చలగుచు నేతేర సమర సన్నాహంబు మెరసి
పనివడి శారదాదేవి లక్ష్మి భజంత్రీలు రుంజలు పంచ వాద్యములు
పార్వతియు త్రిజగంబు లెల్లను దిగులుకొనగాను
దేవతలు భృత్యులై దివినుండి చూడ నవపంజ గొడుగుల నీడను నలనన్న
కమలాక్షు శ్రీహరి కరుణని రాజును గదిలె.
కనక రథమై యితరులకు
కానంగరాము

నలనన్న రణమునకు నడచుట

పడిగెలు గొడుగులు వుభయ ఆలవట్టంబులు రాజుకు ఆవ లీవలను
పార్శ్వముల సింహ్వతలాటములు రాజుకు చేరి
మెరయుచు పట్టిరి మేలు మేలనుచు పట్టంగ
నడుమను బసువన్న నందివలె గదిలె భుజకీర్తులు గల రాజుకు భూ చక్ర
i.లసి యిరువంకలను ప్రమథాదుల గొడుగులు పట్టిరి
వలెను హనుమంత పడిగెలు అసుర
సలుగు పెద్దులు గదిలె సాహసం తలాటములు
మెరసి ముందర రణభేరి రాజుకు ముకుంద
ఛత్ర చామరములు చేసి పట్టంగ బల్లెము
వెంట విజామరంబులు నరగలు వీణెలు నాగస్వరములును
వేయుచుండ ప్రమ్మున ప్రోవంగ కదిలెను రాజు

కత్తళీడు నలనన్న కిదిలి రాగాను నలసిద్ధి రాజుతో నని శాయ బూని
కనకతో కదిలెను కాంతి చెంద్రుండు నిలచ గొడుగుల నడుమ
ప్రళయాంతకుని బోలి పద్మనాభుని నీలవర్ణుండు.
బోలి

నలనన్న రూపమును చూచి నలసిద్ధి ఆశ్చర్యపడుట

కానలు నలుగడల చేరి కొలువంగ అలా యుధం పట్టడాయను గాక
గజముపై సిద్ధిరాజు కనుగొని చూచి బలభద్రు రాముతో పాటింపదగును
కాటంరాజు చక్రదనంబు కడు శరచాపము యితడు చేబూనితేను
వున్నతంబు పరికింప శ్రీరామభద్రుడనవచ్చు
అతని గాత్రంబు చూచి గాండీవశస్త్రములు కడు లేవుగాని
ఆశ్చర్యమంది: పాండవార్జనుడను ప్రతి యనవచ్చు
"యిన్నాళ్ళు భూమి యేలితిమి యింతవాని తొదముట్ట యుద్ధం
మనకు చేసిన
యితని దొడ్డతసంబు యితని పంతము నిలుచు"నని సిద్ధిరాజు
రాజనము బలముతో అనెను
యెంచి చెప్పగలేదు యెవ్వరు ఆయిన 'పంతముగల నలసిద్ధి
అనుకోంగ విన్నవారము కాను పట్టభద్రునికి గాక
ఆశ్చర్యమాయ తక్కినవారికి తరముగా'దనుచు
చాత కుంతలము బట్టి అని యిట్లు పరివారము అంతయు
చసుదెంచినపుడు బలుక
యితడు గొల్లరాజని యేర్పడ గాక

కాటమరాజు-నలసిద్ధి కయ్యమున గలియుట

యినకులాధిపుడైన యా సిద్ధిరాజు రామభద్రుని బలము రావణు
కాటమరాజుతో కయ్యంబుశాయ బలము
మేటి బలములతోను మెరసి పోరాడ కదిసిన చందాన కాటమరాజు

పొందుగా నిలచి పోల్చి మదియందు చూచి వేడుకపడుచు శూరుడై
పేరుసాగిన సలుగుపెద్దు పెండ్లి వున్నంగ
దొరలుగాగ కదిసి పోరాడుచు కొందరు
పేరుగల బసువన్న కయ్యంబులోను
పెండ్లికొడుకుగాగ చెయిచెయ్యి తారసిలి శంకయులేక
బుధుడు బృహస్పతి సురియలతో పోట్లాడుదురు శూరులై
పురుహూతలు[37]గాగ కొంత
పృథివి యరగడ్డపాడు పెండ్లి కాలు కాలు పెనసి కల్లిలోపలను
అరుగుగాగ వనరైన బాకుల పోట్లాడువారు
శ్రీదేవి శ్రీకాంత సేసలు చల్ల పండ్లుగీటుచు కటార్లు పైకొని కదసి
కడగి పేరంటాలు గంగయు గాగ పడిగుద్దు లాడేటి బిరుదు మన్నీలు
పశుపతి నలనన్న పద్మరాఘవుడు పరువడి సేయుచు పరగ నవ్వుచును
పేర్మితో బసునన్న కదిసి సూర్యకటార్ల పొడిచి
తోడిపెండ్లికొడుకయ్యె కల్లిలోపలను
నిగుడంపు తుపాకి నిప్పులగుండ్లు 'వో స్వామి' యనుచును
యెలమితో పెండ్లికి వారిగేటివారు
యెదురోకలుగాగ విల్లనంబులు పూని వేట్లాడువారు
అరిచి వేసేటి అంబులు చిల్లకోల అంబులు చేరి వేయంగ
అక్షింతలుగాగ తూరి యా బాణాలు దురమందు వెళ్ళి
జబురు ఝంగులు కాల్చిన సమరంబులోపల చొకళించి కదిసి
సరితాకు గుండ్లు జంజాళముల పొడిచి
విరజాజి మొగ్గల వేట్లాట గాగ సరినొరుగువారు
పెడబొబ్బలు వూర్పిళ్ళు పెద్ద కదసి శాన కత్తులదూసి
రంతులును కడు పాహసమున
పెండ్లిపాటలుగాగ పృథ్వి కంపింప అరచుచు నరకుచు అటు పొడుచువారు
పడి రక్తధారలు వసంతములుగాగ పూని యీ బెలతోను పోట్లాడుచారు
పల్లవాధిరాజును పశుపతిరాజు మాఘ బహుళ అమావాస్య
పెండ్లికూతురు అని పేర్మితో కోరి వంగళ్వారమునాడు

---

37. పురోహితులు

అధికులై పోరిరి అంతకంతకును
హేరాళముగ నన్న యా
శాన నడుమ
అధికులై యాదవులు అతి
సంభ్రమమున
శూరులై యుద్ధంబు సేయుచుండగను
చల్లవారి పుల్లయెద్దు సలుగుచెద్దులు
అపుడు
చలరేగి యేనుగులు చర్లించి
పొడిచి
కోలాహలముగా కొమ్ములేనుగల
చంపి
సలుగుచెద్దులు యేనుగల
సమయింపగాను
ప్రళయకాలరుద్రుండు
బసువన్న యపుడు
పరగ సిద్ధిరాజును పారంగజూచి
దళములపై దూకె తందరజేసి
ఘనరాజు యెక్కిన గజముపై దూకి
చొకళించి కొమ్మున సాహసంబునను
ఆగ్రుడై బసువన్న ఆదికొని కదిసె
బసవన్న మీదికి భద్ర గజంబును
యసగంగ డీకొల్పె యా సిద్ధిరాజు
గజము పైకొని రాగ కాలుతాటించి
నిలచి రంకెవేసె నీలకంఠుని బోలి
బసువన్న రంకెకు పట్టపు యేనుగ
గజము సింహ్యాము చూచిన కైవడి
కాగ
ఆర్రొంచి కొమ్ములు అట్టిట్ట ఆర్చి

మించి ఘంటల మ్రోత మిన్నంటి
మ్రోవ
కాలు దువ్వి దూకి గజమును బొడిచి
కుప్పించి పొడిచిన కుంభస్థలము
పగిలి
గజము రక్తము శల కాల్వ
చందమున
తప్పక రక్తము ధరణిపై బారె
భోదున కొండవలెను గజము
భూమిపై వరిగె
ధారణీశ్వరుడు సిద్ధిరాజు ధరణిపై
నిలిచె
కదిసె బసువన్నపై కాల్బలము
తోను
బసువన్న యిరుగడల పగవారు
చేరిరి
ఆదికొని బసువన్న మీద అంప
వర్షంబు
పింజ పింజలు కదిసి పెన
వెయ్యంగ
వుగ్రుడై నలనన్న వురువడి లేచి
కళ్యాణ శుభమనుచు కూటమరాజు
యడపక ఘంటల కుంతల మెత్తి
ఝళిపించి యా సూర్యకాంతులు
చదర
అప్పుడు తళ తళ మెరయ అవని
గంపింప
ఘంటల కుంతలం ఝళిపించిన
ఘనుడు సిద్ధిరాజు

కదిసె కాటమరాజుతో కయ్యంబు శాయ
జలము లందరు చూచి భయమంద గాను
.... లుజా దీసికొని నలసిద్ధిరాజు
దక్షుడు శంభుడు తారసిలి నట్లు
ధరణి గబ్బరం యెగయ తగను పోరాడి
కడువేట్కతో రాము రావణులు కదసిన యట్లు
పృథ్వి ఆకాశంబు ఘూర్ణిల్ల పోరిరి యిద్దరును
మచ్చము మచ్చములు మర్లాడినట్లు
వారధి వారధి వడి కదసినట్లు
వడికొని పోరాడి వసుధపై నంత
మేరువ మేరువ కదిసి మెరసినయట్లు
సాహసంబున పోరిరి సాహసు లిద్దరు
ధరణి ధూమ్రము యెగిసె సురలు తందర నొందిరి
సురలు కండ్లు మూసిరి కడు చోద్యంబు నొంది

సూర్యునికి యర్రకావురు చుట్టినట్లాయ
అతివేగ చంద్రునికి మేఘంబు కప్పినట్లాయ
కాలాంతకుని బోలి కాటమరాజు
సిరి లఘువుతో కదిసి యా సిద్ధిరాజును
యెదురు కొమ్మున బొడిచెను యగసి కుంతలాన
కుంతలాన పొడిచిన గుండెలు పగిలి
రంతుగా నార్చిరి రణవీథిలోను
నెరిగూలె రణముపై నలసిద్ధిరాజు
కాటమరాజుకు యరగడ్డపాట కారణం కనుక
వొరుగుచు కాటమరాజును యద రొమ్మున పొడిచిన
అ కాటమ రాజుకు తగిలె గాయాలు అంతట సిద్ధిరాజు హతమాయె నపుడు

సిద్ధిరాజు మడియగా చింకర్ల భీమన పద్మరాఘవునితో పోరుట

సిద్ధిరాజు ప్రధాని చింకర్ల భీమన అధిక యుద్ధము శాయ నప్పుడు
కాటమరాజు సంగడీడు పద్మ కిదిసి
రాఘవుడు

మన్నిల బొమ్మినేడు మరి దళమతోను
రాగాను యా పద్మరాఘవుడు కదసి
గాజు విల్లును కత్తి కనక బాణాలు
వేయుచు ఆర్చుచు వెస గూల్చె రిపుల
మరియు పగతులు మార్కొని వచ్చిన
చిరిపోతు రాజుకు శివమెక్కినట్లు
పద్మనాయుడి మేన బాణాలు దాకె
ప్రధాని భీమినేడు బవరంబున గూలె

మన్నిల బొమ్మినేడు మామీద గూలె
వరుగుచు పొడిచిన పద్మనాయుని
వక్షస్థాన
పోటు నటిన వీరభద్రుని పోలి
విడబడి బారెడు వీరజడలు
తూలగాను
కోపాగ్ని కన్నుల గురియుచు రాజు
కుంతళం ఝళిపించి కూల్చిన రిపుల
దంతీల బొడిచిన ధరగూలు విధము

యుద్ధభూమి వర్ణన

కూలేటి పీనుగులు గునియు నళ్వాలు
వాలేటి పీనుగులు వరుగు లొటపిటలు
కదిలేటి మొండ్యాలు కల్లి నెడలేక
చెదరేటి కండలు రక్తాన చెల్లింపుచుండె
కొండలవలె యేనుగులు కల్లిలో గురపెట్టుచుండె
ఆడాడ పడియుండు మోపులై ఆయుధంబులును
కొల్లగా పడియుండె రణమందు కోలపడిగెలును
క్రొక్కితే నలిగిన తుడుము లెడలేక
యెడలేక పడియుండె యేనుగు చవుడోళ్లు

తెప్పలై రక్తాన తేలు గొడుగులును
కుప్పలై పడియుండు గురుపోతుజల్లు
యీడాడ బడియుండు వింజామరములు
పొగలుచు రణమందు మొండ్యాలు పొర్లాడుచుండు
కడలేని లొటపిటల కల్లిలో వరిగి
కొదవలేక రణమందు కొండగట్ల రీతి
పడియు పొర్లాడేటి భద్రగజములును
చంద్రవంక గొడ్లళ్ళు చేపట్టు కత్తులును
భద్రగిరి యాచెలు భద్రాయుధములు
వొరలై పడియుండె వగి రణమునందు

చౌకట్ల పోగులు సరిపెన గొలుసులును
రాకట్టు కడియములు రత్నహారములు
ముత్యాల హారములు ముద్దుటుంగరములు
పతక హారములు బలు సొమ్ములెల్ల
రక్తాన పెనగొని రణమందు నిండె
సైకపు దుప్పట్లు చలువలు మడిగి
తెప్పలై రక్తాన తేలాడుచున్న
సైకొని పడియుండె పడివాగెలన్ని
యింద్ర నీలపు కత్తులు యినప జీరాలు
అంకె వన్నెతాళ్ళు ఆ కంచుటరిగెలు
పొంకమైన మంచి భూచక్ర గొడుగులు
అసుర తలాటములు ఆ శంఖ చక్రములు
వనరైన ఆ మంచి వన్నె గుడార్లు
హెచ్చుగల్గిన యట్టి వెల్లగుడార్లు
యెత్తినచో పీన్గులు యెదలేకయుండె
మురిగిన మొండాలు మూల్గు పీనుగులు
పరపరలై యున్న పట్టుదట్టీలు
కకచికలై యున్న కక్కు-కళ్యాలు
అమర గట్టిన సకళాతు పల్లముల యళ్యాలు
అలసి గాయములతో అటు తిరుగుచుండు

కుంటిసి పల్లాలు కూలునళ్వాలు
కరమొప్ప కేడెలు కావు పడగలును
పడగల క్రిందపరగ మొండ్యాలు
చాలుకొని పడియుండు సంకుటరిగెలును
కూలిన లొటిపిటలు గునియు నళ్వాలు
హేరాళముగ నుండె ఆ రణమందు
నడికట్లతో వరుగు నాయకులు తరుచు
వడ్డాణముల వరగు వడుసు మన్నీలు
బొమికెలు శిరములు ప్రోగులై యుండె
వజ్రాంగి ధరియించి పరగు వజ్రీలు
గొరక పోటులునాటి గొరపెట్టుచుండ్రి
చిల్లకోలలు నాటి చెల్లి సాహసులు
గడియాల సాహసులు మడిసియున్నారు
చినిగిన డొక్కలు చితికిన తలలు
పారేటి రక్తాన పడిన మొండాలు
పక్కలు ముక్కలై వరగె రణమందు
పెదిమెల్ల దంతములు పెనగొని యుండె
చెక్కిళ్ళు చెవులును చేతులు మరియు
మోకాటి చిప్పలు ముంజేతి వేళ్లు
కనుగుడ్లు ఆడాడ కండలు వుండు
పురెలు పునికెలు పోగులై యుండె

పండ్ల సందును గరచి పట్టి మొన తెగిన హస్తములు మోపులై
నాయకులు యుండె
తరచుగా రణమున తలలు పడి కుమ్మరి చేసిన కుండల కుమురు
యుండె కూర్చినట్లు తలలు గుట్టలై యుండె
బాకులు చేపట్టి పరగ విడువకను గజములు అశ్వాలు కాలు బలములును
అటు వక్క ప్రాణాన అల్లాడు రణమందు తరలేక రాసులై
నరులు యుండె

యాదవుల గెలుపునకు హరిహరులు మెచ్చుట

తమకంబుమీది యాదవరాజు లపుడు దివ్యమూర్తి పల్లికొండ ద్రిష్టి
వస్త్రాల తులసిని పరమాత్మ నూహించి
యనుచు ముందు యుద్ధము చేసి మున్మయ్య
వేడుచు కట్టుకొని వీరశేఖరులు పోచయ్య
నలనన్న పోటులు నాటిన వెనుక 'రా రమ్మని పిలిచి, 'రణములో
అరువై యేండ్ల నాటి గాయాలు అవి వార్త
పల్లికొండకు కాశిలో వున్నట్టి మనుడు భక్తునికి
అప్పుడు నలనన్న హరి హరుల చెప్పంగ కారణము చెంది వున్నాది
వేడ యోగ మార్గంబున యెరిగింపు'
పల్లికొండయు దలచె పరమేశ డనగ
యనుచు శలవంది కాశికి చేరిరి బాలలు
మెచ్చిరి దేవతలు మేలు మేలనుచు అయితన్న నలనన్న అమర
అతని అందము దృఢ మంతయు యాదవులు
చూచి పంతాన అరులను పట్టిపోనీక
హరి హరులు వారిపై అవలీలగాను కుంతళముల సామంతుల కురుచ
పృథివిపై కురిసిరి పుష్పవర్షంబు కత్తులను
అంత గోపాలకులకు ఆవులెద్దులకు కటార్లు జంజాళములను
మూర్చ తెలిసినయట్లు మోహంబు ఖండివాలములు
వీడె ఘనమైన సిద్ధిశాజు కాల్బలంబులను

పరగంగ గద్దెపై బంతాడినట్లు
వెస యుద్ధమన పెండ్లి వేడుకైనట్లు
అందరి మనసున ఆరమరలేక
విరివిగా దళమును యిలగూల్చి
పంతాన పోబడి పగవారి చాత
యెద్దుల వుసి కొల్పి యేనుగుల
చంపి
పల్లవ రాజుల పాలేట జంపి
పగవారి రక్తం గంగకు ప్రదక్షిణం
తిరిగి
పారుచుండగ గంగకు పగవాని
శిరస్సు
పాదకానుక పెట్టి ప్రస్తుతిచేసి
అల్ల కాశియాత్ర ఆటు బోయినట్టి
వల్లవుల భత్తిరెన్న వచ్చిన దనుక

గంగను రణము కాపాడవలెనని
రాజు వేడంగ
సంతోష ముప్పొంగ గంగ చయ్యన
లేచి
తమ్ముడు పోతురాజును తానును
మరియు
కల్లి నెడుమ నించి రణము కన్నుల
చూచి
ఆవుల డీకొల్పి అశ్వాల గూల్చి
సిద్ధిరాజు బలముల స్రిష్టిపై హూల్చి
బొందితో బొల్లాపు పోయె స్వర్గంబు
అజుడనే పుల్లెద్దు హరిపురి కేగె
తాము పగ మిగుల కుండంగ ప్రఖ్యాతి
గాను
పగదీర్చె యరగడ్డపాట నలనన్న

భక్తిరన్న వచ్చువరకు రణరంగమును వీరగంగ కాచియుండుట

ఆ రణము కన్నుల చూచి ఆశ్చర్య
మంది
'పరువుపకారులు యాదవులు బహా
పరాక్రమమునను
సాధించి పగతుల చాల సమయించి
ఆరలేక వరిగిరి అమర యాదవులు
రణము కాపాడితే నాకు రణభుక్తి
కలదు
నన్ను పూజించిన నాథుల రణము
వనర కాపాడితే యిటకు వచ్చి
భత్తిరెన్న
కలియుగంబున నాకు భుక్తి కట్టడి
చేసు'
అని తలచి అగంగ ఆ పోతురాజు
వల తిరిగి అ రణము వనరంగ
చొచ్చి

వల్లవుల తిరుమందులమీద వైన ఆకాశము పొయ్యే పక్షులు
వైనాన అర్రు వంచకుండ
శేషగిన్నె [38] లో వీరశాసలు మేదిసిపై పందులు మెద వాల్చకుండ
చేపట్టి పుట్టలో చీమలు పొలసిపడకుండ
అందరిపై చిలికించి అప్పుడు పెట్టిన తిరుమణి పిచ్చెత్తకుండ
ముద్రించి పూసిన శ్రీరామ గంధం
యీగె వాలకుండ యీపి పెట్టకుండ పురిచిట్లకుండ
కాకులు ఆ రణమందు కదిసి రాకుండ కాంతిగల దేహాలు యీరీతి
నక్కలు రణమున నిక్కి కందువారకుండ
చూడకుండ రమణతో కాపాడుచుండెను రణవీర
నీచుకు భూతాలు నీగిరాకుండ గంగ
కౌసుకు గద్దలు కారాడకుండ

卐

38. నేస గిన్నె

అగుమంచి కథ

అవతారిక

శ్రీకృష్ణ దేవుని చిత్తాన దలచి
అంచితంబుగా శారదాంబను ఆత్మలో
దలచి
రమణ తోడుత విష్ణురాజుకు
ప్రొక్కి
ప్రెమరాంబికను మదిన ప్రార్థన చేసి
శ్రీ గిరిజాధీశు సిరుస్సున వున్న
భాగీరథి గంగను ప్రార్థన చేసి
వొణిత బాషించి వెన్నుకు నెక్కి
బాణావీరుల ప్రెగ్గె కొనియాడి
కాళిదాసుకు భువి కవివరులకెల్ల
తాల్మితో సాష్టాంగ దండంబు బెట్టి
వాలాయముగ నందరిని వాక్కున
దలచి

సంధి లక్షణ మెరిగి
చప్పనేర్చిన యట్లు

ముందుగా సంభువులకు
ముద(మున ప్రొక్కి-)
(కలుములకు పుట్టిల్లు) ఘనత
విలసిల్లు
చెలగి జరుగున పల్యా చెన్నయ్యను
వాడు
పుడమి అరుంధతికి పుట్నింటి
ఘనుడు
కడువేగ అ(గుమంచి కథ
వేట్కతోను)
శ్రీకరంబుగ చెప్పెద చెలగి
యాదవుల కథ
ప్రాకటంబుగ వినుడా ప్రెక్యాతిగాను

పోలురాజు సంతానము

వల్లపుల గోత్రాన పంశాబ్ధిసోము
...తోడుతను పోలురాజనగ
శివుని పోలిన గనుడు
ఆ పోలురాజుకు

అనుపాంగ లక్షిమి కృప నందుల
సిరిదేవి
పార్వతికి సరివచ్చు పరమ కల్యాణి
యేరుప రాజులై యలమి జనియించె

భక్త వొచ్చల పేరు పరగ ... ... వనధి గంభీరుడు
నుతికెక్క ముగ్గురి మూర్తుల పేరు ముదము
భక్తుడు ఆశి ... ... తోడుతను
అతనికి తమ్ముడు అయుతమరాజు పొలుపొందు కీర్తుల పొదలిన గనుడు
భూతలంబున రిపుల పొరిబుచ్చునట్టి అన్నల మ(గ్గురికి అగుమంచి
అయితమరాజుకు తమ్ముడు య)నగ
అనుజుడు ముమ్మయ్య వన్నెగా జనియించె వారుజనేతి

అగుమంచి సౌందర్యవర్ణన

ఆల్య[1]కు సరివొచ్చు అగుమంచి తామర తుండును బోలు తరుణి
గుణము అస్తములు
తెల్లమిగా ... ... కనక కశిశముల బోలు కాంత
నల్లతుమ్మెద బోలు నాతి తలకురులు కుచములును
అలర చంద్రుని బోలు అతివ కొదమ సింహ్మము బోలు కోమలి
నీ మొకము నడుము
మెరుగుటద్దముల బోలు మెలత నీళ్ళ సుడియను బోలు నెరవైన
చెక్కిళ్లు నాభి
కాముని చెరుకుయించ్లు గతినుండు అరిటి స్తంభముల బోలు అతివె
బొమ పెనుతొడలు
చెలువముగ బేడిసకు సరివచ్చు పొటకర్ర లనవొచ్చు బిగువారు
కన్నులు పిక్కలు
నిండు సంప్రతి[2] మొగ్గ నెలత చిగురుటాకుల బోలు చెలియ
నాసికము పాదములు
మెరుగు తీగను బోలు మెలత పగడపు మొగ్గల బోలు
దేహంబు పాదముల వేళ్లు
దాడింభ విత్తుల దనరు పల్వారుస నక్షత్రముల బోలు నఖముల తీరు

---

1. అహల్య 2. సంపగి

కామధేనువును బోలు తరుణి కీర్తికందంబు
కమలాక్షిమోము తగు చంద్రబింబ
భూదేవి సాక్షిగా పొగడంగ దగును

అగుమంచి గుణములు

యిన్ని అందములుగల యింతి యరనన్న చెల్లెలు హేమంపు బొమ్మ
అగుమంచి నుమ్మన్న చెల్లెలు ముద్దు రామచిలక
పన్నుగా దనకొండ పట్నంబులోన కొమ్మలలోకెల్ల పూగొమ్మ అగుమంచి
వల్లవులు ఆరువేలు వణితలలోను బీరన్న చెల్లెలు పృథివి లోపలను
మెల్లసుగంధి యాముదిత అగుమంచి పొందుగా తిరుమందుల పుత్తమ
అక్కన్న దనకొండ నలర తానుండి రాజుకు
భక్తుని చెల్లెలు భామలలోను కుందనపు బొమ్మయగు కులసతి
వుత్తమురాలు అగుమంచి అగునుంచి
పుత్తడిబొమ్మ అత్తవారింటను అలరంగనుండి
'అపురూప కన్యక: అయితమభార్య:
కృపజూచి జంగమును కుడువగ
బెట్టు'
'అపరాధ మగునమ: అధికము లేదు'

'ముద్దు కోడల రావె: ముమ్మయ్య
సకియ:
పద్దుగా జంగముకు పారణ సల్పు'
'అంటిన బోనము అది పెట్టరాదు'
యింట జంగమ పూజ యిటు
కొరవడియె
'భద్రాక్ష తావళాల భక్తినలమేడ!
నిద్రమేల్కొనిరావె! నీరజగంధి!
అల్ల సిరియాళ మాంసము
ఆడిగినయట్టి
పల్ల జదదారొచ్చె మల్లప్పయిటకు
పడతి అరఘ్యం బిడి పాదములు కడిగి
వెండియు బోనము వేగమె జేయు'

భక్తిరన్న భార్య మేడాంబ తన యింట అన్నము కలదనుట

అంతట మేడాంబ అత్తతో బలికె:
'చింతింప నీకేల: శివుసాక్షిగాను
దొంతిలో దాచితి తొణికనొగిరము
యామరక అన్నము యెప్పుడు
దాతు'
'తామ నిదాచిన పని యేమి
చెపుము:'
'వుత్తరకాళేగిన వుత్తము దొచ్చునో
పాలేటికేగిన బాలు లొచ్చెదరొ
ఆలములోనుండి అన్నలొచ్చెదరొ
అంటని బోనము ఆటు దాచినాను
పాటించి దాచితి పరమేశునాన:

సత్యమైనది యిది స్వామిసాక్షిగను:'
'సత్యమైనది యైతె సఖియరో
తెమ్ము'
చిత్తరువు కూటముకు చేరి
తిరిగిపోయి
వట్టివేళ్ళ శిబిక వడ్డించుకొనియు
పట్టు వస్త్రంబును పైన గప్పుకొని
వనజాక్షి మేడాంబ వచ్చెను వెడలి
తాను వోగిరమును తాగొంచు రాగ
ఆలాపనము జూచి అతివగా దెలిసి-
'పాలేట అన్నము పంచిపెట్టవలె
పోట్ల తమ్ములుబడిరి బోనమెవ్వరికి:'

మాటాడకను తాను మదిని చింతించి– మరి జంగముల దీక్ష మరచింది
'సంపద గర్వంబు సౌభాగ్యగరిమ తల్లి'
పెంపైన రాజ్యము విభవముగూడి

భక్తిరన్న మేడాంబ తెచ్చిన అన్నముపై విభూతి చల్లి వెడలుట

అరయ భక్తుడు వేగ అన్నము మీద నల్ల పూసలు దక్క నాతి సొమ్మెల్ల
విభూతి చల్లియు వెడలె గ్రమ్మునను కొలుకు లూడియు ధర గుప్పున
శంభునిగుడి కేగె సర్వేశనుతుడు బడెను.
రుద్రాక్ష తావళాల్ భద్రాక్ష సరులు గడ గడ వణకియు కడు భిన్న
క్షుద్ర శంఖుల దండ సూత్రము యయ్యె

నరుత

అయ్యగారికి ఎంగిలి అన్నము పెట్టబోతివని సిరిదేవి కోడలిని మందలించుట

మేడాంబ అత్త సమీపము కేగి– అంటు లేనన్నము అయగారి కిడక
'అన్నము వల్లక అయగారు పాయ' అంటు వడ్డది పెడితివి అయగారు
విన్నవించెను తాను విన్నపము పాయ'
వినియు– అత్త మాటకు కోడ లడలుచు
'అంగనామణి! వినుమమ్మ బలికె:
మేడాంబ! 'అత్తయ్య! అంటు లేదా శంభునాన:
యెంగిలి బోనము యెతులకు గొంచు బంగారు పాత్రలో పదిలము జేస్తి
పోతివి జంగము పాయె తా మగిడి యెంగిలి గాదత్త విను విన్నపంబు
సత్యమౌ బోనమని సకియ! కాశి బోయిన నీదు కన్నకొడు
చెప్పితివి కవునొ:

దేశాంత్రి యైతేను ద్వేషించడమ్మ! కప్పెర డాచేత కనక శూలంబు
పరదేశి జంగము పట్టును భిక్ష యిప్పుడె మగిడేగె యెరుగను గురుతు
స్థిరముగ నామాట సిద్ధము నమ్ము' తై్ర మూర్తి సాక్షిగా తలబ్రాలు
'పరదేశి జంగమో భుక్తుడో యగుట నాడు
ఆరయంగ విభు గుర్తు యెరుగవా తాము జూడను గుర్తు తలయె త్తి
నీవు?' విభుని
సిరిదేవి పలుకంగ చెప్పె మేడాంబ: కంకణము గట్టిన కన్నెత్తి జూడ
'పొడలమెకము శాలు పుట్టు యింకెటు విభుగురుతు యెరుగుదు?'
కుండలము నంచు
వొడ లెల్ల వీభూతి యోగ వాగములు

ఉడికిన అన్నపు మెతుకులను మొలకెత్తించుమని సిరిదేవి కోడలిని పరీక్షించుట

మాటలాడగ అత్త మరి యిట్టు నీళ్ళతో కడిగియు నెరి దాళ్ల మీద
లనియె: వుడికిన మొలచుట వుండునా
'బోటిరో! సత్యమౌ బోనమ యైతె భునిని?'
నీళ్ళలో అన్నము నిక్షేపజేంచి కోడలాడగ జూచి మేడాంబ కనియె:
మొలిపించు అన్నము ముదిత: 'అది యేమి చోద్యము అన్నము
యీ వేళ' మొలువ
అత్తాడు మాటకు అతివ మేడాంబ మది రాక్షి: వినగదే మరి కథ
అత్తతో యిట్లనె అంజలి బట్టి: చెపుదు:
'రోళ్ళను బోసియు రోకళ్ళదంచి

సిరిదేవి కోడలికి గౌతమ సాటువ చెప్పుట

భక్తి జూడగ గోరి పరగ దేవతలు సంతసించియు వొప్పె సత్య
అతిథులై గౌతముని అన్నము నడిగిరి గౌతముడు

పాల చవుడు గాక పల్లము గాక
నీళ్ళ జాలును గాక నెరి బీళ్ళు గాక
కలచోటు కృష్ణ రేగడ సరివొచ్చు
వెలిగొండ పడమర వెలసెను మ్రి
వూడలు కొమ్మలు వ్రేళ్ళూతలూగు
చూడ వేడుకయైన సొంపైన మ్రి
వింధ్యాద్రి మలలలో విరివైన మ్రి
కుంజరముల కిరవు గురుతైన మ్రి
పెంజేరి గున్నలు పెను పాములకును
వ్రాచులు నాగులకు తావైన మ్రి
శేషుండు పుట్టలో క్షేమాన నుండు
గండ భేరుండవ కాపోతములును
మెండుగా పావురాలు వుండు
యేప్రొద్దు
కొంగలు కోవెలలు గోరువంకలును
నింగి దాకెడు యెత్తు నెలవు
చిలుకలకు
పైడి కంటుల కిరవు పరగిన మ్రి
ఆడకాడకు దిక్కు లాక్రమించెనన
మ్రి క్రిందను నిల్చి మరి నిక్కి
చూచి
యిరవులై కాపురాలు వెస చేయు
చున్న
పక్షులతో నిట్లు పలికె గౌతముడు:

గౌతముడు పక్షులను మట్టి విడిచి పొమ్మనుట

'వృక్షము ఖండించి వెస నగ్ని
గాల్చి
చల్లార్చి యీ పోడు చక్కగా
దున్ని
నలుసులు యేలియు నతి వేగమునను
కొ్రరవెట్టగవలె గొబ్బున మీరు
యిరువుగా దీమ్రి విడిచి
పో' మ్మనెను.
ఆమాట విని పక్షులు ఆక్రోశమొంది
తామెల్ల మూకలై తల్లడ పడుచు
యేకమై అప్పుడు యెలుగెత్తి అడలె:
శోకించి కన్నీరు సోనలై కార:
పిల్లలు పక్షులు పికపిక లాడె
తల్లడించియు తాము ధరణిపై
వొరుగ
తల్లులు బిడ్డలు తరి చావ వొచ్చె
'చెల్లంబో గౌతమ! చెప్పెదము
వినుము
అంభోధి సెలల కొన్నాళ్ళటులుండ
అంబుధి యెరుకువాడు
హత్యకట్టుకొనె
మ్రిచెట్టున మేము మరినిలువగాను
మ్రికి నీవల్ల మరి చేటు పుట్టె
పట్టుము కోపము పరగ గౌతముడ!
యిట్టు మా యిరవుచెడ నీ యిల్లు
చెడును
వుండ యిరవులు లేక యెండలు
తగిలి
వుండుదమని యిటు వొచ్చితిమి
మేము

కులాయములు చెడ్డ కోన తా చెడును
మాలాగు మీరును మరి కస్తి పడుడు'
శాపము పెట్టగ సంయమి వరుడు
'యీపట్ల మీమీద విధి దయతప్పె
కొర్రపెట్టగవలె గొబ్బున మీరు
యిరవుగా దీమర్రి విడిచిపో'మ్మనెను
గౌతము మాటకు
ఖగములన్నియును-
'వెతనొంది చావుకు వెరచి
యెటుపోము?'

గౌతముడు మఱ్ఱిని నరికించుట

కోపించి గౌతముడు గొబ్బున వచ్చి
దీపించు గొడ్డళ్లు తెగు మడ్డి కత్తులు
చంద్రవంక పరశు చౌకాట కత్తులు
మెత్తగ నూరించి మెరుగు పొడివేసి
పొందుగా పోటికి బోన మర్పించి
ఘనమైన పారలు గడ్డపలుగులును
పూనియు గుమిగూడి
ముని కుమారకులు
అనువుగా మర్రికి అటుయిటు
నిలచిరి
మర్రికి కాలము మరి నిండె ననుచు
'హరహర మహదేవ! హరహర
శంభో!'
చేకొని నరుకంగ సెలవిచ్చె
ముని యు
వీకతో పలుగులు వెస గుద్దలులతో
మూకలై శిష్యులు మొదలు
త్రవ్వియును
మురియుచు ఖండ్రించ
ముని కుమారకులు
మర్రికి దగ్గర మరి చేరకుండ
ముని కుమారుల శేషమూర్తి తా
తరిమె
శేషుని వధియించ సెలవిచ్చె
మునియు
శేషుని తునియలు చేసిరి వేగ
శేషుడు సమసిన చెడె మర్రి వేగ
పురపడి గొడ్డండ్లు వుంకించి నరికిరి
విరివైన యామర్రి యీవలావలను
కుంతలు పెట్టుచు కూలంగ నరికిరి
అతలకుతలమై అవనిపై వొరిగె
కూకటి వ్రేళ్ళతో కూలంగ నరుక
అకులు కొమ్మలు హతహతముగను
ఖండ్రించె మర్రిని కణికెలు గాగ
మండ్రించె నామర్రి తునకలు జేర్చి
మంత్రించి వీభూతి మర్రిపై వేయ
అంతలో మంటలు ఆకసము పొడవు
మంటలు మండెను మసిమయ్యె
మర్రి
అంతైన తొరటలు ఆరక కాలె

ఆకులు కొమ్మలు ఆ పక్షులెల్ల
యేకమై కాలెను వెస నగ్నిలోను
కొమ్మ కొమ్మకు నున్న
కూలాయములును
కుమ్మరావము రీతి కుమిలియు కాలె
కలగాలి యా మర్రి కణుకులై యుండె
చలపట్టి గౌతముడు సమయమునేసె
పోడుమీదను మాన పొర్లంగ గురిసె
పిడక దున్నియు వెస నలుసులేది
సత్యమా గవుతుడు* సఖియను బిలచి
విత్తనంబులు లేని వివరము దెలిపె

వేయించిన విత్తనములను గౌతముడు మొలకెత్తించుట

జలగన్య వేగమే జమిలికాదేవి
నిలయంబునకు నేగి నెలతనుగాంచి
ఆలరంగ దీవించి అడిగె విత్తనము
జలగన్య సత్యంబు అలవిభుని
మహిమ
అలివేణి తా జూడ వలెనని యపుడు
పైడి మంగలమున పరిపాటిగాను
వెండి మంగలమున వేయించి
యపుడు
సరగ విత్తుల మూట జలగన్యకివ్వ
మరి విత్తులను గొంచు మగువ
తానేగె
మలల వేటకు నేగి మగిడి గిరిరాజు
జలగన్య కెదురుగ చయ్యనవొచ్చె
చెల్లిని తా గాంచి శీఘ్రమే పలికె
'యేల వొస్తివి తల్లిఁయెరిగింపుమమ్మ
అన గిరిరాజుతో అనుజ యిట్లనియె:
'అనువంద మునులొచ్చి అన్నము గోర
అనుమతి పొందెను అన్నఁ నీ మరిది
అన్నఁ విత్తులకొస్తి అవియును
దొరికె
పరగ యావిత్తులు పండునో లేదొ'
యెరుగను అన్నయ్య! వెళ్ళివచ్చెదను
'నోచిన వారికి వేచినా పండు
నోచని వారికి వేచకా పండవు'
అనవేగ జలగన్య అచ్చట తర్లి
వెనువెంట అడవికి వేంచేసె తాను
పతి గొర్రుపట్టంగ భామ విత్తగను
సత్యాని కా కొర్ర సరగున పండె
వుడికిన అన్నము వుర్వీలో మొలువ
కడు అబ్బురంబటే కాంత మేడాంబ?
సత్యబోనంబైతె సారసగంధి!
ప్రత్యక్షముగ మొలుచు పరమేశ
కృపను'

---

* సత్యమా గౌతముడు

మేడాంబ అన్నపు మెతుకులు మొలకెత్తించుట

అత్తమాటల నెల్ల ఆలించి వినియు
చిత్తర్వు కూటాలు చేరి మేడాంబ
నీరాడు చోటుకు నెలత తా బోయి
సరవితోడుత మూడు చాళ్ళు
చేసియును
అన్నము చాళ్ళలో అర్పితము చేసి
మన్నుపైనను గప్పు మదిరాక్షి
యపుడు
జలకము చివికియు సాంబ్రాణి వేసి
నీలి చీర ధరియించి నెలత
గూర్చుండి
పృథుగండ గత్తెర భుజమున జేర్చి
యెదురుగ కాళికి వెలది కూర్చుండి
ప్రాణేశు ప్రార్థించె పరి పరి గతుల

అన్నము మొలచియు అది వనమాయె
బల బల తెలవారె పసులు
క్రేపులును
యేలుగె తి అడలెను వెస
పక్షిగణము
కాంతలందరు లేచి గ్రక్కున తాము
భ్రాంతి నన్నము మొలచి ప్రబలి
యుండుటను
కనుకొని మెడనున్న
గండ కత్తెరను
కని తొలగించిరి కాంతలు వేగ
'నాతిరో! మేడాంబ! నా నోముకన్న
నీతిమంతురాల! నీ నోము హెచ్చు
సీతకు సరియౌదు' సిరిదేవి మెచ్చి

సిరిదేవి తాను నోచిన నోములు కోడలికి చెప్పుట

'సత్యము చెప్పెద సఖి వినవమ్మ!
మున్ను యలమంచిలో ముదమొప్ప
నుండి
చిన్న ప్రాయంబున
చిటిబోట్ల నోము
బాల ప్రాయంబున బహుగ
నోమియును
యల ప్రాయమున యెన్నో విధముల
నోమి

యీడేరు ప్రాయమున యెద్దును
నోమి
వడుగులు పెండ్లిండ్లు వలనొప్పజేసి
ఆడు గడుగు బెట్టితిని
అన్న సత్తరువు
విడువక పదకొండు యేండ్లు
నోమియును
పదిరెండు యేటను పరిసమాప్తించ
షదివేల యెద్దుల బలిజ పాపన్నను

అయిదువేలెద్దుల జెట్టి అలరాముని
పిలిపించి పర్వతం బేగ బరువులును
శెలవిచ్చితిని యెత్త శీఘ్రమే యపుడు
జల్లించు బియ్యము చమురు సంచులును
పప్పులు చక్కెర పండ్లు ఫలములును
వప్పైన రసగంధ వస్తువు లెల్ల
చీని చీనాంబర సెల్లాల దిండ్లు
పూన్కి తివాసీలు పొడవు గుడార్లు
పైడి తోరణములు పట్టుతోరణాలు
వెండి తోరణములా వేరుగ పట్టి
జడల జంగములకు జడమాడ లెన్నో
అన్నియు వారలు ఆయత్తపరచిరి
బాణ విద్యల మూక పరగ ముందరగ
పంచ వాయిద్యముల్ మించి మ్రోయగను
కంచుకి జనములు గ్రమ్మిక నడువ
అందలాలెక్కియు అతివ సిరిదేవి
ముందుగ కొమరక్క ముదితలు కదలిరి
పరగ అశ్వదళాల బారులు ముందు
విరివైన విలుమూక వెన్నంటి నడువ
యలమంచి నుండియు వెడలి వచ్చియును
చెలులందలాలు దిగి శ్రీగిరి కెమర
పడిసాగి మ్రొక్కియు భామలు ఫలికిరి!

'విడువక పదకొండు యేండ్లు నోమియును
పదిరెండు యేటను పరిసమాప్తించ
మదినెంచి వెడలితిమి మహనీయ మూర్తి!
యలమంచి వెడలిన యేడు అడుగులలో
వెలయచిందైనవి యే సమకూర్తు
యేడు అడుగులు దాటి వెళ్ళినవెనుక
కడమగునవి మీ కులుకగు అర్పితము'
అని తర్లి పోతిమి అతివ మేడాంబ!
పని వడి పర్వతమల్లప్ప పురిగ
యేవురు వడియలు యెలుగులై వచ్చి
వావిరి బరువులు వడిచిమ్మి చెదర
అటులైన కబురును అందినంతటనె
చెట్ల నారను దీసి చేలములు దిగిచి
సన్నబియ్యము పప్పు సరకుల కిసుక
గోనెల బట్టించి కూర్మికట్టించి
మైసాక్షి సాంబ్రాణి మరివేసి మ్రొక్కి
పయనమై చేరిరి పర్వతంబునకు
అమర యేడుము కరియావుల నేయి
క్రమమున గుడిలో అఖండమున కిడియు
పాతాళగంగ లోపల మునిగి జలము
చేతను గొనివచ్చి శివుని మార్జనము
జేసి అంజలి బట్టి శివుని ప్రార్థించి
వాసిగా నై వేద్య మొసగియు నవల

సిరిదేవి కుష్ఠ జంగమును తెచ్చి పూజించుట

వెండి తోరణమును నివ్వగ నొకరు
కడువెలితిగా ఆమ్మగార్లకు మొక్కి
వడియ కై వెదుకంగ వనితెల నంపె
నిష్ఠలు చెడగొట్టనేల జంగాలకు?'
అమ్మలమాటలు అపుడు తా వినియు-
'అమ్మలార! విన్నపము అది
వినుడొకటి
విడువక పదకొండు యేండ్లు
నోమితిని
ఏండ్రెండుయేటను పరిసమాప్తించ
నోము నోచెడివారు నొక వెలితియైన
నోము విఘ్నంబని నుడువుదురు
పెద్దలు'
అయ్యలకును తెలిపి అతివ సిరిదేవి
అయ్యను గొనిరాగ ఆడ్డ తెరలంచు
కొమరక్క సిరిదేవి గొబ్బున బోయి
సీమంటునను మ్రొక్కి యిటు
రమ్మనంగ
'వోయమ్మ! యిటులేల వచ్చు
చున్నారు?
నాయందు కుష్ఠను రోయరా మీరు!'
అయ్యమాటలు విని అపుడిటు లంటి-
'యెడ లేక పదకొండు యేండ్లు
నోమితిని
కడముట్టగా జేయ కదలి వచ్చితిని

జడలెన్ని జంగాలకు జడ మాడలిచ్చి
వడియలకు శంఖును వరనంది
లింగము
పైడి తోరణమును పట్టు తోరణమును
జంగము వెదుకంగ చనిన దాదులును
అంగ డంగడి వీథులన్నియు తిరిగి
తూరుపు బోయిన తోయజాననలు
పడమర కేగిన పణతులు వొచ్చి
దక్షిణామేగిన దాదులు వొచ్చి
'యెచ్చోట జంగము వెదకిన లేడు'
వుత్తర మేగిన వువిదలు వొచ్చి
'నాదించి శంఖును నటు చేర్చినాడు
వొక కరియెద్దును వాకిట గట్టె
ప్రకటితముగ చీముపడగ
రక్తముతో
వున్నాడు జంగము వ్యాధితో' ననగ
తానును కొమరక్క దండము పెట్టె
అంతట మఠపతులామె కిట్లనిరి:
'యింతి: మరలిపోయి యలమంచి
లోను
యేవురు జంగాల కిడ్రమొక్క-
కొనుము
యీవు జంగము తక్కువ
యిటనననేల:
కుష్ఠ జంగము దెచ్చి కూర్చుండ
బెట్టి

పన్నెండు యేటను పరిసమాప్తించి
యన్నంగ భక్తులకు అన్నముబెట్టి
నాభి శంఖంబును నందిలింగమును
విభూతి పిడిగంట వెండి తోరణము
పైడి తోరణమును పట్టు తోరణము
జడమాడ లివ్వంగ జంగము కొరవ
యెక్కడ జంగము వెదకిన లేడు
యిక్కడ దొరికితివి యిటు
రాగదయ్యా!'

అన్నంత జంగము అప్పుడిట్లనియె :
'యెన్నైన రానమ్మ! యీవ్యాధి జూచి
వున్నవారలు పోదురు వువిదలార!
యిపుడు
నీ నోము విఘ్నమౌ యెందుకు
పొమ్ము!'

అటులన వినినేను ఆ కొమరమ్మ
బడిబడి ప్రార్థించి పాలకినుంచి
పట్టువస్త్రము బురక బాగుగా గప్పి
పాలకి దెచ్చితిమి పణతి మేడాంబ!
పాలకి దించియు పాలునేతులతో
బంగారు పళ్ళెమున పాదములుంచి
అంగుళములు గడుగ అరచేతినిండ
అయ్యా రక్తము చీము, అందు
పురువులును
అయ్యా పాపము తీర్థము
ఆరగించగను
అయ్యలు చూచియు 'హరహర'
యనుచు
'యేసీమదానవు? యెటనుండి
వొస్తివి?
యెసగ చీమును రక్తము
మెసపుదానవిట
వద్దన దెస్తివి వడియ పంక్తికిని
కద్ద యెచ్చట?' నని కనలిపల్కగను

సిరిదేవికి శివుడు ప్రత్యక్ష మగుట

అంతలో జంగము అదృశ్యమాయె
బంతిగ చీమును పారురక్తమును
పురువులు కస్తూరి పుష్పములాయె
పరమేశ్వరుండట ప్రత్యక్షమాయె
బ గారు వస్త్రము పాంకోళ్ళు దొడిగె
బంగారు బెత్తము పట్టుక నచట
అంతట నేమును హరునకు మ్రొక్క
సంతసించియు 'కోర్కె సరవి
తెల్పు'మనె
'నీవె నా సుతుడుగ నిలపుట్టు
మంటి'
'అవుగాక' యనె హరుడు అతి
సంతసమున
వుప్పొంగి మరిమరి వందన
మిడియు
వొప్పుగా మగిడియు వొచ్చితి
పురికి.

భక్తిరన్న పుట్టుక

యలమంచి వొచ్చిన వెనుకను నాకు హరుని అవతారము అనుకొని
అల చీము రక్తము ఆరగించినది రపుడు
గర్భిణియై దోచె ఘనముగా నాకు పరగంగ నిట్లనె పల్లికొండపుడు:
నిర్భరముగ నాకు నెలలు నిండగను 'పురహరు డిచ్చట పుట్టిన వార్త
పసిడి పళ్ళెములోన బాలుని గంటి మామ శ్రీరాజు తా మరి వచ్చి వేగ
వెస జడలేనును యెక్కువలేక కామసంహరు జూడగా వలెగాన
చౌత కప్పెరయును ముత్యాల కాలారులను బిల్చి కమ్మలు వ్రాసి
సరులు ఆలమందకు కమ్మలంవుడు మీరు'
భూతి పూసిన వొడలు పుణుక పల్లెకొండిటు జెప్ప బాగు బాగనుచు
వకచేత పిలిపించె కరబాలపేర్మి నచ్చటను
పసిడి పళ్ళెమునున్న భక్తుని చాయ ఆలమందను పోల అధిపుడు వుండె
ఆసచే జూచుచు ఆశ్చర్యమంద తనయుడు గలిగెను తడవులేకొచ్చి
అన్నదమ్ములు నలుగురు కనుల జూచియు పోవగా
ఆ పల్లెకొండ రమ్మటంచు
యెన్నగ దానములు యిడిరి కమ్మను వ్రాసిరి కన్నతల్లి!
విప్రులకు అపుడు"

సిరిదేవి భక్తిరన్నను నగరికి పిలిపించుట

అమ్మ మేడాంబకు అంతయు జెప్పి 'సిరిదేవి పిలిచెను శిష్యులు మీరు
రాత్రి దివమడుగు రక్షకుడెవరో వేగంబె రం' డని విన్నవించినను,
వెదకి తోడుకరాగ వేగమె బంపె ఆ భక్తుడటలేచి 'హరహరా'
గొబ్బున నాగినేని కూటాలు వెడలి యనుచు
శెంభుని గుడిలోని శిష్యులతోను శంభుని గుడినుండి చయ్యన వెడలి
వుండంగ జూచియు వొప్పుగా తల్లి వుండినచోట తావొచ్చి నిలచి
చెలులు ఆలాపనము చేసి అయ్య తా నచట
దండంబు బెట్టిరి దగ్గర నిలచి: భుజమున కావడి భూమిపై దించి

అజినము పులితోలు అవనిపై పరచి
కాళ్ళ పావుకోళ్ళు కడకు బోదీసి
చల్లగ కూర్చుండి శంఖునాదించె
ఆలించి వినెపు తా అమ్మ నూకాంబ
భావించి పిలిచెను బంధువర్గమును
నీవాళి పళ్ళెరము నిటు గొనిరాగ
పందుముల యరణప్ప పైడివారమ్మ
అందరు గూడుక అర్ఘ్యోదకంబు
పైడి చెంబుల దెచ్చి పాదముల్ గడిగి
వెండియు అర్ఘ్యము వెలది ముగించి
నీవాళి బట్టెను నీలకంఠునకు
సేవలు హారతులు చెల్లించిరపుడు
బిడ్డలు కోడండ్లు ప్రియము
తోడుతను
అద్దతెరల మరుగు అయ్యకు
మ్రొక్కిరి
పుత్రులు గల తల్లి పోల్రాజు సతియు
భక్తిరన్నను జూచి పరగ భాషించెఃఃః

యరణప్ప భక్తిరన్నను గుర్తించుట

అన్నంత భక్తుని ఆనవాల్ పట్టి కొడుక! కాశికినేగ కోరిన దాది
పాల సంద్రము తెప్ప పందుముల వుడుగదు కన్నీరు వో ముద్దు
యెరణప్ప పుత!
వాలాయముగా తల్లి వర్ణించి పలికె: బాలరాజులు దండు పైనమైపోయె
భాషింప నీకేల భాగ్యము వచ్చె? పదిహేను నాళ్ళాయె పరిణామ
కాశి బోయిన కొడుకు కాడటే తల్లి? మెరుగ
శిరసున పల్లజడ శివయోగి కళలు యేలాగ వోర్తు' నని యెలుగెత్తి
గురుతెరుగవ? పైన కుంజరపు శాలు, యడలె
వరభూతి వొడలును భద్రాక్ష సరులు తల్లి మనసు గురువు తహతహపరచి
హరిహరాదులు మెచ్చి అయ్యకు 'నీవు దుఃఖింపంగ నేటికి తల్లి?'
యిడిన అంతట కొమరత్త అమ్మ సిరిదేవి
గురుతులు చూడవే కూతురా! నీవు' భక్తునికి యిరు పార్శ్వభాగము
కూతురుతో చెప్ప కృప నందులనూక లుండిరి
భూతలమున బడి పొర్లంగ సాగె: పందుముల యరణప్ప,
కరువుకు ఆమని కలిగిన యట్లు పైడివారమ్మ
సిరిదేవి కొడుకుని శిరసెత్తి చూచి సంతస అగుమంచి, చట్టవారి సతి
వాడిన చేనిపై వర్షించినట్లు అప్పలు చెల్లెండ్రు అందరు వచ్చిరి
తోడుగ ధనమును దొరికిన యట్లు వదినలు మరదండ్రు వచ్చి
కరములు ముకిళించి కన్నసుతునకు రందరును
దండము బెట్టెను తల్లి సిరిదేవి తెరల చాటుననుండి మరదండ్లు
పరగ దండముబెట్ట భక్తుడు అపుడు చూచిరి
తల్లినుదుట భూతి తడయక పెట్టె: కాశి తీర్థము యిచ్చె కలవారికెల్ల
'తెలియలేను కుమార! తెరగు
చోద్యంబు!

పాపనూక యెచ్చటు నున్నదని భక్తిరన్న అడుగుట

'కంచంత బలము కలవారిగ జూస్తి అప్పల చెల్లెండ్ర అందర జూస్తి

అమ్మను జూస్తిని అత్తల జూస్తి
నమ్మితి గద పాపనాతి యేదమ్మ ?
పందుముల వారి బలగము జూస్తి
యెందున పొడగాన యేదమ్మ పాప?
వల్లవుల వారినెల్ల వరసతో జూస్తి
తల్లి! పాపము యేది?
తడవాయె రాదు!
తిరుమందులవారి తీరెల్ల జూస్తి
తీరుగా నా చెల్లె దివాణమున లేదా?
అంత మ్రొక్కినయట్టి అప్పల
జూస్తి
యింతి పాప యేదమ్మ?
యెంత సేపాయె!
చేరి మ్రొక్కినయట్టి చెల్లెండ్ల జూస్తి
గారాబమౌ పాప కానరాదమ్మ!
నేతివారిని జూస్తి, నాతుల జూస్తి,
భ్రాంతియయ్యేను చెల్లిని
పలికించు నాతో
మర్ల వారిని జూస్తిని మగువల
జూస్తి

పొర్లెను మనసును పొడగానసై తి!
చల్లవారిని జూస్తి, సఖియల జూస్తి,
నలినాక్షి చెల్లెలు నాతులతో లేదు!
ముచ్చట అవు పాప ముచ్చట విన్న
యెచ్చోట చెల్లిని యెద దలచినను
దవ్వుగ కాశిలో తలతు చెల్లెలిని
భవ్యమౌ చెల్లి నెడబాయదు మనసు
తల్లిదండ్రులు లేని తన చెల్లిమీద
వుల్లము యెడబాసి వుండదు నాకు
యేవేళ దేవపూజ యెలమితో జేయ
ఆవేళ చెల్లెలు ఆత్మలో నుండు
అగుమంచిని పాపను
అమ్మరో! నిన్ను
తగ సమానముగ చూడ
తగుననలేద?'
భూతేశ భక్తుడు పొలతి పాపమను
ఆత్మలో తలపోసి ఆడలంగ సాగె.

యరణప్ప భక్తిరన్నకు పాపనూక వృత్తాంతము చెప్పుట

ఆ సమయము భక్తుడాడు మాటలకు
పందుముల యరణప్ప పాప
వృత్తాంతము
పొందుగ దెలిపెను పుణ్యగురువునకు
'వల్లవ భక్తన్న! వలపొయ్యనేల?
చెల్లెలు పాపమను చెప్పెద వినుము

పల్లికొండ రఘుపతి బంధువులెల్ల
చెల్లెలను మనుమివ్వ
చెప్పె బ్రాహ్మలకు
జన్మనక్షత్రము చప్పంగజూచి
ఫాల్గుణ అమవాస్య పగలు
బుధవారము

యిల్లట మివవచ్చు యిలువెళ్ళరాదు
మనుము యిల్లటమును
మరి యివ్వకుంటె
ఘనమేద నుంచుమనె కళ్యాణ
చెల్లెలిని
కోపించి మేనత్త కొమరమ్మ లేచి
'యీపగిది వారింట్లొ
యిల్లడముకన్న
బెడి ఆదవులయందు చేరేది మేలు:
వెడగులమా' యనుచు
వెళ్ళి పోయినది

ఆవులన్నకు జాబు అపుడు
వ్రాసియును
ఆవులన్న వుత్తరము అందినవెనుక
కమ్మను జదివియు కలవారికి జెప్పి
అమ్మ సిరిదేవియు అయితన్నవారు
కట్టించిరి మేడను కనకపు పోడ
నెట్టన పాపను నీవొచ్చు దనుక
ఆరూఢిగా మేడ నమ్మవుంచినది
నెరమెంచకు యిది నీకు చెప్పితిని.'

పాపనూకను మేడ బెట్టినందులకు భక్తిరన్న దుఃఖించుట

'పాపను మేడుంచె పాపపు తల్లి'
కోపంబుతో తాను గోడు గోడదలె
మిన్నువిరిగి తనమీద బడ్డట్టు
కన్నుల వుదకము గగనమై కురిసె
'వల్లవ చరితలు వైనాన బాడ
కళ్యాణ చెల్లిని కని యిటు తెస్తి
యెల్ల లోకంబుల యెన్నిక గాగ
తల్లి పాపను విడదలచుట యెరుగ!'
తల్లివంకను జూచి దావాగ్నివలెను-
'యిల్లు సిరి దొలుగునని యెంచితే
అమ్మ:
పెండ్లి చేయక బందిపెట్టితివి నీవు
యేండ్ల తరబడి రాజ్యమేలగ దలచి

చేటు యెరుంగక చేస్తివా అమ్మ:
నేటికి చేకూరె యేమందు వమ్మ?
కట కటా! చెల్లెల్ని ఘాత చేసితివి:
పటునింద పాలైతివి పలువురి లోన
మేలు చూడగలేక యీలాగు చేస్తివి
యేల కట్టుకొంటివి యీ పాపమైన
అగురువు పల్లికొండ అటు
వూరుకొనెన:
బాగుగాదని చెప్పి మాన్పడా వారిని:
యెగ్గులు యిక మిమ్ము యెంచగనేల:
శీఘ్రమే తమ్ముల చేర బోవలెను'

యాదవకాంతలు కాశి తీర్థము గొని పాపనూక మేడకు పోవుట

అప్పల చెల్లెండ్ర అందర బిలచి
వప్పుగా తీర్థము వైనాన యిచ్చె
తల్లికి మేన త్తకు తగువారికిచ్చి
కళ్యాణ చెల్లెలికి కాశి తీర్థ మంపె
పసిడి చెరుగు చాటున పందుముల
యరణప్ప
కాశితీర్థము గొంచు కదిలెను తాను
కనక దండ అందలము కాంతలు బట్ట
గను యెక్కి యరణప్ప
కదలెను వేగ
చల్లవారు వేయించిన
చాలురావుల వెంట
వెళ్ళి పాలకి దిగి వెలదులు తాను
పైడి కుండల మేడకు పాలకీ చేర్చి
నిచ్చెనలు చేర్చిన నెలతలు యెక్కి
పైడి కుండల మేడపై పావురాలు
పడ పడ బెదరగ
పాప మేల్కొనియె
దిగులున చెల్లెలు దిగ్గున లేచి
తగ ధనకొండను తప్పక చూచె
'యెన్నడు రానివారు యెందుకొచ్చి
రొకొ:
తన్ను మేడకు పంపి తర్వాత
యిపుడు'
చేత నివ్వాళియు చెంబుల నీరు
పట్టించుకొనిపచ్చె పరుగున పాప

అంది చెంబుల పాద్యము
అర్ఘ్యమైనంత
పందుముల యరణప్పను
పట్టుక పాప
అడలంగ సాగెను అమితముగాను
కనియరణప్పయు కన్నీరు తుడిచె
'యిందరు వచ్చితిరి యేమి కారణము:
విందు చెప్పు' మటన్న
యరణప్ప చెప్పె
'అన్న భక్తుడు వచ్చె అయితన్న
తోడు
కన్నుల నిను జూడగా బంపె చెల్లి!'
భక్తిరన్నని చెల్లి ప్రలపింప సాగె
'పుణ్యగురువు దెచ్చి బోనున ద్రోచె
కన్నుల జూచునా'? కనకన అడలె
'అన్నలతో బుట్టి (నెనరు)
యెడమాయ
పావురాలు తోడు పశువులు తోడు
చిలుకల తోడును సిద్ధించె నాకు
కంబాలు తోడును గానుంటి యిచట
అన్నలు యెవ్వరు: అక్కలు
యెవరు:"
కన్నీరు గార్చును కళ్యాణము చెల్లి
'అన్న యిటు తేబట్టి
అగచాట్లు ఆయ
నందుల పుణ్య గురువు నాడొచ్చివేగ

పందుముల వారిని పరగ వల్లపుల బోయల కర్పించి పోవుట యెరుగ!
చరితాలు పైనాన సరగ బాడగను కంటిమి కాలము కనడాయెనమ్మ!
తిలకించి కూర్చుండి తెరగెల్ల వినుచు వింటిమి యరణప్ప యీ చిత్రమేమి
తాత బంధువులను తమవారి నెల్ల భక్తుడు చెల్లెల భ్రమత పడ్డాడు
ఖ్యాతిగా బాడంగ కడదాక వినియు చిత్తాన దెచ్చుట చెల్లె నేటి?' కన
మారాచులకు జెప్పి మమ్ముల దెచ్చి

పాపనూక మేడ దిగి రాననుట

చేతుల బట్టుక-'చెల్లెరో! యిపుడు అన్నసముఖానకు అందరు వచ్చి-
నాతి! మేడను దిగిరావమ్మ!' అనగ 'అన్నపిలిచెనన ఆవుర్న అడలె
'కాలము చెడుగాయెగద! మేడ దిగను పంతమున దిగదాయె భక్తుడ!
పాలేట అన్నలకు పగ చేరువాయె వినుము
యంతైన మేడ దిగను యనిపల్కి కస్తిపడి వేడుత కాశితీర్థ మిడ
పాప కన్నుల కద్దుక కడుభక్తి భ్రాగి
అంతట కాశి తీర్థము యరణప్ప భక్తుడు కలుగుట భాగ్యమబ్బెననె'
యిచ్చె యరగడ్డ పాటునుండి యరలెక్క-
కన్నుల కద్దుక కడుభక్తి భ్రాగి- పావురాలు
'భక్తుడు కలుగుట భాగ్యము అబ్బె చేటువార్తనుతెచ్చి చెప్పపాపమకు
అప్పలారా! పొండు' ఆన మేడదిగియు

భక్తుడు ముసినది వద్ద గాయపడిన బసవన్నను చూచుట

చెల్లెల్ను అగుమంచి చేరంగ బిలిచి
.....
.....
వల్లవగురువు మల్లెవాగు దాటియును
అల్ల'ముసి',వద్దకు అటు ముందు పోయె.
ఆలోన బసవన్న అందరు సమయ
ఆలమందలు యెడ్లు యాదవ బలము
బాలరాజులు వొరుగ పాలేటివొడ్డు
నీలకంఠుని కెదుర నిజవార్త దెలుప
శిరసున నుండియు శ్రీపాదమునకు
శరీరమంతయును జర్జరితముగ
కసిగండలై యున్న గాయాలతోడ

'ముసి'వద్ద కొచ్చెను ముక్కంటి మూర్తి
కాలాంతపుణ్యుండు కాశీనివాసి
ఫాలలోచనుడైన బసవదేవునికి
వెదకిన నువ్వుగింజ వెయ్య యెడము లేక
యెదురొమ్ము పోట్లతో అల నందివచ్చె
ప్రక్కను లింగసుళ్ళు పరుస వేదియును
ప్రుక్కైను పోట్లతో చూడ గురుతవక
పోట్లను రక్తము పొటపొట గురియ
యేట్లోకి బసువన్న యెదురుగా వచ్చె
బసువన్న రాగాను భక్తుడు తాను
శిష్యులు యెదురేగి శీఘ్రమె చూచె
భక్తిరన్నను జూచి బసవదేవుండు

భక్తి కాలును దువ్వి పటురంకెవైచె
బసవన్న దేహము బాడాలు విరిగి
వెసరేగి పొడిచిన యీటెల పోట్లు
'కటకటా శంకర! కారుణ్యమూర్తి
యిటుల నీ రూపెరుగ కిటు బొడిచినారు
నీలకంఠుడ వని నిన్ను దెలియకను
ఫాలము నంబులు బరపిరి నిన్ను
అలనాడు త్రిపురాల అసురుల నెల్ల
యిల గూల్చినాడవు నీవు మహేశ!
కారణార్ధంబిటు కావలసి అనిలో
నీ రూపు దాచితి వేల చింతింప!
అరువదేండ్లు చిత్రభాను అబ్ధము యిదియు
వొరిగిరి తమ్ములు వగవగనేల!'

భక్తిరన్న బసవన్నను అనునయించి ధనకొండకు బంపుట

అనియిట్లు బసవన్నను అనునయించియును
మును గాయముల నున్న ములుకులు దీసి
గాయాల రక్తము కారకుండగను
అయగారు విభూతి అద్ది గాయముల
తీర్థప్రసాదములు తినిపించ పలికె:

'అర్థి జనావన! అతి వేగనీవు
తమ్ముల వార్తలు తల్లికి దెలిపి
కొమరత్త మొదలైన కులబాంధవులును
అమ్మ వుండిన నగరు అగ్గిమట్టించి
యిమ్మగు కైలాసము యేగు'మటనెను

భక్తిరన్న పాలేరు దాటి యుద్ధరంగమును చేరుట

అని చెప్పి బసవన్నను అంపి వీటికిని చనెను భక్తుడువేగ సమర భూమికిని

వొప్పుగా పాలేటి వుత్తరపువొడ్డు
తెప్పలై ప్రవహించ తిరుగు
రక్తమున
గుండాలు మడుగులు కుదిరిన జూచె
కండలు గుండెలు కడు శల్యములును
వెల్లిగా మడుగులకు యెగదట్ట చూచి
చెల్లున భక్తుడు శంఖు నదించె
భాగీరథి గంగను భక్తుడు చూచి
వేగ కావడి దించి యిటులాడ సాగె!
'కాలసంహారి! వో పాలేటగంగ!
వాలలు రక్తమును వైళమే యాడి
చాలగ నిదురించు శాంభవి వీవె
తమ్ముల వొప్పించి తగ కాశిపోతి
నమ్మి వెళ్ళినవారి నదిపాలు చేస్తి
ఆ యశోదకు పుట్టి యాదవులకును
ప్రియములు జూపించి
పెంపు వహించి

తరతరంబుల వారు తమ్ము సేవించి
సిరిసంపదలు గూడి చెలగిరో యమ్మ!
పాలవెల్లిగోత్ర బావమరుదులును
పాలేట చెల్లిరి పలుకవా నీవు?'
గుంటి గంగను బల్కి
గురులింగమూర్తి
గుంటి గంగకు భూతి గొబ్బున నలది
కాశితీర్థము పులకాపన చేసి
వాశిగా నైవేద్యము వలనుగ బెట్టి
తాంబూలమును ధూప దక్షిణలొసగి
అంబుజాక్షికి ప్రమొక్కి అటు
తర్లె గురువు.
వొడ్డునెక్కి కదలి వొచ్చి భక్తుండు
అడ్డమౌ నేరేళ్ళ ఆ వాగువాటి
తమ్ములున్న రణము తాపారజూచె:

భక్తిరన్న యాదవులు పడియున్న రణభూమిని చూచుట

ఆమ్మహేశ్వరులును ఆ భక్తిరయ్య
యిరువంశములవారు యరగడ్డపాట
వొరిగియుండుట జూచె
వల్లవుల గురువు
సిద్ధిరాజు బలము సేనలు జూచి
యెద్దులావుల జూచి యేనుగుల చూచి
గుర్రాలు లొటిపిటలు కూలుట జూచి
వ్రుగ కాలార్లు వరుగుట జూచి
తమ్ములు చేసిన ధర్మ యుద్ధంబు

యిమ్ముగ వేడుగ వెస తిరిగి జూచి
కనిచూపుమేరను కల్లిమధ్యమున
మునుములు రథదంతి మొగి
హయములును
రథసారథులు వున్న రాజులు
దొరలు
వితథమై వొరిగిన విధమును జూచి
తెగిపడ్డ శిరములు తేలు మొండెములు

వగరించు లొటిపిటలు వణకు యింత చాలద కీర్తి యెన్నాళ్ళకైనఁ'
గజములును అనుచు సంతసమున ఆభక్తినన్న
గుబ్బలు విరిగిన కొన్ని రథములును తన తమ్ములుండెడి తమకము చెంత
బొబ్బలు పెట్టుచు పొర్లు నలుబది స్తలభాల నామగుడారు
హయములను కళ దప్పియుండుట ఘనుడు
దండెలు విరిగిన తగు పాలకీలు తా జూచె
మెండుగ తెగిపడ్డ మేలు ఛత్రములు గోపకులు పోట్లతో గూడార్లవద్ద
వాపోవుచున్నట్టి పరిజనంబులును యేపుడిగి పడియున్న
చూపుమేర వుభయవైపుల జూచి- విధమును జూచె
'యెంతటివారైన వెయ్యేండ్లు మనరు

భక్తిరన్న కాటమరాజు కళేబరమును చూచి శోకించుట

ఘనుడైన తమ్ముడు కాటమరాజు నుదుటను చూపట్టె నురువగు పోట్లు
పైన గప్పిన శాల్వ ప్రక్కకు దీసి అలనాడు జెప్పిన ఆనతి మీరు
తమ్ముని ముఖమును తా జూచి వలనుగ పోట్లాడి వరిగితి విచడ
అదలె: దయగల మీ తల్లి తనయుల కొరకు
'ప్రేమతో ఆవుల పెద్ద భూపతియు వేయి నోములు నోచి వెస
తల్లి పెద్దమ్మయు తనయుల కొరకు నిన్ను గనెను
కళ్యాణ శంభుని కడువేట్క నోమి కొన్ని నోములు నోచి కూతును
వరమున గన్నట్టి వంశపావనుడ! గనెను
సరిపీరకల్లుగా సరదార్ల దొరల అన్నకు చెల్లెకు అన్యాయ బ్రహ్మ
యేడుతరాల పగలు సన్యాసి బ్రతుకుగ
యెదను పాటించి సమకూర్చి బ్రాపె
పుడమార్చి రణమున పొలికల్లు జేసి వొప్పుగా తలిదండ్రులు వున్న
వలసిద్ధిరాజును ననిలోన జంపి రోజులలో
బలువు గాయాలతో పడితివి నీవు గొప్పగా పెంచిరి కూర్మ మోహన
యెదయందు తమ్ముడా! అంతలో వారికి అంత్యంబు నిండ
యెనిమిదిపోట్లు

చెంత పెరవారల చేతికి మిమ్మ పెళ్ళిజేయక చెల్లిని పెట్టెను మేడ
(అప్పగించి) అన్నకు అడవిల్లు అనుజ కాకసము
అగ్నిగుండము జొచ్చె అమ్మ కన్నతల్లి జేయున ఘాతకమిట్లు?
పెద్దమ్మ అన్నదమ్ముల పుత్రులము
ప్రపెగ్నెతో ముదితల్లి పెంచెకొన్నాళ్ళు అందరము మనము
అంతట వుండనీక అయ్య! నేవచ్చి యెన్న అన్యాయము యెవరికి లేదు?
పంతమాడియు దెచ్చి పట్నము జేర్చ యెన్నడు నీను జూతు యేమి
పలికొండ సిరిదేవి పాపమెంచకను చేయుదును?
ఆలమందకు పంపి అడవి పాల్జేసిరి అని యిట్లు తమ్ముని అలుముక
యిల్లడ ముంచక యెటులొ సిరిదేవి యేడ్చి

తమ్ముడు అయితమరాజు కళేబరమును చూచి భక్తిరన్న దుఃఖించుట

తమ్ము డైతమ రాజును యెన్నడు కష్టములు యెరుగవు నీవు
డాయంగ వచ్చి ఆవులన్నను గూడి ఆలంబులోన
యిమ్ముగ శాలువ విడదీసి జూచి నీవు యుద్ధము జేసి నిలిపితి కీర్తి
అయితన్న ముఖమును హరహరా సిరిదేవి మాటలు చిత్తమున నిడక
యనుచు- అరిగి అన్ననుగూడి ఆలము జేసి
'వయితరిగి రణమున వరిగితివి వురువు గాయాలతో వొరిగితివి
అనుజ! అనుజ!'
పన్నుగా యలమంచి ప్రభువైన దాది అరుదయ్యెనని కొనియాడి అటు తర్లి

కరియావుల రాజును చూచి శోకించుట

కరియావులరాజు కడకు నేతెంచి వోరుగంటి ప్రభువులకు వురువగు
వలిపెపు శాలువ వర్జించి కడకు- సురియ!
''చెలువుగ సింహాద్రి శేఖరు కూర్మి పానుగంటి రాజు ప్రక్కలో
వరపుణ్య రణశూర! వంశపావనుడ! సురియ!

ఘనకరి ఘటవై రి! కరియాల రాజ! కల్లిలో వొరిగితివి ఘనరణశూర!
పల్లవ రాజుల బలముల మీద చెల్లు సి' కని యిట్లు చెలగి
చెల్లుగా పోట్లాడి చేతుల దట్టి పల్క-యును
వొళ్ళెల్ల గాయాలు వొప్పుగా నాటి

భట్టావుల రాజును చూచి శోకించుట

వచ్చెను భట్టాల వల్లభు కడకు తీరుగా రణకేళి తేలితివి అనుజ!
వొచ్చియు భక్తుడు వొరుస శత్రువులను వుర్వి పై గూల్చి
వొనర యిట్లనియె: బరువు గాయాలతో పడితివి కలను"
'కట్టడి రణశూర! భట్టాలరాజ! పరి పరి కొనియాడి భట్టావుల
మోటక ఘటమాల కొట్టి చెండాడి రాజును

పెయ్యాల యర్రయ్యను చూచి శోకించుట

నిజగురువు అటనుండి నేగి గండాన బుట్టెను కనుక
యావలను యీ బాలుడు
బెజవాడ బెబ్బులి పెయ్యాల వుండ కీడవు నన వొగి చేసి రటుల
యర్రయ్య మడుగున దిగి స్నానమాడను
కడనిల్చి పైనిండ గప్పిన శాల్వ మునుగ
కడకును దీసియు కన్నుల జూచి- జడిమందసమునంటి జలధిపై లతల
'మరి నీవు బెజవాడ మల్లప్ప కరుణ పడి చుట్టుకొని యున్న మందనము
వుర్విని బడగానె వోపుణ్యమూ ర్తి! రాగ
దరికొని కాలెను తగ వాడ నాడు తలుపు సడలించి తాళములు తీసి
అందుకు బ్రాహ్మలను అడుగగ పోలికలు జూచియు పూర్వస్మృతి
చెప్పిరి వచ్చి
మందసమున నుంచి మడుగు తమ్ము దంచెంచియు తగ విచారించి
ద్రోయుడని అమ్మ కరువవుట మేనత్తకు యివ్వ

అత్తగు చట్టి మారమ్మ తా గొనియు
యెంతయుప్రేమతో యెత్తుచు పెంచి
కూర్మితో తనుగన్న కొడుకు
యప్రయకు
సమముగా పెంచెను సారసగంధి
'బెజవాడ బెబ్బులి'గ పేరు వహించి

భుజబలమున శత్రువులను ఖండించి
పాపసిద్ధి ప్రభుని బవరాన గూల్చి
యేపుగాశానల విడబడి నరికి
కదసిన సేనల ఖండించి పైచి
తుదకిటు రణములో తుదిముట్టినావ,'
అని యిటు తమ్ముని అటులాడి కదిలి

తన చిన్నతమ్ముడు ముమ్మయ్యను చూచి భక్తిరన్న అడలుట

చిన్నితమ్ముడు ముమ్మయను
చేరంగ బోయి
కదనిల్చి భక్తుడు కన్నీరు గార్చి
అడలుచు బలికెను అన్నతానపుడు-
'చిన్నితమ్ముడ! నిన్ను చెలగ
పురినుంచి
అన్న పాలేటికి అరిగిన చెనకి
నీవైన వంశము నిలుపగలేక
నీవు రణానికి నేగంగ నేల:
వల్లవ గోత్రజుల వంశమంతయును

పల్లవరాజుల బవరమునందు
వంశక్షయము గాగ ప్రాసెనా
బ్రహ్మ:'
సంశయమును వీడి సర్వజ్ఞమూర్తి-
'అన్నదమ్ముల పుత్రులందరు మీరు
పన్నుగా పాలేటి ప్రక్కను గూడి
వొక్కరొక్కరు యెదిరి వైరుల మీద
చక్కగా పోరాడి సమసితి రిచట
యీ కీర్తి జగములో యెన్నాళ్ళకైన
ప్రాకి వీరకథల ప్రజ లెన్నుచుండ్రు:'

పద్మరాఘవుని కళేబరమును చూచి భక్తిరన్న శోకించుట

తమ్ముల గొనియాడి తానటు కదలి
పద్మరాఘవు చూచి పలికె భక్తుండు:
'మరిది పద్మరాఘవ: మండ
లేశ్వరుడ:
అరుదయ్యె నీ చెలిమి అనుజుని తోడ
కులమున వెలమవు చెలిమిని మరిదివి

చెలికాండ్ల చిత్తమా! చెరగున పైడి!
నాదెండ్ల పైడివార్లకు పెండ్లికొడుక!
విప్పర్ల సింహమ! వీటికి రాజ:
విప్పర్ల నీవు బుట్టి విలయెల్ల యేలి
తమ్మునితో చెల్మి తగ నీవు జేసి
యిమ్మొగ ధేన్వుల నెల్లెడ మేపి

మేలు కీళ్ళకు మాతొ మెలగితివి నీవు వీరులకును నీకు వేరు లేకుండ
కలియుగమున వీరకథ లెన్నినాళ్ళు జరుపుదు రెప్పుడు మరిది
నిలుచునో అన్నాళ్లు నీకీర్తి నిలుచు। నాయుండ।'
రణవీర తమకాన రాజుసన్నిధిని
ఘనముగా అవుసరాలు
కడు భక్తితోను

పుత్తమరాజును జూచి శోకించుట

పొందుగా తిరుమందుల పుత్తమరాజు వితరణ గుణశూర। యేకైక వీర।
చందము జూచియు జాలి భక్తుండు। వోరుగంటిలోన పోరులుగెలువ
'కొమరత్త సుతుడవు ఆ రెక్కలశ్వము వాహ్యాళి వెడలి
గుణ విశాలుండ। స్వారి చేసియు దాని సమయ
సమర విజయ। శత్రుసైన్యాల వైరి। జేసితివి।
తమ్ముడైతన్నకు తగు ప్రధానివిగ తమ్మునితో రణస్థలిని పోరాడి
సమ్ముఖమున సింహాసనమున నుండి అమ్మల పాలైతివయ్య వో మరిది।
క్షితిని పాలించియు చిరకీర్తిగనియు యిమ్మహి నీకీర్తి వెలయు'నంచరిగి

అల్లుడు పోచయ్యను జూచి వగచుట

అల్లుడు పోచయ్య నటు చూచి కలను ధిక్కరించిన వారి తివిరి చెండాడి
వల్లవ గురువు తా వగవంగసాగె: పెక్కురు మన్నిల పృథివిని గూల్చి
'చక్కని పోచయ్య: చెల్లెలి కొడుక వురువు గాయాలతో వొరిగితివి
వెక్కస రిపులను వెన్నులు విరచి అల్లుడ!

నాచకూళ్ళ నాయుని చూచి దుఃఖించుట

మరి మరి క్రుంగించి మది యటు అడలి నాచకూళ్ళ నాయుడా। నా చిన్న
నాచకూళ్ళ నాయుని నడిగల్లు జూచె: మరిది

వాసిగ రణమున వైరులమీద వురువుగా గాయాలతో వొరిగితివి
చేసి ఘాతలు వారిని చెండు చెండాడి మరిదిఁ
పోరాడి రణమున భూపతుల గూల్చి

చట్టువారి యర్రయ్యను జూచి శోకించుట

రట్టడి శూరుడు చట్టివారి యర్రయ్య వయ్యన రణములో వరిగితివి
అట్టె రణమున గూలుటది జూచి మరిదిఁ
బలికెఁ: అయ్య కీరితి కాముడ' వని పల్క
'యెలమితో పెయ్యల యర్రన సరస కదలి
చెలికాడ! పడితివా చేసి యుద్ధమును దామసాని వెంగళు తనయుని జూచి
భీముని రాముని పేరెన్నికైన 'వేమారు శత్రుల యేపణగించి
సామజంబుల వైరి చట్టవారి యర్రయ్య అల్ల మీ మేనత్త ఆల పెద్దమను
మత్తేభములనెల్ల మట్టి మల్లాడి తలచియో కాటమధవుని చెంగటను
యిత్తెరంగున పెయ్య లెర్రయ్య వొరిగితివి ధరమీద వో చిన్న మరిదిఁ
యెదుట

తమ్ములను మరదులను తలచుకొని భక్తిరన్న విలపించుట

అని యిట్లు భక్తుడు ఆ రణభూమి 'పేరు కీర్తులు గన్న బిరుదాంకులార!
చని చూచి యెల్లెడ చాపకట్టుగను నెరవైన రణరంగ నిశ్శంకులార!
తమ్ములు మరుదులు తగిన సత్యమే జయమన్న సర్వజ్ఞులార!
బాంధవులఁ నిత్యులైన మీరే యీ ధాత్రిలోను
ముమ్మరమగు పోట్లు మూర్ఛలు పాలేటి పీరులు పరమ పుణ్యులను
బోయి పలుకరు నాతోను భక్తుడ నేను!'
కళదప్పియుండుట కల్లిమధ్యమున అడలుచు బలిచిన ఆ పుణ్యగురువు
వల్లవ తిరుమందుల వునికిని జూచి కడ కొక్కరైన పల్కరు భక్తుతోడ

భక్తిరన్న పడియున్న పల్లికొండను అవతారమూర్తిగా కీర్తించుట

హరి గురువు కడనిల్చి ఆ భక్తిరన్న
పరదక్షిణము జేసి పడి సాగి మ్రొక్కి
పరమాత్మ: గోవింద! బలభద్రమూర్తి
ఆదినారాయణా! అజుడ: గోవింద:
మత్స్యమై జలధిలో జొచ్చి వేదములు
తెచ్చి బ్రహ్మకు నాడు యిచ్చిన దేవ:
కూర్మమై నగమును కుదురుగామోసి
వేమారు దివిజుల యేలితివపుడు
వారాహరూపము వయ్యున దాల్చి
హైరణ్య నేతుని హతము జేసితివి
నరసింహమై హిరణ్య కశిపుని
ద్రుంచి
కరుణించి ప్రహ్లాము గాచితి వపుడు
వామన మూర్తివై వచ్చి యా బలిని
భూమి దాన మడిగి పుచ్చితి వటకు
పరశురాముడ వై పరగి లోకమున
కార్తవీర్యుని ద్రుంచి కీర్తి జెందితివి
దశరథ సుతుడవై తాటకి ద్రుంచి
కుశికు యాగము గాచి గూడియు పోయి
శంకరు విలు విరిచి జానకి గొనియు
లంకరాక్షసుల నిశ్శంకతోగూల్చి
పొంక మణగించిన భువన రక్షకుడ:

గోపాల కృష్ణుడై గోవులగాచి
వేపల్లె యందుండు వేల గోపికల
మనసున దనరూపు మరి యుండజేసి
కంసాది రాక్షస గణముల దునిమి
వంశపావనుడ వై వర్థిల్లినావు
సి మహిమ వర్ణింప నిఖిల లోకముల
వేమారు వెదకిన యెవ్వరులేరు
యిరు వంశముల యున్న యెల్ల యాదవుల
గురుమూర్తి వగుచున్న కులపావనుండ:
హరి! మాకు దిక్కీవె వరపుణ్యశాలి:
పరమాత్మ ! దిక్కీవె : పలుకు నాతోను
నినుగూడి తమ్ములు నీరణస్థలిలో
అనిజేసి వొరిగి యున్నారలు వీరు
యీడు జోడుగ తమ్ము లిరుగడ మరుములు
వీడక పోశాడి యిల గూలియుండిరి
కాశి తీర్థము యిచ్చి ఘనుల నందరిని
వాశిగా కైలాసవాసుల జేయ
కాశితీర్థము దెస్తి కనుము భక్తుడను
బావరో! నాతోను పలుక వదేమి?"

భక్తిరన్నకు శివుడు ప్రత్యక్షమగుట

యీవిధి నడలిన యేమనకున్న
'రఘుపతి మిము గూడి
రణరంగమందు
పగతుల కెదిరించి బవరంబు చేసి
సమర రంగంబున చావలేదనుచు
నీమదినుంచితో యేమన విపుడు
చూడు' మటంచును శూల మెగవైచి
పడు శూలమునకును పట్టె రొమ్మొదురు
తొలకరి మెరుపు వా దూరము కెగయ
శూలము దివినుండి సుర లందుకొనిరి
పర్వత మల్లప్ప పయనమై వచ్చె
గురుడున్న చోటికి కూడి ప్రమథులతొ
భక్తుని యెదుటను ప్రత్యక్షమైన
భక్తి సాష్టాంగము పడి మ్రొక్కి
గురువు

కొమ్మ కసినేడు భక్తిరన్నను జూడవచ్చుట

కొప్పుకొండ నున్న కొమ్మకశినీడు
అప్పుడు రణభూమి నటు పారజూచె-
'నాలుగు పూటలు నయ్యే నేటికిని
డాలు డమామీలు తగ గొడుగులును
గురుతుగా నున్నవి గుడి గుడార్లిచట
పెరువారు రణభూమి పరగ
వొచ్చిరొకొ
కాశిబోయిన యన్న ఘనుడు
భక్తుండు
వాశిగా రణభూమి వచ్చియున్నాడొ
తెలియవలె' నని కొమ్మ
తెరగొప్పనంది
వల భుజముపై నిడి వచ్చె అచ్చటికి
సాగిలబడి మ్రొక్కి సరగ భక్తునికి
బాగుగ దీవించి భక్తుడిట్లనియె!
'నలుబదేండ్లయె కొమ్మునాదము
వినియు
కలగ కొమ్మూదుము కశినీడ:నీవు'
గురువు జెప్పినమాట గొబ్బున
వినియు
పరిపరి విధముల పట్టెను కొమ్మ
ప్రణవ నాదంబుగా ప్రజ్వరిల్లగను
విని కొమ్మునాదంబు యీశ్వరుడు
మెచ్చె
శింగినాదము కొమ్మ శివయోగి
యెదుట
ఖంగున మ్రోయంగ కని భక్తు డలరె

చనిపోయిన యాదవ వీరులకు గంగ ప్రాణములు పోయుట

రణము కావలియున్న రణవీరగంగ వల్లవు లానంద మొప్పగా నాడిరి
ప్రాణాలు యిడి లేపె పరమపుణ్యులను యెల్ల తిరుమందులు వుల్లాసమునను
వీర మాహాత్మ్యము వెలయంగ వారు 'నరహరి! గోవింద! నారాయ'ణనుచు
వీరులై శివలీల వెస నాడి రచట పరిపరి విధముల పలుకుచు నాడిరి
శిరసుల వెంట్రుకలు చెదర 'హరిహరి గోవింద!
నాడుచును హరి ముకుం'దనుచు
'హర హర లింగ! శివా! హర!' శరణు జేయుచు లేచె సరగ పలికొండ
యనుచు యెల్ల వీరుల తాము యిట్లని రపుడు

వీరకథ యెల్లకాలము నిలుచునట్లును, యర్రగడ్డపాడు పుణ్యాక్షేత్ర మగునట్లును శివుడు వరమిచ్చుట

మల్లిఖార్జుని జూచి ప్రమథుల జూచి విరివియౌ పాలేటి వీరు లెల్లరకు
పల్లెకొండను జూచి భక్తుని జూచి! బోరున ప్రాణాలు బొందులు వీడె
'యెల్లకాలము నిలుపు డీ వీరకథలు!' పలికొండ భక్తుడు పరగ వీక్షించి
వల్లవులు తిరుమందులు వందనము తాలిమి చెడి కొంత తడవు చింతించి
చేయ 'కళినీడ! ర'మ్మని గారవించియును
'వల్లె' యనుచును నవ్వె అల్ల మల్లప్ప 'పసి బిడ్డ లాదిగా పరగు మీరెల్ల
తర తరముల నుండి దై వయోగమున
'వీరులై మృతిబొంది వీరస్వర్గంబు బిరుదులు వాయించి బిడ్డల మారు
పరగ కాశి జలమ పాలేటి నీరు వేరు బంధము లేక యెల్ల కాలంబు
వెలయు శ్రీశైలమై యిదె కోరికతో యింటి కొడుకుల రీతి
లింగగిరియు మేలు కీళ్ళకు మాతొ మొలగితిరి
విలసితముగ కలిని యెరగడ్డపాడు మీకు
యిదె పుణ్యాక్షేత్రమగు యెరగడ్డ కల కాల మిట్టులే కలుగును మీకు!'
పాడు!' అన్న అనుమతి చేత ఆకశి నీడు
మదన సంహరు డిటు మన్నించి అరిగె పన్నుగా జనె అటుబాసి రణభూమి.

భక్తిరన్న చాగలకొండకు వచ్చి చల్లవారి కై విలపించుట

ఆగత మెరిగి భక్తుడా పల్లికొండ చాగల కొండకు చనుదెంచి రపుడు చల్ల వారలు పోట్ల సమిసిన విధము అల్ల రఘుపతి భక్తుడటు జూచి యచట పిల్ల యేరుగ రక్త పొర్లిక జూచి- 'చల్ల నా తమ్ములు! సాహసులార! బలువు యుద్ధము జేసి పగతుల దుంచి యిల గూలితిర మీరు వేరు వేరుగను చల్ల పిన్నమరాజ! సాహస ఘనుడ! బరువుగా యెదురొమ్ము బాకులు నాటి వొరిగితివి ధరమీద వో పిన్నమయ్య చిన్ని నా తమ్ముడా! చెలగ నారాయణ! మన్నె మూకల నెల్ల మహి మీద గూల్చి యెన్నియో మొయినిండ యీటెలు నాటి వానరంగ ధర మీద వొరిగితి విచట గుణ ధీరుడా! చల్ల గోవింద! నీవు చందమామను బోలు అందమో మోము సందేహమును లేక సర్వ దళములను నురుమాడి రణభూమి వొరిగితివి నీవు

వీరుడ వను పేరు వెలయంగ జగము పొంకమౌ తమ్ముడ! వెంకటశౌరి! శంక యెంతయు లేక సైన్యము ద్రుంచి మూల బలము తరిగి మొన విడ బొడిచి బల్లెములు యెదురొమ్ము బలువుగ నాటి కల్లిని వొరిగితిగా వెంకటాద్రి!' అచ్యుతుడు వొరుగుట అచట జూచియును వొచ్చియు భక్తుడు వొర్లించి బలికె: 'చల్ల అచ్యుతుండ! సమర నిశ్శంక! యెల్ల వైరుల సేన యేపణగించి మచ్చరంబుగ పోరి మన్నీల జంపి హెచ్చుగా అలుగులు యెద యందు నాటి యియ్యెడ రణములో యిటుల గూలితివ! అయ్యయ్యో తమ్ముడా!' అని పలవించి, బంధువులను జూచి మరుదుల జూచి, 'పందుముల గోవిందు! బలు పరాక్రముడ! తమ్మునికి ప్రధాని! తన చిన్న మరిది! అమ్మల పాలైతి వయ్యయో' యనుచు

వల్లవుల తిరుమందుల వైన వైనాన తమ్ముల ముందర తగ నాదరించి
అల్ల రణమున వెదకి అందర జూచి మమ్ము వేరుగ జూచి
'చాగలకొంచ రణసాహసులార: మాట్లాడుచుంటి
త్యాగ మూర్తులార! ధన్యాత్ములార! కల కాలమిచ్చట కనిపెట్టుకొనియు
కాశి తీర్థం బిదె గైకొను' డన్న నిలచితి మిటురాక వలపక్ష మాయె
వాఁగా పిన్నముతు పలికె నిట్టులను- వీరమాహాత్మ్యము యెల్లకాలంబు
'శరణార్థి: శరణార్థి! శంకర వినుత: మేరలు మీరక యేర్పరచు' మనిరి
వేరుగా జూ స్తిరి యెల్ల కాలమును అని యిట్లు చల్లవారు అడిగినందులకు
గతమైన మాటలు కదప నేమిటిక విని పల్లెకొండయు విశ్వేశునుతుడు
చతురంగ బలమును సాహస మెదిరి 'పాలేటి నెలకొన్న భాగీర్థి గంగ
మాఘ బహుళ స ప్తమి అది యిలలోన శివలీలలు యెసగిన వారికి
మొదలుకొని వీరగంధము జండె మిచ్చి యామీద
అష్టమి వనమి దశమి ఆదరక పేరుగా గొలుతురు పెంపుగా నెపుడు
మేము సాక్షాత్తు శివురాణి జలదేవి గంగ
చలమున నెదిరించి చాగలకొండను యిచ్చోట చెల్లితిరి మీరలు గనుక
బలముల గూల్చియు ప్రఖ్యాతి మించి వీరగంధము జంధ్య మెసగి సాంబ్రాణి
ముందిర శౌర్యము మొన కెరుకపడగ వరధూప నైవేద్య మొనర చేసియును
పొందుగా పోట్లాడి పొలిసితిమి పాలేటి వీరులకు పరమ పుణ్యులకు
యిచట యిల మీకు యెందును వేరు లేకుండి
మా రణముకు రాక మమ్మాదరింపక కొలుతురు మిమ్మెపుడు కులము
యరగడ్డపాటికి వెళ్ళియు నివు వారంత

భక్తిరన్న మంగలిపాడు వచ్చి ఒరగిన బొల్లావును బీరనేని జూచి దుఃఖించుట

చాగల కొండవిడి సరగునవారు బలువగు సిద్ధిరాజు బలముల నెల్ల
మగిడియు వచ్చిరి మంగలిపాడు చెల్లగ పొడిచియు చీకాకు పరచి
బొల్లావు పోట్లాడి భూపతుల జంపి ఆకు యెడములేని అమ్ములు నాటి

యేకాదశీనాడు విష్ణుపురి యేగె కల్లుగా పోట్లాడి చెల్లె మీతండ్రి
ఆ రణమున చెల్లిన ఆవును జూచి నేటికి బీరన్న నీవు యిచ్చోట
బీరు నాయని జూచి పేరెత్తియడలి పాటి తప్పక పోరి పగతుల జంపి
మాను వొరిగిన రీతి మరియుండ జూచి గాటంపు అలుగుల గాయాలు నాటి
తను గొలుచు గోసంగిదళములు చుట్టు వొరిగితివి ధరమీద వో బీరినాయుడ!
అనువుగ రణములో హతమైన జూచి సిరిదేవి నిను బెంచి చేసే పెద్దగను
పగవారు గోసంగి బలముల మీద వేరు బంధము లేక వీరాజిలోను
తెగబడి చెల్లిన తీరెల్ల జూచి గురుతుగా బాగాది గుండు సన్నిధిన
గుర్రాలు యేనుగులు కుంభిణిమీద బీరినాయుని గుండు పేరెన్న బడును
వర్రుగా చెల్లిన వైనము జూచి వీర గోసంగుల బీరన్న నీకు
భక్తుడు పలికొండ పరగ నిట్లనియె కలియుగ మందున గంగ సన్నిధిని
'వంతుకెక్కిన జాంబ వంశవర్ధనుడ కొలుతురు నిన్నును కోర్కెతో
అలనాడు మసిలినీడు అరువదేండ్ల నెపుడు
మున్ను కాశితీర్థం బిడి గోసంగి వీరునకు
బల్లికురువను పోరి బలముల గూల్చి వెస వచ్చి కూర్చుండిరి యావలిద్దరును

బసవన్న ధనకొండ చేరుట

బసవన్న ధనకొండ పట్టణము చేర పళ్ళెమున నివాళి భామలు దెచ్చి
ఆ సిరిదేవి కొమరమ్మయు సతులు అల్ల బసవన్నకు అర్పించగాను
బసవదేవుని జూచి భక్తినందరును బల బల కిన్నీరు పళ్ళెము మీద
అర్ఘ్యము నైవేద్యమమరంగ నిచ్చి కురియుట సిరిదేవి కొమరమ్మ చూచి
సాష్టాంగ మొనరించి సర్వేశ్వరునికి

యాదవకాంతలు గుండమున కాయత్తపడుట

గురువు చెప్పిన మాట గురుతులు అంత్యకాలము తమ కయ్యెనని
తెలిసి యెరిగి

పందుల యరణప్ప, పైడివారితల్లి
సిరిదేవి వందనము చేసి రందరును-
'వుండరాదింకను వో కన్నతల్లి!
గుండముకు యత్నము గొబ్బున
జేయు!'
అగుమంచి నటు పిల్చి అమ్మ తెల్పగను
సగరుల పిలిపించి సర్వత్ర
గుండము
'అన్నలారా! నేను అతివల గూడి
పున్నెపు నీరాడ పోవలె నిపుడు
కొలను గావించుడు గొబ్బున మీరు'
అన సగరులు తాము అంతయు
త్ర
గంగ సన్నిధి నిల్చి కరములు
మొగిచి
గంగతోడుత పలికె గవురు
అగుమంచి:
'గొనకొని సగరులు గుండము
త్రవ్వారి
అనువుగ జలకము ఆడియు మనము
గుండాన బడవలె కోమలి యిపుడు
లెండు! పయినమయి లేచి ర'డనిన
'అన్నువ చెల్లెలా: అగుమంచి వినుము
యెన్న జనన మరణము లెరుగను నేను
మిన్ను మన్ను గలిగియున్న
దినములును
యెన్నియో యుగములు యెరిగితి
నేను
శివవిష్ణు బ్రహ్మలు చెల్లు దేవతలు

అవిరళ దిక్పాలురు అందరు చెల్లు
పుట్టుట గిట్టుట పొడము వారలకు
యిట్టు నిలచువారు యెవ్వరు లేరు
తనకు పుట్టుట గిట్టుట తథ్యము లేదు
విను విను చెప్పెద వెలది అగుమంచి
కలకాలమును ముందు కలియుగ
ముందు
నిలుచును భక్తిని నీ వేగి యిపుడు
వొక్క ప్రొద్దుండియు వొప్పుగా నీవు
గ్రక్కున బోనంబు గావించి తెమ్ము!
జంట యెడబాయక సఖి! అగుమంచి!
వేడుకనుంటిమి విందును గుడువ'
గంగన మరితెలిసి కాంత అగుమంచి
సంగతిగా వచ్చి జలకము లాడి
పున్నెపునీరాడి పొలతి వేవేగ
అన్న లిచ్చిన సొమ్ములు
ఆభరణములు
ధరియించి అగుమంచి తల్లికిమ్రొక్కి
పరిజనులతోగూడి బాజార్లవెంట
తిరువీథు లూరేగి తెరువు నచటచట
తన వంటి సొమ్ములు తరుణుల కిడుచు
పనివడి ముత్తైదు పణతుల కిడుచు
కోటలు విడిచి పోవ గోపకాంతలును
వాటమౌ గాదెలు వరుస వస్తువులు
బొక్కసముల నుండు రొక్కపు
జాలెలును
గ్రక్కున కొల్లబెట్టి కాంతలందరును
కొమరమ్మ సిరిదేవి గొబ్బున తాము
పట్టణములో నున్న ప్రజల నందరిని :

యెట్టొ వలసలు బోవ వేగ చాటింప వెస దొనకొండ విడి యేగిరి ప్రజలు
పసిబిడ్డ బాలాది పలవరింపుచును

సిరిదేవి కొమరక్క లక్కసిరి కూటాలతో అగ్ని కాహుతి యగుట

దేశాది రెడ్లను తా సిరిదేవి విదితముగా ప్రజకుయిచ్చె సిరిదేవి
కరణాల కాపుల గ్రక్కున బిలచి- ప్రాపులేకను ప్రజ పలవరింపగాను
'యిరువురకును ఋణము యిటు తీరెనయ్య! తాపత్రయమునొంద తగదని చెపుచు-
అన్నలారా! మాకు అంత్యము నిండె!' 'కారణ మిటుల గావలసెను సుండి!
చిన్నబోయిరి ప్రజలు సిరిదేవి పలుక వారల నోదార్చి వగవకు డనుచు
గోడుగోడున ప్రజ గుబ్బటిలసాగె- సిరిదేవి తెలిపియు శీఘ్రముగాను
'యేడువ పనిలేదు యేలుకొండెపుడు కొమరక్క సిరిదేవి గోపికా స్త్రీలు
మామారుగా మీరు మా యన్నలార!' తమ తమ కూటాల తలుపులు మూసి
కొమరమ్మ సిరిదేవి కూటాలనున్న అగ్ని దరికొల్చిరి; అటులేగినట్టి
పదార్థపెట్టెలు పంట వస్తువులు

అగుమంచి సాగుమానము

అగుమంచి గుండాని కాయత్తమాయె హస్తములు ముకుళించె సభవారి కపుడు
మంటలు మండెను మింటి పొడవునకు గుప్పున అగుమంచి గుండాన దుమికె
పంతమున వచ్చేను బాలరాజులు చెలెలు చమురు కుండలు వేసి సఖియలు అడలిరి
వచ్చి చంపుడు కట్ట వరుసతో నెక్కెను పొగులుచు వెల వెలపోయి రందరును
హస్తములు మొగిచి అగ్నిదేవునికి గంధపు ప్రాకులు కడకును కదుల
ప్రస్తుతింప దొడగె పాలేటి వీరుల పొందుగా కూర్చిరి ప్రొగుగానపుడు
గగనంబు భూదేవి వలరాజు డలచి చందనగంధియు సమసి మసి యాయె
వప్పుగా వరములు వనరంగ నిచ్చె

బసవన్న ముక్కన్ను తెరువగా ధనకొండ పట్టణము భస్మమగుట

బంగారు కంబాన వరగిన బసువన్న బత్తుని నల్లమేద భద్రాక్ష కూటాలు
ముగురు మూర్తులదలచి ముక్కన్ను భద్రాక్ష కూటాలు కాలి భస్మంబు
దెరిచె లాయె
భాషింప ధనకొండ భస్మమై పోయె చిత్తర్వు కూటాలు చిచ్చులు తగిలె
లక్కసిరి కూటాలు రాచ లోగిండ్లు కొల్లారు కూటాలు కొలిమి
చిచ్చులు తగిలి కాలె సిరిదేవి మంటలై మండె
కూటాలు కైలాసగిరికి కాంతలు పయనమైరి
కొమరగిరి కూటాలు కొలిమిమంటలై కనక రథము లెక్కిరి
మండె గోపకాంత లందరును
అగుమంచి కూటాలు అగ్గి పాపనూక మేడమీదికి
తగులబడెను పరమేశ్వరుండు
కాటమన్న నల గంగ కూటాలు చిత్రబాణములు శివుడు శ్రీమమే పంపె
కనుకులై మండె పాపనూక మేడ భగ్గున మండె

యాదవ కాంతలు కైలాస మేగుట

పాపనూక అగుమంచి పషిణిరథ కనక రథములు యెక్కి కైలాస
మెక్కిరి మేగిరి
యెరణప్ప, తల్లప్ప, యేదాక్షి కాంతలు రాగాను కరకంఠకుండు
అక్కప్ప. బత్తినన్న కైలాస బండకద నుండి
సిరిదేవి, కొమరక్క, సీతలందరూను పాలేటి వీరులు ప్రఖ్యాతిగాను
మరివేగ అగ్నిచే మడిసి రందరును. బసువన్నకు దండప్రణామము
బత్తుని నల్లమేద, పణతి వీరగంగ, చేసిరి
కరియావుల నాగ, కాంత లందరును కరుణతో యాదవులు కైలాసమేగిరి

అనుబంధము – I

యరనూక రాజు కథ

[ఈ వీరగాథ మొదటి సంపుటమున పెద్దిరాజు కథకును పోలురాజు కథకును
మధ్య నుండవలసిన మూడు కథలలో నొకటి]

అవతారిక

శ్రీలోలు గోపాలు చిత్తమున దలచి ధారుణి తమకీర్తి దశదిశలందు
రఘురామునకు మ్రొక్కి రమణ వెలుగొంద కృతులచే వెలసెడి
ప్రేమతో పార్వతి పెద్ద సుతుండు భూమి
సర్వవిఘ్నేశుని సతతము దలచి హృ చంద్ర గోత్రాబ్ధి పూర్ణ
విష్ణు బ్రహ్మను శివు వేడ్క ప్రార్థించి చంద్రుండు
వాణిని మదిని గీర్వాణి నుతించి ఆరూఢి వినిపింతు యాదవ చరిత
రాణించు శివురాణి రమణి ప్రార్థించి రమణతో యరనూక రాజు పోట్లాట
కడువేడ్క ధనకొండ గంగను దలచి ప్రఖ్యాతిగా విన వేట్క సొంపెసగ
కాళికాంబకు మ్రొక్కి కవుల కీర్తించి సరగ వేట్కతో చెపుదు
శ్రద్ధగా వినుడు.

ఎరుకల పగ తీర్చుటకు యరనూక రాజు ఏనుగములను నిలుచుట

అరయంగ యరనూక యాద వల్లవుల ఘనుండు వల్లాంబసుతుడు
వేంద్రుండు యెరకుల పగకు నై యేనుగములను
గరిమతో రిపుగజ కంఠీరవుండు యేపుతో నిలచెను యెదిరించి రిపుల

యర్రభూపతి తన దళములతో యరనూకరాజుపై దండెత్తి వచ్చుట

అంతట యరభూప అవనీశు డనియె! ముదమొప్ప విలుమూక ముందుగా
చయ్యన ఆనుజుల సభికులతోను: కదిలె
'వీరశూరులు మీరు విక్రములార! యిందుకూరు యేలు వీరశేఖరుడు
మనతోను యెదిరించి మార్కొని సయ్యన కదిలెను సర్దార్లతోను
నిలచె గంధవతి యేలెడి గంగురాజును తాను
యెరుకుల పంపున యరనూకరాజు వాలాయముగ దండు వచ్చెను యెత్తి
పరగయోధులు మీరు పంతముమీర పదివేల రౌతులు పక్కతేజీలు
యిపుడు యాదవుల మీరు యిల మెండైన బలముతో మెరసి యేతెంచె
గూల్పవలెను బల్లేలు యీటెలు బాణాల మెరుపు
కడువేగ తర్లుడు కదనము సేయ:' చలగుచు దళములు సమకూడి నడచె
రమ్మని మన్నీలకు రాజుత్రావాసె విండ్లు తుపాకులు వెలయంగ బూని
అంపిన కమ్మలకు అవని కంపింప వయ్యన నడిచిరి వడ్డె రౌతులును
కడువేగ కదిలెను కాలారి మూక మాతాపురము యేలే
ధీరుని ఆనతి తీవ్రమై వచ్చె మహిమండనుండు
ఘడియాలసములేక కదిలెను మూక అరుదెంచె వేగమె ఆలము సేయ
అతివేగమే దొరల అశ్వాలు కదిలె శూలాల బండ్లును చొక్కచు నడిచె
తుములము కదిలెను దుర్గాల మూక బండ్లపై యీటెలు బారులుగ నుండి
గోకార భూమేలు గుణుడగు రాజు వరఫిరంగుల బండ్లు వసుధ కంపింప
మరివేగ కదిలెను మన్నెమూకలతో దళముకు ముందుగా తర్లె నంతంత
అంస్తానపుర మేలు అందెల సోమినీడు ఘనవేగ నడిచెను కాలారిమూక
మసలక కదిలెను మన్నెమూకలతొ బహుళము కదిలెను భద్రగజములు
పంతగిరి యేలేటి బరిగెల భామినీడు ఆవేళ చారులు అరిగెలు పౌజు
ఆరూఢి కదలెను ఆలముసేయ దండి యేనుగమల దరిసెను దళము
భూసాంగి యేలేటి భూనాయకుండు సానకత్తులు జిబురు జంగుల వారు

మరివేగమున తర్లె మార్గాన ముందు అరెమురాటీలు అతివేగ వచ్చె
గొరకలు గిరికాండ్ల ఘోటకములతో శీఘ్రమె వచ్చెను చిల్లరి మాక
ప్రతిమీరగ కదలె పాలె గాండ్లెల్ల కడు వేగమే కదలి గక్కున వచ్చె
గజములపై ధాలు కన్నోజి బలము దొరలును మన్నీలు తోడి మూకలతో
ముందుగా మన్నీలు ముస్తీదు కదలె సరివారు కొలువంగ సరిదార్లతోను
నేజాలు బలాలు నేపెన బరిసె మహి నెర భూపతి మరివేగ తరె
గాటమో బండ్లును కదిలెను వేగ యేకవీర పెంట యేనుగు ఘటము
గుజ్జరి దళములు గుర్రాల బారు ఆరూఢి యరభూప అధిపతి నిలిచె
వాలాయముగ తర్లి వచ్చెను బారు

యుద్ధమునకు కట్టాయత్తపడుడని యరనూకరాజు తన మంత్రి పులిముద్దు రాఘవుని హెచ్చరించుట

క్రమ్మిక బలములు కడదిగ గాను పరగ యాదవులెల్ల పంతము
వేవేగ యాదవులు వేగంబె అంత మెరయ
అంతంత యరనూక ఆ రాజఘనుడు అనికి ముస్తీదు గమ్మని చెప్పుమనిన
భూపాలకుడు పులిముద్దు రాఘవుని రాయబారులు వచ్చి రాఘవ! మనల
ఆరూఢి పిలిపించి అపుడిట్టు లనియె రాజధర్మము కాము రమ్మని పిలువ
'ధీరుడ! పులిముద్దు దినకర తేజ! ముదమొప్ప దళముకు ముందెదుర
తగువేట్ర యరపతి దళములతోను వలెను
కలుపుక వచ్చెను కయ్యము నేడు అనికి యెల్లరును కట్టాయత్తపడుడు'

యరనూకరాజు యుదమునకు సిదమగుట

అనుచు యిట్లని చెప్పి ఆ అన్నము భుజియించి ఆకుల వైచి
రాజఘనుడు పగరతో పోరగ పయనమై రాజు
వయ్యన విడిదికి వసుధీశుడొచ్చి తుపాకి గుండులు దూరకయుండ
జలకమాడి ధరించె చల్వవస్త్రములు వాటమౌ మేనున వజ్రాంగి దొడిగి
తిలకము నుదుటను దిద్దెను రాజు చయ్యన కర్ణముల చౌకట్లు పెట్టి

యెలమితో రత్నాల వెలుగులు మీర చయ్యన ప్రక్కన సవరించి యంత
పొందుగ కంకణ భూషణములును పరగ మిల మిలలాడు పై జార గట్టి
పసిమించు రత్నాల పచ్చల తాళి కడువేగ రణమునకు
వనరంగ ధరియించె వసుధీశు డంత కదలుచుండగను

వైరుల చెండెడి వాటప్పిరంగి

ఎరుకులను శత్రువుల కప్పగించుమని యరనూక సీత భర్తకు చెప్పుట

అనువేగ యరనూక అతివ తా వచ్చి సంతతి కలిగింది సర్వేశుక్పపను
తన ప్రాణవిభునితో తరుణి యిట్లనియె మనసున దయయుంచి మచ్చరము
'నరనాథ! యరనూక! వీడి
నా ప్రాణనాథ! ఆమరంగ యెరుకుల అంపుము వార్ని
మనభూమి యెచ్చట? పన్నుంగ ప్రత్యక్ష ఫలమిచ్చె
మనూజేశా యిచట హరుడు
పగవారితో పోర పయన మయ్యావు? ఆది విష్ణువు గొల్చి అటుమీద యిచట
గజములు గలవాడు కయ్యంబదేల? పగబూనగా రాదు పట్టభద్రుండ!
మన్నించు నా తెల్పు మనవి ప్రాణేశ! వసుధీశ! పంపాద్రి వైశంబె పోయి
యెన్నాళ్ళు పాలగు యెరుకతో నీకు అన్నదమ్ములగూడి ఆరుదెంచి వెనుక
యేమిటికి మచ్చరము? చలపట్టి యీ పగ సాధించవచ్చు
యేలయ్య రాజ? వైరము చాలించు, వాదేల మనకు?

శరణాగతులను శత్రువుల కప్పగించుట అధర్మమని యరనూకరాజు భార్యకు చెప్పుట

కలకంఠి మాటలకు కలకల నవ్వి దళముతో యరభూపధవుడు
తరుణితో యరనూక ధరణీశు డనియె తా నెదుర
'భామరో! యీ బుద్ధి పలుక నీకేల? పరగ యెరుకుల విడువ పంతంబు గాదు

పుడమిలో వలురాజు పుత్రుడ నేను
మరుగు జొచ్చిన వీరి మరల
పట్టిచ్చి
యిటుమీద భూమిలో యెటులుండ
గలను?
యేమి బుద్ధులు మాను యెలనాగ నీవు
సామ్యము యెరుగువా?
సరసిజనేత్రి!
సతతము పక్షుల చంపెడి యెరుకు
వుర్వి నా పక్షులు వుపకార మనుచు
పరగ పక్షులు వాని ప్రాణములు
నిలిపె
వైర మెంచక పక్షి వాని రక్షించె

కాపోతములు వాని కాచిన వార్త
యెన్నంగ జగతిని వెలసెను కీర్తి
కదనంబునకు వెరచి కాచియు విడువ
దురమున పగతుల ద్రుంచుదు గాక!
ప్రాణము దాతునే! పణతి యరనూక!
అటుగాక వుపకార మన్ని దేశముల
పరలోక సాధన పణతి యరనూక!
చావును పుణ్యంబు సమరంబు నందు
కావించినాడిట్లు కపట నాటకుడు
అరులకు నెదురగ అనుమానమేల?
నూరేండ్ల కైపను నదుట ప్రాతాను
యిందుకు చింతింప నేల లతాంగి!'

యరనూకరాజు తన దళములతో యుద్ధమునకు బయలుదేరుట

భాను తేజుడు యిట్లు భార్యకు తెలిపి
పడతుల యెడ తగు వారిని వుంచి
చెలగి యాదవులకు చెప్పెను రాజు:
'పరువడి కొలువుడి భట్టావుల పతిని'
అని యిట్లు యాదవుల కతని
నొప్పించి
తరువాత కదిలెను ధరణీశు డంత
భేరి డమామీలు పెద్ద బూరలును
కన్నీలు రుంజలు కనక తప్పెట్లు
ఘమ్మని ప్రమోయంగ కల
బంధువులతో
చయ్యన కదిలెను సమరంబు సేయ

పడు వాగె తేజెక్క పట్టభద్రుండు
తర్లిరి యాదవులు తమకంబు
మెరయ
జముజాలు యాటెలు చాయ
కత్తులును
పొడవైన విలుకాండ్రు పుడమి
కంపింప
పొందుగా తర్లెను పులిముద్దు
రాఘవుడు
కురుచ చౌకత్తులు గుజ్జరి బాకు
అమరంగ అందుక ఆవప్రువారు
సమరంబు కావేళ చనుదెంచి రంత

తీరైన బల్లెములు తిరుగు కత్తులును చక్రకూటులవారు శంకరువారు
కనక నందులవారు కదలె పట్టుకొని చెలగి యేతెంచిరి సేనల మీద
చంద్రగిరి యాటెలు చేతి కత్తులతో ధీమంతు లైనట్టి దినకరు వారు
ఠానల గదిలించె జడదారివారు ధీరత నడిచిరి దివ్య బాణాలతో
గద లాయుధములు గండ్ర గొడ్డండ్లు బండారువారును బంతులవారు
కదిసిరి పట్టుక రాంగేయువారు కడు వేగ రణముకు కదలి రందరును
లక్షణవరులు కల్లందులవారు యెన్నిక తేజీల నెక్కి యిరుగడల
కదలిరి వేవేగ గజముల మీద వేవేగ తర్లిరి యెల్లావులవారు.

యాదవ దళములు యర్రభూపతి దళముల నెదురొక్కనుట

యేనుగమల పటమట యెరభూపు అట్టి సాహసమున ఆలము చేసి
దళము దట్టమౌ ఆలుగులు తరచుగ నాటి
గొదకొని యదువులు గొబ్బున విదితోడ పోరాడి విరుగక రిపుల
నడచి పదను కత్తుల చేత పగతుర నరికి
ముందుగా యెలగోలు మూకల వీర శూరుల నరికి విడువక అంత
నణచె వానకాలము రీతి వర్షించె కలను
తరుచైన విల్లులు ధర నెక్కి వెట్టి కాలారి సేనలు కదిసెను బలము
బాణాసనంబులు బారులు దీర్చి చెలగి పోట్లాడిరి సేనలు తమలో
చెండాడి పగతుర సేనల నరికి కమ్మి మేఘములోన కడు వేగ
మెరుపు
వేరుజాల విరిగె యెదురెక్కు మూక కాంతులు మెరసెడి కత్తులతోను
పృథివిపై బెబ్బులులు పోరాడి నట్లు తడయక వురుములు తగ
గుణధ్వనులు
ఆజిలో తేజీల నటువేగ తోలి వురువున రక్తంబు వుప్పటిలి కురియ
చౌకము వురికించి సైన్యము కదిలె దొరకొని రక్తాన దొర్లాడుచూను
జమురు జంగులు గ్రుచ్చి సైన్యము పెడబొబ్బ కూతలు పెద్ద రంతులతో
గూల్చి పోనీక రిపులతో పోట్లాడు వారు
తడయక గూల్చిరి తల్లడ పడగ క్షణముకు నిర్వార చెల్లించి నట్లు
వడగండ్ల వానలు వర్షించి నట్లు
పెట పెట తుపాకులు పేల్చిరి రిపులు

గుదియలు చేబూని కుంభిణి మీద
ధట్టించి కొట్టిన దంతము లూడి
వణకుచు రణమందు వరిగెడి వారు
మురువీడ దరిజేరి ముసలాన నడిచి
అలుకచే రణమున ఆర్చెడి వారు
కురుచ చేకత్తుల కేరుచు పొడువ
గురుబెట్టుచు రిపుల కూల్చెడి వారు
కేటము నడ్డుచు కేరుచు నరుక
చిదురుపలై ధర చెల్లెడి వారు
మోకాళ్ళు కాళ్ళును మురువీడ నరుక
మొండెములు ధర గూలి మొరపెట్టు
వారు
బాకులతో పొడిచి పద నెట్టివేయ
వనరంగ భూమిపై వరిగెడి వారు
కైజాలతో పొడిచి కడుపులు జీర
పదరుచు ధరమీద వరిగెడి వారు
వైరుల కెదురెక్కి వంకీల పొడువ
వరలుచు కుంభిణి వరిగెడి వారు
సురియలతో పొడిచి శూరులందరును
క్రుక్కుచు రణవీథి సొరిగెడి వారు
ఫిరంగి కత్తుల పెనగి నరికియును
కండలు తెగి కొంత కైవాలు వారు
చేరవిండ్ల కదిసి చెలగి పోట్లాడి
కదనంబులో గూలి కలగెడి వారు
చేయి చేయి కలిపి చేరి నరికియును
చెదరక రణమున చెల్లెడి వారు
పదరుచు నెదురెక్కి పగతుర నరికి

కోలాహలముగ నార్చి కుతికెలు
విరిగి
కూడలుడిగి అచట కూలెడి వారు
వరవళ్ళతో పోరి వలలూద నరికి
మద్దులవలె వారు మడిసిరి కలను
కటారు యుద్ధము కలగి చేసియును
కొద్ది వూపిరితోడ కూలెడి వారు
సానకత్తుల పొడిచి చొకళించియును
చేకొని కొందరు చెల్లెడి వారు
శరములు గాడియు చెల్లెడి వారు
మందు పొగల చేత మడిసెడి వారు
చెడి విరిగి మూకలు చెట్ల పాలైరి
బాణాలు వడి దాకి బవరంబులోన
సేనలు మడిసిరి చెలగ కలనిలొ
గొదకొని శత్రులు గుదులుగా
పొడువ
కూలిరి భూమిపై కుములుచు వారు
సురియలు బట్టక శూన్య హస్తములు
పరువులు వారుచు పలవించు వారు
రాత్రివేట్లు తగిలి రాలెడి వారు
వూపిరి వెళ్ళక వొరిగెడి వారు
శిరసు పోటులు నాటి చెల్లక కొంత
సొరిదిగా చెట్లలో జొరబడువారు
కటారి పోట్లచే కలగి కొందరును
పొదల లోపల చేరి పొర్లాడువారు
దిమ్మరిమూకల తిరుగార బట్టి
గొదకొని పొడిచిరి గోపాలు లంత.

యాదవ వీరులు యర్రభూపతి సోదరులను జంపుట

చలమున శత్రుల సైన్యము జంపి
విజయభూపతిజేరి యెదిరి యాదవులు
చేరి నరుకులాడి శంకలే కెదిరి
విజయభూపతినని యిలమీద గూల్చి
తిమురుచు యాదవులు దిట్టలై కదిసె
విజయభూపతి పడ వీరశేఖరుడు
అతని సహోదరుడు యాదవులమీద
గొనుకొని పోరాడ గొబ్బున కదిలె
వీరశేఖరు బంధు లిరుగడ చేరి
బంతులు గట్టియు పగతుల మీద
విలనంబులు బూని వివిధ బాణములు
జడిగాన గురిసిన చందాన బరుప
డాలులు ద్రిప్పుచు తరిమి శత్రువుల
వీరశేఖరు శిరసు విదళించి పెరికి
పంతము లాడుచు పడవైచి రంత.
అతనికి తమ్ముడు యదువుల మీద
గజవరదుడు కదిసె కయ్యంబు సేయ
మహిని యేనుగులును మసిలిన యట్లు

గజవరునితో పోరి కడువేగ రిపుల
తరిగి గుట్టలు బెట్టె తలకాయలెల్ల
యదువులు పోట్లుచే అవని కంపింప
కుములుచు శత్రువులు కూలిరచ్చోట
గజవరదుడు చచ్చె కడు ప్రొద్దు క్రుంకె
కాలకేతుడు విరిగె ఘనమూకతోను
విరిగిన కాలకేతు డేక వీరవని
ధరణీశుడు యరభూప దళమున గలిసె
వీరులై యదువులు విమతుల నరికి
మగిడియు నేగిరి మహరాజు గలియ
కనక నందుల పెంట ఘనుడు యరనూక
డేర యెత్తించియు ధీరత మెరయ
కడువేగ డేరలో కంపటిలు తాను
చేకొని శివరాత్రి చేసిరా రాత్రి
అవ్యయ శివపురాణాదులు వినుచు
ధీరుడు చాలించి తిరిగి బంధులతో
అన్నము భుజియించి ఆరాత్రి గడపె

యర్రభూపతి తన గజబలముతో యాదవుల నెదుర్కొనుట

అంతట యరభూప అవనీశ్వరుండు
పిక్కటిలు రోషాన భీమ కోపమున
సరదార్ల దొరలను శరసకు బిలచి
వసుధీశ డెరపతి వయ్యాన పలికె:
క్షత్రియోత్తములార! సాహసులార!

కడిసి బారులనెల్ల కల్లిలో జంపి
హేరాళమై సేన కెదిరి యాదవులు
పనర కాలాంత వసుధపై గూల్చి
రాజుల పడ గూల్చి రంతు చేసిరిగ
చయ్యన దళములు సరగ నంతటను

యేనుగు లన్నిటి యేకముచేసి దొరకొను గొలుసులు తొండాల కిచ్చి
ముస్తిదు బారుల మూకల ముందు మావటీలు దొరలును మదకరుల మీద
చాల తుపాకులు చయ్యన వుంచి మలసిరి కరులపై మావటీలంత
యిబమీద బారులు యీటెల వారి చాలుగా నిలిపిరి సైన్యము ముందు
వాటముగ నుంచుడు ఆవనీశు అటువెనుక సరదారు లవని గంపింప
నెదుర గొబ్బున దీర్చిరి మోటకములను
మట్టింతు కరులచే మహిమీద రిపుల భేరి ధమామీలు పెక్కుగ మ్రోయ
భద్రగజముల దండు పగతుర ద్రుంచ పరగంగ యరపతి భద్రకరి యెక్కి
బంటుతనంబున బారులు దీర్చి అరుణోదయంబున యదువుల మీద
పరగంగ ముస్తీదు బలముల నెల్ల గొదకొవి రణముకు గొబ్బున నడిచె
అమరంగ రణమునకు ఆయత్తపరచి రావణు సేనలు రాముని మీద
ఇనుప జీరులు కరుల కింపుగా పన్నుగ నడిచిన పగిది నేతెంచె
దొడిగి
కడకను కొమ్ములకత్తులు గట్టి

యాదవ వీరులు యభ్రభూపతి గజబలమును మట్టుపెట్టుట

ఆరూఢివచ్చెడి ఆసేన జూచి కడువేగ యదువులు కదిసి రావేళ
అప్పుడు యదువులు ఆయత్తపడిరి కత్తులు యీటెలు కదిసెను చాల
వీరకాసెలు గట్టి వీగజడ లల్లి చిత్తవిత్తుగ పోట్లి చెల్లిరి కొంత
వీరగంధము మేన వేడుక నలది పూని యీటెల పోట్లి పొలిసిరి
కస్తూరి పునుగును కడువేగ పూసి కొంత
పరగంగ ధరియించె పైడి వణుకుచు రణవీథి వరిగెడివారు
జంద్యములు ఆయుధములు పెరికి ఆర్చుచు
ఆమరంగ ధరియించిరి యెదిరి
ఆయుధములను తతిగొని రౌతుల తలను ఖండించి
నందుల ముప్పిళ్ల నారసములతొ గుడ్లు వెళ్ళగ వచ్చి కూలు పీనుగులు
కత్తులు జమబాలు గండ్ర గొడ్డండ్లు బాటలుగా నరికి బారుల గూల్చి
తిమురుచు నేతెంచు ధీరులమీద భోరు కొండలరీతి పొర్లాడువారు

ఆర్భాటములు జేసి హతముగా నరికి వీర శూరుల గూల్చి యిల పడువారు
వాలాయ మవనిపై వరిగెడి వారు పీకతో పోట్లాడి యెంతయో నరికి
కయ్యంబులో గుండ్లు కదుపులో వాపోవుచు భువిని వ్రాలెడివారు
చిక్కి ఆజిలో యెదురెక్కి అశ్వాల నరుక
చయ్యన రణమున సమిసెడి వారు గుంపులై తేజీలు కూలె నా కలన
పొంత నైజాలతో పొడిచి యెదురెక్కి గండ్రగొడ్డలి పూని గజముల నరుక
దిట్టమౌ శత్రుల ద్రెంచెడివారు మట్టుగా గజములు మడిసె నా కలన
తలగ కత్తుల పోరి తరిమి పోనీక

యరనూకరాజు యత్రభూపతిని చంపుట

కాలకేతుని గూల్చి గజముల నరికి వుర్విపై నెగసియు వుర్వీశులపుడు
మారొక్కని శత్రుల మహిమీద గూల్చి చిమ్ముచు కత్తుల శిరసుల పొడిచి
కడు వేగ యరనూక కంఠీరవుండు కేడెములు కేడించి గీటుచు నెదిరి
ఆజిలో యరపతి నంతట గదిసి కదిసి భూపాలకులు కదన
చేకొద్ది తొండము చెండి కుంజరము విక్రములు
ధరపడ నేసియు దారొక్కనె రిపుని చెలగి పోటుకు పోటు చేకత్తి పొడిచి
కొలను జొచ్చిన కరులు ఘూర్ణిల్లు రెండు పోటులు నాటి రెట్టించి
నట్లు ధరను
సింగంబులును తారసిల్లిన యట్లు కదిసి జంజాలిని గాడిగ పొడిచి
చెలగంగ చెలిగిరి చేతి కత్తులతో యత్ర భూపతి కూలె యేనుగమలను

యాదవవీరులు యుద్ధమున మడియుట

సరగున యరనూక సరసుని కడను చిమ్మించి రక్తము చిందగ పడెను
యదుకులు లందరు యేనుగులను వాటమౌ పోటులు వజ్రాంగి దూరి
వుక్కుటలుగులు గాడి వురవడి నాటి వల్లవ వీరులు వొరిగెను ధరను
పాలవల్లిగ బడె బవరము నందు సామజంబుల నెల్ల చక్కగా నరికి
తిరమంచు మరుదులు శిరసు మన్నీలు పోట్లచే మడిసిరి కలను
పోటులతో చేబల్లెముల పోట్లు శిరముల నాటి

చెల్లె తిరుమందులు చెలమున పోరి తడకొని పగతుల తలలు ఖండించి
యెదురొమ్ము పోటులు యెక్కువ నాటి చింతల నర్రయ్య చెల్లె బాణముల
కైవాలి లెల్లరు కదన రంగమున మహిమీద రిపులను మట్టి మల్లాడి
మెండుగ బల్లెములు మేనుల నాటి మట్టుగా అమ్ములు మకుటము నాటి
మద గజములు తిరుమందులు మడిసె మల్లెపోయిన పెద్దు మడిసెను
వొయ్యన సరదార్ల వుక్కణగించి కలను
వల్లవులు పోట్లచే వరిగెను ధరను గొదకొని పగవారి గుదులుగా పొడిచి
సరగ రాజుల నెల్ల సమయంగ జేసి కొండేటి నారయ్య గొరకలు నాటి
పోరాడి రౌతుల పొట్టలు జీల్చి వయ్యన ధరమీద వొరిగె నావేళ
పులిముద్దు రాఘవుడు భూమిపై కోలాహలమ్ముల కొమ్ములేనుగుల
వొరిగె తొండముల్ చీల్చడించి దురమున
బల్లెముల పోటులు బలముగ నాటి గూల్చి
పందుము పెద్దయ్య పడెభూమిపైన యిటెల పోటులు విరివిగా నాటి
శంకలేకను హయసంఘమున నరికి గోవింద శింగన్న ఘోరాజి వరిగె
శరములు వాటియు సర్వాంగములను దిట్టమౌ శత్రుల ధీరత నరికి
శంభుని కొండయ్య చెల్లె నా కలను చింపి కత్తులపోట్లు శిరమున నాటి
భద్రకరుల గూల్చి పగతుర నరికి శ్రీమంతు రంగన్న చెల్లె నా కలను
బాణాలు శిరసున బారుగ నాటి కూటువ మూకల కూలంగ నరికి
గాయాల రక్తము క్రమ్మి కురవంగ గరుకైన బల్లెము గాయాలు నాటి
గాలము లింగన కైవాలె నచట గోపాలు శంకరు గూలెను కలను
పరగ రాజుల గూల్చి పయల కోనేరు మన్నీల నెల్లను మహిమీద గూల్చి
యిటెల పోట్లచే యిలపై గూలె మాధవు మల్లయ్య మహిమీద గూల్చి
గద్దరి శత్రుల కల్లుగా నరికి మాధవు మల్లయ్య మహిమీద చెల్లె
కశికంతముగ మేన కత్తులు నాటి సందు లేకను విర్గి సానకత్తులను
డాంగేయు వెంగళు కదనమున సంగము చల్లయ్య సమసెను కలను
వొరిగె శూరులు పొడిచియు సురియలు నాటి
సరిపోరి రిపులను సమరాన గూల్చి వొయ్యన ధరమీద వొరిగిరి చాల
జముదాళి పోటులు చాలగ నాటి మంచాల పాపయ్య మడిసెను కలను
సారంగు రామయ సమిసె నా కలను బండారు చంగన్న బవరమున నొరిగె

పృథివిపైశత్రుల బింకంబులణచి చండి శూరులు పోట్లు దళముగా నాటి
భూపతి పురుషోత్తం పుడమిపై వీరక్షేత్ర మనంగ యిరుమేన నాటి
నొరిగె వలురాజు పుతుని వల నిరుగదల
ఆరూఢి బలముల హతముగ నరికి మడిసిరి యాదవుల్ మరి పెక్కు గతుల
యదువులు పోట్లుచే నవనిపై బడరి
యేనుగు పతికుల యేక వీర కలను

రణభూమి వర్ణన :

కంకట గుండెలు కలిసి రక్తమున వసుధపై చెరుకులు వడి నరికినట్లు
యెండవేసిన రీతి యేకవీర పెంట చీండ్రించి నట్టుల చేతులును కాళ్లు
దొబ్బలు ప్రేగులు దొరసి రక్తమున పోట్లచే రక్తము పొంగుచు సంత
ధుమిలి పారగసాగె దొడ్డ పొర్లి పారగసాగె పొలికల సంత
రణమునను వీరకాశెలు రక్తయేరుల వెంట
వృక్షముల్ ధరమీద పడ వైచినట్లు ఆరూఢి రణమున నల్లిన జడలు
కరులుగానంబడె కలని రక్తమున శేషులవలె లేచి చెలగంగ సాగె
కుమ్మరి పేర్చిన కుండలరీతి జొత్తుగ రక్తము జొబ్బిలుచుండ
కుంభిణి శిరసుల గుట్టులదోచె నిడుదప్పి కన్నుల నిట్టూర్పు విడుచు

యరనూకరాజు భట్లకు తన అడియూరము లిచ్చి యింటికి పంపుట

కలనిలో యరనూక ఘన విశాలుండు అమరంగ భట్లకు ఆడియము లిచ్చి
కుములుచు భట్లను గుణవతుల బిలచి భట్లతో నొకమాట పలికెను రాజు:
భూనాథుడు శరీర భూషణంబులను "గుణవీర రణమెల్ల గొబ్బున బోయి
రయమున భట్లకు రాజు తా యిచ్చె అడియూర మందించు యాదవ సతికి
సవరైన మెదనూళ్లు సందెకడియాలు కొడుకు భట్టావుల గుణదీపకునకు
చిన్న సేలపులను చిలుకల వాళి వయ్యన నాచేతి వ్రాలను యిమ్ము
వంకిణి మొలనూలు వాలరి గొలుసు వ్రాలను చదువుక వల్లవపతిని

అడలకుడని చెప్పు డయలార! మీరు
తగనొప్ప భట్టాల తనయుని మీరు
ధైన్యమొందక నుండు తండ్రి లేడనుచు
గారాబు భట్టాల కంఠీరవుండు
కన్నీరు బెట్టక కడు చూడరయ్య!
బాల బుద్ధులు మాని బంధుల గూడి
యెంతయు రాజ్యము నేలగా జెపుడు"

అని యిట్లు భట్లకు నంతయు జెప్పి
కలనిలో మూర్ఛిల్లె, కదలిరా భట్లు
కడు బ్రొద్దు గుంకెను గ్రమ్మె చీకటులు
గుంపు కైపులుగులు ఘుమ్మున యెగిసె
కనుగొన చుక్కలు కనిపించె మింట.

యరనూక సీత దుస్స్వప్నమును గనుట

ఆరాత్రి యరనూక యధిపతి దేవి
భూపుత్రిని హసించు పొలతి సోయగము
యీ రూపు రేఖల యింతి యరనూక
బంగారు తరికోళ్ళ పట్టి మంచమున
పరులైన జాజులు పాన్పున బరచి
పద్మాక్షి నిద్రించె పరిచారికలతొ
కలువరేకులవంటి కన్నుల నిద్ర
చెలగియా యరనూక చెలువతో జెందె
తన విభు డేగిన తలపోతతోను
అలివేణి కలలోన నంతయు దెలిసి
యరనూక తన భర్త యేకవీరవని
పగవారితో జోరి బలెమిల్ నాటి

చెలగి కదనమున చెల్లినట్లుగను
అటు వెనుకను భట్లు నచ్చటనుండి
చెలగి అడియారమిల్ చేర్చినయట్లు
అడియారము కెదురు అరిగె యరనూక
పుచ్చుక అడియారమిల్ పొలతి యరనూక
అమరంగ గుండాన కాయత్తపడగ
పుత్రుడు భట్టాల పృథ్వీవరుండు
పనిబడి రణముకు పైనమైపోయి
తెగువతో రాజును తెచ్చిన యట్లు
కడియంగ తన విభు కన్నుల జూచి
పతిగూడి కాలగ పణతి కలగనెను

యరనూక సీత యాదవ కాంతలను పిలువనంపుట

ఆదిరి తా లేచెను అతివ యరనూక
మేనెల్ల పులకించి మెలతల లేపి
"అమ్మలారా రండి! అతిదాదులార!

కానిది కలగంటి కామినులార!
యేమిసేతునమ్మ యే మందు విధిని
పొందుగా పోరమ్మ పొలతుల బిలువ

కడువేగ రారమ్మ కాంతలతోను"
అని యిట్లు యరనూక ఆనతిచ్చినను
పరువున బోయిరి పణతుల బిలువ:
"ఆవు పువ్వులవార: ఆవులవార:
కడువేగ తిరుమందు కామినులార!
వల్లవ చెలులార! వో యక్కలార:
అతివ యరనూక మాయమ్మ
బిలచెడిని"
అందందు పిలువంగ యాదవచెలులు
కడువేగ నిద్రలు కరముల నులిమి
చేరిన దాదుల చేడెల కనిరి
'రాత్తిడి వేళను రమ్మని పిలువ
యేమి పనుండెను యరనూక చెలికి
దాదులారా: చెపుడు తరళాక్షి మాట
రాజులు లేనపుడు రాచకూటముకు
నాతులు పోరాదు నామాట వినుడు
నగరులు వదలిరా న్యాయంబుగాదు'
అని యిట్లు భామలు అడుమాటలకు
'అటులైన వినరమ్మ అది యెరిగింతు
కలగని యరనూక కాంత తా మిమ్ము
రమ్మని మమ్మంపె రారమ్మ మీరు'
'కలగని యరనూక కడు
చిన్నబోయె
పోదము రారమ్మ పొలతులారిపుడు'
యరనూక కలయన యదువంశమెల్ల
గొల్లున యందఱు కుములుచు లోన
వెలదుల మోములు వెలవెలబోయె
తామరపై నీరు తల్లడి ఏలాగు

కాంతల కన్నీరు కడవలుగ కురిసె
చిన్నబోయి చెలులు చీకాకుపడిరి
వెనుదగిలియు మంట లెగసినయట్లు
మగువలు తలపోసి మందిర మెడలి
రాగవీథిలో కాకరంతులు యెగసె
పరువులు వారుచు పలువరించుచును
గూబలు వొందొంటి గూడుచు
యెగసి
వాలాయముగ ముందు వలపోయ
సాగె
గూండ్లలో పైడికంట్లు గుబగుబ
అదిరె
నెలవు దప్పె గురుచు నెత్తురుగక్కె
అది గని అడలిరి అంగనామణులు
కడువేగ దుఃఖము కాంతలు మాని
రారమ్మ! పోదాము రమణులారిపుడు
దైవము కృపపుంచె తరళాక్షులార:
చలగ ఆపద తప్పు శకునము లైన
దైవము వయదప్పు తప్పు
గ్రహములును
వగవను పనిలేదు వనితలు రండు
ఆరూఢి తలపోసి యాదవ చెలులు
పల్లకీ లెక్కిరి పణతులందరును
తిరమందు పల్లవ తరుణు లందరును
కడువేగ నగరికి కాంతలు వచ్చె
ముదమొప్ప దాదులు ముందుగనేగి
చెప్పిరి దేవికి చెలులు వచ్చిరని

యరనూక సీత యాదవకాంతల నాదరించుట

అరుదుగ యరనూక అతిసంతసమున చెలగుచు మదిరాక్షి చెల్లెండ్ల కెల్లి
వదినెలు చెల్లెండ్రు వచ్చిన నెదిరి కడువేట్క- గంధంబు కంతమున
ఆలింగనము జేసి ఆ రాజుదేవి బూసె
భామలు నగవుచు బంగారుమేడ పక్క-ంచి బాగాలు పండుటాకులును
గూడియు వచ్చియు కూటములోకి కర్పూర విడియముల్ కాంతల కిచ్చి
పలు హేమకంబాల పందిరిలోన రాజదేవియు నుండె రత్నాల గద్దె
పరగంగ జమకాణ పరపించి పణతి ముచ్చట వార్తలు ముదమొప్పనాడి
పలువిధ ఆసనాల్ పరగ జేర్పించి కలకంఠు లెరనూక కాంతకిట్లనిరి
గొబ్బున యాదవ గోపికామణుల "రమణీమణీ మమ్ము రమ్మనుట
కడువేగ కూర్చ్ండ కాంత సెలవియ్య యేమి?
చెలగి కూర్చుండిరి చేడె లందరును అమ్మరో! జెప్పము అతివ
గంధము కస్తూరి కలిపి గిన్నెలతొ యరనూక"
దాదులు అందివ్వ తరళాక్షి పట్టి చెప్పమని యడిగిన చేడెలతోను
వదినెలకు యరనూక వరుసగా పూసె కడువేగ యరనూక కల సెప్పసాగె

యుద్ధమున కేగిన భర్త ఏమయ్యెనో యని యరనూక సీత యాదవ కాంతలతో చెప్పి చింతించుట

''నాతి పువ్వుల బంతి! నా కల్లందుల కనక! గాలము లింగ
మేనవదినె! సంగము చంగమ్మ! సారంగు రాము
పులిముద్దు రేశమ్మ! భూపతచ్చమ్మ: పొలతి పువ్వులబంతి? పుల్లాల పుల్ల!
యిలధరు సీతమ్మ! యింద్రుని పోత సరివచ్చు వియ్యము సంకుల
చంద్రుని పెద్దమ్మ! శంకరు సానమ!
మల్లమ్మ చెన్న కృష్ణని చెన్ను! చెవుల
కనక నందులన్నమ! గాంగేయ వీరమ్మ
వెంగ పందుము పద్మాక్షి! బండారు జంగ
కాంతలారా! వినుడు కలగంటి నేను చెల్లెలు వినవమ్మ శంభుని కొండ!

ఆత్మబంధులుమీరు (అంగనలార:) యిందుముఖులార: కల వినరమ్మ
అంగన లారమ్మ! అచ్యుతు కాంత! జెపుదు
గోవిందుని గోపి: గొడ్డటి కాంత భూపతి వలురాజు భూపుల జంపి
మాధవు మల్లమ్మ! మంచాల కేఁబ: తప్పక యాటెలు తాకి వీకలను
మల్లెబోయిన రాము: మట్టావు లక్క: ఘనుడవు వలురాజు క్రైవాలె వెనుక
దొంతుల జోగమ్మ: దొంతుల పోత! తెల్లవారక ముందె లెచ్చిరి వార్త
చింతల నారమ్మ: చీదర సింగ: అడియారముల నంచి యా
భాగీరథుని వెంగ: పయ్యేల కంగ: వల్లమాంబ
తూకట కోటమ్మ! మరల మారెమ్మ! తరిముత్త మొదలైన తరుణులతోను
జమ్మిల సానమ్మ: సాగి యమ్మమ్మ! అరువది యార్గురు అగ్నిరగిల్చి
పచ్చిపాల్ సూరమ్మ: పశుపతి నూక తిరుమంద కాంతలు తెగువ
వెల్లాల యెల్లమ్మ: వెన్న ముద్దమ్మ! తోడుతను
జెట్టి బోయిన కోట! జడదారి కోట: వల్లవ సఖియలు వరుస నందరును
కుందెబోయి నన్నమ్మ: మందలమాద: గుభ గుభ ముడెడి గుండాన బడిరి
ఆవుల సోదమ్మ: ఆవుల సోమ: ఆరూఢి మడిసిరి అమ్మలందరును
పగనొప్ప బంధుల తరుణులు మీరు అత్త తా కలగనె ఆ రాజు చెల్లె.
అచ్యుత వంశము అమ్మలా రిపుడు తరుణులార! నాకు తప్పదు నిజము
చెలులార కలగంటి చెప్పెద మీకు వలదన్న నావిభుడు వల్లవ రాజు
ఆత్మ బంధులు మీరు అంగన లార! పగతులతో పోర పైనమై పోయె
కొరగాని కలగంటి కోమలులార తిరుమందుల వదినె ధీవిశాలమతి
చారదు నామనసు చెదిరెవో యమ్మ పాపపు దైవము పగబూనె నేమొ
తనువు వణుకుచు నుండె తల్లడిలె పంపాద్రి నెడబాసి పణుతులారిటకు
గుండె వచ్చిన మొదటనె వచ్చె నీ బెడద
సత్పుత్రు కొదవగ సంతస ముంటి చెడుకల కంటిని చేడెలారిపుడు
వప్పక దైవము వైదొలగె నేమొ రమణు లారా! నాడు రఘుపతి తాను
కల్లగాదు వినుడు కామిను లార: పరభూమి వలదనె పల్లెకొండయ్య
ఆరుంధతీ సమము అత్త వల్లాంబ పొందుగా జెప్పెను పోవల దనుచు
యన్నంగ కలగనె యలమంచి నాడు అల్లుడు పల్లికొండ రయ బాంధవులు

తగదని పలికిన ధరణీశు డొచ్చె
రఘుపతి మాట నారస మయెనేమొ
కొమకమ్మ మాడలు కూడి వచ్మినవొ
ఘోరాజికిని బోయె కువలయ పతియు

పొలతులారీ రా తి సొందుగా
మనము
యేరీతినో వుండె నేమి సేయుదును?"

యరనూక సీత కల చెప్పుట - యాదవ కాంతలు కల విప్పుట

రాజ దేవికి తాము రమణు లిట్లనిరి
"అలివేణి యరనూక అమ్మరో!
వినుము
యేమి కలను గంటి వెవ్వరు వచ్చె
నారీమణీ దెల్పు నాతల్లి నీవు
భామరో! మనవారు పరిణానవుండ
అమ్మరో నీకింత అలకుట యేల?
మగవరో! నీకల మాతోను జెపుమా
తెలియ జెప్పుదు మన్ని తెలిసి
నట్లుగను"
ఆని యిట్లు యడిగిరి యాదవ
చెలులు
పఱగంగ కలజెప్పె పణతెఱనూక:
"మటిగి చీకటి గ్రమ్మె మగువ
దివ్వెలును"
పులిముద్దు దేశమ్మ పొసగ నిట్లనియె
"మగువ యీ దివ్వెలు మలిగి
నందులకు
భామరో నీయింటి భాగ్యము తొలగె"
"పరువగు గజనిమ్మ పడ
కలగంటి"

'పరువు దప్పియు నిమ్మ ప్రాలి
నందులకు
పరగ నీ విభుడుండె పమికి గుడారు
సిరి దప్పి రక్తాన చిదుకునో
యమ్మ!'
'పొలతులారిటనుండి పొసగ
వకయింతి
పొక్కుచు పురి వెళ్లిపోను కలగంటి'
'పురి వెడలిన యింతి పొందైన లక్ష్మి
మగువరో! తొలగెను మహాలక్ష్మి
మీకు'
'పమిడి శాలలు విర్గి పణతి దూలాలు
అదటున తునియలై అవని పై
వొరిగె
యెవ్వరికీ కల యెరిగింపు దమ్మ?'
'యెలమి చిత్తరు మేడ లిం
గూలునమ్మ'
'అంత కాలగ గంటి అతివ నా వదెన'
'మేడలు మండిన మెలగ యాదవులు
మేన బల్లెము నాటి మేదిని బొడగ
చిత్తరు ప్రతిమలు శిరిగల చెలులు

అమరంగ గుండాన అందరు బడును'
'జోకు భూషణములు జొరకొని యగ్ని
కుమిలి కాలగ గంటి కోమలులార!'
'భూపుడు నీ విభుడు భూమివై వొరుగ
తొది బడి కాలుదుర్ తోడు గూడుకొని'
'పంకిన వృక్షము పలువురు నేరి
పడనరక కలగంటి పణతులారికను'
'యేమని జెప్పుదు యరనూక దేవి
పొలతిరో! మీ యన్న పులిముద్దు మనుడు
పోరాడి శత్రుల పొడిచి వధించి
ఆలంబులో బడె అమ్మ నా విభుడు'
వినియు తా నెరనూక యిట్లని బలికె
"కట కటా రాఘవుడు కైవాలి తేను
అమ్మలారా! పతికతి భారమౌను
తరుణీలలామరో! దావాగ్నిలోను
వనర పువ్వులు బంతు లొరుసగా కాలె
యెన్నగ యీకల ఏమిటో చెపుము?"

"వినవమ్మ యీకల యరనూకదేవి!
పులిముద్దు మీయన్న భూమిపై వొరుగ
భామరో! ఏనును పతిని గూడుకొని
గుభ గుభ మండెడి గుండాన బడుదు"
పడతి తా యరనూక బంధులతోను:
'చాగొప్ప వినరమ్మ పడతులారిపుడు
పండిన పనసలు పడ కల గంటి
చెలగి యీ కల యెట్లు చెప్పుడు మీరు?'
పనిబూని దెవితో పడతు లిట్లనిరి:
'పగవారి నందర బవరము గూల్చి
పందుము వారికి బలెముల్ నాటి
చెలగ రణంబున చెల్లిరో తల్లి!'
పొక్కుచు దుఃఖాన పొగిలి యిట్లనిరి:
'చేడెగో ఏమని చెప్పుదు మమ్మ
తడవాయె మేమొచ్చి తగ చాలు కలలు
చంద్రుడు గ్రుంకెను చెదరె చుక్కలును
కుక్కుటా లెలుగెత్తి కూయంగ సాగె
వచ్చెద'మని లేచి వనిత లందరును
పైనమై వెళ్ళి పల్లకీ లెక్క.

భట్టావులరాజు గరిడిలో సాము చేయుట

ఆవేళ భట్టావులా రాజ ఘనుడు సాధన జేయంగ చనుదెంచి వేగ
పుల్లావుల పతుల భూరి గరిడిని బిర బిర చల్లడం బిగువార దొడిగి

భట్టు అడియారములను తెచ్చి యరనూక సీత కిచ్చుట

మట్టుగ ధట్టిని మరి వేగ కట్టి
గుత్తము శిరసున కుళ్ళాయి బెట్టి
గట్టిగా బరిగోల కరమున బూని
ధట్టించి సాధన ధరణి భేదిల్ల
బెట్టుగా జేయుచు పెడ చేత త్రిప్పి
ఉలుకగ ఝట్లతో నురవడి బెనగు
బరికోల త్రిప్పుచు బాహప్పళించి
ధరణిపై మల్లుల దగ పడద్రోయు
బాణాలు ద్రిప్పుచు పరవళ్లు త్రొక్కి
రాళ్ళగోతము చేత రయమున నిల్పి
అరచేతను నిలిపి అల్లటు వైచు

తొలగెను చీకటి తూర్పు దిక్కునను
రవి యుదయాద్రిపై రంగుగా నిలచె
అంతట రణము నుండా రాజభట్లు
తెచ్చిరి గురుతులు తీవ్రముగాను
చింతించి భట్టులు చిన్నబోవుచును
గృహమేడ ముందుండి గొనకొని
పొగడె
''వల్లవకులరత్న వో పుణ్యకాంత
భూసుత సరియగు పొలతి
నీ గుణము
వోహో పతివ్రత! వో పుణ్యశీల!
వేవేగ రావమ్మ యరనూక సీత!
వైరుల కెదురించి వరుసగ గూల్చి
పోరాడు శత్రుల పొట్టలు జీరి
దండి బారులనెల్ల ధరబడ జేసి
యేనుగులను గూల్చి యెరపతి
జంపి
వాటము యీడెలు వక్షము నాటి
యిమ్ముగ శరములు వీపున వెళ్ళి
వలరాజు పుత్రుండు వొరిగె
నీ విభుడు
వల్లవ రాజిల వొరిగెను తల్లి!

మన్నె సింహము పోట్ల మడిసెను
తల్లి
తేజమౌ గురుతులు తెస్తిమి తల్లి!
యన్నగ కులసతి యరనూక
పతివి
నారీమణీ! యిటు నా తల్లి రమ్మ''
అని యిట్లు భట్లు తామూర్ఛటముగను
యెలుగెత్తి పిలువంగ వినెయెర సీత
కాంతలందరు విని కటకట బడిరి
మగువలందరు దుఃఖమగ్నులైరంత
అడియారములు రాగ యాదవ
సతిని
వినుమని తో నున్న వెలది దేశమ్మ
'చెప్పితి నంతయు చెలులార మీకు
తెల్లవారకముందె దెచ్చిరి గదవె
కల యర్థమే వచ్చె కామినులార!'
అని యిటు దేశమ్మ యన యరనూక
ప్రాణేశ గురుతులు భట్లు దెచ్చిరట
పదరమ్మ పోదాము పద్మాక్షులార
అని పలికి యరనూక
యాదవసతులు
బంగారు పళ్ళెము పట్టువస్త్రములు

చెంబులతో నీరు చేడెలు గొంచు
వయ్యన యెదురేగి వనితలందరును
తత్తరింపుచు భక్తి తరుణులు తాము
యెన్నంగ తెరబట్ట యరనూక
సీత
తెరచాటున నిలిచి తెరగొప్పనంత
వుదక కుంభము పట్టి వుర్వీశుకాంత
వారికి అడియార పళికి తా్రమొక్కి
పళ్ళెములో నివాళి పట్టించె నంత
తరుణి తా్ర దిష్టిని తా దీసి భక్తి
్రమొక్కియు భట్లతో ముదిత
యిట్లనియె
'భట్టులారా! మీరు బలులెస్సయాయె
యేడయ్య యరనూక విభుడు
నా భర్త?
రాడాయె యిచటకు రాజు యేమాయె?
వాలాయముగ విభుడు వరుగగ
జూచి
వస్తిరా అయలార! వోర్వక మీరు
యెప్పుడు రాజును యెడబాయ
కుండు
తోడులు వస్తిరా ధారనట వీడి
కూర్మితో రణముండి గుణధీర
మిమ్ము
అంపెడి యప్పుడు అన్న నా విభుడు
యేమని జెప్పెను యెఱనూక
విభుడు?

ఆవార్త నాతోను ఆనతివ్వుండు'
అన విని యా భట్టులపు డిట్టు లనిరి
'నారీమణి! విను నాతల్లి! జెపుదు
ఆరణమున నుండి యంపెడు నపుడు
ఆనవాల్ తన చేతి యంగుళ మిచ్చె
భూనాథు దేహము భూషలు యన్ని
అందుక తెస్తిమి అందుకో తల్లి
బంగారము పళ్ళెము భామ తాబట్ట
కొంగు భూషలు విప్పి గొబ్బున బెట్టి
తీవ్రమె నడియాలు తెరగొప్పనంది
కన్నుల నద్దుక కలకంఠి చూచి
పళ్ళెములో సొమ్ము పచ్చి
రక్తమున
కలియ కలిపినట్లు కనిపించె నంత
బంగారు వస్తువుల్ పసిమి
బాసియును
కండువారియు రక్తకలితమై
యుండె
గొల్లున అడలంగ గోపికామణులు
తిరముగ యరనూక దేవి తోడుకొని
కుంటాల లోనికి గొబ్బున బోయి
పరగంగ బంగారు పట్టిమంచమున
హంసతూలిక పాన్పు నడియాల
నుంచి
సురటిల విసరించె సుదతులచేత

గరిడిలోనున్న భట్టావుల రాజుకు భట్లు అతని తండ్రి మరణ వార్తను చెప్పుట

కనుగొని భట్లను కాంత యిట్లనియె: 'కులదీప కుండును గుణవిశాలుండు
సాధన జేయును చయ్యన మీరు రయమున భట్టాల రాజుకు జెపుడు'
ఆనతిచ్చిన భట్లు యతివేగ బోయి గరిడిముందు నిలిచి కైవార మొసగి
'భట్టావులాధిప! వనధి గంభీర! విక్రమార్కని సమ! తీర హన్మంత!
గండరి రిపులకు గండరిగండ! చండ భాస్కరతేజ! సర్వజ్ఞమూర్తి!
యదుకూలధీశ్వర! యరనూకపుత్ర!

వినవయ్య భట్టాల విక్రమశాలి! దండి వైరులచంపి ధరమీదగూల్చి
తేజీల నాజిలో త్వరత నరికి యేనుగులను, హుల్చి యెరభూపుజంపి
యెదరున పోటులు యేకమునాటి గాయాలతో తండ్రి కడబట్టి వొరిగె
రావయ్య భట్టాల రాజసుతుండ! రాజిడు గురుతులు రయమున నంది
యెదురు జూచెడి తల్లి కెఱుగంగ జేతు భానుతేజుడ! తండ్రి పంపున మేము
పట్టుక వస్తిమి భట్టాలరాజ!'

భట్టావుల రాజు దుఃఖించుట

అనియిట్లు భట్టులు ఆనతివ్వగను విని యపుడు భట్టాల విక్రమశాలి
మాష్టీలతో సాము మరివేగ వదలి పట్టిన కోలను పరువడి విడిచి
పొలపొల దుఃఖాన పొగులుచు కంటి గ్రుక్కుచు కన్నీరు గుణధీరు

కనియె: 'యేమోయి గుణధీర! యేమి వార్తలన వ్రాలాకు దెస్తిమి వ్రాక్కుచ్చె మీకు
తేరోయి భట్లార! తెచ్చిన కమ్మ యి'మ్మని పలికిన యిలధరసుతుకు

కస్తి పడుచు తాను కమ్మనందించె వుక్తులు చదువుక వుర్వీశ సుతుడు
కన్నుల నద్దుక గద్గదికమున 'వో తండ్రి! నీకొయి వొగి
ముత్యములుగ నాతండ్రి! వ్రాస్తివి సన్ను వల్దనుచు రాజ్యమేలుమటంచు వ్రాస్తివి తండ్రి!
అరయ యీ రాజ్యము అయ్య మాకేల? బంధుల పోషించ పంపితి కమ్మ
బంధులు నాకేల? పట్టము యేల? శిలలేని పూజలు చేతునే తండ్రి!'

అని మది కటకట నడలుచు వేగ
దండి మాష్టీలను దగ్గర బిలిచె:
'జట్టీలలోనయ్య జగబిర్డు రామ:
వుక్కు బోరల గంగ: వుయ్యాల
చందు:
బాణకారీ మల్లు: బరిగెల సోము:'
అను వేగ మాష్టీల నందర బిలిచి
జట్టింతో జెప్పె భట్టాలరాజు:
'మాయమ్మ యరనూక
మానినీమణియు
పురుషుని అడియార్లు పుచ్చుకవేగ
యెదురుచూచును నన్ను యరనూక
దేవి
భేతాళునకు మ్రొక్కి వెడలె నారాజు.

యెనయంగ మాతల్లి యరనూక
సతిని
గుండాన బడకుండ గొబ్బున బోయి
ఆన బెట్టగవలె హరిహరు మీద
తల్లికి ఆనడి తగ వూరడించి
యేర్పడ రణమున కిప్పుడె బోయి
మా తండ్రిని గొనుచు మాపు
వచ్చెదను
మాపు రాకుంటెను మా యన్నలార
వుదయము కొచ్చెద నుర్వీశు గొనుచు
శంక లేదీమాట శంకరునాన'
ఆని యిటు మాష్టీల కనువేగ జెప్పి
భేతాళునకు మ్రొక్కి వెడలె నారాజు.

భట్టావుల రాజు తల్లినగరుకు వచ్చుట

కట్టిన కాశతో ఘనవేగ రాగ
గృహమేడపయినుండి కోమలి తల్లి
తనయుని రాకను తాజూచి వేగ
సంగతి గా దేవి సఖియల కనియె
'భామలారా: చూడు భట్టాలరాజు:
కడు చిన్నవోయి నా గారాబుపట్టి
గరిడి వెళ్ళింది వరు కదిలి వచ్చుటలు
కనుగొనుచుందురు గదరమ్మ మీరు
గొడుగులు తేజీలు కూడుకరాగ
అపి యిరుగడలను అందలమెక్కి
వెలయ చామరములు వీయుచు
నుండ
వైపుల చెలగుచు వచ్చు నాసుతుడు

సర్వసన్నాహము సఖులును లేరు
ఒంటరిగేతెంచి వచ్చెడి సుతుడు
తనయుని కెందైన తగు గారబములు
మురియుచు తండ్రికి ముద్దు
చూపుదురు
మురహరి దయదప్పె మురిపెంబు
దప్పె
తండ్రి లేనీ బిడ్డ తరుణి నా సుతుడు
యేమందును విధిని:
యేమి సేయుదును:'
అనియిటు తలపోయ నారాజు
సుతుడు
మోద ముడిగి వచ్చి ముందర నిలచి

తల్లికి సాష్టాంగ దండము బెట్టి. నిలచి మ్రొక్కిన చాలు నెమ్మది నాకు'
తనయుడు మ్రొక్కిన తరుణి తల్లి పల్కిన విని తనయు డిట్లనియె:
యరమూక 'తల్లి నీ గర్భాన తగనొప్ప బుట్టి
కొడుకును దీవించి కోమలెత్తుకొని తల్లికి మ్రొక్కిన తగదనవలదు
'అరయ బట్టావుల అయ్యారో! నీవు కన్నతల్లికి మ్రొక్కి కాపాడు హరుడు
అదితి వంచగనేల అబ్బురపట్టి హరిహరులకు మారు అమ్మ తల్దండ్రి
నీతోటి ఘనులును నీకన్న ఘనులు నామాట వినవమ్మ ననుగన్న తల్లి!
కనుగొని నీకును కరములు ముడువ సొరిది దుఃఖముచేత సోలుచున్నావు
వసుధీశపుత్రు యేల వ్రాలి నాతోను జెప్పమ్మ ననుగన్నతల్లి
మ్రొక్కెదవు

యరనూకసీత తన భర్త అడియారములతో సాగుమానము సేయ సిద్ధపడుట

సుతుడాడు మాటకు సుదతి పుణ్యపు నిరాడి ము త్తైదువులకు
యిట్లనియె: చేకొద్ది దానముల్ చేసెడి వరకు
'భానుని సమతేజ భట్టాలరాజ! ఘాటుగా తెప్పించు ఘనసార తరులు
అడియారములు వచ్చె కురుచగా నరికించికొని తెచ్చివేగ
అయ్యవద్దుండి పొందుగా గుండాన పొసగించు
కమ్మయు వచ్చెను ఘడియుండరాదు కొడుక
భూషలు పచ్చెను భూనాథ నుండి చాలుగా నుంచుము చముర
పొందుగ గుండము పోవలె నేను కడవలును
తనయుడా గుండంబు త్రవ్వించు వేగ పసుపు చీరను గట్టి పైనమౌ వరకు'

రణభూమికేగి తండ్రి కళేబరమును తెత్తునని భట్టావుల రాజు ప్రతిన సేయుట

పొలపొల దుఃఖించి భూపతిసుతుడు 'అడియారముల గూడి ఆయత్తపడగ
తల్లి పల్కులు విని తనయుడిట్లనియె: తగునమ్మ యరనూక తల్లి రో నీకు

అమ్మ నీగర్భము నందున బుట్టి
తండ్రి లేకను నంప ధగ్మమా నీకు?
అచ్చట మాతండ్రి అణగి వుండంగ
చచ్చెదనంటవు చాల నాతల్లి!
ప్రాణేశ్వరుని నెడబాసి నాతల్లి
భావ్యమే గుండాన పడగ వోయమ్మ!
భట్లు తెచ్చిన సొమ్ము పరగ బుచ్చుకొని
వేడుక పైనమైతెవరు మెచ్చెదరు
సతిపతులును గాల జతగూర్చు
హరుడు
పతిలేని గుండాన బడుదువా తల్లి?
యిలమీద నీ మోము విధి
యనుకొనుము
పొలతి నీగర్భాన వుట్టినందులకు
పతివున్న రణముకు పరగ నే బోయి
సీతావునకు తండ్రి నే గొనివత్తు
జోకతో యిద్దర జోడుగా జేసి
అంపెద గుండాన కమ్మరో! వినుము
తల్లిరో నన్నంపు ధైర్యము ఇంత?'

రణభూమి కేగవలదని యరసూక సీత కుమారుని వారించుట

భట్టాలరాజు తా పరగ బోవుదన
వెలది యిట్లనె మోము వెలవెలబోవ!
"కటకటా! భట్టాల: కన్నకుమార!
యెటుల బంపుము నిన్ను యెవ్వరు లేక
పగవాని రణముకు పంపి నేనిచట
యెటుల వోర్తును పుత్ర! యేతీరు
చెపుము
వరుసతో వినరమ్మ వో కాంతలార
పరగ నా పుత్రుడు పైనమైనాడు
వలదని చెప్పుడు వామాళులార
నెలవుగాదు కొడుక నిన్ననికంప
నెలకొని తొమ్మిది నెలలు నే మోసి
కనిపెంచి యీడేర్చి కడగండ్లు బాసి
కలని కెట్లంపుదు కన్నకుమార
కనుగొన కదనము కడుభీతి నొదవు
యరనూక పతిని నీ వేకవీరవని
వెరపు లేకేవిధి వెదకెదు కొడుక
సొరిది గారణమున సోలి భూతములు
మరిమరి యెదిరించి మారొక్కను
తనయ
కలనిలో మూగియు ఘనశక్తు లుండు
తరముగా దన్యులు తగభూమి
బొరగ
భూపతి మీతండ్రి భూపుల జంప
కట్టలుగా నుండు కలను పీనుగులు
కుంభిణి కరులును గూలె విలమీద
గుట్టలుగా నుండు కొండ పొడుగునను
రౌతుల తీజీల రణమున నరుక

పగ్రెవాటుగ నుండు వసుధనంతటను
అట బ్రహ్మరాక్షసులా రణభూమి
దారి చుట్టుకయుండు తరలక
యెపుడు
అటువంటి రణముకు
అయ్య నిన్నిపుడు
యేరీతి బంపుదు యెరిగియుండియును
పశిబిడ్డడవు తండ్రి భట్టాలరాజ
పోవద్దు రణముకు పోవద్దు కొడుక
బంధుల నెడబాసి వచ్చితి మిటకు
కపటనాటకధారి కిట్టడి చేసె
పంపాద్రి నెడబాసి పైనమైవచ్చి
(వొప్పుగా కలనికి వొప్పిస్తి విభుని)
పంపితిని కుమార పట్టపురాజు

శ్రీహరి దయదప్పె చేటొనగూడె
బసవన్న వరమిచ్చె బాలిక కలిగె
పాపపు దైవము పరభూమి జూపె
ఘనతగా శ్రీకూర్మ కళ్యాణములకు
పుత్రసంతత కయి పుడమీశ్వరుండు
యేకవీరాజ్ఞచే యిచటి కొచ్చితిమి
యేనుగునాథు కొండిటను తావాయె
రాజుకు, యేకవీరను నమ్మితి మిట
వద్దన పంపాద్రి వైళంబె విడిచి
వల్లవపతి దెచ్చి వసుధకు నిడితి
నాతండ్రి నిన్నంప నా
చిన్నితనయ
భూపతి శోకాన మునిగి యుండగ
పుత్రశోకము వేర పుట్టించెదవటర"

భట్టావుల రాజు తల్లికి ధైర్యము చెప్పి తన్ను దీవించి పంపుమనుట

అని యిట్లు తనతల్లి ఆడుమాటలకు
ధీరుడు తల్లితో ధీరతలు పలికె
భూనియు భీతిని బుట్టింతువీవు
పగవాని నిలనెందు పట్టి సాధింతు
మాతండ్రి పగవాడు మహిమీద
నెదుర
విడువక మార్కొని వెసవాగ్ని
ద్యంతు
పగవారు తండ్రిని పట్టిదాచినను
చలమున పోరాడి సాధింతు నేను
హత హతముగ నరకి ఆలములోను

దాడివెట్టియు కొండ దగ్ధము చేసి
పోరిలో తెగటార్చి భూపతుల నెల్ల
ఖండ్రింతు వారిని ఘనశక్తి
మెరయ
యెర్రభూపతి వైవు యెందరుండినను
వేనేగ పొలియింతు వెదకి పోనీక
తెగువ దేవేంద్రాది దివిజులు మెచ్చ
తెచ్చెద తండ్రిని తెరగొప్ప యిటకు
సోమకాసురుని జంపి సొరిది వేదములు
దెచ్చి బ్రహ్మకు యిచ్చు దేవుని
ఘగిది

వచ్చెద తండ్రితో వల్లవ తల్లి
అమ్మరో నన్నంపు ఆలము కడకు
పసిబిడ్డడని నీవు భావించకమ్మ
పసి బిడ్డడే గాడ పరశురాముండు
కార్తవీర్యుని జంపె కామధేనువుకు
చిన్నవాడని మది చింతింప వలదు
అబలవు బాలుడంచడలెదు నీవు
బాలుడై పుట్టియు పవన పుత్రుండు
భానుని కబళించి పట్టడా మున్ను
చిన్నవాడని మది చెదరనాడెదవు
చిన్నవారలు గార శ్రీ కుశలవులు
హయమును బంధించి యారాము
కెదిరి
సేనల గూర్చిరి చెలగుచు వారు
పసిబిడ్డలే గద పణతి నాతల్లి
సామెత లెంచగ చనె ప్రొద్దు చాల
అంపవే రణముకు అమ్మ దీవించి
అంపిన నేబోయి అయ్యను దెత్తు

యరసూక సీత కుమారుని దీవించి పంపుట

సుతుడాడు మాటకు సుదతి
యరనూక
గజ గజ వణకుచు కాంతయిట్లనియె
"యేమని దీవింతు యెట్లు
పంపుదును
గట్టిగా నిన్నంప కలుగదు మనసు
చంద్రశేఖరు డిటు సమకూర్చె పుత్ర
యేలాగు పంపుదు యరనూక
తనయ
యేమని దీవింతు నేమందు విధిని"
"తల్లిరో! పంపవే తర్లిపోవలెను
ప్రతిమాట లాడకు పరగ ప్రొద్దెక్కె
అయ్యపాదములాన! హరి హరు
తోడు!
నాతోడు! పంపవే నను గన్నతల్లి!
తల్లిరో! నేపోయి తర్లి రాకమును
తమక మెక్కితిపైన
త్రిమూర్తులాన!
పరమేశ్వరుని యాన! భట్టరయ్యాన!"
ఆనలు వెట్టిన అమ్మ తా జూచి
కొడుకును దీవించె కోమలి తాను :
"కోరి సంజీవిని గొబ్బున దెచ్చి
నట్టి వీరుడు హనుమంతుని బోలి
పనిబూని పోవయ్య! భట్టాలరాజ!
శంకలేకను తండ్రి సమరభూమికిని
శీఘ్రమే రావయ్య! శ్రీధరులు కృపను
భీతినొందకను కుంభిణులు శోధించి
పరిణాన రావయ్య! పరమేశ
కృపను"
అనియిట్లు దీవించి యాదవకాంత
పొమ్మని పలవిచ్చె పుత్రుని కపుడు
అమ్మ మాటలుగొని అంజలి జేసి
ధీరుడు భట్టాల ధీవరు డపుడు
కడువేగ రణముకు గదలగ దలచి

బిరుద చల్లడమును బిగువార దొడిగి
హనుమంతు కాశె తా నాపయి గట్టి
చెరుగు వీడిచి కట్టె చల్వ ధట్టియును
వజ్రంపు తళుకుల వంకి మొలజెక్కి-
భీకరముగ నందె బిరుదు కఠారి
అరిచేత బట్టుక అమ్మవద్దకును
చనుదెంచి మ్రొక్కిన జనని తా జూచి
ఆత్మలో ప్రార్థించె హరిహరు వేగ:
"సూనృత వ్రతులార!
సురదేవులార:
నా వరపుత్రుడు నా ముద్దు కొడుకు
కలనికి వస్తుండె కాయుడు మీరు

ఆదిశక్తివి గంగ! అమ్మరో! నీవు
వెంబడిపదవమ్మ యలమంచి గంగ"
అనియిట్లు ప్రార్థించి అంపెను సుతుని
అమ్మచే సెలవంది ఆ రాజఘనుడు
తేజిపై గూర్చుండి తేజంబు మెరయ
ఛత్రచామరములు చేరి పట్టగను
అందలాల్ పల్లకీ లారాజు వెంట
గొనకొని కొలువంగ కొమరుడు
వెడలె
పుల్లాల కేశవుడు పొరి హయమెక్కి-
రాజు వెంట నేగె రభసంబు మెరయ

పరివారమును వెనుకకు పంపి భట్టావులరాజు ఒంటరిగా యుద్ధభూమి కేగుట

భైరవ నరవను భట్టాలరాజు
అశ్వమును దిగెను ఆపియు రాజు
పరువడి భట్టాల భానుతేజుండు
పల్లకీ లందలాల్ పరివారము గని-
"పరిణతి రానేల పరివార మీవు
సంపద యొద్దను జతనమై యుండు
ఆడవారుండిరి అబలల తోడ
పైదండు రాకుండ ప్రజలుండవలెను
ధీరుడ! కాపాడు ధీరత మెరసి
పొందుగా యిరువురం పోనేల యనిరి
ఒక్కడనే పోవు టుచితంబ యగును
యేనుగు ప్రభుమల కేతెంచి నేను

తండ్రిని వెదకియు తర్లి వచ్చెదను
మాపొ రేపో వత్తు మరిది కేశవుడ:"
అని పల్కి కేశవు తా రాజ ఘనుడు
పఠిచరుల్ ధొరలును పరగ కేశవుని
తానెక్కి తేజిని దళముల నెల్ల
తిరుగనంపియు రాజు ధీరుడు కదిలె
భైరవునడవను ప్రళయాగ్ని బోలి
వారిధి హనుమంతు వడి దాటినటుల
ఒక్కడె భట్టాల వసుధీశ సుతుడు
తగ ధూళి పైలేచి ధరణిపై గప్ప
మంధరధీరుడై మహీధర మెక్కి
పరువడి రణమును పరికించి జూచె

దట్టమైన గుడార్లు ధర మేరలేక పర్వతమును డిగ్గి పార్థివసుతుడు
హేరాళమై యుండె ఏకవీర అని కడువేగమున వచ్చె కలను దగ్గరకు
కనుచూపు మేరను కదనము జూచి

యుద్ధభూమి వర్ణన

మనుజ సంచారము మరియేమి లేక కలనిలో వొరిగిన గజములు
దొరకొని మృగములు దొడ్డగా వుండె తరుచు
యెలుగులు పులుగులు యెసగ కరులను నుగ్గాడి ఘనులను బొడువ
వరుదులు బోరు కొండలరీతి పొర్లాడుచుండె
చిరుతలు తోడేళ్లు చేరి గుంపులుగ కన్నోజ రౌతులు కాలారి మూక
లెక్కలేని మృగంబు లెల్లడ ముసిరి పక్కర తేజీలు పరగ రాహుతులు
మనుజుల భక్షించి మరి మత్తుచేత మదిమేర తేలిక దూలెను తరుచు
చొక్కుచు మృగములు సొరిది కండలు గుండెలు కరకు
యా కలను వెంటుకలు
చప్పరించుచు రక్త జాలును ద్రావి కాళ్లును కీళ్ళును కరశిరంబులును
క్రాలుచు రొప్పుచు గంతులు వైచు నజ్జులై యుండెను నడి కల్లు లోన
చంగలింపుచు పొర్లు చలగి బోయలు చెంచులు బోరియు లెస్స
యా కలను బంతులుగా కర్లి పడియుండిరంత
కదుపులై యుండెను కదనంబు పిక్కలు డొక్కలు ప్రేగులు దెళ్ళి
నింద ప్రేళ్ళును కాళ్లును వెన్నెముకలును
వాటికి వెరవక వల్లవరాజు చెక్కలుగా నరుక శిరసు
ధిక్కరించుచు తాను ధీరత మెరసి పుర్రెలును
యిలపయి గదనము వీక్షింప సాగె కుప్పకై వడి యుండె కుంభిని మీర
కొట్టి వేసిన బొంది వెల్లి నిండినట్లు హేరాళముగను
క్రొవ్వుదొబ్బలును పీనుగు మొండెముల్ పెక్కులు
గుట్టల రీతిని కూలు పీనుగులు వుండె
దరిదప్పి వొరిగిన దళములు

మెండు

భట్టావులరాజు రణభూమిలో తండ్రి కళేబరమునకై వెదుకుట

డాసి యా బొందుల దగ్గర కొచ్చి కళదప్పి పడివున్న కాలారిమూక
వయ్యను తండ్రిని వర్ణించి చూచె పడదీసి తండ్రిని పగ జూచియును
యీ రూపు గాదిది యిచ్చోట లేదు చీకాకుగా నున్న చిక్కడబాపి
కటకట పడుచును కదిలెను రాజు వెదుకుచు తండ్రిని యెత్తి చూచుచును
ధరమీద వొరిగిన దళముల నెల్ల అందున గానక నా రాజ ఘనుడు
విడల దీసియు తండ్రి వివరించి దరికొను దుఃఖాన తల్లడిల్లుచును
చూచె పొలకలై పొలిసిన బొందుఱు దెచ్చి
చెండాడి చెల్లిన సేనల నెల్ల పొసగించి తమతండ్రి పోలిక జూచి
తర్లదీసియు జూచి తండ్రిని గనక వీక్షించి తండ్రిని యీ రూపుగాదు
పొగులుచు నా రాజు పోయి పోవుచు మగుడుచు పొక్కుచు నంత
ముందునకు తిరిగి వచ్చుచు తండ్రి తీరెల్ల జూచి

భట్టావులరాజు కనకనందుల పెంట రణములో మరణించిన మామలను చూచుట

ధీరుడై రణమెల్ల ధీరతవెదకి క్రమ్గిన విధమెల్ల మరి మరి జూచె
కనక నందుల పెంట కదిలె నారాజు వగచి దుఃఖించెను వల్లవరాజు
వీరశూరులు గూలు విధమెల్ల జూచి "తిరుమండల మామ! ధీవరులార
పంజుదాళ్ళ బిగువ పన్ని గుడార్లు వగుసగా పోట్లు మీ వక్షము నాటి
శిలలేని గుడులుగా చేద్వడి యుండె వొరిగితి రిలమీద వో మామలార
గోపాలకులు బడె గుడహార్ల ముందు శంకలేకను పోరి శరములు నాటి
కసిగంద గాయాలు కత్తులు నాటి చెల్లితిరో మామ! చెలగి యిలమీద
సమిరిన తిరుమండ్లు చందము జూచె మదయుక్త రిపులను మద మణగించి
దిగ్గజముల వంటి తిరుమండు లెల్ల

మహిని రాలితిరి యిట మామలార! మీ తోడుబుట్టువ మీనాక్షి మిగుల
మీరు వలపోయుచున్నాది వనర మా తల్లి
ధరణిశుడౌ తండ్రి దగ్గర లేడు తర్లిపోవలె మామ తండ్రిని
యెచ్చట వొరిగెనో యరనూక గొనుచు
తండ్రి అయ్యయ్యో మామలార! అయ్యను
చెప్పుడు మామలు శంకేల మీకు విడిచి
కలలోని తండ్రిని కానంగ లేను వొయ్యన మీరిట వుండిరి మామ!
యేమి తెల్పురు మీరు యెచ్చోట రాత్రి కావచ్చెను రాజు కన్పడడు''
నుండె అని ప్రలాపించుచు నచ్చోటు కదిలె

ఏకవీరపెంట రణభూమి వర్ణన

ఏకవీరాపెంట కేతెంచె రాజు కూలిన శవములు గుజ్జరి దళము
మహిని యా కదనము సరదార్లు దొరలును సామంతవరులు
మరి యెటులుండె మడిసి గుట్టలు పడె మహిమీద చాల
ఘనమైన శక్తులు కదనములోన మేర లేకుండెను మేదినంతటను
విహరించు చుండెను విపరీతముగను పెనుగుట్టలై యున్న పెద్ద తేజీలు
చెలరేగి భూతముల్ చేరి యా కలను భీకర రాహుతుల్ బిరుదుమన్నీలు
కర్కశ పినుగు కండలు మెసవి పోట్లచే రణమున పొర్లుచు నుండె
సొక్కుచు శివమాడు సొరిది దవడలు పండ్లును దండ చేతులును
యా కలను నరికిన భుజములు నల్లని యొడలు
ఢాకినీ ఢాకినీ చలగుచు కలను కడలేక యుండెను కల్లి మధ్యమున
కేరుచు నార్చుచు కేకలు వేయు కొంకులు నరికిన మోటకాలెల్ల
చిల్లర భూతముల్ చెలరేగి వచ్చి పంబ దన్నుక యుండె పారిపోలేక
యీడులాడుచు రక్త యేరులలోన తెగివడిన తలలు తేలి రక్తమున
వాటికి వెరువక వల్లవరాజు మీసాలు యెగవైచు మేటులపగిది
శూరుడై రణమున చొచ్చి పోవుచును అటువంటి రణమున ఆ రాజఘనుడు
వెదుకగా రణమును యెటువలె నుండె వెదకుచు నడచుచు యిటునటు చూచి
హతముగా నరికిన అశ్వాల బారు చీకాకు శరముల చిక్కడబోపి

బిట్టుగ తండ్రిని పేరున బిలిచె. కేళాలు గైజాలు కీలు కత్తులును
రట్టడి రణశూర! భట్టాలరాజు పొడి పొడిగా విర్గి పోగులై యుండె
అరుదుగ చూచెను ఆ కదనమును బల్లెముల్ యాటెలు బాణకిత్తులును
తేరులు సారథుల్ తెగిన గొడ్డులును కైజార్లు వంకులు కంచుటర్గెలును
పల్లకీ లందలాల్ భద్రకరులును కచ్చుపెచ్చుగ నుండె కల్లిమధ్యమున
తొండముల్ తెగి కూలె దొడ్డగుట్టలుగ బొత్తులై పడియుండె బొరి గుడహార్లు
వాగె బిగువు దప్పి వాహనంబులును చంద్ర గుడారులు చంద్రహారములు
పొర్లాడు చుండెను పుడమిపై మిగుల సమరమునను బడె సంకులముగను
మావటీల్ గూలిన మదకరులెల్ల భేరీ డమామీలు పెద్ద బూరలును
కొండలవలె తిరుగు కొమ్ములేనుగులు తుడుము నగారాలు తుదిమేర లేక
కట్టలుగా గూలి కాలారి బలము కుప్పలై పడియుండె కుంభినినంత
మిట్ట పల్లము గతి మేదిని యుండె శింగిణుల్ తరకసాల్ బిరుకత్తు లెల్ల
మందు పొగలు దాకి మరి వీరవరులు సరగ కుప్పలు గుండె సందులేకుండ
సందులు విడిలియు సమిసి రచ్చటను బాణాలు పడి దాకి బారులు మడిసి
వింటికోపులు జిబురు యినుప జీరెలు హేరాళమై యుండె యేకవీరవని

భట్టావులరాజు తండ్రిని గానక ఏకవీరను ప్రార్థించుట

కనుమేర రణమును కన్నుల జూచి యెదురు చూడుమనంటి
ఆశ్చర్యమును బొంది ఆత్మతా దలచె: యరనూకనమ్మ
"అవుర యీ ఆనిచేయ హరునికె కన్నుల తండ్రిని గనలైతి కలను
తగును మాయగప్పెనొ యేమొ మరి
నరునికి సాధ్యమా నరయ యిట నాకు
యీ రణము యేమందును విధిని యేమిసేయుదును
కంటిని రణమును కన్నులనిండ ధీరుడై నిలచియు దిక్కులు జూచి
కల్లిలో తండ్రిని కానలేనైతి పరులు నా తండ్రిని పట్టగ వెరచు
తండ్రిని దెత్తని తల్లితో పలికి యేనుగునాథు కొండేకవీరివు
కడువేగ వచ్చియు కానలేనైతి సర్వేశ! శంకర! సర్వలోకేశ!
ఆయత్తపడకుండ ఆనలు బెట్టి భూపుల గూల్చియు భూమిని వొరిగె

చూపుము తండ్రిని సురలోకవినుత
గాంభీర్య ధనుడగు ఘనుడు
నాతండ్రి
పోరాడి సమిసెను భూనాథుడిచట
వెదకిన కనుపించ డెచ్చోటనైన
కానరా తండ్రిని కలనిలో మీరు
సుందరి పరశక్తి సురులకు తల్లి
పేరభూరుడు తండ్రి యిచ్చోట గూలె
అరులతో పోరాడి హతమాయె
తండ్రి
చూపుము మ్రొక్కెద సుందరి నీకు''
అని యిటు శోకాన నడలి యారాజు
ప్రార్థించె నేకవీర్పరశక్తి నెదను

భట్టావులరాజుకు ఏకవీర ప్రత్యక్షమగుట

బెడదంపు మిడిగ్రుడ్లు పెద్ద కోరలును
నాగభూషణములు నందుల కడెము
తరుచు వీరజడలు తామరరవిక
చేత శాసపు గిన్నె సింధూర బొట్టు
పులిచార్ల వసనము పుత్తడిచెరగు
శూలము బాణము సురియలు చేత
పర్వతాకారమై పరువున వచ్చి
రాజు యెదుట నిల్చి రమణి యిట్లనియె:
"యెవరవు నీపేరు? యెవని
పుత్రుడవు?
సురలైన రణమును జూడ వెరతురు
దేవాది దేవతుల్ దేవేంద్రుడాది
వీక్షించ వెరతురు వీరులీరణము
నడిరాత్రి కావచ్చె నడికల్లు లోన
వెరవక వెదకేవు యెవరవు నీపేరు?
వివరము నాతోను వివరించి జెపుము
చెప్ప కుండితివైన చెలగిశక్తులతో
తరిమింతు వురికింతు తథ్యము
చెపుమ
నా యాజ్ఞచేతను నరుడ శక్తులిటు
యేమనకున్నారు వెరతురు నాకు"

భట్టావులరాజు ఏకవీరతో తరకవాదము చేయుట

పెళ పెళ నార్చుచు పలుకగ శక్తి
వినియును భట్టాల వీరశేఖరుడు
చెదరక నెదురగ చేరి యిట్లనియె
"గంగవో గౌరివో గద్దించి పలుక
తలనిండ జడలును త్రాడుల వలెను
మెలియించి పలికేవు మేదిని నీవు
శక్తుల మొనగత్తె చెప్పుము పేరు
తరుచు మాటలు మాని తర్లిపోవలెను

కుంభిణి నిల్చియు గుడ్లెర్రజేతు
చలగ నీరంకెల శంక లేదు మరి
హరి హర బ్రహ్మల కవతారమైన
పరశక్తిని గొలిచెడి వల్లవుల మేము
రుద్రగణాదులు రూఢిగా మెచ్చ
భద్రమౌ లింగము ప్రమథుల మేము
మందరధరు భక్తమాన్యుల మేము
ఋడుపు వెరపు లేదు జరిగి
పోపొమ్మ

పాములల్లాడగ పరువులు బారి
చేష్టలెల్లను వీడి శక్తి పోపొమ్ము
వంటరి యీకల్లి వనిత వెదకెద
తలచూప వెరతురు దానవు లెల్ల
నీకు నే వెరతున నిలిచి యున్నావు
మాతల్లి యరనూక మదిరాక్షి తాను
చిచ్చు కాయత్తమై సిద్ధముగ నుండె
యిపుడె వత్తునటంచు యింతికి జెప్పి
వెదక వచ్చితి రణము యరనూక
పతిని
కనుపడడు మా తండ్రి కల్లి
మధ్యమున''

అనియు భట్టారరాజాడు మాటలకు
చలగ యా దేవియు చలమున పలికె
''యెవరోయి నరుడ! నీవెదిరించి
పలుక
పూని పల్కెద వీవు పుట్టుక వినుము
నారూపు గుర్తించ నగున నీ కెపుడు
హరి హర బ్రహ్మాదు లంతము
లపుడు

మాతనై బెంచితి మహిమ
జెన్నొంద
యేరూపు యెరుగుడు విలలోన నీపు
అరగంగ నారూపె నవనెల్లి నేనె
గంగ మీ యిలవేల్పుగను పల్కెద
వీవు
ఆరూపె నారూప ఆలించి వినుము
సూర్యుడు చంద్రుడు సొరిది
తారలును
సురలును నారూపు సురరాజు నేను
నరులు నీ లోకము నాగలోకమును
గగనంబు దిక్కులు కలయ నారూపు
ప్రళయ వాయువు నేను పరిపూర్ణమేను
కారణం జమదగ్ని కామిని నైతి
పరశురాముడు కొడుకు
పరంజ్యోతి నేను
కలకంఠి యరనూక గారాబు కొడుక
కాంతి నిందన్క కరుణించి నిన్ను
పరవారు నైతేను పారద్రోలెదను
రాజ సుతుడ వౌట రానిచ్చి తిటకు
కాపాడి తిందనుక కరిగె నా మనసు
మన్నీల దొరలను మహిమీద గూల్చి
వొరుగుచు మీతండ్రి వొయ్యన
నన్ను
యేకవీరా యనె యరనూకరాజు
అతడు తల్చుటవల్ల నాత్మ నుప్పొంగి
కాపాడితి రణము గొలె త్తకుండ
వొరిగిన తండ్రిని నొగి బ్రదికించి
మాటలాడించెద మహి రధములను

పరగంగ తర్లితు భార్గవ పురికి అమరంగ కొలిపింతు
యేరీతి కొలిచెద వెరిగింపు'' నానంద మొంద
మనిన కడమ శక్తుల కెల్ల ఘనభోగములతొ
అను శక్తి మాటల కా రాజఘనుడు కల్పింతు కొలుపులు కల
కల కల నవ్వియు ఘనుడిట్టు విధంబునను
లనియె! తుష్టిగా భక్తులు తుదిమేర గాగ
''నాతండ్రి యరనూక నమ్మిన వేల్పు జరిగింతు నమ్ముము శంభునితోడు
నాతోడ తండ్రియు నరయ మాట్లాడ
మరి వేగ వినవమ్మ! మాతరో!
నిన్ను

ఏకవీర భట్టావుల రాజుకు తండ్రి కళేబరమును చూపుట

ఆరాజు మాటల కలరి యాశ కి ఆ చోటు కదిలెను ఆ రాజఘనుడు
కలకల నవ్వియు కడు సంతసించి: గర్భ నిర్భేద్యమౌ గాయముల్ నాటి
''పదవయ్య భట్టాల పట్ట భద్రుండ! గాలము లింగన కలనిని జూచె
చూపెద తండ్రిని సురుచిరమూ ర్తి!'' పంతము రౌతుల బారులగూల్చి
ఘనుని వెంటనిడుక కదలె రణముకు పెయ్యల కోనేరు వొరిగింది జూచె
వివరింప నారణ మేవిధముండె: శంక లేకరులను శిరములు దునిమి
మెల్లెలు జాజులు మరువము తావి శశిధరు వారంత చెల్లుట జూచె
కురువేరు దవనము కూడిన తావి మట్టుగ పోటులు మకుటము నాటి
క్రమ్మ కస్తూరి ఘనత జవ్వాజి మాధవువారలు మడియుట జూచె
ఘుమ్మను వాసన కుంభిని వెలయ తీరుగ నందర తిలకించి చూచి
గరిమెతో యాదవ గజములనంగ ఆచోటు కదలెను ఆ రాజఘనుడు
వీరులు వొరిగిన విధమెల్ల నపుడు సంగబోయిన వారు సారంగువారు
పేర్మి నేకవీర బ్రియమున జూప కనకనందుల వారు కల్లంద్లువారు
మోటకముల నరికి గొరకలు నాటి కలనిలో గూలిన క్రమమెల్ల జూచె
ఆజిలో వొరిగిన యాదవుల్ జూచి ''పందుము వారికి బల్లెముల్ నాటి

రాజువద్దను వొర్గి రావయ్యచూత
చీకాకుగను పోట్లు శిరముల నాటి
వొరిగెను తిరుమందు వరులను జూడు
జడదారువారును శంభునివారు
పశుపతి వారలు భద్రాశువారు
కూలిన గోపుల గుంపును జూడు
భార్గవువారలు పయ్యాలవారు
వొరిగిన ఘనులను వో రాజు చూడు
అందరు గూలిన ఆ చోటు చూచి
దాపట చెల్లిరి దాయాదు లెల్ల
వలపట చెల్లిరి వల్లవులెల్ల
పొందుగా భట్టుల భూనాథ రమ్ము
రాజుల నరికియు రాశిగా జేసి
పూని యీ బెలపోట్లు పొలుపుగా నాటి
పులిముద్దు రాఘవ భూపతిమామ
వొరిగినా డీతని వైనము జూడు''
అని యిటు దెలుపగ నా రాజు వచ్చి
మేనమామను జూచి మిగుల దుఃఖించె:

"తిరుమందుల ఘనుడ!
దివ్యప్రతాప!
వొరిగితివా యిట వైరుల జంపి
మేటి యీడెల పోట్లు మేనెల్ల నాటె
అయ్యకడ వరిగితివి అనిలోన
మామ
వనరంగ కుడి భుజం వల్లవపతికి
కుడి భుజము విరిగి కూలితే మామ!
బావ మరిది వీవు బంధుడ వీవు
బారులు తెగటార్చి బల్లెముల్ నాటి
అండ బాయక చెల్లి తయ్య
యిచ్చటను
తండ్రిని గనవలె తర్లిపోవలెను"
అని యిట్లు ఆ రాజు నడలగ జూచి
అనియెను యేకవీరాతని జూచి:
''అడలకు మీ తండ్రి నవనీశవరుని
చూతువు ర''మ్మన చురచురవచ్చి

తండ్రి కళేబరమును చూచి భట్టావుల రాజు దుఃఖించుట

ధరణిపై వొరిగిన తండ్రిని జూచి
యెలుగెత్తి భట్టాల
యదుకులాధిపుడు
తన తండ్రిపై బడి తానేడ్వసాగె:
"పుట్టిన తావులు భూములు విడిచి
చెల్లితి విటులను చేసెను బ్రహ్మ
కంతము రక్తము గ్రమ్మియు నుండె
పోటులు నాటియు వో కన్నతండ్రి!
కాణాచి యలమంచి కడజేసి వచ్చి
యేనుగమల చెల్లి తెరనూక తండ్రి!
యెదురొమ్ము రక్తము యేరులై పార
యీటెలు రొమ్మున విరిగియు నుండె
బల్లెముల్ నాటెను బహుగను తండ్రి
కదిసిన పగవార్ని ఖండించి వైచి
కుంభినిపై యిటు కూలితే తండ్రి
తమ్ముల బంధుల తగ నెడబాసి

యిచ్చట మరణించితే తండి నీవు
దండిగా రిపులను ధరణిపై గూల్చి
దండచేతులు నొచ్చె తండ్రిరో నీకు!
గొదకొని రాజుల ఘోరాజి గూల్చి
గొరకలు నాటెను గోపాలమూర్తి
జొత్తుగ రక్తము జొబ్బిలుచుండె
వ్రదరముల్ కడుపులో బారె
నా తండి
వాలాయము రిపుల వసుధను గూల్చి
మరఫిరంగి గుండ్ల వొరిగితే
తండ్రిరా
తొడిగిన వజ్రాంగి తుత్తురుమయ్యే
తూపాకి పోటులు దూరె నా తండ్రి
కాంతియో దేహంబు కందువారినది
పరబాణములు నాటి పారె నా తండ్రి
పుత్తడి జంధ్యము పోగులు తెగియు
చెదరి పడుండెను శరీరమందు
భాసిల్లు మెడనున్న పచ్చపతకమును
వాసిగ రక్తము వన్నెయై యుండె
పెరిగెను చొకట్లు వ్రేలి రక్తమున
కనుపించకుండెను కన్న తండ్రిపుడు
వురరము రక్తము నుబుకునుండె
వుక్కటలుగులు నాటె వుదరాన
తండ్రిరా
తండిరో! నేనెంత తల్లడించినను
తలయెత్తి చూడివు దయలేద నీకు
పలువరించినగాని పలుకవు నాతో
దళముల గూర్చుక తర్లి రాననియు
అలిగితివో తండ్రిరా అలుకేల నీకు

పలుకవు నాతోను పంతమా తండ్రి!
దండ యెవ్వరు నాకు దయలేద
తండ్రి!
యేమనకున్నావు యరనూక తండ్రిరా
పలుమారు అడలిన పలుకవు నాతో
వూరకుండుట మీకు వుచితమా
తండ్రిరా
సమరంబునను నీవు చంపగ మిగులు
పగతు రెచ్చట నుండె పలుకుము
తండ్రి!
పోరాడి రిపులను పొలియింతు
తండ్రిరా
యెంతయు తలపోయ వెరనూక
తండ్రిరా
బాలుడ నుంచితి పట్నాన నన్ను
అయ్యరా నీవెంటనే నాజికి రాగ
చెక్కుదు రణమున శత్రులనెల్ల
వీరపతివ్రత యరనూకదేవి
కేమని జెప్పుదు నే వార్త జెపవు
తాత యేల్ యలమంచి
తర్లిపోయినను
ప్రజలెల్ల వచ్చి నీ పరిణామ మడుగ
యేమని జెప్పుదు యరనూక తండ్రిరా
అల్లుడు పల్లెకొండాతురత వచ్చి
మామ యేడని యడుగ మరి
యేమి జెపుదు?
అయ్య నీ చెల్లెలు అత్త కొమరమ్మ
మాయన్న యేడన మరి
యేమి జెపుదురా

ఆవుల పోత్రాజు కర్ధాంగి లక్ష్మి కరుణ యెంతయు లేదు కన్నె త్తి గనవు
పావని శిరిదేవి బావ యేడనిన తండ్రి నీ యొద్దను తర్లక యిపుడు
యేమని దెలుపుదు యరనూక విడివెడ ప్రాణంబు యిప్పుడు
తండ్రి? చూడు"

ఏకవీర యరనూకరాజునకు ప్రాణములిచ్చుట

కలనిలో భట్టాల ఘనవిశాలుండు ముదమొప్ప రాజుకు మూర్ఛయు
కడు దుఃఖమున బల్క ఘనసురల్ వీడె
వినియు ఆజిలో పోరాడి యా రాజ
సోమవంశపు పతుల్ శూరులు వీరు ఘనుడు
కనుగొన తెంపుచే కల్లిమధ్యమున అలసి నిద్రించిన యటు మేలుకొనెను
తెంపు జేసె నటంచు దేవతావరులు కరములు నాడించి కదలె నట్టిట్టు
హరుడు విష్ణువు బ్రహ్మ యాశక్తి వురమున రక్తము వుబుకుచు నుండ
కనిరి తనయుని వంకను తాజూచి రాజు
'పలికించు రాజుకు ప్రాణములిచ్చి పుత్రుడౌట నెరింగి భూనాథు డపుడు
ముదమున సుతునితో భూపతి అదరియు పుత్రుని అక్కున జేర్చి
నిపుడు మొగము తప్పక జూచె ముచ్చట దీర
ముచ్చట లాడించుము మునిరాణి పలుచని చెక్కిళ్లు పట్టి తా జూచె
నీవు' పీపున చెయి జేర్చి విన్నవనాన
అని దెల్పి కనక రథ మంపిరి సురలు కనుగొని పుత్రుని కడు చిన్నకురులు
అని దెల్ప వినియును ఆ యేకవీర వన్నెగా దువ్వుచు వరుసతో చేత
మాయ రూపిణి శక్తి మహిమతో తనయుని తోడను తండ్రి
నపుడు యిట్లనియె:

సొరిది శరీరము జొచ్చె వేగంబె

యరనూకరాజు పుత్రునితో సంభాషించుట

"హా పుత్ర! భట్టాల అయ్యరో! నీవు యెట్టుల వస్తివి యెవ్వరు పంపె

కూడుచు మృగములు కూతలు వేయు
మేరశేకను వుండె మేది నంతటను
పీటి ఢాకల కెర్వు కిటువంటి రణము
యేరీతి వస్తివి యేడేండ్ల కొడుక!
బాలుడ నెంచక పణతి మీతల్లి
పనిబూని యెటువలె పంపె కుమార!
నోములు సుతునికై నోమి మీతల్లి
తనయ నిన్కని పెంచి తానోర్వలేక
కలని కెట్లంపెను కన్న కుమార!
పశిబిడ్డడని నిన్ను భావించు కొనక
యీ దండి రణముకు నెట్లంపె తల్లి?
బిట్టుగ శవములు పిక్కటిలు చుండు
వస్తివి బెదరక వల్లవ రాజ
మదిరాక్షి మీతల్లి మనసెట్లు కరిగె
యెంత కఠినురాలు యీ కల్లిలోన
వెరపు లేకెటువస్తి యదుకులాధీశ!
రాతి గుండియ తల్లి రణముకెట్లంపె?
ఝడుపు లేకెటువస్తి చక్కని కొడుక!
అతిభీకర రణముకు అయ్య నిన్నంపి
యెటులోర్చు కొనె నయ్య యెలమి మీ తల్లి?
కొడుక నిన్నంపియు కోమలి సీత
గుండెటు భరియించి కుదురుగ నుండె?
యెంత నిర్దయురాలు యరనూకదేవి!
కడు చిన్న బాలుని కలనికి బంపె
కలని నుండి భటులు కానంగ రాగ

కన్నీరు బెడితివో కమ్మలు చదిపి
నామీద ప్రేమచే నాయయ్య సీవు
ఆపదపడి వస్తి అబ్బురపు కొడుక!
ధరణి వై పొరిగిన దళముల జూచి
దద్దరిల్లితొ పుత్ర దాహ మొందితివో
అల్ల కల్లోలము నగు కల్లిలోన
బాధ నొందియు వస్తి భానుప్రతాప!"
అని యిట్లు రణములో ఆ రాజఘనుడు
తనయుని తోడుత దయతోడ బలుక
పరగంగ తండ్రితో పలికెను సుతుడు
"నరనాథ! యరనూక! నాతండ్రి! నీవు
వక్కడ విచ్చోట వొరిగి యుండినను
యెట్లు భరింతుము! యెవ్వరు దిక్కు!
ఆపులై వచ్చిరి హరివంశమెల్ల
సమరంబు జేసియు సమసి రిచ్చటను
నరనాథ; గనవస్తి ననుగన్న తండ్రి!
ధరణి కుమారుడై దనరినందులకు
తండ్రిని వెదుకని తనయుడు యేల?
బవరమునను నాదు భ్రాంతెల్ల దీర
యీరీతి పొడ గంటి నిప్పుడు నిన్ను
చల్లనాయెను తండ్రి సంతసమాయె
చెడ్డవి రణమని జెపుమువు నాకు
జలధిలో మత్స్యంబు చరియించునట్లు
కూర్మము గిరిని తా కుంభించినట్లు

వో అయ్య రిపులను నురుమాడుదేను
తరమైన పంపాద్రి తరలియు మీరు
తర భట్టరయ్యను వరమడిగిటకు
తనయుని నిచ్చెను తనమూ ర్తి నేన
హరివంశమున బుట్టి యవతారమైన
ఆలము కెరుతునా అయ్యరో నేను
శంక యేలను తండ్రి! చెలగి
యీ రణము
తండ్రి! నీ భుజబల్మి తద్దయు గల్గి
సమరంబు కెరతునా జననాథ!
తండ్రి!
తండ్రికి గల పగ తనయుడు దీర్చ
అవును ధర్మంబని ఆవని
పల్కుదురు
మాతల్లి యరసీత మధురాయతాక్షి
తమకము యెక్కిన తగ నాన బెట్టి
వనరంగ రణముకు వచ్చితి తండ్రి
కదనములో నిన్ను కనుగొంటి
తండ్రి
చెప్పుము పగలు నీచిత్తమునున్న
యే రాజు వచ్చెను? యెవ్వరు యెదిరె?
వేవేగ వినుపించు యరనూక తండ్రి!
పట్టుదు వేధింతు పగలు యీడేర్తు
కపటముంచకు తండ్రి
కరకంఠునాన!
యెర్ర భూపతి వంశ మెందరునున్న
మరుగు బెట్టక నాతో మరివేగ జెపుము
చంపుదు గెలుచుదు సమరంబులోన
కోటలు దుర్గముల్ కోలాహలముగ
చెటుల యేనుగుమల చిచ్చును బెట్టి
మగిడి వచ్చెద తండ్రి మరివేగ జెపుము
అయ్య నీ సెలవిచ్చి ఆంపుము నన్ను"
ఆరీతి పుత్రుడు ఆడు మాటలకు
పుత్రున కెరనూక భూనాథు
డనియె:
"అడిగితివి పగలు అయ్య నీవిపుడు
చెప్పెద వినవయ్య! చెలగ నీవిపుడు
కారు చిచ్చుల రీతి కలనిలో నెదిరి
సరిగ పోరెద పతి సమసెను
అడుగొ
ఆతని సహోదరు లతి పరాక్రములు
కనక నందుల పెంటగల తమ్ములెల్ల
చెల్లిరోయి కుమార! సేనలతోడ
యిప్పటికి రిపులు యెవ్వరు లేరు
కలడెర్రపతికిని కలిగిన సుతుడు
పేర్మి నేనుగుమల పెరుగుచు నుండె
ధీరుడ పురికిని తిరిగి పొమ్మిపుడు
యెదురు జూచును తల్లి యరనూక
సీత"
అని సుతునికి బుద్దులన్నియు దెల్పి
కొడుకు తొడను మూర్ఛ గొబ్బున
జెండె.

యరనూక రాజాదుల కళేబరములను ఏకవీర పట్టణమునకు చేర్చుట

తండ్రి మూర్ఛిలగాను తర్లింతు రథములు తడవు లేకుండ
తనయుడు జూచి అప్పుడాడిన మాటలివి తప్పరాదు"
గట్టిగా తండ్రిని కరముల బట్టి అని పల్క రాజుతో నామె శక్తులను
కన్నీరు బెట్టుచు కట కట అడలి పేరు పేరున బిల్చె యేకవీరపుడు
ధరణిపై నటువుంచి తాజూచి రాజు "శంకరి! మీనాక్షి! చండికాదేవి!
పరువడి శక్తితో పలికె నీలాగు బోరున రండు పూబోణులారిటకు
"భావింప మునిరాణి! భార్గవు తల్లి! పులిముద్దు రాఘవ పుణ్యాత్ముడితడు
పరదైవమవు నీవు పర (ం) హూని నడ్పించుడి పుష్పరథమును
జ్యోతివమ్మ! పెద్దమ్మ! చౌడమ్మ! పల్లజడలమ్మ!
ఆదిలించి బెదిరించి అయ్యను జూపి తీరైన చక్కని తిర్మందు వీరు
తడవు బల్కించితి తగునమ్మనీకు పరగ యీ యరదముల్ బరుపుడి
తద్దయు మాతల్లి తరుణి యరసీత మీరు
యెదురు జూచుచు నుండు చెంగట కూనమ్మ! చెలగ మారెమ్మ!
వేగపోవలెను కలకంఠ లారిపుడు ఘన వల్లవులును
పలుచనాయె యిరులు బయలాయె గల అందలములను కడువేగ బట్టి
దిశలు నడువుడి రాజుతో" నన శక్తులెల్ల
ప్రేమతో వేడెద యేకవీర నిను కలకల నవ్వుచు గ్రక్కున వచ్చి
రాజును బంధుల రథములపైన యేకవీరాంబయు వెలయ శక్తులును
యెక్కించి నందర వేగంబుగాను పన్నిన రథములు పల్లకీ లెల్ల
ఘన హయంబులగట్టి కడిలించు పట్టుక వైనాన పరువడి నిలువ
వేగ" అంబ తా పైనమై యా రాజు వెంట
రత్నాల పల్లకి రాజును వుంచి భట్టాల రాజుతో బాగొప్ప ననియె
యేకవీరాంబ తా వేగంబె తాను "మీ తండ్రి రథముపై మీరెక్కు
కల్లిలో గూలిన కడమ నందరను డిపుడు
భట్టరయ్య కృపను వైకుంఠ మంపి రణభేరి వేయించి రథము
"వినవయ్య భట్టాల విక్రమశాలి! నడ్పింతు"

అన విని రాజు తా నరదము యెక్కి పరువమైన మొగిలి పసుపు
జంఝూ యని రథము చలగంగ రంగుగను
తోలె వికసించు మల్లెల విరివీగు లత
అటువెన్క పులిముద్దు ఆధిపతి వాటంపు పొన్నలు వరుసను లతలు
రథము మారేళ్లు నేరేళ్లు మంచి వెలగలును
పొందుగా వుటమెగిసి భూమిపై చింతలు మామిళ్లు చిగురాకు పొదలు
నడువ తరుచుగ నుండెడి తరుల నీడలను
తిరమందు లరదముల్ తీవ్రమె రాజు రథము నిల్చె రణభేరి వైచె.
కదిలె రాజును భట్టాలరాజు దెచ్చెనని
పరగంగ శక్తులు బారులు దీర్చి గుబ గుబ లాడుచు గుంపులు గూడి
ఘనముగ నడువగ గగన మధ్యమున పరువులు బారుచు పట్నపు ప్రజలు
గల దేవతలు జూచి కడుచోద్య తము గొనవచ్చిరి ధైర్య ప్రతాపు
మందె కడమ వారరదముల్ గ్రక్కున నిల్పి
'వనర భట్టరస్వామి వర పులిముద్దు రాఘవు పొన్నల నీడ
ప్రసాదమున అందర నుంచిరి అరటుల నీడ
వసుధను జనియించె వంశ వర్ధనుడు కనక రథమున నున్న ఘనుని
యీతడు హరివంశ పృథ్వీవరుండు యరనూకు
కలియుగమున వీని కథ నిల్చు' వృత్తము నుంచిరి వృక్షమునీడ
ననుచు దీవించి భట్టాల ధీరుని తాము
మెచ్చి సురలు జన, మెలత యేకాంబ గొల్లున నార్చియు గొబ్బున కదిలె
వచ్చె భార్గవపురికి వనర తెలివార అదృశ్యమాయెను ఆ శక్తు లెల్ల
పురి సమీపంబున పొదలు పూదోట యేకవీరేగెను యేనుగుమలకు

తండ్రిని తెచ్చితినని భట్టావులరాజు తల్లికి నివేదించుట

అంతట భట్టాల ఆ రాజ ఘనుడు పసుపు చీరెను మోము పలుమారు
తల్లికి జెప్పంగ తా కదలెనచట తుడిచి
వేడుక తోడుత యరనూక దేవి ప్రక్క బరుండిన పట్టి నెత్తుకొని

ముద్దాడుచును తన ముదితల గూడి
వీణెలు మద్దెళ్ల వెలయ సన్నాయి
జతగూడి వాయించ చలగు భోగమున
ఆటల పాటల నటు ప్రొద్దుబుచ్చ
నిద్ర వేగింపుచు నీరజనేత్రి
తన విభు నెడియాలు దగ్గర వుంచి
కన్నుల జూచుచు కండ్ల కద్దుకొని
సారెకు నివ్వాళి సఖయలు పట్ట
కాంతియో సొమ్ములు కన్నులజూచి
యరనూకదేవి తా వెలదుల కనియె:
"తరుణులార! వినుడు ధరణీ
విభుండు
సొమ్ములు నెడబాపె జోడునఁ బాసె
రాలేదు పుత్రుడు రణమునకేగి
మరియు చంద్రుడు గ్రుంకె మలిగెను
దివెలు
తండ్రిని గనుగొన తనయుడు పోయె
రాలేదు యెటులొకో రమణు
లారికను
సుతుడైన రాలేదు సూర్యుడు
పొడమె"
వైడబడు చెరనూక వెలది యటుండ
కడువేగ భట్టాల కంఠీరవుండు
అనువుగ నగరికి ఆయన రాగ
చూచియు చేడెలు చురచుర వచ్చి
'అమ్మ! నీ తనయుడు యాదవ
ఘనుడు
అల్లడుగో వచ్చె నవనీశ సుతుడు'

సుతుడు వచ్చె నటన్న
సుదతి యరనూక
గద్దెపై నుండియు ఘనుని వీక్షించి
దిగ్గున లేచెను దీనతతోడ
'కామిను లారిదె కల్లిలో నుండి
చనుదెంచె కొమరుడు సరగున మీరు
పట్టుడు నివ్వాళి పై దృష్టి దీసి'
దిగ దిగ దీసిరి దృష్టి గోపికలు
నెలతలు పట్టిరి నివ్వాళి నంత
తనయుని కెదురుగా తల్లి తావచ్చె
అమ్మను కనుగొని యా రాజ ఘనుడు
తలపంచి తల్లికి దండము బెట్ట
వందనమిడు సూను వదనము జూచి
ఆదరమున తల్లి ఆక్కున జేర్చి
'తెచ్చితివా తండ్రి! దేవు నావిభుని
తివు పువ్వుల తీరును ఆచ్యుతుకేళు
పులిముద్దు రాఘవు భూపతి మరిది
అందర రెచ్చితవయ్య నా కొడుక!
వలురాజు పుత్రుండు
వరవిక్రముండు
యెచ్చోట నున్నాడు
యరనూకరాజు?'
తల్లి పల్కగ విని తనయు
డిట్లనియె:
''అమ్మరో! మాయయ్య అరులతో
పోరి
అలసి నిద్రించిన ట్లవనిపై వొరిగె

మరియు సీతోడు తిరుమందులు
మువురు
రణమున పోరాడి రణభూమి వొరుగ
వారిని తండ్రిని వనర దెచ్చితిని
చూతురు పదరమ్మ
సుదతు లందరును''

అనిన కుమారుని హర్షించి తల్లి :
''భట్టర పరమేశ వరపుత్రుడవుగ
అందర దెచ్చితి వనినుండి యిటకు
భట్టాలరాజ! నా భాగ్యము పండె
జగమున సిపాటి జనులెవ్వరుండు?''

యరనూకసీత భర్త కళేబరమును చూడవచ్చుట

అని యిట కొమరుని హర్షించి పలికి
మగువ మాటాడుచు మరి వేగ వచ్చి
బంగారు గద్దెపై భామ కూర్చుండి
దాదులు పెట్టంగ ధరియించె నగలు
పట్టుచీరెను గట్టి పణతి యందివ్వ
వామాక్షి నడుముకు వడ్డాణమిడియె
పశిమించు కడియముల్ పద్మాక్షి
కపుడు
బాగొప్ప పాదాల పణతులు యిడియె
తతిరాకుబోడి యద్దము చేతనంది
నిరజనేత్రియు నీడ తాజూచె
కామిని తన రూపు కడు
వేడ్కజూచి
కలకల నవ్వియు కామిని పలికె :
"మునుపటి కన్నను ముదమొప్పె
రూపు
కడువేడ్క జూడుడు కామినులార!
పోరులో నా భర్త పొలిసిన వెనుక
చేటుకై యిటులుండె చేడె నారూపు
మదనవల్లభు డట మారేళ్ళనీడ

కొలువుండె పోదాము కోమలులార!
అతివలార! పదుండు ఆలస్యమేల?''
నారీమణియు పల్కి నాతులందరును
కలకల ధ్వనులను కదలి రందరును
అటువెక్కి తిర్మంద తతివ లందరును
అథిపుల గన్గొన ఆయత్తపడిరి
పుత్తడి బొమ్మల పోలినయట్టి
రమణులు యరనూక రమణి
తోడుతను
వీరుడౌ తనయుడు వెంటను నడువ
వనితలందరు వచ్చె వనములోనికిని
చూచెడి ప్రజలెల్ల చుట్టుక రాగ
తరలాక్షి తన విభు దగ్గర జేరి
'చూడుడు నా విభు సుందరులార!
పరగ శాలలో నిద్ర పరత నొందినటు
చల్లని నీడను సరసత నుండె
నే వచ్చు వెరుగడు నేడు నా విభుడు
ఆజిలో పోరాడి అలసెనో లేక
పలుక లేకుండెనో పణతులారిపుడు
రక్త పచ్చడమెల్ల రక్తమున తడిసె

పట్టుక రారమ్మ పట్టు పచ్చడము
తనువునంటున్నది తడిసి రక్తమున
మెల్లన దీయరే మేను నొవ్వకను
పట్టు పచ్చడమును పై చారకప్పి
తన విభు మోమును తరుణి వీక్షించి
గంధము కస్తూరి కలిపి దెప్పించి
కడుభక్తి నెఅనూక కధములనంది
పొలతి గాయములకు పూసె
నిండుగను

యరనూక సీత వలపోత

తరుణి విభుని వద్ద ధరణి గూర్చుండి
ముఖము తప్పక జూచి
ముచ్చటలాడె
భామ విభుని తోడ భాషించె యిటుల:
"యేమయ్య ప్రాణేశ:
యరనూకరాజ!
మనవిని వినవైతి మరిమరి దెలుప
జగడము వద్దంటి సర్వధా మనకు
యెరుకుల విడుమంటి విను
ప్రార్థనంటి
వినవైతి నా మాట యిటులాయె
కడకు
పోరుకు వలదంటి పోతివి వినక
పగవద్దు పంపాద్రి పదమంటి రాజ:
హితులతో యలమంచి కేగుదమంటి
తమ్ముల్ఁగననైన తర్లవు పురికి
పరిణాన బాలుల పంపాద్రి పంపి
కన్నవారలతోడ కలుపవు సుతుల
అన్నదమ్ముల బాసి అరుదెంచి
యిచట
పగబూని వొరిగితి ప్రాణేశ! నీవు
పంపాద్రి నెడబాసి పరభూములొచ్చి
పరులను ననిగూల్చి పడితివి కలను
యెరుకులు నీ పాలి యెములైరి
నాథ!
పరిపరి దెలిపితి ప్రాణేశ: వినవు
వషము పోట్లుచే వల్లవరాజ:
వసుధను గూలంగ వ్రాసె నా
బ్రహ్మ?
మెడచుట్టు రక్తము మెత్తుకవుండె
కడు దేహమెల్లను కందువారినది
బల్లెము పోటులు బాటలై యుండె
భట్టరస్వామి నీపాల లేడాయె!
యలమంచి గంగ నీ వెంబడి రాదు
తగ యిలవేల్పెటొ దాగెనో నాథ!
కలకల యెడలేక కాయుదు ననిన
పాపపు గంగ నీ పాల లేదాయె:
యమురాలు యేకవీ రెంబడించినను
యేనుగుమల గూలి తెరనూకరాజ:
వాపోవు బిడ్డల వారించవేమి?
దయలేక యున్నావు ధరణీశ: నీవు
పసిబిడ్డ లెల్లరు పలువరించెదరు

యెవరికి వొప్పింతు యేమి చెప్పవుగ
మల్లటించెడు సుతుల్ మాటాడవేమి?
తనయులపై భ్రాంతి తలకె నారాజ?
నేరేళ్ళ నీడను నిద్రుంచుచుంటి
యెటులోర్చుదును నాథ! యేమి చెప్పవిక
మెత్తని పరుపులేక మేనెల్ల నొవ్వ
ధర పండి యుంటివి తరువులనీడ
తరముల బంధువుల్ ధరణి జనులును
వగచుచు నుండిరి వారిని జూడు
జాగాయె పలుకవు బాలుల జూడు
మనసెట్లు కరుగదు మనుజేశ నీకు!
బాలలకై రాగ పరభూమిలోన
సరవి భట్లరుస్వామి సంతాన మిచ్చె
రవధూళి నీమీద రాలియున్నదిగ

పొలయెండ నీమీద పొలసెను రాజ!
ఆలమున కేగిన యాదవు లేరి?
కొలిచెడి పరివార గోపాలు లేరి?
సరగ నీవెక్కెడి స్వారి గుర్రమును
వైరులు చెక్కెరా వల్లమ్మ తనయ!
ఘోటకా లేమాయె? గోవు లేమాయె?
భూనాథ వస్తివా పుత్రునివెంట
తగు బాంధవులు యెల్ల ధరణిని గూల
తగదక్క వస్తివా వలుదాజపుత్ర!
ధరణీశ! నీవెంట తర్లి రాననుచు
పలుకవా! యేమయ్య! ప్రాణేశ!
నాతొ మేలాయె పలుకవు మేదినీశ్వరుడ!
కడలి వచ్చెద నేను కడుప్రొద్దు లేదు
భూనాథ నేబోయి భువిజనులెల్ల
సరవిని జూడంగ చనుదెంతురాజ!"

సాగుమానము చేయుటకై గుండమును త్రవ్వుడని యరనూక సీత ఆజ్ఞాపించుట

తదయక విభునితో తగ ముచ్చటాడి
చయ్యన లేచెను సఖియ్యరనూక
ఆవు పువ్వుల వెంగ, అచ్యుత లింగ,
పులిముద్దు దేశమ్మ, పొలతు లందరును
తెరగొప్ప నాథుల తిలకించి చూచి
"ఏమయ్య వోబ్రహ్మ! యిటుల ప్రాస్తివిగ

మహియెంచ తరమౌన మన కింతజేసె
పదపద" మంచును పణతు లందరును
పంచ వాయిద్యముల్ పరువడి మ్రోయ
తామర చెరువుకు తర్లిరి వేగ
కనుగొని ప్రజలంత క్రమ్మిక రాగ
సుతుడును తోడురా సుదతులెల్లరును

శీఘ్రమమె వచ్చిరి చేరి కాంతలతొ
కనుగొని భూమికి కరములు మొగిచి
భాషించె యరనూక భక్తితో నిలచి
"శివశివ! మహదేవ! త్రిభరక్షకుండ!
హరహర! శరణార్థినయ్య!
మహదేవ!
తరులును గిరులును తగ సాగరములు
నదులును నిధులును నన్ని జీవులను
పొందగా కుక్షిని పోషించు దేవ!
నను బ్రోవు దయతోను నాథుని
జేర్చు"
అని వేడి వుప్పర్ల నచటకు బిలచి
చాలిన వస్తువుల్ సకలము నిచ్చి
"అన్నలాతా! గుండమును
వేగమునను
త్రవ్వుడు వేగమె తగ ప్రొద్దు లేదు"
అని పల్క వుప్పర్ల నంపియు మగిడి
తన కుమారుని బిల్చి తరుణి
యిట్లనియె

"కట్టెలు దెప్పించు గ్రక్కున బోయి"
తల్లి పల్కగ విని తనయుడు లేచి
పరగంగ పరజనుల్ పట్టపు ప్రజలు
పరువడి వనికేగి భట్టాలరాజు
మంచి గంధపుచెట్లు మరి
యే పెతరులు
తగు పెను మద్దులు తరులు పట్టించె
తామగ చెరుపుకు తరువులు దెచ్చె
కురుచలుగా నర్క కూర్చె యే పెలును
తరిగించి గుండాన దాపిరంతటను
మంచి గంధపు తరుల్ మరి
చందనములు
గుగ్గిలం త్రుళకులు గుండాన గూర్చి
పుణ్యాహవాచనం భూసురుల్ చేయ
అగ్నిని గొనివచ్చి నట వుంచి రంత
ఘన తైలకుండలు కడను బెట్టించ.

భట్టావులరాజు తండ్రికి దహన సంస్కారము చేయుట

పతి నందలము సతి పట్టించెనంత
స్వారిబోయిన రాజు చనుదెంచినట్లు
కాలిచెడి పరివార గోపాలపరులు
దొరలును మన్నీలు తొలగక రాగ
త్రేపెల్చె తుపాకులు పెట్టుగొల్పగను
భేరీ డమామీలు బిరుదు వాద్యములు
ఆరూఢి త్రోవగ నవని ఘూర్ణిల్ల

శీఘ్రమె తెచ్చిరి చెరువుదగ్గరకు
అందలమున రాజునవనిపై దించి
భూసురుల్ తగు క్రియల్ పూని యొనర్ప
గోవుదానము లాది కోరినవెల్ల
భట్లకు ద్విజులకు పరివారములకు
కామధేనువువలె కామితార్థములు
కరుణతో నిడి విభు కణకులపైని

సుదతి తా పెట్టించి సుతుని కిట్లనియె
'రావోయి నా పుత్ర రాజశేఖరుడ
తనయుడ మీ తండ్రి తలచిచ్చు పెట్టు'
అమ్మ పల్కగ సుతు డల్లనబోయి
జలము మట్టి పాత చయ్యన నుంచి
కడవ భుజము బెట్టి గ్రక్కున వచ్చి
కౌరవి చేతను బూని గొబ్బున తాను
దీనత ముమ్మారు తిరిగి తా వచ్చి
కౌరవి తలక్రిందిడి ఘొల్లున అడలి
భుజమున కడవిడిచి భూమిపై వరిగె
పుత్రుడు అడలంగ పొలతి యరనూక
అడలేటి తనయుని అక్కున జేర్చి
కన్నీరు దుడుచుచు కడువూరడించి
'రాజాధిరాజ యదురాజకుమార
నాయనా ఆడలకు నాతండ్రి నీవు'

యరనూక సీత సాగుమానమునకు ఆయత్తపడుట

తన సుతు నిట్టుల తగ గారవించి
కదలెను యరనూక కాంత వేగంబె
పొగులుచు యదువులు బోరున అడలె
ఆవుపువ్వుల తిరుమ, అచ్యుతకేఱువు,
పులిముద్దు రాఘవు పొందుగా దించి
వరుసగా గుండాల వారిని వుంచి
తగు ప్రియలొనరించి తగువారి వలన
కణుకులు రగిలించి కదలి రందరును
నియమొప్ప నా సతుల్ నిమ్మలనీడ
పన్నించి తమకాలు పరువున వచ్చి
రాజశేఖర కాంత రమణి యరనూక
పన్నిన తమకము పణతి తాయెక్కి
ఆటపాటల వారలందరు వేగ
తమతమ విద్యలు తగులీల దెలుప
జతగూడి వాయించి సరసవాద్యములు
పాత్రధారులు పొడుచు
బహువిధంబులను
వివిధ గర్మనెరయ విలసిల్లెనచట
పట్నాల పల్లెల ప్రజలెల్ల గూడి
బారులు గట్టుక ప్రజలెల్ల వచ్చి
కనుగొని యరనూక కాంత నెల్లరును
అలివేణిని చూచి నన్ని దిక్కులను
అతివలు యిరుగడ ఆకుచుట్టివ్వ
తమ్మపడిగ చేత తరుణులు పట్ట
కడిగి వింజామరల్ కాంతలు విసర
వల్లవ తిరుమంద వనిత లందరును
తత్తరపడుచును తమకము చుట్టు
పొగులుచు నిలిచియు
పొలతులుండగను

యరనూకసీత కూతురు నాగమ్మకు చనుగుడిపి ఊరడించుట

పొరిపొరి నాగమ్మ పోరుపెట్టుచును
తల్లికి చెయి చాపి తరుణులవద్ద

అలమటింపుచునుండ అతివెలుదెచ్చి తనర పోషించెడి తరుణులు
'అమ్మ! నీ కూతురు ఆకలి గొనెను యెవరు?
బాలకు చన్నివ్వు భాగ్యపుతల్లి!' యెవరికి వొప్పింతు! నేమందు విధిని
అనుచును కూతును అమ్మకందివ్వ యెవ్వరు జూతురు! యెవరు
కూతురు నాగను కోర్కె నెత్తుకొని బెంచేరు!
చెక్కిళ్లు దుడిచియు చెలగి ముద్దాడి గారాబమున బెరిగె ఘనముగా బుట్టి
చనువుగ యరనూక చన్నిచ్చెనంత కడ తల్లిదండ్రిని కరువు జేసికొని
''తనివిడీరగ కుడువు తల్లిరో! నీవు దరిలేని సుతలై రి తనయరో! మీరు
యెడమాయె కూతురా! యేల అమగ ముత్యపు చిప్పలనెడి సీ కనుల
చూచెదవు తీరుగ కాటుక దీర్చువారెవరు?
పాపపు దేవుడు బాపెనే తల్లి! దేవుడు యిటుజేసె దిక్కేది యికను''
పసికూన! నాచిన్ని బాలనాగమ్మ! తల్లిచన్నుల పాలు తనివిగ గుడిచి
కన్నుల నీళ్ళిడి కడు చూచెదేమి! అమ్మయెదనుండి ఆల్లాడసాగె
యెన్నడు పొగులవు యేలనే తల్లి! ఆల్లాడు తనయను ఆతల్లిజూచి
గండు తుమ్మెదవంటి ఘన కురులకును కూతుని చెక్కిళ్ళ కోమలి చేత
సారెకు జలమార్చు సఖియలు నుండె తడవుగ నులుముచు తరుణి
పోరును మాన్పేటి పొలతు లుండిరిగ ముద్దాడి
రమ్మని చన్నిచ్చు రమణులు నుండె ''సంతోషమాయెనా చక్కని
చక్కని నాతల్లి! సఖియ నాగమ్మ! తనయ:
తల్లిలేదని నీవు దైన్య మొందకుము తీరెనా రుణమెల్ల దేవుని యాన!
తలిదండ్రి లేరని దగ్గరదీసి ఆపద యెరుగవు అలరుచున్నావు''

యరనూక సీత తన బిడ్డలను పెంచుమని వదిన పుల్లమ్మను కోరుట

అని యిటు తలపోసి యా రాజకాంత "యిలధరు నార! నా యీ ముద్దు
తమకముకుండియు తరుణుల బిలచె సుతుల

యిచ్చెదగొనరమ్మ! యీడేర్చరమ్మ!
భార్గవసతులార! భద్రాళులార!
బాలల పుచ్చుక పాలించరమ్మ!
పయ్యావులవార! పందుములార!
యిచ్చెద బాలల యీడేర్చరమ్మ!
గాంగేయుని వార! కల్లందువార!
కన్నబిడ్డల నిత్తు కని పెంచరమ్మ!
కనకనందుల వార! కరుణతో మీరు
ఆదరించుడు సుతలనందుక మీరు
మల్లెబోయిన వార! మాధవులార!
బాలల చేకొని బ్రదికించరమ్మ!
కొండగొడుగు వార! గోపాలువార!
కొమరుల యిచ్చెద గొబ్బున గొనుడు
పచ్చిపాలావార! పశుపతి వార!
పొందుడు బాలల పోషించరమ్మ!
మట్టావుల వార! మదిరాళులార!
సిరి బాలల నిత్తు చేకొనరమ్మ!
శ్రీధరు వారలు! చింతల వారు!
కడు బాలలను యిత్తు కడతేర్చరమ్మ
జడదారు సతులార! శంభునివార!
తల్లిలేని సుతల దరి జేర్చరమ్మ!,,
ఆరీతి యెరనూక అతివల బిలువ
వల్లవ తిరుమందు వనితలు యెల్ల
తమకము దరినిల్చి తరుణి కిట్లనిరి
''ఓ యమ్మ! వినవమ్మ!
ఓ యెఱనూక

అతివల కేరికి అర్భకు లివ్వ
హర్షించి యుండరు అర్భకు లమ్మ?
బోధించి యెత్తిన పోరు చేసెదరు
పూబోణి కిప్పించు పుల్లమ్మ సతికి
యితరుల కైనను యిమ్మదరు
సుతలు''
మగువల మాటలు మరివేగ దేవి
తరుణులందరు విన తగ నిట్టులనియె
"నాతిరో ! పుల్లమ్మ! నా మేనవదినె!
పుచ్చుక బిడ్డల పొలతి యీడేర్చు
రాజ మారుగ జూడు రాసుత తల్లి!
అమ్మ! నీ కూతురు అతివె
సూరమను
భట్టాల పతికిచ్చి పరిణయమొనర్చు
సుదతి నాసుతుడు సుతుని
కేశవుని
తోడుగ బెంచియు దొరలను జేయు
నామారుగా పెంచి నాగమ సుతను
తరుణి నీ పుత్రుకు తగ పెండ్లిజేయు
సరియని పుల్లాంబ సంతసించగను
పరగంగ యరనూక పణతి నాగమను
పొందుగా ముద్దాడి పొలతి పుల్లమకు
యిదొ ఆని అందిచ్చె యింతి
యరనూక
బాలల నొప్పిచ్చి భామ తా నడలె
ఘోరున నడలిరి గోపకాంతలును

యరనూక సీత బిడ్డలను భక్తిరన్న కప్పగించుమని చెప్పుట

ఆదట యరనూక అడలుట పూని కదులుడు యలమంచి కరకంఠు
కనుగొని పల్కెను కాంతల తోడ: వెంట"
"సఖియలార: కుమారుడు పలికిన యరనూక పడతి మాటలకు
శంకరమూర్తి పణతులందరుగూడి భామకిట్లనిరి:
పరుసవేది జడల బంధించు గురుడు "కోమలి యరనూక గురుతెట్లు
పర్వత మల్లప్ప భక్తుడై పుట్టె తెలియ
భక్తుని చేతికి బాలల యిచ్చి యెటుల గుర్తింతుము యదు
పదుడు భక్తుని వెంట పంపాద్రి జంగమూర్తి
వేరుపుటకి పంపాద్రి నెడబాసి పైనమైనపుడు
యలమంచి కేగుడు యాదవులంత బాలుడుగా నుండె పశుపతిమూర్తి
నెలవుగాదీభూమి నేర్పున విడిచి యెవ్వరి నెరుగము యెట్లిత్తుమమ్మ"

యరనూక సీత భక్తిరన్న గుర్తులు చెప్పుట

ఆమాట కెరనూక అప్పు డిట్లనియె; పరమేశ్వరుడు వచ్చి పార్శ్వము
"అమ్మలారా! వినుడు నిలిచి
యదుజంగమూర్తి గోడెడు వీభూతి గుండము మీద
భూతేశు గురువున పోలికల్ దెలియ అయ్య తాచల్లిన అందరు జూడ
గురుతులు పరికించి గురుతు పొలిసిన గుండాన పొగ తెలికెగయు
చూపుమని నందులు పల్కెను నాల్గు దిక్కులను
ఆనవాల్ భక్తుని అడుగుడు మీరు ధారుణి కంపిల్లు తరువులు కదలు
పొసగ గుండమువద్ద పొన్న యేకధ్వనిగ గంట లెలమిని మ్రోయు
లున్నవిగ అవి మీకు గుర్తులు అమ్మలారపుడు
తియ్యని మామిళ్ల తీగె మల్లెలును బాలలు మీరును భక్తుని వెంట
కమలచెరువు చుట్టు కమ్మికనుండె కదలుడు యలమంచి
కన్నె కొలను బావి గట్టున వుండె కలకంఠులార!"
నాలుగు మూలల నంది మూర్తులును

యరనూక సీత దాన ధర్మములు చేయుట

పరగ గుర్తులు చెప్పి పణతి
యరనూక
కడువేగ దెప్పించె ఘనవస్తు తతిని
గోవులు వస్త్రముల్ కొరలేని ధనము
రాసులు బోయుంచి రమణి యరనూక
కొల్లగా ద్విజులకు కోరినవెల్ల
దానములిచ్చెను తరళాయతాక్షి
మగువలు యిరుగడ మరివేగ నిలిచి
పలికిరి యరనూక పణతితో నపుడు
తరళాక్షి యరనూక తమకము
దగుము
కూటమునకు నేగి కూడి రావలయు
నన దిగి స్నానము నతివ యొనర్చి
తన తోటివారితో తర్లె కూటమకు
వనితలు వచ్చి దివాణము చొచ్చి
సఖియలు కూర్చుండె
జముకాణమునను
తాళబీగములను దాదుల కిచ్చి
దాదులతో చెప్పె తల్లి యరనూక
'యెరుగడు తనయుడు వెలయ
బాలుండు
ఘనవస్తువులు కనకాంబరములును
వుండె పదిలముగ వుండుడు మీరు'
అని యిటు దాదుల కంతయుదెల్పి

చిత్తర్వు ప్రతిమల సిరిగల చెలులు
శీఘ్రమె వచ్చిరి చెలియ లందరును
పొంగుచు నుబ్బుచు పొలతు
లందరును
పొలుపుగ నీరాడి పొన్నల నీడ
పుష్పపు గంధము బోటులు గొంచు
సరగను దేవిపై చల్లిరి తాము
పసుపును గుంకుమ పణతులుదెచ్చి
వరుసగ దేవిపై వనితలు చల్లె
అంగరంగము భోగమాట పాటలును
ఘనముగ జేయుచు క్రమ్మిక రాగ
తరుణులు వచ్చిరి తరువు నీడలకు
కనక గచ్చురుగుల కాంతలు వుండి
ప్రజల నందర బరాబరులు చేయించి
కనకపుటరుగున గౌరిని నిలిపి
పదివేల చేటలు పరగమాడలును
పదివేల చీరెలు పరగ భూషలును
చాలగ దెప్పించి సఖియ యరనూక
గౌరినోమును నోమి కథయెల్ల
వినియు
పొందుగా బ్రాహ్మణ పొలతుల బిలచి
సఖి పంచిపెట్టెను సకల వస్తువులు
చీరెలు రవికెలు చెలువుగ నిచ్చె
చూచెడి ప్రజలకు సుదతి యరనూక

యరనూక సీత సొగుమానము

అటు వెక్క యరనూక అందరికి అయ్యా! నీవే దిక్కు
మ్రొక్కి అవతారమూ రి!
పట్టుచీర విడచి పసుపు చీరగట్టి పరువడి వచ్చిరి ప్రజలంత చూడ
వసర పూబంతులు వయ్యన జుట్టి దేవ వనెకొని తేజస్వరూప
కదలె గుండమునకు కాంతల ,ూడి మేదిని సత్యము మెచ్చుగా నిలుపు
ఫణతులు గుండముల్ ప్రదక్షిణించి అయ్యారో! నీయందు ఐక్యము
సురులను ప్రార్థించె సుందరి తాను జేయు''
''భక్తుడు వచ్చిన పరగ సురులార అని వేడి నిమ్మ పండ్లద్ద మందించి
ధరణిపై పల్కుడి తలగక మీరు'' అతివ చమురుకుండ లమర
అని యిటు సురులను ఆమె పుష్పములు
ధ్యానించి గొప్పగా యరనూక గుండాన వైచి
చప్పున కట్టెక్కె సఖి యఱనూక అతివ తాభక్తితో నగ్నికి మ్రొక్కి
గుబగుబ లాడుచు గొబ్బున నగ్ని ''అమ్మలారా! దీవె నందుకొండనుచు
మింటి పొడవుసాగి మెలగుచునుండ ఆ చంద్ర తారక మవని వర్ధిలుడు''
భక్తితో నగ్నిని ప్రార్థనజేసె ప్రజలను దీవించి పణతి యరనూక
''దేవాదిదేవులు స్థిరముగ నీవె వెసబారి దూకెను యరనూక దేవి
సర్వజగము నీవె జలధులు నీవె గుప్పున యరనూక గుండాన బడగ
తృణ కాష్టములు నీవె తుదమొదల్ మువురు తిర్మంద స్త్రీల్
నీవె మొగి చిచ్చుబడిరి.

★

అనుబంధము – II

యర్రయ్య తరకవాదము

గంగ ఆలమందలను చెదరగొట్టుట

చేరి గోపాలకులు రాజు సేవలు చేయంగ
ఆరూఢిగా గొలువంగ అమరుల తల్లి
అందెలు మువ్వలు అతిఱన్న సరములు
[పొందు] యైన ముత్యాలు భూషణంబులును
కంకణంబులు పన్నెగాజులు వడ్డాణము
శంకరు సతియైన జాన్నవి గంగ
యేడేండ్ల పాయమున యర్రయ్య యెదుట
ఆరూఢిగా నిలచె ఆవులమందలో
పసుపు వన్నెల రవిక పట్టుపుట్టము గట్టి
అసురుల సంహారి.....గూచె
గంగ ఆర్భటములు కూడవు ఆవులు బెదిరెను
చెంగు చెంగున యెగిసె సలుగుదెడ్లు ముంగల
[గుంటి] గంగ యెర్రి కూతలు కూసె
కోటివేల ధేన్వాలను గొబ్బున మలిపెను

కయ్యాలుయేంటి గంగ గాతకొని అరిచె
పెయ్యలు బెట్టురికి బెదిరిపో సాగెను
దిక్కులు నాలుగు తెరుకట్టె గంగ
యెక్కడ జూచినా యే సందు లేకుండ
పారుజాత పుష్పాలు భామ యెగజల్లె
యేరువమ్మ డాకలకు యెద్దులు బెదిరెను
యెక్కడ జూచినా యేకకూతలు కూసిరి
అక్కడ నిజరూపు ఆయెను గంగ
మరివక వింతగాను మైకూతలు గూసెను
యిది యేమి సోద్యమని యాదవులు యరగందిరి
సురుకు బాణంబులై..... రామ్లై
కరికరి కోపమున గంగ కవులావులగూసె
దిరుణి నుండి ఆవులు తెప్పలు వీడి చేరె
మాధవుని కవులావులు.....
పోకుండ కవులావుల పొర్లగూచె
గంగ ॥౧॥

యర్రయ్య గంగను నీవెవరవని ప్రశ్నించుట

కన్నుదీపమున యర్రయ్య
గంగవంక జూచె
వెన్నూని తమ్ములతో వేగంగ వచ్చె
బెజవాడ పెట్టుకాడ పెయ్యల
యర్రయ్య
యింతితో యెదిరించి యిట్లగని
పలికె:
"మాయకూతలు గూచేవు
మా మందలోను
కోయవారి పడుసువో; గొబ్బున
జెప్పుమా?
వూరికె వుండమందే నువ్వు
చెవ్వకానుకులు
యెరికివారి పడుసువో?
యేమి నీకులము;
రంతులు చేయుచు
గంగగంతు లేసేవు
యింతిరో నీపేరు యేమందురమ్మ;
కంతను నిలుచుండి చెయ్యెత్తి కూసేవు
దీప్తపు కవులావులు పడత్రొక్కేను
నిన్ను
చూతము వో రాక్షసీ! వో పాప
నీపేరు?
యేతీరున వొస్తివో యెరుగము నిన్ను
దానవో దయితవో తరుణి నీ పేరు
ధేనువులు పొర్లంగ తెరువేది నీకు
కూతలు కూసేవు గురుతెరుగలేవు

నాతివై తే నీవు నాతోను బలుకుమా
యిటువంటి దైత్యలు యెన్నైన గలవు
తటపటలు మాముంగల సాగవు నీకు
గోపాల్కులు కల్లర్లు కొట్టేరు నిన్ను
పాపరో; తొలగవే పంతంబు మాని
మారాజు విన్న కల్లరి మాట వచ్చేను
జానులు బొర్లకే జరగవే పడుస;
రాగతనంబున కొరగాదు నీకు
కాగులు పాలుదాగి కదలవే పడుస;
యిన్ని మాయలు బోను యేమిటికి
నీకు?
వెన్నముద్దలు దిని వెళ్ళవే పడుస!
వెలుగుల వెంటను యేసాలు బొర్లేవు
పాలు పెరుగు దాగి పదవమ్మ తొలగి
తూరి వస్తివైన తూడలు త్రొక్కేని
నిన్ను
మీగడ పాలుదాగి మెల్లనే పొమ్మి
కోడెలు నిరోధి గోరంత విన్న
సూడుమ.....వకవంక
ఆవులన్న చెలువు అయినా నిపుడె
కావరము అణిచేని కడకు బోవమ్మ;
యెద్దులు.....యేపాటి విన్న
గద్దించి త్రొక్కేని కడకు బోవమ్మ!
కయ్యాలు వెంట శక్తి భూతలు
చేసేవు
పెయ్యలు త్రొక్కేను నీపేరు
జెపుమ ॥౨॥

గంగ తన్నెరిగించుకొని తనకు మ్రొక్కి పూజ సేయుమనుట

తిన్నని కస్తూరి తిలకింపు బొట్టు గార్యంచి నారాజులు కుక్తాల విధిని
వన్నెల పైసాల వాలంబు శూలంబు నేను
మాణిక్యాల కిరీటకం మగువ తా భూలోక శక్తినై పుట్టిన దానను
వచ్చేను బాలజంగము జడలు ప్రబలిన దానను
ఆవుల మంద్లో నిలిచి సవితి పోరుకు వెరచి జనికినదాన
అపుడిట్లగనియె: సరిలేరు నాకును శక్తు లెంద రైన
"ద్వారక మంచలోపల తరమునాటి నీతిమంతుడ! వినర నీకు నే గంగను
పెద్దలు భూతకోట్లు నా సేవ పొందుగా
గారవమున గొలిచిన గంగను నేను జేతురు
లోకాలోకములు పుట్టని నాడు నాగ భూషణాలు నాకు నావిభునికి
ప్రాకటముగా వెలసిన పరంజోతిని నాకు నా దేవతలు వందనము జేతురు
నేను ఆకాశగంగను పొర నాపేరు
మిన్నును మన్నును మిగులు నిక్కి శివుని శిరస్సు యెక్కినదానను
భూములును చక్కని జాలరి గంగ నాపేరు
యెన్నిజూచిన గాని యేరువ రాజ! పోనాడకు నన్ను కాట భూపతి
వారధి యేరులు వర్ణించి చూచిన తమ్ముడ
అగ్ని తన కోపమున ఆకలో మాతను జాన్నవి తనపేరు జగమెల్ల
చండవైరులకెల్ల గుండె దిగులును యెరుగుదురు
నేను మ్రొక్కడు తలవడు యెక్కడి రాజో
కొంపులు వురిమితేను కొట్టు పారును గారవంబున మీరాజు కని పూజ
గంగ చేయడు
గాయ గాసి తుంగభద్ర గోదావరి అవులు పాకనాడు అవల పోవంగ
కృష్ణగిరులు గట్టిగా మీరాజును కవులావుల మిమ్మో
తరులెల్ల పెన్నగా తమాయె మన పట్టి పూజలు గొందు పాలేటి
పెంపు అంటి నామాట వద్ద"॥కి॥
సురులు మునులు గన్న మాశక్తి మాటలకు కడు కోపమునను
సుందరీమణిని యనక ధిక్కరించి యర్రయ్య బలికె:

''మాత్రమైన శాంబ్రము ఆవులమంద మీదికి వచ్చె
పరగ దక్షణాది పషువులకు మేపులు కలవని చెప్పిరి గవిరీలు మాకు
గవిరీల మాటలకు కడు సంతసిల్లి విరివిగా దొడ్డిగుడుపు వేగంబె చేస్తిమి
పచ్చమల దైత్యలు పరువున వొచ్చిరి
యెరుపుమల దైత్యలు యేగంబె వొచ్చిరి
ఆంబెమల దైత్యలు ఆదిగొని వొచ్చిరి
గాల పోసమ్మ డాకారుల మెసమ్మ .....శక్తి మండలాదేవి
తగుళ్ళు బలిశక్తి దొడ్డి మైసమ్మ మూకుళ్ళ పోతురాజు ముందుగావచ్చి
అంక(మ్మ. పోలేరమ్మ) ఆదిమా శక్తులు
ద్రుగ్గిదేవి మారెమ్మ దృఢశక్తులూను మలలమ్మ శలలమ్మ మహాశక్తులూను
ఘనమైన శక్తులు కడు వేగమునను పరువున వొచ్చిరి పషువుల మందలోకి
కడియాలు అరిసెలు గట్ల పొడుగునను
కుడుములు పిండికూరలు కొండల పొడుగునను

చాపట్లు పిండి వంటములు సన్నవంటకం
తీపియైన పిండివంటలు తేనె పేరిన నెయ్యి
ఆరవెల్లి గంగకు ఆవులలోను గారవంబున బోయించె కాటమరాజు
కొవ్వును నంజుళ్ళు కొర్రకూటి కుంభాలు
అభివృద్ధిగా బోయించె అవులనడుమ కూడిన శక్తులు కుంభాలకు ఏగె
దండిగా భోంచేసి తలలు విరబోసుకొని
సొక్కుచు సోలుచు సోద్యంబుగాను ఆనందమును బొంది ఆడిరి శక్తులు
మిగడ పెరుగులు మెండుగా భోంచేసి
కాగుల పాలుదాగి గర్రున దేపి
తిరుగబడి వస్తిమి తెరువాయె మాకు
మషవల్లభుండు మాధవుడు నలనన్న
దషణాది పోవంగ మచ్చరించేవు
రట్టడి కాటమరాజు నలనన్న
కొట్టేను పోవమ్మ కోమలి తొలగి''॥౪॥

ఆదిలక్ష్మి గంగ ఆపుడిట్ల గనియె:
''యెర్రి బుద్ధులు యేమిటికి నీకు
యర్రయ్య యిటు వినుమ యెమ్మెలు మాని

ఢిల్లీ సురాతాని కోటలు దిగ మీరి నాయిక విల్లు మేరుటంబులును
దొనిపించి ఆ రూపమున వొస్తిని ఆవులలోకి
పిగిలి పించపు జల్లులు బిరుదులు యెరుగుదు పొమ్మనె
దెస్తిరి మీ యాదవ రాజు
అక్కడ సాయకారమై వస్తిని నేను కరకంఠుడైనట్టి కాటమరాజు
అల్లజీ బూబునై నేను ఆవులలోకి యెరుకు మలల మీద యెద్దు
వస్తిని లావులును
యెరుగుదు పొమ్మనెను యాదవరాజు మత్య సరి పుట్టము ముత్యాల బొట్టు
కాసిగా యిలలోను కవులావులు... మెత్తని పట్టురవిక మేనుగంధంబు
వాసిగా చీకటి వసనాభి కోనలో కొత్త శంఖులపేర్లు కుందనపు
మేసి వీర కవులావులు మెరవడితోను కమ్మలు
కంకణము యెగవేస్తివి కైలాసము మత్తె బాము నడుమన నెత్తిని
పొడువు యెరుకలబుట్ట
సూర్యుడు కావి గప్పెను చూస్తిరా .....ముకిరాకులు కంటసికలు
మీరుఁ పొంకముగ మెడతీగ చంక నొకపాప
అష్టదిక్పాలకుఁ అటు చోద్యముగ కొల్లాపురి అమ్మను కోర్కెతో దలచి
నుండిరి వల్లవుల మొగరాజుకు యెరుక
యేకాంబరిని నేను యెరుగుదురు జెప్పితిని
జనులు యెరుగుదు పొమ్మనెను మీ
యేయంచ గలిగినయటి యేరువరాజు యాదవరాజు
శంకభూమికి వొస్తిరి తెగువ ఆరవల్లి దొడ్డి గుడుపు వొప్పదునాకు
తోడుతను మారు గాచివున్న యేకాంబరిని నేను
నవిలిస్వి గాసిరి నడుము గట్టితిని జంగిలిదైవాలు సాటి యటరా తనకు
పిగిలి పించపు దండలు పేరులువేసి భంగపరతుకు మిమ్ము
పారుటాకులు చీరె పైని గప్పితిని పాలేటిలోను" ॥౫॥

కాటమరాజు చిల్లర దేవతలకు ప్రొక్కడని యర్రయ్య పలుకుట

సంతసంబున జూచి చక్కని యెత్తిన కరములు యెత్తడెవ్వరికి
యర్రయ్య భూతిపునుకుల పేరు పునుగుజవ్వాది
యింతితో యెదిరించి యిట్లగని పలికె నాగభూషణుడైన నందివాహనునికి
"అతుల ప్రతాపశాలి యాదవరాజు యెత్తిన కరములు యెత్త డెవ్వరికి!
సతులు వర్జితుండు జగమెల్ల చంద్రశేఖరుడైన జగమెల్ల యేలేటి
యెరుగుదురు మందలో బసవన్న మల్లికార్జనికి
తరుపులే చెల్లెళ్ళు తగ పోతు కోడెలు యెత్తిన కరములు యెత్తడెవ్వరికి!
అన్నలని జగమెల్ల యన్నంగ వినవ! బసవ శంకర బిరుదుగల రాజు
ఆవులే తల్లిగా ఆంబోతు తండ్రిగా బడుగుల రాజు
భావించినాడు మా బడుగుల రాజు కొట్టేను పోవమ్మ కోమతి తొలగి
యిటువంటి రాజు నీకు యెటువలె రక్షకుడు కాటమరాజు పేరు చెప్పినా
ప్రొక్కేని అనురుల గుండెలు ఆవలించేను
తటపటలు మాని శక్తి యింతేసి బింకము యేమిటికి నీకు?
వైదొలుగుమా! పంతపు దైత్యలు పారిపొయ్యేని
.....మైన రాజుకు యవ్వారు కాటమరాజు ఘాతచేసె నాయనా
వున్నారు? భూతాలు తలలు విడిచి పొయ్యేది
గోడిగ గ్రాలసాల గట్టించినాడు నిజము
దేశాల రాజులకు చెయ్యెత్తి నీవు అనంగ నెంత? నీపేరు
ప్రొక్కడు అనంగ నెంత?
వాసిగా వల్లవుల కాటమరాజు భావంబులో ఖుష్కప్రగ్నె నీకేల?
కాళంగి రుద్రుడైన కైలాసపతికి కావరంబున వొచ్చి గంగ ననేవు
ఫాలలోచనుడైన భక్తవత్సలునికి ఆవుల పొర్ల గూసి ఆటలాడేవు
యెత్తిన కరములు యెత్త డెవ్వరికి! పొద్దు పోయినచోట గద్దరితన మేల?
చుక్కలు మేలని త్రిశూలధరునికి బుద్ధి మనసుకు తెచ్చుకొని పోవమ్మ
ముక్కన్ను గలిగిన మూర్తమా తొలగి
ఘనునికి మీరిన యెద్దులు చేరి పొడిచేని

దరసీలు వక వంక వొస్తివో సీవు కొట్టేను పోవమ్మ కోమలి
రట్టడి కాటమారాజు నలనన్న నిన్ను తొలగి''॥౬॥

గంగ :

''యిటువంటి జంకులకు యర్రయ్య విసిగెను పోరాడి విధిచాత తొల్లి
నేను నిష్ఠ దెల్పను నేను నిజరూపు శక్తిని
తనకను భూలోక శక్తి నా పేరు ద్రిష్టముగ మీయింట లేని వేల్పును
గారవాన నన్ను కని పూజ చేయక నేను
నిర్బంధమున బోయిరి ఆకాశగంగను అవురా! నా పేరు
నీతిమంతులును యేకాంతమున పోయేవు
చేరి హరిశ్చంద్రుండు సేవింపలేక యేరువరాజ!
కులవీరుని గొలవడా గురుతు అంతర్వా గంగను అవురా! నా పేరు
నా మాట నిక్కి శిముని శిరసు యెక్కిన దానను
మర్రి కిందట సుగ్రీవు మారాజు తల్లి చక్కని జాలరి గంగ నా పేరు
మతి యందున దలచి మతి వినడాయె పోనాడక కొటభూపతి తమ్ముడా!
గొట్టెముచ్చు అయి తలకోతలు జాన్నవి తన పేరు జగమెల్ల
బడెను యెరుగుదురు
కుంభకర్ణదుంతు నన్ను గురి ఖగిరాముడు వుదయించిన (బహు)
తప్పలేక చక్కనినేను
నిద్ర సొక్కుసు చాత నీలయి భూతాల వైరిని పాతాళగంగను
పోయెను చేతి శూలము కొంది చెండుదువైరుల
సంపద విర్రవీగె శక్తియని తలచుక పెన్నాగవతి మీయందు పెంపుండి
కుర్రరాజు అక్షోణి పదకొండు నామాట
అక్షోణి బలముకు అన్నదోషంబు అనుచు నా మాట
సాయమైతిని విన్నావ యేమన నర్మదయందు యెంచగల
వాయునందనుడు వన్ను వాకున మాట
తలవక యేమరికారుల బట్టి యేపణగించు
పట్టుబడె లంకలో గట్టిగా వినర నా మాట
దశావతారులు దేముడు సాగెను పాప దోషంబులు సయ్యన బట్టి

యేపున మీరంగ యెలుగు నామాట వాలాయముగ కొల్వరా వాదు
కాలవిధిని నేను గంగను నేను మనకేల?" ॥౭॥

యర్రయ్య :

"పశుపతి కవులావులు పాలేరు ధేనువలచేతనే దుక్కి చేయింతు
దాటంగ గబ్బిదేవతా! యింత కావరమా నీకు?
పసి బాలవైవచ్చి పశువులు గోరేవు వుచ్చిన పాలేరు వుర్ల దొక్కింతు
కోరలు తాటించి నోరు దెరిచేవు వుసిక నుప్పులు చేసి వున్నావ గంగ?
బారలు చాపకు పశువులు బెదిరేను పశువులచాత తొక్కించి పాలేరు
జడలు దిప్పకు గంగ మెడలు జేరుతు
నొచ్చేను నీరు మంటలు జేసి నిక్కుచున్నావు
గుడ్లు దిప్పకు గంగ మాయెడ్లు పారుబోతువు పొంగి పార నీకేల?
బెదిరేను బాగాతిగుండు అనంగ నెంత? బండి
శూలమేటికి వ్రితా శూలంబు నీది అనంగ నెంత?
కరకంతకుని యెదుట భంగపెట్టి మడుగు వుర్ల దొక్కింతు
కాలుద్రువ్వుతావు నల్లగుండు యెక్కి నలనన్న యెదుట
భుక్తికి ఆశించి యెమ్మెల బొర్లేవు పల్లదాలు ఆడకు పడుచు బుద్ధులును
శక్తి నిన్ను త్రొక్కించ చెల్లులేదు వాలున వొస్తివి వరదన బోతివి
యెద్దులకు కాలు రొమ్మున వున్న కావరమె నీకు
పాలేరు దాటి పోలేరు అనుచు వొకని చేసుకుని వొకని మోసుకొని
పిల్ల కాల్వలు దాట భీతి చెపుతావు వొకనిమీద యెక్కిన పశుపతికాన
గోవులకు అడ్డమా కొంపు నద్రలును అడపుక త్తె నిన్ను అనరాదుగాక
క్రొవ్వున కొయ్యకు పొట్టక్రొవ్వు యాడను నా కొల్వు యెళ్ళు
రానివ్వు నా మంద" ॥౮॥
యెలిగొండ పాలేరు యెళ్ళి విరిపింతు

గంగ :

"బాగీర్తి గంగను బడుగులరాజ! యెరగకుంటివైన యేటిలోపలను
యోగమాయల శక్తిని యరగవా పరువులు బారింతు పాలేటి వొడ్డున
నన్ను? తల్లిని దైవమును ధరణీశ్వరా నీకు

పల్లదాలు ఆడకు పశుపతిరాజ! గుంటి కిందను వైచి గుండెలు
కారు మాటల నన్ను కదిలింపరాకు పగల
పారిగొర్ల రీతిని పశువులు తరిమింతు కంటి దాపుల మిమ్ము కలవర
జలము మంటలు చేసి జడలు పరతు
విరబోసి మిన్ను బెళ బెళ వురిమి మిరుగుర్లు
కొలవక పోనివ్వ యవ్వారిని రాల్చి
కొనసాగనివ్వ కన్నులకు చీకటి కప్పింతు నేను
మ్రొక్కక పోనియ్య మొనకట్టనివ్వ (కడమ) రాజులనెల్ల గర్భములు
శిక్షించి మురుజుడు చేయుదు మిమ్ము బగులు
చిక్కి మ్రొక్కిన వెనుక సిగ్గులుచేటు గుబులు గుబులుగ కడుపులో
చేతులెత్తి నన్ను చేరదాయనుకోర గుబులు బుట్టింతు
పోతురాజుకు చెప్పి పొలిజేతు గుబులు గుబులున రాళ్లు కురిపింతు
మిమ్ము మీద
ఆవుల యెద్దుల యాదవుల మిమ్ము పిడుగులు బట్టల్లు పీనుగులు జేతు
కావర మణచక కదిలిపోనియ్య అదరువు అయితిని ఆవులకు మీకు
శక్తులా మొగ విడిచి చలము సాధించి వాదు సాతో నీకు వలదుపో రాజ!''
నిత్యపూజలు కొనక నిన్ను పోనివ్వ ॥౯॥

యర్రయ్య :-

''అరికాల జల్మించి అరియింట మేగవా...పై నెక్క మొదట
నిలచి పాపంబు
యెర్రిబాగుల మమ్ము యెదిరింపరాకు నేగాల వైతివి యిట్లు నీళ్ళలోపలను
బాగది గుండెక్క భైరవ దిరిగేవు ముందల మూడుకోట్ల మునులు
గుండు నా యెద్దులచాత కూల చూడంగ
దొక్కింతు అంగమొల అయితివట అదియేమి
కన్నబిడ్డల దిన్న కర్మురాలవు నీవు పనికి
యెన్నడు బాయను యిటువంటి మొగవాని వలె వొచ్చి మోసై నిలిచి
శిశుహత్య? నవుసుకేకలు వెయ్య నాయమా నీకు?

పచ్చి రక్తము చాల బద్దిలో బట్టి మొగులు బుట్టిన యపుడె మోసంబు
యిస్సమెరి సాగిన విడిమాల పోత నీకు
ఆడవారితో బోలిన అపవిర్ధి అనుచు మొక్కలకు యెద్దుచాత తొక్కింతు
కూడదంటేను కుప్పలించేవు నిన్ను
జాతు లేమిటికి నీ చేతు లేమిటికి? గంగాభవానివి దొంగవు నీవు
కూతలేమిటికి? యేటిలో కూపదు ముందల వేరుగాక ముచ్చట
నానుసు లేమిటికి?
బద్ది కత్తిబట్టి పశువుల దరిమేవు చేతులో ముద్దలకు చెడుమాటలాడి
సద్ది కూటికి వొస్తివి జాగునీకేల ముద్దలకు ఆశించి మురిసేవు సారెకు
కరకంఠ రూపమైన కాటమరాజు నీచు బుద్ధులు మాని నిల్వక పొమ్మి"
కరుకులాడి మమ్ము కదిలింప రాకు ॥౧౦॥

గంగ :-

''కొదవ బుద్ధిని యర్రయ్య చట్టవారి యర్రయ్యను
కొల్వరాననున్న సాగిపోనివ్వక
కొల్వనన్న యపుడె కోపంబు కొట్టుదు నేలతో కోపంబువచ్చు
వచ్చును పేలేవు నాతోను పెయ్యల
వెలిగొండ పాలేరు వెల్లి విరిపింతును యర్రయ్య
తెప్పవలె ముంతును ధేనువలను జాలి బుట్టింతును జర్జరితంబు గాను
నిన్ను రాజును ఆరికట్టి రాఘవుని తిడుదు
గుప్పనా బాగదిగుండుతో కొడుతు కొల్వక నిన్ను నేను కొనసాగనియ్య
సుడియై తిరుగుదును సుడిబడ ఆదివేల్పును నేను అమ్మను నేను
గొడుదును ఆది యెరగవు నీవు అల్పుడవు గాంగ
వాడిగల గోపాల్కుల వాగున బొల్లావు బసవన్నను పోనియ్యక
ముంతును మిమ్ము
మేలిమై వొచ్చి యెడ్లను నీళ్ళలో గొల్లలా వురికింతు కొనకూతలు చేత
ద్రొక్కుదు పెళ పెళ నార్చి బెగడ బుట్టింతు
నీళ్ళలో ద్రొక్కుదు నిన్ను మంచి గోపాల్కులు యేర్లు గావలెను
సాగనివ్వను శూలాన యేతును సుడిబడ గొడుదును

తోలి తోలి తరిమి దొరతనము జేతును
ఆవుల పొర్లగూచి అదళించినపుడె
పోలికతో అన్నియు పొర్లాడ వలెను
చూతుము మీబ్రెగ్నె చూడు మన్నాను
పోతురాజును బిల్చి బొబ్బలు బెట్టింతు
పట్టపు రాజు నా తోటి పట్టియిడవనేల?
గుట్టున బోకుమా కొల్వుమా నన్ను
బ్రొక్కనన్నా పెగ్నె మొదటనే నీది
బ్రొక్కక పోనియ్యి మొగబిరుదు నాది
నిక్కముగ యీమాట నిలపంగ లేవు

చిక్కబ్రొక్కిన వెనుక సిగ్గులుచేటు
నీ తరమా పోను నీలవర్ణుండ!
యేతరము నా కొల్వక యిట్లాడినార?
కొల్వనన్న మాట కొనకు నీ నోట
నిల్పుమా గట్టిగా నీ వొక్క పూట
రవ్వచాయకు కాటమరాజు యిచ్చోట
బావు బరుసుడు దైవము నేను
తరివారికి మీకును మీ తరతరము నుండి
తిరుమందులకు మీకు దిక్కుసుమి నేను
కుంతము బట్టి యింత పంతమా నాతోను
గంతులు వెయ్యకు కాటభూపతి తమ్ముడ!" ॥౯౧॥

యర్రయ్య :-

"అసుర నీ కన్నులకు మదము దట్టినదా!
కసరక మాతోను కచ్చి చేసేవు
దుండి నీకు యిసుమంటి దండి యేడ గలిగె
వుండ చారవు నీవు దుండగ మేల?
చెంగులిడిసి నీవు దిక్కులు చూసేవు
గంగ నీవెన్నడు కానవు మునుపు
చనువులేని చంక సారెకు యెక్కిన

గద్దరి పడుచ! నీ కావర మేమె?
మంద ముందల నిలిచి మాయల బిల్లి
యెదిరించి బ్రొక్కమన యెట్లాడె నోరు
చిత్రకన్ను గలిగిన శివునికేగాని
వచ్చి దైవమా నీ వంటివారికి బ్రొక్కడు
వామదేవుడు నందివాహనునికేగాని
తామసి నీ వంటి దైవాలకు బ్రొక్కడు

ఆపదోద్ధారుడగు హరునికే గాని ఆయితపడి వస్తివి ఆవులలోకి
అసుర దైవాలకు అతడేల మ్రొక్కా? కుసుమ కోమలి నిన్ను కొల్వాడు
యింతేసి మాటలు యేమిటికి నీకు పొమ్మి" ॥౧౨॥
మోళిపురాజు నీకు మ్రొక్కుడు
పొమ్మి

గంగ:-

"బాలుడవు కాటభూపాలుడవు నీవు పాడించకున్న భాగీర్తిని గాను
యేల మా యెఱిగాక యియ్యక మీది జంగిలి దైవాల యెంగిలికి రోసి
తరతరము మీ యింట పూజలు ముంగల నిలిచితిని ముజ్జగము
గొన్న లెరుగ
తరము నాటి యేల్పును తలసవా ప్రతిగ్గె పట్టాము పాలేటి వొడ్డున
నన్ను? యేర్చిపెట్టిన మంచి యుర్ర
అంబురుషులు కవులావులు అన్ని గొఱెలును
దిక్కులను కుంకము వసంతము కొమ్ము
యెందరు దేశాల యెద్దులు మేపితిరి? తగుళ్ళును
వలపట దాపట తమ్ముల నిన్ను కొంకిక పూజలు కొందు నీచేత
కాపాడి వచ్చిన గంగను నేను వకరిని యిద్దరిని వరదను గలిపి
వలితట కోడివలె వఁపట స్నికు మ్రొక్కనన్న రాజుచేత
ఔడలు విని వచ్చిన జాన్నవిని మ్రొక్కించుకుందును
నేను కృష్ట డెబ్భైరెండు రేవుల కించిత్తు
కొలవకుంటే అపజయము నీకు గాను
నిన్ను నీ తమ్ముణ్ణి నిలువబెట్టించి దాటి వొచ్చితినని ధైర్యంబుతోను
నీతో అన్ని మాటలు నిలుపుదు వున్నావ వో రాజ! పూర్జితంబుగను?
సూడు కొలవక పోనియ్య గురుతు నా మాట
కుయ్యో! మొర్రో! యని కూయించి వాదు నాతో నీకు వలదు
మిమ్ము నలనన్న!" ॥౧౩॥
గద్దించి నానోట గవురా కల్యాణము

యర్రయ్య గంగ తప్పులెన్నుట

గంగ అన్న మాటలకు కణెగె యర్రయ్య:
''యెంగిలి పడుచ! యింత యేగ్రంబు యేల?
ముందర దెలియక మొగవారి యెదుట
సంగులు చేసేవు సైసావు మాకు
యేర్నివక మరువక యెస్సు తగిలి నీవు
ఆశించి వొస్తివి ఆవులలోకి
నీవంటి గంగలు నిండు యెదురు గలరు
సేవ చేయమని చెడుబుద్ధులు మాను
మందలో జొచ్చి నా ముందల నిలచి
యేమందురే జనులు యెమ్మెలుబోకు
యీరీతి పధ్నాల్గు యిగంబులందు
యేరాజు యెవ్వడు? యేడె నీ విభుడు?
అతని పేరు యేమె అతివేగ జెప్పు
కోర్కెతో నీవుగన్న కొడుకు లెందరును?
యెందర్ని గన్నావు?
యెందరున్నారు? తిందువట బిడ్డల తెలుపు నాతోను'
యే చీర గడితివి? యెటు మొకమైతివి?
మించివచ్చి నిన్ను మింగేదెవ్వరును?

రంగు మీరగ నిద్ర రాదటే నీకు
అంగమొల అయితివట అది యేమి పనికి?
ప్రాణానికి అడ్డపడితివి యెవ్వరికి?
యెనిమిది నామములు నీకు యెవ్వరు బెట్టిరి?
యే దుర్గవై సోమకుని తురిమితివి జడలు?
ముక్తి వెరిగి అసురుల యేల సంపితివి?
రక్కము బడిపాము యేరాజు నీకిచ్చె?
మరియు డెబ్భైరెండు యుగంబులూను
విరివిగా నిను కొలిచినవారి పేరేమి?
హరి బలిని మూడు అడుగులు అడిగె దానంబు
ధరణి మిన్నున రెండు అడుగులు ఆయె
కడమ అడుగుకు తావు కానరాకున్న
బాలుని శిరస్సున పెట్టి పాతాళ మణిచె
అలివేణి దాగితివా అడుగులో నుంటివా?
మందిగల అతివా మింటి కేగితివా?
కుంటెనకాణ్ణి చేసుకుంటివట
అదియేమి చెప్పుమా?'' ।, ౧౪॥

గంగ తన మహిమలు పొగడుకొనుట

గురుతులడిగిన గంగ గుంటిపై వాయువ మొకమై వన్నెవొలిపెము
నెగసి గడితి
"యర్రయ్య నన్ను అడుగ శాయల కరువాలము చాత
యెంతటివాడవు? దరియించి
నిన్న మొన్నటి వాడవు నీవేమి పాయసాన్నంబుల పదార్థములు బెట్టి
యెరుగుదువు? వాయుదేముడు తనను వలగొని
తనను గొలిచినవారు తరము గొలిచె
యిటు యినుమా రాజ వుత్తరపు మొకమై ముత్యసిరె
ఆగ్నేయపు మూలకు అటు గడితి
మొకమైతి కుంభేరుడు రాజసపు కుంభాలు బోసె
చెంగువిడిచి యర్రపట్టు సీర గట్టించి యీసానపు మూలకు యిటు మొకమైతి
పొంగు శాలుని బెట్టి పెట్టెలోబెట్టి పట్టుసీరె మంచి పైడి కంకణాలు
అగ్నిదేవత నన్ను గొలిచి హారంబు యీసాను తనను గొలిచె యిస్తిని
వేట్టె వరములు
దక్షిణపు మొకమై ధవళ వస్త్రములు అష్టదిగపాల్కులు అమురులు
గడితి అందరును
యచ్చని కొత్తకూటి యేడి కుంభాలు యేడి కొలిసిరి ఆదివేల్పుని నన్ను
రమణీయముగ రత్నకంకణములు బడుగుల రాజ! నీ పంతము మాను
బెట్టి సత్యముగల అరిచంద్రుడు కాశిలో
యముడు తనను గొలిచె తనను గొలిచె
యెరుగుదురు సురులు సతిపురుషుడు విద్దరు
నైఋతుడు మొకమై నల్లపుట్టము సాంబ్రాజ్యమేలె
గడితి యేక చక్రముగ భూమి యేలిన
నైఋతుడు నను గొలిచి నీరాజనము గనులు
బెట్టె కోర్కెతో దామిన గొర్లతో గొలిచిరి
పడమట మొకమై పాలసిరె గడితి వూరుకుంచు గొలిచెను
వలి నట్టుగా గొలిచె వర్షుడు తనను పులిజున్ను తోను

పురుహూతుడు నన్ను పైడిపువ్వుల పతివ్రతను
పూదించె బండమాటలు మాను బడుగుల రాజ! ॥౧౪॥
కనగారల దెచ్చిన శాంభవిని నేను
బగిరాముడు దెచ్చిన పరమ

యజ్ఞయ్య :-

"గంగనంటా నీవు రంగులు జేసేవు వెర్రి గొల్లనంట నీవు మాయెంట
జాగుల బొర్లక శక్తి వైదొలుగుమా బడేవు
యిద్దరు పెళ్ళాలకు వక్కడే యెర్రిగాడ యీశ్వరుడు యిద్దరు
మొగుడు గద్దు యెలదుల మోచె?
వక్కతికి ముగ్గురు మొగులు యెర్రిగాడ దెన్నేవుడు పదహారువేల
యెక్కడ గలరు? శ్రీ వెంటనే తిప్పె?
ముగ్గుర్ని చేసుకున్న ముదితరో నీవు యెర్రిగాడ బ్రెంహ్మ సరస్వతిని
కొంచక ముగ్గుర్ని కొనసాగవైతివి పుక్కట బెట్టుక
అంచితంబుగ నీ బ్రతుకు అయ్యో అటు సోద్య మెచ్చెను సకల
నిటుపలెను జనులకూను
యెంచి చూచిన మాట యెక్కడికి వెర్రివై నీవు మా యెంట బడ్డావు
ప్రియము? కల్ల లాడితివి యిచ్చోట కానక నీవు
పుట్టింటికి కొరగాక పట్టితివి బ్రహ్మ యిల్లాలువై వకని యింట వుంటివా
అతవారికి కొరగాని అతివెవు నీవు నీవు?
యిచ్చిపుచ్చుకున్న తావు యెరగని చేసుకున్న మొగనిపేరు చెప్పవే నీవు?
యితుమాలపోత! నీ కొడుకు కూతురుపేరు గొబ్బున
జెప్పు?
సిగ్గుబడక మాతోను దిక్కరించేవు వురుకులు బెట్టేవు నీ వూరు పేరేమి?
యనమండుగురిని గన్న వూరుపేరు జెప్పవు వుండదు మనసు
యెచ్చరిశముతోను వాలున వొస్తివో వామాక్షి నీవు
దేశము మీద బోతివి తిట్టరా నిన్ను? వాలు సుక్క యెవ్వరికి వైనమేకాని
చిల్లరి బుద్ధులు చెల్లించ పచ్చేవు నేను అడిగిన ఆన్ని నేర్పులు నాతోను
మర్లి పోవే నీ మరకు మాటలు మాని

మీరు హతమైన యెనుక మీ మహత్మ
మేది?
కోరి రాజు కొలువక కొలుచువారేది?
బలిమిని మీరాజును పట్టి
మ్రొక్కించక
కలియుగమందు నా కథలై నిలుసును
పాలేట అరికట్టి పంత మీడేర్చక
అలిగి పూజలు గొందు ఆగ్నెపెట్టి నిన్ను
మోరతోపున నాకు మ్రొక్కవా
యిపుడు?
యెక్కడ బోయేవు యెరగవా రాజ?
వొకరిని విద్దరిని వొరిగె ననిపించి
మోసపుచ్చి ముందల మ్రొక్కించు
కొందు''

చెప్పలేక నీవు చిక్కితి వైన
గోరాట మా మంద గొబ్బున
వెళ్ళు"॥౧౪॥
కాట్రేడు ఆడిన కంటకపు మాటలకు
ఘనతతో ఆరవెల్లి గంగ యిట్లనియె:
"యశోద యింట బుట్టి యెన్నో
తరము లాయె
ఆశించి గొరిచిరి యాదవులు నన్ను
కంటికి రెప్పవలె కాపాడి మిమ్ము
వెంట వెంట తిరిగి వేసారితీని
పగ చేరువకు వచ్చె పాకనాడు
యిదుగో
చిత్రభాను సంవత్సరము చెల్ల
నున్నారు

గంగ ఆలమందలను కలవర పరచుట

గోవులు గనుగొని గొరికెను పళ్లు
యేనుగు లెక్కకూసె యనక
ముందలను
సలుకుచెడ్లు చూసి సప్పట్ల గొట్టెను
నక్రమాను లెక్క నక్రాళులు గూసె
కుక్కలు దరిమెను గొక్కెల రీతి
మందనావుల గూసె మచ్చరంబునను
పచ్చని వీర సేస పైబార జల్లె
యేరు బగబగ మండె యాక
కూతలాయె
పోరుకు రాచమంద పొర్లబడి గూసె
రంతులు ఆర్భాటములు సింతమాను
లెక్క

నూటొక్క శక్తుల వెంటనే తాను
పోటు కూతలు బెట్టి పోతన్నను
బిలిచి
నవనాటి సిద్ధుల నలుగురైదుగురిని
వేవేగ రమ్మని యెంట బెట్టుకొని
ఆరవెల్లిగంగ అరి వేరమునను
తూరి పాలేట తుంపిళ్ళు గురిపించి
అల్ల శ్రీ రాఘవుడు అంబోది కడకు
వెల్లువాసిరి చేన నిడిన యట్లు
కోటాన కోట్లు కూర్చుక వేగ
పరుగున వచ్చి పాలేట నిలిచి
ఆవులు చూచి గంగ ఆర్భాటములు
చేసె

బంతి తోలినయట్లు పాడియావుల గూసె
జానలెక్క రాజుధేనువల గూసె
చివ్వు చివ్వున యెగిరి జువ్వామాను లెక్క
కచ్చకు రాచి మంద కవులావుల గూసె
తబిసి మానులెక్క అబిసి కూతలు కూసె
వుప్ప సప్పని కోపాన వురికించి యెడ్లను
గోకుళము యెంటజూసి మాకువూసె
డాకాలు తరసి దయ్యమై తోచె
గంగ రూపు దాచి గరాటు చేసె
నింగిమ్రోయగ బెరిగి నిప్పులు రాల్చి
కణిగి మాకులు యెక్క కణిగి కోపమున
తునక మాకులు యెక్క తుళ్ళెను గంగ

వుబ్బల మిట్టల మబ్బువలె నుండె
కిబ్బిబ్బ యని యార్చె వుబ్బి పాలేరు
వుర్లెకు యేటివొడ్డున తర్లెకు గంగ
చెర్లించి సురభుల మర్లించె శక్తి
బడుగుల రాజు మంద పరదక్షణం
తిరిగి
పిడుగులు బడ్డట్లు పెడబొబ్బలార్చె
చేతి శూలము వెగసి చక్రంబు దిప్పె
మచ్చలు మాయలు రాజు మందలో
చేసె
యెలుగులై పులుగులై యీడాడ
అనక.
కలవర పరచె మంద కలవర పడెను
పోతలింగడు రెణబొబ్బ లిడుచూను
భూతకోట్ల పశువుల బోయల
దరిమెను
సిద్ధుల అగ్నిచాత శిముని ఆవుల
మంద
మొదలై పాలేరు మోనై నిలిచి ॥౧౬॥

యర్రయ్య ఆవులెద్దులను పాలేరు దాటించుట

యెటిలోపల గంగ యెమ్మెలు బొర్లంగ
కాటమారాజు తమ్ముడు ఘనుడు యర్రయ్య
మేలైన యెద్దుల మేలు దీకొల్పి
''కాళంగి వో రుద్ర! గణవీరభద్ర
రంగనాథుని ముద్ర! లక్ష్మివై నిద్ర

పరగంగ శివకాశి! బంగారుకాశి!
కూర్మమై ధర మేసి కులతటరిని వేసి
కొమరప్ప పూబోణి కోగిలవాణి
పల్లవవాణి! భ్రమరికా రాణి!
నవరత్నములు కెంపులు నాదము
సొంపు
పరగరాజులు జంపు ప్రగుళ్ల ద్రుంపు

పండిన గజనిమ్మ! బంగారు బొమ్మ!
పచ్చిపగడపు కొమ్మ! నిత్యామృతపు
గుమ్మ!
తిరుపతి పైడికొండ! తీర్థాని సిండ!
రంగనాథుని కొండ!
బన్నసరములు పచ్చ! పద్మనాయుని
మచ్చ!
అర్జునిపై మచ్చ! అణిముత్యపు
కుచ్చ!
గురునాథుని శూలమా! గుండెల
గాలమా!
నడివాన కాలమా! నాయమైన
నీలమా!
కయ్యానికి వెదిరించి కణ్ణిరుపులాను
రంతుల రెణభేరి! రాజుల వెరి!
మాణిక్యముల రూప! మర్లవారి
తరుప!
కంటిలోపలి ఎరుప! మింటిపై
మెరుప!
పంతమున రావయ్య పాలేరు దాట
మగువను యెదిరించి మెరుపువలె
మెరసి

చేకొని పైరుల చెర్లించి పొడిసిన
దీకొని రావయ్య తిరువెంకటేశ!
యెంచ గలిగిన యట్టి
కంచి వరదప్ప!
కొంచక పాలేరు గొబ్బున దాటుడి!
.... నీవు చెదరక మనుసు
యగబడి దాటుడా యేరు
అనంగ నెంత!
పిల్లకాల్వలు యివ్వి లక్షణము
చాయక
చల్లవారి ధేనువులు! సరుగున దాటుడి
పందుములువారి ధేనువులు!
పాలేరు జొచ్చి
కందువుతో దాటుడి శక్తిగాతలకు
యరవక
నిర్వాణిశక్తి నీళ్ళలోపలను
గర్వంబు అణుచుడి గంగని
చూడక"
యర్రయ్య పెయ్యల యర్రయ్య
విద్దరు
చయ్యనాడి కొల్చిరి శక్తి
మీదికిని ॥౧౭॥

గంగ మట్టిపెయ్యను దాచుట

వాలంబు జళిపించి గంగ
శూల మెగవేసె
పాలేటిలోపల భగ్గునమండె
తొలకరివానలు తొలికురిసిన యట్లు

నురుగులు తెప్పలు నురవడివచ్చి
యెచ్చరించెను గంగయేరు అల్ల
యేకమంటలు మండె
పచ్చగెడ్డలు ముంచి పారంగ సాగెను

నిప్పులు మింటిపొడువున గుప్పుమని యెగిసె
అప్పుడు బాగిరితి ఆర్భాటములు చేసె
మిణుగుర్లు వెగిసెను మింటి పొడుగునను
వెరగంది పోయిరి యాదవులు అపుడు
యెక్కడ జూచినా యెడల సందులేక
దిక్కులు నాలుగు తెరికట్టి గంగ
కొండవలె బెరిగెను గోవుల ముందల
పన్నెండు రేవుల బారలు సాచె
పచ్చగెడ్డలు ముంచి పాలేరు వుప్పొంగె
యెచ్చరించెను గంగ యేరు మంటలాయె
మురుజుడు ఆవులను ముంచెను గంగ
బొబ్బలుగా వుబ్బి పోలిక చిక్కె
పొక్కెను కాళ్ళను బొబ్బలేకుండ
దెక్కలు పగిలెను ధేనువలు చిక్కెను
సురులు మునులును చూచి చోద్యపడిరపుడు
వెరగంది గోపాల్కులు వెల వెల బోయిరి
గుంటి క్రోవులు నేల గుబ్బటిల్లినట్లు

మంటలు నిప్పులు మింటి పొడుగున వెగిసె
ఆకాశ గంగ ఆవుల నడుమ కూతలు బెట్టెను కులగిరులు అదుర
కణిగి దిక్కులు భూమి గజ గజ వొణికె
కడుపులో వుదకము కాగినయట్లు సల సల పాలేరు తెర్లంగ సాగె
జడలు విరబోసుకొని చెర్లించి గంగ పెళ పెళ నార్చెను పెయ్యల మర్ల సాగెను
ఆవులు సలుగు పెడ్లలో..... లేగలు తరుపులు మూకలు జేసె
పోగుబారి గంగ పోకుండ నిలిపె మర్లు మల్లయ్య మంచి సజ్జనుడు
ఇరవై అయిదు ఆవుల యేర్చుక యపుడు
ఆరణంబు లిచ్చెను ఆ యావులన్న మట్టి యావు గర్భమున పుట్టినయట్లు
మట్టి పెయ్యను బట్టి మడుగులో దాచె
ఆవులు బెదిరించి ఆర్భాటములు జేసె
చట్టు క్రిందను దాచి గంగ సంతోష పడెను''
"ఇళ"

కడుకోపమున యర్రయ్య గంగవంక
జూచి
యెన్నుని తమ్ముడు యేగంబె
పలికెను
" వెరము నాతోను వలదుపో
శక్తి!
ఆట యేమి నాతోను తటవట శక్తి
యెలిగొండన బుట్టిన పిల్ల కాల్వాలు
యివ్వి
పిల్ల కాల్వాలు దాటలేరని తగ
జెప్పితావు
కృష్ణా గోదావరి దాటేటి ధేనువలకు
యిసు మంటి పిల్లకాల్వాలు దాట
భీతి జెప్పినావు
అల్ల శ్రీరాఘవుడు ఆంబుధి దాటంగ
వనచరులచేత వారధి గట్టించె
వారు ఆంత వారము వామాషి
మేము
నీగుండు యేమి లక్షణము?
నీ కొరకొరలు మాను!
వురదాళ్లు గట్టి గుండు వుర్ల
దొక్కింతు
తీసి గుండు అగ్గిలోకి తిప్పి
వేయింతు
బిర బిర ఆని ఆ గుండు పెరికి
వేయింతు
తలకోలలు వేసి ఆ గుండు తర్ల
దీయింతు

(నీ) బడాయిలు మాని పదవమ్మ
తొలిగి
కాశీలు చాత గుండు కజికెలు
చేయింతు
వుక్క మొలచేత ప్రక్కలు
చెక్కింతు
నిక్కక పోవమ్మ! నీ వేషాలు మాని
గొబ్బున వెగ విడిసి కోడెలచేత
వుచ్చిన పాలవేరు వుర్లదొక్కింతు
మచ్చరించిన సలుగు పెద్దుల చాత
పచ్చిపైరులుగాను పాలేరు
దొక్కింతు
కోడెల చేతను కోమలి యిపుడు
పొంగిన పాలవేరు వూదద్రొక్కింతు
యేరు అనంగ నెంత! నీరు
అనంగ నెంత
పారిపోవే శక్తి నీ పంతాలు మాని
బండ మాటలు మాని గుండ
దిగవురికి
వుండవమ్మ శక్తి వొదిగి
వొక వంక
మీరిన కవులావులు గుండుమీదికి వొచ్చి
చూరుగా ద్రొక్కేని నురుగు
వొక వంక
కన్నుల మూసుక కడకు బోవమ్మ
మంది మేళమునను మందలో నిలిచి
పొందుగా కొల్వుమని పొల్లేవు
సారెకు

నిత్యముగ కొలుతుము నీలకంఠుణ్ణి
శక్తి నిన్ను గొలిచితే అవుసత్య
మవును ॥౨౦॥

వల్లవుల కాటమరాజు వంక
తా జూచి
పల్లవపాణి తా పలికె నొక మాట
''అడ్డ బొట్టుయవరిది? తిరునామం
యెవరిది?
వొష్టిరము లాడకు వుచితంబు గాదు
సాటిరాకు నా తోను కాటమరాజ!
భూలోక శక్తిని భూకాంతను నేను
తల్లివని మ్రొక్కుదురు ధరణి
లోపలను
గొడ్లకాపరవు గాంగ గురుతెరుగ
వైతివి
దొడ్లలోపల చాల దుర్తి పిశాచులు
నిలుపుకున్నానని నిక్షరము నాను
యెలముబు కాంతను యరగవా నీపు?
ఆటు మునుపటి వార్తలు అంతయు
వినుమ
మిన్ను మన్ను మేలు గిరులు పుట్టని
నాడు
అంబారగిరికిని అరవై వాకిళ్ళు
కంబాలు నాలుగు కడవొత్తులు నాలుగు
పదారు దిళ్ళు పాదుకంబ
మొకటి

ఆదరువుగా నిలచి ఆమీద విరాజగతి
పై నుండి
కంటికి నిద్రలేక గట్టిగా నేను
అఖిలాండ జ్యోతినై వెలుగుచు
నుంటిని
యేవాకిట నుంటివి? యే దిండున
వుంటివి?
యే ఠావున వుంటివి?
యెరుగవాననున్న?
వుచితమైన మాట వొకటైన మీవలన
కలలోను వినలేదు కాటమరాజ!
పశువుల గాచేవాడ! పాముమీదవాడ!
అసురుల సంహార! అంచమీదవాడ!
ఆకుమీడవాడ! హస్తాన రాయి
యెత్తినవాడ!
ఆయుధము చేతబట్టినవాడ!
ఆదిలక్ష్మిపతివని ఆశించివస్తి
దశావతారుడ! తప్పక వినుమ
పక్షిమీదవాడ! పశుపతి వినుమ
కుదిరి మూడు అడుగులు
కూల్చినవాడ!
యెశోదయింట బుట్టిన
యిళ్ళుదొంగవు నీవు
దూర్వాసుని శాపంబు తొణికినవాడ!
సన్నుకుడిసి అసురను సంపినవాడ!
మఱావతారుడ! మకరిని
చంపినవాడ!

అక్షయమనంగ మిన్ను అరిచేత నిలిపి
పొన్నమాను యెక్కిన పురుషోత్తముడవు
మా యుగంబులన్ని మనసున గ్రహియించి
వొంటిచేతివాడ! వాలపెట్టిసవాడ!
అంటక పరమొండెమై నిలిచినవాడ!
అంతవాడవని నీవు ఆశించి వొస్తి
వలపక్షపు మాటలు వద్దు నలనన్న!
చయ్యన ననుగొలువక సాగిపోనియ్య ॥౨౧॥

సంకుమోమిణి జలశంకరి
పద్మాక్షిణి పద్మకుల చింతామణి
అష్టవీరా జలాంబరి ఆది పరంజోతి
దిర్గి మండలేశ్వరి వొత్తిలేక మిత్తిలేక
కుంచిలేక స్తంభంబులేక అఖిలాండ కోటర
వీర జగజ్యోతివై వెలుగుచునున్న
గోకుళములోనున్న గోసంద్రవతి యీ
అయివోధ్యలోవున్న అంబుజ కన్నెవు
యిలరాజుకు తల్లివి.....
.....
(గ్రంథపాతము)
.....

.....సికరు పట్టుదట్టి
అరికాళ్ళ తామరపద్మం
అరవైయ్యారు చెరుగులు అర్ధగిరుసు
నడుట భస్మధూళి వాలుగన్నుల చింతామణి
చేతుల పరసవేది అరికాల తామర పద్మం
ముంజాత మునిమీసము అరిచాత గొగ్గిపండ్లు
అరవైయ్యారు కొండల గెలిచి ఆలుగులు వుద్ధరించి
నాదులేని పెంటలోను నగాశ్వరము తీసికొని
మొకములేని పెట్టెతో జిహ్మములేని బాల దీసుకుని
తొడపైన కూర్చుండ బెట్టుకొని వర్ణములేని బోగముబాడి
అసురముఖాల సింహాన్ని పల్లము గట్టించుకున్న
ఆదిశక్తివి నీవు నీ పన్నుగడ అశ్వము
పన్నుగడ అలించి వినుమ
అరవైయ్యారు చెరుగులు అర్ధగిరుసు
అర్ధళము వకచాత హలాయుధము వకచేత
ఆ శూలము వకచేత.....
దబరకము * వకచేత డక్కా వకచేత

---

* డమరుకము

అసురుల మర్దించ అంబు వకచేత
ధూర్తుల మర్దింప దుడ్డు వకచేత
గద్దగోరు వకచేత గజాంకుశము
వకచేత
శంకు వకచేత శక్రము వకచేత
పరువైన దానిమ్మపండు వకచేత
పన్నెండు చేతుల పన్నెండు
అయుధములు పుచ్చుకొని
అసుర ముఖాల సింహాన్ని పల్లము
గట్టించుకున్న ఆదిశక్తివి నీవు
అశ్వము పన్నుగడ ఆలించి వినుమ
యీశ్వరుడు గుర్రము విష్ణుపల్లంబు
బ్రెమ్మదేముడు గోగిలి
అష్టదిక్పాలకులు ఆంకివొన్నెవారు
సూర్యచంద్రాదులు కక్కుల
కళ్ళెము
యితర దేవతలు అగితాళ్ళు
బోడిదేవతలు అళ్వానికి
పొట్టపట్టెడ తాళ్లు
యెల్లదేవతలు అళ్వానికి యెగపట్టెడ
తాళ్ళు
చుక్కలు అళ్వానికి
చూపుకన్నులును
ఆకాశము దవడలు మేఘుమే
అళ్వానికి మేత
భూదేవత అళ్వానికి నోరు
నవ్వున సవుకు జేసి
యెక్కినిక్క తోలినావు నీపేరు
చెప్పవే శక్తి ॥౨౨॥

బెట్టురికి మింటిపై పిడుగులు
రాల్చుచు
గుటుతులడిగిన గంగ గుంటిపైనెగసి
"యర్రయ్యా! నన్ను
అడగ యెంతవాడవుర!
రాజు నాకెవ్వడు రాజు తేజుండు!
పూజచెయ్యక నిన్ను
పోనియ్య"ననుచు
మురిజుడ్డు మందనావులను ముంచెను
గంగ
"జర్జితంబుగ మిమ్ము సాగిపోనియ్య
యెఖడకు బోయెవు యర్రయ్య
యికను
చక్కని మీ రాజును మ్రొక్కక
పోనివ్వ
పారిపోతివ నా తోను భుజశక్తి
వెరసి?
యేరీతిని బొయ్యేవు యర్రయ్య
యికను?
యెక్కడ జూచినగాని అక్కడ
నారూపు
చిక్కములో పిట్టవలె చిక్కబడితిరి
మీరు
గంతులు వేసేది యెంత యెగిరేది
పంతమా నాతోను? పాలేరు
ధాటనివ్వ

ఘట్టిగా నా మాట కాదనక వినర! సంతోషంబున నిన్ను సాగి పోనివ్వ
పట్టితిని మర్లవారి మట్టి పెయ్యను జాగులు బొర్లితే సాగిపోనివ్వ
వొడిసి బాగుగా కొల్వరా పాలేటి లోపల
యర్రయ్య మీ ఆగ్నె యిక గంగమైలావుల కటలంపు గోవులను
చూతమనుచు యాదవ వీరవరుల యేటిలో ముంతు
గుంటి కిందను దాచితే గురుతు నీ మెచ్చి రణము మురిపెము
యరగవైతివి యర్రయ్యమాను
కయ్యలో దాచితి గట్టిగా వినర: యిచ్చోట కొల్వరా యిది నీకు లెస్స
పెయ్యను జూచుకో పేరు నీకేల ముచ్చటలు యిచ్చోట మురిపెములు
మాయల నూటలు మాముంగల మాను
సాగవు అరికట్టుకున్నాను ఆవుల మిమ్ము
గుసగుసలు మాని కొలవరా నన్ను: కరకంఠకుని పాదమాన:
పంతాలు మా ముంగల ప్రగ్గెలు కదలి పోనివ్వ "వి"
సాగవు

కాలారులు గంగవార్తలు కాటమరాజుతో చెప్పుట

యర్రయ్య గోపాల్కుల యేగమే మనవిగా చెప్పిరి యాదవులు
పిలిచెను జననాథుతోను;
''కవులావుల చన్నయ్య! కాలారి ' గట్టిగా తనపేరు గంగననుచు వచ్చి
మారెన్న: మట్టిపెయ్యను బట్టి మడుగులో గాసి
గ్రక్కునబోయి మీరు అటు యిటు పోనియ్యక అరికట్టు
కాటభూపాలునికి కొనెను
యివరమంత మీరు యిన్నవించండి'' కొట్టెను పాలేరు కొండలు తెగను
వడివేగ గోపాల్కులు వచ్చి రాజు యర్రయ్య శక్తితో యెదిరించి నిలిచె
వెదట పోరాడు చున్నాడయ్య
కడు వేగమున నిలిచిరి ఫాలలోచనుడ!
గంగవార్తలును రావయ్య కాటమ రాజశేఖరుడ!''

కొటమరాజు వచ్చి గంగను ధిక్కరించి పలుకుట

విని రాజు పద్మనాయుడు వీరపరివారము
పనువడి వచ్చిరి పషువుల మందలోకి
"జాగులు చాయక శక్తి వైదొలుగు!
దానవలు నామందలో దగ్గర రావు
నేను కోపము చాయ
మర్రిమింగే వానికి మర్రివూడలు ఘనమా?
గట్లు మింగేవానికి గుట్ట యేమినుము
వట్టి ప్రగ్నెలు మాను వాదు నీకేల?
వాడుగాలి మెట్టంగా శాట సెబునేల?
కావరంబులు మాని కడకు బో శక్తి
పారి పోవే వొక వంక ప్రగ్నెలు మాని
యేరుగాసినానని యుమ్మెలు బోకు
దాటనివ్వకుండే దబ్బర వచ్చు
మట్టిపెయ్యను దెచ్చి మా కప్పగించు
గుండు దిగిపోవె నీ కూతలు మాని
తక్కిన ద్రవాల తలసను నేను
ముక్కంటికే కాని మొక్క నెవ్వరికి
నిక్కక పోవె నీ తక్కులు మాని
వొర్రె వాగులు గాచి యెర్రివై నీవు
గుర్రేవు మా యాదవుల కొదవచేసి
వొకని కాలికిందనుండి కార్యార్థము కొరకు

వొకని నమ్మించి వొస్తివి వాడక నీవు
కన్ను బోగొట్టుక కలకాలము మిడికేవు
వకని యెంట బోతివి వాడక నీవు
మీరి నడుమ వొరుడు మ్రింగెను నిన్ను
వొకని యందు యెడలి వయ్యన వస్తివి
యెక్కడ గెలువు లేక యిక్కడికి వొస్తివి
శక్తినంట నీవు చాల నిక్కేవు
వాసులకు బొర్లేవ వాదు నీ కేల?
పస లేదు నీ ప్రగ్నె పంతము మాను
కోతివలె యిగిలించి కొవ్వారించేవు
నిప్పు ద్రొక్కిన కోతివలె త్రొక్కలాడేవు
జడలు నీవు పెద్దచెర్లో రొయ్యవలెను
పరువులు బారేవు పాలేటి వొడ్డున
సవుకు తగిలిన అశ్వమువలె తల్లడించేవు
సవుకు లేక సదువు సాదకం గాదు
యిందుకు రోషించ యేమిటికి నీవు?
కందువతో మందవెళ్ళి కదలవే పడుచ" ॥౨౪॥

గంగ తాను యాదవుల ఇలవేలుపు ననుట

గుంటిమీదను గంగ మింటి పొడుగున అవుల వొలురాజుకు అయిదుగురు
బెరిగి: మీ తండ్రులు
"కంటకాలు యేమిటికి కాటమరాజ? భావించి గొలిచిరి బడుగుల రాజ!
కొల్వక పోనిమ్య గురుతు నామాట" సచ్చిన మీతండ్రిని సరుగున
పెళపెళ నార్చి జడలు విరబోసు మాట్లాడిస్తిని
కొనెను వొచ్చినీవు నన్ను వాకు నాలసవు
కడు వేగమున భూమి గజగజ దక్షణాది పగలు సాదక మవును
వణికె మచ్చరంబు యేమిటికి మాధవ!
మిన్ను బెట్టురికె మెరుపులు బుట్టె కొల్వర" ॥౨౫॥
గర్జిల్లె మేఘము కయ్యలు ఎగదొట్టె
"వోరి కాటమరాజ! వొయ్యన అనంత కోటి యాదవులు అతి
వినరా! భక్తితోను
యేడు దరాలు నాటి యిలవేల్చును అన్నము భోంచేసి అపుడిట్ల గనిరి-
నేను రాజులుప్రధానులు తేజంబుతోను
నేడు మ్రొక్కనని నిక్కేవు సారెకు కాటమరాజుకు మనిమి గ్రక్కున
గోపాళ కృష్ణుండు గొలిచెను నన్ను జెప్పిరి
ద్వారకి లోపల గొలసి వైకుంత నంద గోపాల్కులు ఆనందమూన
మేగిరి పొందుగా బలికిరి కందువతోను:
విష్ణు పాదమున యెలసిన దానను "ముంగిట ముత్యము మూలధనము
అష్ట దిక్పాల్కులు అందరు గొలిసిరి మనకు
విష్ణు గండము కొరకు ఎలియ గంగను గొలిచితే కలుగు సంపదలు
రేపల్లిలో కొండంత దాపు అవును గోవులకు
నందుని వింట బుట్టి నాతి నైతిని నేను మనకు
బలభద్రుడు నాయన్న గోపాల్కులు మందలకు
పల్లికొండాయె సంతోషమునను"
తరివారు గొల్తురు ధర్మాత్ములూను పద్మనాయుని ఆడిగె పశుపతిరాజు:

గంగను కొలువదగునని పద్మనాయుడు కోటమరాజుతో చెప్పుట

అడిగిన పద్మనాయుడు అపుడిట్ల గనియె:
''తల్లి భాగీర్థి తరాతరము మనకు
గంగ అనంగ నీరు కలదు జగితిలోను
గంగలో ముణిగితేను కలుగు పుణ్యంబు
నీరులేక జీవనము నిలువ దెవ్వరికి
నీరూపకారము నీరు తరముగా
యినుమా గంగను చేపట్టి యీశ్వరుడు
పుప్పొంగె
శక్తి శాయంగ ఈశ్వరునికి
శంకు చక్రము గలిగె
శక్తి చాయంగ బ్రెంహ్మకు స్తానంబు
గలిగె
శక్తి చాయంగ విష్ణు శేషపు మీద
పవళించె

శక్తి చాయంగ అరిచంద్రుడుకు
చంద్రమతి గలిగెను
సాంబ్రాజ్యం గలిగె సంతోషపడెను
శక్తి చేయంగ మాంధాతరాజు
సతియును సుతులు
కలిసి వుండిరివారు కడువేట్కతోను
శక్తి చాయంగ కృష్ణుడు చరణము
యేటుబడి
కటికి జగన్నాధుడై తటుకున
వెలిసె
కటకట అనుగా గంద్రగొడ్డట నరికిన
కొట్టినా తల వొచ్చి గొబ్బున అతికె
యెచ్చైన సంపదలు యిచ్చేను గంగ
అక్షయముగ గొలుతాము ఆవుల
మందలో''

కోటమరాజు గంగకు కొలుపులు చేసి మొక్కుట

కాటమరాజు పద్మనాయుడు
కడువేట్కతోను
తిరుమందుల వారిని తీవరముగా
బిలిచి
అరిటి స్తంభాలు పందిరి ఆదిలక్ష్మికిని
పచ్చని పందిళ్ళు పెట్టిరి పాలేటి
వొడ్డున

తమలపాకులు తోరణాలు తగ
వేట్కతోను
పాలవెల్లి గట్టిరి ప్రఖ్యాతిగాను
నూలి స్తంభాలు అరిటి మాకులు
దెప్పించి
మగువుకు తరువాత మాలి గట్టించెను
మల్లెలు మొల్లలు మంచి కురువేళ్ళ

కస్తూరి వీర గ్రంధము కనుక కన్నపుత్రుల రామ! కరకంఠులభామ!
బండారు పాప విమోచని భాగీ ర్తివమ్మ!
సకల పదార్థములు సమర్పించి శాప విమోచన శాంభవివమ్మ!
రపుడు యేపున నీరూపు యరగని వార్ని
బద్దిగొర్ల మంచి బాగనైన తగుళ్ళు కాపాడుదువమ్మ రక్షింతువమ్మ
పారిగొర్లను గావు పోతును దెప్పించి ధరలోను పెద్దిరాజు దండె త్తిపోయి
గంగను గొలచెను కాటమరాజు వురవడి యెదురొమ్మున పోట్లును నాటి
జాము జామున బోయించె జాము జంగ ప్రతాపుని చంపి సరిపీరకల్లున
భోజనాలు వొరిగిన పెద్దిరాజున సరుగున
బొల్లేవు బస్వన్నను పొసగ రప్పించి మాట్లాడించిన గంగవు నీవు
తెల్లవారిన దాక గంగమ గొలిచెను ఆవులకు యెద్దులకు అరిసి వేగంబె
వల్లవులు తిరుమందులు వైన వైనాన (పూ రెల్ల) యిప్పించి పూనిక చేసి
పద్మనాయుడు రాజు ప్రఖ్యాతిగాను పల్లవాది రాజుల పగలు వీడేర్చు!
గంగను వేడిరి కరములు మొగిసి తల్లివి నీవు'' అని దండంబు
''సక్కదనము తల్లి! జాగార వెల్లి! పెట్టిరి ॥౨౬॥
అరియ రాజులకు తల్లి! ఆనుచు శోభిల్లి
సొంపు యింపుల ప్రేమ! జోడు

చందమామ

గంగ కాటమరాజును అనుగ్రహించుట

సాటి గాబట్టి గంగ సంతోషపడెను కవులావుల రక్షింతు కాటమరాజ!
మట్టి పెయ్య వచ్చెను మందలో పోలురాజు పగలు పోకుండ నిలిపి
గలసె వారికి మీకును వైరంబు చేసి
కలకల నవ్వుచు గంగ తా బలికె: వీరకల్లుగా సంపింతు నేను
''పల్లవాది రాజుల పగలు మడిపింతు ఇనుగలు గుర్రాలు యెద్దులావులను
నీల్లను పుట్టిన పూరెల్ల నేరంబుచేసి ధానాపళానలు సంపింతు నేను
పుల్లరికి యిప్పింతు భూపాలకుండ!

అంభోయని యెద్దుల అలుగులు ఆరగించు
కుంభిణిమీద కూలేది నిజము
అంచితంబుగ కోట్లు ఆవులు యెద్దులు
చెల్లును పంచలింగాల కొండ చుట్టు''
అని చెప్పి ఆ శక్తి
అదృశ్యమాయె ॥23॥

శ్రీరాములు. ప్రమాదీచ నామ సంవత్సరములో కార్తీక శుద్ధ సప్తమి బుధవారము నాటికి గుజ్జర్లపూడి కోటయ్య కొమారుడు పెంటయ్య వ్రాసిన ప్రతి. యర్రయ్య తరకవాదము. తప్పులు వొప్పులుగా దిద్దుడి వో బుద్ధిజనులారా!

-:)o(:-

అనుబంధము – III

అలుగులు పోలు

అవతారిక

శ్రీ పార్వతీనాథు చిత్తమున దలచి
గోపాల కృష్ణుని కోరి నుతియించి
బ్రహ్మదేవుని దలచి భాగీరథికి
మ్రొక్కి
సింహయానపట్టి చేరి గణపతిని
అష్టాది వరణాల అయ్యల కొనియాడి
ఆదిమా కవులకు అస్తము లెత్తి
మ్రొక్కి
పృథివిలో ముమ్మయ్య పోచయ్య
యిద్దరు
ధనముకొండలోపల తగ వేట్కతోను
పనిపడి కంతసరి బాలలిద్దరూను
బొంగరాలాడిన పూనికె వినుడి
సంగతి చెప్పెద
శ్రవణానందముగాను
యింపుగా సభవారు యిందరు మీరు
కంపింప యీ కథ ఘనులార
వినుడి

ముమ్మయ్య పోచయ్య వేడుక బొంగరాలాడుట

ముమ్మయ్య పోచయ్య
ముద్దుబాలలిద్దరూను
అమ్మనగరు బొంగరాలు
అందుకొని వేగ
కనకసరి పచ్చల కంఠసరి బాలలు
అనుదినము బొంగరాలు
ఆడుచునుండ
పద్మాల్గుయేండ్లు పరియంతరము
దనుక
అరుదైన బొంగరాలు ఆడుచునుండిరి
చిత్రభాను సంవత్సర శివరాత్రి
మాసమందు
శాస్త్రమంతులై నట్టి చిన్నబాలలూను
దేవేంద్రవైభోగ ధీరులై నంత
దేవతా బొంకరాలు దినదినమువారు
సంతోష చిత్తులై తమరాడసాగిరి
అంత్యకాలము వార్కి అయ్యేటి
తుదకు
వేడుకలకు తమరాడిరి వెండిములికి
బొంగరాలు

ఆడిచాలించి అవిముద్దరించి బచ్చన బొంగరాలు పరిలెసు సేయించిరి.

ముమ్మయ్య పోచయ్యలు దేవతా బొంగరాలిమ్మని సిరిదేవి కొమరక్కలను కోరుట

పోచయ్య ముమ్మయ్య పొంకంబు మెరసి
'పెద్దలనాటి బొంగరాలు పెట్టెనున్నావి
యిద్దరము పలుకరించక కాని యియ్యదు తల్లి'
అని యిట్లు తలపోసి
అమ్మనగరుకు వచ్చి
క్షణములోపల వచ్చి తల్లి సముఖాన నిలచి
కామితఫలదులై కరములు మొగిచి:
''పద్మలోచనలార! పద్మినులార!
విద్వాంసులైనట్టి వో వెలదులార!

యిన్నాళ్ల దనుకను వేడుక బొంగరాలు
పదిలముగ దాచినారు బంగారు బొంగరాలు
ముదమొప్ప అవి మాకు ముదల బెట్టించు
సిరిలక్ష్మి పార్వతి సరివచ్చు మీరు
హేమంపు బొంగరాలు
యేమనక మీరు మారు మాటాడక మంచి వాక్యమున
తీరైన బొంగరాలు దీవించి యియ్యండి"

అశుభములను తెచ్చెడి దేవతా బొంగరాలు ఆడవలదని సిరిదేవి కొమరక్కలు బాలురకు హితవు చెప్పుట

బాలల మాటలకు పణతు లిట్లనిరి:
''వాలాయముగ బాలలార! వచ్చి
దేవతా బొంగరాలు తెమ్మంటి

అవి మీకు వద్దురోయి అన్నలార!
వినుడి
మీరిపుడు ఆర్గురు చక్రవర్తులు పదహార్గురు రాజులు
రిపుడు పైరము చాతను వర్ధిల్లరై రి

అంతలోనేవారు అనుమానముచేత బలభద్ర కృష్ణులు యెరుగంగ నాడి
కంతసమున కొందరు కలహమున జలధిలో ద్వారక సమయదే నాడు?
కొందరు నాటినుండి బొంగరాలు
అనుకోంగ భువిలోన అది నేటి దనుకాను
విందము మేము తరాతరము బొంగరాలు తలువ నే
జయముగాని బొంగరాలు వెరతు''
క్షేమాస నుండ సిరిదేవి కొమరక్క చెప్పి మాటలకు
పాయక ఆడిన ఫలమేమి మీకు వరుసతో బాలలకు వజ్రాలు నాటి
యప్పటివలె యిద్దరు యేర్పాటుగాను వీపున మొనలు వెళ్ళినట్లాయ
తప్పులు ఒప్పులు తరువాత లేక ''సంపదల కాశించి శరీరములు
నేను చేయించిన బచ్చన బొంగరాలు దాచుక
బోడికలార! మీరు బొంగరాల బ్రతికేటి వారికి భయమటే తల్లి
బయట చేరి కాలము దగ్గరకు వచ్చె
ఆడుడి అన్నలార! అందముగ మీరు సంవత్సర ఫలము
దేవతా బొంగరాలు తెమ్మన వచ్చునా బొంగరా లిచ్చి మము పంపవే తల్లి!''
రామలక్ష్మణులు రమణతో నాడి
సీమెల్ల యెరుగంగ సీతను
గోల్పోయిరి

అగుమంచి దేవతా బొంగరాలు తెచ్చి బాలుర కిచ్చుట

కంతసరి బాలల కదలికె జూచి అతివేగమున దీవించి అగుమంచి
"నేర్పైన బొంగరాలు నేనియ్య యిచ్చె
వెగతు ''ప్రతి వాదించక బాలలార!
అగుమంచి యిస్తేను అన్నిటికి పట్టుక మీరు
లెస్స'' వోడుగెల్పులేక వుర్వపై మీరు
జాల పల్లకిలోన జనినాథు చెల్లెలు ఆడుడు బొంగరాలు అన్న లార!
శేషుని బోలిన జలపోత బొంగరాలు మీరు"

హెచ్చుగా ముమ్మయ్య యులమి పోచయ్య
అందిరి బొంగరాలు అగుమంచి చాత
కండువతో లింగముద్ర కలిగిన బొంగరాలు
ముమ్మయ్య అందుకొని ద్రొక్కెను వేగ

విష్ణుముద్ర బొంగరాలు వీరశూరుండు
వచ్చందుల పోచయ్య పరగ తానందె
ఆంపించిన బాలలు అమ్మ నగురు వెడలి
మద్దికాయల మేడవద్ద కమరి వేగ వచ్చిరి

బాలురు సంగడీలతో కలసి పందెముల చవికెకు వెళ్ళుట

పట్టైన మేషాలకు పల్లాలు వైచి
పట్టు వాగెలు బట్టుక బాలలకు దెచ్చిరి
యేడికల నెక్కిరి యిద్దరు సంగడీలు
అందలాలు యెక్కిరి అతివేగమున కదలిరి
కొందరు సంగడీలు గుర్రాల నెక్కిరి
సూర్య సోమవీథుల శూరులై బాలలు
పేరాల ద్రొక్కించు బిరుదు మేషముల
తప్పెట్లు పిల్లగోవులు ధారలు భూరగలు
వుపాంగముల చాత వూరు వెళ్ళిరాగ
పట్టము కాంతలు భ్రాంతిపడి చూడ
విష్ణుండు పోచయ్య ఈశ్వరుడు ముమ్మయ్య
బాలలు బొంగరాల బయటికి వచ్చి

వాలాయముగ బాలలు వచ్చేటి విధము
ముప్పై కురశాలలు ముమ్మయను కొలిచి రాగాను
అప్పుడు ముప్పైయిద్దరు అల్లుని కొలిచి రాగాను
ముదమొప్ప యేడికలతో ముస్తీదులైరి
చుట్టుకొమ్ములకు సూర్యపురము వాగెలును
పట్టు కుచ్చుల జూలు పల్లాలు మీర
ముత్యాల కుచ్చులు ముఖపడిగె వాగెలు
పుత్తళి గొలుసులు పూలతరులట్లు
డాకాల పెండెంబు జల్లుల ముస్తీము
భీకరాకారమై బిరుదు మేషములు
శేషుపు పేకిటి చిల్లకొండి యేడిక

హెచ్చుగా ముమ్మయ్య యెక్కెను వేగ
పచ్చలందుల పోచయ్య పల్లకొండి యేడిక
మచ్చికతొ యెక్కెను మరివేగ కదిలె
ముత్తాల గొడుగు నీడన ముమ్మయ్య కదిలె
చిత్తజుడు పోచయ్య శంఖు చక్రముల నీడన
పచ్చ గొడుగుల నీడన బాగొప్ప గదిలె
గచ్చుటరిగెల వారు కమ్మికొని రాగ
బంగారు బొంగరాలు పటించుకోని
సంగడీలు తాము చయ్యన కదిలె
బొడ్డు గంటలు పేరెములు బారుచును
యేడికలు బోడికల హెచ్చరికతోను
వడి వడి బాలలు వచ్చిరి కదలి
తెట్టె రావుల బయట దేవునిగుళ్ళ వద్ద

పుట్టమెగసి బాలలు పొట్టేళ్ళ దిగిరి
వాసెలు కురుసాలెలు వారందుకొనిరి
శేషువు బోలిన మేషముల దెచ్చి
మరివేగ సిరిపొన్న మాకులకు గట్టిరి
యిరుగడ సంగడీలు యెక్కిన అందలాలు
అన్నరావుల బయట అందరాలు దిగెను
ధన్యులకు బట్టిన జగజంపు గొడుగులు
కొండ రావులకును గొడుగులు శేర్చిరి
పండిన పనసల పల్లకీలు చేర్చిరి
పండ్యాల చవికెలో బాలలు సంగడీలు
అందరు కొల్యుదిరి అతివేట్క నుండిరి

బొంగరాలాట ప్రారంభము

కొలువున్న బాలలు గొబ్బున లేచి
కాశల బిగువార కట్టిరి వేగ
వాసిగా బొంగరాలు వారందుకొనిరి
కుశలవులు ఆడినారు కొంతకాలంబు
బలభద్ర కృష్ణుండు పరగంగ నాడి

దుర్వాసు శాపాన డుల్లిరి యాదవులు
పేరులు కలియుగమున పెంపొంద వలెను
బ్రహ్మ త్రిమూర్తులు పరగ బుట్టించి

అంభోధి బలమున అంబరీషుడు గొల్ల
కుంభినిమీద రాలెల్ల గోవులై పుట్టి
అంభోజు వంశాన ఆయ పరీక్షిత్తు
పరీక్షిత్తు వంశాన బలువైన
బొంగరాలు

తరాతరము నాటినుండి దాచిన
బొంగరాలు
దాచిన బొంగరాలు ధాత్రిపై నిల్పి
పోచయ్య ముమ్మయ్య
బొంగరాలందిరి

సంగడీలను ఉద్దీలుగా సమకూర్చుట

సంగడీలను బిలిచిరి చయ్యన వారు
''జెట్టెబోయిన మల్లు! జడదార వెంకటి
పట్టి మీరిద్దరు వుద్దిగా వుండండి
ముత్తబోయిన పాపన్న!
బత్తుల గోపన్న!

అత్తుకొని మీరిద్దరు ఆడండి వుద్ది"
అనిన సంగడీలు అందిరి
బొంగరాలు
వనముల సీడల వ్రాసిరి గెర్రలు

పురస్త్రీలు బొంగరాలాటను వేడుకతో చూచుట

భామలు నీళ్లు మోతురు
భావులు మూడు
అగుమంచి కట్టించిన అగ్గుబాల భావి
ముమ్మయ్య కట్టించిన ముత్యాలభావి
నిమ్మలు మావిళ్లు నేరేళ్లు చుట్టు
సిరిదేవి కట్టించిన చెంగల్వ భావి
ఆరువేళల భావికి అయ దక్షణాన
కల్లాల కాంతలు గంగరావుల బయట
ముత్తాల జాజులు మల్లెల వనములు
గురుతైన శంభుని గుళ్ళ దాపునను
వుద్దీలు వకరొకరు వనరంగ బట్టిరి
అరుదైన బొంగరాలు ఆడంగ సాగిరి

బాలలాటలు చూడ ప్రజలు వచ్చేరు
పాలకాపిళ్ళవారు బారులు గట్టుక
చేలగంపలవారు చేరి చూడంగ
తిరుపతి పరుష వలె తీరుగా వచ్చు
సిరిబాల ముమ్మన్నను చేరి చూచేరు
కాంతలు మగువలు గంధర్వ స్త్రీలు
భోరున చూచేరు పోచయ్య నపుడు
ముంచుకొని సభవారు ముమ్మయ్యను
చూడ
పొంచుకొని సభవారు పోచయ్యను
చూడ

సంగడీలు బొంగరాలు సభవారు
చూచేరు
పుచ్చుకొని బొంగరాలు పోచయ్య
ముమ్మయ్య
డాచాత బొంగరము వలచాత జాలె
పుచ్చుకొని బొంగరాలు భూషింప
సాగిరి
పదివేలకు తీరించి పాలమాని
బొంగరము
పాలమాని బొంగరానికి
పగిడిది ములికి

యేనూటికి తీరింది యేగెమాని
బొంగరము
యేగెమాని బొంగరానికి యెండిది
ములికి
పట్టుతాళ్లు దాపిని బలువైన
బొంగరాలు
చుట్టిరి జాలెలు చోద్యంబుగాను
వేడుకతో బొంగరాలు వకవిడుత
నాడిరి.

పందెము కట్టుమని పోచయ్య ముమ్మయ్యను సవాలు చేయుట

ఆడి చాలించియు అపుడు పోచయ్య
వల్లపుల ముమ్మయ్య వంక
పారజూచి
"కల్లరిపులకు వైరి! కంతసరి
ముత్యమా!
అలర యీడుజోడు మాయమ్మ
సైదోడు
నామీద ప్రేమగల నా మేనమామ!
విన్నపము చేసేను వినవోయి
మామ!
యిన్నాళ్ళ దనుకను వేడుక
బొంగరాలు

ఆడితిమి యింతవరకు అవునని
మెచ్చంగ
వోడు గెల్పులు లేక వుల్లాసమునను
వాద ప్రతివాదంబు వచ్చును మనకు
అందుకొని బొంగరాలు ఆడవలె
మనము
వాటు పందెము కానవచ్చు
మనకిపుడు
వాటు పందెము మామ! పప్పుమని
పలికె

పందెము వలదని ముమ్మయ్య పోచయ్యకు హితవు చెప్పుట

పోచయ్య మాటలకు పోలురాజు తాతలు ఆడిరి ధనములు వోడి
సుతుడు బలరామ కృష్ణుండు పరగంగ నాడి
"రచ్చరావుల చిలుక! రఘువంశ జలములో ద్వారక సమయదే నాడు?
తిలక! రాముడు [2] మలిసెట్టి రమణతోనాడి
కొమనాల సింహము! గుణవంశ జమదగ్ని గోల్పోయెను చీకటి
తిలక! కోనలోను
పోరు రిపులకువైరి! పోచయ్య! రామ లక్ష్మణులు రమణతో నాడి
వినుము సీమెల్ల యెరుగంగ సీతను
వనరంగ వాటు పందెము గోల్పోయి
వప్పుమంటివి నీవు కుశలవులు తమరాడి ఘోరాజిలోను
వనర యిద్దరి సందు వాడు[1] గెల్పు యసగంగ తండ్రి మీద
ఆయితేను యెదిరించినారు
నీవు వోడితేను నేరంబు తనది వోడుగెలుపు లేక వూరికే మనము
తాను వోడితేను తలవంపు తనది ఆడుదాము బొంగరాలు అల్లుడు!
దేవతలు ఆడితొల్లి దేశములు పోచయ్య!"
విడచిరి
కవురవులు పాండవులు ఆడి
కాపురాలు విడచిరి

పందెము ఒడ్డుమని పోచయ్య ముమ్మయ్యను బలవంతము చేయుట

కందువతో ముమ్మయ్య కలకల "యంత చెప్పినగాని యెరుగవు
నవ్వెను: నీవు

---

1. ఓడు 2. పరశురాముడు

పందెము కావలెనని పలికేవు సారెకు
యేపందెమడిగినా యిస్తును నీకు
ధీమంతుడ! కోపంబు తెచ్చుకోవద్దు''
మామ ఆడుమాటలకు మరి
చిన్నిపోచయ్య
''యేమంటివి వో మామ! యెంత
మాట్లాడితివి!
పోరు వచ్చిన వెనక తల్లి పుట్టిల్లు
పేరు చెప్పకుంటేను బిరుదు
దక్కెన?
వెనుకతియ్య నేటికి వినవె
వో మామ!
కనకము వక పందెము
కవులావులు వకపందెము
మెడనున్న సొమ్ములకు మేటి
పందెంబు"

అడుగు దర్లక వప్పుమనె అల్లుడు
పోచయ్య'
అల్లుడు మాటకు అప్పుడు
ముమ్మయ్య
"తక్కిన వాడైతె తర్కించగలడు?
వక్కపందెమునకు వంటి చేస్తివి
నీవు
రెండో పందెము లేదనరాదు
మూడో పందెమునకు మొనసి
యాడితేను
కళగుల్కు నక్షత్రాల కంఠమాలకు
సాటి
కొయ్యపూసకు సరి కోరితివి నీవు"

ముమ్మయ్య తన పచ్చల కంఠమాల విలువను చెప్పుట

అప్పుడు ముమ్మయ్య అల్లునివంక
జూచి
క్రమమున కోపంబు కన్నుల
కురియంగ
ఘరీన యీటెలు గాడినట్లాయ
ధరణి మిన్ను రెండు
తారసిల్లినట్లాయ
భళభళా యని పల్క బాలుడు
ముమ్మన్న

''కళగుల్కు వయ్యన యిట్లాడ
వాకెట్లు తోచె?
చుక్కలు దాపిన సొంపైన మణికి
కొయ్యపూసలకు సరిశాయ
కోరితివినీవు
వయ్యన నిట్లాడ వాకెట్లు తోచె?
వోషము లేనట్టి వనమాలపేరు
చుక్కలు దాపిన సొంపైన మణికి

చెక్కపూసలకు సరిశాయ చెల్లునా
నీకు?
రావణబ్రహ్మను రణములో బట్టి
కావరం బణచిన ఘన కంఠసరియు
కుంభకర్ణాదుల కూలంగ వైచి
గంభీరమైనట్టి ఘన కంఠసరియు
తాటకి మర్దించి ధనువులు విరచిన
కటిక జగన్నాథుని ఘన కంఠసరియు
ధనకోటి స్నానంబు తగనాడి తెచ్చి
ఘనమైన రత్నాల కంఠమాలికెయు
వ్రడంగి చేసిన వనమాల పేరు
దొడ్డశాయ నికెట్లు తోచె పోచయ్య
ఆయితన్న యేలు ధనముకొండ
ఆంగళ్ళ వెంబడి
పోచయ్య తన తులసి వనమాల మహిమను పొగడుట

తమ మామ ముమ్మన్న
దట్టించినందులకు
సమర నిశ్శంఖుండు సరగ
నిట్లనియె:
''తోచని మాటలాడేవు దొరవంట
నీవు
యాచకులు బెట్టుదురు యిటువంటి
సొమ్ములు
లెఖ తేలిన సొమ్ము నీవు పెట్టినావు
మేనమామవుకాక మించి వకమాట
ఆడితివిగాక నిన్నవుననరాదు
సాక్షాత్తు దేవుండు సకల జీవులకు

అమ్ముదురు కాసుకొకటి ఆ తులసి
పేర్లు
కుబేరు చింతకొండవాగుల వెంబడి
సైకాలుగా బెరిగి శానలు గలవు
కూలికాండ్రను దెచ్చి కోసి రంపాల
వెలచేసి అమ్ముదురు రాగి కాసులకు
వాసి కెక్కిన యట్టి పజ్రాలపేరు
దాసరి పూసలకు సరిశాయ ధర్మమా
నీకు?
ఆచరణకు రాని మాట ఆడంగ నేల?
పోచయ్య చాలును బొంగరము
వేయుమ''

వక్షమి లేని యీ వనమాల పేరు
ముగ్గురు త్రిమూర్తులకు మోక్షమైనట్టి
జగమెల్ల రక్షించు జయము
వనమాల
పుట్టింప రక్షింప పొడవణగింప
యిటువంటి సొమ్ములకు యీడు
లేదనెను.
యేనూరుకోట్ల భూమండల మెల్ల
యెనభై నాలుగు లక్షల జీవరాసుల
నెల్ల
కాపాడు వనమూల కడలేని యట్టి
కోపము శాంతము గుణము వనమాల

---

౩. మోక్షము

వనమాల కొంచమని వున్నదే మామ చిత్తవృత్తుగ పోల్లెడి చిలకమ్రికాడ
కానక ఆడుకొంటివి ఘనుడ అత్తుకొని పగతుల హతముగా చంసి
ముమ్మన్న ముక్కంటి బాణము
నీ కంతమాల యేమి నిక్షేపము వక్షస్థలంబు నాటి
చేసీనిr చెరుకూరికాడ చెల్లె మీ తండ్రి
పాషాణమైయ్యుండు బాల ముమ్మన్న పొంకముగ తొలసి తీర్థము పోసె
వో మామ ముమ్మన్నr వొకవార్త మా తండ్రి
వినుమ అంచితముగ కయిలాసమునకు
సామెత చెప్పేను జనులెల్ల యెరుగ అంపె పల్లికొండ
తాతలు యేడు తరాలవారు నాడు మోక్షము యిచ్చు వనమాల
అమర మీ అయ్యలు అయిదుగురు పేరు
చెల్లిరి కానక మాటలాడితివి గర్వంబుచేత
వారికి మోక్షము వనమాలపేరు యికనొకటి వో మామ!
యిరువంశముల వారికి యరగడ్డపాటి
యిహపరముల త్రోవలు బాలరాజు లందరు పయనమైపోయి
అలనాడు మీ తండ్రి ఆవుల సిద్దిరాజులమీద శానల మీద
పోలురాజు యుద్ధంబు చేసి యిల మీద వరిగిరి
జంగాల కొరకునై సమరము చేసి వేగంబె జాలెచుట్టి వేయుము
భక్తులందరని పంపె పర్వతాము బొంగరము"

బాలురు పందెపు బొంగరము లాడుట

పోచయ్య మాటలకు సరిపోను మునుపుగా చిన్న వొడ్డి ముమ్మన్న
ముమ్మయ్య వైచె
'అక్కకొడుకువు గాక ఆడితివి నీవు' అటు వెనుక కుప్పించి వైచె
పచ్చల కంఠసరి పరగ వనమాల పోచయ్య
సరిపందెములు చేసి జాలెలు చుట్టి వోడు గెలుపులు లేక వక
అందుకొని బొంగరాలు విడుత నాడిరి
ఆడంగసాగిరి వడివడి నాడంగ వచ్చె కోపంబు

చెమటలు వుర్విపై దిగజారగాను ఆడిరి బొంగరాలు అతి వేగమునను.

ముత్యాల మలిసెట్టి ముద్దుకోడలు బొంగరాలాట చూడ వచ్చుట

అగుమంచి కట్టించిన అగ్గునాల బావి పున్నమ చంద్రుని బోలిన కాంతలు
వచ్చిరి ధనకొండనుంచి వనిత ముత్యాల మలిసెట్టి ముద్దుకోడలు
లేనూటికి తాను
కలువ రేకులవంటి కన్నుల కాటికె చూచె బాలల ఆటల చోద్యంబుగాను
బన్నసరములు కీళ్లు పతకములు
మెడనూళ్లు

ముమ్మయ్య వైచిన బొంగరము కోమటి బాచమ్మ కాలిలో దిగబడుట

తముకాన ముమ్మన్న తాజుట్టి జాలె చేటుకు బొంగరము చేడెకాలు నాటె
యగసి భోరన యార్చి యిట్టట్టు కత్తి వలె బొంగరము గాడిన
జూచి యపుడె
తగిలి దనుని గొట్టు వీరభద్రుని రీతి నెత్తినున్న నీళ్లకడవ నెలత బట్టలేక
బొంగరము రివ్వున బోవైచె భుజమున బట్టలెక భూమ్మీద వైచె
ముమ్మయ్య ధరణిపై యాకాంత
చేతులో వైచి చేరు తెగివచ్చి తా మూర్ఛబోయె
మబ్బు పొడుగున యగసి మాయమై ఆ కాంత మూర్ఛిల్ల అందరు జూచిరి
బొంగరము కోకలు గప్పిరి కూడి యిరుగడల

ముమ్మయ్య బాచమ్మకు ఉపచారములు చేయుట

కనులెత్తి ముమ్మయ్య కాంతను పెరికి బొంగరము తియ్య పిరికి
జూచి వారంచు

కమ్మరిని పిలిపించి పటకార్ల తెప్పించి
గట్టిగా తియ్యించిరి కమ్మరిచేత యదలేక రక్తము యేరులై పారె
పుక్కిట తాంబూలము భూమిమీద వైచె

పట్టు చీరెలు దెప్పించి పట్టెలుగ జేసి
గట్టిగా గాయమునకు కట్టిరి వేగ
కర్పూర పలుకులు తెప్పించి కర్ణముల వూదించె
దేహమెల్ల చెమట బుట్టి తెప్పిల్లిచూచి

బాచమ్మ ముమ్మయ్యను దూరుట

చిన్ని ముమ్మయ వంక శిరసెత్తి చూచి
కిను లెత్తి చూచియు కాంత యిట్లనియె:
''అయ్యయో? ముమ్మన్న! హత్య గట్టు కుంటివి
కట్టు కుంటిరి బాలలార! కడు క్రొవ్వి మీరు
వయ్యన జనులెల్ల వోర్వలేని మాటలు
ఆడికెలకు లోనైతివి అన్న ముమ్మన్న
చేటుకు పుట్టిల్లు చేరనిచ్చేర?
నేరము తనవల్ల నిందమోపేరు
కూరిమి పెదసెట్టి కూతుర తాను
కోటికి పడగెత్తిన వారి కోడలిని నేను
తన సాటివారిలో తలవంపు లాయె
చేస్తిరి బాలలార చల్లంబు మీరు
వస్తిరి తనసాటి వారెల్ల రాగ

వర్తకుల వంశాన వంచనలేని వార
కాలికి చేటుదెస్తిరి ఘనపుణ్యులార
అపకీర్తి దెస్తిరి అన్నలార మీరు
చేపట్టరు అత్తగారు జనులు
నోరు ముయ్యరు
మూకుడు గప్పేర ముమ్మన్న వినుము
చేకొని పుట్టిల్లు చేరనిచ్చేర
మూడు ప్రాణాలు వలగొంటివి
ముమ్మన్న వినుమ
బల్మి గల్గితే బదుకవలెగాక
హెచ్చుగా అన్నలకు వచ్చిన త్రోవ
మీయన్నలకు వచ్చినత్రోవ
మీ కెన్నటికి వచ్చినిఁ
కయ్యానకు మీరు కదలి పోగాను
తన కన్నులార తాన్నెన్నడు జూతు.
తన వుసురు మీకు తగలక మానదు''
అతివెమాటలు బాలలకు అలుగులై నాటె

సిరి బాల ముమ్మన్నకు చిన్నపోచయ్యకు
గురిచేసి బాణాలు గుమ్మినట్లాయ
వల్లవుల ముమ్మన్నకు వజ్రాలు నాటె
బల్లాలు యెదురొమ్ము పరిపినట్లాయ
కల్లందుల పోచయ్యను కత్తులు నాటె
కల్లిలో పగవారు కమ్మినట్లాయ
వీటెలు యెదురొమ్మున వేసినట్లాయ

ఘరీన అమ్ములు గాడినట్లాయ
పూని కటార్లతో పొడిచి నట్లాయ
"ముమ్మయ్య యెదురొమ్మున ముప్పిళ్ళు నాటి
కమ్ముకొని రక్తము కారెనని విందు
చేకొని కండలు చెదిరి ముమ్మన్న
పొన్నకాయంటి శిరస్సు పొడిచెనని విందున"

ముమ్మయ్య తన అన్నల వార్తలు చెప్పుమని బాచమ్మను కోరుట

ఆ కాంత అడలుచు ఆడుమాటలకు
దయయుంచి ముమ్మయ్య తరుణితో బలికె
బాల కోమటివారి పడతిని జూచి
"చాల చక్కని యింతి జాజి పూజంతి
సకియ మెరుగులబంతి! జాజి పూజంతి
మక్కువపు బొమ్మ మగువ పుత్తడిబొమ్మ
యలమి జనులుమెచ్చ యలనాగ బాచమ్మ
అలివేణి యరణప్ప అగుమంచి మారు
యలనాగ మూడు ప్రాణాలు యట్ల వలగొంటిని?
నలనాక్షి చెప్పవే? నా తోడు సీడ?

యిప్పుడాడిన మాటలు యేర్పాటు గాను
చెప్పము బాచమ్మ మా చెల్లెళ్ళమారు
మొనసి కోమటి బుద్ధికి మోసంబు లేదు
కనకాంబరంబులు కట్నాలు సొమ్ములు
ధనకొండ లోపల తోడబుట్టువు నీవు
సారె చీరలు నడిపేము సైదోడ నీకు
నేరము లేకుండ నిందలేకుండ
పోడిమిగ పుట్టింటికి పోయి విడిచేము
సంతోషమున మేము సారెలు నడిపేము
నీవాడిన మాటలు నవ్వులు గావు
బొంగరాలాడ బట్టి పుట్టు పూర్వాలు
ముందర వచ్చేటి మోసంబు తెలియక

ఆదితివి యీవరకు ఆడినమాటలు ఆ వార్త నీకేటికి ఆనతీయవమ్మ
కొమరక్క సిరిదేవి కొలువులోకి దాచక చెప్పుము సయిదోడు నీవు''
పోయి

అన్నల వార్తలు సిరిదేవికి తెలియునని బాచమ్మ చెప్పుట

బాలల మాటలకు పణతి యిట్లనియె మీ యన్నలు బోయిన మేలువార్త
''కలకాలము ధనముకొండ నేనెరుగ
కడు వేడ్క తోను మీ అమ్మ సిరిదేవిని
యేలిన వార్తలు యెరుగుదు గాని మీరడుగబొండి
ముప్పైమూడు నేల కోటలు అమరంగ చెప్పేని అన్నలార మీకు
మూడు గడిదుర్గాలు పయిడికాని తల్లయ్యను పరగంగ
యిప్పుడు యేలుచున యెరుగుదు ఆడుగుడి
గాని వయినాన మీ అన్నల వార్త చెప్పేని
కంతసాని బాలలార కడమవార్త కోపము మాటలు గురి కాయరాదు
నేనెరుగ అపద మాటలు అవి నిజముగావు
ముమ్మన్న బొంగరము ములికి పగవార మాటలు పాటింప దగదు
నాటినందులకు పోరోయి ముమ్మయ్య పోచయ్య
దిమ్ముబట్టి మిమ్ము తిట్టితిగాక మీరు
చేటుకు బొంగరము ములికి పోరాదు నొవ్వుచే పురిలోకి తాను
నాటినందులకు యేరితి పోవలె యిప్పుడు నేను
ధీరులార మిమ్ము తిట్టితిగాక వొప్పగించరోయి వో బాలలార''

బాలురు బాచమ్మను ఆమె అత్తవారింట దించుట

కెంపులు దాపిన కనకదండ పాలకి ఆడబెస్తలచాత అతివేగ
జెట్టిబోయిన మల్లు శలవడిగినారు బట్టించుకోని
అందళము దెప్పించి అతివెను సురటీలు యిసురుచు శూరులై
కూర్చుండబెట్టి బాలలు

దరవాజులు జొచ్చి ధనము కొండలోకి
పెద్దలైన కోమటి పెద్దల బిలచి
వద్దికెతో బాలలు వప్పుమని పలికిరి
యిద్దరు తసిరీబులు యిప్పించిరి
వేగ
"కద్దు వక నేరము కాయుడ మీరు
చేటుకు బొంగరము చేరు తెగివచ్చి

అతివెకాలు నాటె అనుమాన పడక
నేరము తనవల్ల నిందమోపేరు"
ప్రేమతో జప్పంగ పెద్దలిట్లనిరి
'అయ్యాలార యింక ఆటలుమాని
వాతప్ప చేతప్ప వచ్చును వినుడి
అదియెంత పని గనుక వేంచేయ'
మనిరి
అత్తగారింటికి అతివెను వప్పజెప్పిరి

సిరిదేవి కొలువు దీరుట

పట్టెళ్ళ చవికెలో పవళించె సిరిదేసి
పొలతి తా రత్నాల పోలు బోయించి
తెలివైన శీతావళి దిబ్బెము లెత్తించి
కొమర బండారము కుప్పబోయించి
కొమరక్క సిరిదేవి
కొల్వుదీర్చి యుండిరి
అగుమంచి మొదలైన అర్ధంగ

సకల యాదవ స్త్రీలు సముఖాన
సుండిరి
భక్తుని నల్లమేడ పణతి వీరగంగ
అతివె చక్కని యింతి అయితన్న
పోత
వల్లవుల కోడండ్రు వరుసతో
నుండిరి.

లక్ష్మి

బాలురు అన్నల వార్తలు చెప్పుమని సిరిదేవిని నిర్బంధించుట

ఫెళ ఫెళా వచ్చి బాలలు పొట్టేండ్ల
దిగిరి
దరబారు జొచ్చి తల్లి సముఖాన
నిలిచిరి
సిరిదేవి కొమరక్కకు చెయ్యెత్తి

కొమరక్క సిరిదేవి గొబ్బున
దీవించిరి
సమర సాహస సింహాసనము మీద
గొబ్బున బాలల కూర్చుండ మనిరి
నిబ్బరముగ బాలలు నిలచి యిట్లనిరి
మ్రొక్కిరి

''కొమరక్క వోయత్త! కృప నందుల నూక;
సామజ గంధులార! శ్రీ కాంతలార!
భామిణి మణులార! వో పణతులార!
శ్రీలక్ష్మి పార్వతికి చెలువంద మీరు
పోలురాజు నిజరాణి పొలతి నూకాంబ;
పాటించి బొంగరాలు పట్టి ఆడగాను
వేటుదప్పి బొంగరము వెలదికాలు నాటెను
నాటిన కోపాన నాతి యిట్లనియె
మీ అన్నలకు వచ్చిన త్రోవ మీకు
యన్నటికి వచ్చిని
వో గుమ్మ యిట్లనె పుల్లాసముగ ఆడెను
ఆవార్తలు జప్పమంటె అల్లి పోయెనమ్మ
నీవెంత లేదనక మేము ఆడిన మాటలు
అన్నలు పోయిన వార్తలు అనతియ్యవమ్మ
కన్నతల్లి నీవు కల్లలాడకమ్మ
కడువేగ జప్పవే కన్నతల్లివి నీవు''

సిరిదేవి బాలురను మభ్యపెట్టి జూచుట

ముమ్మయ్య పోచయ్య ముచ్చటలు వినియు
అమ్మ సిరిదేవి అక్క కొమరక్క
''వివేక మెరుగని వెఱి బాలలార
యువరెందు బోయిన యెరిగింప నేటికి
బాలలార యింతేసి పనులేటికి మీకు;
ఆ వార్తలు మీకేటికి అన్నలార యిపుడు''
మాటలు మరిపించి మరి తల్లి బల్కె
''తెట్టిరావుల బయట శంభుని గుళ్ళవద్ద
ఆడుచున్నారని అయిదువలు చెప్పిరి తల్లి కన్నులజూడ తగ నోచనైతిని
యన్నడు బొంగరాలు నాయదుట నాడరూను
కన్న కొమాళ్ళ ఆటలు కన్నుల చూచేను
ఆడుడ బొంగరాలు అన్నలార మీరు''

బాలురు సిరిదేవిని నిలదీయుట

ఆ మాటలు సిరిదేవి ఆడినందులాకు మరుగు జెప్పితివై న మాయయ్యా
కంఠసరి బాలలు కలకల నవ్విరి ఆన
''యేమి మాటలాడేవు తల్లి చిన్న వారమని చూచేవు తల్లి
యరుగని దాని వలెను సిరిదేవి
అన్నల వార్తలు అడిగిన యప్పుడు యేరీతి వుండము యాల దాచెదావు?
అన్నల వార్తలు అతివేగ జెప్పితే ముమ్మయ్య పోచయ్య ముచ్చటలు
నిముషమున బొంగరాలు నించి వినియు
ఆడుదూము ....
హరుషించి అన్నలు పట్నాన లేనిది .....
యరుగమటె తల్లి యాల
చెప్పెదావు

(అసంపూర్ణము)

ముమ్మయ్య-పోచయ్య బొంగరాలు

[ఈ తాళ పత్రప్రతిలో మొదటి పత్రము లేదు. (V.R.NARLA D.P.R.I. No. A60) నుండి ప్రతమును వరకున్నది. శివ పత్రమున కుడిభాగము కొంత విరిగి పోయినది]

.....

ముమ్మయ్య పోచయ్యలు గంగరావుల బయలులో బొంగరాలాడుటకు సిద్ధమగుట

... ... వల్లవుల ముమ్మయ్య
ఆలర యింద్రునకు జోడు
మాయమ్మ సైదోడు
నామీద దయ్ పేమ నా మేనమామ:
గంగరావుల బయట బంగరములు[1]
ఆదబోవలను[2] మనము
శృంగారపు వేడుకల[3]
తెప్పించుమనిన
రత్న[4]రావులబైట ఘడియారము
సాటించుమనెను
వచ్చిరి బాలరాజులు వసుధీశ కడకు
గాజుగోరలతోను గంధము కస్తూరి
తేజముతో బాలలకు తెచ్చి తా నలదిరి
పక్కెరబొడ్డు గెంటపై మెత్తజూలు
పల్లంబు అంసల బాగైన తరుటు
ముత్యాలు నీలాలు రత్నబంగారు
యిత్నగా సందుల యిమిడిన పల్లము
ముత్యాల ముకమరుగు ముద్దుల
కళ్యంబు
అరిటాకు మెత్తయు ఆంవాకు తరుటు
సూత్రాన కళ్యము సురవాగె తరుటు
జగబిరుదు అనువాడు
వుగ్రగాతకుడు
వుగ్రగాతకుండు వురువడినబోయి
బోడిక లిద్దరు వేడుకల దెచ్చిరి
వేడుకలవంక చూచి బాలలు
అనియేక సంతోషపడిరి

దేవతా బొంగరాలు తెమ్మని బాలురు సిరిదేవి కడకు బోడికలను పంపుట

దేవుతులనాటి బంగరములు
తేవల ననిరి
"పెద్దలనాటి బంగరములు
పెట్టెలున్నావి

---

1. బొందరములు 2. వలెను 3. ఏడికలు 4. రచ్చ

అమ్మ కూటాలకు బోడికలు
అతివేగమున బోయి
సమ్మతిగ బంగరములు సగగున
అడిగి
తెగువతో బంగరములు తేవల
మనకు''
అనిన మాటలకు వారు అచ్చోట తర్లి
వుగ్రగాతకుండనువాడు
వురువడిన బోయి

సిరిదేవి కూటాలకు శీఘ్రమే పోయి
కరములు ముకిళించి ''కాంత వింటి
వినుము
తల్లి నీ పుత్రులు ధర్మాశాలకులు
అలనాడు తొల్లి దేవుతులు ఆడిన
బంగరములు
పక్షీంద్రుల పోచయ్య
బాల ముమ్మయ్య
పంపుమని పలికిరి పద్మాయతాక్షి''

ప్రమాదకరమగు దేవతా బొంగరాల నిచ్చుటకు సిరిదేవి నిరాకరించుట

వెరగంది సిరిదేవి వెలవెలబోయి
నడుము నెక్కున విరిగి
నాతి యిట్లనియే:
... ...
... ... డిజిమ దుర్గిశ క్తికి
చేదైన పుట్టెను
రాముడు లక్ష్మణుడు రయమున నాడి
సీతను కోల్పోయిరి సీమెల్ల యెరుగు
బలరామ కృష్ణులు పరగ నాడగను
యసగ ద్వారకాపురి పట్నంబు
దగ్ధమై నీరులో ముణిగి
పోగానె కుష్ఠునకు ... ...
... ...
(ప్రద్యుమ్యుని కుమారుడు) పతగ
అని రుద్రుడు[5]

అనిరుద్రుడు కొమారుడు యసగ
వజీడు[6]
వజీడు పరీక్షిత్తు వంశ .....
.....అవుతారము చాలించి
హరి వైకుంఠమునకు అరిగిన
పిమ్మట
అర్జునుండు హరి మునిమనమల
.....
.... ని పోయి
ధర్మ భీమ అర్జున నకుల సహదేవ
సమరంబులో త్యాగ మిగిలిన
వారిని దెచ్చి
యాదవ ....
.... పురంబునకు మాహిపతి జేసి
పాండవ పవిత్రుడైన[7]పరీక్షిత్తునకు

---

5. అనిరుద్ధుడు 6. వజ్రుడు 7. పౌత్రుడైన

పరగ ఆస్తినాపురంబు ....
(పట్టంబుగట్టి) ... లును మీరు పొందుగా నిలిచి
పాండవ నందనులు పరమపద తప్పక చప్పరయ్య తగదని మనకు"
మేగిరి వుగ్రగాతకుండను వాడు వురువడిన
పరగ వుజీడు భూమి పాలింపుచు బోయి
నుండె బాలలకు వెన్నువేలు ప్రస్తుతి జేసి
వజ్రి .... తల్లి ఆడినమాటలు తప్పక
..... పావనముగా పూజించిరి వినిపించెను
తరాతరము పెద్దలు "దేవుతలు నాటి బంగరములు
నరునకు యీ బంగరములు ఆడ తెమ్మన వచ్చునా?
నాయంబు కాదు నరపతులకు ఆడ న్యాయంబు గాదు"
.... టి దాకాను అని కన్నుల కోపంబు కాంత
తరాతరము పెద్దలు దాచినారు తాబలికె:
వెరుతుము
భాగీరథి సముఖాన బంగరములు
ప.....

సిరిదేవి పలుకులకు కోపించి, బాలురు దేవతా బొంగరాలు తెమ్మని సంగడీలను వంపుట

అమ్మాడిన మాటలకు అతికె సిరిదేవి అడిన మాటలకు సిద్ధంబు
రోషంబు పుట్టె జేసి
పలికెను ముమ్మయ్య బాలలకడ యీశ్వరుడు బక్తుడు యిలదరుడు
జొచ్చి; అయితన్న
పాయక పన్నెండేండ్లు పర్వతాలు వాసికెక్కిన సోమ వంశమున బుట్టె
నడిచి హిమ్మగా రామకీర్తి ముమ్మయ్యను
పూని మల్లప్పచాత పుచ్చుకున్న తాను
వరము అమ్మను బంగరములు అంపించు
మలిచెట్టి పోచయ్య మరివీర గౌరు మనెను.

అచ్చట మాటలకు అమ్మకు
పొలతిగాను
రాజనీతులు బలుకుటకు న్యాయంబు
గాను
పోచయ్య సంగడీలు పోయి
తెమ్మనెను
కొమరగిరి నూకాంబిక కొలువుండ
గాను
సంగడీలందరు చైయ్యన వచ్చిరి
కరములు ముకళించి కాంతను
కీర్తించిరి
"యిందుముకి సిరిదేవి, కొమరక్క-
యిందరుండగాను
చంద్రమతి దేవికి సరివత్తువమ్మ!
వంతుకెక్కిన యట్టి కీర్తిమంతురాల!
సీతకు సరివత్తువమ్మ సిరిదేవి నీవు

అమ్మరో! నీవుముందు ఆడిన
మాటలకు
మమ్మయ్య పోచయ్య మద్దు
బాలలూను
పరగ కోపించి పలికిరె తల్లి!
కరకంఠుడు వర మిచ్చె కలిగిరి
పుత్రులు
నగపతులు అన నీకు నాయమా తల్లి?
మలిచెట్టి పోచయ్య మరి బాల
మమ్మయ్య
కరుకంటుడు బక్తుడు కాదటవమ్మ
కగ కంటుడైనట్టి బస్వానై పుట్టి
సందేహ మేటికి సకియరో తల్లి!
అమ్మరో! బంగరములు అందియ్య"
మనిరి

కొమరగిరి చెప్పగా సిరిదేవి సంగడీలకు దేవతా బొంగరాలిచ్చి పంపుట

కొమరక్క యా మాటలకు గొబ్బున
లేచి
సిరిదేవి తోడను చెన్నొంద బలికె:
"అంతట బంగరములు అడనే రాదు
దంతి ఘటముల వంటి కొమాళ్ళ
జూచితేను
సంతోషము గాదటే సకియరో
మకు?"

కొమరగిరి మాటలకు సిరిదేవి
గొబ్బున లేచి
వారబోసి ధూపము వరుసతో బట్టి
ముత్యాల నివ్వాళి ముదమొప్ప పట్టి
పెట్టెలలో బంగరములు చేపట్టి
అందుకొని
అట్టె బాలల చేతికి అందిచ్చె
నూకాంబికె

దీపంపు కళలతో చంద్ర బింబంబు యలమక్క వడికింది యరనూలు
బ్రాహ్మణక్క వడికింది పట్నాలు జాలె
జాలె ముత్యాల కుచ్చులు ముప్పది జాలె
చెలగి కస్తురి నుదుట దిద్దిన కాంత

బాలురు బొంగరాలాడుటకై గంగరావుల బయలుకు వెళ్ళుట

జాలెలు బంగరములు సరగున అందరు గోపాలకులు ఆశ్వాల డిగ్గిరి
అందుకొనిరి పొందుగా బాలలు పొట్టేళ్ళ డిగ్గిరి
కొలువు గొబ్బున లేచి గొడుగుల గనమైన రావుల కట్టిరి వేడుకులు
నీడను అన్నవు రావుల అశ్వాల కట్టిరి
పోచయ్య ముమ్మయ్య పొట్టేళ్ళ కొండిగా రావుల గొడుగుల చేర్చిరి
నెక్కిరి పండిన పణసలు పల్లకీలు జేర్చిరి
అందురు గోపాలకులు ఆశ్వాల అందు కొమ్మల మీద మందిష్టి
నెక్కిరి పచ్చా డావహిచ్చిరి
కొందరు గోపాలకులు గోడిగిల అందుకొమ్మనిరి బంగారాలు
నెక్కిరి ఆవేళ బాలలు
ముత్యాల గొడుగులనీడ ముమ్మయ్య పాలమాని బంగరానికి పట్నాలు
కదిలె జాలె
పట్టు గొడుగులనీడ పక్షీంద్రుల పైడివి ములికెలు బాగొప్ప జేసిరి
పోచయ్య కదిలె యేపిమాని బంగరానికి యరనూలు
సవరీల గొడుగులనీడ సంగడీలు జాలె
కదిలిరి యెండివి ములికెలు వేగంబె జేర్చిరి
సాగిరి బాల రాజులు సకలనేర్పులను వేడుకపడి బంగరానికి ముమ్మయ్య
కల్లాల కాంతలు గంగురావుల బైట ఎండి పొదిగించె
బోడిగుండ్ల మిట్టకాద బంగరాల గెరిడి భ్రాంతి పడి పోచయ్య బంగరానికి
బంగరాల గెరిడికి బోడికలు వచ్చిరి పైడి పొదిగించె

సంగడీలను ఉద్దీలుగా సమకూర్చుట

అప్ప కొమారుని జూచి ఆ బాల ముమ్మయ్యా
పలికెను వక మాట పంతంబు తోను;
"బంగరము లాడవలను పోచయ్యా మనము
సంగడీల వుద్దుల సమకూర్చ"మనెను
"కరకంటు లింగయ్యా! గనుడు రంగయ్యా
మీరిద్దరు బంగరాలు వక వుద్దిగా నాడుడా!
శ్రీకంతు వోబుళు సిటికేశ్వ రాగవు!
మీరిద్దరు బంగరాలు వక వుద్దిగా నాడుడా!
బుద్దుల చన్నయ్యా...మాడి శంకరు
మీరిద్దరు బంగరములు వక వుద్దిగా నాడుడా

దాసి బోయిన రామన్న! ధర్మజుని అమ్ముతు!
మీరిద్దరు బంగరములు వక వుద్ధిగా నాడుడా!
మత్యబోయిన పాపన్న! బత్తుల గోపన్న!
మీరిద్దరు బంగరములు వకవుద్ధిగా నాడుడా
బండారు యల్లయ్యా! బడుగుల మల్లయ్యా
మీరిద్దరు బంగరములు వక వుద్దిగా నాడుడా!"
ముమ్మయ్యా పోచయ్యా మునుపాడ సాగిరి
సంగడీలందరు సరగున ఆడేరు

పురస్త్రీలు బొంగరాలాటను వేడుకతో చూచుట

అచ్చట కాంతలు అటు సోద్యపడుచు
వచ్చిరి ధనముకొండ వణిత లందరును
పాలించి యాశ్రీలు కేలలు బాడుచును
కేలలు బాడుచు బాల యవ్వనమున
మంచు మించిన యట్టి మంచి వలపములు[8] గట్టి

మెచ్చుగా కస్తూరి దిద్దిన కాంతలు
కలిత కంకణములు కడునొప్ప ధరియించి
ఘల్లు ఘల్లున మ్రోవ కాళ్ళ కడియాలు

---

8. నలిపెములు

నిగ నిగమను జాతిముత్యపు చల్లకడవల వారు చేరి చూచేరు
సరులు దాల్చి పాల కడవల వారు ప్రబలి చూచేరు
నిండు వేడుకతోను నెలతలందరును వోబుళపు పరుష వలను వచ్చేరు జనులు
యెదురేగి వేతెంచిరి వెంతయు తిరుమల పరషవలను తిరిగి చూచేరు
వేట్క-తోను పర్వతపు ప్రజల వల ప్రబలి
ముదమొప్ప రంజిల్ల ముత్యాల శాస చూచేరు
కాంతలు మగువలు కన్నెలందరును మన్నీలు మాష్టీలు మరి సాహస
భ్రాంతిపడి చూచేరు బాలల ఆట ఘనులు
నీళ్ళ కడవల వారు నిండి చూచేరు కన్నుల చూచేరు కంతసరి బాలల ఆట

పోచయ్య ముమ్మయ్యలు పందెము కట్టుట

పుటమెగసి బాలలు పుచ్చుకొని అనిన పోచయ్యను జూచి ముమ్మయ్య
బంగరాలు అపుడిట్ల గనియె
తటుకున బంగరములు తగజుట్టి "ఆడితివి పోచయ్య అందరిలోను
ఆడుచును వోడితె పోనీయ వాకు దప్పక నీవు
ఆచ్చట పోచయ్య అపుడిట్ల గనియె యెటువల పందెంబు నాకెరిగింపు"
"మామరో వో మామ! వల్లపుల మనిన
మామ అనిన మాటలకు పోచయ్య
మామరో వో మామ!వలురాచ మామ! ఆడెనొక మాట
పందెములేని బంగరాలు పట్టరాదు "నేను గనక వోడితి నైన వో మామ!
మనము వినవె
పందెము వడ్డ వలను ప్రఖ్యాతిగాను" నేను ధరియించి వు.....

(అసంపూర్ణము)

యుర్రగడ్డపాటి పోట్లాట

ప్రత్యంతరము

అవతారిక

శ్రీరంగధాముని చెలువొప్ప దలచి
కారుణ్యమునను శ్రీ కమలజు దలచి
శంభుని దలచి స్వశక్తి పూజించి
అంబను శ్రీ శారదాంబను దలచి
యేకదంతుని కొనియాడి వేగంబె
లోక లోకములెల్ల లోలత మెరయ
చేకొను గుండాల శాంభవి ప్రాపు
సమకూర్పు నని చాల సన్నుతి జేసి
విమల విజ్ఞాన వివేక గుణములును
గంగాభవానిని గనత ప్రార్థించి
కొంకు బంగారుచే దొరికిన మేలు
సమ్మత మొనరింతు సర్వజనములకు
నెమ్మది బోయపాట నెలకొన్న గంగ
కంజలి మొనరించి కడు వేట్కతోను
సంజీవి రాయని సతతంబు దలచి
కసక సంపద లొసగు గంగాభవాని
యలమంచి గంగను యంతట దలచి
తన మది నిలిపి తాత్పర్యంబుతోను
పకటించు యరగడ్డపాటి పోట్లాట
ప్రకట భూజనులకు చెవులు పండువుగ
వివరించు యీ కథ యిద
మెట్టిదనిన

కాటమరాజు దక్షిణ భూములలో పశువులను మేపి తిరిగి పాలేటికి వచ్చుట

అవనిపై యాదవ వంశంబు లోను
భువన భీకరుడును
భుజబలోన్నతుడు
వసుధపై పెద్దిరాజు వర తనూజుండు
అసమాన ధీరుండు అమిత
విక్రముడు
పశుపతి నలనన్న పట్టభద్రుండు
దేశ దేశములెల్ల ధేనువుల మేపి
వడ్డి దేశమునేలు వసుధ పాలకుని
డండించి కోవరాలండ విడిపించి
మరల దక్షిణభూమి మరి వేగ వచ్చి
బిరుదులు జేకొన్న భీకరోన్నతుడు

కరిమాధవుని యాజ్ఞ కాటభూపాలు
పరగ దక్షిణభూమి పశువుల మేపి
యసగంగ జన్నవాడ కేతెంచి నచట
పొసగంగ గొబ్బిదేవరకు బెట్టియును
రంతుకు నెలూర రాయ నరికించి
పంతగించిన క్రియ పగ నేరుపడను
వెరవొప్ప చిలుకను వేయించి రాజు
.....
పగ బెణికి తన మరిది
పద్మనాయుడును
తగు బండ్లు జనులును తమ్ములు బలము
లెద్దులావులు కోడె లేపార మిగుల
సందడింపుచు పరిజనముల తోడ
గడిభూమి లోపల కయ్యంబు బెణికి
నడి భూమికిని తిరిగె నతివేగమునను
పాలేరు గడ్చిపోవలె ననువారు
వాలాయముగ సరసి వద్దను నిలిచె

కాటమరాజునకు యుద్ధ శకునము లగుట

యెద్దులు పోట్లాడి యెట్టెట్టు చెదరె
దద్దిల్లి కోడె లందందె బెదరగను
కాలావు లొక లక్ష కాలు కదలకను
చౌలాలకింపుచు చిరకొట్టసాగె
నది చూచి నలనన్న నాశ్చర్యమంది
మదిలోన నిదియేమి మాయయోగాని
అని పద్మనాయని నడుగ నూహించి
తనకైన మతిదిని డాయంగ బిలిచి
తెలియ చెప్పిన విని తేటగా నవ్వి
పలికె నలసన్నతో పద్మరాఘవుడు
కలకల నవ్వుచు కడు వేట్కతోను
''సలలితంబుగ నేను చప్పంగ వినుమ
విను మహిపాలక! వినవె వో బావ!
ఘనముగా యీ గోగణంబుల భాష
నీ సహోదరుడగు నీతిపాలకుడు
వాసిగా యర్రయ్య పనర గుత్తెరుగు
పిలువ నంప'' మటన్న ప్రియవాక్య ములకు
కల కల నవ్వుచు కాటభూపాలు
తన బంట్ల కొంద రుద్ధతి నేగనంపె
పనిబూని యర్రయ్య పాలికి బోయి
అన్న కాటమరాజు ఆనతి వారు
విన్నవించిన యతి వేడుక పడియు
బెజవాడ బెబ్బులి పెయ్య లెర్రన్న
రాజ పూజితుడు సురుగంగ విజయు
పొలుపొందు కాటభూపాలుని జేరి
వాలి దండముబెట్టి వరుస దీవింప
కరములు ముకిళించి కడు వేడదొణగె
''వారిధి గంభీర! వంశ విస్తార!
ధీర ధీరోద్ధార! దివ్యావతార!

కరుణా సముద్రుఁ వో కాటభూపాలుఁ
నను పిలువ నంపిన పని యెల్ల సూకు
విన సాధరింపవే విమల చరిత్రుఁ"
అని పల్కు యర్రయ్య ఆకు
వాక్యములు
విని కాట భూపాలు డిట్లని పలికె
"వినవోయి తమ్ముడుఁ వినుము
విచిత్రముగ
ఘనమైన వృషభముల్
కామధేనువులు
చాల పోట్లాడిన శకునంబు తెలియ
కాలు కదలని యట్టి కట్టడ తెలియ
పాలేట మల్లాడు పంతముల్
తెలియ
మేలు కీడును తెలియ మేమిమ్ము
యిటకు
రప్పించితిమి సహోదర మీకు
ముందు
క్రమముగా బెజవాడ శివుని
సత్కృపను
గోవు భాషాంతము కొంత దెలిసితివి
నీవు దాచక మాకు నెరిగింపు"
మనిన
నవ్వుచు నెరనన్న నలనన్న కనియె
"యీవ్యాళ పనికాదు రేపు
ఝాముకును
యేర్పడి జెప్పెద యిలతలాధీశ!
పంపుమా శలవిచ్చి పంపవే" యనిన

పొమ్మని శలపియ్యి పోయి
యర్రయ్య
యెమ్మె మీరగ విడిది కేంతెచి రాత్రి
పప్పు పూపాజ్య ఫలర సాన్నములు
వొప్పార భుజియించి వొగి నిద్ర
జెంది
తెలవారిన వెనక దివ్యతేజముగ
పల్లవితాత్ముడై స్థానంబు జేసి
తెల్లని వలిపెములు తెరగొప్ప గట్టి
మల్లికార్జునుని తన మదిలోన నిలిపి
భక్తితో మందలోపలికిని బోయి
భక్తితోడను నిలిచి పెయ్యెలెర్రన్న
ధేనువులకు మ్రొక్కి ధీరుడై సురభి
ధేనువులకు చుట్టు దిరిగియు తనదు
హస్తంబులు మొగిచి
అనియేకముగను
ప్రస్తుతింపుచు బల్కి పెయ్య
లెర్రన్న
"సురభి ధేనువులార!
సురకాంతలార!
కరుణతో మాపాల గలిగితిరై న
మీలోన వాక్యంబు మేము
తెలియగాను
చాల గోరిన భక్తి సమకూర్పవలెను
ముందర నడిచేటి మేలిమి కీడు
అందరు వినగ మా కానతి"
మ్మనిన

ఎఱ్ఱయ్య గోపు భాషాంతరములు విప్పిచెప్పుట

యర్రయ్య భాషలు యెద్దులావులును పటు విభీషణు బోలు పద్మరాఘవుడు
సర్రావులెల్లను నాలించి తెలిసి అర్జుని సాటిగా ఆయితమ రాజు
యెద్దులావులు దూడ లేపార మిగుల అర్జుని తనయుగా అవనిలో నెన్న
మందలోపల చాల వట్టు మల్లాడి ఘర్జించు రిపువైరి కరియావులన్న
సందడింపుచు చాల చౌకళింపుచును భరతుని ప్రతి బోలు భట్టావులన్న
అందలి ధేనువులు ఆవల పొరలె నకుఖని సాటితో ననగ ముమ్మయ్య
యీవలి ధేనువులు ఈవల పొరలె చలగి సుగ్రీవుడై చట్టువారెరు
అడలె ధేనువులెల్ల అంభోయని చాల పొలుపొంద అంగజు పుత్తమరాజు
మెడలెత్తి వంచెను మిగుల దేనువులు వనచరులను బో వసుధలో మనకు
కనుగొని యర్రన్న కాటభూపతికి ఘనమైన గోప కుమార వర్గంబు
వినుపింప చనుదెంచి వినయుడై నారూఢమగు యీడ నాలంబులోన
మొక్కి శూరులై పోరాడి సుక్కి యిరుబలము
ధేనువులు తెల్పిన తెరగెల్ల తెలిపె యిచ్చోట చచ్చేరు యని యెద్దులావు
"వినుకాటభూవరా!వినుమహారాజ! లెచ్చరింపుచు బల్కి వెలమి
చప్పన్న భూముల ధేనువులమేపి సాహసమున
వప్పుగ నెల్లూరు వచ్చిననాడె యిది ముక్తికిని ప్రోవ యిది వీర
గడిమన్నె వారితో కలహంబు గలిగె మహిమ
తొడిబడ నెల్లూర ధారలకు మనకు సదయులై పొగడొందు జగము
యీడైన జగడంబు యిక్కడ లోపలను
గలుగు పరగంగ యర్రగడ్డ పాటను
జోడైన రాజులు జూడంగ గల్గు మనము
సరియైనరాజులు సమయింప గలుగు పురిణింపగా జల్ల పోలురాజపుడు
పరిపరి విధముల పల్కి ధేనువులు చెప్పిన దినములు చేరువై వచ్చె
లంకకు ప్రతిబోలు నెల్లూరు యనగ వప్పుగా యాదవులు వసుధపై వరగ
శంకలేకను యేలు జనపాల గురుడు కట్టడ చేకూరె కామధేనువులు
దశకంఠుడన దగు నలసిద్ధిరాజు రట్టడి యెద్దులు రవుతు రాణువయు,
దశరథ రాముగా తల్పనీ వనిన చచ్చుట సిద్ధంబు సమరంబులోన

యిచ్చవచ్చిన రిపుల యెదిరించి పోరి ముచ్చట్లు వార్తలు మరియుచు నాడు
చచ్చి స్వర్గము జూడ సమకూడె ధేనువులును బలుకు తెరగెల్ల మీకు
ననుచు వినిపించితి'' ననిన విని నలనన్న

కొటమరాజు రణోత్సాహము

కలహంబు నవునన కలకలనవ్వి క్రమమెరిగి యిచ్చోట కనక డేరాలు
చలమొప్ప పెన్నిధిచే దొరికినట్లు కోటి గోపాల కుమార శేఖరుల
చావుకు చింతింప జాల నేననుచు యేటివెంట గుడార్లు యెత్తించు
కావున స్వర్గభోగము గల్గుననుచు మనుచు
ముదిలోన నవ్వుచు మరిది రాఘవును శలవిచ్చి పంపవే నా చిన్న మరిది
సదయుడై గనుగొని వలనొప్ప నీ''వన వుప్పొంగి పొంగి
జనపాలుడనియె: యాదవులను పిలిచి యిట్లని పలికె
"వినుము పద్మనాయుడా! వింటి "మేదినిపై నచట మీకు యీవేళ
విచ్చోట హేమాద్రి గూడార్లు యెత్తుడీ"
ధేను భాషేంత్రములు తెలిసెగా యనిన
మనకు ఆ మానవాధీశ్వరుడు ఆడు
సరియైన రాజుతో సమరంబు గలిగె వాక్యములు
ధరణిలో మన తాత తండ్రుల పగలు విని వేగ యా యాదవులు
సమముగా పోరాడ సమకూడె మరిది వేట్కతో బోయి

యాదవ వీరుల రణ సన్నాహము

కనక కుండలు బూని ఘన గుడార్లెత్తి మించి యుండెడి మంచి మీను
యెండకు చాటుగా యర్ర గుడార్లు దెక్కెములు
మెండుగా ఆమీద మేఘవన్నెలను బసువన్న యుండెడు బంగారుపాత
వేడుక గుల్కెడు యెల్ల గుడార్లు పసిమించు ముత్యాల బరువు
ఆడగ ఆ మీద హసుమంత పడిగెలు వాచూరు
మంచులు చొరకుండ మైన గుడార్లు

యిరవొంద నొకదేర చూపుడు గంభాల చుట్టు సరాదు
యింపుసొంపలర లేపార యెత్తిరి యలమి యేడుకల
పురహరు మారుగా పొగడు బసువనికి తిరుమంద లుండేటి తెల్ల గుడార్లు
ముని దొడ్డి నడుమను ముందుగా విరివిగా యెత్తించె విఖ్యాతిగాను
యెత్తి తగిన వాళ్ళకు నెల్ల తగిన గుడార్లు
కనక కలశములు కడు వేగబూని వేగంబె యెత్తించె భూవిభు
పంచనందుల నిలిపి బహు హరుమేని డావులన్న
పంచవన్నెల శాలుపై ఘంటశంఖు యేలుచు దివిజులు మెచ్చ
సింహాసనంబుపై సిరులు చెన్నొంద వెలలేనియట్టి
గంభ్వార రిపుగజ కంఠీరుడనగ ఘనముగా నవరత్న కనక పీఠంబు
బసువనికి యిరుపార్శ్వములందు వనరంగ వైచియు వుబ్బుచు మదిని
వేవేగ యింద్ర గోపాలంబు వకటి ఘనులైన యా యాదవులు
భాగింపగా యర్రపట్టు గుడార్లు గ్రక్కున బోయి
నలుదుగా నలుబదినాల్గు స్తంభాలు వినుపింప నావేళ పద్మరాఘవుడు
తెరగొప్పనొక త్రికూటం బనేది తన భావ కాట భూ ధరణీశ కపుత
యెరవుగా నొక గుడారు తెలియజెప్పిన మీద తెలిసె
యెత్తిరామీద నలనన్న
గురుతుగా బంగారు కుండలు యెత్తి చెలగుచు మరిదిని చేదండ బట్టి
పన్నుగా ముత్యాల పందిలి బెట్టి రంజిల్ల రత్నాసనంబుపై నెక్కి
కన్నుల కావిరి కప్పినట్లుగను రాజు రాఘవుడును రమణతో గొల్వ
పన్ని యెత్తిరి సూర్యపట్టు గుడార్లు గూర్చుండి మరిదిని కొనియాడెనంత

తనకు కోట లేదని కాటమరాజు చింతించుట

"నా చిన్న మరిది! యో నాయుడ! యేవ్యాళ వచ్చునో యెరుగంగ రాదు
వినవె కోటలేని యుద్ధము కూడునన రాదు
యీ వసుంధర యేలు యీ సాటిలేని యుద్ధంబు సమ్మతము గాదు
సిద్ధిరాజు ఆలనాడు వినవేమొ తండ్రు లేపురును

చలమొప్పగా కోట చాటులేకపుడు
అందరు జగడాన హతమైరి మరిది!
ముందు జేసిన కలహమును విన్న
విధము
అరివీరు కలహాన హతమెరిగాని
నెరవీర కలహంబు నే వినలేదు
అరకల్మి గాకుండ ఆలంబులోన
నెరవేర కల్లుగా నని శాయవలెను
ఘనులైన రిపులను కదసిన వేళ
యేనుగకును యెద్దు అశ్వాని కావు
తరుపుకు తట్టువ బంటుకు బంటు
వరగ రాజుకు రాజు పంజులు గదసి
కాలారి నెదిరిన కంపటి డెదురు
మును నొప్ప యేడహోరాత్రములు
రిపుల
తోలి పట్టుడీ యని ధిక్కరించి
ఢీ యనుచు
చెలగి శత్రుల గని జగతీశ నెదిరి
పోట్లాడవలె మరిది పొందుగా
యిపుడు
కోట పెట్టగ వనగూడదు యుద్ధంబు
హరహరాదులు మెచ్చ
ఆయుత్తముగాను
వెరవొప్ప కోటగావించు విచ్చోట"
నని పల్కి నలనన్న కనియె
రాఘవుడు

కోట కట్టుట వీరలక్షణము కాదని పద్మరాఘవుడు చెప్పుట

"విను కాటభూపాల! వీరాగ్రగణ్యుఁ
వితరణ గుణశాలిఁ విఖ్యాతిపరుడఁ
సంతతము గొనియాడ సర్వజ్ఞ
నీధివి
పున్నమ చంద్రుని పోలు నీ గుణము
కన్నుల చల్లగా కంటిమో బావ!
కోట కొత్తళంబులు కొమ్మలు
మరుగు
చాటులు మాటులు చావజాలకను
మనియుండె వారికిని మరుగింతె కాని
చనిపోవువారికి చాటు లేమిటికిఁ
యెల్లలోకమువారు యెన్నికగాను
సల్లలితాత్ములై జనులు
పొగుడుదురెఁ
ప్రాణహానికి చాల భయపడి రాజు
గణుతింపగా చాటు గావించె ననరెఁ
నగుబాటు కాకుండ నామాట వినుము
తగు బుద్ధి యెరిగింతు ధరిణిపై
మనకు
యేనూరు కోటలు యెదుట
నుండగను
ననూరు కోటలీ నడుమనుండగను
అన్నలు దమ్ములు ఆప్తులు సుతులు
పన్నుగా బందువుల్ బలములు లెక్క

గల వృషభంబులు కామధేనువులు
తలపగా కోడెలు తరుపులాదిగను
మేలైన కోటలు మేడిని మీకు
వాలాయముగ నుండ వరుసతో మీరు
మెండుగా నా కోట మేకొని వేట్క
దండిగా భోగింప తగుగాక మీరె
కొమరప్ప పెట్టని కోట మా మదిని
అమరు కోటకు కొమ్మలనదగు
మేము
కొమ్మలు కూలక కోటలు బడునె?
ముమ్మరంబుగా ధనము ముడుపులు
మీరు
ముడులపై నుండెడు ముద్రలు
మేము
కడు ముద్ర గోల్పోక కనకంబు
పోదు
వున్నతంబుగ కన్ను లెన్నగా మీరు
పన్నుగా కన్నుల రెప్పల చాలు
మేము
కనురెప్ప కోల్పోక కన్ను
మోసమగునె"

అని పద్మనాయుడు ఆడు వాక్యములు
విని కాటమాపాలు డిట్లని పలికె:
.....
"నాయుడా! వినవయ్య నా చిన్న
మరిది
పాయరాని సంగడీడవు వో
పద్మనాయుడా!
అందుకు బుద్ధి మాకానతిమ్మ"నిన
పెద్దిరాజు కొమారుని ప్రియ
వాక్యములును
వొప్పుగా వనలేక వుచిత
వాక్యములు
"చెప్పెద కాట భూజననాథవర్య!
అన్నదమ్ములు మీరు అందు వకటైతె
పన్నుగా పగవారు పగ సాయగలరె?
యెన్నగా గుమిగూడి యెపడైన
మనను
కన్నెత్తి చూడగా గలడె వో భావ
యీ వసుంధర!" యన విని
నలనన్న
నవ్వుచు యా పద్మనాయని కనియె

చల్లవారిని తోడి తెమ్మని కాటమరాజు పద్మనాయుని పంపుట

"వల్లవులను గూడి వాలాయముగను
చల్ల పిన్నమనేని సముఖాని కేగి
యిక్కడ నడిచిన వృత్తాంత మంత
అక్కడ మా అన్న కంత వినిపించి
ఆ రాజు లేవురి ఆలస్య పడక
భోరున తె"మ్మన భూపాలుని
కనియె:

''అమ్మహీపతి కడకు
అవనీతలేంద్ర!
పొమ్మన్న నేనట్లు పోరునే జావ
పల్లవాధీశుతో పగబెణికి మనము
చల్ల వారిని గూడి సకలంబు నెరుగ
వచ్చి సాగలకొండ వద్దను నిల్చి
ఆచ్చోట మీరపుడు ఆడువాక్యములు
యిటువంటి ఠాణ్యంబు యెచ్చోటలేదు
తటికున యిటువంటి
ఠాణ్యంబునకును
తగిన యీ పరిపాటి ధరణీశ్వరులలో
వొగి యెవరి పాలిట వచ్చునోగాక
గండిలోపల నుండి గజము
లశ్వములు
మెండైన బలములు మెరసి రారాదు
మచ్చరంబున వచ్చు మన్నీల నెల్ల
శిక్షింపనేవచ్చు చెండు బెండుగను
పేరు బలమును యెవరి
ప్యార నున్నదియెు
వారి బంపుదమని వస్తిరి మీరు
అనిన వాక్యములకు ఆ చల్లలాకు
తన తమ్ములను తాను తలపోసి
పోసి
అందలాలను దిగి అన్నదమ్ములును
మందరధీరులై మన్నెరాజులును
గోపాలులును లక్షగోసంగు లాది
యేవుతో నిల్చిరి యీ రాజువద్ద''
అని పద్మనాయుడు
ఆడు వాక్యములు

విని కొటభూపతి వెల వెల బోయి
''కట కట రాఘవా! కాని మాటలకు
యిటువలె పిన్నయ్య నెట్లంపుదకట!
తమ్ములు మేము పెద్దలు
సూడవారు
తమ్ముల పనిగొన తగుగాక తమరు
తమ్ములపని విన్న తాకునే భువిని!
తమ్ము రాజును గొన తగుగాక
మరిది
పిన్నయ్య పేరయ్య పృథ్విలో
జనులు
పిన్నలు పెద్దలుపొగడగా వినవె?
పరదళంబులును మందలై
రాకమున్నె
యెరసిద్ధి రాజులు యిల రాకమున్నె
వేగంబె మీరున్ను యరనన్న
గుమిగూడి
బాగుగా పిన్నయ్య పాలికి పోయి
యీ విపరమంతయు విసిపించి మీరు
వేవేగ దోడుక యీపురి రమ్మ
పనిబూని పో''మ్మన్న
పద్మనాయుడును
తన మరిది వెరనన్న తగిన
బంధువులు
కొందరి భటులను కూర్చుక వేగ
అందలంబులు యెక్కి అతి
మోదమునను
సందడింపుచు వారు
సన్నాహములును

ఆందరూబోయి రంతట చల్ల వార్ని
అందగుని గని అందిలంబులు
డిగియు
వందలంబుగ బావమరదులు
లిద్దరును
చల్ల పిన్నమనేని సన్నిధి జేరి
.....
వారు దండండము బెట్ట వరుస
దీవించ
.....
రంజిల్ల నా పద్మనాయుడా వ్యాళ
అంజలి యొనరించి అప్పుడిట్లనియె

"యదుకులాధీశ్వర! యిచ్చట యిట్లు
యిదియేమి నిలుచుట?
యేమి కారణము
నలసిద్ధిరాజుతో నాలంబు గోరి
నలనన్న నిల్చినాడని నాడె తెలిసి
లక్షగోపాలులు లక్ష కంపటము
ఆచ్చటనే నిల్చి రది యేమొకాని
పెద్దిరాజు కొమారు పెట్టింపె మమ్ము
అందలంబులు యెక్కి
అన్నదమ్ములును
పాలేటికిని జాల పైనమై రండి
....."

చల్ల పిన్నయ్య సాగలకొండ తాణ్యమును విడిచిరా నిరాకరించుట

మరిదాడు మాటలు మదిలో దెలసి
యిరవుగా పిన్నయ్య యిట్లని పలికె
"పరదళ సింహము పద్మరాఘవుడు
ధరణి యేలిన సిద్ధిరాజు దళములును
ధీమ సంబున యెదిరి తెగటార్చి వైవ
మేము యిక్కడ వుండ మితి యేరు
పరిచె
కలకాలమును మమ్ము కన్న కడగానె
వలపక్ష మొనరించి వసుధీశ్వరుండు
చెప్పినట్టుగ.....చేసెను మాకు
అప్పుడే తెలివిడి ఆయను మరిది!
తమ్ముడు పెట్టిన తాణ్యంబుగను
నమ్మిన నాపాలి నఖిల దేవతలు

హరిహరుల్ నిర్మించి అందరు మెచ్చ
యిరవుగా మాకిచ్చి యుండరే మరిది?
యదురు బలములు యెడదాక
కుండెదము
పదిలాన యర్రగడ్డపాట మీరుండ
యామారి యుండక యేర్పడ మీరు
భూమిపై పగవారు పూని రాకుండ
గట్టిగా హెచ్చరికగా వుండు" డనిన
అట్టి పిన్నయ్యకు అనియె రాఘవుడు:
"అన్నలు దమ్ములు అలర
బాంధవులు
నిన్ను గొల్చిరిగాని నీయంత వారి
నీ మాట జవదాట నేర్తురే వారు?

భూమిపై రాజుల పొంకములు దూల
దంతి ఘోటకముల తగిలి పోరాడ
పంతగించిన వారి పరిమార్చగాను
యెక్కడెక్కడికిని యేర్పడ బంప
.....
ఘనముగా మీరును కదిలి ర''మ్మన్న
కనుగొని పిన్నయ్య కడువేగ బలికె
.....
''మనసులోపల నీవు మా మారుగాను
ఆవులన్నకు మరిది! హర్షంబు పుట్ట
దవ్వుల నున్నారు తగ చల్లవారు
యేవిధంబునను సందేహ మేమిటికి
భావింప తండ్రులు పరగ తాత
వొకడె
పరగండ భేరుండ పక్షు లన్నిటికి
శరీరములు వఱటి శిరములు వేరు
ఆలాగు మా మది ననుకొందు మరిది!
వాలాయముగ రిపులు వచ్చుచున్నారు
తాత తండ్రుల పగ ధర నిల్వకుండ
యేతావు నైనను యీడేర్చుటె లెస్స
సాగలకొండ జనార్దనస్వామి
వేగంబె సాక్షిగా వెళ్ళించి యిచ్చోట
పరిపరి విధముల పగవారు మేము
గురిపడి పోరాడి చచ్చిన వెనుక
పిల్లాపియై యేట మాపై రక్తములును
కొల్లగా బారిన గురుతు మీకగును
గువ్వటి జడ దేలి గొబ్బున వచ్చి
నవ్వుచు రక్తాన నట పుచ్చె లాడు

నలనన్న నా యుద్ధము నటు
చూడవలెను
యేల మీరును బోయి వేగంబె యెందు
చాటున్న డేరాలు చక్కగ దీసి
వాటముగ యేర్పరచ వలెనయ్య
మరిది!
తమ్ముడు నలనన్న తన మదిలోన
మమ్ము దూరక చాల మన్నించ
మనవె
కడువేగ మనపాల గల్గిన రాజు
.....
పల్లికొండకు మన బంధు వర్గముకు
వల్లవులకు మన వల్లభన్నకును
అమితమ రాజుకు అన్నదమ్ములకు
నైనాన జాబులు వ్రాశంప మనవె''
అని పద్మనాయని ఆ యరనన్నను
తన కొంగిట జేర్చి తమ్ముని మరిది
పనిచిన యరగడ్డపాటి కేతెంచి
గొనకొని నలనన్న కొలువుకేతెంచి
భావను కనుగొని పలక్క రాఘవుడు!
బావరో! వో బావ! భావ నలనన్న!
మీరు పంచిన బోయి మేము
వేడుకలను
పేరుగల్గిన చల్ల పిన్నయ్యతోను
కొన్ని వార్తలు మీరు కూరిమి చాల
ఆన్ని మార్గములను ఆ చల్లవారిని
రమ్మన రారైరి రంగుగా తమరు

నమ్మియుండిన యట్లు నలనన్న! పదివేల విధముల ప్రకటించి పొగడ
జూడ సదయుడై యున్నాడు సర్వేశు
సిద్ధిరాజు నెదిర్చి చిత్తవిత్తముగ కృపను
గర్జించి రిపులను ఖండింతు మనుచు పగరాజు లెల్లను పైకొనక మున్నె
సలలితంబుగ గలిగె చల .....
ర్జాణ్యమును .....
బలములును కొంత బాగుగా నిలిపి తగిన వారలవేగ ర్జాణ్యాల నిలుపు
యసగ సాగలకొండ యుండిరి వారు డని నిను దీవించి పంపె న''న్ననగ
పొసగంగ పిన్నయ్య పుడమిలో మనసులోపల చింత మానె నలనన్న
జనులు తప్పక మరిదిని తా చూచి పలికె!

కాటమరాజు బొల్లావు మహిమను ప్రశంసించుట

వొప్పుగా వినవయ్య వో చిన్న ఆ వీర రావణు నంతముళాయ
మరిది! దశరథసుతుడై ధర నుద్భవిల్లె
నీవు చెప్పినమాట నిశ్చయంబుగను దశకంధరుని గూల్చి
ఆవును ముందుగా హరి హరులు ద్వాపరమునకు
మెచ్చ కంసభూవరు జంపి కల్క-
యక్కడ పుండినా ప్రతికించు రోహిణికి
మనను భాసురంబుగ జలరాముడై పుట్టి
గ్రక్కున సురభిని కడు కాలకన్యని జంపె
వేడుకొనియు కలియుగంబునను
అరుదైన ఆరు ర్జాణ్యము లేర్పరచి హాలాయకము యాదవాన్వయు
వురవుగా బొల్లావును వుంచగా ప్రోవ
నలెను ధేనువై పుట్టెను దేవతులు పొగడ
కృతయుగంబున కార్తవీర్యుని పూని నెల్లూరి భూపాలుని బలము
కొరకు చంపును ప్రుంపును సమరంబులోన
ప్రతి జేసి పుట్టెను భార్గవేంద్రుండు తెంపులు వొనరించు ధేనువ మమ్మ
దేవతలు పొగడంగ త్రేతాయుగమున కంటికి కనురెప్ప కాపాడు రీతి

యింటి వేల్పువలె వుండునే మరిది అతివేగ వేగర్ల ఆంపవే మరిది!"
వెదకి బొల్లేవున్న యిరువుల జూడ

పద్మరాఘవుడు వేగర్లచే బొల్లావును వెదకించుట

ఆనిన భావను చూచి హరుషించి శ్రీరామ బొల్లేవును శీఘ్రంబె చూచి
మరిది మారువా ర్తలు గొంచు మాపటికి
తనరంగ వేగర్ల దగ్గర బిలిచి రండి"
వినరోయి భటులార! కర్వాన విడియములు కడువేగ నిచ్చి
విను శూరులార! ఆంపిన వేగంబె ఆ క్షణమె పోయి
వనరుగా బొల్లేవు వున్నతావులను భాగైన యా మల ప్రాంత్యముల కేగి
యేరుల ప్రాంత్యాన వుండు బొల్లేవు వేగంబె వెదకుచు విపినంబులోన
ఆరూధమైయున్న నాతావు వెతకి

వేగర్లు బొల్లావును దర్శించుట

త్రేతాయుగము నాటి దేవతాపుట్ట వాలివై బొల్లేవు పవళించియున్న
ప్రాతిగా కనుగొని భాగుగా జూడ ఫణి రాజు గొడుగుగా పట్టి ధేనువుకు
పెక్కు కొమ్మలతోను పెద్ద గణుతింప నెమిళ్ళు కడువేగ చేరి
చందనము అరుదుగా నాట్యములు ఆడంగ
ఆక్కడ శృంగారమైన వనమున దొణగె
చందన పున్నాగ జంబు జంబీర సరుగున తుమ్మెదలు చాలగా జేరి
మందార బూరుగ మహిసాక్షి వెలగ మోదంబుగాను వున్మాదముల్
మాతులుంగ లవంగ మారేడు జమ్మి చలగ
చూత కేతకి పనస సురపొన్న సాధు పోషకుడగు చవులాలకింప
తింత్రి కోవెల లొక కొన్ని గుంపుగా చేరి
భృందార వృక్షముల్ పొలుపు నటింప భావింప రాగముల్ పాడంగ దొణగె
సుందరం బెక్కడ చూడ కీరము లొక కొన్ని కెరలుచు పండ్లు
చోద్యముగ సారంబులును గ్రోలి చలగి వేడుకల
చల్లని విరజాజి చట్ల నీడలను శ్రీరామ కీర్తనల్ సేయుచుండగను

ఆకామ బొల్లేవు ఆలించి చౌల
అవిరళ వుత్సాహసంపన్నత్వమునను
.....
వినుచున్న బొల్లేవు వేగర్లు జూచి
పనివడి బొల్లేవు పాదపద్మముల
అల్లంత గనివారు ఆప్పుడు మ్రొక్కి-
బొల్లేవు నుతియించి పొలుపుగా ననిరి:
'శ్రీవత్స లాంఛన! శితపారుజాత!
దేవేంద్ర వందిత! దీన మందార!
సకల జీవాధార! సాగర వాస!
అఖిలాండ పోషక! అబ్ధి గంభీర!
యాదవాన్వయుడైన యా నలనన్న
ఆదరంబుగ రేపు యాదవుల్ దాము
మిము జూడగా గోరి మీకు
ముందుగను
సముదయంబుగ రాజు చెప్పి
రమ్మనుచు
మన్నన చేబూని మమ్మంపినాను
మిమ్ము గంటిమి మేము యంత
ధన్యులము
పోయి వచ్చెద"మని పొందుగా వారు
వేయు భంగుల నావు వినుతింపు
కొనుచు
మాపటి వేళకు మందకేతెంచి
గోపాల పతిగాంచి కోర్కితో
మ్రొక్కి
యదుకులాభపునితో యిట్లని రంత:
"వెదకి బొల్లేవున్న యిరువులు
చూచి

వచ్చితిమి యిట మీకు వార్తలు మేను
అచ్చట గల మహిమ లన్నియు
జెప్పెదము
ముని శిఖామణి గౌతముని
వనం బొకటి
ఆనియేక విస్తీర్ణ మయి యుండు
నందు
పొలుపుగా వృక్షములు పూచి
కాచియును
ఫలియించి ఫలములు పక్వమయి
యుండు
జాజి పూ పొదకింద శయనించి ధరణి
రాజుయై బొల్లివు రంగుగా యున్న
తుమ్మెదనాదములు దొరకొని శాయ
కొమ్మలపై జేరి కోవెల ధ్వనులు
చెలగి రాగములెల్ల చెల్లించి పాడ
చిలుకలన్నియు రామచిలుకలు బాడ
నెరి మయూరము లెల్ల నాట్యంబు లాడ
కోరియు శేషుండు గొడుగుగా బట్ట
చేరి యా మృగములు సేవ యొనర్ప
గోవురూపమైన యాగోపాల మూర్తి
మార్గమంతయు జూచి మళ్ళివచ్చితిమి
బాగుగా యీ వార్త ప్రౌఢత మీకు
తెలియజెప్పితి" మన తెలిసి
వారలకు
శలవిచ్చి పొమ్మని చేదండ నున్న
పరిచారకులతోడ పలికె నలనన్న
"వినుడి తలవరులను వేగంబె పంపి
గొదకొని యా లక్ష గోపాల ధరుల

యెల్లి ప్రొద్దుట వెళ్ళ ననియేకభక్తి
బొల్లేవు వేడుకో పావలె వేగ
పైనమై బిరుదులు పడిగెల తోడ
ఆయుదంబులతోను ఆయత్త పడుడీ
పదిలమె నొక కొంత బలములు
నిలిపి
కదలక మందలు కాపాడు మనుము"
అనిన రాజుకు ప్రొక్కి
ఆ పనులవారు
ఘనమైన తలవరుల ఘక్కున పిలిచి
ఆవులన్న అనుమతి నంపి రా క్షణమె
వేవురు తలవరులు వేగంబె బోయి
చెప్పంగ దొఱగిరి శానలకెల్ల
"వొప్పుగా వినరయ్య వొగి
సూరులార!
గోవిందు బసవన్న! గొళ్ళ నారన్న!
ఆవు పువ్వుల మారు! అచ్యుతుని
కేతు!
పంకజ నబ్బొళ్ళు! పైయ్యావు శేషు!
శంకర భూపతి! చక్రాల చెందు!
కల్వాల కనకమా! కనకము రంగ!
నవ్వీర శూరుడా! నరహరి నాగు!
ఆసురేశు వె కుంఠుడన పరశురాము!
పొసగంగ రఘువీరు! పువ్వుల మాచు!
మదన గోపాలు! మర్ల పిన్నయ్య!
సదయుడౌ వోభళ! చన్న గోపాళ!
పుల్ల భూపతి! పుల్లయ రంగు!
ముల్లోకములువున్న మురహరిపద్మ!
గాంగేయ వెంగళు! కనకమి వెంగు!

బంగారు గొట్టడి! బలభద్ర రాము!
మురహరు జడదారు! ముంగర భీము!
పర వుపకారి వో పయ్యావు శంభు!"
దేవుడావుల గాయు ధర్మవర్తనుడు
కావడి కదురును కడు ఆదిగాను
పిలిచి వారలతోను ప్రియ
వాక్యములును
పలికిరి తలవరులు ప్రఖ్యాతిగాను-
"వెరవుగా బొల్లేవును వేడుకోవలసి
ధరణీశు నలనన్న తన బలంబులకు
రేపు ప్రొద్దటివేళ నెర యోధలెల్ల
మెప్పు మీరను గూడి వెడలి
రమ్మనెను
కొంత యాదవదళము గోకులాన
నుంచి
పంతగించిన క్రియ పైనమై రండి"
అని వారికిని చెప్పి ఆ తలవరులు
వినుపింప నలనన్న విమలుడై
యుండె
ఆంతట సూర్యుడు ఆస్తాద్రి కరిగె
అంత కంతన చీకటై తోచె భువిని
కలువలు వికసించె కమలముల్
ముణిగె
కలువల రాజు వెన్నెల గాయ దొణగె
మదనుడు వేటమార్గంబుగా వెడలె
సదయుడై యున్న యా జనపాలు
డంత
కొలువులు జాలించి కొనిష్క్రితోను
జలుక మొప్పగ నాడి జలువలు గట్టి

అలరుచు శివపూజ అతివేగ సల్పి
పొలుపుగా లేచి సంపూర్ణ కాంతలును
అమరంగ భోజనాలు చేసి ఆ రాత్రి
వ్రతము
క్రమమొప్ప శ్రీరామకథలెల్ల వినుచు
నడిపె నాల్గు ఝాములు నతిభక్తిచాత
గడిచె నంతట వేగ గ్రక్కున తూర్పు
తెల్ల వాగగ చుక్క తేటగా బొడిచె
పలుచనై నక్షత్ర పంక్తియు నణిగె
కొండ తూర్పున నెక్కె కోరి
భాస్కరుడు
మండలాధీశ్వరు మరి వేగ లేచి
స్నానంబు గావించి ధవళ వస్త్రములు
నానందముగ గట్టి నలనన్న యపుడె

సరగున సంధ్యవందనము గావించి
కరమొప్ప నీమంబుగా లేచి రాజు
పొసగ భూషణములు పొందుగా బెట్టి
రసికుడై తన మరిది తను జేరి గొల్వ
కొలువు కేతెంచియు గూర్చుండి వేగ
దళవాయి బిలిపించి ధరణీశు డనియె
''పరగిన యాదవా జలములు నేడు
వరుసతో పైనమై వారేగుదేర
త్రిజగంబు లెల్లను దిగులుకొనంగ
విజయంబు గొను రణభేరి వేయించు''
అని వారికిని జప్ప నా క్రమంబునను
మనుజనాథుని యాజ్ఞ మదిలోన దెలిసి
భీకరంబుగ రణభేరి మ్రోగించె
గోకులాపతులెల్ల గొబ్బున వినియు

కాటమరాజు తన పరివారముతో బొల్లావును దర్శింపనేగుట

తనుమీద వ్రతములు తమరంతసల్పి
అమితవైభవముల ఆయుత్తుపడియు
పటు భణావులతో పడిగెలతోను
కస్తూరి గంధము కనకగిన్నెలతోను
విస్తీర్ణముగనుంచి విరజాజి వన్నె
కుంకుమ జవ్వాజి కురువేరు పచ్చ
ఝుర్కాయి గందపొడి
పునుగు మైసాక్షి
అగరు గుగ్గిలమును ఆదిగా వేగ
పగడపు పల్లకీ పట్టించి రాజు
అచ్చమ బంగారు అమరు పాలకిని
పచ్చవిల్తుని తండ్రి భక్తుడు యెక్కి
పచ్చల పాలకీ పద్మరాఘవుడు

హెచ్చుగా అపరస యెక్కె నవ్యాళ
యరనన్న ఆ సరస యెక్కె
పాలకియు
సరస గదిలెను వారి చట్టువారి
యత్రయ్య
వేగరవె పాలకి యెక్కిరా వెనుక
బాగుగా నడిచిరి బలములు పెక్కు
సవరణములు చాల జర్లి గొడుగులును
నవనీశ్వరుని వెంట నడిచె వేవేగ
కట్టాణి ముత్యాలు గట్టిన జల్లి
పట్టు గొడుగుల గడిలె
పద్మరాఘవుడు
గురుపోతు సవరాలు కూర్చిన జల్లి

యర్ర గొడుగులతోను యరనన్న గదిలె
వెలలేని ముత్యాల వెల్ల గొడుగులును
విలసిల్లగా గదిలె యర్రయ్య వేగ
వందిమాగధులు కైవారంబు సాయ
సందడింపుచు పరిజనములు గొలువ
శంఖాలు గమడీలు చలగి బూరుగలు
బింకంపు నభేరీలు బిరుదు కాళెలను
రంజిల్లు వీణెలు రజిత దండెలును
గోవింద వీణెలు గొప్ప వీణెలును
భావింపరానట్టి బ్రహ్మవీణెలును
దండెలు వీణెలు తరచు కిన్నెరులు
మెండైన రావణ మేటి హస్తములు
భేరీ ధమామీలు పెద్ద గొరులును
బూరలు ధారలు భోరు కలగంగ
శ్రీ విష్ణుపదములు చిత్తాన నిలిపి
భావంబులో రామభక్తుడై రాజు
దీనుడై వేవేగ ధేనువులున్న
కానసంబున జొచ్చి కామధేనువును
కనుగొని నప్పుడు కనుచూపుమేర
కనక పల్లకులును గ్రక్కున డిగ్గి
కాట భూపాలుండు కడువేట్కతోను
కోటి యాదవులును గోవింద యనగ
స్వస్తి వాచనములు చదువుచు
వేట్క
ప్రస్తుతింపుచు మంచి
బ్రాహ్మణోత్తములు
వంది బృందములు కైవారములు
సాయ

ఆందంద శ్రీరామ యనుచు
తాళములు
దాసుల కైతాళ దండెల ధ్వనుల
వాసిగా పాడి యాడుచు వచ్చువారు
మంతనంబున వచ్చు మంది
సందడులు
వింతగానాలించి వినియు బొలేవు
వాసన పసిబట్టి వడి వేగ లేచి
శేషు పడిగెల క్రియను చవులు
నిక్కించి
నలు దిక్కులును జూచి నరనాథు
జూచి
బలువైన యా సైన్య భావంబు దలచి
గొడుగులు పడిగెలు గొప్ప
పెక్కేములు
తడబడి గొనివచ్చు దళముల జూచి
యదు కులాధిపుడని యెరిగి బొల్లేవు
మదిలోన యిట్లనియె:
'మహిపాలు డిటకు
తనమయ్య కలహంబు తాళియుండగను
నను వేడగా మది నాటి నేనున్న
యీ వనంబున కొచ్చె యాదవరాజు
భావింపగా మనకు పగవాడు కాడు'
అనుచు బొల్లెవును యప్పటి పలెనే
తన యిరువున చేరి తా పవ్వళించి
యుండిన కాట భూవీరాగ్రగణ్యా
మండలాధీశుండు మరిది రఘుపతియు
పోయి యా బొల్లెవు పుణ్యాశ్రమమున
దాయంగ చనుదెంచి దళములు తాను

చూచి యా వనమున చోద్య మెన్నచును పూచిన యా జాజిపొద నీడనున్న

కాటమరాజు బొల్లావును అలంకరించి పూజించుట

ఆవును గనుగొని అతిభ క్తితోను తిరుచూర్ణ మా నడుమ తీరుగా దీర్చి
ఆవులన్నయు మొక్కి ఆవు పాదములు వురమున శ్రీగంధ మొనరగా నలది
పాలేది వుదకాన బాగుగా గడిగి కరమొప్ప నవరత్న కంఠహారములు
నీలాంబరుని మదిని నిలిపి వన్నెగా బంగారు పనమాల పేర్లు
యంతటను సన్నపు గురుమ్యగ జల్లులు వేసి
బంగారు పళ్ళెముల బట్టి తీర్థంబు ముత్యాల పేరులు మోముపై జార
శృంగారముగ మరిది చేతి కందియ్య రత్నాల పేరులు రహిని మై మెరయ
బలమల కెల్లను పద్మ రాఘవుడు శంఖు చక్రములును స్థిరముగా
సలలితముగ సమముగా తీర్థమెల్ల మెరయ
పొందుగా వడ్డించె భుజియించి రంత పంకజనాభుని ప్రభలు చాలికలు
అందరు కొనియాడ నలనన్న వురవున దిరిగిరా వురుగబ్బు పేర్లు
యిపుడు గంగడోలు దిరిగిరా ఘంటల పేర్లు
పట్టు వస్త్రమును చేపట్టి యవ్వేళ నాలుగు పాదముల నాదు టందెలును
బట్టుగా బొల్లెవు పాదములు తుడిచి కొమ్మున బంగారు కుప్పె ధరియించి
కాటమరాజు తన కన్నుల నద్ది ధేనురూపము దాల్చు దివ్యమూ ర్తికిని
వాటముగా ఆవు వరభక్తు డపుడు సాంబ్రాణి ధూపంబు చయ్యనవేసి
స్థిరముగా ఆవుకు తిరుమణి బెట్టి పశుపతి నలనన్న ప్రార్థింప దొణగె:

కాటమరాజు బొల్లావును తనకు యుద్ధమున సాయపడుమని ప్రార్థించుట

"దేవ కృపాంబుధి! దేవేంద్రవినుత! పదినూరు జింహ్వాల ఫణిశేషమూ ర్తి:
కావగా దయసేయు కరుణాసముద్ర:

సదయుడౌ మిము బొగడ జగతిపై మాకు
కార్యంబు చేకూడె కల్లిమధ్యమున
భావంబు చేపూని పగతులనెల్ల
చంపుమీ త్రుంపుమీ సర్వేశ యీశ!
పంపుమీ మీ దైన పటు కటాక్షమును
మచ్చమై సోమకు మర్దించి మగుడి
తెచ్చి వేదములిచ్చు దివ్యావతార!
కూర్మావతారమై కుధరంబు క్రింద
నిర్మల మతితోడ నిలిచిన దేవ
ధరణి హిరణ్యాక్షు దట్టించి చంపి
ధరకొమ్ము నిలిపిన దాక్షిణ్యమూర్తి!
నరసింహమూర్తివై నఖ దైత్యుజంపి
అరసి బాలుణ్ణి గాచినట్టి దేవుండ
యిల దానములు మూడు యొలమి నడిగియును
బలు చక్రమూర్తిని బదిరి మార్చితిని
కార్తవీర్యుణ్ణి బట్టి గర్వంబు నణచి
వార్తకెక్కిన యట్టి భృగువంశ తిలక!
కయ్యాన నా దశకంఠు కంఠముల
విదళించినట్టి యో వీర శేఖరుడ!
మదగర్వమున నంటి మామను కంసు
పదపడి చంపిన బలభద్రమూర్తి!
తరుణుల మానంబు తరిమి గైకొన్న
పురములు గెలిచిన బృందావతార!
యలమి లోకములెల్ల యిట్లు రక్షింప
గలవాడ వవుదువు కలికావతార!
ఆంచితంబుగ నీదు అవతారమహిమ

యంచగా నలవిగాదు యవ్వరికైన
కేశవ రూపంబు గిరి యెత్తినట్టి
నీ శరీరము నందు నిలిచివున్నదియు
పన్నుగా తగరూపు యెన్నగానట్టి
పదములు శిరములు పరియంత మందు
ముదమొప్ప జగతి త్రిమూర్తులు నీవె!
కడువేగ నీమోము గరుడని రూపు
నడుమ జూచిన నీవు నరసింహ్యా రూపు
పక్కను జూచిన ఫణిరాజు రూపు
వెనుకను గనుకొని వివరించి చూడు
హనుమంత రూపుగా అమరి వున్నదియు
అవనిపై నాలుగు అవతారములును
భువన భీకరుడపై వుండితివి దేవ!
యిలలోన బొల్లేవు అనియెడి పేరు
చలమున రిపులను చంపుదువయ్య
బ్రహ్మయు నీమోము భావించిచూడ
నిర్మల సుజ్ఞానులయిన నీ పొదుగు
క్షీరాబ్ధిగా అవని జనులు యెన్నుదురు
ధారుణి నీ కొమ్ము తపస్యేంద్రులెల్ల
హరిహరాదుల బోల్చి అమర నెన్నుదురు
గొరసాలు వరుసగా గొనియాడచుండ
అష్ట దిక్పాలకులు అందురు పొగడ
శ్రిష్టి యెల్ల యెరుగ చెలువంద నీవు
మము బ్రోవ నుంటివి మాధవమూర్తి

మిము గొల్చి యున్నాను మిము యెక్కడ పగవారు యెదురైనచోట
జూచినాను ఘుక్కున పగవారు కదలి రాకుండ
గొల్లరాజును నేను కోర్కె మీరగను పిల్లగొంసెల నీవు భీతి పొందించు
పల్లవాధిపునితో పగ బెణకి వస్తి వాలాన కొందర్ని వడిజుట్టి చంపు
నా పగ లీడేర్చి నన్ను రక్షించు కొమ్మల కొందరిని కోరాడి పొడుచు
రేపు నాలుగు జాములు రేవులకాడ చిమ్మగా రక్తము చీరి వెంటాడి
మాపు నాలుగు జాములు జగతిలో నీ కీర్తి జనులెల్ల పొగడ
మందలకాడ పగ నిర్వహించుమీ పంతాన సురభి!

కాటమరాజు బొల్లావును తోడ్కొని వచ్చి రాణ్యమున నిలుపుట

యనుచు యాదవరాజు యప్పుడు తాళమానంబుగా తగు వేట్క మ్రోవ
మొక్క ఘనమైన శంఖములు కనక
కనుగొని బొల్లేవు కడు సంతసిల్లి తప్పెటలు
పగయెల్ల తనదిగా భావించి మదిని ఘన మృదంగంబులు కర్నచిరవులు
తగ మోదములతోడ ధగణీశు జూచి వేణునాదములును వీణె నాదములు
అగ్గలంబుగ అమృత పూరంబు పెనితింప భేరులు పెద్ద బూరుగలు
లొలుక ధారుణి వణకంగ తమటంబు లాది
దిగ్గున తా లేచి దేవతాసురభి చేరి యిరు గడలను చెలగి మ్రోవంగ
నిలిచె,న న్నలనన్న నిమిష గోవురూపంబైన గోపాలమూర్తి
మాత్రమున ఆరూఢి ఆ రావు కట్టు లేతెంచి
సలలిత వైభవం బలర మోదమున అచ్చోట యెత్తిరి అసుర మోములది
కొమరొప్ప ముత్యాలగొడుగు బట్టింప యెచ్చు అయిన వక డేర యింపు
రమణీయ్యముగ ఆవు రంగుగా కదలె సొంపులర
చామరంబులు వెల్ల ఛత్రములు బట్టి పరుపు దిగువన వేసి పట్టుతివాసి
శ్రీమంతులై రాజశేఖరులు నడువ పరచిన బొల్లి ఆవు పవళించె నంత.
కాళ్ళను అందెలు ఘల్లుఘల్లు అనుచు ఆవుకు రాణ్యములు ఆరు యేర్పరచి,

ఆవు వినగాను అవులన్న యిట్లనియె
''అడ్డావు కట్టయు, అమల చెలికె
తుండి లింగముకొండ, తూమల
యేరు
పుచ్చెముల పాలెము, పొమ్మనవుంట
యెచ్చువై వలుగళ్ళ యేనేవు తరుచు
యెదురుల చెరువును యెలమి
ఆదిగను
వదలక కాపాడ వలనయ్యఁ''అనుచు
ధరణీశు మ్రొక్కిన తలయెత్తి ఆవు
వరమిచ్చి పొమ్మన్న వసుధీశ్వరుండు
యరగడ్డపాటికి యెత్తి చనె నంత
....
తమకంబుపై నెక్కి తన మరిది తాను
కొమరొప్ప కూర్చుండి కూరిమిచేత

మరిదివంకన జూచి మండలాధిపుడు
కరుణతో పలికెను కల వాక్యములను:
''అరుదైన ధాన్యంబు ఇవుకు అమిరె
యెరువుగా ధాన్యంబు యిరువుగా జేసి
సాగలకొండ జనార్ధుని యెదుట
బాగుగా పిన్నయ్య బలములు నిలిచె
చిల్లర ధాన్యాలు శీఘ్రమేర్పరచ
వలనయ్య వో మరిది! వనర
యాదవుల
పిలువు నంపు" మటన్న ప్రియ
వాక్యములును
అలరుచు నాయుండు యాదవుల
జూచి
పనికి వారలనెల్ల పైనంబుచేసి

పద్మనాయుడు చిల్లర ధాన్యములను ఏర్పరచుట

'మరిగుంట ధాన్యనామము ఆవులన్న
నగ్రావుల నీవు నని మొననుండి
గుగ్రాల నీటెల గొంకక పొడుపు
... .పార్థివ జలముల నీవు
మందలావులతోటి మన్నీల నెదిరి
పెండ్యాల యెద్దుల పేరుకల బలము
అండబాయక నిలిచి ఆలంబు నెదిరి
కడువేగ వేయరుల కదిసి
పొడిపించు
యడపక సంగన: అతివేగ బొమ్మ
అమిత విక్రమశాలి అల్లాడి పరశు!

కొమరొప్ప లింగాల కొండపై నుండు
(కలి) కుల ముమ్మన్న!
గద పంజతోటి
యెలుకొండ చాలుకన
యెందుకు మాట
మునిమాడి పాలన: పోని నీ బలము
దామిసెట్టి చెరువు దాపున నుండు
సమమైన బలముల సమకూర్చి చాల
హరిశ్చంద్ర భార్గవ! అల శానతోటి
దరిమడుగు దిక్కున తగ వేడ్కనుండు
కరివదద:నీదైన కలమూకతోటి

కరియెద్దు కురువసు కదలకనుండు
రాచెర్ల కృష్ణమ రంగుగానీవు
రాచగుళ్ళపాట రమణతో నుండు
యెక్కువ మారెల్ల యెలనాగ! నేడు
చలువౌప్ప నీవుండు శానలతోడ
కొవ్వుకొండ నెత్తమున
కొమ్ము కసినేడ
వొప్పిన మూకతో వొనర నీవుండు''
అని యిట్లు నాయడు
ఆడు వాక్యములు
ఏని వారు పయనమై వేగంబె పోయి
తమ తమ ఠాణ్యాలు తగు
మోదమునను

అమిత వైభవముల ఆటు నిలచిరంత
అక్షోహిణి యెద్దులు ఆదూర నిలచె
రక్షించు కాటమరాజు చేరగను
సలుగు కెద్దులతోడ చట్టు వారెర్రు
యలమితో నిలిచెను యర్రగడ్డపాట
కొదవ లేకుండ యా గోపవర్గంబు
యిన కులాధిపునకు యిరుగడల
కొలువ
బ్రాహ్మలు దీవించ భట్లు పొగడగను
అమ్మహిపాలుండు నలకొలువై య్యె
మండలాధిపుడైన మరిది రాఘవుడు
దండిగా యుండిరి తగు వేట్కానంత

వీరినీడు గొసంగి వీరులతో కొలువు దీరుట

అంత నా పంచముండగు
భట్టు యెన్న
వింతగా పటు పరాక్రమము వేమారు
కొనియాడ జగతిపై గోసంగి
బలుడు
ఘన బలోన్నతుడగు గతి వీరినేడు
శివసేవకుండగు శివ నాగమయ్య
నవుధరించిన కులనాయకోత్తముడు
పినరంతు పెదరంతు
బీర్నేని తమ్ములు
వినతి యిరుగడలను వెలసి
కొలువగను

చినగబ్బి పెదగబ్బి చెన్నుసోదరులు
మనముగా బీర్నేని కదసి
కొలువగను
పరగ పాడావుల పాలన్ని ద్రావి
పెరిగిన చిన్నయ్య ప్రేమతో కొల్వ
గంట గంటల బోడిపాగ సింగిలియు
విజయ శూరులును బొగ్గండు
... ...
అడ్డకత్తియు పెబ్బుడిదము కన్న
పొడుగుత్తి చెన్నయ్య మొదురుల
బొమ్ము

మురువైన మురుగులు ముత్తిరి ముసుఁబు
రొంప గందమనేడు రుద్రకోటి కొండ
కెంపుల కొమ్మినేడు కొళంపు దింగు
వాలుకత్తియు నుసివి వరహూదినేడు
... ...
గచ్చటరుగుల గంధ కల మబ్బినేడు
నిశ్చలవ్రతు నిమ్మ బోడయ రంగు
పెదగుత్తి పాపడు బెబ్బులి మాదు
సదయుడ చన్నమ సదరికి నేడు
గుదిపెట్టి గొండడు గుడ్లూరి పోయి
కదకంపు విట్టలి కడు పోతినేడు
కనకపిడి యావు కారుపోతుల నాము
పినకత్తియును కారు పెనుగొండ మాచు

అరిగ కుంభల మేడి అనమడి పోలు
సురకత్తియును చెన్న చూచు అక్కినేడు
జమిడిపాగల బొమ్మ చోకరాల పోతు
కొమర గిరియును కారుపైమతిమారు
వీరలు మొదలైన వీర గోసంగులు
ఆరువేలును గూడి ఆ బీరినేని
కొలువంగ సిరిదేవి కూర్మినందనుడు
కొలువగా గూర్చుండి కులభటుల జూచి
సమర నిశ్శంకుండు సాహసోన్నతుడు
అమిత విక్రమశాలి యగు బీరినేడు
తనకైన భటులతో తానున యిట్లనియె:

కాటమరాజు తనకు రాణ్యమీయలేదని బీరినీడు చింతించుట

"వినుడి సాహసులార: వివరంబుగాను
ఘనుడైన నలనన్న కాంతిచంద్రుండు
ఆదిమూర్తి యైన ఆవుకు మొన్న
పాదచారై పోయి బాగుగా మ్రొక్కి
అనువైన రాజ్యాన ఆవును నుంచి
మనుజనాథుండును మన్నెరాజులకు
పనిబూని రాజ్యాలు బాగ యేర్పరచి
మదిలోన నలనన్న మరిచెనో నన్ను
అలనాడు మాయమ్మ అమ్మ నూకాంబ
నలనన్నకును జెప్పి నన్నప్పగించె

అన్న! నీ తమ్ముండు ఆదరంబుగను
మన్నించమని చాల మనవిగా జెప్పె
ఆమాట తప్పక ఆవులన్నయును
మామీది జ్ఞాపకము మరిచెనో: లేక
యన్నడు యుద్ధంబు యరుగడు యనుచు
చిన్నవాడని పంప జాలకున్నాడొ:
జగడంబు యన్నడు కాయలేదనుచు
పగవారిపై నన్ను పంప కున్నాడొ!
యెప్పుడు పగవారు యెదిరింప వెళ్ళు
అప్పు డంపుదమని అటు వుండెనేమొ:

మనసులో మర్మంబు మనకెట్లు యీ రెండు వార్తలు వేగంబె తెలిసి
దెలుసు? ఆకూడి వక రాణ్య మడిగి వత్తాము"
రాజునంకడలె.... ... ...

బీరినేడు తన గోసంగి దళముతో కాటమరాజును దర్శింప నేగుట

శివపూజ చేసియు శివునకు మ్రొక్కి బీరన్న ధరియించె బిరుదు
వివరమున సొమ్ములు వేట్కొ లన్నియును
ధరియించి తమరంగ గోసంగు లందరు నపుడు
చెవులను ముత్యాల చౌకట్ల జోళ్ళు తమ బిరుదులన్నియు ధరియించి
నవరత్న ఖచితమౌ నపరంజి పైడి రంత
పతకము మొలనూలు బన్న కొమరొప్పగా నంత కొత్త చల్లడము
సరములును కమనియ్యమగు చంద్రకావి దట్టీలు
అతికమౌ పేరులు ఆణి ముత్యములు పులితోలు బిరుదులు పూని కాళలును
తుచ్చెల కుళ్ళాయి కులుకు నేమళము చెలువైన సరిపెనలు చెంపగంధాలు
పచ్చల కడియాలు పసి డుంగరాలు గాటంపు టరిగెలు గంట గాలములు
రంగైన మురుగులు రత్నహారములు నీచైన కుడిసిగలు నిలువు నామములు
బంగారు మొలతాడు బాగుగా నింప సిగల పువ్వుల చెండ్లు సింహ్వా
తెలివైన మొలదట్టి తిలకంబు బొట్టు మరిగెలును
పొలుపుగా బంగారు పువ్వుల కాలు వకకాల వరిగేటి వొరుగు రుమాళ్ళు
భైరవ బలుడును బహా వీర వరుడు వరలు గోసిన కత్తు లొనర చేపట్టి
సొరుగా బిరుదులు సమర శేఖరుడు కిరుచు చే కత్తులు గీరు గంధాలు
గొనుకొని మాతంగి గోత్రపాలుండు పులిచర్మములు మంచి బోడు
జనులెన్నగా నుర్వి జాంబవకులుడు ఘంటలును
వీరన్న వరపుత్ర వినుత తలకొని వాల చర్మములు చక్రములు
సాహసుడు పొగడ పచ్చలపేర్లు భుజ
బీరన్న యనుపేరు పృథివిపై బంధములును
పొగడ తగిన గవ్వల పేర్లు దండ
యిగవొంద అర్ధనారీశ్వరు జల్లి కడియములు

యెలుగు తలాటములు వేట్క- వేడుక గంతులు వేసేటివారు
భుజములు ఘనమైన సింహ్వాంబు గచ్చుటరి
యెలుగు చర్మములును యెన్న గా గెలును
కటిని మొనక త్తి ఝళిపించి మురిసేటి
యెడఫక బిరుదు లన్నియును వారు
సవరించి అడ్డకత్తులు దిప్పి అంత మెరుపళ్ళు
యెడమ చాతన కొమ్మ అడ్డ బెళుకులతోన అటు వచ్చువారు
యిరువొక్క వేర్లు కత్తులు దిప్పుచు కరుల కైవడిని
కోపంబు చూపును కోర మీసములు మత్తుగా మసలుచు మరి వచ్చువారు
దాసిన నవరత్న దండ కడియములు మొత్తమై గుమిగూడి ముందర
రంగు మీరిన వన్నె రావిరేకలును నడువ
... .మెడ పెను నేవళములు మెరసి గోసంగులు మెండుగా
వాలు గత్తులు సన్నవలిపె దుప్పటి నడువ
చెలువొప్ప సవరించి చెలగు బిరుదుల నీడను బీరన్న కదిలె
తప్పెట్లు గబ్బిలి రంతుల కదసి కొల్వగను
అప్పుడు మోయింప ఆగుభుగులు గొబ్బున నలనన్న కొలువు కేతించి
గాను మండలాధిపుడైన మహిపాలునకును
తప్పెట ధ్వనులకు తాళమానముల దండమొప్పగ బెట్టి ధర సాగి
ఆడుగుల చిందుల నాడేటి వారు మొక్కి-
ఆడుచు హరి హరాదుల ముకుళితంబుగ నిలిచి ముదముతో
పాడుకొనుచు ననియె

బీరినీడు కాటమరాజును తాణ్యా మడుగుట

''సకల జీవాధారః సజ్జనోద్ధార! చల్లవారేవురు సాహసోన్నతులు
ఖగపతి బిరుదులు గల మహారాజు చల్లగరిగల వేగ సరుగున నిలిచె
రవితేజ! యాదవ రాజన్య చంద్రః బోగమపాటను బొల్లేవు యిప్పుడు
వివరముగ వినుడి నా బాగుగా నిలచెను పగరుల జంప
విన్నపం బొకటి మరియు యాదవులకు మంచి పేరైన

అరుదైన తాణ్యాలు అందరికి అమరె యిచ్చిన యీ శిశువు అయిన
ధరణీశ! మాకొక తాణ్యమేర్పరచి దాదులచే
పరగంగ విడమిచ్చి పంపుమీ నన్ను'' జలపింప పదములు రెండు పరువళ్లు
అనిన కాటమరాజు అల్లున నవ్వి నేర్చ
తన మడిలో నున్న దయతోడ జగతిపై గోసంగి జాంబవకులుడు
బలికె పగవారిపై నితని పంపగా బోకు
"విను బీరి నాయుడా! వివరంబు నిను మొయ్య కార్యంబు నెన్నడు
గాను గలదు
నిను బంప కార్యంబు నేడేమి గలిగె? పనిగల వేళను పంపుమా యనుచు
అమ్మ నూకాంబిక ఆలనాడె నిన్ను అమ్మ చెప్పిన మాట అతిగడువ
సమ్మతంబుగా నిచ్చి చయ్యన బంపె వలదు
అ త్తరి నూకాంబ అనియె నొక తమ్ములు సిద్ధిరాజు దళము లేతెంచి
మాట చెప్పరాని విద్ధమును చేసేటి వేళ
యితడు నీ తమ్ముని హితవుగా అప్పుడు అరజాము ఆలంబు కాయ
జూచి వచ్చేద వటు నీవు వనరిన బలము
యితడు మన్నన బంటు యితడు యిచ్చట ఆ సొద యే లగ''మ్మనిన
శూరుండు నలనన్నతో బీరినాయు డిట్టనియె
యితని బాహుబలంబు యెన్నుదురు "తెలియ జెప్పెద రాజ! తేటగా
జగతి వినుమ
పురుణింప మీ తండ్రి పోలురాజపుడు యన్నగా శత్రువుల్ యెదిరిన వేళ
చెరుకూరు కాండెమున చెల్లిన వెనుక వెన్నిచ్చి వచ్చుట విహితంబు గాదు
పగవారు మందలై బలములు పట్టడగ వచ్చిన పగవాని కన్న
గదియ అట్టట్టు జుణుగక అటు తాళు మనక
జగడాన నెదిరియు జంపి పగతులను ఘట్టిగా సతీ్ర్తి గైకొనవలెను
మడిసె నంతట యట్టి వారికి భువి నిదియె పద్ధతియు
మసిలి నాయిని భార్య పగవారి పొడగని పారిపొయ్యేది
కడు మసిలమ్మన మనపుణ్య కాంత తగవు గాదిది వీర ధర్మంబు గాదు
పైనమై గుండాన పడనురుకు వేళ పంతగించిన రిపుల బరిమార్చకున్న
పైనాన యీ శిశువు వప్పించి మాకు వింతగా శత్రులు యెన్నుదు రవని

చిన్ననాటను నుండి సిరిదేవి మమ్మ
మన్నించి పెంచిన మన్నడ బంట
పగవారు వినినను పనికి రాడనుచు
నగియేరు పురజనుల్ నను జూచి
చాల
మునుపు మీరెన్నడు ముదమొప్ప
నన్ను
ఘనముగానే జూడ కలహంబు గలిగె
యేడు తరముల పగలు యిట
రాకమున్నె
నేడు రాజ్యము మాకు నేర్పడ దెలిపి
కరుణతో కలవిచ్చి కడు
ప్రియంబునను
పరదళముపై నీవు పంపుట లెస్స
యెప్పుడావుకు రాజ్య మేర్పడ
నిలిపితివి

అప్పుడే నా రాజ్య మమర కుండినను
దక్షిణాధీశులు తర్లి వచ్చేరు
యీ క్షణంబున మమ్మ యిప్పుడే
బంపు
బ్రహ్మాది విష్ణువు పరమేశ్వరాన
బ్రహ్మ ప్రభావంబు బసవేశ్వరాన
నమ్మిన బొల్లేవు నరహరి యాన
అమ్మ నూకాంబిక అగుమంచి యాన
నిరుపమ గుణశాలియగు పాపయాన
యరణప్ప యాన..... ... ...
పల్ల జడలును గల భక్తిరన్నాన
బల్లిదుండగు రఘుపతి పాదమాన
అలనాడు శ్రీకృష్ణ డరిచేత పిడుగు
... ... నపాలయుని''

కాటమరాజు బీరినీనికి మంగల్లిపాడు రాజ్యమును నిర్ణయించుట

బీరన్న మాటలు ప్రేమ నాలించి
మారుమాటాడక మహిపాలు డపుడు
కొంత యాదవ బలము గొబ్బున
పంపి
వింతగా యా కత్తి వేగ నిప్పించి
వప్పుగా ఆ కత్తి వర్ణించె రాజు
.....
"పృథివిలో నీ కత్తి పిడి జూచిరేని
కుదురుగా జనులకు కుధరమై తోచు

మొనవంక జూచిన మొనసి
శత్రులకు
ఘనమైన సింహ్యాంబు ఘాతమై
తోచు
ధార జూచిన కత్తి తగు
శత్రులకును
ఆరూఢి వజ్రాయుధంబుగా తోచు
పెనక జూచిన కత్తి పెంపు
తోడుతను

గొనకొన్న బలితంపు కోరమై విరివిగా నిను గొలుచు
తోచు" వీర శూరులును
ఆటువంటి కరువాల మపుడు పరగంగ మంగల్లిపాటను నిలువు"
పూజించి ఆని భీరనేనిని యా చెన్నానేని
తటుకున నలనన్న తమ్ముని కపుడు పనిచిన రాజుకు పద్మరాఘవునికి
కర్పూర విడియంబు కరవాల మిచ్చె అప్పు డందరు మొక్కి అచ్చోట బాసి
వొప్పుగా గోసంగు లొనరశూరులకు పంపుతో మంగల్లిపాటికి వచ్చి
నేర్పున విడియముల్ నెరివేగనిచ్చి నిగనిగ మను పట్టు నీలి గుడార్లు
అప్పుడు భూపాలు డనియె పగవారి కెదురుగా పరగ యెత్తించి
నంతటను చెలువొంద పట్టు జముకాళముల పైని
"విను వీర నాయుడా! కొలువుండె బీరన్న
వివరంబుగాను కుల బాంధవులతో.
అని మొన వైరుల హతము
సేయుటకు

(అసంపూర్ణము)

★

భక్తిరన్న కథ

(ప్రత్యంతరము)

అవతారిక

శ్రీ కంటు మదిలోను చెలగి ప్రస్తుతి చేసి
చేకొని శ్రీహరుని చిత్తాన దలచి
పంకజగర్భునకు ప్రణమిల్లి మ్రొక్కి
పొంకముగ శారదను బుద్ధిలో దలచి
అతులిత కవిరాజుల అందరిని దలచి
మదిలోను రేణుక మాతకు మ్రొక్కి
యేకదంతుని మదిన యే
ప్రొద్దు దలచి
మాకు భాగ్యము లొసగి మహిలోన
వెలసి

గరిమతో దొనకొండ గంగను దలచి
హరిహరాజుల కృపను యాదవ పుణ్యకథయు
జగమందు వెలయంగ జనులు మెచ్చంగ
శ్రీగిరి మల్లప్ప సేవా ధురంధరుండు
భక్తుడు పర్వాతాన పట్టిన వ్రతము
సత్యంబు చెప్పేను జనులార!
వినుడి

భక్తిరన్న శ్రీశైల పర్వతము మీద జపములో నుండుట

సుక్కల పర్వతాన సూర్యుల మటము
యెక్కువయిన పర్వతంబు యేలేశ్వరంబు
కామని గుండంబు ఘనలింగ వీడు

హేమాద్రి గిరుల నడుమ యింద్రకీలాద్రి
శిగినేశ్వరంబు[1] చెలువయిన మహానంది బుగ్గ
అటుకేశ్వరంబు[2] పురహరుని కృపను

---

1. శిశిరేశ్వరంబును (పాఠాంతరము)
2 అధికేశ్వరము (పాఠాంతరము)

భూతాళకును వొయిగు విడువక నొక కొండ విల్లుగా బట్టి
బొబ్బ లీరన్న ప్రమది రక్షకుండు బస్వ
పాతాళగంగ యా బ్రమరాంబ తురంగుండు
మటము అమిత విక్రమశాలి అండజవైరి
గంగలో బసువన్న ఘనమయిన హస్తాన బ్రహ్మను అణచిన స్వామి
కొండ వస్తాది పులితోలు వొల్వేవాటుగ
భృంగి నాట్యకుండు పుట్టలో యిరవు నొయిచి
చాతను జింకపిల్ల శిరస్సున యింతి కరిచర్మ పచ్చడంబు కప్పిన భోగి
మతిశాలి నందుల మటము కపాల త్రిశూలము కలిగిన జోగి
పదమరాను మునులావుల పాలు మరి త్రాగినట్టి
మరివేగ సారంగ మటమున నుండి కయిలాస మేలిన కండేందు మవళి
గిరిభేది జనకుండు కేచరమూర్తి తెల్లని విభూది దేహాన పూసి
వుడురాజు వొదకుండు వురుగ మల్లప్ప వరమున మరి వేగ బుట్టి
బూషనుడు

తరమునాటి పెద్దలు తమను ముక్తి పొందించుమని భక్తిరన్నను కోరుట

వల్లవు పుణ్యగురువు వనరంగ 'హరహరా రక్షింపు'మని
జపము పలికి రంత
సేయుచుండంగ తొల్లి చనిపోయిన తాతలు తండ్రులు తరమునాటి
పెద్దలు పెద్దలు
వొయ్యన జపములోను వొచ్చి మతాన బంధువులు మరి నిలచి రంత
పొడకట్టిరి అయ్యవంక బలుగము అమ్మవంక
అయిదు రణముల చెల్లిన అయ్యలు బలుగము
వొచ్చి 'గయిన అన్నము బెట్టి గంగ నస్తులు
జయమని భక్తిరన్న జపములో గలిపి
నిలచి భుక్తిబెట్టి తమముల ముక్తి బొందించు
ద్వారావతి నేలిన తాతలు వచ్చిరి భక్తవచ్చలుండ! వో భక్తిరన్న!'

భక్తిరన్న కాశియాత్రకు పోగోరుట

ఆని జపములోను నిష్టలు జూప కాలహేష్యము దెలశను
కనక శూలము బెణికె కప్పెర కంటమాల గురువు
తొళికె వల కాల పషిణి మువ్వ వల్లవుల
కషపాళము చెదిరెను కభండము గురువు
తొణికే నిలచిన పెద్దల నిష్టలు చూచి
దషనాది మెరిసెను ధరణి పలికెను భక్తిన్న ప్రమదుల గూడి
గుబ్బటిల్లెను 'కాశాత్ర పొయి వొచ్చేను
శివులు భీతిల్లి జపము చాలించి ఘనులార: వుండుడ'
బసువన్న హరహ ప్రయాగ శివులకు పయనంబు చెప్పె నావేళ
పొయ్యేటి

భక్తిరన్న ధనకొండకు వచ్చుట

తనతోటి మహాత్ములకు తానున్న కొమరక్క సిరిదేవి గోత్రాల
మటము పెద్దలు
ఘనవేగ వొప్పగించి కదిలె తమరంత విచారము
దొనకొండకు తలపొయ్య సాగిరి:
మహిలోన అయితన్న ''మటము విడచి ధనముకొండకు
మాధవుం డేలేటి మా అయ్య వొచ్చింది
పెయ్యలతిప్ప మటాన కటకట హంత్యంబు కాకుండ
పెరివేశ మాయను శిముడ!
పర్వతాన నుండి భక్తుడు పట్నానకు జప తపములు మరచి యీ తావుకు
వొచ్చనంటేను వొచ్చింది
వొరుసతో దొనకొండ వారెల్ల వినిరి ఆపడ ముందర అయిపుట్ట కుండీని
వల్లవులు తిరునుందులు వారెల్ల దేవపూజ విడచి మటము
వినిరి దిగనాడినందుకు
ఘల్లున రంతాయ కూటాలలోను

భావించి ధనముకొండ పాడు గాకుండినఁ
యతీశ్వరుండు యేమో వార్త వినకుండెను
సతుల వర్జితుండు చాలించి రాడు
పూర్వజన్మము యేమొ పొడగట్ట కుండెను
పర్వతం దిగిరాడు భక్తిరన్న యిపుడు
అంకసరి యేమొ ఆనువాలు తోచకుండెను
శంకరు డిక్కడికి చాలించి రాడు
తొల్లిటి వార్తలు యేమొ తోచకుండెను
పల్లజడల గురువు పట్నానకు రాడు
సిరితొండ డింటికి శిముడు వొచ్చె నంటేను
గరిమ తోడుత కంచి కైలాస మరిగె
నిటుతో పొడిలె నిరియవ్వ యింటికి
వాటముగా శిముడు వచ్చిన యంతనే
గాటముగ బొందితో కయిలాస మరిగె

ఆటువలె ధనముకొండ ఆయ గాబోలు
అన్నము గవుతమ్మను శిముచు అడిగిన యంతనే
చెన్నుమీరగ మటము చేటుబుట్టి పోయను
ఆరీతి దొనకొండ ఆయ గాబోలు''
సిరిదేనికి విచారము శాయంగ నపుడు
మటము వొద్దను శెంకులు మరి పట్టిరంత
కటకట విని శెంకుల నాద మందరును
నగరికి వొస్తున్నాడని నాతుల బిలచి
'తెగువతో మీరంత దేశాంత్రి యెదుట
వుండరాదు; యిక మీరు వవ్వర్ల చాటున
వుండు'మని పలికెను వొదిన మరుదండ్లను
'నా అయ్య వొస్తున్నా'డని నాతి సిరిదేవి
చయ్యన నగురంత సుద్ధి చేయించెను

భక్తిరన్న తల్లి నగరుకు వచ్చుట

దేశాంత్రి అయగారు దేవపూజ చేసి బోంచేసి కాశాత్ర పోవలె ననుచు
శిశువులు కొలిచి రాంగ శివగురువు యపుడు
పషిడి మించిన ధూపిపావాలు తొడగి

వొళ్ళెల్ల వీభూది యోగ వాగాలు
తల్లి వున్న నగిరికి తా కదిలి వొచ్చెను
రాచగురువు వొచ్చి నగురు చొచ్చిన యంతలోనె
వాసిగా శెంభుని వుదుకములు దెచ్చి

పాదార్చన జేసెను పణతి ఆగుమంచి ఆరూఢి తానుండి అందరు నపుడు
పాదార్చన శాయంగ భక్తినన్న కూర్చుండు మని సెలవు గురువు
శిశువులు తా నిచ్చె
నాదించిరి శెంకులు నగిరి లోపులను కూర్చుండి అందరు గురువును
యాదవ పుణ్యగురువు అత్తకు తల్లికి జూచిరి
పీభూది ధరియించె విశ్వనాథుండు శ్రీశైలము మీది యోగక్షేమము
గొబ్బున పల్లికొండ గోత్రాల పెద్దలు అడిగిరి
అన్నలు తమ్ములు అతిభక్తి తోను చూచి అందరితోను సుద్దులాడిన
వొన్నెగా భక్తునికి వందనము చేసిరి వెనుక
పురహరుడు దీవించ పులితోలు మీద

భక్తిరన్న తనను కాశియాత్ర పంపుమని తల్లి నడుగుట

అత్తను తల్లిని అతివేగ పిలుచుక ప్రక్కన నీకును యీ ప్రకమమెల్ల
పలికెను భక్తిరన్న పణతులు గూడి: చెప్పేను
"నారీ రమణులార: నాతల్లి! వినరె సీవున్న నగిరికి నేను వొచ్చినాను
వారణాసికి బోయి మళ్ళి వొచ్చేను దీవించి చెరుకూరు కవిలెలు తెప్పించు
తాను అమ్మరో! కాశాత్ర అంపవే తనను"
యేడు తరాల పెద్దలు యోగ్యంబు[3] అని యిట్లు పలికిన ఆ కాంతలెల్ల
లోను అందరు చిన్నపోయి ఆచ్చెర్యపడిరి
అడిగిరి అన్నంబు అమ్మరో తనను
ఆక్కడ నుండి పొయ్యేనని వొస్తిని
నేను

కాశి పోవలదని తల్లి భక్తిరన్నను ప్రతిమాలుట

"పొందుగ కాశాత్ర పొయ్యేద గుండె చాలదు; కొడుకు గుబులణిచ
నంటేను కపుడు

---

3. యోగము

వుండును కాశాత్ర వొమ్మదు తనకు వెనయంగ కాశాత్ర యెట్లు
నేడు నీవు కాశాత్ర పొయ్యేద పోయెద నంటివిఁ
నంటేను వేగి లేచి మిమ్ముల కన్నుల చూడ
నడుము విరిగిన చంద మాయనో కుంటేను
కొడుకఁ పగులు చీకటి తనకు పట్టినట్ల
వుండుమ కాశాత్ర వొమ్మదు తమకు వుండెను
నేడు నీవు కాశాత్ర పొయ్యద మమ్ముల వెడబాసి మటములు
నంటేను విడచి
నోరు నిండెను కొడుకఁ నోరాడదు రమ్మని కాశినుండి జయరేకలు
తమకు వొచ్చిన
ప్రయాగ బొయ్యేనంటే భాగ్యభూములు విడచి పట్నాలు
వో బత్తినయ్య! విడచి
వో ఆయ్యఁ నిన్నంపి యెట్లుందు జోగుల గూడి పోను వ్రాసెనా
కొడుకఁ బ్రహ్మఁ
నిశ్చలంగ కాశాత్ర నీవు పొయ్యేద నుడుగులు తప్పిన నోము ఫలములు
నంటేను తప్పక
విషము విరిగి పడ్డ విధమాయ కడువేగ గర్భాన కంటిని మిమ్ము
తమకు విడువక నోములెల్ల విధమాయ
చెరుకూరి కదిలెలు తెమ్మంచె కొడుక కొడుక!
పరువడి దుఃఖంబు పట్టంగ రాదు కొడుకఁ నీ ప్రాపు
నా అయ్యఁ నీ శెంఖు నాదంబు వించేను కుడువలేదాయను
బోయలు దొనకొండ నీకేల కాశిపోను నీలకంటుండఁ
పొడచిన ట్లాయను మాకు బుద్ధులు చెప్పుచు మా అయ్య
నీవు వొచ్చి మతాన నిలిచినా నీవు
వంటేను మా అయ్యఁ పెయ్యాల తిప్ప మతాన
దివినుండి దేవతలు దిగి వొచ్చి నుండుమా!
రనుకొంటి గయ్యాలఁ కాశాలఁ
దనుముకొండనుండి తమ్ము దయ ప్రయోగ యాలఁ[4]"
జూడవలె గాక

---

4. గయ యేల? కాశి యేల? ప్రయాగ యేల?

కడువేగ బుద్దులు కన్నతల్లి నడ లింగమూ ర్తి నవ్వి యిట్లు అనియె
చప్పగాను

కవిలెలు తెప్పించమని భ క్తిరన్న తల్లినడుగుట

"రాజ్యభూములు చూచుక నగళ్ళు కవిలెలు తెప్పించు వో కన్నతల్లి!"
చూచుక "నీవు కొడుకవు గావున నేర్చి
తేజముతో సంపదలు ధేనువల నేరములు
చూచుక శాయ నే క ర్తను గాని కవిలెలు
నిచలముగ యీ మాట నీకట్లు దేసు క ర్తను గాను
తొణికెఁ వో అయ్యఁ పల్లికొండ వాడుగోఁ
మోక్షాన పొందేది ముందెరుగవై తివి నడుగొ!"
యంత రాజ్యము లేలిన తల్లి ఆడిన మాటలకు తలమొగ్గి
యెన్ని భూములు యేలిన అపుడు
దొంతులలో దివ్య అవుట పల్లికొండను పిలచి పలికె నావేళ
దూర మెరుగ వై తివి దివ్యద్రిష్టి యెరిగిన దేవతామూ ర్తి
నే గలిగి మోక్షము నిలుపవలె గాక ఖా వైన హితగురువు పల్లికొండను
సంగతిగ మితోటి సాటి వారము ఆడిగె:
మేము ''మనస్సులో దెలసెను
యిరు వంశమ.ల వారికి మహనియ్యమూ ర్తిఁ
యిహపరములకు ప్రోవ చనిపోయిన వారికి మనివున్న వారికి
గరిమతో నానుండి కలుగవలె గాక బ్రతికించ అన్నము బెట్టు
మమ్ముల కాశాత్ర పోవద్దన్న ప్రమథుడవు నీవు
మాటేమి తల్లిఁ మా తావు ధ్యానము మీ తావున
అమ్మరో! అయ్యలు చెల్లిన గలదు
అంకసరి వా ర్త రాస్యపు మాటలు రనభంగము చేసి
కవిలెలు వినివుండి కాశాత్రపోయి బయలు పుచ్చరాదయ్య పందముల
తీర్థములు యిచటకి తెచ్చేము తల్లి! రగుపతి!"
వా ర్తలు మారు మాటలు వొద్దు సందుల పుణ్యగురువు నవ్వి
వో యమ్మ! యిట్లనియె

"కందర్ప గురుభక్తః గాంభీర్యశాలిః వినిపుంటె మంచిది వినుము
అందరు విన్నది అది లెస్స గాక వో బావః
సముసుకృతము లేటికిఁ స్వర్గానికి కవిలెలు తెమ్మని కరకంటు పలికెను

త్రోవ
చూచేటి ముచ్చటలు చుట్టాలు
బంధువులు

భక్తిరన్న కవిలెలుచూచి గత ఏష్యములు చెప్పుట

శివగురువు మాటలు విని తెప్పించె నెలలు పద్దెనిమిది నిండుగా నుండె
కవిలెలు- అంకసరి యేటిమీద అరునెలలై
హరిగురువు శివగురువుకు అందించె పున్నది
కవిలెలు నెలలు పన్నెండైన నిలచి కాశిలోను
"వరుసతో అంకసరి వాత సేవించి ఆరునెలలు సమీపము
జుచినాను లెక్కను
పొంకముగ చిత్రభాను పోయి గురుతెరిగి మాగ మాసము
యావరకు గురులింగమూర్తి!
బొంకులేదు యాభయి యెనిమిది యేటి మీద ఆరునెలలు యీశ్వర
యేండ్లున్నరాయె మహిమ
శ్రీకూర్మమందున సింహాద్రిరాజు యంటనె నిజవార్త వినగద్దు తమకు
చేకొని కళ్యాణాన చెలగి పెద్దయ్య యేడూడు వెళ్ళిన ఆరునెలల లోను
యేనుగు నాథు కొండన దండిగా భాద్రపదము దగ్గర నుండి
యరసూకరాజు మాఘానికి అరునెలలు మతమున
పూనికతో నలసూక భూనాథుండు సరియు
బెజవాడ దశమి యేకాదశి ద్వాదశి త్రయోదశి
చెరుకూర పోలాజు చెల్లిన వెనుక చెతుర్దశి నాటి మాపు
చిత్రభాను సంవత్సరము చేటు ప్రొద్దుకూకేటప్పుడు తల్లి ప్రొద్దు
యాదవులకు పొడచి రాంగ
తెలిసి కాశికి బోయె దినమున నుండి

సిద్ధము అమావాస్యనాడు చారంగ శంకరుడు రాగి శాసనాల మీదను
తమకు లెఖ్ఖ అంత వ్రాసుకొనెను
పాడ్యమినాడు ధవళుకొండకు నీలకంటుండు
ప్రవేశ మవుదాము యీ లెఖ్ఖ వ్రాసుకొని నిజము
దివినుండి దేవతలు దిగివొచ్చి కీర్తించి
రనుకుంటిని" పల్లికొండ-భక్తుండు భాషించుకొనిరి
ఆ సమయమున అయ్య వున్న యిద్దరు యెరుగుట యితరులు వినుట
హరిశివావురము బుద్ధును దెలసిన పురహరులు
ఆ లింగాల కొండకు యీ గంగాల యిద్దరు
కొండకు భాషించి అందరు ప్రజాభణముగాను
యిన్నాట యనభై ఆమట లెక్కను దేశాత్రి అయగారు చెప్పె నొక మాట
కలని వుండి వినివుంటే కంటమాల
గురువు

పాపనూకను దయతో చూడుడని భక్తిరన్న చెప్పుట

"వో బావ! పల్లికొండ! వో యత్త! వొక్క సమానముగ జూచి వుంచవే
కొమరక్క! దయను
నా బుద్ధి వినవమ్మ నా తల్లి సిరిదేవి! వుసూరు మంచేను వొమ్మదు తనకు
తమ్ముడు అయితన్న! దయవుంచ అప్పకూతురు వని నీవు అదరించ పోకు
వోయి! పాపన్ని వలపక్షము ఆడికైన
నమ్మించి తెచ్చిన నాతి వున్నది ఆపద ముందర అయిపుట్ట కుండీనె!
పాపనూక వున్నది బాంధవులార! పతిసతి పాపమ్మకు బ్రహ్మదేవుండు
కాపాడుక రారె వో కన్నతల్లి! జత గూర్చిన దనుక దయ
పాలు గెలచి తెచ్చిన పాపన్న మీద వుంచరమ్మ!
కాలిమితో అందరును దయవుంచ కొమరక్క వో యత్త! నీ కోడలి మీద
రమ్మ! చాల దయవుంచు" మని చెప్పిన
అగుమంచిని పాపను అమ్మరో! నీవు వేళను

భక్తిరన్న కాశికి పయనమగుట

ఆవేళ భక్తిరన్న ఆనతిచ్చిన వెనుక బాలరాజు లందరికి భయ భీతులు
శిష్యులకు భక్తిరన్నకు సిరిదేవి కలుగును
యప్పుడు రఘుపతి నడిపించు రాజ్యభారంబు"

పొసగంగ అన్నము బోంచెయ్యి అగణితముగ పల్లికొండ అయితన్న
బెట్టెను పెద్దలు
వొక్కరొక్కరు తమ యోగవాగాలు తమ్ములు మరుదులు దణ్ణమని
గ్రక్కున పుచ్చుక కదిలిరి వేగ మొక్కిరి
కొమరక్క సిరిదేవి గోత్రాల సమ్మదిగ నంగరు సర్వేశ్వరునికి
పెద్దలు వందనము చేసిరి వొచ్చిరి మగడి
ప్రియముతో సిగిగిరమ్మ బంధువుల తిరుగనంపి బత్తినయ్య
పెండ్లిచవిక వద్దను గదిలె
అందరిని తిరుగనంపి అయ్యవారు ముమ్మయ్య పోచయ్య ముద్దుబాల
కదిలెను లిద్దరు

పందముల పలికొండ బాలరాజు వెమ్మెగా[5]గదలిరి వేదుకలో[6]నెక్కి
అయితన్న కందర్ప సంహ్మారుడు కరకంఠు
ఆందరు వొచ్చిరి అయగార్ని గొలిచి
గొలచిరి నందుకురువ వద్దను సటవొచ్చి
సంగట పల్లికొండ సరస అయితన్న రిద్దరు
గంగరావుల నీడ బొంగరాల అల్లుని తమ్ముని అటు బిలచి వేగ
బయలు వల్లవుల పుణ్యగురువు వొకవార్త
రంగు మీరగ నిలచి రఘుపతిని చెప్పెను
బిలచి "యిక్కడి అక్కడి యోగక్షేమంబు
"పుండుడా! ధనముకొండను ఘక్కున బాలలార! కనివుండరోయి
పూర్జతముగాను దక్షణాది వార్త ధనముకొండ వార్త
దండిగ ఆచంద్ర తారార్కముగను నిశ్చలంగ కాశిలో నేనున్న వార్త
యేలుడా పట్నంబు యీశ్వరు యీ యోగక్షేమంబు యిద్దరు
కృపను మీరు

---

5. ఇమ్మెగా, 6. ఏడికల

భక్తిరన్న దారిలో గల పుణ్యక్షేత్రములను దర్శించుట

మళ్ళనంపి ఒత్తినన్న మరిపోయ
కాశి
బాలలు ధనముకొండ పట్నముకు
వొచ్చిరి
కబోదీశ్వరు కరుణించు మమ్ము''
మర్నాడు బత్తినన్న మరి తర్లిపోయ
ధర్నాల కోటను తగువేట్క నిలిచె
అమరేశ్వరుని జూచి హస్తముల్
మొగచి:
''ప్రమథుల పోషకుండు
భక్తవత్సలుడు
సమసారము ముంతిని
చక్కబెట్టినావు
జముఖాళము పులితోలు చదురుగా
జేసి
కరుణించి ముక్కంటి కన్నట్టి
స్వామి
ధరణికోట అమరన్న!
దయవుంచవన్న!''
అని స్తవుత్యము చేసి అచ్చోట తర్లి
మరునాడు వుండ్రవెల్లిని
మహాఘనుడు నిలచె
వర్ణించి యా పద్మవల్లభుని వేడె:
''శంఖు చక్రావతార!
జలధిశయనుండ!

కాలాంత పుణ్యుండు కదిలె
త్రిపురాంతకము
చేరి సర్వేశ్వరుని సన్నుతి చేసెను:
''హరహర గౌరీశ! అంగజవైరి
త్రిపురాలు కొట్టిన దిట్టమౌ స్వామి!
కృపచూడవే మమ్ము గోరాజగమన:''
అని సన్నుతించి అతివేగమున
గదిలె
చెన్నుమీరగ వొచ్చి చేజర్ల నిలిచె
కబోది లింగము[7]కు కరకంఠునకు
మ్రొక్కి
సద్భక్తిగా నిలచి ప్రార్థన జేసె:
"కాశికి సరిపట్నము కావలసి నీవు
వాసిగా యిచ్చట వ్రతము
నిల్పుకొని
జపతపములు చాల శివునికి మెప్పించి
ఆ పక్షిని రక్షించి హరిహరాజులకు
మేతడేగకు శిరస్సు మెదడు
యిచ్చినావు
నూతికెక్కిన శివచక్ర కీర్తినిగాచి[8]
నిబ్బరంగ చేజర్ల నిలచి వెలసినయట్టి

7. కపోతలింగము, 8. నుతికెక్కిన శిబి చక్రవర్తివి గాచి

పంకజ రుద్రుండ! బ్రహ్మాండ నాయక! లంక సంహారక! రావణవైరి! పొంకముగ అయోధ్యపుర నివాస! చిక్క బట్టిన దాని చెలికాడివయ్య! బొంకించి బలునిగొట్టి భూమికొలచిన యట్టి సీతామనోహర! క్షీరాబ్ధిశయన! నాతులకు ప్రియుండ! పద్మనాభుండ శరణు!"

ఆనంత శయనుని వేడి అయగారు పోయి సానానకు బెజవాడ దరిజేరి గురువు క్రిష్ణాస్తానము చేసి కీలాద్రి పర్వతాన ఏ:తో వెన్నంటి వేడె నాపేళ: "పైడివాన గురియించి భక్తులనుగాచి కైలాస మిచ్చిన ఘనుడవయ్య నీవు: చినుకు తులమెత్తు వ్రిష్టిలో కురియించి కనక నిక్షేపము కాజేసినావు నిజముగ నీకీర్తి నిండి లోకాన బెజవాడ పాలై పెంపొందినావు నిండు వేడుకతోను నిఖిలంబు లెరుగ పాండవుల తపసును పండించినావు బెజవాడ మల్లేశ్వర! నిజమూర్తివయ్య!"

బెజవాడ తర్లిపోయ పీతాంబరుండు రాజమహేంద్రానకు రవణిశితో కదిలెను గోదావరి స్తానము గురువు తా చేసి, "మోదముతో సారంగుని మోషాన బొందించి ఆదరించిన యట్టి అమ్మవు నీవు" గోదావరి తర్ణి శ్రీకాకుళముకేతెంచి సూర్ణముకి స్తానము నేర్పుతో చేసి వొర్ణించి యా తెనుగు వల్లభుని వేడి "యిల్లు[10]విరచి తాటకి చీరివొయిచిన మేటి వల్లభుడ! వోస్వామి! వందనము నీకు రాతికి ప్రాణంబు రాజేసినావు సీతాపతి: తెలుగురాయ: శరణు వో స్వామి:" పరుషవేది లింగముల పయనంబు దర్ణి కరపట్నాన నిలచి కరకంతుడు వొచ్చి చిలుక సముద్రాన చేసె స్తానంబు: "బెణుకు చూపులతోడ తపుకులు గలిగి చిలుక సముద్రవమ్మ: శరణు వో యమ్మ" పణతి సముద్ర దేవిని ప్రస్తుతి చేసి

---

9. రమణ 10. విల్లు

మాణిక్య పట్నముకు పోయను
మహనీయ మూర్తి
మణికేశ్వరుని జూచి మరి మ్రొక్కి
నిలచి
వేడంగ సాగెను యీశ్వరుని అపుడు
"కరకుట్లు తెచ్చిన కన్నప్పను
మెచ్చి
తరుణి చంట పలికిన ధాతవు నీవు"
ప్రాకటముగ దేవుని ప్రార్థన జేసి
యేకాంబరుండు యేతెంచి వేగ
శ్రీపురుషోత్తము చారంగ వొచ్చి
ఆ ప్రొద్దు యింద్ర జింహ్వారుడు
గట్టించిన
యిఘపరములు యిచ్చేటి యెచ్చయిన
నదిని
ఆయఘళం బనియేటి ఆ నదిన
స్నానము
చేసెను కటకాన చేరెనా గురువు
మహనదిన స్నానము మరిచేశ గురువు
బహువిధమున జగన్నాథుని ప్రార్థన
చేశను:
"పాండవుల పక్షవాది! ప్లేమలాద
వొరుద!11
పుండరీ కాక్షుండ! భూజన
రక్షకుండ!
ద్రవుపతి అభిమాన! ధనర్వవేద
బ్యాసి!12
గోవర్ధన గిరికొండ గొడుగుగా
యెత్తిన
జీపుల రక్షించిన శ్రీహరివయ్యా!
పటపత్ర శెయన! వాలిని వేసిన
యట్టి
కటుక జగన్నాథ! కరుణించ
వయ్యా"
ఆతివేగమున కాశి ఆది మార్గమున
అతి సాగరమునకు పొయ్యా అయ్యా
భక్తినయ్యా.
వేయుపాయలై వొచ్చి వేరులు13
గలసిన
చయ్యన స్నానము సముద్రాన చేశను
సముద్రాల దేనిని సవుక్యంబు
చేశను:
"అమర సాగరమునకు అన్నింటికి
కర్తవు
కూలాబ్ధి సాగర! కోటిపావనేశ!
కలియుగం వారికి కన్నతల్లివి నీవు
గాంభీర్యము గలిగిన ఘనపుణ్యా
నదివి
అంబుజ జలరాశి! అమ్మశరణార్థి!"
తేజు ప్రార్థన చేసి తెరువు సాగినదచి
రాజసుహలు చూచి నది సంతసించి
పయన ముస్తిదులై భక్తినయ్యా తర్ణి
గయలోకి పోయను కాలాంత పుణ్యుండు
భార్గవ నదిన భక్తినయ్యా అపుడు
స్వర్గానికి మోక్షమని స్నానంబు
చేశను
ప్రపెహతా పర్వత మెక్కి భక్తినయ్యా
దిగెను

11. ప్రహోద నరద! 12. ధనుర్వేదాభ్యాసి 13. ఏరులు

అతినిష్ఠ బ్రెహ్మగుండాన సంగతిగా యమున సరస్వతిని
ఆడె స్తానంబు జూచెను
గయ వర్జితము చేసి కాశిలో నిలచను ఘనమైన పుణ్యానదులను కంటమాల
ప్రయాగ చూచెను భక్తిన్న గురువు
ఆపుడు స్తానంబు చేసను సరగ భక్తినయ్యా
గంగాస్తానము చేసను ఘనుడు
భక్తినయ్యా

భక్తిరన్న కాశి చేరి క్షేత్ర దేవతలను ప్రార్థించుట

ఆనంద కాశి, అతిముక్య కాశి, వందనము చేసను వొల్లపుల గురువు
తితారామ కాశి, శివరామ కాశి, అందముగ ప్రార్థన అయగారు
భార్గవ నదిన పరుగస్తానంబు చేసను:
చేసను "మూషక వాహన! ముక్కంటి
నిర్గయలో గయవాసులకు నిచ్చె పుత్ర!
దానంబు శేష భూషణుండ! శరణార్థి నీకు!
గోగయ సీతగయ రామ గయాయని కొంచపు బొజ్జయు గుజ్జరి రూపు
పరుగంగ చూచి మంచి సజ్జనుండ! మహ ఘనుడ
అంచితముగ యా ముక్తి యీశ్వరుని వయ్య!
చూచి వీశ్వర వొరపుత్ర! వీరహోంకార!
ప్రార్థన చేసను పరిపరి విధములను: భూత పుణుకుల పేరు, చాత కరువాలు,
"మూర్తులకు మోక్షము ముందు ఘాతగా భూతాల కండించినావు
యిచ్చినావని కయిలాస మేలిన కరకంటకుండ!
వార్త చప్పంగను వొస్తిని నేను బైరవుండ! చేపట్టు పరగ శరణార్థి!"
కీర్తి పొందించు అపకీర్తి లేకుండ కాశిలో హరిచంద్ర స్తంభాలు చూచి
నీ తీర్థ ప్రసాదము దేవ! కావలసి వాశిగా వీరన్నను కయివారంబు
వొచ్చినాను చేసి!
వొచ్చినాను మోక్షము యిచ్చి "శంకరుని శమటను జన్మించినావు
రక్షించు" శంకలేక ధానవుల చీలివొయిచినావు

కరువాళము సింగళిని కనక
త్రిశూలము
పరువాదులకు వొయిరు శరభావతార!
వీరన్న శరణార్థి!" అని సన్నుతించి
వొన్నెగా భక్తినన్న వొచ్చి
విశ్వనాథు
సతియైన అన్నపూర్ణకు సాష్టాంగ
మొక్కి-

"సతులైన యింద్రాది సకియలలోను
కన్నతల్లివై నీవు కాశిలోనిలచి
పన్నుగా నున్నట్టి ప్రమథాదులకున
పిన్నలకు పెద్దలకు బీదసాదులకు
అన్నము నీపేరు అష్టదిక్పాలకులకు
బోనం గలిపించిన పూబోణివమ్మ!
రాజీవనేత్రి! నాతల్లివి నీవు"
అన్నపూర్ణను వేడి ఆ విశ్వనాథు
సన్నుతిగా వొచ్చెను సద్భక్తితోను
విశ్వనాథుని జూచి వినుతులు చేశ
బస్వువాహన స్వామి! పరమేశ!
యీశ!
వాసిగా శివయోగి వ్రతమున బొంగి
గవిరీ మనోహరుడ! గంగాధరుండ!
శేవ్యవర్తనుండ! చిత్రకర్ణుండ!
పైనిండ పులితోలు ఫణిరాజలోలు
నయశాలి కాశివిశ్వనాథుండ!
శరను!"

భక్తిరన్న కాశిలో ఏటిమీద ఆరు నెలలుండుట

అమరంగ ప్రార్థించె అయ్య
భక్తినయ్య
'స్వామి! నీ సన్నుతిన[14] జాగా
విప్పించుమ'
మరివేగ నంతను మటము యేర్పాటు
ఘనవేగ విశ్వనాథుడు కల్పించ
మటము గలిపించుక మహదేవ
దేవునికి
పటుతరముగ పూజ భక్తినయ్య
సేయుచు
అక్కడ యేటిమీద ఆరునెలలు
దనుక
గ్రక్కున తతికాలము కానవొచ్చ
గనుక
అంకసరి సమీపము అయగారు
చూచను
శంకరుడు నాలుగు మూడు దినముల
సమీపమాయనని

---

14. నీ సన్నిధిని

పెద్దలకు పిండప్రదానము చేయుటకై భక్తిరన్న గయకేతెంచుట

"మునుపటి వారిని యిక్కడ కాశిలో అన్నంబు కావించె నపుడు
మోక్షాన పొందించి తండ్రివంక వారికి తల్లివంక వారికి
వెనకట వారికి తీర్థము వేగంబె కొంచు చండ శాసనుండు ఆరు శలములు[16]
బోవలె" ననుచును తపము చాలించి, దీసి
నభవపానుండు గయలో నట వొచ్చి ఆరు నైతలువేసి అన్నము వొడ్డించి
నిలచి యేడు తరాల వారికి యిలగురువు
గయాశూరుని[15]వొద్ద కడు మోక్ష భక్తిరన్న
మనియు వలచాత డాచాత అన్నంబు బట్టి
అయగారి భుక్తిముక్తి ఆతావున తలచెను భక్తిరన్న చనిపోయిన
నిలిపి, పెద్దల:
వాసికెక్కిన మంచి వల్లవుల గురువు

భక్తిరన్న, వలురాజు వల్లమ్మలకు అన్నము వేయుట

"దూర్వాసు శాపంబుతోడనే తగిలి దండి శానలమీద తగ పోరి పోరి
ఆరూఢి నీరుతుంగ చాత హతమై వొళ్ళెగాయలు వుక్కటలుగులు
పోతిరి నాటి
ద్వారక యేలిన తరమునాటి వొలురాజు! వో తాత! వొసుధపై
పెద్దలార! వొరిగితివి
కాశిలో అన్నంబు గైకొండు మీరు! అగ్ని నోములు నోమితివి హరహరా
కరణాల కొరకె కరసి దండెతి యనుచు
కండె మొండాల యేలేటి కలభూత బొగ్గుల పాలైపోతివి పొలతి
గంగురాజు మీద వల్లమ్మ!
ఆలంబుచేసి హతముగా చెల్లితిరి కాశిలో అన్నంబు గైకొండుమీరు!
మెండైన శాలమీద మెరసి దండెత్తి

---

15. గయాసురుని 16. చెలములు

సింహాద్రిరాజు సింహాద్రి సీతలకు అన్నము వేయుట

వొలరాజును చంపిన వొయిరుల ద్రుంచి
కల్లరి రిపులను కండించి నరికి
వురువడి బాణాలు నీ వురివి[17]పై నాటి
తరిముత్త వో తాత! ధరణిపై వొరిగితివి
నీకు అర్ధాంగ లక్ష్మి నీతిమంతురాలు
చేకొని అగ్నిలోను చెదరక మనస్సు
మండేటి మంటలలోను మడిసింది వల్లమ్మ!
కాశిలో అన్నంబు గైకొండు మీరు
గుండానకు యిద్దరు కుమిలి కాలితిరి!
శ్రీకూర్మము మీదను చెలగి దండెత్తి
శ్రీవైష్ణవులగాయ సింహాద్రి రాజు
సిందు బల్లాణుని శిరసును నగికి
మూకలై వొక్కొక్కరిని మొనకట్టి చంపితివి
చేకొని వారిని చెండాడి చంపితివి
బారులకు యెదిరించి ప్రగతుల ద్రుంచి

దురములో రిపులను త్రుళ్ళణచి నీవు
చంద్రాయుధాలు తాకి చెల్లితివి నీవు
సింహాద్రి వో సీత! సిరిగల కాంత!
అయ్యగూడి ప్రాణంబు వొప్పగించితివి
హంసవలె వో తల్లి! అగ్నిలో మడిస్తివి
నిమిషంబు లోపల నీరైపోతివి
కాశిలో అన్నంబు గైకొండు మీరు
భూమాటి శంకరయ్య! పుణ్యాత్మ! ధీర!
ధీమంతుడగు రాజు వోర చెల్లితివి నీవు
భూమాటి శంకరమ్మ! నీ పురుషుని కొరకు
అగ్నినోములు నోమితివి అత్త! శంకరమ్మ!
చిత్తరు ప్రతిమెవలె చిచ్చున వొరిగితివి
కాశిలో అన్నంబు గైకొండు మీరు!

పెద్దిరాజు పెద్దమ్మలకు అన్నము వేయుట

కట కట పెద్దన్న కల్యాణము పోరాడి రాజులను పొట్టలు చించి
పోతివి

---

17. ఉరము

గోర యుద్ధముచేసి కుంబిళ్ళు
తెగటార్చి
ఆరెమాని వీర వొయ్యాళి బయటను
అంత రాజుల వొద్ద చెల్లితివి అన్న
పెద్దన్న
పశులకు గాను నీ ప్రాణంబు యిచ్చి
మీ వొక్షాలు పోట్లునాటి వొరిగితిరా
తండ్రి!
మాభూములకు మీరు మళ్ళీరాక తల్లి
శోభనాల గుండము సొదలు
యేర్పరచుక
మంచి గంధపు మాకులు మగువ నీ
గుండాన
కొంచాలుగా నరికి కుదురుగా చేర్చి
అందు లోపల తమ ఆయ్యను వుంచి
యెరువైన సొమ్ములు వెలదులకు
పంచిపెట్టి
వదలక బాలల వడ్లవారికి
వొప్పగించి
దండమొప్పగ బెట్టి ధర్మసభ కెల్ల
గుండంబు లోపల గుప్పున వొరిగితివి
మంటల లోపల మడిస్తివి నీవు

కంటికి రెప్పవలె కాచితివి మమ్ము
ఆరిన గుండములోను అమ్మ!
నీ రూపు
ధారుణి సభవారు తల్లడ పడగాను
గుగ్గిలపు పొగవలె గుబగుబా
యెగిస్తివి
బొగ్గు లెల్లను తామర పువ్వులై
వుండు
నా పంతము యీడేరిస్తివి ననుగన్న
తల్లి!
బాలల వొప్పగిస్తివి ప్రక్యాతి గాను
భూలోకము వారెల్ల పొగిడేరు నిన్ను
కాశిలో అన్నంబు గైకొండు మీరు!
దామసాని వోమామ! సరిగడలు
నాటి
రామ రామాయని వొరిగితివి
రాజువొద్ద నీవు
పొసగంగ దామసాని పోతి!
వో యత్త!
మసియై పోతివి మంటల లోను
కాశిలో అన్నము గైకొండు మీరు!

యరనూక రాజు_యరనూక సీతలకు అన్నము వేయుట

యేనుగునాథు కొండమీద యరనూక
తండ్రి!
అవనిలో రిపులను హతముగా నరికి
యెదురొమ్ము పోట్లతోను యేగితివి
తండ్రి!

పగకూడి కలియ గాలితివి పడి
మంటలోన
రతిదేవి బోలిన రవణ యరనూక!
కాశిలో అన్నంబు గైకొండు మీరు!

పులిమద్దుల రాఘవుండు, భూమి గంపింప
చలమున రాజుల చంపి చెండాడి
ధిక్కరించిన రిపులను తెగటార్చి నీవు
అక్కడ సరికల్లుగాను అయ్య వద్దను చెల్లితివి

పులిమొద్దుల దేశమ్మ! నీ పురుషుని కొరకు
పతిబోయి సతివుండ పరుగ నీతిగాదనుచు
గుండము లోపల కూలితిరి మీరు
కాశిలో అన్నంబు గైకొండు మీరు!

నలనూకరాజు-నలనూక సీతలకు అన్నము వేయుట

నలనూక! వో తండ్రి: రాజుల నురుమాడి
నీ పయినుండ వీటెలు బల్లేలు నాటి
దిగ్వి దేవుని పెంటకాడ చెల్లితివి నీవు
అగ్ని నోములు నోమితివి అమ్మ!
నలనూక! కాశిలో అన్నంబు గైకొండు మీరు!
నలనూక రాజులకు నమ్మిన ప్రధాని
విలసితముగ కీర్తులు వెలసిన మనుడవు

పట్టపు యేనుగుల నరికి ప్రగతుల ద్రుంచి
ఘట్టిగా యెదురొమ్ము గాయాలు నాటి
చట్ట మారయ్య! నీవు సరికల్లుగా చెల్లితివి!
అట్టె నిప్పులకు ప్రాణము వొప్పగించితివి
సట్ల మారమ్మ! సకియరో! నీవు
కాశిలో అన్నంబు గైకొండు మీరు!

భక్తిరన్న తన తండ్రి పోలురాజుకు అన్నము వేయుట

లింగమంతులకు గాను నిలచి చెరుకూర
జంగాల వెనుక వేసుక చోడాని మీద
సమరంబు చేస్తివి సరికల్లుగాను
శ్రీమంతుడ! చెరుకూర చెల్లితివి నీవు!
భక్తుల నందరిని పర్వతానకు పంపి

కత్తులపాలై పోతివి వో కన్నతండ్రి!
తిరుగ వారు చెల్లిన తిరుమందుల మామలార!
వీరులై చెరుకూర వెలసితిరి మీరు
దండిగా గంగరేగు తావాయ మీకు

తండ్రి పోలురాజు నీతనయుడని కాశిలో అన్నంబు గైకొండు మీరు
నేను

కల్లందుల మారినేడు-మారెమ్మలకు అన్నము వేయుట

బల్లికురువ వీరులై పక్యాతికెక్కిరి
కల్లందుల మాగినేడ! ఘనుడ:
వోమామ!
అల్ల చిచ్చుల నోమితివి ఔత్త!
మారెమ్మ:
కాశిలో అన్నంబు గైకొండు మీరు!
వాసిగా జాంభవ వొమిశ వొర్తనుడు
మసిలమ్మ వో పుత్ర: మాతంగి
గోత్ర:
అయిదు రణాలకైన అయ్యా!
నీ రణము లింగమందు అయిపోతివి నెలత
వొహి కీర్తి మూర్తులు వొచ్చి
నీ నుండి కాశిలో అన్నంబు గైకొండు మీరు:
యెద్దులు గోసంగులు యాదవులు నీవు

యుద్ధంబు చేస్తిరి వీరులై వెలసితిరి
అతనికి కులసతి అరుంధతికి సాటి
వొత్తువని యెంతురు వో యమ్మ
నిన్ను
సామజ నడుపుల తల్లి: (సాధ్వి)
మారెమ్మ:
సామాద్రి కిరియ చొచ్చి పతి
గూడుగొని
పుత్రుల వొప్పగించి పోతివి నీవు
దత్రాన నీపేరు దాచినాము తల్లి:

కల్లందుల పోలినేడు-చిటినూకలకు అన్నము వేయుట

రాళ్ళ దిండి భైరవరాజు కురువ వొద్ద
జలోధీరుని చంపి శానల నరికి
పోట్లునాటి కల్లందుల పోలినేడా:
చెల్లితివి
నిప్పుల లోపుల నిలచి కాలితివి
అప్పా చిటినూక: నీ అబ్బురపు
కొడుకును

చెల్లెండ్లకు వొప్పగించి చిచ్చులో
పడితివి
కలకంటి: చిటినూక: కాంతరో! నీవు
కాశిలో అన్నము గైకొండు మీరు!''

18. వంశపర్థనుడు

అన్నములకై బాలరాజులు చేతులు చాచుట

తరమునాటి పెద్దల తలచ భక్తినన్న
పరుగంగ అన్నము పాళ్ళుగా చేశను
ఆకొన్న పెద్దల ఆందగిని బిలచి
అన్నము పెట్టగాను ఆవేళ బాలలు
ఆస్తాలు చాచిరి
తావు యెరిగిన బాలలు తమ నిష్టలు
చూపిరి
జొత్తువలె రక్తంబు జొబ్బటిల
కురియంగ
భక్తునికి పొడకట్టిరి బాలలు
యిద్దరును
వాలుజడలు గలిగిన వల్లవుల
భక్తినన్న
నీళ్ళలో భక్తినన్న నిష్టలు చూచి
మంచువలె రక్తము మామ అల్లుని
మీదను
నిలచి కురియంగ సాగెను నీళ్ళ
లోపులను
పొడిచిన పోట్ల వెంటను పోచయ్యకు
ముమ్మయ్యకు
జొడ జొడ రక్తంబు జోరున
గురిశను
"తమ్ములు మరదులు దక్షణాదిన
వుంది
నిర్మలముగ కాశిలోను నీవు యెట్లు
వున్నావు?

వొద్దు అనంగ కాశ్మీర వొస్తివి నీవు
యుద్ధంబు చేసింది యెరుగ కున్నావు
పల్లికొండ రఘుపతి, పద్మ
నాయుడును,
చల్లవారి బొల్లేవు, సరుగ బీరన్న,
కాటమరాజు! అయితన్న,
కరియావులరాజు
భట్టావుల వల్లభన్న, పరగ
యర్రయ్య
యాభైకోట్ల యాదవులు నీకు
యెమరుచూచేరు
శాంభవుండ! పోదా"మని చెప్పిరి
బాలలు,
"చావు యెరుగడు కాబోలు కాశి
పోయిన గురువు
అని బావ పల్లికొండ అంపితే
వొస్తిమి
దాహంకొని వున్నారు దక్షణాదిన
తమ్ములు
కుప్పెల తీర్థము కొంచు పదవయ్య
లెక్కవాసుక వొస్తిమి యిక్కడేల
వున్నాము
కాలపక్వము వొచ్చెను పదవయ్య
నీవు"

భక్తిరన్న బాలరాజులకై దుఃఖించుట

ముమ్మయ్య పోచయ్య ముచ్చటలు వినియు
సొమ్మసిలపోయి భక్తిరన్న శోకింప సాగెను
అల్లునిచాత వున్న అస్తరేక చూచి
పల్లవు వుణ్యగురువు వొగిసి దుక్కించి
తమ్ముని చాతనవ్వు దామరపద్మము చూచి:
"మచ్చరేకలు గలిగిన మరి ముద్దు బాలులార!
మీ వశాలు పోట్లునాటి వొరిగితిరా శిముడ!
కాలము కురదలించెను గంగ దయతప్పెను
నీలకంటుని సముకాన నేను యిచట వుండగాను
యీలోను చేటువార్త యెట్లు పుట్టెనో శిముడ!
ముమ్మరముగా పోట్లు మీ యెదురొమ్ములు నాటి
తమ్ముడ! ముమ్మయ్య! జెయ రేఖలు దెస్తివి
బల్లేల పోట్లు మీ యెదురొమ్ములు భారముగ నాటి
వొళ్ళున రక్తంబు వుబ్బి కురియ గాను

చెల్లెలు కొడుకు పోచయ్య! చేటు వార్తలు దెసివి
కాలమానం దెస్తిరి వో బాలలార!
మాలె కొండల వలెను మీ భుజములు పెంచుకొని
పారేటి రక్తాన పడి వీదులాడి
ధనముకొండ వార్త దక్షణాది వార్త
ఆనవాలు దెస్తిరా! అన్నలార! మీరు
చెల్లిన పెద్దలకు అన్నము పెట్టగాను
అల్లుడ! పోచయ్య! ఆనవాలు దెసివా?
చల్లంబో! అన్నము యెవరికి పెట్టుదాము?"
పరిశాపించి భక్తిరన్న 'పరమేశ్వరా!' యనెను
తమ అత్తచేతి అన్నము తమ అమ్మచేతి అన్నము
తమ్ములున్న తావుకు తా కొంచపోయి
చనిపోయిన వారికి మనివున్న వారికి
పాలేట అన్నము పెట్టినని భక్తిరన్న అపుడు
నల్ల చెరువు కట్టయెక్కి నిక్షేపము చేసెను
'ఆనవాలు దెస్తిరి ఆలసించ రాదు
ధనముకొండకు పోదాము తర్లరోయి బాలలార!

భక్తిరన్న కాశిని వదలుట

పదిరెండు కుప్పెల పట్టి కాశి తీర్థము కృప చాల వుంచుమని గొబ్బున
కదిలెను భక్తిరన్న కావడి యెత్తుక పంపుడా!
మునుల ప్రార్థనచేసి ఘనుల కీర్తించి శాపాన వుగ్ర సమర్థులు మీరు
వినయముతో కాశి విశ్వనాథునకు చల్లనివేళ తర్లి తెల్లవారక తొలికి
మ్రొక్కి తల్లివున్న ధనముకొండకు
కాశి మునుల ప్రార్థించెను ఘనుడు తా పొయ్యేటందుకు
భక్తిరన్న: యోగవాగాలు తమకు యిచ్చి
''వాసికెక్కిన యట్టి వ్రతమునులార! దయసేయుడీ!''
ఖేచర పతులార! గిరిధరు లార! బాగుమీరగ మునుల ప్రార్థన చేసె
ఆచార్య పతులార! హరిహరులార! వెనయంగ యిచ్చిరి తమ
యెతీశ్వరులార! యేకాంగులార! యోగవాగాలు
శిరస్సు కిందుగావున్న జపయోగ వనరంగ యిచ్చిరి వల్లవుల గురువుకు
లార! మేఘరథము కదిలెను మెరసి
ధనముకొండకు
యిరువంశముల వారికి
యిహపరములకు ప్రోవ మటయోగి చెతుర్ధి నాటి మాపు
కలుగజేసేరని కాశ్రా వొస్తిమి చాలించి వినుడు[19] మేరువ
పిలిచినవారు వుండంగ పిలవని చాటగువేళ
వారు వొచ్చిరి ఘాలిమేఘ మనే రథము గ్రక్కున
కాశిలో పొడగట్టిరి కదలి పోవలెను యెక్కెను
మీ సెలవు దయచేసి మేఘరథమిచ్చి మేఘరథము కదిలెను మెరసి
పంపుడా ధనముకొండకు పట్నముకు ధనముకొండకు
తనను
యింపారగా మీరు యిందరు
తనమీదను

19. ఇనుడు

భక్తిరన్న మేఘరథముపై ధనకొండ చేరుట

బాగొప్ప ఖేచర భాగంబు జట్టి
తెల తెల వారంగ దేశాంత్రి వొచ్చి
వల్లవుల భక్తినన్న వాలించ రథము
నందుల కురువ వద్ద
నడలింగమూర్తి
అందముగ దిగనురికి ఆశిశువులుదాను
మల్లనంపెను రథము
మహనియ్య మూర్తి
తిలకుండు వొక కుప్పె తీర్థంబు తీసి
ఆనంద పురహరుని ఆ
నందీశ్వరుని
'దీనమందార: నందీశ్వర: శరణు'
నందుల జలుకము నయమొప్పచేశను
సమంధాల శిశువుల సంకలో నిమిడి
క్రమమున భుజమున కావడి వుంచి
పరువున తల్లెను అన్న భక్తినన్న
పొటపాటి మిట్టలోను ప్రొద్దు
వుదయించను

పొటపాటి వీరన్నను భక్తినన్న
తాను
అతివేగ ప్రార్థించను అన్నభక్తినన్న
"వో వీరభద్ర: వోఈశ్వరాపుత్ర!
కావి పట్టుకాశ కలియుగంబున నీకు
నీపేరటివాడు నీ పరపుత్రుండు
బీరన్న అనేవాడు బిరుదుగల
శవరి[20]
క్షేమాన వున్నాడు శరణాపమూర్తి:
ప్రమద రక్షకుండు ప్రగ్యాసే
ఘనుడు
భద్రేశ అయుధాలు భద్రేశమూర్తి:"
నంది కుప్పెల తీర్థము నమస్కరించి
వెనయంగ నొదుటను విభూది
ధరియించి
"సెలవు దయసేయు' మని
చయ్యన కదిలెను.

పాటుబడినట్లున్న ధనకొండను చూచి భక్తిరన్న విచారించుట

పల్లజడలు కలిగిన బడుగుల
భక్తినన్న
నల్లచెరువు కట్టయెక్కి నాదించ
శెంకు
శంగల్యాలు మంచి శామంచి పూలు
శృంగారమై వుండు తీగె మల్లెలును
పొసగంగ మంచి జాజులు బొండు
మల్లెలును

20. శారి

వెసగంగ నేల్రవాలి వాడి విగసించి
వెల వెల బ్రోవుచు వెరగంది
చూచసు
"బాలరాజు అయితన్న పట్నాస
లేడు గాబోలు
రాలిన పువ్వులు రాసులై వున్నవి
నాప్రాణలింగాలు ధనముకొండను
లేరు గాబోలు
రాజులు వాడి సంపెంగలు వొరిగి
వున్నావి
రాజు అయితమరాజు పట్నాన
లేడు గాబోలు"
నడలింగమూర్తి నల్లచెరువు స్తానము
తా చేశ భక్తినన్న చయ్యన విభూది
అంచితంబుగ పూశను అయగారు
తాను
కావిధోవతులతోను కరకంటుతోను
శివలింగమూర్తి చయ్యన కదిలెను
అని చింతింపుచు ఆచోట కదిలెను
ఘనవేగ వల్లవుల కంటమాలగురువు
చెల్లెలు ఆగుమంచి కట్టించిన
సెంగల్వాల బావిజూచి
"భామలు నీళ్ళు మొయ్యేరు గాబోలు
భావులు పాడుద్రోచీని
క్షేమాన వున్న ధనముకొండకు చేటు
పుట్టకుండీన?"
చలగి ఆచోట తర్లి శివులు తాను

బాలలు బొంగరాలు ఆడిన గరిడి
వొద్ద నిలిచను
"రంధు లారగ బాలలు రణశూరులై
వున్నాళ్ళు[21]
బొంగరాలు ఆడుదురు బోరు
కలుగంగ
యీశ్వరుడు దయ తప్పెను
యాదవులకు అయితన్నకు"
అనుచు వివిధంబునను ఆత్మలో
తలపోసి
వెనయంగ భక్తినన్న శివుల
పిలచి
'ఆగుమంచి శివరాత్రి అయ్యగాండ్లు
కెల్లను
లింగ వస్త్రము నెలత పెట్టుచున్నది
అగణితముగ పోయి అన్నము
బోంచేసి
మగిడిర'మ్మని శివుల మహానియ్య
మూర్తి
ఆంపిన శివులు అతివేగ పోయిరి
శివులు జంగాలలోను గ్రమే
బోంచేసి
తేజముతో గురువు వున్న తావుకు
వొచ్చిరి
వొచ్చిన శివులతోను వార్తలాడు
కొనుచు
ఘనవేగ భక్తినన్న కావడి శివులకు

21. వున్నవాళ్ళు.

హనుమంతు ధరియించెను అయగారు ఘనతతో దొనకొండ గంగ
తాను వొనరంగ
సన్నుతిగ విభూది జలకంబుతోను విలవేలుపు నిన్ను నమ్మి యిటు
వెనయంగ హనుమంతుని వేట్క కాశిపోతి
సేవించి చలపటి బాలల చంపితివె గంగ!
కాలాంత పుణ్యుండు గంగ సగిరికి యిద్ధరంగమున వల్లవుల
వొచ్చి తిరుమందుల
కావడి అటు దించి గంగను ప్రార్థించె: బద్దిగొర్ల చేస్తివటే భాగీరథి గంగ:
''ఆవనిలో తమయింటి అదిలక్ష్మి కాశి తీర్థమున గంగను జలుకంబు
గంగ! చేసి
జలజాక్షి: పూభోణి! జమదుర్గి నొసుటను విభూది నయమొప్ప
రాణి![22] ధరియించి
భూలోక రంభవు: పూభోణి వమ్మ: హస్తముశెత్తి ప్రొక్క అయగారు
కినసి వొయిరులబట్టి గిరిరాజుపట్టి: నిలచ
దొనకొండ నెలకొన్న దుర్గ కస్తిపడెను గంగ కరకంటుని జూచి
వోయమ్మ: వక కంట రక్తము వకకంట
పావణమూర్తివి భాగీరథి! శరను! వుదుకము
భూమిని కల్పస్తరవుకొమ్మ! గ్రక్కున జారంగ గంగ తానపుడు
పుత్తళిబొమ్మ! పొలపొల కురియించె పువ్వుల వాన
పురహరుని యింతి! పుష్పాల బంతి: కలకంటి దొనకొండ గంగ అడలంగ
కరవాలు, సింగణి కనక త్రిశూలము శిశువులు భక్తినన్న చింతించి
సురువు కంటిమీద సుదతి సీయిల్లు కదిలెను
సొగసైన మెరుపులు చూవులు గాంగ వెసగంగ శెంభుని గుడికి యేతెంచ
వరషమేతు పురావాస గాంగాను గురువు
ధరగల కొండలెల్ల దంతములుగాంగ చేతులు ముకళించి శెంభుని పూజించె:
సాగరంబు లెల్ల శక్తి: నీరూపు 'అరయంగ తీర్థము అలర విభూది
భాగీరథివై వచ్చి ప్రతికించి మంచి పుత్తడి పరుషంబు పులితోలు కాశ

22. 'జమదగ్ని రాణి' (పాఠాంతరము)

చిత్తజ సంహార! త్రిశూల ధార!
పుణుక బేరుల (దాల్చు)
భూతనాథుండ!
గణపతి జనకుండ! కరిచర్మధరుడ!
నందినొప్ప నెక్కి నరమామసంబు
విందులు భోంచేసిన యీశ్వర!
శరను!
పార్వతి నొకచంక, పణతి
జాన్నవి గంగను
శిరస్సున వుంచిన శివయోగి
శరణు!'
శెంభుని జలకము చేసె భక్తినన్న
శెంభుని గుడిలోను సమంధాలు
వుంచి
ఆవేళ శిశువుల అందరిని బిలచి
'శివరాత్రి సమానము సిరిదేవి నగురు
వివరంగ బోంచేసి వేగంబె రాండి'

అతివేగ శివవు అందరిని బిలిచెను:
'అనలింగ! సినలింగ! హరి
శివలింగ!
రుద్రుడ! భద్రుడ! రూఢి విరూపాక్ష!
చన్నమల్లు! రామలింగ!
జనపాలనాథ!
శివయోగి! విరూపాక్షి! శివులార!
మీరు
శివరాత్రి జంగాలతో శీఘ్రంబె పోయి
ఆరగించి ర'మ్మని అతివేగ పంపె.
అక్కడ సమంధాలు
ఆయ్యావద్ధ నుంచి
ఘుక్కున అమ్మకూటాలకు కదిలి
వచ్చిరి జంగాలు
జంగమార్చన చేసిరి దేవినగరు
కడువేగ వచ్చిరి కరకంఠుని కడకు
వాసిగా శివులు వచ్చిన వెనుక

భక్తిరన్న అర్ధరాత్రివేళ ధనకొండ వీధులలో భిక్షమడుగుట

నిజ్జ సమయము వేళ నీలకంఠుండు
దొనకొంత పట్నము సోమవీథులూను
నానా దిక్కులులూను నాదించ శెంకు
కాంతలు మేలుకొని గ్రక్కున
వొచ్చిరి
కరకంఠుని ఘంట ఘణఘణ నాదించి
'తిరుమందులవార! వల్లవులవార
ఆలరంగ భిక్షము అయిదువులార!
తేరె

కాశినుండి రాంగాను కడుప్రొద్దు
గూకె
వాసికెక్కిన యట్టి వొణితలార!
భిక్షము
కోరి భిక్షము తెచ్చిన కోటివొక్క
ఫలము
నారీమణులార! తేరె నడనడిచి
భిక్షము
(

పళ్యాన భిక్షము పరమేశ్వరునికి తలకొని భిక్షము తనకు తేరమ్మ!'
అర్పించరె అని ఆలాక్షన చేశను ఆపుడు
తల్లులార! భిక్షము ధర్మమెరిగి భక్తినయ్య
తేరమ్మ! ధనముకొండ భిక్షము తాను
మగడ కోటవార! మరి నేతివార! అడుగసాగెను
తెగువతో భిక్షము తేరమ్మ మీరు ఘంటనాదులె కాని ఘనుడు
జెట్టిబోయిన వార! జెడదారి వార! కానగరాడు
సుట్టానికి భిక్షము సూక్షాన తేరె! యిందిమని తమలోను యెదికేటివారు
శెంకుదార వార! శెంకునాదులె కాని సదాశిముడు
సంగమేశ్వరునివార: కానగరాడు
పొంకముగ భిక్షము పోవలె శోకాన అటునిటు సోలేటివారు
తేరమ్మ! అలాక్షనేగాని అయగారు
దామసానివార! దండె బోయినవార! కానంగరాడు
అలరంగ భిక్షము అమ్మలార! తేరె ఆలించి రమలోను అడిగేటివారు
సల్లాసులవార! దూమాటివార! మాయల జంగమున్న మర్మమిటుగాక
తెల్లవారవొచ్చను తేరమ్మ భిక్షము పాయక శిముడని భ్రమిసేటివారు
ఆవ పువ్వులవార! అచ్యుతునివార! దరవాదులు సొచ్చి తల్లికూటాలకు
నవ్వుత భిక్షము నాతులార! తేరె వొచ్చి
రుద్రాక్షునివార! వో భద్రాక్షునివార 'సిరిదేవి! భిక్షము శీఘ్రమే తేవె
నిద్రలేచి భిక్షము నెలతులార! తేరె కాశినుండి వొస్తిని కన్నతల్లి!తేవె
కల్లందులవార! ఘనుసటవార! దేశాంత్రి భిక్షము తేగదె నీవు'

అన్నముగలదా యని సిరిదేవి కోడండ్రను ప్రశ్నించుట

గ్రక్కున లేచి కన్నతల్లి కటకటా ఆరగింపుకు అయగారు
మేలుకొనెను: కడమాయగాబోలు
'వొక్కడు యీవేళ వొచ్చగాబోలు రచ్చవీథులవెంట రాచ అంగళ్ళ
అక్కడ శివరాత్రికి అయ్యలకు భక్తుడు అగస్థాల కోమటి
అన్నంబు పెట్టితిని బ్రాహ్మణ పంచలను

మరచి నిద్రబోయెను మహాఘనుడు యితడు'
గురుతైన తన పెద్ద కోడలిని బిలచి
'భద్రాక్ష తావళాల భక్తుని నల్లమేడ
రుద్రాక్ష తావళాల రూఢి నల్లమేడ!
శివపూజ భక్తులార! శిలామంతులార!
శివభక్తి గలిగిన సిరిగల మేడ!
నిద్రమేలుకొని రావె నీరుజగంధి!
అంటుపడ్డ అన్నము అయ్యలకు
పెట్టంగరాదు

జంగమార్చన కడమాయ సకియరో!
మనకు
అల్ల సిరియాలుడుని మామసము
ఆరగించిన ఘనుడు
మల్లప్ప వొచ్చెను మాయవేషమున
ప్రాణంబు అడిగిన ప్రార్థన చేశను
వేడి బోనము కావించు వేగంబె
కోడల!'

భక్తుని భార్య మేడాంబ భక్తునకు అన్నము పెట్టబోవుట

అంతట మేడాంబ అత్తగూడి
పలికేను
'చింతించ నీకేల! శివుని దూరనేల?
దాచినాను తొణకని అన్నము నేను
యామార్లక అన్నము యప్పటికి
దాతునమ్మ!'
'భామా! నీవు దాచిన పనియేమి
చెప్పవె!'
'ఉత్తర కాశికి పోయిన
నీ వుత్తుముడు వొచ్చునోయని
సత్యాన అన్నము దాచినాను అమ్మ!
ఆకొని పాలేట నుండి మా అన్నలు
వొస్తురోయని
బేకొని బోనము చేసినాను మీదుగాను

పాటించి దాచినాను పరమేశ్వరుని
ఆన!'
'సత్యమైన బోనమైతేను సఖియ
నీసాక్షి!'
అనిన సంతోషించి అతివేగమునను
వొడ్డించి రమ్మనె వొణిత సిరిదేవి
ఘడియలో మేడాంబ కరకంటుని
దలచి
వొట్టి వేళ్ళ సిబ్బిలో అన్నము
వొడ్డించుకొని
పట్టు వస్త్రము అన్నముపయి
గప్పుకొని
వనజాక్షి మేడాంబ వచ్చార్లు వెడలి
తాళ్మితో శివునికి తాగొంచ రాంగ

భక్తిరన్న అన్నముపై విభూతిచల్లి పోవుట

ఆ లాక్షణ చాలించి తమ
అయిదువులు దెలసి
'మెండేల చెల్లిన పెద్దలకు
మేనత చేతి అన్నము
కాండ్యాల చెల్లిన పెద్దలకు కన్నతల్లి
చేతి అన్నము
భామ చేతి అన్నము పాలేటికి కొంచ
పోరాదు
యేమని చెప్పుకుందు? యేమిటికి
అంపితివి తల్లి?
పోట్లు నాటిన తమ్ములు బోనము
యవరిచేతి దంచేను
మాట్లాడతావు లే'దని మరియు
చింతించె గురువు
ఆదిమాయల గురువు అన్నము
మీదను
విభూది వేశను వ్రిక్షాలు గమ్మనెను
కూడుమొలచిన అమ్మనగురు
గుగ్గిలపు వృక్షాలు కావలెను
పువ్వుల వనము గావలెనని భూదేవి
శపియించెను
భువన శంకరుండు భక్తినన్న తాను
వాడవాడలు గడచి వొచ్చను మగడి
గంటనాదులు సాలించి కాలాంత
పుణ్యుడు
మరివేగ శివుడు వున్న మటముకు
వొచ్చను
గురువు మిన్న వెసుక కులసతి
మేడాంబ

అన్నము మల్లగొంచు అత్త
సముకమాయను:
'జంగాలు మళ్ళిరి సకల ధ్యానము
దెలశను
అంటుపడ్డ అన్నము కొంచపోతివి
నీవు'
'అంటు బడ్డ అన్నముగాదు
అమ్మగారి తోడు:
లింగమాన! జంగమాన! నీలకంటుని
ఆన:
బంగారు లోపుల అన్నము
పడిలముగ దాచినాను
సంగతిగ నిష్టతోను దాచినాను అత్త
కాశాత్ర పోయిన నీవుకన్న
కుమారుడు కాబోలు
దేశాంత్రి అయితేను దూషించడమ్మ
పరిదేశి జంగమయితేను
పట్టుబోనంబు
శాపాన వుగ్రసమూర్దులు గాంగ
సడిశాయక పోయను భూములు
చలియించి
చరియించిన జంగమయితేను
పుచ్చుకునేను బోనము
యేమి సోద్యమోగాని
యెగ్గులెన్ననమ్మ'
'పరిదేశి జంగమవుట భక్తినయ్య
అవుట
యెరుగరాదటె విభుని గూరుతు
యలనాగ మేడ'

'పొడల మెకము శాలు పుట్టుకుండలాలు
జడ జడను అయిదేసి చంద్రకాంత లింగాలు
వొళ్ళెల్ల విభూది యోగవాగాలు
కుడి యడము గట్టిన కుంజరపు బొంత
కప్పెర డాచాత కనకత్రి శూలము
అప్పుడె మళ్ళి పోయ యెరుగనమ్మ గురుతు'

అన్నపు మెతుకులను మొలకెత్తించుమని సిరిదేవి మేడాంబను పరీక్షించుట

'సత్యమైన బోనమయితె సకియ నీసాక్షి
భక్తుడు అయితేను పాలించగలడు'
నీరాళ్ళమశల కాడికి అన్నము నిక్షేపము చేశను
'నేరము సత్యము నే జూడ వలెను
చాలుబట్టి అన్నము చక్కగా మొలచితేను
మేలు నీ సత్యంబు మెచ్చగద్దు తమకు'
రోటబోసి కాశిరోకండ్ల క్రొక్కి
తాటించి తొలచి కడిగి ద్రాళ్ళమీద బెట్టెను
'వొండిన బోనము వుండునా మొలచి
దండిగా వెదబెడితేను తెగమొలుచు గాకను
నేకొంచు బోయింది నేరమాయ తనకు
అదియేమి సోద్యమో అన్నము మొలచీనిఁ'

గౌతమ సాటువ

"మధురాక్షి! వినగది మరివొక పాల చవుడు గాకుండ పల్లంబు గాకుండ
భక్తి జూచే కొరకు పరుగ దేవతులు నేల మంచిదిగాని నెరియలు లేకుండ
వొచ్చి పరుగ వెట్టుకవాగు పయిన రాకుండ
సత్యమాహ గవుతుని అన్నము యర్రబీళ్ల గాకుండ యేర్చ
సరుగ నడిగితేను గవుతుండు
సంతోషాన వొచ్చెను సత్యమా కొర్ర పెడితేను యూతావున
గవుతుడు కుప్పలుగా పండును

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

భక్తిరన్న కథ

అచ్చమయిన కృష్ణరేకడకు
గవుతమ్మ అది కొనివచ్చెను

మట్టి వర్ణన

వెలికొండ పెతమర వెలశ నొకమ్రి సూడవేడుకయి వుం[illegible]
వాలాయము ఆ మ్రి వర్ణమట్లు అనిన
రథమెక్కి విహరించు లాయవున్న
మ్రి
పగులెంచవొచ్చును మహా బళువయిన
మ్రి
పాదు చూచితే మ్రి పదిలమై
వుండెను
పాతాళలోనంటి పారి వుండును వేళ్లు
కొమ్మలు చూచితేను గురుతయిన
మ్రి
ఆ మ్రికి ఆకులు అపనెల్ల
యెరుగున
రమణి(ణ)తో వేదాలు
వ్రాశి(సి)నట్లు వుండెను
వెరశి(సి) యనభయి యేడు లక్షల
లెక్కను
పండ్లును కాయలు ప్రభళి[23] యామ్రి
నిండిన పరుణవేది[24] లింగాలు వలె
నుండును
వూడలు కొమ్మలు వొప్పయిన మ్రి
వింజాద్రి[25]మలలలోను విరువయిన
మ్రి

మ్రి
కుంజరములకు యిరువు గురుతయిన
మ్రి
పెంజర గున్నలకు పెనపాము
పిల్లలకు
అంటికి[26] తాయిరువు అయివున్న
మ్రి
అంచితముగ రాహుచే అవిధి బెట్టు
కొరకు
భావించి పుట్టలోను ప్రభళి వున్నట్టి
దేవతామ్రికి ధీటయినమ్రి
పాటించి కు ప్రతివొచ్చు యీపుట్ట
మహామేరువకు సాటి మరివొచ్చి
వెలికొండ
రాహువుకు సాటయిన శివతా
పుట్టలోను
శేషుడు తా యిరువు చేసుకొని వుండు
విషపు వానలు పొగలుచు
కురియగాను
ఘట్టిగా మ్రికి కావలయి వుండును
గరుటుడు పావురాయిలు కబోధి
పక్షులు

---

23. ప్రబలి 24. పరుసవేది (?) 25. వింధ్యాద్రి 26. అన్నిటికి

యిరువు చేసుక వాన రొంతులయి వుండును
పావురాయల జోళ్ల పాయకే ప్రోద్దు
గురుచున నుండేటి గురుతయిన మ్రి
కోగెలలు చిలుకలు గూబ కంకణాలు

పమిడి కంటెలకు యిరువు బాగయిన మ్రి
భయిరవుండు దుర్గ పయి కావలయి వుండును

గౌతముడు మట్టిని నరుక బూనుట

మ్రి వొద్దికి వొచ్చి గవుతుడు మరి నిక్కిచూచి
ఆలుచుక పక్షులు ఆపదలు పడెను
దండిగా పక్షులతోను సమిదెలు పలికెను
మ్రిగొట్టి గవుతుడు మరి పాడుచేశను
కురచలుగానరికి గూళ్ళతో కొమ్మలు
ఆడకాడకు నుగ్గుచేసి అగ్నితగిలించి
బూడిదె రాసులు నేల పోగులు చేశి
చల్లార్చి యాపోడు చక్కగా దున్ని

'కులగిరుల నడుమను కొ్రపెట్టవలెను
వెర్లుగాక పక్షులార! వేగంబె మీరు
మ్రి విడచి పొ'మ్మని మరిసాటె గవుతుడు
ఆమాటలు విని పక్షులు అలమరుగ సాగెను
మూకలయి పక్షులు ముచ్చటలాడెను
వేకమయి పక్షులు యెలుగెత్తి అడిలెను
మ్రినుండ పక్షులు మండలింప సాగెను

పక్షులు గౌతముని శిపించుట

'హరహరా'యని పక్షులు ఆ గొబ్బు గాను
'కటకటా'యని పక్షులు కన్నీరు పెట్టెను
పొట పొటా నీళ్లు ప్రవాలిచి పొగిలెనా పక్షులు
గూళ్ళమీది పక్షులు గుబ్బటిల సాగెను

పిల్లల మీది పక్షులు పికపికలాయెను
తల్లటపడి పక్షులు ధరణిపయి వొరిగెను
'అయ్యయ్యో గవుతమ్మ హత్య గట్టుకుంటివి
చయ్యన వినుపాల సముద్రము మీదను

వటావ్రిషమనే మర్రిన వొక తరము వుంటిమి
చేటుబట్టి ఆ మర్రి జలధిలో గలిశను
యిటువిను గవుతమ్మ యికనొక మనిమి[27]
ఱంభోది వనమందు చల్లనయి వుండగాను
అంబుధి దాటి యెరుకవాడు హత్య గట్టుకునెను
శాపాన ఆ మర్రి జలధిలో గలిశను
ఆపదలేక వొకతరము అల్లోనేరటి వుంటిమి
దేవతులు ఆ శెట్టుకు శాపంబు బెట్టిరి
దీపులు విడచి అంబోది దిశలు యిరువు చేసుక
ఆ బెళమున వొక్రతరము ఆపదలేక వుంటిమి
దేవతలు ఆ బెళముకు శాపంబు బెట్టిరి
ఆవులెల్ల రాళ్ళు ఆయివుండె నాడు
వుండ యిరువులు లేకను వాన యండలు తగిలి
వుండేమని యిక్కడికి వొస్తిమి మేము
జగతిలో సత్యంబు శెవ్వ్రతంబు
కలిగిన ఘనుడవని ఘనపుణ్యశాలి
చలి శీమను చాల చేపట్టే నంటివి

సత్యమహ గవుతుడవని చప్పంగ మేము
బ్రతికేమని వొచ్చి యీపిక్షాన చేరితిమి
కృతాయుగమునాడు గీములు యేర్పరుచుక
వుత్తమా గుణముల వుండంగ మేము
సామి ద్రోహానకు తమమీద నీవు
గీములు యడిపించ కంకణము గట్టుక
దేవుతుల చాత వొరము పుచ్చుకొన్నావు
తావులు యడపించేది ధర్మంబుగాదు
తల్లుల బిడ్డల సమజూడ వొస్తిని
చల్లంబో గవుతమ్మ చేటు అయిన పుట్టును
యేపున గవుతమ్మ నీయిల్లు చెడిపోవును
తనకు వొచ్చిన ఆపద నీ తరాతరమందు
భూమెల్ల యెరుగంగ పుట్టు నీయింటను
సొంపు దప్పి నీయింటను శోక మెడలేకను
అంప కోలంత పొగ అయి పుట్టు ముందర

27. మనవి

గోఅత్య బ్రంహ్మత్య నీ కొడుకు తరాన
శావించి సీ యింటను పశిరికె పాములయి
తగులను గవుతమ్మ తప్పదు యీమాట
యేమోయి గపుతమ్మ! యింత పాపంబు
తొణికేది మంచిది మణికేది వేల?
పునుక గొట్టిన శిముడు పోడ దిశానకు[28]
అంతవారికి సకల ఆపద గలిగి
యింత పాపము నీకు యిదియేమి మేలు?
పుణ్యభూములు విడచి పుత్రుల వెడబాసి
వొన్నెగా నీ కొడుకు వొక్కడు వొచ్చి
సికటికోనలోను జపము శాయగలడు
పీకెతో దేవతులకు యిందు[29]వొప్పి నీవు
యిటువలె నీ కొడుకు యిందువొప్పి ముందర
పట్టుదప్పి తల గొట్ల పాలయి పోగద్దు
జమదుగ్ని అనువానికి జెన్మించి నట్టి
కొడుకు వొక్కడు చాత కోతలు పడిపోవును

యిడువక మీకు మా విష వాక్కులు తగిలి
యేనుగ తొండమంత సొద వెగసు నీయింటను
పోశెముక నీ మటము పోవు నేటితోను
పక్షిశాపము తగిలి బకుపయిన పుటము
చిచ్చుల మంటలయి శివలింగ మటము
భగ్గు భగ్గున మండి భస్మమయిపోను'
తెగువ చేసుక పక్షులు తిట్టె ముందరికి
'పాపపు గవుతమ్మ పట్టు శాపంబు'
ఆపదబడి పక్షులు ఆడుమాటలు వినియు
శాపంబు పెట్టేది తమముల చావ తిట్టేది
'యీపట్ల మీమీద యీశ్వరుడు దయతప్పినాడు
అలిగినాడు పక్షులార! అనుకోంగ వొచ్చినాడు
తొలిగిపోయి పక్షులార! వెలికొండ చేరుడి
డొంక బెట్టుగ శిముడు మీమీదగ తోలినాడు రథము
చీకటి కోన చేరుడి శిశువులు మీరు

---

28. భిశానకు 29. విందు

దీపాంత్రానకు పోండి దేవతా
పశులార! నీళ్ళుపాలు చేసుక నిమ్మలాన మీరు
గూళ్ళమలకు చేరుడి గొబ్బున పోయి
సర్వాత పశులార! శిముడు దయ
తప్పినాడు
పర్వతముల చేరి పదిలాన వుండుడి
నేరము తనవల్ల లేదు నేడు
పశులార! తిరుమలగిరి చేరి క్షేమాన వుండుడి
మంటలలోను మడియ నేల
పశులార! కోర్కెతో మంతనాల కోనకు
యేతెంచుడి
యింటమని యినమనక విడిచి
పోండి మ్రి'
పశుల పొమ్మని పలికె గవుతమ్మ
గవుతమ్మ మాటలకు గమము
లన్నియూను
'సావుకు వెరచి యేదేశము వెళ్ళేము
వృక్షము కన్నతల్లి వినగ గవతమ్మ!

సచ్చేము మ్రితో కాపంబు నీకు
రక్షకుడు త్రాశినాడు రార
గవతమ్మ!
పశుల చంపేనన్న ప్రజ్ఞనీకు చాలు
వుండేము చాలుగాని వోయి
గవుతమ్మ!
మంటలకు వెరచి యేదేశము
యెళ్ళేము
చుట్టక పోయేము చూడు గవతమ్మ!
మంటల కుములకు మీకు మావుసురు
తగిలి
కాటేకు మంటలయి తగులు
మీయింట
గట్టిగా గవుతమ్మ! పట్టు కాపంబు
మ్రి చెడ్డ కొన్నాళ్ళకు నీ మటము
చెడు గవుతమ్మ!
కొల్లు చడ్డ కొన్నాళ్ళకు నీ కోన
చెడు గవుతమ్మ!
యిరువు చెడ్డ కొన్నాళ్ళకు నీయిల్లు
చెడు గవతమ్మ!'

గౌతముడు మఱిని నరికించుట

కాపంబు బెట్టిన పశుల సమయ
జూతుననుచు
కోపాన గవుతమ్మ గొబ్బున వొచ్చి
మొత్తంగ సరిపించ మెరుగు పొడి
పోయించి
సత్యమా గవుతమ్మ సరిపించ
గొడ్డండ్లు
దారలు పట్టించ తగకోట కత్తులు
పొందుగా బోటికి బోనమరించి
చంద్రవొంక గొడ్డండ్లు చేపట్టు కత్తులు

మునికొమాళ్ళ గవుతుడు మూకలు చేసుకొని
ఘనమయిన మ్రికి కాలము నిండె గనుక
మహావేగమున వొచ్చి మ్రి వొద్ద నిలచి
'హర హర మహదేవ! హర హర శిముద!
ధీకొని నరక'మని చఁవు యిచ్చ గవుతుడు
ధీకొని మ్రిమీద తిరుగ బాగు కొనిరి
గొదకొని మ్రి మీద గొడ్డండ్లవారు
ఘద్దించి మ్రిమీద ఘాతలు చేసిరి
పుట్టలో శేషుడు బుసపెట్టు కొనుచు
చెట్టు కిందికి మడ్సులు[30] చేరిరాకుండ
మ్రి కిందికి గవుతుడు మరి చారకుండ
అ్రు యె్తి పడిగె ఆడింపసాగె
మునికొమాళ్ళ శేషుడు మూకలు చేసుకొని
ధేనువ వెంటబడి తరిమినారీతి
చేరి మని కొమాళ్ళ శేషుడేడేడ
తూరిగొడ్డండ్ల వారు తునియలుగ నరికిరి
శేషుడు సమిశెను చేటుబుట్టెను మ్రికి
యెసగంగ మ్రికి యిండెలు చూపిరి

బళువయిన యామ్రి పడగ నరికి రంత
కూతలు చేసి మ్రి కూలంగ నరికిరి
అతల కుతల మయి మ్రి అవనిపయి వొరిగెను
పండ్లతో కొమ్మలు పడె భూమి మీద
ఆకులు కొమ్మలు అంతింతగాను
కోట కత్తులు వారు కొంచముగ నరికిరి
మంత్రించి వీభూతి మ్రిమీద చల్లెను
అగ్ని తగులుపడి కాలె ఆకాశము పొడవు
మంటలు వెగశను మింటి పొడుగునాను
కూకుటేళ్ళతో[31] మ్రి కుమిలి కుమిలి కాలెను
పొంకముగ నిప్పులు పోగులయి వుండెను
గూళ్ళను పిల్లలు గుబ్బతిల సాగెను
దొడ్డుగా యేడ్చుచు దొరకొని పక్షులు
చీకాకు పడికాలి చిటపటా యనుచు
యెడలేక కాలెను యేడుకోట్ల పక్షులు
పడెను మంటలోను పదికోట్ల పక్షులు
కొమ్మ కొమ్మ సందున కోటివేల పక్షులు

30. మనుష్యుల 31. కూకటి వేళ్ళతో

ఆకు ఆకు సందున అరపయివేల పక్షులు
కుమ్మరామము చిచ్చువలె కుమారిల సాగెను
జలగన్య వేగమె జమిలికాదేవి
అలరంగ దీవించి అడిగె విత్తనాలు
'గిరిరాజ నిజరాణి: వో కీరువాణి:
పలికిస కీర్తులు ప్రభవినాదమ్మ
వార్తకెక్కినయట్టి వొణితె జమిలికాదేవి

కలియగాలి యామ్రి కణుకులయి వుండెను
చలపట్టి గవతమ్మ సమయించి మ్రి
పోటిమీద వరషము పొల్లుగురియించ

గౌతముడు తన భార్య జలకన్యను విత్తనములు తెమ్మనుట

సత్యమా గవుతుడు తన సఖియను బిలచి
విత్తనాలు తెమ్మని విచారము చేశను
జలగన్య వేగమె జమిలికాదేవి
అలరంగ దీవించి అడిగె విత్తనాలు
'గిరిరాజ నిజరాణి: వో కీరువాణి:
పలికిస కీర్తులు ప్రభవినాదమ్మ
వార్తకెక్కినయట్టి వొణితె జమిలికాదేవి

మూర్తులు మీయింట ముచ్చటలు వినియు
అన్నము గొబ్బున అడిగిరటవారు
వొన్నెగా మీ అన్న వొప్పినాడమ్మ
కొత్తపంట్ల అన్నము కోరినారు వారు
విత్తనాలు గావలెనని విచారము చేశను
మారుమాటాడక మగువ తె'మ్మనెను

వేయించిన కొఱ్ఱలను విత్తి జలకన్య పంట పండించుట

జలగన్న సత్యంబు శిమునిముఖ్యంబు
అలవేణి తా చూడ వలెనని అపుడు
వేడిమంగళాన వేంచిన కొర్రలు
వనరంగ జలగన్నె వొడి బడబోసి
తన సత్యముచాత తరుణి మాట్లాడక
మాడిన కొర్రలు మగువతాదెచ్చి
దండిగా సతిపతి సత్యానవొచ్చి
పతి గొర్రు దున్నంగ భామ యెదబెట్టి

సత్యాన కొర్రలు చక్కగా పండెను
ఆమనిగ కొర్రలు అతివిష్టిగాను
నోచివుండంగ గదా యేంచినా పండుట
నోచని వారికి వేంచినా పండవు
యాచకున్నా పండవు
'పన్నుగా శిమునికి భక్తిపరులార:
అన్నము మొలిపించవె అతివె మేడాంఖ!''

మేడాంబ అన్నపు మెతుకులు మొలకెత్తించుట

అత్తమాటలు మేడాంబ ఆలించి నక్షత్రములు పలసనాయ
వినెను నలితములు యెక్కి
ఉక్తితో శిముని దలచి భామతా వొచ్చి పయినమయి రథమెక్కి
నీరాళ్ళ మశికాడికి నిష్టతో బోయను భానుడు వుదయించ
సరివి తోడుత మూడు సాళ్ళుగా నయమొప్ప సిరిదేవి నాతులందరును
చేసను అంతట లేచిరి అన్నము
ముగ్గురు మూర్తుల దలచి మూడు ప్రభలివుండె
పాళ్ళలోను భ్రాంతిపడి చూచిరి పణతులందరును
అగణితముగ అన్నము అర్పణము 'నాతిరో! వో మేడ! నానోముకన్న!
చేసను నీతిమంతురాల! నీనోము యెక్కువ
నల్లగొలుసు ఆమీద నయమొప్ప సీతకు సరివొచ్చు'నని సిరిదేవి
గప్పెను మెచ్చను
జలకము చిలకరించి సాంబ్రాణి కోడలను మెచ్చంగ కూతురు
వేసను అగుమంచి
తావొచ్చి నిద్రించ తరుణి మేడాంబ కడువేగ పలికెను కన్నతల్లితోను:
పాలించి శిముడు వొచ్చి 'వోయమ్మ సిరిదేవి! వొక
ప్రత్తెక్షమాయ విన్నపంబు
అన్నము చాళ్ళువెంట అతిప్రిష్టిగాను నీ కోడలచె మొలిపిచ్చింది
మొలచను అన్నము మూర్తుల గురువుగాబోలు
పంపున మేడచె మొలిపించింది నీవు
యలమితో ప్రిశాలు వికసించినట్లు మెచ్చితిపిగాక
గోరంట రుద్రాక్ష కొమరొప్ప తులశి అన్న భక్తినన్నగాకుంచె అమ్మ
పరమేశ్వరుడు విష్ణు బ్రహ్మదేవుండు సిరిదేవి!
సంతోషమందిరి సంగతిగా నపుడు అన్నము మొలుచున? నీవు
బుబల తెల్లవారె పశువులు అరచ అంటివి గాక?'
పక్షులు రాణించ భానుడు
వుదయించ

సిరిదేవి భక్తిరన్నను తన మేడకు రప్పించుట

కూతురు చెప్పిన కృప నందులనూక ఆతావున వుండరాదని అన్న
రాత్రి భిక్షమడిగిన రక్షకుడిని భక్తినన్న
యక్కడనయిన మటయేష్యముతో మరి కదిలి
వెతకి తోడకరమ్మని వేగంబె వొచ్చను
పంపెపు అమ్మావున్న నగరికి అయగారు
అతివేద కులవారి ఆ నాగినేని వొచ్చను
భక్తినన్నను పిలువమని పంపె అగుమంచి మొదలయిన అర్ధాంగ
సిరిదేవి లక్షిమి
గొబ్బున నాగినేని కూటాలు వెళ్ళి ప్రకటితముగ యాదవ
శెంబుని గుడిలోను శివవులు పణతులందరును
బక్తినన్న శ్రీలక్ష్మి కొమరక్క సిరిదేవి
వున్నంగ చూచను వొప్పుగా నపుడు యపుడు
దండములు బెట్టెను దగ్గరనిలచి సమర్పణములు చేసిరి సరివేశ్వరుణికి
'సిరిదేవి పిలిచేని శివవులార: మీరు దివ్యరత్నాలు దాపిన త్రివాశి
వేగంబె పద'మని విన్నపము చేశను పరిపించె
నాగినేని గూడి నడలింగమూర్తి త్రివాశి వల్లక త్రిపురాంతకుండు
మునుపు యెరగని మూర్కల శిముడు కూర్చుండెను పులి చర్మము
యిండ్లకు మీద
యెనక వొచ్చేది యేమి కారుణము?

సిరిదేవి భక్తిరన్నను గుర్తించలేకపోవుట

కరుణతో సిరిదేవి కన్న కొమారుడు వాశిగా అడిగెను తల్లి వొర్నించలేక
అవుట 'తన కొడుకు వొక్కడు తపస్సుల
వొర్నించ లేక వొణిత యిట్లు గూడి
అనియె కడువేగ వొచ్చను కానవా తండ్రి?
కాశిలో వార్తలు గయిలో వార్తలు అమ్మరో: అతడని అనవెరతు నిన్ను

వాలాయముగ యడబాశి వుత్తర ప్రయాగ
నేటికి యేటి మీద ఆరునెలలాయ
నేటికి రాడాయ నేనేమి చేతు!
చేటివార్తకోకాని సంతోషానికో కాని
కూడు మొలచను తండ్రి! కొడుకు రాడాయ!
కొడుకును తలుచుకుంటేను కుమ్మరామము చిచ్చు
తగిలించి నట్లు వుండు తనకు వో తండ్రి
మిగులు కొడుకు రూపు నీరూపు వొక్కటేను
గురుతించలేను గాని కొడుకురో! నిన్ను
నీరాడి వెలశినట్ల నిండె కన్నీరు
పట్టరాదు దుక్కంబు బిక్కినన్నను తలుపు కుంటేను
మటపతి రాడాయ మాఆయ్య! నీవు
కనివుంటె చెప్పుమ! కడలేని పుణ్యము
మోక్షము కలిగేని మా అయ్య! నీకు
కల్ల బొంకులేని ఘనులయ్య మీరు
వల్లవుల గురువును వో ఆయ్య!
చూడవ! పరమాత్ముడవని నిన్ను పరికింప వెరతు

శిరస్సున అయిదు జడలు చిత్ర కన్ను గద్దు
పరుషంబు సంగతుల భద్రేశ! కాశ!
అనవెరతుగాని అయ్యారో! నీరూపు తనయుని చూడవ? మాత్ముడవి[82] నీవు'
అప్పుడు సిరిదేవి ఆడిన మాటలకు-
'వివేకము యరగవు వినవె వో తల్లి!
అడుగుచున్నావటె అమ్మరో! నీవు చూడవా చూడవ యని సోదించి అడిగేవు
యక్కడ నని చూతుమమ్మ!
యడలేదు కాశిలోను లెక్కలేని మటములు నేను యెక్కడ చూతును
కలరు కాశిలోను మహాఘనులు వున్నారు
వినయము యవరని వివరించ గలము?
కాశిపట్నమనగ ఘనలింగ పీఠ
దేశాంత్రుల తీరు తెలియంగ రాదు
జోగుల బోగుల చూడ సోద్యంబు
గగన చుక్కల నయిన కలగన వొచ్చును
కాశిలో మత్ముల కలగనే వారు
వాశిగా కొడుకుల గన్నవారెరుగ లేరు

---

82. మహాత్ముడవు

పరుల వారికి మరియు తండ్రి వున్న తావుకు
భక్తినన్న యూల? తర్లిపోవుచున్నాను
కొడుకులగన్న తల్లి గురుతెరుగ వుండ ప్రొద్దులేదు వో యమ్మ!
కుండేను తనకు
కడమ వారికి యూల? వో కన్నతల్లి! అమ్మా! భిక్షను పెట్టి
కన్నతల్లివి నీవు కానవు గాక అంపవే మమ్ము
వెనయంగ కడలవారు యెరుగుదుర తమ్ములు మరుదులు దక్షణాదిన
గురుతు? వున్నారు
మధురాయ ద్వారక మరిపెద్దతావు అందరిని కన్నుల చూచి అమరపురికి
వెనయంగ వెరిగింతు యలమంచి తోడుక
తావు పొందుగా బోవలెను ప్రొద్దు లేదు
పుట్టుపంపాది మా భూములతావు తనకు
హరియేలు పట్నము మా ఆయ్యల మాయమ్మ! నీతోను మాట్లాడ
తావు తీరదు
నాతివున్నాతావు నా తల్లి నీతావు అయ్యను చూచేనని ఆపేక్ష కలిగేని
భ్రాంతిపడి అడిగేవు పణతిరో! గ్రక్కున బోవుచున్నాను వో
యెరుగవా? కన్నతల్లి!
కాశి నా తావు వో కన్నతల్లి! మక్కువతో భిక్షము మాయమ్మ!
భాషించి అడిగేవు పణతిరో! తేవె'
యెరుగవా?

యరణప్ప భక్తిరన్నను గుర్తించుట

గురుతించలేక కొమారుని గూడి వాలాయముగ తల్లితో వొర్నించి
యెరుగక సిరిదేవి విచారము పలికె:
కాయంగ 'భాషించ నీకేల? భాగ్యము
పాలసముద్రము యరణప్ప సిద్ధించును
పందుముల-యరణప్ప కాశి-బోయిన పుత్రుని కానవా తల్లి?

సిరుసున పల్లజడలు శివయోగి కళ్ళు
గురుతెరుగవఁ పయి కుంజరపు శాలు
భస్మాంగము వొళ్ళను భైరవ కత్తి
హరియ రాజులు 33 మెచ్చి
ఆనమాలు యిచ్చిరి
కూర్మితో కొడుకుల గురుతు
యెరుగనివారు
వెనయంగ లోకాన యెవరయిన
గలరా?'
కూతురు చెప్పిన కృప నంచుల నూక
భూతళమున పయిబడి పొర్లఁగ
సాగెను
వాడిన చేను మీద వాన కురిసిన
యట్లు
నీడలకు పక్షులు నిండిన చందాన
కరువుకు జనులు అన్నము
కన్నచందాన
సిరిదేవి కొడుకువంక శిరస్సుయెత్తి
చూచను

కరములు ముకుళించి
కన్నకొమారునికి
దండములు బెట్టెను తల్లి సిరిదేవి
తల్లి నొదట యీభూతి దరయించ
గురువు
పొలపొల బోవుచు పుత్రుని చూచి
'కానలేను కొమారఁకడు శోకమాయ
ధనముకొండను వుండి దక్షణాదిన
బాలలు
కదిలి పోయిన నుండి కడలేని
శోకము!
ముదమొప్ప కాశాత్ర నీవు పోయిన
నుండి
వుదగదు కన్నీరు వో కొడుకఁ
తనకు
బాల రాజులు దండుపోయి పడియేను
దినములాయ
యేలాగు దరయింతు'నని యెలిగెత్తి
అడిలె.

పాపనూక యేది యని భక్తీరన్న తల్లిని ప్రశ్నించుట

తల్లి మనుస్సు గురువు తహ తహ
పరచి
'నీవు దుక్కింప నేటికి నేడు
వో తల్లిఁ
కాశి తీర్థము యిచ్చేను గ్రక్కున
రారమ్మ
కంచి అంత బలగము కన్నవారిని
జూస్తిని
వంచనార్తగలయట్టి వొదినెల జూస్తిని
అప్పల చెల్లిండ్ల అందరిని చూస్తిని
అమ్మా! నిను కనుగొంటిని అప్పల
జూస్తిని

---

33. హరిహరాదులు

నమ్మితి గదె పాపనాతి యేదమ్మ? మచ్చటలయ్యే పాపన్న ముచ్చటలు
పందుములవారి బలుగాన్ని చూస్తిని వింటేను
యెందున పొడగాన యేదమ్మ పాప? దయవొచ్చు చెల్లెలిని తలచిన
వల్లవులవారి బలుగము వొరుసతో యపుడె
చూస్తి దవ్వుగ కాశిలోను తలతు చెల్లెలిని
తల్లి పాప యేదమ్మ? తడువాయ ఆపొద్దు మనస్సున బాయదు
రాదు; అఘమయిన చెల్లెలు
తిరుమందులవారి తీరెల్ల చూస్తిని తల్లిదండ్రులు లేని తన చెల్లెలమీద
తీరుగల నాచెల్లెలు దివాణాన లేదు; వుల్లములో బుద్ధి వున్నాది తమకు
అంది మొక్కినయట్టి అప్పల యేవేళ దేవపూజ యెలమితో చేసిన
చూస్తిని ఆవేళ చెల్లెలు తమ ఆత్మలో
యింతి పాప యేదమ్మ? వుండును
యెంతసేపాయ; అగుమంచిని పాపను అమ్మరో;
చేరి మొక్కినయెట్టి చెల్లిండ్ల చూస్తి నిన్ను
గార్భపు పాపమ్మ గానరాదమ్మ? వక్కసమానముగ చూడమంటి
నేతివారిని చూస్తి, నాతుల చూస్తి నేను'
భ్రాంతి అయ్యేని చెల్లెలు పలికించు భూతేశు భక్తినన్న పొలతి
నాతోను; పాపన్నను
మర్ల వారిని చూస్తిని, మగువల ఆత్మలో తలపోసి అడలంగసాగెను.
చూస్తిని, తెల్లముగ నరిసిన దేవసతి యరణప్ప
పొల్లేను నా మనస్సు పొడగాన ఆ సమయమున భక్తినన్న ఆడు
నయితి; వాక్యములు వినియు
చల్లవారిని చూస్తిని, సఖియల యెనయంగ బలికెను యిందీపరాక్షి
చూస్తిని, చంద్రశేఖరునికి చెప్పంగ సాగెను:
నలినాక్షి చెల్లెలు యేదమ్మ?
నాతులలో లేదు!

యరణప్ప భక్తిరన్నకు పాపనూక వృత్తాంతము చెప్పుట

'వల్లవుల భక్తినయ్యా! నీకింత చిత్రవిత్తుగ పోట్లాడి చెల్లిరి వారు
వలపొయ్యనేలా మత్తగజయానను మేనుమివ్వరాదు
చెల్లెలు పాపమ్మ కత చెప్పెద యిల్లిటము లివ్వవొచ్చు యిలు
వినుము — వెళ్ళరాదు
ఆరువేల తిరుమందులు, అన్న యిచ్చిన వారిల్లు యిలమీద కుంగును
భక్తిరన్నా!, పుచ్చుకున్న వారిల్లు భూమందు
ఆరువేల వొల్లవూలు అమర వెలసును
యాదవులు మనము యిల్లెటము మరి
పల్లికొండ రఘుపతి పలికిన వార్తలు యివ్వకుంటేను
చెల్లెలిని మనువివ్వరాదని చెప్పిరి కనక మేడన వుంచమనిరి కళ్యాణపు
బ్రాహ్మలు చెల్లెలిని
పాలుగుణము అమావాస్య బవుళ ఆ మాటలకు వో అన్న భక్తిరన్న!
బుదవారమునాడు మీ అమ్మ సిరిదేవి నీ తమ్ముడు
జెన్మ నక్షత్రము చెప్పంగ సాగిరి అయితన్న
పుట్టు బుదవారమునాడు బంగారు జలపోత పషిణి స్తంభారి
పట్టపగిటివేళ కట్టించ అయితన్న కనకమేడ
పుట్టుత పాపమ్మ భూమిదన్నింది చెల్లెలికి
యెదురుగాళ్ళతోను యేక నెట్టుకొని పాపను నీవు
పునికితోను వొచ్చినదనుక
యెతుల శాపముతోను యిందీవరాక్షి ఆరూఢిగా మేడమీద మీ అమ్మ
మజ్యానపు యాల మగువ జెన్మించ వుంచినాది
ఆ పాప పుట్టిన అయిదు దినములాకు నేరము అందరిది యిది నీకు
అప్పుడు తండ్రులు అయిదు చెప్పేను'
కాండ్యాల

పాపనూకను మేడ బెట్టినందులకు భక్తిరన్న దుఃఖించుట

'పాపను మేడ బెట్టినారంచె పాపపు కోపంబు చేసి భక్తిరన్న
తల్లిమీద గోడుగోడున అడిలెను

మండ్యయాసఁగిలో[34] మంట
మండిన యట్లు
నిండుకొనె భక్తిరన్నకు నిలువెల్ల
శోకము :
'వోతల్లి! సిరిదేవి! వొక
యిన్నపంబు
చెల్లెలిని మేడబెట్టుట చేటు
యెరగరయితిరి
అప్పలు చెల్లిఁడ్లు అమ్మకు
విన్నవించి
చప్పరయితిరి వొకమాట వో అప్ప!
యరణప్ప!
వల్లపులవారి గోత్రాలు వొయినాన
పాడగాను
యెల్లలోకాలకు యెన్నికయ్యే
కావుసనుచు
తల్లి మేడ బెట్టుట తలుచుటా యెరుగ
అందరు గలిగి చెల్లెలికి ఆపద
చేస్తిరి
పంతముగల యట్టి పమిడి కడియాల
చెల్లెలిని
యింత కట్టడి బ్రంహ్మ యెట్లు
లిఖియించ
చేపట్టి మేడ బెట్టుట చెల్లునా మీకు
దుక్కమెంతయు లేక దోషము
అనక
వెక్కసమాయన పాప?
యేణ్యమాయనా నీకు?

వుక్కున బుట్టిన గుండెలు వురివిలో
తల్లికి!
తల్లిగూడి వకమాట తగ
చెప్పరయితిరి!
హరిగురువు పల్లికొండ అట్టె
వూరికె వుండెన?
సిరిదేవికి వకమాట చెప్పడాయన
బావ!
కాదని చెప్పడాయన కన్నతల్లికిని!
మేడమీద చెల్లెలు
మండలించకుండేన?
కొండటే తల్లి మనసు గుండెలు
చెదరక!
కూడు మీకు యిమిడెన కృప నందుల
తల్లి?
కన్నకూతురు పొడుగు కడ
మేడమీద వుంటేను
నీ కడుపు యెట్ల ధరయించు, వో
కన్నతల్లి?
పాపను గన్నతల్లి పణతి పెద్దమ్మ
వుంటేను
ఆపదన్న పడుగాని అంపునా
మేడకు?
ఘనమైన చెల్లెలిని కనకమేడ
బెట్టితిరి
ధనములు నిత్యమనుకుంటివ తల్లి
సిరిదేవి!

---

34. మండు వేసవి

కూటాలు నిత్యమనుకుంటివ తల్లి సిరిదేవి?
కూటాలు ఒక గడియలో కుమిలి కాలేని!
సంపదలు నిత్యమనుకుంటివ తల్లి సిరిదేవి?
సంపదలు వికగడియలో సొంపనిగి పోవును
భక్తినన్న వొచ్చినాడని పాపను రమ్మనుచు
సత్యముగల చెల్లెలిని సమ్మతించి మీరు
అప్పలు చెల్లిండ్రు అందరు బోయి
పదివేల వందనములు పాపమ్మకు
మదిరాక్షిని తేరమ్మా! మగువలు మీరు
వాశిగల చెల్లెలు మేడ దిగకుంటేను
కాశితీర్థము యిచ్చి గ్రక్కున రారమ్మ!
కాలహేష్యము యెరుగును కళ్యాణపు చెల్లెలు
పాలేట వార్తలు పాపమ్మను అడిగిరాండి!'
అప్పల గారవించి అతివేగ పిలచి
అప్పల చేతికి కాశితీర్థము అందించ గురువు
పసిణి గిన్నెలతో పట్టుకుని కాశితీర్థము చెప్పి

(అసంపూర్ణము)

శాసనములు – కైఫీయతులు

అనుబంధము VI (i)

గుండ్లపాలెము శిలాశాసనము-యాదవవంశ వర్ణనము

(నెల్లూరు మండల శాసనములు – రెండవ సంపుటము
సంపాదకులు : బట్టర్‌వర్త్ – వేణుగోపాల శెట్టి)

''యాదవ జల్మం వైశంపాయిండు పరీక్షిత్తు కు యిట్లనిఎ. అదితికి కశ్యపునకు పుట్టిన వైవస్వతుండను మనువునకు యెముండును శనెశ్వరుండును యెమునయుం దపతియుం బుట్టిరందు వైవస్వతుండను మనువువలన బ్రహ్మ క్షత్రియ వైశ్య సూద్రులైన మానవులు ఆనేకులు పుట్టిరి. వారికి శే(వే)న ప్రముఖులైన రాజులు యనమండ్ర పుట్టిరి. ఆ మని పుత్రియైన యిలగన్య సోమపుత్రండైన బుధునకు పురురవ చక్రవర్తి పుట్టె. పురూరవునకు పూర్వ సికి నాయువుండు పుట్టె నాయువునకున్ స్వర్భాయుకున్ నభిషుండు పుట్టి రాజ్యంబు సేశె నభిషునకున్ ప్రియ మో(మ)ునకున్ యయాది పుట్టి యనా (నే)క యాగంబులు సేసెను. యయాదికిని శుక్రుని పుత్రియైన దేవయానకున్ యదువు జన్మించెను. శీలముగల యదుకులాత్మజుండు యాత్రియగోత్రజుండు ఆ సూరూనుండనువాడు మధురా పురంబుం దనకు రాజధానిగా మాధురంబులు సూరసేనంబులనియెడి దేశం[బు*] లేలె పూర్వ కాలమున ఆ సూరునునికి పుత్రం[డు*] వసుదేవుండు అచట

''రాజేంద్రవిను దొల్లి రాజలాంచ్ఛనంతో వేల సంఖ్యలు దైత్య విభులుం దన్ను ఆక్రమించిన భూమి భార మానం జాలక గోరూపయై బ్రహ్మం జేరం బోయి కన్నీరు మున్నీరు రోదనం శాయ కరుణతో భావించి కమలభవుండు ధరణి నూరడం బల్కి ధాత్రియును వేల్పులు కదలిరా విష్ణునిం గాన నేంగి పురుష సూక్తంబు చదివి యద్భుద సమాధినుండి యొక మాంట విని వారిజోద్భవుండు వినుండు వేల్పులును ధరయును నేవిన్నయెట్టి పలుకు వివ

రించెదనని ప్రీతిం బలికెం దెలియ॥ యాదవకులమున నమరులు మేందినిపై బుట్టం జనుండు మీ యంశమునన్ శ్రీ ద్రై తుండు వసుదేవున కాదరమునం బుట్టి భార మం త్తయుం బాపును॥ హరి పూజా ర్థం పుట్టుండు సురకన్యలు భూమి యందు సుందరతనులై హరి కగ్రజుండై శేషుండు హరికళతోం బుట్టి భార మంతయుం బాపును॥ అవనీశ వినుం ద్రోణుండను వాండు వసువులయందు ముఖ్యుండు ధరఅతని భార్య ఆ వేల్పులపెద్ద ఆ ద్రోణుండు యీ నంద్ద గోప కుండై జన్మించె ధరయియ్య హరియోగమాయ యశోద నందుక్కడగాయై జెన్మించె యల్ల ధేనవలెల్ల ఋషుల అంశమున జన్మించె సురలెల్ల గోరక్ష పాల కులై జన్మించె.

''దేవకియను తొల్లి స్వాయంభుమను నంతరంబున పు స్తియును ప్రతి వ్రత వసుదేవుండ్డను సుతుపుణ్యుండను ప్రజాపతి రెండవ జన్మమున అదితియుం గస్యపుండను మూండవ జన్మమున వసుదేవదేవకి రామక్రిష్ణులు వుద్భవించిరి అక్ష(చ్చ) రాంగనలు గోపకన్యలై వుదయించిరి. రామక్రిష్ణులు మొదలై న సర్వయాదవులు గో గోపాలుక్క దాంపార అంత్యమున కూడ వ ర్తించి అచటం గొన్నాళ్ళు దుర్యోధనాదులం ద్యంచి పాండ్డవుల పరగ బట్టంబుగట్టి సంతోషమ్ను వచ్చె ద్వారకాపురికి కణ్వమహామునుల గాంధా శాపం వంకను మునుకొని యన్నంగ ముప్పదియారు ఏర్షములు శ్రీక్రిష్ణ మొదలై న సర్వ యాదవులు రాజ్యంబు సేసిరి శేయంగ నొక్కనాడు వుత్పాతములు వొడయెను. వుపీశ పంపున జాతరలు శయ్యను ద్వారవతి కదలిరి. శ్రీక్రిష్ణ యాదవులు సముద్యని కడకు జలధి తీరమున సవపానమత్తులై విష్ణు భోజాంత్తక వీరులెల్ల మునివర నిర్దిష్టమున నిర్దిష్ట ముసలాంత్మ కృములై న ముయ్యంచ్చు తుంగ్గల మోందులాడి మృతునై రి అంత తా(దా)రకుండు చని పాండవుల కెరింగించె,

"ఆర్జునుండ్డు ద్వారావతికి వచ్చి వసుదేవునింగనె శ్రీక్రిష్ణ పరమమూ ర్తిం గలసె యాదవులు దేవగణానం గలసిరి ద్వారావతి వనధి ముంచునని ఆక్షణమె బాలవృద్దులాను అక్షరాంగనలాను గోపాంగనలాను గొంచ్చు ఆర్జునుండు యింద్ర ప్రస్థ[మున*] కుందెచ్చెను. ఆ (యా)దవ కులకరుండై న వ్రజధరునిం బట్టంబు గట్టెను. యాదవ గోపికా పౌత్రవని నేమించ్చి గోవులకు గోరక్షపాలకునిం జేసి గోవులం గాపాడుమని ఘనవిరపురంబ్బున అమ్మత గోవిందుని అభిషిక్తుం

జేసెను. యాదవులు అందరిని అక్కడ అక్కడ నిలిపి అర్జునుండు హస్తినా పురికిం బోయి ధర్మజుకు యెరింగించ్చెను యాదవులు పాండవర్లు స్వర్గాదిబోగానకు బోయిన వెనుక నన్నూరు యేండ్లకు కలియుగం చొచ్చెను.

"వజ్రదేవుని పుత్రుండు దధి సంగ్రుండనంగ గోపికల పౌత్రకుల వంశ కరులు బృందావనమునం బ్రిధివింబెంపొంద్ది నంద వ్రజంబ్బుకు నలినొప్పుచుండు ఆవుల మేపుత నలరి గోపకుల దైవతాచలమున రంజలుచున్న యాదవులకు దైవమెంతయు నొప్పు అమృత బాగేశ్వరుం డందు వెలిసున్న వసుదేవ నంద నులు తొల్లి శ్రీవిష్ణుముందరం గోర్కులు మీర ప్రతిష్టలు శేశిరి ప్రభ మీరి వెలయ గోవిందు మనమండు వుపనంద్దు పుత్రుండ్డు అమృతాంబోజుండని ఆదేవు పేర వెలయంగ బెట్టెను విశదంబుగాను.

"అతని పుత్రుండు విజయాంభోజుండు సంతోషమున నుండ్డ జనమే జయండు యజ్ఞంబుసేయ నెల్లరాజులను రప్పించి యజ్ఞముండగంజేసె విజయాం బోజుని మెచ్చి వారణాపురంబ్బున పట్నస్వామిగా జేసి కొంత్తగాలం రాజ్యంబ్బు సేసిరి.

"కలియుగాబ్దాః సూద్రకి రాజ్యకాలమున విజయాంబోజాబ్దాః 530. కన కాంబోజాబ్దాః 490. విక్రమార్కుని కాలమున గజయాంబోజాబ్దాః 430. రాయాంబోజాబ్దాః 420 రత్నాంబోజాబ్దాః 402 వీర విజయః రాజాబ్దాః 390. శాలివాహనుని కాలమున పద్మన రాజాబ్దాః 354. శ్రీకూర్మరాజాబ్దాః 340. బోజరాజు కాలమున సింహ్మాది రాజాబ్దాః 300. చోడని కాలమున వల్లురాజాబ్దాః 195. పోలరాజాబ్దాః 82. వోరుగంట ప్రతాపుని కాలమున కాటమరాజు 32 రాజ్యంచేసి లింగాలకొండ యద్రగడ్డపాటను నలసిద్ధిరాజుంగూడి యుద్ధంబుచేసి బడుగులవారు చనిపొయ్యేనాంటికి కలియుగం చొచ్చి 3965 యేండ్లాయెను. వీరుల మహత్వం ఆదిపర్వ సకలభూత సంభవ అనుశాసనిక భాగవత దశమ స్కంధ మవుసలాన వెళ్లిన శాస్త్రధర్మమిది.

"త్రిమూర్తులు కారణమున గోస్వంగ పర్వాతాన తొల్లి యాంభోజ రుషి మొదలైన రుషుల సంతతిని ధేనువులున్ క్రిష్ణావతారంన గూడి దేవతలు కూడ

వర్తించిరి. ద్వాపర అంత్యమున జన్మించిరి. అధ (యాద) వు కులమున చంద్ర నందను పురూరవ చక్రవర్తి యయాధి (తి) యదుకులోమ్మజు సూరశేను వసుదేవు పుత్రం శ్రీక్రిష్ణుర్గ క్రిష్ణదుర్గ వీరికి నడిచి డెభ్భై రెండు నియోగాలు బడుగుల వారికి చెల్లును వీరు యయాది (తి) వంశం శాపకారణమున గోవుల రక్షింప గోరక్ష పాలకులం జేసిరి వెలసిరి గోపకులు వెయివేల సంఖ్య" శ్రీ శ్రీం జేయునూ.

"అత్రియెముని సంతతి రాజులు యేలిన పట్టణ భూములు అత్రియ నెత్రపుత్రుడు భూలోక మెల్లాడి పించెను. ఆ చంద్రనందను పుత్రపురూరపుండు భూచక్రమెల్ల యేలెను. ఆ పురూరవ పుత్ర పౌత్రండు యయాది రాజుయ్యె నవఖండ పృధివి యెలె. యయాది పుత్రుండు యధువు యేకాక భూములు యేలెను. యెధుకులోంత్మజు సూరశేసు మధుర మాధురంబులు సూరసేనంబు లనియెడి దేశంబులు యేలెను. ఆతని ఆత్మజుండు వసుదేవు మధురా పురంబు యేలె. అతని బంధువు నందగోపకుండు రేవుపల్లె యేలె. వసుదేవు పుత్ర శ్రీక్రిష్ణ ద్వారవతి యేలెను. క్రిష్ణగోపి కావ పుత్రులు వజ్రధరు అమృత గోవిందు అంభోజు లార్గురు యింద్రప్రస్థ ఘనవీరపురి రాజ్యంబు సేశిరి.

"పద్మనాభుండు యేలె యందర్లి రాజ్యంబు కొంత యేలె వీరవిజయుండు యేలెను న। శ్రీ కూమ్మూర్ండేలెను అరుంటులకోన ఆమరవతి సింహ్యాద్రి యెలమంచ్చి యేలెను. వల్లురాజులె ఆలవల్ల పురము అచట కొన్నాళ్ళు అడిదె విడేలెను. ఆలపోలురాజు ప్రతాపుని కాలమున యెదుకులాత్మజులు దనుముకొండ మందలుడ, పినయెర్ప పెదయెర్ప యేలంగ యెర్పలకు అనావ్రిష్టి దాంకి ధేనువు లకు మేంత లేదని రాజున్ పద్మనాయుండున్ వివరించుకొని ధేనువులున్ దారు కదిలిరి. పాంకనాడు సిద్ధిరాజుకు పుల్లరి వొడంబడి భూమిచొచ్చి మేపిరి. మేపుత నలనన్న ధేనువులుందాను దక్షిణాదనువు కోటికి కదలిపోయి దనువుకో వల్లభుని దర్శించి నలనన్న ధేనువులుం దాను మరిలి దిన నిధుల మీంధం గదిలివచ్చి పెన్నవెంట విడిసిరి. నలసిద్ధివారు యెద్దుల యెసిరి ఆదవుల వందను ఆండం తరుచాయ ఆడవుల వంక రంతు వడె నెల్లూర ధేనువులుం దారు కదిలి యఱిగర్ధ పాట నిలిచెను. నలసిద్ధి రాయబారి పుల్లరికి వచ్చెను. దట్టించి రాయబారిని పుల్లరి

లేదు పొమ్మనిరి. లేదు పొమ్మంటేను నెల్లూరి నలసిద్ధిరాజు యఱగడ్డ పాటికి యెత్తి వచ్చెను.

''స్వస్తి శ్రీ శాలివాహన శకవర్షంబులు 1170 అగునేంటి కాళయుక్తి సంవత్సర కార్తిక శు. 5 గు నెల్లూరి నలసిద్ధిరాజు సర్వసన్నాహం మెరసి లింగాలకొండ యఱగడ్డపాటి కూడలి సోమేశ్వరుని సందలిన నాన ఆత్రియగోత్ర యాదవ క్షత్రియ మధురాపురమందీశ్వర శ్రీ విష్ణుయోగమాయ దివ్యశ్రీ పాదక బ్రకట శాత్రవభంజన నచ్చెరువుంది పౌత్రలాయత్తవం గౌరవ పౌరవుండు ద్వారకా పురి గోపికావల్లభుని పౌత్రుండు వల్లురాజు లతని సుతులు పోలురాజు పెద్దురాజు వారిపుత్రులు మొదలైన యాదవులు నలసిద్ధిం గూడి యుద్ధముసేసి మృతులైరి. యదువంశమునకు భయంబు దొలగునని త్రిమూర్తులున్ యోగమాయాదేవిని యిట్లనిరి. గోపికాజనములు గోపాలకులున్న పసులమందకు నేంగు భద్ర నీవు వసుదేవ నందనులకు గర్భపుత్రికవై నానావిధ సంపదలకు స్థాలకమై మానవులు భక్తిం గొలుతురు కానకలును బలులు నిచ్చి పద్దెనిమిది నామంబుల కొనియాడుదురు. ఇయ్యాస్థానంబులు యెరింగించ్చవుమి పిఠాపురి హేంక్రతి దనువుకొండం బ్రత్యక్షమై పాలేటి తీరమున భాగిరథై నిలిచి భక్తునికి ప్రత్యక్షమై త్రిమూర్తుల మెప్పించి వీరమహత్తు ఇప్పించెను. భాగీరతి దుర్గస్థానం కొండయ్య కొడుకు రామయ్య వుద్ధరించిన శాసనం''

—: o :—

అనుబంధము VI (ii)

స్థానిక చరిత్రలు - (18 వ సంపుటము)
రణతిక్కన వృత్తాంతము

"నల్లసిద్ధి దేవ చోళమహారాజు నెల్లూరి పట్టణమందు సింహాసనారూఢుండై పృథివీ సామ్రాజ్యము సేయుచుండగాను వారివద్ద రణతిక్కన్న అనే బ్రాహ్మడు సేనాధిపతి. ఇతనికి ఖడ్గతిక్కన్న అని పేరు కలదు. అప్పుడు యాదవ వంశోద్భవుండైన కాటమరాజు, ఇతని పిన తండి పోలమరాజు, ఈ పోలమరాజు కుమారుడు కరి ఆవులరాజు—వీరు లంకమల, పాలకొండ, నల్లమల మొదలైన పర్వత ప్రదేశములందు అరణ్యములో పచ్చికపట్లను తమయొక్క విస్తారమైన గోగణమును సంరక్షణ చేసుకొంటూ నల్లసిద్ధి చోళ మహారాజుకు పుల్లరికి గానున్న తమ మందలో పుట్టే కోడెదూడలను కొన్ని యిచ్చేటట్టున్న వారి దేశమందలి వుండే కసవు పచ్చికపట్లు తమ గోగ్రాసమునకు గాను ఇచ్చేటట్టున్ను నిర్ణయించుకొని కొంతసైన్యం అందలాలు ఏనుగులతో ప్రసిద్ధిగా వుండే వారు. మరికొన్ని దినములకు [గోవులు] శాపదశవల్లను-గ్రామములో ఎక్కడెక్కడ ఉన్న సస్యాదులను-మనుష్యుల అంకిలిలో నిలవక మేసేది గనుక ప్రజలు రాజుతో ఈ సంగతి విజ్ఞాపనం చేసుకొన్నయెడల "బీడు పచ్చికపట్లు యావత్తు కాజమరాజువారిగోవులు మేపుకొనే లాగున మాటయిచ్చినాము. పైర్లు వారు మేపుకోవలసినది కాదు; అయినా కాని మీరు పైర్లు జాగ్రత్త చేసుకొనేది" అని శలవు యిచ్చి "మీరు పైర్లు మేపవద్దు, బీడుపచ్చిక మేపుకొనేది" అని కాటమరాజు గారికిన్ని వ్రాసి పంపించిరి. ఇదిగాక అరణ్య ప్రదేశమందుల కాటమరాజుగారి విస్తారమైన గోగణం తిరిగి మేస్తూ వుండేది మొదలుకొని గోసంరక్షణార్థమై కాటమరాజువారు క్రూరమృగములను ఆగుపడ్డచోట వారే వధ చేస్తూ వచ్చేవారు గనుక నున్ను అరణ్యమునందు గోగణపాలకులయొక్క సమ్మర్దము విస్తారమైనందున సాధారణముగా మృగములు అరణ్యమందు నిలవకపోతూ వచ్చినందుననున్ను మృగవధచేసుకొని తత్సామాన్య వృత్తివల్లను జీవనోపాయం కనివుండే కిరాతకులకు జీవనహాని అయినందుననున్ను ఆ కిరాతకులు కాటమరాజుయందు ద్వేషులై వుండిరి. ఇదిగాక నల్లసిద్ధిరాజుగారు పుంచుకొన్న

బోగముదాని వద్ద వక పెంపుడు చిలక వకనాటి కాలమందు మ్యాడలోనుంచి తప్పించుకొని వచ్చి అరణ్యశుకములను కూడి కాటమరాజు ఆవులమందల సామీప్యములకు సమూహముగావచ్చి ధ్వనులుచేయగా కొన్ని గోవులు బెదరి ల్యాగలను కలగదొక్కుకొని పారిపోయినవి. అప్పుడు కాటమరాజు పినతండ్రి అయిన పోలమరాజు చూచి బాణము సంధానము చేసి వేసినందున ఆ బాణము సమూహములో వుండే పెంపుడు చిలుకకు తగిలి ప్రాణం విడిచెను. ఆ చిలుక కాళ్లకు గజ్జెలు, అందెలు వుండేది పోలమరాజు చూచి యది పెంపుడుచిలుక అని నిశ్చయం చేసెను. అంతట ఆ సామీప్య మందునవున్న కిరాతకులు నల్లసిద్ధిరాజు ఉంచుకొని వున్న బోగముదానివద్దకు ఆ చిలుకను తీసుకొనిపోయి అగపర్చి "నీ చిలుక తప్పివచ్చినంతట అన్యాయంగా కాటమరాజు పినతండ్రి అయిన పోలమరాజు బాణప్రయోగం చేసి చంపినా"డని చెప్పినంతట అది చాలా దుఃఖితురాలై అరణ్యంలో వుండే క్రూరమృగాదులను వధ చేసేటటుగాను వ్యాటలాడుతూ వుండి కాటమరాజుగారి గోవులనున్ను వధియించమని వుపదేశించెను. గనుక ఆ కిరాతకులు కాటమరాజు వద్దకు వచ్చి మేము సామాన్య మృగములను వధచేసుక జీవనం చేస్తూన్నామని మనవి చేసినంతట కాటమరాజు అనుకూలించి శలవు యిచ్చినందున ఆ కిరాతకులు ఆరణ్య మధ్యమందు మృగాదులను చంపి నట్టుగా వుండి కొన్ని గోవులను గుండుతో వధచేసిరి. ఈసమాచారములు కాటమరాజు విని చాలా ఆక్రోశముతో ఆ కిరాతకులను చంపించి తదారభ్యం నల్లసిద్ధిరాజుకు యిచ్చే పుల్లరియివ్వక నిలిపెను. అంతట నల్లసిద్ధిరాజు పుల్లరి యివ్వమని అందుకు ఆవులమందలలో వుండే కోడెదూడలు తమకు తోలి అంపించమని వర్తమానం అంపించగా అందుకు కాటమరాజు మీ సీమలో మా ఆవుల మందలకు నిరోపాదిగా వుండినట్టయితే మీకు పుల్లరి యివ్వవలసిన కర్తవ్యం: అటుగాక మీ దేశములో వుండే కిరాతకులు మా ఆవుల మందలకు వుపద్రవంచేసి కొన్ని ఆవులను నిష్కారణంగా వధించినారు గనుక మేము పుల్లరి యివ్వవలసిన నిమిత్తం లేదని ఖండనగా వ్రాసి పంపించినందున అదివరకు మందలలో వున్న కోడెదూడలను తోలుకరమ్మని కొంత సైన్యమును నల్లసిద్ధిరాజు పంపించినందున వారు వచ్చి కోడెలను తోలుకపోవచ్చినంతట కాటమరాజువారు వచ్చిన సైన్యమును లక్ష్యం చేయక తిరుగాకొట్టినారు. గనుక వారు తిరుగా నల్లసిద్ధిరాజువద్దికి పోయి యావర్తమానములు ఎరుకచేసినంతట నల్లసిద్ధిచోళ మహారాజులుంగారు

ముఖ్యసేనాధిపతి అయిన రణ తిక్కన్నతోకూడా కొంత సైన్యమును కూర్చి "కాటమరాజువారు సమాధానముగా కోడెలు ఇచ్చినట్టయితే వు త్తమం. అటుకాని పక్షమందు వారి మీద కార్య పెట్టి వున్న కోడెలు యావత్తు మళ్ళించుకర"మ్మని పంపించిరి. అదే ప్రకారం సేనాధిపతి రణతిక్కన్న వచ్చి సమాధానంగానే విహితంతో ఎప్పుడూ వచ్చే ప్రకారం మందిలలో కోడెలను ఇప్పించమని కాటమ రాజు వద్దకు వ ర్తమానం అంపించగా వారు ఆనుకూలించక ప్రతిఘటించి వు త్త రువు ఇచ్చినందున కార్య(ఖడ్గ)తిక్కన్న యుద్ధ సన్నద్ధుడాయెను. ఈ యత్నము విని కాటమరాజు వారున్ను వారికి విహితులై నవారిని కొందరిని సహాయముగా కూర్చుకొని బలిమిగల ఆవులు మేతైన కోడెలు సహా వెంట కూర్చుకొని యుద్ధ సన్నాహమై నిలిచిరి గనుక ఉభయ పక్షముల వారికి అఘోరమైన యుద్ధ మాయెను. ఆ యుద్ధ సమయమందు కాటమరాజు వారి గోవులు యుద్ధ భూమిని వచ్చి నిలిచి యెదిరి సైన్యములో కొంతమందిని హతం చేసినవి. అంతట రణ తిక్కన కార్యం నిర్వహించ లేక తిరిగీ స్థళంలోకి లేచిపోయెను. ఇంటివద్ద భోజన సమయమందు తిక్కన్న భార్య తాను స్నానం చేసే రహస్య స్థళమందు రణతిక్కన్నకు స్నానానికి నీళ్లువుంచి స్నానం చేయమని చెప్పినంతట అత డక్కడికి పోయి చూచి అక్కడ నాకు నీళ్లువుంచిన కారణం ఏమి అని అడిగెను. అంతట తిక్కన భార్య ప్రత్యుత్తరం ఇచ్చిన క్రమము. ఏ స్థళం అయితే నేమి, రూప భేదం వల్ల విశేషం లేదు గనుక ఇక్కడనే స్నానం చేయవచ్చును అని చెప్పినంతట తాను కార్యములో నుంచి తిరిగి వచ్చినందున భార్య యీ మాట చెప్పినది అని తెలుసుకొనెను. స్నానానంతరం భోజన సమయమందు తిక్కనకు తల్లి విరిగిన పాలు వడ్డించి నందున ఆతనుచూచి విరిగిన పాలు వడ్డించిన కార ణం ఏమని అడుగగా "ఈ దినమందు మన గోవులున్ను మేతకు నీవు పోయిన పొలానికే పోయివచ్చినవి" అని చెప్పింది గనుక తాను కార్యములో నుంచి తిరిగి వచ్చి నందున ఇందుకు దృష్టాంతముగా తల్లి ఆ మాట చెప్పినదని గ్రహించిన వా డై భోజనానంతరమందు తిరుగా కొంత సైన్యమును కూర్చుకొని యుద్ధానికి పొయ్యేటప్పుడు తన తల్లిని భార్యను పిలిచి

"పూర్వమున ఒక భట్రాజు నామీద కృతిగా వక పద్యం చెప్పవలెనని ఉద్దేశించి నాల్గు చరణములు చెప్పినాడు. అవి యేవంటే

ధైర్యంబు నీమేన దగిలియుండుట జేసి
చలియించి మందరాచలము దిరిగె
గాంభీర్యమెల్ల నీకడనె యుంచుట జేసి
కాకుత్స్థుచే వార్ధిగట్టు వడియె
అలలక్ష్మి నీయందు నలరియుండుట జేసి
హరిపోయి బలిదాన మడుగుకొనియె
ఆకారమెల్ల నీయందు నుండుట జేసి
మరుడు ధూర్జటి కంటిమంట గ్రాగె

ఈ ప్రకారంగా భట్రాజు నాల్గు చరణములు చెప్పినందున అతనికి ఎనిమిదివేల వరహాలిచ్చినాను; ఈ పద్యానకు ఇంకా నాలుగు ఎత్తుగీతలు చెప్ప వలసింది; అవి చెప్పలేదు. తరువాత నాలుగు ఎత్తుగీతలు (ఎత్తుగీతి చరణములు) చెప్పి తీసుకవచ్చినపుడు ఆ భట్రాజుకు మరిన్ని నాలుగువేల వరహాలు ఇప్పించమని చెప్పినంతట ఆ ప్రకారం అంగీకరించిరి.....అంతట తిక్కన యుద్ధానకు తర్లివెళ్ళి కాటమరాజు వారి సైన్యమున కభిముఖుడై కార్య పెట్టి అఘోరమైన యుద్ధంచేసి అనేక మందిని హతంచేసి (వీరస్వర్గం పొందెను). రణతిక్కన్నకు కృతిగా చెప్పిన పద్యం సంపూర్ణమయ్యేటందుకు భట్రాజు చెప్పిన నాల్గు ఎత్తుగీతలు ఇవి :

తిక్కదండనాథ ! దేవేంద్రపురము నీ
వరుగుదెంచి గి నగము తిరుగుటుడిగె
అబ్ధికట్టు వాసె అచ్యుతక్కటి తీఱె
మరుడు మఱిల బుట్టె మగలరాజ !

ఈ ప్రకారము భట్రాజు పద్యము పూర్ణముగా నాల్గు ఎత్తుగీతలు రణ తిక్కని తల్లివద్దికి పోయి చెప్పగా ఆమె బహు సంతోషవంతురాలై నా గర్భ వాసమందు పుట్టిన పుత్రుడు సుపుత్రుండని రణతిక్కన పూర్వమందున చెప్పిన ప్రకారంగానే నాల్గువేల వరహాలు భట్రాజుకు ఇచ్చి మరిన్ని తగిన బహుమతు లున్ను చేసెను. అంతట రణతిక్కన యొక్క భార్య తనపతి అయిన రణతి

క్కనతో సహగమనం చేసే నిమిత్తమై సచేల స్నానంచేసి అనేక దానములున్ను బ్రాహ్మలకు ఇచ్చి రణభూమిని ప్రదక్షిణ నమస్కారములు చేసి తన పతి యొక్క కళేబరము గురుతు కనబడక ఉన్నందున స్వామిని ప్రార్థించి నేను పతివ్రతనై తే పతియొక్క శిరస్సు కనబడునని రణతిక్కన్న! అని నంతట ఆరణ తిక్కని శిరస్సు యుద్ధభూమిని పడివున్న కళేబరముల మధ్యనుంచి పైకి ఎగిసి పడినచి గనుక ఆ శిరస్సు గుర్తు పెట్టి తీసుకవచ్చిన దానితో కూడా అనుగమనం చేసినది.''

—: o :—

A53

అనుబంధము VI (iii)

పట్టపు రావి కైఫీయతు - ఖడ్గతిక్కన వృత్తాంతము

''పొ త్తపినాటిసిమ మల్లదేవుడు సోమదేవుడు అనేరాజులు యేలుకుంటూ వుండగాను కాంచీపుర వరాధీశ్వరుడైన భుజబలవీర నల్లసిద్ధదేవ చోళమహా రాజులు నెల్లూరి పట్టణమునందు సింహాసనస్తుడై రాజ్యం యేలుచూ వున్నప్పుడు వారివద్ద రణతిక్కన అనే ఆయన జాతిలో బ్రాహ్మడు సరదారుడై వుండేవాడు. అప్పుడు పట్టపు రావి గ్రామానకు ఉత్తరభాగమందు పినాకినీ నదికి వుత్తరము పైపునను రెండు పరుగుల దూరమునను పర్వతం వఖటికలదు. ఆ పర్వతము యొందు సామీప్యస్తళమైన అరణ్యముల యందును తృణ కాష్టజల సమృద్ధిన్ని అనేక వృక్షచాయా సమృధిని అయి వుండేవి గనుకను ఆస్తళము యెందు కాటమరాజు అనే యాదవరాజు తనయొక్క విస్తారమయిన గోగణమును సంరక్షణ చేసుకుంటూ ఆకొండపైన తెట్టెలు పెట్టుకొని అక్కడ నివాసము చేసుకుని వుండేవాడు. వాడి పినతండ్రి కొమారుడు కరి ఆవులరాజు అనే వాడున్ను వుండెను. వాళ్ళకు బిరుదు కారుణ్య రఘురాములు అని వాడికె కలదు. వాళ్ల గోగణము సంరక్షణ చేస్తూ వుండేవారు అనేక మంది కాపరులు వుండేవారు. ఆ గోగణము మిక్కిలిన్ని వృద్ధిపొంది వుండగా యీ స్తళము యెందు వాటికి గోగ్రాసము చాలక వున్నందున నెల్లూరి నల్లసిద్ధదేవ చోళమహారాజుల వారిలో సీమ అరణ్యములు బీళ్ళు మొదలైన పచ్చికపట్టు స్తళములు యావత్తు తమ గోవులకు గ్రాసాస్పదముగా యిస్తే అందుకు ప్రతి సంవత్సరమున్ను పుల్లరి నిర్ణయించి యిస్తున్నామని కాటమరాజు వర్తమానం అంపించుకోగా నెలూరి సిద్ధ దేవ చోళమహారాజు చెప్పినమాట. మీ మందలలో మాసీమలో మేసినన్ని దినములలో ఆవులకు జన్మించిన కోడెదూడలు మాకు యిచ్చేటట్టు అయితే మాసీమలో గోగ్రాసముకల స్తళములు యిస్తున్నాము. గాని పుల్లరిగా పైండి నిర్ణయించుకొని యివ్వవలసినది లేదని తిరుగా వర్తమానం అంపించగా ఆమాట లకు కాటమరాజు కరి ఆవుల రాజు అనేవారు వుభయులు ఆమోదించి ఆ ప్రకా రం నిర్ణయించుకుని వొడంబడికె - యిచ్చి గోగణము అంతా నెల్లూరి సీమకు

తోలించి సంరక్షణ చేసుకుంటూ మందలో పుట్టిన కోడె దూడలన్నీ నెల్లూరి రాజుకు యిచ్చి ఆవులు మాత్రము తమ స్వాధీనములో వుంచుకొని వుండిరి. ఈ ప్రకారం కొన్నిదినములు జరిగిన తరువాతను నెల్లూరి సీమలోను మహత్తు అయిన క్షామం వచ్చి వర్షం లేక పచ్చికపట్లు యెండిపోయి అరణ్యముల యందున్ను కసవు లేక కాటమరాజు వారి గోసంరక్షణ అయ్యేది బహుప్రయాల సము కాగా నెల్లూరి సీమతో కపిల భావుల ఆసరాను యేరుల ఆసరాను యెక్కడెక్కడ ఆకరం చేసిన పైరువుండగా కాటమరాజు వారు గోగణమును ఆపైరులకు తోలుకపోయి పొలాలు మేపినారు. అందువల్ల నెల్లూరి నల్లసిద్ధదేవ చోళమహా రాజుల వారికిన్ని కాటమరాజు వారికిన్ని విరోధం పుట్టి కాటమరాజు వారు తమ గోగణమును ఆదివరకు మందలోవున్న కోడెదూడలు సహా మళ్ళించుకొని నెల్లూరి సీమ విడచి పట్టపురావికిన్ని పినాకినీ నదికిన్ని వుత్తర భాగమందుల పైన ప్రాసిన పర్వత ప్రదేశముకు లేచి వస్తూవుండగా ఆమందలలో విస్తరించి కోడెదూడలు వుండినవి గనుకను వాటిని మళ్ళించుకు పోగలందులకు నెల్లూరి సిద్ధదేవ చోళమహారాజువారి తట్టునుంచి కొంత పొంజువచ్చి అడ్డగించుకుంటే నిలువక గహించేసి కాటమరాజు కరి ఆవులరాజు వుభయులు గోగణముతో కూడా వచ్చి స్వస్థళమందు ప్రవేశించినారు. తరువాత నెల్లూరి సిద్ధదేవ చోళరాజుల వారి తరపునుంచి వారివద్దవుండే రణతిక్కన అనే ఆయనను కొంత సైన్యమునుకూర్చి కాటంరాజు వారి మీద యుద్ధమునకు అంపించగా వచ్చి పట్టపురావి అనే గ్రామానికి యీశాన్య భాగమున పరుగు దూరమున పినాకినీ నదికి వుత్తర భాగమందు సోమశిల అనే పట్నము నెల్లూరి సీమలోనికి అడకమై వుండేది. అక్కడ రణతిక్కనకున్ను కాటమరాజు కరి ఆవుల రాజులనే యాదవ రాజులు వుభయులుకున్ను చాలా యుద్ధము అయినది. (ఇక్కడ నుంచి రణతిక్కన అపజయము పొందిన వృత్తాంతము). ఖడ్గతిక్కన తిరుగా సైన్యమును గూర్చుకుని బయలు వెళ్ళి యుద్ధ సన్నద్ధుడై రాగాను కాటమరాజు, కరి ఆవులరాజు వుభయులు యీ వర్తమానం విని వారున్ను యుద్ధ సన్నద్ధులై వచ్చిరి. వుభయులకున్ను సోమశిల పట్నము వద్ద పినాకినీ నదీ తీరమున యుద్ధ ప్రసక్తికాంగా కాటమరాజు వారి సైన్యమున్నున్ను మరిన్ని వారికి సహాయంగా వచ్చిన చల్లా వారిని కూడా విరగ బొడిచి సోమ్మశిల పట్నము -గడచి- పట్టపుర్తావి అనే గ్రామముకు హమీప్యం వుత్తర భాగమందు పినాకినీ - నదీతీర - పర్యంతమున్ను

తిక్కన అనే ఆయన వెనుదగిలి పొడుస్తూ రాగాను అంతట తిక్కనకు దైవ బలం చాలక పోయినది గనుక ఆతన్ని కాటమరాజువారు తలకోసినారు.....

"తిక్కన కాటమరాజు గార్లకు యుద్ధమై తిక్కన పరలోక గతుడైన స్థళము యిప్పుడు పట్టపురాయి గ్రామానకు తూర్పుభాగమందున పినాకినీ నదీ తీరమందున పూర్వమందు పరశురామ దేవరకు నందన చక్రవర్తి ప్రతిష్ఠ చేసిన స్థళము. అది యిప్పుడు స్థళజ్ఞులు ఆ జాగాపేరు తిక్కన పాడు అని చెప్పుకుంటూ వున్నారు. ఆ స్థళమందు వఖరాయి మీద గుర్రమును అందుపైన వఖసవార్ను చెక్కివున్నది. అది తిక్కన మంత్రి ప్రతిమె అని స్థళజ్ఞులు వాడుకుంటూ వున్నారు''

—: o :—

అనుబంధము VI (iv)

ఖడ్గతిక్కనను గూర్చిన చాటు పద్యములు

(కి. శే. చిలుకూరి వీరభద్రరావుకారి 'తిక్కన సోమయాజి' గ్రంథమునుండి)

యుద్ధమున పరాజితుడై తిక్కన పారివచ్చుటను గాంచి వీరపత్నియైన జానమ్మ స్త్రీలకుంచినట్లుగా రహస్య స్థలమున నీళ్ళ బిందెనుంచి, దానికి నులక మంచమును చాటుపెట్టి దానిమీద పసుపు ముద్దనుంచినది. తనభార్య చెయ్యమును చూచి తిక్కన ఖేదపడుచుండగా జానమ్మ భర్తనుగాంచి యెక్కసములాడినది:

క. "పగఱకు వెన్నిచ్చినచో
నగరే నిను మగతనంపు నాయకు లెందున్
ముగు రాడువార మైతిమి
వగపేటికి జలకమాడ వచ్చిన చోటన్."

వీరమాతయైన ప్రోలమ్మ తిక్కనకు అన్నమున విరిగిన పాలుపోసి పరిహాసముగా నిట్లనినది:-

క. "అసదృశముగ నరివీరుల
బస మీఱగ గెలువలేక పందక్రియన్ నీ
వసి వైచి విఱిగి వచ్చిన
బసులున్విఱిగినవి తిక్క! పాలున్విఱిగెన్॥"

తిక్కన మరణవార్తను వినిన బంధుమిత్రాదులు పురజనులు ఆతనిని పరిహసించి అపచారము చేసినందులకు పశ్చాత్తాపులై పరిపరి-విధముల విలపించిరి:-

ఉ. "వెన్నెల లేని రాత్రియు, రవిప్రభలేని దినంబు, నీరులే
కున్న సరోవరంబు, కడునొప్పగు దీపములేని యిల్లునై,
విన్నదనంబు నొందె మన విక్రమ సింహపురంబు జూడగా
బున్నమ చంద్రుబోలు మన ప్రోలమ తిక్కనలేమి నక్కటా!"

—:o:—

అనుబంధము VI (v)

సిద్ధవటము కైఫీయతు - ఆవులపరుపు

"కాటమరాజు వారి సైన్యంలో హతశేషులైన యాదవులు యుద్ధరంగమందు తమతో కూడా నిలిచి శత్రువులను హతం చేసిన వారియొక్క రూపములు శిలలపైన చెక్కించి [ri*] వీరులు అనే ప్రతిమలు తాలూకు మజుకూరు 'సగిలిపాయకట్టు' మొంజే కుంభగిరి అనే గ్రామములోను వున్నవి. ఇదిగాక యుద్ధరంగమున ప్రాణములు వదలి సద్గతిని పొందిన గోగణముల యొక్క శిరస్సులు శృంగములతో కూడా తీసుకవచ్చి వాటికి పసుపురాచి నిత్యసాంబ్రాణి ధూపములు యిచ్చి యిండ్లలో వుంచుకొని.—యిదిగాక గోవుల ఆకృతిగా శిలల పైని చెక్కించి అవిన్ని వఖస్తళమందు వుంచి పూజలు చేస్తున్నారు. ఆ శిలలు వుంచిన స్తళానకు జనులు ఆవులమాలె అని చెప్పుకుంటున్నారు. ఆ ఆవులమాలె వద్ద పైని చెప్పిన యాదవులు ప్రతిసంవత్సరమున్ను తాళ మేళములు పంబజోళ్ళు వీరతాళ్లు జమిడికెలు వురవన షద్దెళలు-యీ వాద్యములతో సంభ్రమం (సంబరం) చేస్తున్నారు. ఈ సంభ్రమానకు వారి సంబంధీకులైన వారున్ను వారు కట్టించిన ఆవులమాలెయందు అభిమానం గలవారున్ను యెంత యెంత దూరంలో వున్నాగాని వారిని కాటమరాజు గారి పాంగెస్తులని వాడుతున్నారు. ఆలాగంటి పాంగ్యస్తులు అయిన వారికి పసుపు గుడ్డను అక్షతలు కట్టి సంభ్రమం చేసే దినం నిర్ణయం చెప్పి పంపించీ వార్ని పిల్వానంపించి అందరు గుంపు గూడి ఆవులమాలె వద్ద సంభ్రమం చేసేటప్పుడు పాంగ్యస్తులు అయిన వారిలో వారి వారికి తానకములు అనే నిర్ణయం కలదు. తానకమనగా యేమంటే వెల్ల యెద్దు తానకం, బొల్లెద్దు తానకం, బోడి యెద్దు తానకం, కరెద్దు తానకం, పైయెద్దు తానకం—యీ ప్రకారం అనేక తానకములు అనే నిర్ణయం కలదు. తానక సొజ్ఞ యేమంటే వెల్లెద్దు తానకం వాడు ఆవులమాలె వద్దికి వచ్చి నిలిచి వున్నప్పుడు పంబకారు అంటే పంబజోడు వాయించే వాడు వెల్లెద్దు పరాక్రమం దలచి ఆ ఆవుమేయుట నీరు త్రాగుట గంతు వేయుట అక్కడక్కడ దిరుగుటతుదను యుద్ధరంగములో చేసిన పరాక్రమము సహాగా పొగడితే అతానకం అను

సరించి వుండేవానికి శివం వచ్చేది కలదు. యీ ప్రకారం కొంతసేపు తానకములు పాడిన తరువాత కాటమరాజు వారి పరాక్రమమున్ను సుద్దులు అని పాడేది కలదు. యీ సంభ్రమములోను యిండ్లవద్దవుండే శృంగ సహితములైన గోశిరస్సులు తెచ్చి మాలెలో వుంచేది కలదు. అందుకు శనగలు పెసలు నానవేసి శిలపైని వుండే ఆవుల ప్రతిమల కున్ను దేవరావులు అనే గోశిరస్సులకున్ను నైవేద్యం చెల్లించి ఆ పణ్యారం ప్రబదికివున్న గోవులకు తినిపించేది కలదు. ఈ సంభ్రమం (సంబరం) పేరు ఆవులపరుపు అని వాడుకునేవారు."

—:o:—

కంసుడు కథ

[విష్ణు భాగవతము]

ఇష్టదేవతా ప్రార్థనము

క. శ్రీరామ రామ యనుచును
ఏ మానవుడైనగాని యేర్పడ మదిలో
ఆ రామ విభుని దలచిన
కారాకులు డుల్లునట్లు కర్మము డుల్లున్;

క. హరి దలచిన సిరి గల్లును
హరినామ స్మరణచేత ఆపద లణుగున్
హరియన్న పాయు పాపము
హరినంత్యము నందలచిన హరిపురి గల్గున్;

శ్రీరమ్య వత్సలుడు[1] పదహారువేల గోపశ్రీల గూడి
ప్రశితవత్సలుండు విదితంబుగా బూవి[3] విహరించువాడు
వారుజనేత్రుండు వనజ గాత్రుండు సొరది నేలిపుడు దాసులు
సౌందర్య వరమూ ర్తి శాష్వతకీ ర్తి ప్రబోచువేలు
కందర్ప జనుకుండు కనకాంబరుండు శ్రీకరంబగువాని శిరిగల వాణి[4]
సురవంద్య విహితుండు సుభ జోకు ప్రశితులకు సుభమిచ్చు వాణి
సమేతుండు నాడు వరంబిచ్చునను దాసుగాను
కరుణాంత రంగుండు కలుష చేకుని కృష్ణుని చెన్నందదలచి
బంగుండు పరికింప శ్రీవిష్ణు భాగావతంబు
లీల జగంబుల నేలినట్టి గనుడు క్రమమొప్ప వ్యాపదగా కావింతు
పాలమున్నిటిలో ప్రెవళించు వాడు[2] వినుడా

---

1. 'శ్రీరమ్యవతుండు' 2. పనళించువాడు 3. భువి 4. వాని

శ్రీ నీలకంఠుండు శిద్ధవర్నుండు
ఘనుడు విద్యల గుర్వు
గణపతిందలచి
చవతి దివసము గంగ చవితో
పుత్రుండు
సభలెన్న విఘ్నస్వామికి మ్రొక్కి
తాత యాగముకేగి తాతలమనగ
తాతను తమ్ముని తలద్రుంచినావు
యగ్గున దక్షుని యగ్నంబులోనిధను
విఘ్నంబు చేసిన విఘ్నేశ్వరుండు
గండ్రచెరుకులు చప్పిడి వుండ్రముల్
మెసగి

తండ్రి పెండ్లికి నడిచి తండ్రికి
మ్రొక్కి
మీసంబుగల యట్టి మూషకమునెక్కి
శేషుని బొజ్జను చేర్చిన దేవ!
చెతుర్ముఖుని సతి శారద దేవికి
సాష్టాంగము మ్రొక్కి సన్నుతి చేసి
హరి హర బ్రహ్మాదుల అఖిల దేవతుల
చరణముల్ పూజించి కవి జనులకు
మ్రొక్కి

కవి వంశాదికము

శిరి వరుల దయ కన్య శిరుల
గోత్రుండు
వారధి కనకబండి వంశవర్ధనుండు
కొండయ్య నందనుండు కుల
పావనుండు
అండజముఘజయ్య హరిశావ గోరె
వేయు సిరసులు రెండువేల
జింహ్వాలుగల
ఆదిశేషువు హరిని కొనియాడంగ
లేడు
తప్పులు యెన్నైన హరిదలచిన
యపుడె
వప్పితం బన్నది వక్కటె యెరిగి

దురితములెన్నైన తుదబాయు
ననుచు
గోపాలకృష్ణమ్మ గురుతొక్కటెరిగి
నేరక చెప్పిన నేరంబులన్ని
హరి తనకు హితవన్న ఆవార్త
వినియు
నేర్చి చక్కగ బలుక నేరక నేను
హరి మరుగు జొచ్చి నే ఆనతిచ్చదను
పిన్నవారరు సకల విభవమై
యుండుడి
ధనధాన్యులై ఆచంద్ర
తారార్కముగను
శ్రీ ఆదివిష్ణువు జన్మంబు లెన్న

---

౬. సవతి

ఆదిమి బ్రహ్మకు అలవిగా దిపుడు అఖిల పాపక్షయము హరియుని
కొద్దిగ నాకృతి కొనియాడి మ్రొక్కి భజన
భక్తులకు అమృతము భాగవతమనగ విష్ణుడే కృష్ణుడు యీ కథ వినుడి:

రాక్షసులు తనకు భారముగా నున్నారని భూదేవి బ్రహ్మతో మొర పెట్టుకొనుట

అసుర లందరు రాజులై అవనిలో కట కటా! అన్నిటికి కర్తవు నీవు
బుట్టి తనదెస తనబర్వు తన ఆపదెల్ల
చేసేటి దోషములు ఛేదింప లేక విని రక్షింపకున్న వేగుదు కడకు
భూదేవి వోర్వలేకపుడు బుద్ధి క్ష్మంగింతు ధరయల్ల కూలు లోకంబు
చింతించి ముందర దెలశి నామొర ఆలకించు''
బాధలచే అలశి భారంబు వలశి శారద పతియైన బ్రంహ్మ కరుణించి
రక్కసుల మోయను వెక్కసం ''ధరణి! లోకాలకును తల్లివి నీవు
బనుచు నీకేమి బరువాయ నిజమాడవమ్మ!
వెక్కసుల మోయను కక్కసమై పర్వతంబులు గిరులు పక్షులు
తనకు వృక్షములు
తన ఆపద కొరకు తరుణి రూపమున బరువై వున్నార బ్రంహ్మరుదాదులు
కసుగొన యా బ్రంహ్మ సప్తసాగరములు సకల మునిరుషులు
కడకునేతెంచి యంత బరువయిరి నీకు యెరిగింప
బ్రంహ్మతో భూలక్ష్మి భాషించ వమ్మ!
దొణగె: యవ్వార యోగమో యెరిగింపు''
''చెతుర్ముఖముల బ్రంహ్మ! మనిన
శారదాపతివి; ''బ్రంహ్మ! విను, వీరు తనకు
భూతలంబున నాభిని పుట్టినస్వామి; బరువు గారయ్యె
హంసవాహన సకల ఆదర్వు నీవు యిమ్మహి వీరంత యిష్టమే తనకు
నిముషంబు తనమొర నిలచి బరువుగాదు వీరిమొయ్యె భారమే
పాలించు తనకు
పుట్టింప రక్షింప భువన భువనములు

బరువెల్ల చెప్పేను బ్రహ్మ! యిటు వినుమ
పుణ్యాత్ములచాల పుట్టించక నిట్లు
కణగి పుట్టిస్తివి పాపఖర్ముల చాల
బాణాసుర నరక పౌండ్రక వాసుల
అరక్షణము మోయలేను భేదింపకున్న
కంసుడు మహాగర్వ కాలయముడు నాకు
సముషంబులో వాని నిర్జింపవలయు
బకుడను రాక్షస ప్రలంబుడను వాడు
వకనాడు నేమొయ్య వాపలేనయ్య
దనబరువు ధేనుకాసుర దంత వక్త్రిండు
విని శాల్యుడు మురదైత్య వీరదానవులు
పుట్టిరి రాక్షసులు భూపారమందు
చేటుకు పాపములు శేయు చున్నారు
భూపారమున య.....
పాపాత్ములమ్రోవ బరువాయ తనకు
అసుర లందరిని హతా హతముశేయు
దెసపాప''మని బ్రహ్మ దేవునికి మ్రొక్కె

రాక్షసులను వధింపుమని బ్రహ్మాది దేవతలు విష్ణుమూర్తిని ప్రార్థించుట

అనిన భూలక్ష్మితో యా బ్రహ్మ బలికె:
''వశము గాదు వారిని వధియింప తనకు
మసలుచు వారిని మదమణచు విష్ణు
చింత నీకేటికి? క్షితికాంత! యింత
యీ పనిగాజేతు విష్ణుకు విన్నవింతు''
కనుగొని యా బ్రహ్మ ఘనుడు తా బలికె
అని దేవతలు బ్రహ్మ దేవుడు గూడి
వేవేగ నందరు విష్ణుపురి కరిగి
భగవంతు కనుగొని ప్రణమిల్లి మ్రొక్కి
పొగడి స్తుతియించిరి పుండరీకాక్షుని:
''పరబ్రహ్మమైనట్టి పద్మనాభుండ!
పరికింపు ఆపద బాంధవుడవు నీవు
హరి హర ముకుంద! ఆది దేవేశ!
గరుడ వాహన! కరివరద! కారుణ్యమూర్తి!
లోక కంటకుల గూల్చి లోకముల్నిలుప
నీకు చెల్లునుగాక నిర్జరుల కొశమె!
వేదముల కొరకై వెదకి సోమకుని
వాదణచి చంపిన వనజ నాభుండ!
సురలు అంబుధి తరచి సుడి కృంగినాను

ధర కూర్మమై మ్రోచిన దాతవు నీవు
కోపించి హిరణ్యాక్షు కొట్టి చీగిన
యట్టి
దాపైన వరహావతారుడవు నీవు
కరుణించు ప్లవ్లోదు గాచిన తండ్రి!
వడుగవై బలిని వసుధదాన మడిగి
అడుగున పాతాళము కణచిన దేవ!
వికశించు కార్తావీర్యార్జుని బట్టి
పరశురాముడవై బాహులు ద్రుంచితివి
రామావతారమున రావణు గూల్చి
క్షేమంబుగై కొన్న శరణాగతుండ!
ఔతారమున దుష్టుల హతమణచిన
స్వామి!
నీవుండగాను మరి నిలచి రాక్షసులలు
బలియులై భూమేలి బాధ పెట్టగను
యిల యిసికి వేసారితిమి యిందరి
చాత
స్వామి! యీ రాక్షసుల
సమయించు'' మనిన

విష్ణువు యాదవకులమున కృష్ణావతారమెత్త నిశ్చయించుట

తెలసి విష్ణు బ్రహ్మదేవుని బిలచి:
''వాలాయము(గ యాదవకులమ)ందు
శూరసేను మహారాజుకు
సుందరియైన
మారుష యెనియేటి మగువకు నీవు
వసుదేవుడవై పుట్టు వారి గర్భమున
దేవకుడను రాజుకు దేవకి యనుపేర
కోరి కారదాంబను ... .
తన గర్భమునందు నాభిపుట్టితివి
నీ గర్భమునందు నేడు జన్మింతు
నాడు నీకు తండ్రినై నదులు నిధులు
సాక్షిగా
నేడు నాకు తండ్రివై నేజెప్పినటుల
... ... గర్భమున
కృష్ణావతారమై కీర్తి జన్మింతు
సురలు గోపాల్కులు సురకాంతలు
గోపికాస్త్రీలు
యరగకుండ బుట్టించు యాదవులు
గాను
వేదములు ధేన్వలుగా వెలయ
బుట్టించు
... ... వెలయ బుట్టించు
శివుడు నీవు నే పడిమారి సిద్ధంబు
గాను
కొట్టి యా రాక్షస కోట్ల నణగింతును
పరమ రహస్యమిది''యని బ్రహ్మ
కెరిగింప
సరగున భూదేవి సమ్ముఖాన నిలచి

.... అందరు జనిరి వసుదేవుడై పుట్టి వసుమతి మీద
కమల సంభవుడన్ని క్రమములచాత రశికుడుయైనట్టి రాజు గర్భమున
అమరులు యాదవులై పుట్టిరపుడు శారద దేవకై జన్మించ నపుడు
ఘనవేదములు గోగణములై పుట్టె
ఆనో వేగమున బ్రంహ్మ అతడు
పడిమారి

కంసుడు దేవకిని వసుదేవునకిచ్చి వివాహము చేయుట

గారవమున బెంచ కంసుడు చెల్లెలిని మించి మ్రోవగాను మేదినీశ్వరుండు
తెలివైన చక్కని దేవకీ దేవిని పరివార మిరువంక కలసి కొల్వంగ
చలగి యా వసుదేవునికిచ్చి ధరణీశు కంసుండు
చేశిరి పెండ్లి తగువేట్కతోను
వసుదేవునకు పదియేడుగురు వసుదేవు దేవకి వైభవంబులను
వనితలు ముందు పశిడి రథమెక్కించి ప్రఖ్యాతిగాను
యసగ దేవకితోను యేడ్గురు సతులు రథము కంసుడు తోల రాజితంబుగను
మరిదికి చెల్లెలికి మణిభూషణాలు మధురాపురిలోన మరదిని చెల్లెలిని
ఆరుదైన సొమ్ములు ఆభరణములు పదివేల విధముల పట్న మేగించ
ఆర్థములు గోవులు అరణంబులిచ్చి ముదమున దేవతలు ముచ్చట పడగ
చీని చీనాంబరములు చీరె రవికెలును భోరు కలుగంగ సకల
వనితలు అనియేక వస్తువులు నిచ్చి భోగములతోను
పంచమవాయిద్యములు పరిపరిగతుల సకల సన్నాహముతో సఖియ నేగించ

దేవకి అష్టమ గర్భమున జన్మించువాడు కంసుని వధించునని ఆకాశవాణి పలుకుట

అప్పుడు విష్ణుమాయల నాకాశవాణి పలికెను దివినుండి బ్రంహ్మాండ
చెప్పి చేసిన పని శంఖలేదనుచు మదుర

"వోరోరి కంసుడ! వోరి సఖియకు యనమండ్రుగురు మొగ
రక్కసుడ! సంతాన ఫలము
వోరి దూరము చూడు వుండనేరవు పరగ యేడ్గురు నీకు పగవారుగారు
నీవు ఆర్గురు నీ చాత హతము గాగలరు
కంసుడ: ముందు కానకున్నావు పరిణాన యిద్దరు బ్రతకనున్నారు
వసుధీశ: ఆకాశవాణిని నేను కాంతకు యెనిమిదో గర్భంబునందు
చెల్లెలిని పెండ్లి చేశితివిపుడు అత్తమామను చంపే అధికుండు
చెల్లెలి గర్భాన జన్మించు నొకడు బుట్టు
యెనిమిదోవాడు నిన్ను యేపడగించు నిన్ను సంహ్వారించు నిజము
చెల్లుదువు ముందరి చేదెరిగియుండు నామాట"
ఘనుడు మేనమామ గండాన బుట్టి అనియిట్లు ఆకాశవాణి బలికి
నిన్ను సంహ్వారించు నిజము నామాట అదృశ్యమాయ

కంసుడు తన చెల్లెలిని నరుకబోవుట

అన విని కంసుండు అదరిపడి వుండనేల దేవకి ప్రాణము
బెదరి వుంచ నే వెరతు
గుండె చదరి కడుపు గుభులణచి చచ్చేంత కలగంటి సర్వధా యిపుడు
లేచి హెచ్చరికె ముందర మేలుకోవలెను"
పొడవు తేరున నుండి పుడమిపై ఝుడిశి ఖడ్గము దూశి ఝుశిపించి
దుమికె: కదశి
"పరివార వీరులార: ప్రధానులార: వడిశి చెల్లెలి గొప్ప వురవడి బట్టి
వీరు వారనకుండ వింటిరే మీరు సిరసు తెగవేతునని చేముష్టి పూనె
వాలాయముగ ఆకాశవాణి యిట్లనగ చేరి నరుకగ 'అన్నా' యని
చాలదు ధైర్యంబు చాడి జెప్పంగ రెండు చేతులు బట్టి
చెల్లెలిని పెండ్లి శాయంగ నేల: దేవకి కస్తిపడి దెసపడి మ్రొక్కె
చెల్లెలికి కొమాళ్ళు జన్మించనేల: "రావే అన్నా: మొగరాజు నీవు
గండాన బుట్టనేలి: తనను డాయ చెల్లెలిని గాని పగదానిగాను
ఖండించనేల: న్యాయమా చెల్లెలిని నరకంగ నీకు

ఆడబడుచు మీద ఆయుధము చాప
తోడబుట్టిన తోడు దోషమెోయన్న!
సాటి రాజునుగాను సహిదోడ నీకు
మాట చెప్పెద అన్న: నామనవి
వినుమ
చెల్లెండ్ల పెండ్లిండ్లు చేశేటి అన్నలు
చాల సొమ్ములు యిచ్చి సంతోష
పరచి
అర్థములు గోవులు అరణంబులిచ్చి
చిత్తగించి పట్టుచీరె రవికెలును
కన్నుల చల్లగ జూచి కట్నాలు
యిచ్చి
వేడుకపడి అన్నలు వేగ చెల్లెండ్ల

అత్తవారిండ్లకు అంపంగ వారు
తెలియదా చప్పంగ నీ వెరుగవ
అన్న:
యంత దయలేదు అన్న: యేమి
శేయుదును
ఆకాశవాణి మాటలు అవి
నిజము గావు
నీకు మ్రొక్కెద అన్న: నిజము
నామాట
మాను చంపక అన్న! మముజూడు
అన్న:
చేపట్టు అన్నా:"యని రెండు
చేతులెత్తి మ్రొక్కె

తనకు పుట్టిన పిల్ల లనిత్తునని వసుదేవుడు కంసునికి వాగ్దానము చేయుట

దేవకి ఆపద వసుదేవుడు జూచి
తా వచ్చి కంసునితో దయ బుట్ట
బలికె
పెండ్లికూతురి జూచి ప్రేమతో
విభుడు
"మండలాపతి: బావ: నా మనవి
వినుమ
యిచ్చి పెండ్లిచేసి యింతలోపలను
వచ్చింపగా నరుక వద్దె వోబావ:
తలశాస రాలదు తల్లిదండ్రి బాయదు
పోలులో యిటువంటి బోర్లెంబులేల?
చేతి కంఖణము బావ! చాతయున్నాది

భక్తి లేదా నొప్టి భాషికము చూడు
కట్టిన భాషికము కంఖణము తోను
కొట్టి చంపుదురె పెండ్లి కూతురునిట్లు
అందరు వినగ బలికె ఆకాశవాణి
అందుకు భయపడకు అనుమాన
ముంచకు
వుర్వీశ! క్షేమాన వుండవలె నీవు
పరిణాన బ్రతకవలె బావరో మేము
వసుధీశ! మేము పగవారము గాము
వేసారి తముచంప విహితంబుగాదు
తమకుగల పుత్రులు(తప్పక యిత్తు)

(బ్రతుక వలదు బావ) పగ వారు అయితే
చక్కగా నరుకు బాలల చంపవద్దనము
పుట్టిన బాలల పూని నీకిత్తు
వద్దనము చంపుకో వకరిని చిక్కకుండ
నీకు పగవారు అయితే వారు తనకేల?
తనకుగల కుమార్ళ తప్పక నిత్తు
మనవి విను'' మని మ్రొక్కెను
మరది వసుదేవు.

మరది చెప్పిన మాట తన మనసుకు వచ్చి
మరిదిని చెల్లెలిని మధురలో నుంచ
కొడవండ్ల అంతేశి కోరదానవుల
చుట్టు కావలి బెట్టి శూరుల నపుడు
ఝుడిశి కావలి బెట్టి జతనమని చెప్పె
గుట గుటమని యేటి గుడ్డ
దైత్యులను
పెట్టె కావలి వుంచ భువి పాతకుండు

దేవకి గర్భవతియగుట

కేళికా గృహములో కలశిరిద్దరును
మరియును సంసార మార్గంబు జరుప
కాంతకు తొలిచూలు గర్భంబు నిలిచె
పలు బలచ బారెను పణితి ద్రేహంబు
తెల్లనై మొక కళల్ దీప్తి చేనొందె
వాకరలు మెండాయ వాంఛలు గోరె
వానీట చేనోట వరుదలై పారె
యేవేళ పులుచుకై యింతితాగోరు
మందమాయను నడుము మనుసు మంటిపై బారె
వదనంబు వడిలెను వాచవులు గోరె
వేడి త్రాగిన కడుపు వింతలై యుండు

పైయ్యద పైకొంగు పైట నిల్వదును
రొమ్మున సకుదు బుట్టు రోజు నా సఖియకు
సద్దికూడు గోరు పులిచల్ల గోరు
బాలకు అంతట ప్రబల గర్భంబు
వెక్కసంబై కడుపు వికసించునాభి
కాళ్లు చేతులు నొచ్చు గడియ నడిచినను
అంతకంతకు నిద్ర అతిశయమై వచ్చె
మీగాళ్లు పైవాసె మిసమిస మనెను
ముదము దీపింపగా మూడవ నెలను
సుదతికి నొక కొంత చూలు యేర్పడెను
నడుము గొప్పదై పెద్ద నడుపులు నడిచ

పడతికి చెక్కిళ్లు పలు బలుచ వారె నెలకొని తొమ్మిది నెలలు నిండినను
నాతి తా వైఖరి నారొవ నెలను పొలతి దేవకి దండి నొప్పుల ఖడల
నాతికి చనుమొనలు నల్లనై యుండె ధృతకీర్తిమంతుడు తొలుత
యిరువంద దేవకికి యెనిమిదో నెలను జన్మించె
ఆరయ లోపలి శిశువు అటునిటు
బొర్లె

పుట్టిన బిడ్డను వసుదేవుడు కంసుని కప్పగించుట

వానిపై గడిగి పట్టు వస్త్రమున భామను చంపంగ అడ్డుపడి మనవి
బొదిగి చెప్పితిని
అనోవేగమున వసుదేవు ప్రీతి లేక తాముగన్న బిడ్డలందరిని
ఆడి తప్పకను యిత్తునని పల్కితిని యిదుగోను
ముందుగా గలిగిన మోహంపుసుతుని శిశువు
బంధిగములో నెత్తుక బావకదకేగి చంపుకో నుంచుకో తొలుత
వసుదేవుడు కంసుని వద్దికి తెచ్చి తానన్నమాట
కసి గందును చూపి "కంసుడ! సత్యంబు దప్పక వప్పగించితి" నని
వినుమ కొంపోయి కంసుని కొల్వులో నుంచె
నమ్మిక నీ చెల్లెలిని నరికేటి వేళ

కంసుడు మంత్రులతో నాలోచించుట

కన్నులు దెరవని నెత్తురు కందును వీర పరివారమా! విప్రపుంగవు
జూచి లార!
తనకు తా వెరగంది దయవచ్చి పలికె సరి సమానము తనకు సాటైనవార!
"మంత్రి వర్గమా! బుద్ధిమంతులు ప్రజలార! దుర్గాధిపతులార! వినుడి
మీరు నిజముగ వసుదేవు నిలిపె సత్యంబు
సంతత పుణ్యులు చనువరులు ముందుమేర పలికిన నెత్తురు ముద్దను
దొరలు తెచ్చి

ముందరనుంచె పుత్ర మోహము లేక
కన్న కొమారునిదెచ్చి ఖండింపు
మనుచు
చిన్నిబాలుని తన చేతికి నిచ్చె
యితనిదే సత్యంబు యితనిదే కీర్తి
యితడె సాహసఘనుడు యిందరు
వినుడి
వధియింతునా వద్దా వాపోవు వీని
మదిలోన నొక కొంత మమత
బుట్టినది''
అనిన ఆస్థానము వారందరు లేచి
''వినుకంసభూపాల!
విన్నవించదము

ఆకాశవాణి పల్కులు అవి కల్ల
లనరాదు
వెక్కసుడైపుట్టు యెనిమిదోవాడు
నీగండమున బుట్టు నిజము
మా మాట
వెరచి పలుకముగాని వీనికి పనిలేదు
పగవాని చంపవలె నీపగ దీరవలయు
పగలేని బాలల పాపంబు చంప''
అనుచు వుపకారపు మాటలు
ఆడి రొకకొంత

మొదటి ఏడ్గురి సుతులను చంపనని కంసుడు వసుదేవునకు వాగ్దానము చేయుట

కంసుడు వినితాను కరుణించి పిలచి
రమ్మని వసుదేవరాజు కిట్లనియె:
''ఆపదవేళ నీవు ఆడినమాటలు
తప్పవైతివి వసుదేవ!
మహా తగువరివి నీవు
వీని దొర్లబెంచుకో విను వసుదేవ!
కన్న యేడ్గురిని బెంచుకో
కపటంబు వుంచ
యేడ్గురిని బెంచుకో యెనిమిదోవాని

కడాసారివానిదే ఖండించివేతు
గండడట వాడును గండమట తనకు
కొడుకును గని తెమ్మ కొట్టివేశదను
శిశువును తిరగనిచ్చి
నీచిత్తమందుంచి
పోషించి పెంచుకో పో''మ్మని అంపె
కొడుకు నెత్తుకొని వచ్చి కోమలిని
గలశ

దేవకికి ఆర్గురు కొడుకులు పుట్టి పెరుగుట

కడ గెలచి పులినోటి ఖండ వూడినట్లు భారంబు గడిచనని బహు విధంబులను

కోర్కె-తో తొలుచూరు కొడుకును బెంచగాను
యాటేట వొకరొకరు యనయంగ గలిగిరి
పుట్టిరి ఆర్గురు పొలతి దేవకికి
ఆర్గురు కుమాళ్ళకు అధికులపేర్లు
పేరుపేరు వరుసలపేరు బెట్టుకొనిరి
ధృతకీర్తిమంతుడు కొడుకు తొలుచూరు
మలుచూరి పుత్రుండు మాల్యుడనువాడు
బాలార్క-శేనుండు భద్రశేనుండు
చక్క-ని రుజుయుండు సముద్రుడనువాడు
యెక్క-వగ ఆర్గురు యింతి కుమాళ్ళు
దేవకి గన్నట్టి దివ్యరత్నములు
సరమున బెరిగిరి సకలభోగముల
రత్నఖచితమైన రావిరేఖలను

పుత్తడికంబెలు పులిగోళ్ళు మెడల
అందెలు గజ్జెలు హస్తకడియములు
కుందనపు మెడనూలు ముద్దుటుంగరములు
భూషణంబులతోను భోగములచాత
వాశిగ బెరిగిరి మామవద్ద బాయక
మేనమామను గలశి మెలగిరల్లుండ్లు
చనువున కంసుని చదరెక్క-యాడ
కంసుని తొడలపై గారవించగను
హంసలవలె అల్లుండ్లు ఆటతమి నుండంగ
తనయులు యీడేరిరని తల్లిదండ్రులును
మనస్సున వుబ్బుచు మరచి రాపదలు
కొమ్మ తను గన్న ఆర్గురి కొమాళ్ళ జూచి
నమ్మి సంతోషమున నుండె అందరిని జూచి

నారదుడు కంసుని కడకు పచ్చుట

అంతట నారదముని అమరలోకమునననుండి
వర్ణించి కాషాయవస్త్రములుగట్టి
పల్లజడలు మకుటంబు పషిడి జంధ్యంబు
చల్లని యా గోపిచందనము నొదుట
మండలం బెరుగంగ కమండలము బట్టి
విడువక హరికీర్తన వీణె మీటుచును
ఆడుచు పాడుచు అమరలోకమునుండి
పుడమికి డిగ్గి మధురాపురికి నేతెంచె

కనుచూపుమేరను కనిరి నారదుని అక్కర యేమొ మాకది
యెదురుగ బోయి మ్రొక్కి తెల్పు"మనిన
కంసుండు "సరసంబు మెరయ నీ జననంబు
పాదార్చనము చేసి సీదు
అర్ఘ్యపాద్యంబు లిచ్చి మరణంబు దెల్ప సమ్మతి
సింహాసనముపై నిల్పి శావలు చేశ వచ్చినాడ"
వాహిని లోకాల వార్తలు నడిగె ననిన భయమంది యా భోజవిభుడు
మునికంసునికి లోకముచ్చటలు మునినాథు కనుగొని మ్రొక్కి
చెప్పె యిట్లనియె:
అనవిని కంసుడు ఆనందమందె "నలువంద నా జనన ప్రకారంబు
"యిక్కడికి స్వామి! మీరు కలరూపమెల్ల చక్కగ దెల్పు"
వేంచేయుటాకు మనిన

నారదుడు కంసుని జన్మప్రకారంబు చెప్పుట

అనపుడు యోగీంద్రు డతనితో ప్రణుతించి సతిరూపు భావించి
బలికె: పొగడి
"విను కంసభూపాల! చిత్తజుకారికి చిక్కి పోలేక
విన్నవించదను చిత్తంబులు పొంగి చింతించి చూచె
నీరజముఖులతో నినుగన్న తల్లి ఘనుడుగ్రసేనుని కామిని యగుట
పారియాత్రంబనే పర్వతంబునను తనదు మాయాద్రిష్టి తగ
వెలయ వేడుకతోను నిశ్చయించి
విహరింపుచున్న వెస నుగ్రసేనుని వేషంబు దాల్చి
చెలియకు నావేళ చెరుగు మాశినను కుసుమకోమలియన్న కొలనటు జేరి
యువిదలందరిని వకచోట నునిచి నలరు విల్తునికేళి నెలమి భోగింప
కువలయ దళనేత్రి కొలనులోజొచ్చి పట్ట నుంకించిన పంకజనయన
చలరేగి స్నానము సేయుచున్నంత యిట్టట్టు సల్పి నన్నంట రాదనియె
బలుపరాక్రమ కళాపాండిత్యశాలి వెలవెలబోయిన వెలదిని జూచి
రణభీకరుండనే రాక్షసాధిపుడు

''వెలరు పూవులబంతి!
వెలరుల దంతి!
పరికింపగా సతిపతులకు నెందు
మరుని పాదములాన
మరి యంటులేదు
పంతమేటికి అంటుపడిన కానిమ్ము
కంతుబారికి నోర్వకంగిలిమ్మనిన
పొలుపొందు నొకపువ్వు
పొదరింటిలోన
బలిమి పువ్వుల శయ్యపై నంటబట్టి
కలయ నాతని తమి దరగకయున్న
కనుదోయి బిగమూసి గాఢబంధమున
తన రూపమున గ్రమ్మె
ధవళాక్షిగూడి
గజిబిజి గావింప కనులెత్తి చూచి
"క్రూరాత్మ! దుర్మార్గ!
కుటిల దానవుడ!
చేరి నా వ్రతమెల్ల చెరచితివనిన
యా రాక్షసాధిపుడు యతివ నూరార్చి
"కారణమున్నదో కమలాయతాక్షి!
వకపుత్రు డుదయించుచున్నాడు నీకు
సకలలోకాల కసాధ్యుడు వాడు
వానిగొల్తురు రాజవర్యులందరును
వానికి దిక్పతులు
వణకుచుండుదురు'
యని చాల నుతియించి
యతివ నూరార్చి
చనుదెంచె నంతట రాక్షస చక్రవర్తి
కావున రమణికి గర్భంబు నిలచి
నీవు గలిగితివయ్య నిఖిలైకవీర!
దానవేంద్రుండు మీ తల్లియుదక్క
నేనాటి నీ మర్మమెరుగ లెవ్వరును"
అనవిని కంసుడు అప్పుడిట్లనియె:
"మునినాథ! మరణంపు ముచ్చట
దెల్పు"
కలహము ప్రియవాది మునుడు
నారదుడు
కలహమంటే పెండ్లి కలుగునను
వాడు
కలహము తలపెట్టి కదిలిపోవుచును
''వింత వింతలు బాలలు వీరంత
యవరు?
వింతచూడ తనకు వేడుకయ్యాని
వీరి తలిదండ్రి యవ్వరు? యేమి
కావలె నీకు?''
"నారదమున! వినుమ నాచెల్లెలైనట్టి
కోరి దేవకి కన్న కొమాళ్ళు వీరు
ఆర్గు నా మేన అల్లుండ్లు గార?
మరిది వసుదేవుని మమత పుత్రు''
లనగ

దేవకి సుతులందరిని చంపుమని నారదుడు కంసునికి చెప్పుట

కంసుడు చెప్పిన క్రమమంత అంతట నారదుండు అప్పుడిట్లనియె:
వినియు ''యేమి బుద్ధి రాజ! యురగకున్నావు

నీ చెల్లెలి కడుపున జన్మించిన వారు
పల్లదంబున నీకు పగవారు గారె
దేవకి కొమాళ్ళ తెగటార్తురనుచు
ఆ వివరము చెప్పెను ఆకాశవాణి
పలికి నందుకు వీరు పగ నిజంబాయ
చెలిమి చేసిపెంచి చెట్టు గొనుకొంటివి
మరచితివో వళ్ళు మరచివున్నావొ
వెర్రివై వున్నావొ వివరంబు లేక''
అనిన నారదమునికి హస్తములు
మొగిచి
''కన్న యేడ్గురికి తనకు కలహంబు
లేదు
విరసము లేదయ్య వీరికి తనకు
గండ మట యెనిమిదో గర్భంబు
వాడు
హరషమై వున్నారు ఆర్గురు తనకు
యనిమిదోవాడు యెప్పుడు బుట్టునో
కడముట్ట నియ్యను కలిగిన యపుడె
యాదమరువను పుట్టంగ యెనిమిదో
వాని
చిదుపలుగ నరుకుడు చేమరచి
యుండ
పగవాని చంపవలె నాపగ దీరవలయు
తగ వీండ్లకు తనకు పగలేదు
స్వామి!''
కంసుని మాటలకు నారదుడు
కల కల నవ్వి

''భూమీశ! యీ పట్ల బుద్ధి లేదాయ
మతి దప్పెనో వెర్రిమాటలాడేవు
చాతనై తే వంశము క్షయము
శాయ వలెను
అప్పు దీర్చవలెను హరుల పొరి
పూర్చవలెను
అప్పు చిచ్చు పగ హతమణచ కుంటె
చెప్పితి యివి మూడు చేటు
ముందరికి
అన్నలార్గురిని పెంచి అష్టమ గర్భ
మందు
కన్నవారిని చంపంగ కాచేర వీరు?
తల్లి నాపద బెట్టి తమ్ముని చంపంగ
బలము గలవారు నిన్ను బ్రతక
నిచ్చేర?
కలబంద మట్టలు నాల్గు గుమిగూడి
యున్న
యేనుగ వంగదొక్క వెరచును
రాజ!
సకల నేర్పులు దెలసిన మహా
సరసుడవు నీవు
నీకు దెలియని బుద్ధి నిఖిలమున
గలదె?''
అని కంసునికి చెప్పి అరిగె
నారదుండు

కంసుడు వసుదేవుని మభ్యపెట్టి కుమారులను తోడి తెమ్మనుట

నారదుని మాటలు కంసునికి నారసాలాయ
గార దాగిన చాప కైవడి బోలి
గర్భములో చెబెట్టి కలిపి నట్లాయ
గుభులు పుట్టి అడవిలో ప్రొద్దుగ్రూకి నట్లాయ
''అల్లుండ్ల చాతనే హతముగా నేల?
చల్లంబో నారదుడు చెప్పినది నిజము'
అని తలపోయుచు అంతరంగమున
కనిలి వసుదేవుని కడువేగ బిలచి
'రావోయి నా మరడి! రాజ వసుదేవ!
యేవేళ యేకాల మెట్లుండ గలదొ
చదువులు నీ సుతులు సాములు చూడ
హృదయంబు సంతోష ముబ్బుచున్నాది
అనగ నీసుతుల ఆర్గుర్నినిపుడు
వెనువెంట దోబొ్కాని వేవేగ రమ్ము
ఆర్గురికి అరూళ్లు అమరమిచ్చెదను
నార్గురిని తోడితెమ్ము యిది మంచి లగ్గము

మందను వార్కి మహిదానమిత్తు
నందులను తోడితెమ్ము నాకుప్రియ'
మనిన
విని మది వసుదేవు విస్మయ మంది
తన దేవి నగరికి తర్లి వసుదేవు
చదరంగ మాడుచు సకియలను గూడి
వదలక యున్న తమ వనిత కృపజూచి
'మిక్కిలి మనమీద మీయన్న కంసుడు
యక్కిడి దయ బుట్టి యెరుగంగ రాదు
బాయని శత్రువులైన మన బాలులకును
ఆయితమైనట్టి ఆరుగ్రామాలు
యిచ్చెదనన్న నేనిటు వచ్చినాను
మచ్చిక నీసుతుల మగువ నాయంట
పంపిన చేకూడు బోగ బాగ్యములు మనకు
పంపకున్నను ద్రోహ పాత్రంబు తొలుగు'

ఆటలాడుచున్న కొడుకులను దేవకి పిలిపించుట

పతి జెప్పగా విని పణితి వుప్పొంగె
సుతులు మీద ప్రేమ సొంపుదీపింప
వురవులు వుబ్బుచు వుప్పొంగి మేను

తన దేవకిదేవి దాదుల బిలచి
పరువడి సంతోషమున పరగ
నిట్లనియె:

'ఆంగణమణులార! ఆంగడివీథి
చంగలింపుచు బాలలు యే
చెంతనున్నారో
అన్నల దోటొక్కని అతివేగ రారె!'
ఆమాట విని దాదులు
ఆలవేగ్రమునను
వేమారు వెతుకుచు వెలద లడుగుచును
మున్నాది దాదులు ముంగిళ్ళవెంట
కాలిచప్పుడు విని కాంతలడుగుచును
చూచుచు పిలచేరు సుదతులందరును
వీథులు అంగళ్లు వెతుకుచు రాగ
సాదనలు జేయుచు జగదీశు కంసు
వాకిట నుండంగ వార్ని కనుగొనిరి
'వోకేళ గోపాళ! వోయన్నలార!
మీ తల్లి దేవకి మిమ్ము బిలచేని
మా తండ్రి ర'మ్మని
మగువులందరును
పిలిచిన ప్రియముతో పలపల
నవ్వుచు
వెఱదుల వెంటను వేతెంచగాను

తనయులు రాకటకు తల్లితండ్రులు
చూచి
పెనుగొన్న ప్రియముతో పిలిచిన
సుతుల
తల్లిమాటలు విని తనయు లార్గురును
ఘల్లుఘల్లున మొలగంటలు గదుల
గుప్పించి వెగయుచు
కుందెకుందెనుచు
తప్పెనని నవ్వుచు తనిమి వచ్చేటి
కొదమ సింహ్మములవంటి
కొడుకుల చూచి
యెదురేగి దేవకి మెచ్చి నవ్వుచును
'స్వామి! వచ్చితి'రని
సంతోషమునను
కోమలి యుప్పొంగి గొబ్బున నవ్వి
ముద్దుల కొమాళ్ళ జూచి
భుజముల నందుకొని
ముద్దులాడుత వొచ్చి ముదిత
కూర్చుండి

దేవకి కొడుకులను అలంకరించుట

'తరుణులార! బాలలు
దాహముగొన్నారు
వేగ దాహము తేరె! వో
పణుతులార,'
అని చెప్పినను విని అతివెలు వేగ
తేట వృతకములు తెప్పించియిచ్చిరి.

'మెప్పైన బంగారు మేడలకేగి
శిరసులంటను నూనె శీఘ్రమె తేరె'
నురికి దాదులు వేగ నుబ్బుచు బోయి
పాడుచు గిన్నెలు బామలు నూనె
వేట్కతో తెచ్చిరి వేగ శిరసంటి
జలకంబు లాడించి జఘములు దీర్చిరి

జలతారు చీరెలు సన్నవలిపములు దరయించి రత్నాల తాళిచౌకట్లు
గట్టిరి వరచి చక్కదనము వర్ణించసాగె
కరమొప్ప తిలకములు కాంతలు 'వలురాజుతో వీరు వాసవాసుతులొ
దీర్చిరి నలకూబరులో వీరు నా
పట్టు వస్త్రములు పైబార గప్పి చిన్నసుతులొ
అన్నంబు పాయసం ఆవుల పెరుగు వుత్తురాజులో వీరు యీ
అన్నం బోంచేసి ఆస్తములు కడిగి వున్నతంబు
మొల్లలు గందము మొగిలి పుడమి నా గర్భాన పుట్టినారో లేక'
పువ్వులును అని యిట్లు దేవకి ఆశ్చర్యమంది
తల్లి దేవకీదేవి దరియించె రత్న తన ద్రిష్టి కొడుకులుకు తాకెనో
పుత్తళి కంటెలు పులిగోరు మెడన యనుచు
అత్తరు పన్నీరు ఆస్తకడియములు ద్రిష్టి బొట్టును బెట్టి దీవించ తల్లి

దేవకి కొడుకులకు బుద్ధులు చెప్పి దీవించి పంపుట

ఆర్గురి కొమాళ్ళ దేవకీదేవి యే రవుతును యే రాణువును
డాయంగ బిలచి యిస్తూవున్నాడో
'వినరోయి కొమాళ్ళార! దూరపు బూములు కోరవద్దు
వివరంబుగాను కొమాళ్ళార! మీరు
మీ మేనమామ కొలువుకు మీరు లాయాన అశ్వాలు కోరవద్దు
కదిలిపోతువున్నారు కొమాళ్ళార! మీరు
మెచ్చి మీ మేనమామ దూరపు బూములు కోరితిరైన
సీమ బూములిచ్చునో తల్లితండ్రులు మీరు తర్లి పోలేరు
సింహాసనమే యిస్తూవున్నాడో కడుపు సోకము చింత కడతేరలేను
బొక్కస బంగారు బోసకావుళ్లు మల్యాల పాన్పుమీద నా మనసు
యిస్తూవున్నాడో యెట్లాపొందును
సామిన గుర్రాలు సవురాజములు లాయాన అశ్వాల కోరితిరైన
పెట్టెలలో సొమ్ములు పెద్దగుర్రాలు గణితిబత్యము గడ్డి మన నగుర
యిస్తూవున్నాడో లేకయున్నది

పరకలు మేసి పడివుండే ఆశ్వాల
కోర'మని పలికెను
అని యిట్లు కొమాళ్ళకు బుద్ధి
మతిచెప్పెను
తన దృష్టి కొడుకుల్కు తాకెనో
యనుచు
ద్రిష్టిబొట్టును బెట్టి దీవెంచె తల్లి
కష్టుడు పాపిష్టి కంసుని కొలువుకు
జాతరుకు పొట్టేళ్లు సాగినరీతి

మాతల్లి దేవకి సుతుల మరివేగ
పంపించె
తనయులు వసుదేవు శర్లిరాగాను
కంసుని కొలువుకు కదిలి
వొచ్చినారు
కంసుని కొలువున గ్రక్కున
నిలచిరి
ఆర్గురు బాలలు చాలుగా నిలిచిరి
'సలాము మామా! సలాము' అనిరి

కంసుడు తన మేనల్లుండ్లను పువ్వుల తోటకు తోడ్కొని పోవుట

అంతట నారదుడు చెప్పినమాట
తన మనసుకు వొచ్చెను
అళ్ళు అళ్ళున నవ్వి 'యిప్పుడే
నా అల్లుండ్లు
అర్రువంచి సలాము
శాయలేకపోయిరి
చేటు యెరుగక బుద్ధి
చెడిపోతూవుంటే'
అని కంసుడు బెరిరి అదిరిపడి లేచి
నారదులు చెప్పినమాటలు
నారసములై నాడె
గారదాగిన చాప కైవడి పొర్లెను
పెదువులు కొరుకుచు పెక్కున
నవ్వుచును
చరుగుప్పున దుమికి
సమయింతు ననుచు

యెంచి యేడు అడుగులు
యెదురుగా వొచ్చి
మంచి మాటలుగాను మరదికి చెప్పి
'నీ సుతుల చదువులు సాములు
రూపరేక సముందర్యము యిటు
మూచితేను
పాచిపట్టిన రాళ్లు పగులు జన్రద్రిష్టి
అనుమానపడవద్దు అవనీశు నీవు
పనసలు నిమ్మలు పాటలి
వొకుళాలు
వనములో నీడను వొప్పిన కతలు
వినవలయు వసుదేవు యిప్పుడువేగ'
అని మంచి మాటలుగాను అతనికి
చెప్పి
ధర్మసింహాసనము గుప్పున
దుమికి

తన చేతి కడ్గము వడి నందుకునెను
రత్నకంబడి తన బుజమున జేర్చెను
ఆర్గురు అల్లుండ్లు యంటపెట్టుకుని
తను వేయించిన పువ్వుల పనముకు
కదిలిరాగాను
పువ్వుల వనాంత్రముకు పువ్వుల
వనాంత్రముకు
మధురాపురి పట్నానకు సందున
గొడుగు చింతల వీరబయళ్ళకాడను
కముశునికి అతి శగును మాయను
తిరిగి మదురాపట్నము వంక
కన్నుల చూచను
తన మరిది వసుదేవరాజు రాగాను
చూచి
'రావోయి' వసుదేవ రాజువు నీవు'
వనముల కరిగిరి వసుదేవు తాను
వనము శృంగారము యెటువల
వున్నదంటేను
పొన్నలు పొగడలు పోకమాకులును
గెన్నేరు వగుళ్లు కారు గోగులును
మారేళ్లు నేరేళ్లు మంచి గందములు
నారికేళములు నాగమల్యాలును
పున్నాన వనములు బూరి సంపంగ
వున్నతంబైనట్టి సురపొన్న
వ్రిక్షములు
మావులు జంబీర మాలూర
వనములును
గంగరేగులును వుసిరికె
చందనములు
రంగైన బూరగలు అందమైనట్టి
యేపెలు యిప్పలు యేరు పనసలును
దాపైన మంచి మందాళ వ్రిక్షములు
బ్రాక్ష సరువులు బల్లూకములును
రుద్రాక్ష మాకులు రూడి శేషములు
కడశేని పరిమళ్లు నడిమి వ్రిక్షములు
పువ్వుల తోటకు పోయిన మీదట
నవ్వుచు కంసుడు నతనికిట్లనియె:
'చయ్యన వసుదేవ! చదువులు
నీవిన్న
వయ్యన నీద్రిష్టి వారికి తాకును
కల్లనక తాకును గడియపులిచింత
గొడుగు చింతల వీర బయటనే
కూర్చుండు పరగ వసుదేవ:'

కంసుడు బాలురను పువ్వులు కోయ నియమించుట

కఠినచిత్తుడు కంసని కంఠసంబు
నాను
ఆర్గురి అల్లుండ్ల యంట పెట్టుకొని
తాను వేయించిన పువ్వుల వనముకు
పువ్వుల వనముకు యేతెంచ
బూనాయకుండు
పువ్వుల వనము దర్వాజ బోరున
ధీయించినాడు

కలపొన్న వ్రిషము కాడికి వ్రగ్గున వచ్చినాడు
కలపొన్న వ్రిషాన తనచేతి గాండీర్యము
తనచేతి గాండీర్యము వ్రగ్గున వుంచినాడు
రత్నకంబడి బూమ్మీద పరిచినాడు
రత్నకంబడి మీద రాజు కొలువుదీరె
ఆ కంసు బూపాలు కొలువున్న కొంత సేపటికి
ఆర్గురి అల్లుండ్లను తను దాయ బిలచి
'వినరోయి అల్లుండ్లార! వివరంబు గాను
నేను వేయించిన పువ్వుల వనమున
మీకంటికి యేమి పువ్వులు కోరి వున్నారో
కోరిన పువ్వులు గొబ్బున కోయ'
మని పలికె ఆ వార్త విని బాలలు అతికె
సంతోషమునను చేటు యెరుగక బాలరాజులు చెలగి
వొళ్లు గట్టిరి

బొడ్డు మల్యాలు చాల కోయించినాడు
చెండు మల్లెలు చాల కోయించినాడు
మంచి మల్యాలు చాల కోయించినాడు
రత్నకంబడి మీద రానులు పోయించినాడు
రాశి పువ్వులు యెత్తి చెండ్లు కట్టించినాడు
ఆర్గురి అల్లుండ్లకు ఆరు చెండ్లు
వారి చాతలకు యిప్పించినాడు
ఆర్గురికి ఆరుపువ్వులు తోరణాలు దరియించినాడు
తనచేతి గాండీర్యముకు పువ్వుల చెండ్లు కట్టించినాడు
తన బుజానకు వక చెండు కట్టించినాడు
తాను పువ్వుల తోరణాలు దరియించినాడు
ఆరు పువ్వుల చెండ్లు వారి అస్తాల్కు అందించినాడు
ఆరు పువ్వుల తోరణాలు వారి మెడల్కు చుట్టెను

కంసుడు బాలురను బంధించి నరుక బోవుట

రత్నకంబడి మీద నుండి ధిగ్గున లేచెను
తానుకట్టి వుండేటి నలభై మూళ్లది
నల్ల పట్టు దట్టి బిర బిర యిప్పెను

దామెనుకు యాటలు తగజేర్చి నట్లు
అన్నలు చూడగాను తమ్ముల బంధించెను

తమ్ములు చూడగాను అస్మల బంధించెను
దడి చెరుగున ఆర్గుర్ని దాయంగ ఫెణిచి
కడ్గము తీసుక కంసుడు కత్తి జళిపించె
ధళ ధళ మనగ వక అల్లడ వహిచెను
పల్లడ దుమికెను పల్లడ వహిచెను
జాళ్బండద్రొక్కి మారు బండన నిలచెను

మార్బండ ద్రొక్కి జార్బండన నిలచెను
యీ విదమున కముసుడు సాము చేసేటి సమయంబున
ఆదరి బెదరి దద్దటిర్లి అటు నిల్వలేక
కాళ్లు గడగడ వణికి కడు నిల్వలేక
ఆర్గురు చూచిరి మామ మొకారబిందం గుండె జల్లు మనె

బాలురు మేనమామను దీనముగా ప్రార్థించుట

''యేమిసేతు దయభమా! యవ్వారు లేరు
మామరో వోమామ: వో మేనమామ!
నీ తోడబుట్టు దేవకీదేవికి తనయులు మేము
మామ: మామీద మరియాద లేక
కత్తి వెత్తి నరుకను చెల్లునా వో మేనమామ:
యింత యింతల బాలల యాడేర్చి నావు
అన్న వస్త్రము యిచ్చి ఆదరించినావు
వుగ్గు బోసేనాడు వుగ్గుపోసి సాకితివి
పాలు పోసేనాడు పాలుపోసి సాకితివి
బువ్వ దినేనాడు బువ్వబెట్టి సాకితివి

అబరణ బూషణాలు దిరియించి నావు వో మేనమామ!''
'మామ! మామా'! యని బాలలు మందలించ సాగిరి
'బ్రెంమ్మ దగ్గిర వరములు యిట్లా తీస్తివా వో మేనమామ!'
నెత్తి ధరణిపై గొట్టి నేలపై వొరిగిరి
కావు కావున బ్రెళాపించ సాగిరి బాలలపుడు
'దరియించ లేము వో మేనమామ:
నిలువు శక్యముగాదు నిముష మిచ్చోట
పలువించి దేవన పాలుగాలేదు'

యీ వసుధలో పుట్టిన హిరుగలరు
లోకముల
యన్నంగ ఋపాప మెవ్వరికి లేదు
పుడమిని పలమైన బూరగ రీతి
ఆయను మా బ్రతుకు అన్యాయమే
మామ!'
మామ మామా!' యని మందలిస్తు
వుండగాను
దురములో పగతుల ద్రుంచిన యట్లు
ఆ వసుదేవుని ఆర్గురి కొమార్ల మీద
కల్లు సారాయి నల్ల మందుతిన్న
పచ్చితురకవలె పళ్లు పట పట
కొరికి కత్తి జళిపించె
అంతట యా బాలలు కంటికి
పుట్టెడు కన్నీరు వుంచిరి
ప్రలాపించుచు బాలలు మన భాగ్య
మింతేను
పొల పొల పోవుచు పొగలి
దుక్కాన
'మేమేమి చేతుము? మాకెవకు
దిక్కు?
యవ్వరిని దూరుదుము?
యవ్వరున్నారు?
మేము నోచిన నోము మాకు సిద్ధించ
శిముడు యీరీతి చేసెనో మాకు?
తల్లిలేక తండ్రిలేక అన్యాయముగా
మాకు!
బ్రహ్మ బ్రాతకు పలుకంగ నేల?
పూర్వకాలము పుట్టిన యపుడు

అడులుచు పుత్రులు 'హాహా దైబమా'
యనుచు
నేలలు పుణుకుచు బాలలు
బ్రెమజెందిరి
'పుడమీశ! మాకు యీ బోగంబు
చాలు
అడవులలోకేగి ఆకు అలుమైన
కుడిచి వుండెదము వోమామ! మేము
కువలయా దీశ!
తడయక విడిపించు దయ విచారించు
విరసంబు చాలించు వో మేనమామ!'
గుప్పు గుప్పున రొమ్ము గమ్ముక
బాలలు
శికలువూడి వెంట్రుకలు కొట్లు
మిట్లాడి
పడి పొర్లాడుచు బాలలు మూర్ఛిల్లి
రపుడు
వాలు కన్నుల నీళ్లు వరుదలై పారె
మామ వున్న చందంబు కుములుచు
చూచి
కుములుచుచూచి 'గొబ్బున యిన్నాళ్లు
మామ ముబెంచి నిటలకు
మమ్ముల
నిటలకు మమ్ముల బదిగొర్లగా
జేస్తివి
పాలు వెన్నలు తాగి బాగుగా
బెరిగి
బాల ప్రాయమున మాకు నేల
పాలాయన మామ!

మేము చేసిన పూజ తప్పునా మాకు? మమ్ముల నరుకను న్యాయమా నీకు?
పూజకు మిక్కిలి నడుచునా మాకు? మాతల్లి తండ్రి రాజులకు నీసుతుల
గొబ్బున మామ! మమ్ముల యింత యిద్దెలు బుద్ధులు వినవలనంటివి వో
బాధ పెట్టనేల? మేనమామ!
వొప్పుగా బెహ్మ దేవుడు వ్రాసిన వనము లోపలికి మమ్ముల పనర
వ్రాలు రప్పించి
అతికిడవ వచ్చునా హరి హరులకైన యింత శిశు అత్య ఘాయ ధర్మమా
యదపడి యిక్కడ మేము యంత నీకు?'
దూరినాను అని గోడు గోడున దామరాకులో
తల్లి తండ్రి వుండంగ దయ వచ్చునా నీళ్లు
మామ! తర్లడించినయట్లు బాలలు దరికొన
తర్లపించంగ యవ్వరు మాపేరు సాగిరి
మామ!' 'యీ అద్దోన అరణ్యమున మనము
యిట్లు వలపోవుచు బాలలు దుక్కపడితేను
వకరి మొకార బిందము వకరు మనము దుక్కపడితేను మనకు
తప్పక చూచిరి యవ్వరు దిక్కు?
గుప్పు గుప్పున రొమ్ము గుద్దుకో పురహరుడు దయతప్పె మనకు
సాగిరి పూజ యింతే కాక
పొల పొల దుక్కాన ప్రళాపింప ఆదినారాయణుడు యీ కంసుని
సాగిరి: సాదించి నరుకును గాక!
'కాని వారము కాము మామ! కడ మనకు వశముగాదు ఆదినారాయణ
వారము కాము హరిన్నారాయణ'
నీ చెల్లెలు దేవాషి కన్నట్టి అనే వాక్యము బాలలు ఆలాపన
కొడుకులం మేము ఘాయ గాను
నారదులు చెప్పిన మాటలు విని

కంసుడు మేనల్లుండ్ల నార్గురిని వధించుట

'హరినారాయణ! హరిన్నారాయణ!' కుడిమీసం వడివేసి గుడ్లు యెర్రజేసి
శబ్దంబు యిన్నాడు కముసుడు మీసంబు పడదిప్పి దూశ ఖడ్గంబు
ఆగ్రుడై మండి సారాయి పోస్తూ గంజాయి అములు

నీరు యేమి చారని నిఖరంపు కల్లు
త్రాగి లావారి హెచ్చి తమకంబు
మించి
తూలుచు కడుపచ్చి తురక
చందమున
చెడు వెర్రికై తోడు శివమెత్తి నిప్పు
కడుద్రొక్కి సర్పంబు గరచి
తేల్గుట్ట
కుక్కలు మొరగిన కొనగొమ్మ
నుండి
కొక్కిరింపుచు గండుకోతి
చందమున
పెదవులు గొరుకుచు వెళ వెళా
మనుచు
గద్దించి మరిలేచి ఖడ్గమంకించి
మగువ పెద్దకుమారుని మసలక
పట్టి
'మామయ్య! మామయ్య!
మన్నించవయ్య
చేకొని మముగావ చెల్లు మామయ్య
మావంటి బాలకుల చంపితే మామ
కంసుండ
యిలమీద బానలు యేలీల కురియు
ఫలియించునా భూమి? ప్రజలు
నమ్ముదుర?
నీళ్లు మోసువారు నిరుపేదవారు
కట్టెలమ్మువారు కసువమ్మెవారు
బీదసాదలలోన మము వకరిగా
చూడవే మామ!

కాకనీవు యెక్కే సింహాసనము
యెక్కేమ మామ!
కాక నీతోటి కయ్యము చేసేమ?'
అని యిట్లు బలికిన ఆపెద్ద కుమారుని
కనులుచు పదునెదు ఖణియలుగ
నరికె
ఖరవాలు ఝుళిపించి కడమ కుమాళ్ల
అరచిన యేడ్చిన అయ్యయ్యో
యనిన
మొరలు పెట్టుచు చేరి మ్రొక్కిన
గాని
పరువులు బారిన బయలు బాకినను
తడియక వెన్నంటి తగిలి పోనియ్యక
చెరుకు పిచ్చలరీతి చెలరేగి నరికె
వలపల చూపెను దాపల గరీన
ఖండించినాడు
దాపల చూపెను వలపల గరీన
ఖండించినాడు
నరికెను అర్జుర్ని నజ్జు నజ్జు గాను
త్రుళ్లేటి అల్లుండ్ల తునియలుగ
నరికెను
కడగి కంసుడు రణకల్లిగా బొడిచ
పొడిచెను ఆర్జుర్ని పోగులు వేశ
ఆర్జురిని ఆరు గుట్టలు పెట్టెను
తనచేతి రక్త నెత్తురు గాండీర్యము
మొండ్యాల్కు తుడచ
కత్తి వరలో వేసి కంసుడు
వయ్యన కదిల
వక్కడే కదిశెను వంటిపులి వలెను

కొడుకుల చావు చూచి వసుదేవుడు దుఃఖించుట

గొడుగు చింతల వీర బయళ్లనుండి
వసుదేవరాజు గొబ్బున చూచెను
నాగుపాంవంటి నడుము నక్కున
విరిగెను
'యేమందు యీశ్వరా! యేమందు
నేను
కంసునికి యెదురుగా కదిలిపోయి
యిపుడు
యేరీ తన కొమాళ్లు? అని అడిగితినై న
పాపాత్మ కుల!ద్రోహి గాండీర్యము
తోను కండించునో యనుచు
కంసునికి ముందర మదురుకు
పోగాను చూచి
పాపాత్మునితోగూడ మల్ల
వనాంతానికి
పోయిన బాలలు తిరిగి రాలేదు
యనుచు
వారి చావు పుట్టుక కన్నుల
చూచే'నని
కన్నతండ్రి వసుదేవు పువ్వల
తోటకు కదలి వచ్చినాడు
కలపొన్న వృక్షము కాడికి కదిలి
వచ్చినాడు
కొడుకులు చచ్చిన గోరంపుచావు
వసుదేవురాజు కన్నుల చూచెను
గుప్పు గుప్పున రొమ్ము గుద్దుకో
సాగెను

నిట్టూర్పు లూరుస్తు నేలపుణుగుచును
ఆటు వీటు పుణుగుచు హర హరా
యనుచు
చేతులు బిసుకుచు వ్రేహంబు మరచి
'అకిల లోకేశ్వర! ఆదివిష్ణుండ!
సురులార! మునులార!
సూర్యచంద్రులార!
పరమేశ్వర! యిష్ణు! బ్రెంహ్మ
దేవుండ!?
అని యిట్లు వసుదేవు గోడు గోడున
దుక్కించసాగె
కదులుచున్న కుమాళ్ల అందంబు
చూచెను
యేనుగ కుంబస్థళములవంటి యెగు
బుజములు చూచెను
అంటి మాకుల వంటి పెను తొడలు
చూచెను
తామర రేకులవంటి కనుసోగలు
చూచెను
అద్దములవంటి తిరి పాదములు
చూచెను
బొజ్జల మీద చెయ్యవేసి బుజ్జగించె
కొమాళ్ల
'యేమి సేయుదు కొమాళ్లార!
యేమందు నేను?
యెవ్వరిని మరుతునో యెవ్వరిని
దలుతునో కొమాళ్లార!'

అని యిట్లు దుక్కించె ఆ రాజుగనుడు పుట్టలేదు పెరగలేదు కొమార్ఖార మీరు
తన దుక్కము వసుదేవు తానే బూమి మీద నామనసు నిల్వలేదు
శాంత పడెను కొడుకా! మీగర్భములు మేము
ఆరు ఆరు పన్నెండు మొండ్యములు కన్నుల చూడలేదు'
తన కమిగిటజేర్చి అని యిట్లు వసుదేవు అటు తర్లడించెను
గోడు గోడున అడలి గ్రక్కున ధరణిపైనబడి తాను లేచి నిలిచెను
విడిచి జలధి లోపుల జొచ్చి స్తానంబులాడి
'కనలేదు పెంచలేదు కొమార్ఖార! తడి వస్త్రాలతోను వసుదేవు తన
మిమ్ము నగరి కేతెంచెను

దేవకీదేవి దుస్స్వాప్నమును గనుట

ధర్మమార్గమున ఆవేళ దేవకీదేవి పుట్నింది వారు యిచ్చిన పుణ్యపు
అతివిలతోను దాదురార!
బావించి మల్యాల పానుపు మీధ అత్తవారు యిచ్చిన అవసరపు
నీరుబుగ్గవంటి కన్నులకు నిద్రయిన దాదురార!
వొచ్చెను పున్నిజిబంతు లార! పూబోణి రార!
కలువు రేకులవంటి కన్నుల్కు వినరమ్మ దాదులార! మీకు
కప్పెను నిద్ర విన్నవించేను
వాలారి కన్నులకు వొచ్చెను నిద్ర కలగన్నప్పట నుంచి కాలు
చామంచి రేకులవంటి కన్నుల్కు నేలబొందదు
చేటు నిద్ర వొచ్చెను తనకు కన్నీరు తరగదు వో
నిద్రించి మేలుకొనెను నిమిష బామలార!
మాత్రమునను గుండె పగిలి కడుపులో గుభుల్న
కలగని మేలుకొనెను కాంత దేవాషి కుడిచీని
దాదుల బిలచెను తరుణి ధైర్యములేక జాము జాముకు నావొల్లు జాలి
'గ్రక్కున యిపుడు రాగమ్మ! పుట్టించె
దాదులార! వో తరుణులార! నా కల యిప్పుడు నలినాక్షులార!'

అని యిట్లు దేవకీదేవి అనిన మాటల్కి-
'యేమి కలగంటివి? యేమి వార్త వింటివి?
నీవు కన్నకలలు మాకు చెప్పినాను తెలివిగా యిప్పేము తెలిసినట్లుగాను'
అని యిట్లు దాదులు అనిన మాటల్లు
కన్నకల చెప్పసాగె కాంత దేవాకి
'వినరమ్మ దాదులార! వివరంబు గాను
కుడిసంటి అమ్మృతం కురియగ కలగంటి

యడమ సంటి అమ్మృతము యేరులై పారకలగంటి
కారిన సన్నిపానము కరుడు గట్ట కలగంటి
వో దాదులార! నేను కన్నకలలు
యవ్వరికి పడునో యెరిగింపవమ్మ!'
ఆవార్త విని దాదులు అప్పుడిట్లనిరి:
'నీవుగన్న కలలు నీకు పడవమ్మ
యవ్వరికో పరవారికి పడును పణతిదేవాకి!'
అని యిట్లు దాదులు దేవాకికి కల యిప్పగాను

పుత్రుల దుర్మరణమును విని దేవకి శోకించుట

అంతట వసుదేవు తడి వస్త్రాలతోను
తన నగిరికి తర్లిరాగాను
యేనుగ పొడుగు మొగసాలకాడికి
దేవాకి దాదులు యెదురుగా వొచ్చిరి
'యేరి మన కొమాళ్లు?' అని అడిగినంతలోనే
వసుదేవరాజు పొలపొల పొగిలిపడి భూమిమీద
గుడ్లను కన్నీరు గోళ్ళ చిమ్ముచును
'యేమి జెప్పుదు బామా, యేమందు నేను,
మన కొమాళ్ళ ఆర్గురిని మీ యన్న కముసుడు

పువ్వుల వనాంత్రములోన అతముగా నరికెను"
అని యిట్లు వసుదేవు అనిన మాటల్కి-
వసుదేవు వార్తలు దేవకీదేవి యిన్నపుడే
వసుదేవి వరిగెను కాంత దేవాకి
గుప్పుగుప్పున రొమ్ము గుమ్ముకొనె యింతి
కొప్పూడి వెంట్రుకలు కొట్లు మిట్లాడ
పాయని పుత్రులపై మోహమునను
ఆవు లేగను గని అలుముకున్నట్లు

తన అన్న కంసుడు కొమాళ్ళ
నరికిన వార్తవిని
పడి పొర్లాడుచు పణితి మూర్చిల్లె
నేలలు పుణుకుచు నెలత బ్రెమజెంది
వాలుకన్నుల నీళ్ళు వరుదులై పారె
మిణుకుచు యింతి మోమెత్తి
యిట్లనియె:
'గొబ్బున యిన్నాళ్ళు కొడుకులార!
మిమ్ము పెంచి
కంసుడికి మిము బద్దిగొర్లగా జేస్తి
వకసారి ఆర్గురు వరిగిరంటిని
దుఃఖము ఆకాశమునకు
తుదముట్టదాయ
ఆర్గురు సుతులార! వోయన్నలార!
యేరీతి గడుపుదు యీ దుఃఖ
వారధి
అన్న ఆయుధానికి అయ్యలార!
మిమ్ము
గొనకొని బారిగొర్లగా జేస్తి
ఖర్మము కంసుడు తనను
ఖండించరాగ

ఆర్గురిని తన చావుకు అడ్డంబు వేస్తి
అలనాడు ఆకాశవాణి అన్నమాటలకు
తల్లికి ప్రాణాలు దారబోస్తి మీరు
అన్నల నరుకంగ తమ్ము
లేమంటిరో
చిన్నితమ్ముల నరుకంగ అన్న
లేమంటిరో
కని గొడ్రాలనైతి కన్న
కొడుకులార!
తనయులార!' యనుచు
తల్లడలసాగె[6]
"కట్టడి కంసుడు కరుణ
యింతయులేక
పుట్టిన బిడ్డల.....
.....యనిపించి
యీరీతి కంసుడు యీదెనా పగయు
నీ పగ యీడేర నిద్రబో అన్న!"
గుప్పుగుప్పున రొమ్ము గుద్దుకునె
తల్లి
కన్న బిడ్డల దలచి కన్నీరు బెట్టె

వసుదేవుడు దేవకిని ఓదార్చుట

అనవెరచి దేవాక్షి అలమటపడగ
నంత వసుదేవుడా దేవదేవకిని
యంతయు కౌంగిట యెత్తి లాలించి
"వినుమెంత వగచిన వేవేగనిటకు
మన పుత్రులునుగారు మత్తేభగమన!
మన ఖర్మ మిట్లుండె
మన కుమారులకు
వనజాసనుడు వ్రాయువ్రాత
లిట్లుండె
మర్మమెరుంగవు మానిని నీవు

---

6. తల్లి + అడలసాగె

ఖర్మమెవ్వరికైనను గడపంగవలదు పాయని భ్రమలచే ఫలియింప దగదు
ముందుచేసిన ఖర్మముల వచ్చిన ఆకాశవాణి తానాడిన మాట
ఫలము యేకాంతములు గావె యిందీవరాక్షి!
అనుభవించక తీరదు అజునకునైన యశరీరి వాక్యములవి యన్ని
హరిహర బ్రహ్మాదులకునైన నిజము
కర్మంబు కుసుమకోమలి! తాళుకొను మింకనేల
పరికింపగా పరబ్రహ్మంబుకైన యెందుకు శోకంబు యిందీవరాక్షి!
చేసినవారికి చేసినంతయును చందనగంధిరో! చాలించు వగపు''
వ్రాసినాడే ముందు వనజసంభవుడు అని భామమూరార్చి అటు విలాపించి
తలపోసి చూడను తరుణులెవ్వారు వనజ పాణులనెల్ల వగపుచాలించి
తలిదండ్రు లెవ్వరు? తనయు తనయుల మొండెములు
లెవ్వరును? ధరలోన మాది
మాయసంసారము మాయలో చిక్కి తన నివాసంబున తగయుండిరంత

ఉగ్రసేనుడు కంసుని దూషించుట

తనయుని పాపప్రతాప విస్ఫూర్తి యన్నాళ్ళు బ్రతికేవు విరసుడ నీవు!
మనములు చిదుపలై పెక్కురీతుల ముద్దుబెట్టుచు వచ్చు
మహి గూలుటాయు చక్కని తండ్రుల జంపుదురటర?
పురజనులు పొక్కిపోవుట యల్ల ఆ చక్కనన్నల అవలీల జంప
సరభసంబున జేరి చారులు దెలుప నీ చేతు లెట్లాడె నిచమూనసుడ!
విని ప్రగసేన భూవిభుడు కోపించి కందు బాలల జంప కర్కుడవు నీవు
ఘనముగ కోపించి కనులెర్రజేసి: యెందుకు యీ ప్రాణము యాల
"వోరి క్రూరాంతక! వోరి దుర్మార్గ! యీ బ్రతుకు
వోరి కులాంతక! వోరి పాపాత్మ! సంపన్ను లెన్ను నా సద్వంశమునకు
కోపించి నెత్తురుకూనల చంప తెంపుతో అపకీర్తి తెస్తివి నీవు
యేపాటి పౌరుషము వచ్చెరా నీకు? తనయుడవని నిన్ను
చిన్ని అన్నల నిట్లు చెల్లించివైచి దయజూడవలదు

తునుమాడవలె నిన్ను దుష్టవర్తనుడ! నీ రసగ్గత యాల? నీ ప్రాణమేల?
అందందు పురజనులు అందరు పొమ్మ్ము యక్కడనైన పోవక నీవు
నిన్ను నమ్మి యిక్కడవున్న
నిందించి తుప్పున నీమీద నుమియ నిను గావనింక"
నీ రాజసంబేల? నీ భాగ్యమేల?

కంసుడు తండ్రిని బంధించుట

అనిన రాజును జూచి ఆ కంసుడలిగె చలగి మధుర బెదరె
కరుకుపగ్గముల తమ తండ్రిని చేటుబుట్టుకొరకు
కట్టివేయించ వుదరి యాదవులంత వుణ్ణంగ వెరచి
గిరికొన్న పెద్ద సంకెండ్లు బంధించ మందలు దర్లించి మగువలు దాము
ఆరాజు మంత్రుల అతని యెందెందు వనవాసములకు
ఆప్తులను యేగిరంతటను
చేరి నందరిని మహ చీకాకు జేశ

బలరాముని పూర్వజన్మ వృత్తాంతము

అంత కొన్నాళ్ళకు ఆ దేవదేవకికి లంక ముట్టడివేశ రావణుగూల్చ
కాంతకు యేడవ గర్భంబు నిలిచి పగను యింద్రజిత్తు
ముందు కంసల్యకు బాహాబలియుండు
ముదమొప్పనంత మొయిలులో రాముతో మొనమయి
దశరథ రాముడు దనుజులగూల్చ పోరె
వసుమతి జన్మించ వనధిబంధనుడు రామచంద్రునితో బోరె రావణు
ఆదిలక్ష్మి సీత అమ్మవారులన పుత్రుండు
క్రోధించి రావణు కొంపోయ చరలు
అంతట రాఘవుండు ఆ వార్త యింద్రజిత్తుతో పోరి
వినియు రామచెంద్రుండు అలశి
శంఖలేక వనచర ధానలుగూర్చి గగన భాగమునుండి కప్పి
హనుమంతుచే కార్యమంతయు దెలశి బాణములు

అందున్న విభీషణుని అడిగె రాఘవుండు
'యెదురొక్కనె యుద్ధానికి యవ్వడోవీడు
చదరక నాతోటి చేశ కయ్యంబు'
అడిగిన విభీషణుండు హస్తములు మొగిచి
'వాడె రావణబ్రంహ్మ వరమ పుత్రుండు
వాడె యింద్రజిత్తు వాడె దృఢజిత్తు
నిజముగ పధ్నాల్గుయేండ్లు నిద్ర అన్నము లేని
వారి చాతనుగాని వాడు కూల'డన్న
విని రామచెంద్రుండు విచారపడుచు
ధనుర్బాణములు తమ్ముని కందించి
'నిద్ర (అన్నము) లేక నిలచినవారు
యీధర రాజులలోన యరుగను తాను'
అడిగిన లక్ష్మణుండు అన్ననుజూచి
ఘనరాఘవునికి పాదక్రాంతుడై నిలచి
"అన్న! నేనిద్ర ఆహారము లేక
వున్నాను నీ చరణములు హృదయమందుంచి"
విని రామచెంద్రుండు వీనులుమూశ
'యన్నడు నిద్రహారము యరుగక తమ్ముడ!
యాతెరంగున కష్టము యాల చేశితివి?

నాతోను చెప్పుమా నాతోడునీడ!
'పర్ణశాలలో నీవు పవళించువేళ
కన్నులకు నిద్రలేక కాచితినన్న!'
'నిద్ర కంటికిలేక నీవు పధ్నాలుగు యేండ్లు
భద్రముగ వుంటివే పర్ణశాలలోను
వుపవాస మెటువలె వుంటివో నీవు
అపరాధమాయను ఆనతి'మ్మనిన
అనిన లక్ష్మణుండు తమ అన్నతోననియె
"అమ్మవారికి మీకు ఆహారంబుగాను
కొమ్మలెక్క పండ్లు కొయ్యనేబోయి
వదినెకు అన్నకు వాచవిగాను
మీదైన ఫలములు మీకు నేదెత్తు
అశిధారవ్రతముగ అడవిలో తినక
విస్తారముగ ఫలములు యిస్తి పధ్నాలుగు యేండ్లు
వనమున భోంచేశి వచ్చినాడనుచు
అన్నసీత మీరు ఆరగించుదురు
అడవిలో భోంచెయ్య అడగను మిమ్ము
యడచేశి ఆరగించితే యంగిలయ్యాననుచు
అన్న మీ ఆజ్ఞలేక ఆరగించలేదు
నన్ను మీరడగరు మిమ్ము నేనడుగ
అన్న మీపాదాల ఆదర్వాన యుంటి"
"ఆవునోయి తమ్ముడ! అయోధ్యరామునికి

శాయరాని వుపకారము చేస్తి వీలాగు
నీకీర్తి జగమెల్ల నిల్పితివౌను
యిటు విను ద్వాపారయుగంబునందు
బలభద్ర రాముడవై పరగ
వసుదేవునకు
చెలువుడ! అన్నవై పుట్టు శేషావతార!
నీకు తమ్ముడనై నేను జన్మింతు
యెన్నెన్ని జన్మాల యీ రుణము
బోదు
గోపాలకృష్ణుడనై కోరి జన్మింతు

ద్వాపారయుగమునగాని
బాపుకోలేను
నమ్మ యీ రుణము నాటికే కాని
పాటించి యిప్పుడు బాపుకోలేను''
రాములు చెప్పినట్లు లక్ష్మణ
పిరమాత్మ
పరగ యీ లక్ష్మణుండు
బలరాముడయ్యి
కయ్యమున దేవకి గర్భమున బుట్టి

దేవకి ఏడవ గర్భమును రోహిణి గర్భమునందు
చేర్చుటకై విష్ణువు యోగమాయను నియమించుట

యీ కథ అంతాయు విష్ణు తా దెలశి
యోగమాయల శక్తిని వేగ పిలిపించి
"కమలాక్షి! దేవకికాంత గర్భమున
తమినున్న శేషావతారమును
నెత్తురు ముద్దను నే జెప్పినట్లు
యెత్తుక కొంపోయి యాదవులున్న
పశువుల మందకుబోయి పరగ
అక్కడను
వసుదేవు సతులు రేపల్లెనున్నారు
యన్నంగ దేవకి యవ్వారి నెరుగకుండ
ఘనముగ రోహిణి గర్భమున దాచు
వనిత నందుని భార్య వనర
యశోదకు
ఆదబడుచవై యుండు అఖిలంబు
లెరుగ

వేడి కొల్తురు నిన్ను ఆదివేల్పవని
మొక్కి
వోదుర్గ! భద్రకాళి! వోజయావైష్ణవి
కృష్ణవేణి! మాధవి! మాయకన్యక!
అంబిక! శారదాంబ! యీశ్వరి!
నారాయణి!
గంగా! యమునా! యని పిలిచి
కానుకలిచ్చి
కోరి తన చెల్లెలని కొల్తురు జనులు
దేవకి గర్భంబు దేవంగ నిన్ను
దేవతా గంగాదేవి నీపేరు
ఆదిమూర్తి చెల్లెలని అఖిలంబు
లెరుగ
ఆదివేల్పవని కొల్తురు
యాదవులు నిన్ను

TELUGU MEMORIAL LIBRARY
C.L.R.I. HYDERABAD
D.P.R.I.
Acc. No.

కడువేగ దేవకి కాంత గర్భంబు రోహిణి గర్భమున రూఢిగా నుంచె
యేడోగర్భము శిశువు నందుని మందను ఆనందముగాను
యీడేరవలయు" యోగమాయ శక్తి యుదర గర్భమున
ఆదివిష్ణు చెప్పినట్లు ఆ యోగశక్తి
కలినమున దేవకి గర్భంబు దేలి ఆడబడుచై యుండె ఆవనెల్లమురుగ.

దేవకి అష్టమ గర్భమున పుట్టబోవు శిశువును చంపుటకై కంసుడు కట్టాయత్తపడుట

కావలి వారంత గ్రక్కునలేచి యాదమరువను పుట్టంగ
కటకటాయని వగచి కావలి సతుచు యనిమిదోవాని
కటావా దేవకి గర్భము దిగెను చిదుపలుగ నరుకుడు చైమరచి
కడుపు దిగబడెనని కల్వాడంబంది యుండ
వడివచ్చి కంసునికి వార్త వినిపించిరి ఘనమైన రాక్షసుల కావలి వుంచ
కవకవ నవ్వి కంసుడేమనెను: కల్లరియేనుగును గమిడి వాకిటనుంచి
"పుట్టినప్పుడె చంపుదుపూని గాలిచిచ్చు అనియేటి గజముల బిలిచి
యాబాలను 'పగవాడు జనమైతే బందిఖానలోన
అట్టె విరుగడాయ అదికొంత వుంఘే వుంఘే యని వూరికుండక
లెస్సాయ మీరు
చిందాయ తనకు మేలు బలుఘీక పెట్టుడీ బాలరొద మీర
నిందె రాకుండ అల్లుడని కాయను హతము జేశదను'
కందుబోయను తన కర్మంబు బాశ గార్దభభూతుని కంసుండు బిలచి
యెప్పుడు బుట్టునో యెనిమిదోవాడు 'గద్దరి యా బొల్లి గార్దభమ: నీవు
అప్పుడే చంపుదు అని పండ్లు గీటె పదిలెమయి వుండుమా
గండపు బాలుడు కలిగిన యపుడె బాల బుట్టిన యపుడే
ఖండించి యింతేసి కణికెలుసేతు కదశి కూయుమా
గాండ్రు గ్రాండుమని నీపు'

కొట్టి రాక్షసుల కోటకొమ్మలనుంచ
పన్నిద్దరు మంత్రసానుల పదిలాన
బిలిచి
"పొలగంగ అంకమ్మ! బొడ్డమ్మ!
డక్కమ్మ!
పాలేటివారి తల్లి!
కొంపలమారి తిమ్మ!
యల్లావుల యల్లక్క!
యీదర గుర్వు!
కుర్రిమాచక్క!బైటగూడెపు యర్వు!
మిట్టపాలెపు కొండు! మిర్రెడ్ల సర్వు!

తోడేండ్ల శిద్ధక్క! తొంచూరి నాగు!
ఆడేండ్ల మైసక్క! అరుట్ల తిప్పు!
కాంత గర్భితోనున్న కాలకూటవిషము
విషమిచ్చి పిండమును విఘ్నము
సేయుడి!
విషముచే చావకున్న యిప్పుడే వాని
తలద్రుంచి తెచ్చితే తప్పక మీకు
తలయెత్తు బంగారు దానికిచ్చెదను
ప్రసూతి గాగాను బాల మెడబిసికి
శిశువనకె చంపితే సీమెల్ల యిత్తు
జతన"మని చెప్పెకు సకలనేర్పులను

శ్రీ కృష్ణ జననము

అంతట దేవకి అష్టమగర్భమున
వసుదేవు చేసిన పుణ్యవశమునగూర్చి
వసుధ భారము గడప వారి
గర్భమున
భువిలోకములెల్ల పొంగుచునుండె
వడి పారుజాతములు వరుషములు
గురియ
దేవదుందుభులు ప్రోవ దేవతులు
పొగడ
దీవించి బ్రహ్మాది దివిజులందరును
హసురలు తల్లడిల్ల అవని విలశిల్ల
శేషువు ఫణియెత్తి శావ గొనియాడ
మాధవుడు శ్రావణ మాసంబునందు
నడురాత్రి రోహిణి నక్షత్రమునను
పుడమిలోకము లేలు పుండరీకాక్షు

అష్టమ గర్భమున గోకులష్టమినాడు
భగవంతు వెడలెను పదహారు
ఘడియల వేళ
అష్టలోకములెల్ల అంగిట నిల్పి
కృష్ణుండు బుట్టెను దుష్టుల గూల్చ
దాసుల రక్షింప ధైత్యుల ఛేదింప
వసుదేవు పుత్రుడై యదువంశమున
బుట్టె
గోపాల వరులకు గోగణంబులకు
గోపాల చూడామణియై కోరిజన్మించె
ఆ సమయమున మంత్రసాను
లందరును
తాము దొమ్మిలాడిరి తమ ఆళల
నొక్కళ్ళతో బాలను నొక్కుదా
మనుచు

త్రొక్కలాడుచు శిశువును తొణక
వచ్చినను
విష్ణు మాయలచాత విరిగి రందరును
పట్టు వచ్చిన మంత్రసానుల
పండ్లూడదన్నె
కన్నులు నిట్ట పొడిచి కల్వాడంబొంది
ముండలు చాల్పుగబడి మూర్ఛపోయి
రంత
కదలక మెదలక కన్నులు దెరవక
బందిగములో వళ్ళు పరవశంబయ్యె
నోళ్ళును దెరచుక నుచికిళ్ళగ్గిమ్మి
కళదప్పి పడిరపుడు కృష్ణమాయల
చాత
శిరివరదుడై నట్టి శ్రీకృష్ణమూర్తి
కారణమున కృష్ణుండు బందికానలో
బుట్టె
వనజనాభుడు నీలవర్ణంబు మేను
అనువంద నాలుగు హస్తములతోను
తిన్నని తిరమణి తిరుచూర్ణము
నొదుట
కన్నులతనికి సోమ కాంతితో బుట్టె
కట్టిన కనకాంబరములు పుట్టు
కుండలాలు
మామసు కొట్టుదామని మీది కోరల
బుట్టె
ఆదిమూర్తి బుట్టిన ఆవార్తలన్ని
కంసునికి తెలియకుండ కప్పెను
మబ్బు
మబ్బు బుట్టెనో నిద్ర మబ్బు
అసరులకు
గుభ గుభమని వురిమె
కుంభవర్షంబు
పిడుగులు వడిగాలి బిస్సున విసిరె
వడి కావలి వాచు ప్రాణాల కొరకు
రేత్రి వేళను రేపల్లెలోను
మరి యోగమాయను మాయల శక్తి
ఆ యశోద గర్భమున హరి
చెప్పినట్లు
పశిబాల దుర్గ ఆడపడుచై పుట్టె
మధురలో కృష్ణుండు మందలో దుర్గ
చెదరక ... .
... ...
... ...
గడ గడ వణకుచు కన్నీరు బెట్టిరి

శ్రీకృష్ణుడు తల్లిదండ్రులకు విశ్వరూపము చూపుట

శ్రీకృష్ణ భగవానులు చిరునవ్వు
నవ్వి
తడబడు యా తల్లిదండ్రులజూచి
"మీరేల యేడ్చేరు? మీకేల వెరపు
నా రూపు చూడుడీ! నను ....."
... ...
— — — శంఖ చక్రములతోడ
దొడ్డయురు బంగారు దుప్పటముతోడ

బొడ్డు తాబారమీది పుత్రుని తోడ రావణాంతక! శౌరి! రక్షోవిదారి!
చెన్నుమించిన నాలుగు చేతులతోడ నేను గృతార్థుడనైతి స్వామి! మిము
పెన్నురంబునయున్న పిన్నాపెతోడ చూడగంటి
కళలు గులికెడు వేయు కన్నులతోడ వోక్కపానిథి! కంసు
మొలక నవ్వుల వేయు మోములతోడ డొక్కింతపిన్న
ఖలితంపు లఘు వేయు పదములతోడ యంత చేసునో బుద్ధి యేమి తమ"
తెలివైన తెల్లని తిరుమణితోడ కనిన
హద్దుగా నుదుట యదురాకు అంతట శ్రీహరి ఆరూపు మాని
వెడల్పున మన్నించి బాలుడై మధురలోనుండె
దిద్దిన పచ్చ తిరిచూర్ణము తోడ 'తనను గొంపోయి కిన్నత్వంబుగాను
కెళవుల తనువున కీళ్ళు కీళ్ళందు వనరంగ యశోద పద్దనువుంచి
వెస మద్ది కాయలు వ్రేలాడినట్లు గరిమెతో చప్పుడు గాకుండ నీవు
పొసగంగ తూలెడు మహా ఆ యశోదకు బుట్టిన యట్టి బాలికను
భువనముల తోడ వోయయ్య! తె'మ్మని వయ్యన
తన రూపు కృష్ణావతారమై హరియు పలికె
తనరంగ జూపె నా తల్లిదండ్రులకు అప్పుడు కంసుడు హరి చాత
ఆ వసుదేవుడు జూచి హాశ్చర్య జచ్చునని
మందె తప్పదంచును భూమి దడ దడ
"పావన పరమాత్మ! పాపసంహ్వార! వణికె
కమలాక్ష గోవింద! కౌంస్తుకాభరణ! సొరది కంసుని యింట నెత్తురువాస
కమలా మనోహర! గరుడా గురిశ
తురంగ! కెరళి మింటను ధూమకేతువు
క్షీరాబ్ధి శయన! రాజీవదళాక్ష! బొడిమె
వారిజోధర! జగద్వంది! వారధు లుప్పొంగ వసుధ చలంగ
వైకుంఠవాస! భోరునచంద్రుండు పొడసూపె మింట
శ్రీవత్సలాంఛన! శేషఫణితల్ప! సొరది పూవుల వాన జోరున గురిశ

తనను చేపల్లెలో యశోదకడ దాచుమని శ్రీకృష్ణుడు తండ్రికి చెప్పుట

భక్తితో వసుదేవు బాలుణ్ణి జూచి
ముక్తి రక్షకుండని ముదమొప్ప
దెలశి
'భూతముల చంపను పుట్టితి'ననుచు
పలికెను తండ్రితో బాలకృష్ణుండు:
'త్రుంచి యా భూతకిని త్రుళ్ళడత'
ననుచు
'అత్తమామను చంప అల్లుడన్నై తి
పోతరం బణచక పోనియ్యి వాని
యీ మాస మీ దిన మీ ఘడియలోన
ప్రియముతో యశోద ఆడబడుచును
గన్నాది

గోపెమ గంనట్టి[7] కూతురిని దెచ్చి
పాపను బెంచిన పని సఫలమౌను
రాతిరే తనను కొంపోయి రేపల్లెలోన
దాదెమ్మ[8] కంగిట దాచిరంమనిన[9]
వసుదేవు దేవకి వలపోసు కొనుచు
'యశోద తన బిడ్డను యీలయిచ్చిని
యీసంది దెలసితే యిచ్చినొ
యివ్వదో'
అనిన తండ్రితోను బాలకృష్ణుడు
యిట్లనియె:

యోగమాయ యశోద గర్భమున పుట్టుట

'వసుదేవ! వినుతాను వైకుంఠ
మందు
యసగ భూదేవి బ్రహ్మ వేడిరి
తనను
రక్కసుల భాదపడ రాదని వారు
దిక్కగంమని బ్రహ్మ దేవుడు వేడె
విష్ణు స్వరూపమైతి యీ పగదీర్పన్
కృష్ణావతారమైతి దృష్టుల[10] గూల్చ
అమర లోకమునందు ఆ
యోగశక్తికి తనకు

మాట పట్టుంనావి మాధవికి తనకు
అష్ట భుజముల దుర్గ అంమ" [11]
తానై పుట్టె
అంనకు [12] తన ప్రాణము అడ్డము
వేతునని
నంమించి [13] యుంన్నాది నా
తోడునీడ
తడవేల కొంపోయి దాచి రం"
మనిన

---

7. గోపెమ్మ గన్నట్టి 8. దాదెమ్మ 9. రమ్మనిన 10. దుష్టులు
11. అమ్మ 12. అన్నకు 13. నమ్మించి

శ్రీకృష్ణుని మహిమచే చెరసాల తాళములు ఊడిపడుట

చోద్యపడుకొనుచు తన సుతునికై పనివడి తన పాద పద్మములు మోపు
జూచి వుండవు తల్పులు వూడు తాళములు''
వేదాంత వేద్యుని వేడి యిట్లనియె: కొడుకన్న మాటలకు గొబ్బున
''బందిగము తిరుగువార బలువైన వసుదేవు
యట్టి గోకులాష్టమినాడు కొడుకునెత్తుకొని
కొండ పొడవున వుక్కు-తల్పులకు పాదములు
యినపకోట యున్నాది వయ్యన మోపె
తలుపులకు వుక్కు-తాళము లున్నావి చిక్కు తాళములు వీడి తల్పులు
వెళ్ళ తెరవు లేదు వెరతును తాను" దొలగె
''తనను యెత్తుక తండ్రి తలుపు
తాళములకు

వసుదేవుడు గాలిగానిని తప్పించుకొనుట

బాలుని పురిటిల్లు బందిగం వెడలి పంచనున్న గాలిగాని ప్రార్థన
గాలిగాని చూచి గడ గడ వణికె శేయు'
'వసుదేవు నీవేల వణుకు చున్నావు?' కొడుకు చెప్పిన అం ... ...
'శిశువరో! నీకేమి చెప్పుదు' ననెను కడువేగ వక యదరు[14] గంపలో బోసి
అందెంది కూయుమ యనుచు శిశువును కావుమని చెప్పెను మనవి
మీమామ కార్యము కట్టుపడ్డ దనుక ఘనుడు
గాలిగాని వాకిట కావలి యుంచ వసుదేవు
యేలాగు కొంపోదు? నే యక్కడ వెరచి యాగాలిగాని వేడి తాగదిలె
దాతు?' — — — — — — —
'గాలి గానికి గాల కవళంబు బెట్టు మేపు సందడిబడి లెస్స
బెల్లము చక్కెర శనగ బేడలను మెక్కుచునుండె
మొల్లమైన గొప్ప మోరుండ లెల్ల తర్లిరి అచ్చోటు తండ్రియు
లంచంబుబెట్టి మాతెర్వురాకు మనుచు కొడుకు

మత్తగజములు శ్రీకృష్ణుని కోటదాటించుట

కల్లలి యా మత్త గజముల జూచి తీసి నిళ్ళలో ముంచ తిరుగ
వెనక వెనకకు వచ్చి వెరచి వసుదేవు యా గజమును
తనయుడు మరి నవ్వి తండ్రితో కరి గట్టుకు తియ్యంగ ముసలి
ననెను: గువికి యాడ్వంగ
'తొడిబడి మళ్ళను తొలగ నీకేల? పట్టి యీరీతి వెయ్యేండ్లు తన
మరువకు నేనొక మాట చెప్పెదను బలమున బోరె
గజము ప్రాణము ముందు నిళ్ళ ప్రాణము వుంచి నిర్జీవితోను
కాచితి తాను చాల వోడి హరీయని సారె మొరపెట్టె
గజము తన ప్రాణము కాచీని నేడు కరి మొర ఆలించి కరికడకు యేగి
వుపకారముకు ప్రతివుపకారమౌను కరి గాచి మకరిని ఖండించినాను
అపకారము కాయదు ఆ భద్రగజము' కరి వకరి వలెగాదు కాచీని పదుమ!
వసుదేవు తాబలికె వైకుంఠపతి జూచి కరివరదుడు తాను కదలి రాగాను
'యీరీతి గజములకు యేరీతి నీవు యేనుగులు రెండు యదుకుగా వచ్చి
చేరి వుపకారంబు చేస్తి వేలాగు?' పిన్న పాపనికి ప్రొక్క ప్రియ
'కారడవిలో తండ్రి! గజరాజు వచ్చి భక్తి తోను
వారధిలో చొచ్చి నీళ్ళ్రాగంగ అప్పుడు తుండము అటు సాచి పైన
కరిని మకరిబట్టి కదలంగనీయక కుంభ స్థలముమీద కూర్చుండ
తలడీసి ముంచ తన బలంబునను బెట్టుక
తొండముతో చుట్టి తొణికి చప్పుడు గాకుండ సాగ నంపించ
యా గజము యప్పటి కావున యేనుగలు వుండె
వడ్డుకు ముసలిని[15] వయ్యన యీడ్వ
ముసలి[16] యేనుగను బట్టె మొర
పెట్టగాను

శ్రీకృష్ణునకు శేషుడు తన పడగలతో గొడుగు పట్టుట

యింతలో బొల్లుగాలి యీదర బెట్టి అంతంత మబ్బ్రగమ్మి అంధకారమాయ

15, 16. మొసలి

మేఘములు వడి తీగె మెరుపులు
మెఱిశ
బెడిదంపు వురుములు పిడుగుల
వలెను
శంభుని మకుటమున నుండి
జాల్వారి జారె
కుంభ ద్రవణముగాను[17] కురిచ
వరషంబు
పామును వేలాడ పట్టిన విధము
భూమిని వుదకంబు బోరున బారె
విష్ణుకు దేవేంద్రుకు విశ్వాసము
గాను
పట్టించ వరషము మహ ప్రళయము
గాను
ఆడగిరి అసురలు ముణిగిరేడేడ
కడలేని నిద్రచే కావలి మరచి
పడిరి కృష్ణుడూయలపై కోకలెరుగక
గుట గుట మనువారు గురుపెట్టు
వారు
కొట్టివేశిన యట్లు గొందులలో బడిరి

వసుదేవుడు గాలి వానలో చిక్కి
ఆ సమయమున బలికె యా శిశువు
గూడి:
'మిర్రు పల్లమనక మించ వుదకంబు
యేరులో కుంటలో యరుగంగ రాదు
భావులో చెరువులో భావింపరాదు
అడుగు బెట్టగ రాదు అంధకారంబు'
అక్కడ తర్లకున్న ఆ బాల
యేమనెను:
'వేయు సిరసులు రెండు వేల
జింహ్వాలగల
పడిగె శేషుడు మనకు గొడుగుబట్టీని
వివరముగ అతనితో ... .., ...
... ... నీ కన్నులాను
ఆమడ పొడువున అటుకాన వచ్చు
యేమి విచారములేదు యెతుక
పదుమ:'
ఆని పైనమయిరాగ ఆఫణీంద్రుండు
పడిగెలు గొడుగుగా పట్టుకొని వచ్చ

శ్రీకృష్ణుని మహిమచే వసుదేవుడు యమునానదిని దాటుట

నడిప్రొద్దు ఆ యమునానది జారవచ్చి
గముకమౌ యాపచ్చ గడ్డలు ముంచి
పాము ముక్కతెగి పారగా చూచి
'యమున యమదూత యిక్కడ
యెదురు పడ్డాది
కంసుచే చావక కడబడి వస్తిమి
కనుడు యేరై యిక్కడ కాచి
వున్నాడు'
నీళ్ళకయి జాచ నా నీలవర్ణుండు
బాలకృష్ణుడు తండ్రికి భయమెల్ల
దెలిపె:
'పూని తన పాదమున పుట్టిన గంగ

17. కుంభద్రోణముగాను

ననుజూచి వేట్రతోనది వుబ్బిపారె
మామను కూడను మనకు పనిలేదు
యమునకు తన పాదములు
యెదురుగా బట్టు'
అనియెదురుగా బట్టిన
హరిపాదమూలు

పలుమారు ఆయమున పాయలుగ
విచ్చ
కాళ్రతోవ వేర్పడెను కనక రేపల్లెకు
వాయువేగమున యేరు వసుదేవు దాటి
భయమింత లేకను రేపల్లె జొచ్చ

వసుదేవుడు శ్రీకృష్ణుని యశోద ప్రక్రలో నుంచుట

పాయక యుందురా రేపల్లెలోను
గోపకాంతలు మేల్రని
గొలగొలలాడు
'యెటువలె సందని యక్రడ దాతు
పట్టవెరతును ఆడభామలు నుడుగ'
'అందుకు అనుమానము అయ్య నికేల
పద్మనాభుడు తన పాదపద్మములు
గడిగి
మేపైన గోపెమ్మ మేడల మీద
కడిగిన వుదకంబు గ్రక్కునచల్లు'

బాలకృష్ణుండనిన పాదములు గడిగి
మెల్లెనె కూటాలమీదను చల్లె
తల్పులు ముయ్యక తావు తలకను
మేడల కోటి బాంధవులు కూడి
సొక్రబట్టిరి
కాంత యశోద గోపకాంతలూను
మతాన బాంధవులు మదిదప్పి
యుండిరి
మెల్లెనె వసుదేవు మెదలకుండాను
బాలుని గోపెమ్మ పక్రలో నుంచె

యోగమాయ శ్రీకృష్ణుని ఆజ్ఞాపించుట

పొత్తులలో బావాయనని పొత్తులలో
బాల
యెత్తుకోంగ నవ్వి యేడ్చ రంతునను
కిసరు పొరగ రామకృష్ణుడు
వినియు
'యీ సమయమున నవ్వి
చెల్లెలా యాల యేడ్చితివి?'

'అన్నా! నీ ప్రాణముకు నన్ను
అడ్డమెయ్యగాను
నవ్వితి నేనందుకు
నలినాయతాక్ష!''
'సర్వదా కంసుడు చంపడు నమ్ము
'యేమి మాటలాడేవు
యాదవచంద్ర!

కంసుడు ఆర్గురిని వక్కఘడియలో భయపడి వచ్చి రేపల్లెలో దాగితివి
చంపె బాధ దప్పించుకుంటిరి బలభద్రు
అన్న! మనకు అన్నయిన నీవు
ఆ బలభద్రుండు వాదుకు వెరచి పిన్నవారై వుంట్రి
కానకుండ రోహిణీ గర్భమున దాగె ఆడబడుచును వాని ఆయుధముచాత
నీ యంత వాడవు నిజరూపు దాచి కడబడలేని కంసునికి వెరతు'

కంసుని ధిక్కరించి పలుకుమని శ్రీకృష్ణుడు యోగమాయకు చెప్పుట

చెల్లెల వెరపకుమని శంఖచక్రములు మను లక్ష సూర్యమండలం
మోపె పొడుగు
"కల్లరి తమ మామ ఖండించు కొరకు సూర్యుని వద్ద నీవు చుక్కవై నిలచి
మన తండ్రి వసుదేవు మధురలో మామతో యదరించి మాట్లాడు
నిన్న చెల్లెలా!"
చెల్లెలా! దేవకి చేతికిచ్చిని 'యేమందునే అన్న! యెరిగింపు'
యింతకన్న దెలశి యిది మామ మనిన
కనుచు 'ధీకొని కంసుని తిట్టు వెధరించు
అంతంత పోరుబెట్టు అందరు వినగ వాకు నిష్ఠూరంబు వలశినట్లాడు
కావలివారు విని కంసునికి చెప్పేరు మీ యసుర పాపాత్ముల హతము
తీవరంబున వచ్చి దేవకిని బిలచి శేయుటాకు
పగవాని చేతికి పట్టియిమ్మనిన కంసుడ! మాయన్న కాచియున్నాడు
వెరచి మనతల్లి వానికిచ్చిని మీ రాక్షసి వంశము రాము డాకాల
వాని తలదన్ని వాయువేగమున శిక్షింప నున్నాడు సిద్ధమీ మాట
కడువేగ ఆకాశ గంగవై నిలువు యీడేరుచున్నాడు పగ
చేయవను నిల్వకు చెడుగు కంసుండు యీమకొరకు
ఖరవాలమున వేశిని కల్లరివాడు యేడేడు జగములు యేలుచున్నాడు

యాదవుల ఆలమందలో గంగవై వెలయుమని
శ్రీకృష్ణుడు యోగమాయకు చెప్పుట

అని చెప్పి చెల్లెల! అంభోది బెళముల
ఆవులు యాదవులు వున్న ఆ మందలోన
భావించి పల్లజడల బాలవై నిల్వు
వేవేగ పాలు నెయ్యి వెంగిలిసేయు
విఘ్నంబు శేయుమ యా ఘడియలోను
వేల్పులు కాలావులు యాకపొయ్యాని
శివపూజ ధేన్వలు చిన్నబొయ్యాని'
'చేసినవారేమి శేతురోయన్న!
యీసందు దెల్పుమ యిందుకేలాగో'
''దుర్గ యిటు వినుమ! దృష్టు గోపాల్కులు
భగ్గుభగ్గునమండి పట్టుకుందమనుచు
వురుదాళ్ళు దీసుక వూరికి వచ్చేరు
తరిమిన పాతాళమునకు చొరబడి పొమ్ము
పారలతో గడ్డపారల త్రవ్వి
పారిపోనివ్వక పట్టవచ్చినను
తాలగిపోక యాదవులకు దొరుకు మా చెల్లల!
శిలప్రాణవట్నమై వారి చేతిలో నిల్వు
శిలగన్న యప్పుడే వారికి శివాలు బుట్టు

కాలునేల నిల్వక కన్నీరు బెట్టేరు
వెర్లుబుట్టి యాదవులు వెరచి వణుకుచును
ఆదిమహాశక్తి ముత్తువ అమ్మవునీవు
ఆదివేల్పువౌట యరగము మేము
అపచారులమైతిమి అభయమిమ్మనుచు
శాంభవి కావుమని శరణు శరణనుచు
కొట్టవచ్చిన వురుదాళ్ళు కుప్పలుగ వేసి
కొట్టుమాతల్లి! నీ కోపంబుదీర
నినుగొట్ట వస్తిమి నీ రూపు తెలియక
జాంహ్నవి కొట్టుమని చేతులెత్తేరు
కొట్టకుమీ చెల్లెల! కొట్టుమన్నయపుడె
నెట్టణమున గోపాల్కులు నెగడక పొయ్యేరు
శక్తివై యాదవులకు శిపశక్తివైనిలచి
వరచి చూచితిరి నన్ను వరియ వచ్చితిరి
వోరి నేచూడంగ వరుసుకోండి మీరు
వారిలో వారిని వరుసుకొమ్మనుమి
శివుడు విష్ణు బ్రహ్మ పేర మూడు సిరసులు నిల్పి

తరాతరము పావనాల తల్లివని కారణమున నిన్ను గంగవని
కొల్తురు కొల్తురు"
నాలుగు లక్షల ముప్పదిరెండువేల
యేండ్లు

గంగ కీర్తిని స్థిరము చేసెదనని శ్రీకృష్ణుడు చెప్పుట

'నమ్ముదునా అన్న!'—"నమ్ముము పొంగుచు నురుగు లుప్పొంగగా జూచి
చెల్లెల నీవు కల్లుత్రాగినవాని కల్లపరతామనుచు
అమ్మరో! వకమాట ఆనతిచ్చెదను కలికి గోపాల్కని కన్యగా జేసి
మాయ భూతకిని చంపి పోతరంబున వుక్కుపొత్తరము గట్టి
మామను ద్యంచి ఆవలిగా నిల్పి అడ్డతెర బన్ని
జయముగ యా పుగ్రసేనునికి మహాత్ముడ! వో దూర్వాసు
మధుర మహామునివి నీవు
పట్నంబు గట్టి నా ప్రజ్ఞ యాడేర్తు యాచిన్నది ప్రసూతి యన్నాళ్ళ
ఘట్టిగా ద్వారకి కట్టి యాడేర్తు కయ్యానొ
తూర్పుద్వారము దుర్గ నీకిత్తు ఆడబడుచో మొగవాడొ
నేర్పుతో కొలుతుము మేము ఆనతిమ్మనిన
యాదవులు ఆడిగిన దూర్వాసు హాగృడై మండి
వికల్పములు లేని విధిమాయ చాత మిమ్ము యేలినవారు మీరు
శంఖ ద్వారావతి చెల్లించుకోని యాదవులు
ఆన్నయిన బలభద్ర ఆవులు నమ్ముడి వీనికి నుక్కుపొత్తర బుట్టు
యాదవులు ఆమ్మహ కోపమున ఆ మౌని బలికె
కొన్నాళ్ళు దూర్వాసు కోనలో నుండి ఆమ్ములై నీరు తుంగచాత
దృష్టు గోపాల్కలు దూర్వాసును హతము గాగలరు
జూచి చెల్లుదురు పౌత్రాన శాపము దగిలి
దూషింతు రా ముని దృఢ మెరుగలేక వాలాయముగ తుంగచాత వారు
గరికెవెళ్ళరు సముక చెల్లగాను
మండలము నిండి అరికాలు వేటుబడి ఆరముడిగి

ధర అగ్నిదేవునిలో తానూను గలశి బాపుదు మగ్గురిపేర
నరులకు నాపేరు కృష్ణానది పాపపరిహారంబౌను'
యనిపింతు వుప్పొంగి చెల్లెలు వుబ్బుచు నవ్వె
వేర్పాటుగ నూటయెనిమిది అప్పుడు కృష్ణుండు ఆడె నొకమాట
దివ్యతీరపతుల 'ఔతారము వీడుచు అష్టభార్యలను
అరుదైన పుణ్యనది అనిపింతు చెల్లెల పాండవ అర్జునునికి పట్నంబు గట్టి
శివునిపేరు నిపేరు సిద్ధంబుగాను అది యాడమండలమై అవని
నవ్వుగాధు వక్కటిగ నడిపింతు విలశిల్లు
చెల్లెల!'' కటక జగన్నాథుడనై
'వోయన్న! ముగ్గురిపేరు వక్క కలియుగమునందు
నదిలోన యిటువలె దుర్గనై తన
ఖాయరాదు ముగ్గురిని చెప్పు'మని యంటనే యుండు
యడిగె పరంజ్యోతివి నీవు
'అమ్మ! నీపేరు గంగాదేవి పరబ్రహ్మంబు తాను
యనిపింతు వెలతము లోకమున వేర్పాటుగాను
నమ్మ నాపేరు కృష్ణానది వలపట సీతాళ కలిశమై నావద్ద
యనిపింతు బాయకుమీ
శక్తిపేర శివశక్తి యనిపింతు నీలు పాలు గలశినట్లు నీవు
భుక్తిముక్తులు గలుగు నే నుందుము
యీలోకమందు చెల్లెలా! నే జెప్పినట్లు సారెకు నమ్ము
కృష్ణవేణియన్నను కీర్తిలోకముల తదవాయె పో'మ్మని తలన చే...

వసుదేవుడు యోగమాయను చెరసాలకు చేర్చుట

వడి బాల నెత్తుకొని వసుదేవు గడలె చప్పుడు ఖాయక సతికినందించ
అరిగి యా యమున దాటి తిరిగి గువ్వున యాప్రేమ కొలది
చూడకను పెంపెక్క
పరువున వసుదేవు బందిగము చొచ్చి పొదిగిపట్టుకనపుడు పొలతి చన్నిచ్చి

కుదులుచు వడ్డిచన్న కుడిచి యేడ్చినను
చలగి బ్రహ్మాండ మదిరె చంద్రుండు గ్రుంకె
ఘనఘీక పెట్టెను గజములు యపుడు
వినయమున గార్ధభము వింతగ

విని కావలి సతులు వీథులు బట్టిరి
వగిరించి తలవీడ వలువలు జార
పగబాల బుట్టెనని పరువున వచ్చి
'కమ్మకమ్మమ నీవు కంసభూపాల!
అమ్మ నీళ్ళాడెను అయ్య వేంచేయు'

గూశ

కంసుడు శిశువును చంప వచ్చుట

చెప్పిన కంసుడు సింహాసనంబు
ఘుప్పున పడదుమికి గుడ్లెర్రజేశె
మీసంబు వడిద్రిప్పి దూశ ఖడ్గంబు
విసరుచు కోపాన వింటి వింటి నచుచు
కలిగెనా బాలుండు కలిగె పగదీర్ప
బలురక్కసుడు నేలబందిగము చేరి
కంసుడు చెల్లెలిని కన్నుల జూచి
బుస లుప్పతిల్లగ పొలతి

కిట్లనియె:

'యేమి బిడ్డనుగంటి వలివేణి
తె'మ్మనెను
'అన్నరో! వో యన్న!
ఆడపడుచన్న!
కన్నాను నేవిన్న కందు నో యన్న!
పడుచు పుట్టింది మాట ప్రతిలేదు
అన్న
యవ్వరిలోది ఆడపడుచు
నిన్నేమి చేశేని?
ఆకాశవాణి కల్లలాడింది ఖెరతు

గండంబు లేదు మొగవాడు కాడు'
అనిన చెల్లెలితోను ఆ కంసుడు బలికె:
'పెద్దతనములు చెప్పేవు పెదవులు
తడిపేవు
యంత చెప్పేవు బాలను యాల
యిటు తెమ్మ!
పూని అష్టమ గర్భమున
పుట్టినవాని
మానక చంపుదు మాట లేమిటికి?
ఆడబడుచై తేను అత్త గండంబు
నేనేల విడిచేను నేరవు తెమ్మ!'
'ఆర్గురు మొగవారిని అన్న!
చంపితివి
మాగుమాటాడి నీకు నేమనవి
చెప్పితినె
నెత్తురుముద్దను నే బెంచుకుందు
బ్రతకని"మ్మని చెల్లెలు
బ్రతిమాలసాగె
'చెడుబుద్ధి యేటికి చెల్లెల నీకు

విడువను బాలను వినుము నామాట పక్కనున్న బిడ్డను పట్టమని
వగిశేవు ఆకాశవాణి యేమనెను యపుడు
వగవవె తనమీద వసుదేవు నీపు క్రుంగుచు కన్నీరు గ్రుక్కుచు తల్లి
బిడ్డ ప్రాణము నీకు ప్రియమాయ బందిగములో నుండి బైటికందించ
నటవె అందుకొనె కంసుడు ఆయుధము
దొడ్డుగ్ననా ప్రాణము దోషమా నీకు? చాత
నను చూతు చెల్లెల! యీ నశిగందు పంజతనము ఆడబతుకును నరక
యాల?' చట్టుతో కొట్టుదు చంపుదు ననుచు
అనినంత దేవకి అన్నకు వెరచి పట్టెను శిశువును యడమ పాదంబు
కని వెనుక చూచిన బగను
వెన్ను కానంగరాదు
దిక్కుగా పుట్టింటి దివ్వ జూచిన
చాలునని

యోగమాయ ఆకాశమున కెగిరి శ్రీకృష్ణుడు కంసుని
చంపనున్నాడని చెప్పుట

విశి కొట్టబోగ విడదన్నెబాల కాళ్ళు బట్టుకోంగను గాచితిగాని
ఆసమయమున పెగిశ ఆకాశముసకు తలవూడ దన్నుదు తమ అన్నతోడు
కంసుడు చూడంగ కలకల నవ్వి మేనగోడల నీకు మేలు చేసినాను
అష్టభుజుల దుర్గ అమ్మ తా కోడల గాగాను కొంచిస్తిగాని
నిలచి పండ్లూడదన్నుదు యడమ
చాతను శూలము శంఖు చక్రము పాదంబుతోను
గధయు మాయన్న శలవు యే మాత్రమైన
శార్జంబు ఖడ్గంబు ధనురుకం కాయను నీప్రాణి కాతును తాను
శరము వెనక నిను చంపేవాడు వేరె
కరముల బట్టి ఘాతకొని యార్చి యున్నాడు
'మామ! బెదరక నామాట భాషింప నాకేల పాపాత్ముతోడ
యిటు వినర! అసురవైరి వకభోట ఆడుచున్నాడు

చిక్కని రాక్షసుల చీరనున్నాడు
యక్కడ బెరుగునో
యాద మరువుకమి
అధికుండు నిను జంప ఆయుత
పడ్డాడు
వకచోట బెరుగుచు వో మామ!
యున్నాడు
నీకు చెప్పితి మామ! నిజము
నామాట
వెదక నంపి నీవు వెదకు
వో మామ!'
అని యిట్లు వినిపించి ఆ శక్తి వేగ
మనుజలోకము కేగె మహి యల్ల
వినగ
ఆకాశమున బాల ఆడినందులకు
ఆ కంసుడు ఝడశి అలమట పడెను
'వసుదేవునకు దేవకికి వారికి
పగజేస్తి

చెల్లెలిపై తెగి శిశుహత్య జేస్తి
చలమున ఆకాశవాణి చాడి చెప్పంగ
ఆముని నారదుండు ఆడిన బెదరి
నమ్మించి చంపితి నాబుద్ధి తప్పె
పుత్రశోకము చాత పొరల్గగ నీరు
క్ష్వారుండ బ్రాహ్మణ గురుదోషి
తాను
వేరె పగ బుట్టి నేనేమి శేయుదును?
చెల్లెలా! రమ్మని చేతులు బట్టి
కాలి సంకెండ్లూడ గొట్టి కడ
ఖారవైచ
మరదిని కౌగలించి మనుములు
చెప్పి
ఆలమటపడి కంసుడు
అంతఃపురంబునను
తలపోసి చింతించి తానంతటుండె

నందుడు బలరామ కృష్ణులకు పుత్రోత్సవము చేయుట

నందనుడు కలిగెనని నందుండు వేగ
అందరు యాదవులు ఆనందమంది
వడి వడి రేపల్లె వాడల్ల చాటి
యడతెగక గోపాల యాదవ సతులు
వారు గోపాలుక్రలు వాయువర్తనాల
వరుసతో కుంకుమ వసంతములాడి
కొందరు కస్తూరి కొల్లులో దించి
పసపూను జవ్వాజ పన్నీరు చాత

వాశిగ కుంకుమ వసంతములాడి
విప్రులందరిని బిలచి
వినయంబుతోను
తప్పక షోడశదానములు చేసి
బాలుణ్ణి తలగడిగి పసపు నీరార్చి
జలకముల్ పోసి జయమని పొగడిరి
గొల్లభామలు పైడి గొలుసుల
తొట్లలోన

తెల్లపట్టు పొ త్తిలలోన దేవాది దేవుని నరసింహ్యారూపమై నమరిన వేళ
పన్నుగా దేవుని పండంగ నుంచి ॥జోజో॥
చెంచితలు చెలికాని శావలు చేసి జగతిలో దురితములు చెండుచును
జోలబాడ పూని జోకొట్టి రపుడు భంగి
''జో అచ్యుతానంద! జోజో ముకుంద వగలు మించిన ధరణివరులతో
రార పరమానంద! రామగోవింద! నలగి
॥జో జో॥ రఘునాయక పరశురాముడవై
జోసక్రల జగదీశ! సూర్యసంకాశ! మెలగి
శ్రీ సఖీహృదయేశ! జితదానవేశ పగదీర్చుకొన్న శ్రీపతికార చలగి
॥జోజో॥ ॥జోజో॥
శ్రుతులు మ్రుచ్చిలి నట్టి దశరథా సుతుడవై ధరణి వర్తించి
సోముకాసురుని పశుపతి విల్లిరచి పట్టిధట్టించి
అతిమీనమై వాని హతమణచితౌను వశముగా జానకి వనిత వరియించి
అతివేగమున బ్రంహ్మకు వేదములు విశదముగ శ్రీరామ వినర కరుణించి
కొసగి ॥జోజో॥
మతి నొసంగిన స్వామి మము నేలు అని యిట్లు జోలలు అతివెలు బాడ
ధరణి ॥జోజో॥ వేగ నందుడు సకల వేట్కలతోను
ప్రమదమున భక్తులను పాలింప గర్గాది భూసురుల కరుణించి పిలచి
దలచి పూజ నమస్కారంబు పురుడు
విమదాది రిపులను విదళించి వైచి పుణ్యము దీర్చి
కమఠమై భూమి పొంకముగ ప్రజలెల్ల భాగీరథికి పబ్బములు
ధరియించి బెట్టిరి
రమణ మ్రోచిన స్వామి రార ఆలించి పొలతి రోహిణి గన్న
॥జోజో॥ పుత్రరత్నమును
వరుసతో తన సుతుని బలభద్రుడను పేరు ప్రబలంగ జేసి
వధియింప బూని యెదువంశధీశుని యశోద సుతుని
పరమ బాధలుపెట్టు పాపాత్ము చుట్టి పది నామముల కృష్ణభగవాను లనిరి
సరసమున జఘములను చంపిన నామకీర్తనల్ చేసి నమస్కరించి
జగర్ఘుట్టి క్షేమాన రేపల్లె జయమున నుండె

వడివేగ రేపల్లెకు వసుదేవుడు వచ్చ
అన్ననందునితోను
అతిప్రియంబునను
తాను ముచ్చటలాడి తనయుల జూచి
బలభద్ర కృష్ణుల భక్తితో జూచి
కలియ బలికి సుతుల కనిపించుకోని

విందులు భోంచేసి నందుని నగర
అందముగ కట్నాలు అంది వేగంబె
మధురకు వెంచేసి మగువను కలసి
కలసి ముచ్చటలాడి క్రమమున
నుండె

కంసుడు బాలకృష్ణుని చంపుటకై భూతకిని పంపుట

ఆవేళ కంసుడు అసురుసురు మనుచు
భావించి తన మంత్రి
బంధువులతోను:
'వినుడి తన పాలికి విధాత్ముడైన
మరి యముడై పుట్టె మామను జంప
అల్లుడు పెరుగుచున్నాడని
ఆ యోగమాయ
తెల్లమిగ జెప్పెను తెగటార్చుననుచు
కావలసి తనకిపుడు కలిగిన వారు
సీమలో గలయట్టి శిశువులనెల్ల
చప్పన్న దేశముల సందుగొందులను
శిశువులందరిని జంపి శీఘ్రమె రాండి'
అసురులకు శలవిచ్చ అఖిల
దేశములకు
'వేసారక తిరిగి విహరించి రాండి'
కంసుని మాట విని భూతన కనిగి
యిట్లనియె
'నిన్న మొన్న బుట్టిన నిశి గంమ వేగ
నిన్నేమి కాయను నేర్చును వాడు
ఆ శిశువు పనియంత ఆ పని యంత

యీ శిశువును చంపి పగ యీడేర్చి
వత్తు
వలవేసి రేపల్లె వాడ శోధించి
చాల కూర్చిన విషము తన
చన్నుల నిమిడి
యెన్ని మాయల ప్రాణము యెదురు
నెట్టుకొని
చన్నిచ్చి మాపటికి చంపి వచ్చెదను'
భూతకి ఆడిన బుద్ధులు వినియు
అంతంత కంసుడు హల్లున నవ్వె
'భూతకి! నీరూపు భూమికి వింత
భీతున నినుజూచి బిడ్డలు రారు
కుడుతురా విషములు కూర్చిన చన్ను
నీరూపు చూచిన నిల్వక వెరచి
మారు పొలములు బట్టి మందలించేరు
చిరవెంటుకలు గున్న చింతవలె
శిరస్సు
దొరవుల వంటివి కాళ్ళు గాబు తొట్టి
వలె నోరు
పగికింప వెనగడి బద్దలవలె పండ్లు

చారరాని యట్టి తెరనోటి కంపు
పేలురాలేటి తల పెడతట కణితి
యమురాల! నీరూపు యేమి
యెన్నుదునె?
తూములే ముక్కులు తుమ్మలే
పిడుగులు
ముక్కులో వెంట్రుకలు యేదు
ముండ్లను బోలు
చక్క బొంతల వంటివి చేతులు
కాళ్ళు
వెక్కసమైన నడుము వేలాడు
కుచములు
కరుకు యేన గనల్పు కాంత! నీమేను
కురుచని పాదాలు గుది గాళ్ళు నీకు'
అటువలె తనవిభుడు ఆడిన నవ్వి
'యిటు పిను కంసుడ! యీ రూపు
మాని
విడిచి చక్కని గొల్ల వేషంబు దాల్చి
పడిమాలి తానొక్క బాలింత నౌదు'

కామరూపిణి సుందరికాంత తా నాయ
పుణ్య శ్రీరూపము పూనినయట్లు
అన్ని యాభరణాలు అలంకరించ
వుల్లిపూసల పేర్లు వల్లల్ల పసుపు
కలికి కన్నుల సన్నపు కాటుక దీర్చి
కాయము పుక్కిట విడెము
కర్ణముల దూది
మై వాసనరవికె మరకల చీరె
పొలతి యా భూతకి బొట్టు నొదుట
నుంచ
పిడుగులవలె చల్లపిడతలు వడిలో
కడవ నెత్తిన చల్లకాగువలె నుండె
భూతకి గొల్లరూపు పూని పుచ్చుకొని
సతి పతి యదటను చల్లమ్మ సాగె
కంసుడు భూతకిని జూచి
కడుపుబ్బ నవ్వి
'నిమిషమున బాలలు నీకు చిక్కేరు
కనుగలగి పో'మ్మని గంధవిడెమిచ్చి
అనిపెను కంసుడు అతివెను వెడచేసి

భూతకి గొల్లభామ వేషమున రేపల్లెకు వచ్చుట

భూతకి పాదముల పుట్టె రవధూళి
భూతగా మింటను కావురుగప్పె
పరువునవచ్చి రేపల్లెలో జొచ్చి
ఆరిగి బాలల రొద ఆలకింపుచును
గొల్లవాడలు తిరిగి గొందులు వెదకి
'చల్లో' యని భూతకి చల్లమ్మసాగె

'చల్ల గొనరో యమ్మ చల్లగొనరయ్య
యలమితో యీ చల్ల యనరు
క్రాగినను
తెలివినుందురు తెగులు తెంకటి లేక'
చల్లయవ్వరు గొనరు సరుకు
ళాయధును

పిలచి యవ్వారు గొనరు పిడితెడు చల్ల
నాతి యా గోపెమ్మ నగరుముందరను
అంతట భూతకి చల్లమ్మంగ సాగె
బంగారు తొట్లలో బాల కృష్ణుండు
దిగ్గునలేచి దివ్యజ్ఞానము జూచ
'రేపల్లె గోపికలు రేపకడ పోయి
సంపద పట్నాల చల్లమ్మి వత్తురు
పాలు పెరుగున (పొంగు) రేపల్లె వాడ
అమృతమున రేపల్లె అమరావతి యనగ
తులతూగు చున్నది తృప్తిని బొంది
యిప్పుడు రేపలెకు యీ క్షణమందు
యేమిటికి చల్లమ్మ యవ్వతొ వచ్చ
పగలు వచ్చను తనకు పగలాయ'
ననుచు మొయిలు ముట్టగ నేడ్చె మొదటి
పగ దీర్చ పిట్టను యాటకాడు పిలచిన విధము
గుట్టునాడు భూతకిని రాబిలిచ నపుడు
గజవరదుడు అసుర గజయాటకాడు
గజము పంగిణి దోలి కట్టిన యట్లు
చుట్టమో మేనత్తొ సుడిసి పోగాను
యట్లు దీని చంప యవ్వకు లేరు
అంతంత రొదచేశ అంత కృష్ణుండు
బాలరొద భూతకి ఆలకింపుచును
వల్లెనె గోపెమ్మ వావారి బొచ్చ

నేరని దానిపలె నడవ నేరని యట్లు
వారచూపులు బాలను వరుసుకొని వచ్చ
యేలు చెక్కిటబూని వెరగంది యపుడు
కాలు నేలను చమరి కడవ తా దించి
'చిచ్చో బాల'యని శిరిముఖము దుడిచి
'వచ్చెరా ముద్దు సేపువచ్చె చన్నులకు
ఆకలి గొన్నావ అయ్య నా తండ్రి!
పొక్కుచు (పేవులు పొర్లిర తనకు
వినవచ్చ నీయేడ్పు విని వస్తిని తాను
కన్నార నీవంటి కందును తాను
బిడ్డల తల్లినిగాగ పిల్వందె వస్తి
యాడ్వకు మీతల్లి యూల ఝుడిశీని
పాప! నీకన్న పని యెక్కువాయెనా?
వోపోవ దయలేదు వో యన్న అదిర
నేజెల్ల గోపెమ్మ నెలవంటి సుతుని
బిడ్డల తల్లినిగాగ పిల్వందె వస్తి
బుజ్జగించవమ్మ! పుచ్చుకోవమ్మ!
యెత్తుకో సీపని యంతైనగాని
భక్తిలేదటవమ్మ! సీపని బంగారుగాను
చిన్ని నాతండ్రికి చన్నివ్వవమ్మ!
తన నేల చూచేవు మీతల్లి యుండగాను
ముద్దురాదటవమ్మ! యీ ముద్రుణ్ణి చూచిన
యెదురుగ వస్తేను నేనెత్తుకుందు'
వగచుచు దగ్గెరవచ్చి తా మెచ్చి

జోలలు పాడుచు సొలయుచు మాయభూతకి కడుమాటలకు భ్రమసి
మతిదప్పి మగువ లెవ్వరు మారు మాటాడరైరి

పాలు కుడిచి బాలకృష్ణుడు భూతకిని చంపుట

మసలుచు నీరాళ్ళ మసిలి తానెక్కి 'పడితి పడితి' ననుచు బ్రతిమాలి సాగె
పశిబాలకిసరని పాలిండ్లు గడిగి పిక్కటిల్లుచు ముత్యాలపీట 'కుడువకుంటేను మానె విడవరా
జేర్చుకొని చన్ను!
కోక తొడలపైన గోసిగా ద్రోచి వడలు జోగడ బోయ వార్వలే' ననగ
అరిచాత చమిరి హరి నెత్తుకోని
నెరులు ముఖము దుడిచి నేర్పులు నెత్తురు మాంసము నెరి యమకలెల్ల
బలికి పెటపెట మనగాను పీల్చ నొక
కాలకూట విషము కలిపిన చన్ను గుటక
తలకింద చైవుంచి తానిచ్చ చన్ను నక్కళ్లు గదబడి యెక్కళ్లు బుట్టి
విషముగా దెలసి విష్ణు కోపగించి చిక్కతినని గుడ్లు చేశ యింతేసి
వేషధారి చన్ను వెళ్ళగ వూసె కాళ్లు విలదన్ని గాండ్రున యెగిరి
'వేసాల వాడ'వని వేశ పిడి చంప వంటి గుటకతోను వరిగె నా అసుర
అడ్డపట్ల చన్ను అప్పుడు తానిచ్చ పెటపెట కోపాన పండ్లు దా గొరికి
మాకు మేనత్తో మామసతో లేక విల విల దన్నుక విడిచ ప్రాణములు
వకట రెంట మరియు వోపిక నుంటి వొళ్లు మరచి కృష్ణా యనిన వయ్యనె
చంప వచ్చిన దాని చంపుటే విడిచ
లెస్సయనుచు పడెను నిజరూపున పర్వతాకారమై
తప్పు విషము ఇవక దవడను కూలెనా భూతకి కూటాల నడుమ
వుంచి నీలవర్ణుడు దానిమీద నేరనట్లడగి
చన్నులు బిగబట్టి సల్పులు బుట్ట యుండె
చన్ను పీల్వగ గుండె ఝల్లున గోపెమ్మ తా ఝడిసి గోపకాంతలు
బగిలె దాను

పాపని యత్తుక పరితాపమంది
ఆపద పడుకొనుచు అసురుసురు
మనుచు
'వెరవకు నాతండ్రి! వెరవకో
కొడుక!
వెరవకు కృష్ణా!'యని వెన్ను తా
జరచి
'ఝడియకు నాయన్న!
ఝడియకు బాల!
యాడ్వకు'మని తల్లి యదమందు
జేర్చి
'కడుపు బగిలెనో దాని కనుగొని
సుతుడు
కుడిచెనో చన్ను భీతుకుడిచెనో
తండ్రి!
పగదానినై దానికి పట్టిస్తి కొడుక!
వగచుచు నుంటిరా వోయన్న!
మతిదప్పి
చిన్నబోయున్నాడు చిన్ని కృష్ణుండు
నేనేమి సేతునే వో నెలతలార!'
గోపకాంత లందరు గుంపులు గూడి
'పాపడు ఝడిశీని పల్మారించకమ్మ!'
వకరి చేతి కృష్ణుని వకరందుకునిరి
పొక్కుచు నుండిరి పొలతు
లందరును
దగ్గెర రావెరచి దాని దిట్టుచును
'ఒగ్గిబడెగా దీని బలుపెంత బలుపె
భయమౌను చూడను బండి
పిక్కలును

యేపె మొద్దుల వంటి వింతేశి
తొడలు
యేరూపు చూచిన యేదురోమములు
అందరిది ఆడపుట్టుక అనరాముగాని
కందువ చన్నులు దీనివి కాగులంతేశి
తొర్రినోరు గాబుతొట్టి వలె యున్నాది
పెకళి అడుగుబోయిన పెనమువలె
చెవులు
కల్లగాదు బండికమ్ము లంతేశి
బండి పేర్పుల వంటి
బజగాడిముండ!
పాడు దొరవుల వంటివి పొరగట్టిన
కన్నులు
ఝడిశి అందరివళ్లు ఝల్లుమనె నమ్మ!
యేటి పాలుగాను దీని తల
యన్న వోయమ్మ!
చెట్టు మొలశిన రీతి కొండఘట్టు వలె
యున్నది
మాయలాడిగాని యిది మనిషియు
గాదు
అసుర గాని యిది ఆడశ్రీ గాదు
దైత గాబోలనుచు తలపొయ్యగాను
మందనుండి వచ్చ నందుడు వేగ
వైళంబె పురిజొచ్చి వచ్చి శిశువును
జూచి
కొందరిని అదలించి కొందరిని బిలిచి
కొందరిని గొట్టి కొడుకు నెత్తుకొని
'యందరు మీరుండి దీని యిల్లు
చొరనిస్తిరి

నందను మరచితిరె మీరందరు
వుండి' కలిసిళ్ళపై గడిగి ఘనుడు యా తండ్రి
బాలకు ద్రిష్టిదీశ పరిహారంగాను
పెట్టించ విభూతి కట్టించ రక్ష
పట్టుమని తల్లి చేతికి
పదిలమని యిచ్చ

గండ్ర గొడ్డండ్ల కోటకత్తులతోను
కిళ్లు కీళ్ళకు నరికించ కీడు భూతకిని
బండిన బెట్టించి పారవేయించ
అక్రూర తల్లి నందుడు అరిగె
మందకును
అసుర చెల్లినవార్త ఆవని విలశిల్లె
కంసుడు విని చింతాక్రాంతుడై వుండి

చిన్నికృష్ణుడు శకటాసురుని పరిమార్చుట

కంసుడు ఆవేశ ఘనకోపమునను
శగటాశూరుని సీఘ్రమే పిలిచి
'బాలకృష్ణుని నీవు పట్టి వధియించి
శీఘ్రమే ర'మ్మని శలవిచ్చె వానికి
శగటాశురుడు మచ్చర
మెచ్చరింపుచును
ప్రకటితంబుగ నొప్పబండియై వచ్చ
మేదిని కృష్ణమ్మ మీదను దొల్లె
తాచి తనకాల తన్నెనా బండి
యిరుసును గాండ్లు పరమింతయు లేక
నెరయు చిదుపలై నేలపై గూలె
కూలిన బండిజూచి గోపకాంత
లందరును
జాలిబడి కృష్ణుని చంకబెట్టుకునిరి
పాపనిమీద యీ బండి పారెను
యనుచు

దాపున వున్నకాంతలు తల్లడించగను
పరువున నాడేటి బాలలు వచ్చి
'విరిగిన బండివార్త వినవె యశోద!
వుయ్యాల తొట్లలోవున్న నీ కొడుకు
గయ్యాళి యీబండి కాలబడదన్నె
వకరంత చూస్తిమి వనర యశోద!'
గోపెమ్మ తా బలికె గోపకాంతల
తోడ
'పడుచువారి మాటలు
పాటి యటరమ్మ!
బండియంత బరువు?
బాలుడు యంత?
కానక చూడని కడపటి మాటలు
మాను'మని గోపమ్మ తన
మందిరమునుండె

చిన్ని కృష్ణుడు తృణావర్తుని పరిమార్చుట

శగటాశూరుడు చెల్లినవెనుక
మరియు కొన్నాళ్ళకు మధురలోపలను

ఘోరదానవుడు కంసుని
కొల్వులోనిలచి
'భూపాల కంసుడ! భూతకిని
చంస్తివి
ఆపదబొంది తన శ్రీహత్య చేస్తివి
వేస్తె వెయిరూపుల
వీరరాక్షసు లుండంగ
వాసిగ నీయింటి వనిత నంపితివి
ముందుగ నన్నంపక
మోసబోయినావు
యిఘునైన తననంవు
యిక చూడు ముందు
తగు వేట్కతో వాని తలతోను బట్టి
ప్రాణముతో దెత్తు సి పాదాలకడకు
తృణావర్తుడ నేను త్రుళ్ళేటిబాలుని
సురగాలియై వాని సుడసుక వత్తు
విడెమిచ్చి పైనంలు వేగమే పంపు'
అనివ వాని బిలిచి అతిగారవించి
పునుగును గంధము పోకలాకులు
నిచ్చి
పోయిరమ్మని చాల పోషించి పంపె.
భావించి తా గదిలి బలువు రాక్షసుడు
క్రోధించి సురగాలి కొండపొడుగున
బెరిగె
మాకులు తల్లడిల్లి ఆకులు రాల
ఘూకపికాదులు గుంది సొడిబడగ
పల్లెకు నేతెంచ పగ చాటుకొనుచు
బాలుని ముద్దాడి పణితి గోపెమ్మ

మురియుచు తొడలపై ముందర
నిముడుక
కురులు దువ్వుచు చన్ను
కుడుపుచుండగను
రక్కసుడు రాగాను కృష్ణరాయలకు
దెలిసి
'యిక్కడ తొడలపై
యిఘవుంటినైన
భావ్యంబుగాదు తాను బరువుగాకున్న
ద్రోణపర్వతము రీతి తల్లి తొడలపై
యుండె
ప్రాణయౌస్థయు పొంది పడవైచ
తల్లి
హరో హరుడో య.
బ్రంహ్మదేవుడో తెలియ
మేరువు విరిగి తనమీద
బడ్డట్లుగానుండె
తెప్పున విడిచెను దెలసి సురగాలి
అప్పుడే హరిగొనుచు ఆకాశ మెగిశ
వెన్నుడు లేడని వేశినచోట
'నేనేల విడిచితి నేరంబు చేస్తి
యిక్కడ విడిచితి యిక్కడలేడు
యక్కడ లే'డని తల్లి
అలమటపడగ
తృణావర్తుని గళము తొలగి
పోనివ్యక
తృణముగ విరిచను తుత్తుమురుగాను

అసుర తల్పకిందుగా బడి అవనిపై చెల్లెలె చేతులు బిసుకుచు చిన్నికృష్ణుని జూచి
వసుదేవు సుతుడు వానిపైనుండె వగచుచు గోపికె వనితె లందరును
భీతిల్లి గోపెమ్మ బిడ్డన్నిజూచి జగధీశు నెత్తుకొని జనిరి వారంత

